Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీన నాటకీయ శిల్పం

పరిశోధకురాలు: డా. బి. మంగమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Samaj Foundation Chennai

Domain: Gurukul Kangri Colle

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गुरुकुल कांगड़ी विश्वविद्यालय
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगावें ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

96

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(విరాటపర్వము)

9693

DONATION

డా॥ బి. మంగమ్మ, ఎం.ఎ., పిహెచ్.డి., బి.ఇడి.,

ఆంధ్రోపన్యాసకురాలు,

కె. వి. ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల,

కర్నూలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : 1985
ప్రతులు : 1000

అన్ని హక్కులు : రచయితవి
వెల : [redacted] రూ. 35-00

REVISED PRICE
DR. B. MANGAMMA

ప్రతులకు :
శ్రీమతి బి. గంగమ్మ
c/o
డా॥ బి. మంగమ్మ
45/25-C, అశోక్‌నగర్
కర్నూలు

ముద్రణ :
అనంతపూర్ ప్రింటర్స్
కమలానగర్
అనంతపురం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగికం భువనం యస్య
వాచికం సర్వ వాఙ్మయమ్
ఆహార్యం చంద్రతారాది
తం వందే సాత్త్వికం శివమ్.

(అభినవ దర్పణము)

★

స్థాయీ ప్రబుద్ధహృదయే వ్యభిచారి భూతః
కామాకులాసు జనతాసు మహానుభావః
అంతర్విభావ విషయో రసమాత్ర మూర్తిః
శ్రీమాన్ప్రసన్న హృదయోఽస్తు మమత్రినేత్రః

(అభినవ భారతి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాతృమూర్తి శ్రీమతి పెద్దపుల్లన్నగారి గంగమ్మ

విద్యనెఱుగని యమ్మ మది విద్యాంకురమ్మె అక్షయంబగు గ్రంథమై నవతరించె
సుజన మాతాపితల పొందు సుగతిగూర్చె సంతతికి ప్రాపగు వారి సద్గుణములు
నీ ఋణమేనెటు చెల్లింతునమ్మ — అక్షరసుమమాల నర్పణఁ దప్ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలిపలుకులు

వ్యాసభారతాంధ్రీకరణము మహాసముద్రము నీదుటవంటిదని నన్నయగారే వ్రాక్కుచ్చిరి. శ్రీ మదాంధ్ర భారతము మరింత విస్తరము. మధించిన అనర్ఘ మణులెన్నియో లభించును. కాని యే ఒకే ఒక్క జలపరిశోధకుడు అందలి మణుల నన్నింటిని వెలికిదీసి ప్రకాశింపచేయ జాలనట్లు సంస్కృతాంధ్ర భారతములను విద్వాంస పరిశోధకులెందరో పరిశీలించినను పరిశోధ నాభిలాషుల కందు అమూల్యాంశము లెన్నియో ఇంకను లభ్యము లగుచున్నవి. అట్టి యభిలాష ఫలితమే ప్రస్తుత "విరాట పర్వనాటకీయ శిల్పము" తిక్కన భారతము నంతయు గ్రహించిన సమగ్రపరిశీలన కనువుగాదని విరాటపర్వము మాత్రము పరిగ్రహీతమైనది.

నాటకీయ మన పాత్రపరిపోషణ, సంభాషణా చాతుర్యాదులే నని కొందరి యభిప్రాయము. కావ్యవస్తుగత విషయమును వెలార్చునవి వర్ణనలు, అలంకారములు, ఛందస్సు. అర్థకామములు ధర్మబద్ధమగునపుడు మోక్షము సిద్ధించు విధముగ కథాగతి కవిఘ్నముగ వర్ణనాలంకార ఛందస్సులు చతుర్విధాభినయాత్మకము లగునపుడు రస మనుభూతి మగును. రసానుభూతి నొదవించు కావ్యరచనా నిర్మాణము నాటకీయము. నాటకీయత నభివ్యక్తీకరించు కవి నిపుణత్వము నాటకీయశిల్పము. విరాటపర్వమున పరిశీలనాంశము నాటకీయ శిల్పము నాటకీయత బాహిరము, ఆంతర్యమని ద్వివిధములు.

ఈ గ్రంథము నాలుగు ప్రకరణముల విభాగము. ప్రథమ ప్రకరణము 'భూమిక' విరాటపర్వ ద్వితీయాశ్వాసము "కీచక వధ ఘట్టము" భూమికగ నేర్పఱచి తద్వారా కావ్యపరశీలనా మార్గము ప్రదర్శితమైనది. ద్వితీయ ప్రకరణము 'నాటక శిల్పము'న నాటక నిర్మాణ లక్షణములు సమన్వయించ బడినవి. తృతీయ ప్రకరణము 'కవితా శిల్పము'న సంస్కృతాంధ్ర భేద పరిశీలన, అలంకార, వర్ణన, ఛందస్సులెట్లు నాటకీయములై రస స్ఫోరకము లగునో ప్రక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టింప బడినది. చతుర్థప్రకరణము 'రసశిల్పము'న ఆశ్వాసానుక్రమ రసముల నిర్ణయించి, తదుపరి రసస్వరూప చర్చ గావింపబడినది. అలంకార రసముల లక్షణములు, విమర్శలు, ఆయా ప్రకరణములందు అనుబంధములుగా చేర్ప బడినవి. రసచర్చలో సంస్కృతాంధ్ర పరిశీలనము 'రసశిల్పము'న కనుబంధ ముగా వ్రాయబడినది. అవసరమగు నెడల అధోజ్ఞాపిక లందుంచ బడినవి. ఉపయుక్త గ్రంథములు, తద్గ్రంథ కర్తల నామములు, ఆయా గ్రంథము లందలి గ్రహణ విషయములు అధోజ్ఞాపికము లందే సూచితములు. ఉపయుక్త గ్రంథ ముల పట్టిక ప్రత్యేకముగ నివ్వబడినది. అవసరార్థముగ కొన్ని పద్యము లక్క డక్కడ పునః స్వీకృతము లయినవి.

B. Sc.,విద్యార్థినిగ K. V. R. Women's College Magazine కు 'తిక్కన కళాసామ్రాజ్యము' అను శీర్షికతో వ్యాసము వ్రాయగా సంపాదకురాలు, ఆంగ్లోపన్యాసకురాలు శ్రీమతి పార్వతిగారు "Thesis వ్రాసి నట్టున్నది, కుదించు" మనిరి. ఆప్రేరణచే S. V. Universityలో తెలుగు ఎం. ఏ..లో చేరి, అందు రసద్రష్టయైన డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావుగారి యుపన్యాసములచే నాకర్షితనై వారి సారథ్యమున పరిశోధన చేయవలయునను నభిప్రాయము దృఢ పడినది. నా కోరిక వారు మన్నించుటచే నిట్లు సఫలీకృత మైనది.

ఎవరు దృక్ప్రసార మాత్రముచే శ్రద్ధాళువులైన అంతేవాసుల అంత ర్నిహిత ప్రతిభను ప్రకాశమానము చేయగలరో వారు సద్గురువులు. అల్ప సూచనలచే అనల్ప ప్రయోగముల చేయింపగల సమర్థులు. సద్గురువులు అంతటి గురువరేణ్యులు శ్రీ తుమ్మల కోటీశ్వరరావుగారు. సరసంపు. కావ్యముల సొంపుగ గూర్చు రసజ్ఞమూర్తి, వేదోప నిషత్తుల వ్యాఖ్యలచే వెన్నముద్దలుగ మార్చగల మనోజ్ఞమూర్తి, శిష్యమనంబుల జ్ఞానజ్యోతి వెలిగించు తేజోమయ మూర్తి, కుమార ధారతి-గురువులు ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారికి వినయాభివందనములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధాంత వ్యాసమునకు పరీక్షకులుగా వ్యవహరించిన డా॥ బి. రామరాజు గారికి, డా॥ కొత్తపల్లి వీరభద్రరావుగారికి, డా॥ పి. యస్. ఆర్. అప్పారావు గారికి - మనఃపూర్వక నమస్సులు,

గ్రంథము నామూలాగ్రముగ చదివి నిరుపమాన సాదరాభిప్రాయమును సకాలములో పంపిన అలంకారశాస్త్రజ్ఞులు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారికి.

అపరిచితనైనను 'సహృదయ భూమిక' వ్రాసి మన్నించిన ఆచార్య ఎస్. వి. జోగారావుగారికి.

శిష్యవాత్సల్యముచే కృతిని 'వ్యాస శిల్పము'గ అభివర్ణించిన గురువులు డా॥ ఎస్. అక్కిరెడ్డి గారికి,

సిద్ధాంత వ్యాసమును పట్టము కొఱకు సమర్పించినవేళ అక్షరముల మలచుటయే తపస్సుగా భావించి స్వల్ప వ్యవధిలో వ్రాతప్రతుల సమకూర్చిన అక్షరశిల్పి ముద్రణావసరమున సర్వసారథ్యము వహించి కష్టనిష్ఠురముల కోర్చి సకాలమున ముద్రింపించి శుభాశీస్సులు పలికిన సహనమూర్తి-అన్నయ్య శ్రీ యం. అంజనరాజుగారికి,

పరిశోధనా సమయమున ప్రోత్సాహ పఱచి సఫలీకృత నగుటకు తోడ్పడిన శ్రీ కె. సంజీవరావు గారికి కృతజ్ఞతాపూర్వక అభివందనలు.

నాట్యకన్య ఉత్తరను సమ్మోహన ముఖ చిత్రముగ చిత్రించి గ్రంథమునకు సొబగు గూర్చిన కళోపాధ్యాయులు శ్రీ బి. యల్. రామాంజనేయులు గారికి,

ముద్రణకు వెన్నుతట్టి ప్రోత్సహించిన మిత్రులు రాజేశ్వరీ కేశవరెడ్డి గారలకు, వేంకటేశ్వరీ రామకృష్ణారెడ్డిగారలకు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముద్రణ నిమిత్తము కొంతమేఱ ధనసహాయము చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారికి, ముచ్చటగా ముద్రణ గావించి ఇచ్చిన 'అనంత పూర్ ప్రింటర్స్' వారికి—

హృదయపూర్వక కృతజ్ఞతలు.

పరిశోధన సకాలమునకు పూర్తియగుటకు సర్వవిధముల తోడ్పడిన చెల్లి చి. కృష్ణవేణికి శుభాశీస్సులు.

సహృదయులగు పాఠకుల ఆదరణకు ఈగ్రంథము పాత్రమగునని ఆశింతును.

కర్నూలు,
12-10-85

మంగమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిప్రాయాలు.

ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు, యం. ఏ., పిహెచ్. డి.,
అధ్యక్షులు.
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కళాశాల, అనంతపురం.

శిల్ప నర్తనం.

ఈ పరిశోధన గ్రంథం కవిబ్రహ్మ నాటకీయ శిల్ప వివేచనకు సంబంధించింది. కావ్యం నాట్యాయమానం కావటానికి కవి గ్రహించిన సాధనం శిల్పం. కనుక, నాటకీయ శిల్పమంటే రసాభివ్యక్తి కోసం కవి పడిన పాట్లన్నీ. కవి కావ్యనిర్మాణకౌశల్యాన్నీ – అతని దీక్షనూ – వ్యక్తీకరించేవే. కావ్య నిర్మాణం "దీక్షావిధి" అని కవిబ్రహ్మ పేర్కొవటం చేత కావ్య నిర్మాణం క్రతు వౌతున్నది. దీక్షాశబ్దం క్రతు – యోగ – విషయానికి తాకే మాట కనుక, ఈ దీక్షే సహృదయ పాఠకునిలో విమర్శగా అభివ్యక్త మౌతున్నది. కావ్య నిర్మాణమూ × విమర్శ ఒకే సృష్టికి రెండు ముఖాలు. రసం సహృదయునిలో అనుభూతమై అది విమర్శగా అవతరించటంతో ఒక వృత్తం పూర్ణ మౌతున్నది.

విమర్శకు అనుభవమే ప్రాణం. అనుభవరహితంగా విమర్శ ఉండదు. ఉన్నా అది విమర్శ కాదు. విమర్శ అన్న స్వచ్ఛదర్పణంలో ప్రతిఫలించిన మూర్తే రస సరస్వతి. అది విమర్శకుని లేదా – కవి – ప్రతిబింబం కాదు. ఐతే, అది కువిమర్శ. అందుకే, విమర్శకూడ కళే. కాబట్టి, విమర్శ వ్యాపారమంతా రసాభివ్యక్తీ కరణయే – రూపమే.

తిక్కన గారి నాటకీయశిల్పం అనేకమంది చేత అనంతకాలం నుండి చెప్పబడుతున్నా, ప్రస్తుత గ్రంథం అదే విషయాన్ని చాలాక్రొత్తగా వ్యక్తీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరిస్తున్నది. క్రొత్తదనమంతా అభివ్యక్తీకరణకు - వ్యక్త విషయానికి సంబంధించింది.

గ్రంథారంభమే చాలా క్రొత్తగా వుంది. తాను ఏ విషయాన్ని వ్యక్తీకరింప దలచుకున్నదో రచయిత్రి— దానికి భూమికగా కీచక ఘట్టం తీసుకోవడం. వ్యాసమహర్షి రచనలో తాను చెప్పబోతున్న కథాది విషయానికి ఉపోద్ఘాతం వ్రాస్తాడు. అది ఆ కథకు నాంది. నేటి పరిశోధనలో ఇదే భూమిక - సినాప్సిస్‌గా ముందు చెప్పబోయే విషయ సారాంశంగా - వ్రాయబడుతున్నది. దీనితోనే రచయిత పథకం తెలుస్తుంది. అది ప్రతిభావంతమో కాదో తెలుపుతుంది.

అందుకని కీచక ఘట్టం భూమికగా గ్రహించటం విశేషం. ఆ ఘట్టాన్ని విమర్శించడానికి దాన్ని అనేక ఖండాలుగా — దృక్కోణాలుగా విభజించుకోవటం జరిగింది. అందులో ప్రధానాంశాలు సన్నివేశ - అభినయ - అలంకార — పద్యరచనాది చిత్రణం. మూలానువాద భేదాలు — ఛందో వర్ణ నాలంకార శిల్పం — రస శిల్పం — ఇదంతా కలసి నూరు పుటలు.

మూలానువాద ప్రస్తావన — సామాన్యంగా వ్యాసవాణిని క్రిందుపరచటమే మన తెలుగు విమర్శ సంప్రదాయం. కానీ, వ్యాస మార్గం ఐతిహాసికం. అక్కడ అలంకార సంప్రదాయం ఒక అంశ మాత్రమే. తెలుగు కవుల నాటికిదే ప్రధాన విషయం దేశ - కాల - కవిదృష్టి - భేదాలతో చూచి రెండు మార్గాలుగా వాటి నాస్వాదించ వలసిందే తప్ప, రెంటినీ పోల్చి దాని కంటె ఇది బాగుందనటం విమర్శకాదు. విమర్శలో రెండు కావ్యాల మధ్య పోలిక ఉండదు. అనుభవాల మధ్య పోలిక ఉండదు. ఏది పూర్ణమో - అదే అనుభవం. తారతమ్య వివక్ష తదనుభావ పరిపూర్ణత లేని లక్షణాన్ని తెలియ జేస్తుంది కనుక. ఈ దృష్ట్యా ఈ అధ్యాయం వ్రాయబడ్డది.

ఉదా : ఉత్తిష్ఠోత్తిష్ఠ కింశేతే భీమసేనేన యథామృత
నామృతస్య హి పాపీయాన్ భార్యామాలభ్య జీవతి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న శ్లోకమూ - అనువాద విమర్శలో చూపవచ్చు. చాలామంది విమర్శకులు మూలం కంటె తెలుగే బాగుందన్నారు. అంటున్నారు. అంటారు. ఎందుకంటే, భర్తను భార్య మృతుని వలె శయనిస్తున్నావా? అని అనటం పురుష నాగరికతకు అవమానం కనుక. కానీ, అంత అవమానిత యైన స్త్రీ మనస్సు - అందునా అభిమానవతి మనస్సెలా ఉంటుంది? వర్ణనా శిల్ప మన్న అధ్యాయంలో చివరిపద్య వివరణ చాలా అద్భుతంగావుంది.

ధ్వాంతాకారిత కుడ్య కుట్టిమ -

ఇది రాబోతున్న భీమ కీచక ఏకాంత యుద్ధానికి నాందిగా - భయానక వాతావరణ మూర్తిగా ఉల్లిఖితమైన పద్యం. ఇదొక భయంకరమైన సన్నివేశం - Setting - రసోచితమైన సన్నివేశ చిత్రణ.

అలంకార చిత్రణలో - సమదవారణ - పద్య విమర్శ వుంది. (పు.12) ఈ పద్యాన్ని గూర్చి కీ.శే. కట్టమంచి వారి విమర్శ తెలిసిందే. కానీ, ప్రస్తుత విమర్శ సునిశితంగా వుంది. 12 వ పుటలో కొంచెం సూచించి, 45 వ పుటలో అలంకార శిల్పమన్న ప్రకరణంలో కూలంకషంగా విమర్శించబడ్డది. అక్కడున్న ఉపమానాల ఔచిత్యం అంతా శబ్దౌచితి. ఉపమానాలతో గతిక్రమణం సూచితం కావటం, ఉపమేయ స్వభావాదులు వ్యంజితాలు కావటం - ఇదంతా ఆ పద్యాన్ని ఒక అద్భుత రత్నసౌధంగా స్ఫురింప జేస్తున్నది. ఇదీ విమర్శ. ఏ విమర్శ కవి నిర్మాణంలోని అద్భుత రహస్యాన్ని మనకు సన్నిహితం చేస్తుందో అది విమర్శ. అక్కడ పద్యానుభవం ప్రస్ఫుటమై, తదుపరి కవి మీద మనకొక మధుర భావాన్ని కల్గిస్తుంది.

కీచక ఘట్టమంతా శృంగార రసాభాస మీదే తిరుగుతున్నది. దాని నుండి రౌద్ర - బీభత్స - భయానక - కరుణాదులు - పరంపరగా పుడుతున్నవి. భీముడు రౌద్రరస నాయకుడు - కీచకుడు శృంగారాభాస నాయకుడు. వీటి ఘర్షణ ఈ కథా రహస్యం. దీన్ని వివరిస్తున్న ప్రకరణం రసశిల్పం.

భూమిక ఈ విధంగా రాబోతున్న నాటకానికి నాందిగా ఆవిష్కృతమై - తన విమర్శ పథకాన్ని సూచిస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది నాటకీయ శిల్ప వ్యాఖ్యానం, కనుక – నాటక విమర్శాంగాల ద్వారానే జరగాలి. అందుకే పంచ సంధులు – పతాకా స్థానకాదులు నిరూపించ బడ్డాయి. కథ అంటూ వుంటే, అది నిర్మాణమైతే, అక్కడ సంధులుండి తీరాలి. కథా నిర్మాణ సూత్రమదే కనుక.

విరాట మైదాశ్వాసాలు (పర్వాలు) గా విభక్తం కావటం – ప్రాచీన నాటకాలు పంచమాంక పరిమితం కావడమే. అంటే పంచసంధులకు ప్రతీకలుగా – సూచికలుగా – పంచాంక – పంచాశ్వాస పరిమిత కథా నిర్మాణం జరగటం యాదృచ్ఛికం కాదు. బుద్ధిపూర్వకంగానే చేసినపని. దీనికి ప్రతీకగా నాందీ ప్రస్తావన విచారణ జరిగింది – ప్రస్తుత గ్రంథంలో. శ్రీ యన – అన్న భ గణాద్యమైన ఉత్పలమాలతో ప్రారంభం కావటంలోని రహస్య విచారణ చాలా బాగుంది. ప్రాచీన సంస్కృత నాటకాల నాందీ వ్యాఖ్యానాలు – ఇలాగే నడవడం ప్రసిద్ధమే. ఎందుకీమాట అన వలసి వచ్చిందంటే, ఈ 'భగణ' విచారణ 'అతి'గా కన్పించవచ్చు గదా! అందుకని నాటక వ్యాఖ్యానాలు చూచినవారి కిదేమీ 'వింత'గా కన్పించ దనటానికి. అలాగే ప్రస్తావనా విషయం కూడా. ఈ సందర్భంలో (పుట. 117) రచయిత్రి – "పురుషార్థ తరు పక్వ ఫలముచే శాంతము సూచితమైనది"– అని వ్రాయటం – విరాట పర్వం శాంత ప్రధానంగానే వ్రాయబడ్డదని, తర్వాత రస విచారణలో వ్యక్తం చేయటం – రెంటికీ పొంతన వుంది. ప్రస్తావనతో రస సూచన – ఋతు వర్ణనాదుల ద్వారా – చేయబడటం ప్రాచీన నాటకాల్లో వున్నది. ఇక్కడ తిక్కన్న గారు వాడిన పురుషార్థ తరుపక్వఫలం – తన పూర్ణ జీవితాన్ని సూచించటమే కాక – అదే భారత కథా పరమార్థంగా – అంటే సంపూర్ణ మానవజీవితంగా – చెబుతున్నారు. ఇంతేకాక, ఆమాట నన్నయ గారన్న – 'అమితాఖ్యానక శాఖలం బొలుచు'– భారతాఖ్య కల్పతరువును మూలంగా చేసుకొని వచ్చిందే. ఆ చెట్టు కాచిన పండే తిక్కన భారతం. పంచసంధులు వృక్షత్వ సూచకములే. ఇందుకే, నాటక పరిభాషలో బీజము, ఫలము అన్న అర్థవంతమైన శబ్దాలు ప్రయోగింప బడ్డవి. ఇందుచేత, భారతవృక్షం పంచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంధ్యాత్మకంగా వికసించింది. శాంత రసాత్మకమైన మోక్షఫలాన్ని అందిస్తున్నదని తిక్కన గారి మాట కర్థం. ఈ సూత్రాధారంగా ఈ ప్రస్తుత పరిశోధన పంచసంధులు మొదలైన నాటకీయ శిల్పాంగాలను సమన్వయించి చూపింది.

ఈ ప్రస్తుత గ్రంథంలో మరో విశేష మేమంటే, రాజానక కుంతకాచార్యుని ప్రకరణ వక్రతను తీసుకొని, తిక్కన కథానిర్మాణాని కన్వయించటం. ఇటీవల వచ్చిన పరిశోధనల్లో కుంతకాచార్యుని సిద్ధాంతాన్ని గ్రహించటం కన్పిస్తున్నది. ఇంతకు పూర్వం ఈ పద్ధతిలేదు. నిజానికి ధ్వన్యాలోకం తర్వాత కుంతకాచార్యుని గ్రంథం కంటె స్వతంత్ర గ్రంథం మరొకటిలేదు. ఇందుచేత, కుంతకాచార్యుని మార్గాన్ని బట్టి, సాహిత్య విమర్శ పెంపొందటం ఎంతైనా ఆహ్వానించ దగ్గ విషయం.

ఈ గ్రంథంలో మరొక ముఖ్య విషయం అంగాంగి రస విచారణ ఆధునిక విమర్శలో ఈ రస శబ్దం ఎంత కలుషితార్థంలో వాడ బడుతూందో, చెప్పటానికి వీలులేదు. రసము, ఆత్మ, మాయ - ఇలాంటివి అత్యంత శాస్త్రీయ విషయాలు. అత్యంత వ్యావహారికార్థంలో ప్రయోగింప బడటం చూస్తున్నాం.

తిక్కనగారు కావ్యరస నిష్ణాతులు. ఆ మహానుభావుని రచనలో నున్నంత రసధ్వని ఇతరత్ర కన్పించదు. అసలు భారతకథ విశాలమైనది కనుక, అంతకంటె రసాశ్రితమైన వస్తువు మరొకటి వుండదు. కవి రస స్వరూపవేత్త కానివాడు ఈ కథ జోలికి పోలేదు. ఇందుచేత భారతం మీద విమర్శ వ్రాయటమంటే రసశాస్త్రస్పర్శ లేని వారి కసాధ్యం. మరొక పెద్ద ప్రశ్న ప్రధాన రసమేది అన్నది. మరో ప్రశ్న ఇతర రసాలు దీనికెలా అంగము లవుతున్నా యన్నది. ఈ రస విచారణ మంతా కావ్యంలో నాయకాశ్రితంగా వుంటుంది. నాయకు డంటే పాఠకుడే. కనుక, నాయక విచారణ ఒకటి ముఖ్యాంశం. ఈ దృష్ట్యా ఈ గ్రంథంలో రస విచారణ చేయబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతంలో ప్రధాన రసం శాంతమే అన్న చిరంతన వాదానికి ఎదురు లేదు. అసలు శాంత రస విషయమే అద్భుతమైన విషయం. ఇహ - పర - జీవన సంగమ స్థానమైన భారతీయ సంస్కృతి అన్న చెట్టుకు కాచిన మధుర ఫలమిది. వేదాంత శాస్త్రంలో ఏది మోక్షమని చెప్పబడుతూందో, అదే అలంకార శాస్త్ర పరంగా శాంతమని చెప్పబడుతున్నది. భారతకథ అంతా తత్త్వాధారమైన ఐహిక జీవనాన్ని బహుధా వర్ణిస్తున్నది. ఇందుచేత, శాంతరస చర్చ చాలా క్లిష్టమైన విషయం. కానీ, కొందరు శాంతం కాదు ధర్మవీర మని అనడం వుంది. బహుశా, ఈ వాదం అభినవగుప్త పాదులకు పూర్వమే బయల్దేరింది. దీనికి దశరూపకమే ప్రాణం పోసింది. కానీ, ఈ ధర్మ నిర్వాదం నిలువలేదు. ఆ చర్చకిది సందర్భం కాదు. ఏమైనా, ఈ ప్రస్తుత గ్రంథం శాంతరసప్రాధాన్య వాదాన్ని సమర్థవంతంగా పోషిస్తున్నది. ఇతర రసాలు దానికెలా పోషకము లౌతున్నవో కూడా సునిశితంగా నిరూపితమైంది. ఆయా విషయాలు సహృదయ పాఠకులు అనుభవించ దగ్గవి.

ప్రాచీనాలంకారికుల మార్గానికి ప్రస్తుత గ్రంథం క్రొత్త తళుకుల వంతెన.

అనంతపురం,
10-10-85.

తుమ్మపూడి కోటీశ్వరరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుంటూరు శేషేంద్ర శర్మ,
హైదరాబాదు.

కావ్యే నాట్యాయమానే

ఏ సాహిత్య ప్రక్రియ అయినా లేక ఏక్రియ అయినా సమగ్రంగా నిర్వహింపబడితే అది ఒక శిల్ప నిర్వహణ అవుతుంది. డా॥ మంగమ్మగారి చేతిలో పరిశోధన ఒక శిల్పం అయింది. ఆమె "తిక్కన నాటకీయ శిల్పం" అనే గ్రంథం హాలేబీడు శాంతలేశ్వరాలయం లాంటిది. ఎక్కడ పట్టుకుంటే అక్కడ శిల్పస్పర్శ తగులుతుంది. అన్ని పేజీలు ఆమె రచనాకళ చేత ప్లావితమయ్యాయి. శాస్త్రజ్ఞత, సాహిత్యమర్మజ్ఞత, విశాల వైదుష్యము, జీవన తత్వ ధార్మనికత, సాధుత అనే పంచధాతువులతో చేసిన మూర్తి సాహిత్య విమర్శ. "తిక్క నాటకీయ శిల్పము" అనే గ్రంథం అలాంటి ఒక మూర్తి. ముఖ్యంగా ఆమె తన శాస్త్రజ్ఞతను సాహిత్యానికి అన్వయించే లాఘవం నన్ను చకితుడ్ని చేసింది.

"కావ్యే నాట్యయమాన ఏవ రసః" అనే గొప్ప ఆలంకారిక వచనం మీద లేచిన నిర్మాణం "తిక్కన నాటకీయ శిల్పం" ఈ ఒక్కమాటే చాలు ఆ గ్రంథాన్ని అన్య పరిశోధన గ్రంథాల్నుంచి విడదీసి విశిష్టం చేయడానికి. లోతైన కావ్య - శాస్త్రజ్ఞత ఉంటేగాని ఈ వాక్యం కనిపించలేదు. ఈ నాటి తెలుగు సాహిత్యక్షేత్రంలో కావ్యశాస్త్రజ్ఞానం అరుదనవచ్చు. ఈ పరిస్థితి ఆధునిక తెలుగు పండితుల సృష్టి. కట్టమంచి రామలింగారెడ్డిగారు ఇచ్చిన 18 వ శతాబ్దం ఇంగ్లీషు సాహిత్యపు దేశీ రూపమే ఇప్పటివరకూ తెలుగు సాహిత్య విమర్శగా చలామణీ అవుతోంది. శ్రీ కట్టమంచి విమర్శ షేక్స్పియరియన్ విమర్శ మాత్రమే గనుక, అందులో చర్చావస్తువు నాటకీయతే గనుక, ఆయన సాహిత్య సిద్ధాంతాల్లో అలంకారాలు కావ్యాలకు అప్రస్తుత ప్రసంగాలుగా భావింపబడ్డాయి గనుక, తెలుగులో వచ్చిన కథాకావ్యాలకు ఆయన పద్ధతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాగా అతికింది. తెలుగులో నన్నయభట్టు నుంచి తిరుపతి కవుల వరకు అలం కారాలు. అప్రస్తుతంగా భావించడానికి వీలైన కావ్యాలే వచ్చాయి. ఇలాంటి సాహిత్య సంప్రదాయం వల్ల కావ్యము, కవిత్వము, రసము, అలంకారము, అనే మాటల తత్త్వం అడుగున పడిపోయింది. కావ్యతత్త్వజ్ఞానం శూన్యమ యింది. తెలుగుదేశం శబ్దార్థ జ్ఞానమాత్ర పండితులకు జన్మ ఇచ్చింది. నేనె రిగిన వరకు ఒక్క పాటిబండ మాధవరాయ శర్మ గారే దీనికి అపవాదము. భావకవిత్వ యుగంలో వచ్చిన కవులు కూడా కావ్యతత్త్వవిదులు. ఇక మిగతా కాలమంతా కావ్య స్పృహ మొలకెత్తడానికి వీలుగాని ఎడారి. ఈ నాటికీ ఈ వాతావరణం మారక పోవడం చేతనే కతిపయ కవుల్లో కూడ అకవిత, అలం కార విరోధత ప్రధాన లక్షణం! ఇది నిజమైన కవికి జీవ సమాధి.

ఇలాంటి వాతావరణం లోనుంచి డా॥ మంగమ్మగారు "కావ్యే నాట్యా యమాన ఏవరసః" అనే సూర్యబింబం లాంటి - క్తిని ఉద్భవనం చేశి అది ఆధారంగా ఒక ఉద్గ్రంథం నిర్మించడం ఆశ్చర్యమే కాకుండ ఆనందప్రదం కూడా. మొదటిసారి రసకావ్యాలు వేరు అలంకార కావ్యాలు వేరు అని భంగ్యంతరేణ చెప్పిన కీర్తి ఆమెకు దక్కింది. ఈ పుస్తకం అందుచేత ఆమె శాస్త్రజ్ఞతకు ఆమె కావ్యతత్త్వ నేతృతకు సంకేతము.

రస సముదాయోహి నాట్యం ... కావ్యే నాట్యాయమాన ఏవ రసః — రస సముదాయమే నాట్యము, కావ్యం నాట్యాయమానమైనప్పుడే రసము అని అభినవగుప్తుడు ప్రతిపాదించినప్పుడు దాని అర్థం, రసము నాట్యంలోనే ప్రధా నము కావ్యంలోకాదు అని చెప్పినట్లే, తత్ ద్వారా రసప్రసక్తి లేని కావ్యాలు కూడ ఉంటాయని చెప్పినట్లే. అవి ఏమిటో వాటి తత్త్వమేమిటో తెలుసు కోడానికి మార్గం చూపించే మాట అభినవగుప్తుడు చెప్పినది. అది మరొక ప్రపంచానికి ద్వారాలు తెరుస్తుంది. ఆ లోకపు ఆకాశంలో అలంకారమే సూర్యుడు. ఈ స్పృహలేక పోవడమే ఆధునిక సాహిత్య విమర్శలో ఉన్న గొప్ప అంగవైకల్యము. అది వేరేకథ —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎప్పుడో క్రీ. పూ. భామహుడు కావ్యాల్ని నిబద్ధములు అనిబద్ధములు అని రెండుగా విభజించాడు. అందులో నిబద్ధకావ్యాలు నాలుగు తెగలన్నాడు; " సర్గ బంధోభినేయార్థం తథై వాఖ్యాయకా కథే అనిబద్ధంచ కావ్యాది తత్పునః ప్రబంధోభ్యతే. " నిబద్ధ కావ్యాన్నే వామన రాజశేఖర ఆనందవర్ధన అభినవ గుప్తాదులు ప్రబంధమని కూడా అన్నారు. నిబద్ధ కావ్యాలకు భామహుడు పంచసంధులు ప్రధాన లక్షణంగా చెప్పాడు. "పంచభిః సంధిభిర్యు క్తం నాతి వ్యాఖ్యేయ మృద్ధిమత్"– మహాకావ్యమని ఈ నాడనబడే సర్గబంధానికి. ఏ మహాకావ్యశబ్దం పూర్వం సర్గబంధానికి విశేషణ మాత్రమో ఆ సర్గబంధానికి లక్షణం చెపుతూ ఈ మాట అన్నాడాయన. పంచ సంధులు కథకే ఉంటాయి. కనుక పంచసంధులు లక్షణంగా చెప్పడంచేత కథ ఉండాలని చెప్పినట్లయింది.

పంచసంధులు కథయొక్క స్థూల శరీరాన్ని వర్ణించే కథా పరిణామ దశలు, సూక్ష్మశరీరాన్ని వర్ణించే విభావానుభావ వ్యభిచారిభావాలు. కథసూక్ష్మశరీరాన్ని వామనుడు సందర్భమన్నాడు, ఆనందవర్ధనుడు విషయమనీ సంఘటన అనీ అన్నాడు. అభినవగుప్తుడు సంఘాత విశేషమన్నాడు– సంఘటనను సూక్ష్మవిశ్లేషణ చేస్తే వచ్చేవి విభావానుభావ వ్యభిచారిభావాలు! రెండువిధములైన విభావంలో ఒకటి ప్రతమతః మూలభూతమైన దృశ్యమానమైన నాయికా నాయకులనే ఆలంబన విభావము. రెండు– వాళ్ళని క్రియాప్రేరితుల్ని చేశే అదృశ్యమైన మలయమారుత చంద్రికాదులనే ఉద్దీపన విభావము. మిగతా రెండింటిలో ఒకటి అయిన విభావము. సామాజికుడు చూచి తాదాత్మ్యం పొందడానికి దారిదీశే చెమర్పు గగుర్పాటు ఇత్యాది దృశ్యమాన భౌతిక వికారాలు. రెండు– వాటికి మూలమైన భయము. నిర్వేదము క్రోధము ఇత్యాది అదృశ్యహేతువులైన వ్యభిచారి భావము. ఇట్లా దృశ్య అదృశ్యములైన విభావానుభావ వ్యభిచారి భావము లనే దినుసులతో వండిన వంటే సంఘటన. ఈ సంయోగము నుంచి సంభవించేది రసోత్పత్తి. రసము అంటే ప్రేక్షకుడు దృశ్యంతో తాదాత్మ్యం పొందడం– ఈ సమాచారం నుంచి పుట్టే జ్ఞానం ప్రకారం. సంఘటన (అంటే కథ) లేని కావ్యాలు చదివి ఎంత రసవత్తరంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంది ఈ కావ్యం అనడం తప్పు! ఈ విధంగా రసము కథ నిబద్ధ కావ్యాల్లో అంటే ప్రబంధాల్లో అవిభాజ్యములు.

అయితే రసము మూలతః భామహుడు చెప్పిన అభినయార్థమనే నాట్యానికే సంబంధించినది. అభినయ ప్రధానమైన అభినేయార్థము లేక నాట్యము కేవలం దృశ్యము. శ్రవ్యము కాదు. దాన్నే ఈరోజుల్లో నాటకమంటున్నాము. కానీ ఆ రోజుల్లో నాటకము శమ్యరాసకస్కంద నాది వివిధ అభినేయార్థాల్లో ఒకటి. భామహుడికి పూర్వం అన్ని కావ్యశాస్త్ర గ్రంథాలు నాట్యాన్ని గురించే రాయబడ్డాయి. నాట్యశాస్త్ర కర్తల్లో చివరివాడు భరతుడు. భరతుడి తర్వాత ఈ దేశంలో నాట్యశాస్త్రం ఎవ్వడూ రాయలేదు. శ్రవ్యకావ్యాల్ని గురించే శాస్త్రం రాశారు. శ్రవ్యకావ్యం అలంకార ప్రధానము. రసప్రధానం కాదు. కనుకనే నాట్యశాస్త్ర రచనా యుగానికి స్వస్తి చెప్పి భామహుడు శ్రవ్య కావ్యానికి మొట్టమొదలు శాస్త్రం రాస్తూ ఆ గ్రంథానికి కావ్యాలంకారము అని నామకరణము చేసి అలంకారశాస్త్ర రచనా యుగం ప్రారంభించినాడు. ఇక అక్కడ్నించీ ఈ దేశంలో అలంకార చర్చే జరిగింది గానీ రస చర్చ జరగలేదు. (మళ్లీ ఆనందవర్ధనుడు కెలికే వరకూ.)

దృశ్యకావ్యంలో అభినయం సామాజికుడ్ని తాదాత్మ్యస్థితికి చేర్చినట్లు శ్రవ్యకావ్యంలో అలంకారం శ్రోతను తాదాత్మ్యస్థితికి చేరుస్తుంది. అభినయంలో దృశ్యత ఎలాగో అలంకారంలో శ్రోతృత అలాగ; ఒకటి భౌతిక దృశ్యత, రెండవది మానసిక దృశ్యత. పామరుడికి శ్రోతృత కంటే దృశ్యత సన్నిహితం. కథ అభినేయార్థ జాతిది గనుక మూలతః భౌతిక దృశ్యతా ప్రదాయకం. లోకం ప్రౌఢ పామరజన మిశ్రమం అవడంచేత శ్రవ్య కావ్యంలో పూర్వులు అలంకారాన్నీ కథనీ కలిపి ప్రయోగించారు. తొలి కావ్యాలైన రామాయణ భారతాలు ఈ పద్ధతినే అవలంబించాయి. ఈ పద్ధతినుంచి కేవలం అలంకార ప్రధాన కావ్యాల అవతరణ వరకు దీర్ఘకాలీన కావ్యయాత్ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్యం ఎప్పుడూ అలంకార కావ్యాలకు రసకావ్యాలకు మధ్యా, ప్రౌఢ వర్గాలకూ పామరవర్గాలకూ మధ్యా పెండ్యులం లా ఊగిస లాడుతూ ఉంటుంది. మనకు ఈమధ్య, యూరోపులో వచ్చిన రొమాంటిక్ యుగం అలంకార కావ్య యుగం. లోకంలో అనేక రొమాంటిక్ యుగాలు వచ్చాయి. మనదేశంలో ఋగ్వేద కవిత అలంకార కావ్యాలు అయితే రామాయణ భారతాలు రసకావ్యాలు. కాళిదాసు మేఘ సందేశంతో మళ్లీ రెండో రొమాంటిక్ యుగం వచ్చింది. తెలుగు సాహిత్యంలో మనుచరిత్ర లేక పినవీరభద్రుడి శృంగార శాకుంతలము తెచ్చిన మార్పు మనకు మూడో రొమాంటిక్ యుగము. రాయప్రోలు తెచ్చినది నాలుగో రొమాంటిక్ యుగము. ఇలాగే అన్యదేశాల్లో కూడా వెతికితే కన బడుతాయి.

ఇలా రెండు ధ్రువాల మధ్య ఊగిసలాడే లోలకత్వం సాహిత్యానికి ఆర్థిక రాజకీయ కారణాల చేత గానీ అంతర్గత స్వభావం మూలంగా గానీ సంభవించ వచ్చు. అంతే-దృశ్యకావ్యాలు ప్రయోగ ప్రధానములు; ప్రయో గము నటీనట రంగస్థలాది సంరంభాధీనము. కనక ప్రేక్షకుడు పరతంత్రుడు; యథేచ్ఛ లేనివాడు. శ్రవ్యకావ్యశ్రోత అంత పరతంత్రుడు కాడు. లిపి వచ్చిన తర్వాత స్వతంత్రుడనే చెప్పాలి. ఇలా శ్రవ్యకావ్యాల అధిరోహణ ప్రారంభి స్తుంది. భామహుడి కాలానికి సాహిత్యం ఆ దశ చేరిఉంటుంది.

సర్గబంధము, అభినేయార్థము, ఆఖ్యాయిక, కథ అని నిబద్ధ కావ్యాలు నాలుగు, అనిబద్ధం ఒకటి అని – భామహుడు కావ్య వర్గీకరణ చేశాడు. అందులో పంచసంధ్యాది అభినేయార్థ లక్షణాలే అన్యనిబద్ధ కావ్యాలకు వర్తి స్తాయి గనుక ఆమాట క్లుప్తంగాచెప్పి, అనిబద్ధ కావ్యాన్ని ప్రధానంగా తీసు కొని అట్టి అనిబద్ధ కావ్యాల్లో కావ్యతకు మూలమైన వక్రోక్తి లక్షణాన్ని దానికి సంబంధించిన గుణదోషరీతి శయ్యాపాకాది విషయాన్ని గ్రంథమంతా చర్చిం చాడు. వక్రోక్తి యొక్క అనేక రూపాంతరాలే అలంకారాలనే నిగూఢ మర్మాన్ని మొదట చెప్పినవాడు భామహుడు. అనిబద్ధ కావ్యానికి వక్రోక్తే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాణభూతమని వక్రోక్తిని అనిబద్ధ కావ్యలక్షణంగా చెప్పాడు. "అనిబద్ధం పునర్గాథా శ్లోక మాత్రాది యత్పునః యుక్తం వక్ర స్వభావోక్త్యా సర్వ మేవైత దిష్యతే" అన్నాడు.

ఆధునిక కవిత్వమంతా అనిబద్ధ కవిత్వం (అంటే ముక్తకం)-ఒక్కటే విశేషం- అసమగ్రి అలంకారమయిన ప్రతీక అలంకారంతో కలిపి ప్రయోగింప బడుతూ ఉంటుంది. ఆధునికయుగంలో యూరోపులో నిష్కథా కవిత్వమయిన రొమాంటిక్ కవిత్వం మొదట కాళిదాసు మేఘ సందేశం మాదిరి కథాలేశంతో లేక "సందర్భ" లేశంతో ప్రారంభించింది. సందర్భ లేశ మూలంగా భావం ఉంటుందేగానీ భావము రస పర్యవసితం కాదు. కనుకనే రొమాంటిక్ కవిత్వ ప్రభావంతో మన తెలుగులో వచ్చిన భావ కవిత్వానికి ఆ పేరు వచ్చింది. రొమాంటిక్ కవిత్వమనే పేరుకంటే భావ కవిత్వమనేపేరే ఆ శాఖ కవిత్వానికి సార్థకంగా ఉంది. రొమాంటిక్ కవిత్వం తర్వాత ప్రపంచంలో వచ్చిన కవిత్వ మంతా కథారహిత అనిబద్ధ కవిత్వమే. దాని తత్త్వం తెలుసుకోడానికి భామహాలంకారం అమోఘంగా పనిచేస్తుంది. ఆధునిక కవిత్వ వ్యాధులన్నిటికీ భామహాలంకారంలో చికిత్సలున్నాయి. భామహాలంకారం చదవని వాడు దురదృష్ట వంతుడన్నా కావాలి. దుష్టుడన్నా కావాలి.

శ్రవ్యకావ్య లక్షణం చెప్పిన భామహుడు గ్రంథారంభంలోనే అభినేయార్థానికి లక్షణం అన్యులు చెప్పారు. ఇక్కడ చెప్పబడదు అని ముందుగానే అభినేయార్థాన్ని తనరచనలోనుంచి తోశివేశాడు. దాన్నే దండి అనుసరించాడు. "మిశ్రాణి నాటకాదీని తేషామన్యత్ర విస్తరం." అన్నాడు. అట్లాగే వామనుడు "తల్లక్షణం నాతీవ హృద్యమితి ఉపేక్షిత మస్మాభిః తదన్యతః గ్రాహ్యం" అన్నాడు. ఉద్భటుడు తన అలంకార సారసంగ్రహంలో అత్యంత స్పష్టంగా చెప్పాడు. అలంకార ఏవ కావ్యే ప్రధానమితి ప్రాచ్యానాం మతం." ఇలా ఈ మార్గం చాలాకాలం అనుసరింసబడిన తర్వాత ఆనంద వర్ధనుడే ఈ స్పష్టతకు భంజకమైన పని చేశాడు. ముక్తకాల్లో కూడా రస

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్వహణ కావాలన్నాడు. "ముక్తకేషు ప్రబంధేషు రసబంధాభినివేశినః కవయో దృశ్యంతే యథాహ్యమరు కస్యక వేర్ముక్తకాః శృంగార రస నిష్యందినః ప్రసిద్ధాఏవ" అని కూడా చెప్పాడు.

వామనుడే పూర్వం అలంకారశాస్త్రం వ్రాసినా అందులో అనిబద్ధం ప్రకాశించదని చెప్పాడు: "నానిబద్ధం చకాస్త్యేక తేజః పరమాణువత్"(1-29). ఈ చినుకులే ఆనందవర్ధనుడి గాలివానగా మారింది. కనుకనే ఈ గందరగోళం నివారించడానికి కావ్యజ్ఞానం సరళం చేయడానికీ అభినవగుప్తుడు "రస సముదాయోహి నాట్యం-కావ్యే నాట్యాయమాన ఏవరసః" అని చెప్పాడు.

ఈ తాత్పర్యం తోనే డా॥ మంగమ్మ గారు విరాటపర్వమనే నిబద్ధ కావ్యంలో నాట్యాయమాన భాగాల్ని ఉల్లేఖించి వాటిలో ఉన్న నాట్యాయమానతని చూపించడమే "తిక్కన నాటకీయ శిల్పము" అనే తన గ్రంథంలో చేశినపని. ఇది చాలా శాస్త్ర దర్శిత ఉన్న కావ్యయము. ఈ గ్రంథము అత్యంత శ్లాఘాపాత్రమని నా నిష్కృష్టమైన అభిప్రాయము.

హైదరాబాదు.
12-9-85.

గుంటూరు శేషేంద్ర శర్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Prof. S. V. Joga Rao
M.A., Ph. D., D. Litt. (Hony.)
National Professor of Telugu
Past Principal, A C L Colleges
Andhra University, WALTAIR.

సహృదయ భూమిక

లోకములో తిక్కనవంటి మహాకవి మహావ్యక్తి ఎక్కడో ఎప్పుడోగాని పుట్టడు. ఏరి కోరి భగవంతుడు స్వయముగా వచ్చి – వత్సా, వరమిచ్చెద నిచ్చ వచ్చినది కోరి కొమ్మనగా–కొమ్మన కొడుకు బ్రహ్మానందపదస్థితి నిమ్మ నినాడు బ్రహ్మానంద సహోదరమైన రసానందమును ఆంధ్రావళికి తానే చుబ్బన చూరలుగా అందించినవాడు–బారవైచినది మొదలు భారత భారతీ సముద్రము దరియంగ నీదిన మహానుభావుడు. అంతటి భారతమును అనర్ఘ శిల్పానేకమార్గాభిరామముగా నంతరించి, "నా పుట్టుకృతార్థతం బొరసె"– అనగాతన జన్మ తరించిపోయినదని విశ్వసించిన మహాభాగుడు. ఏవం విధాపూర్వ భావనా భవ్య హృదయు డింత మంది ప్రపంచ కవులలో నా కింకొక్కడు కన్పట్టడు.

మన కసలు మహాభారతము వ్యాసభగవత్ప్రసాదమే యైనను దానిని అఖండ ప్రతిభా ప్రాగల్భ్యమున ముందు తనదిగా చేసికొని తదుపరి మనదిగా చేసినాడు కవిబ్రహ్మ తిక్కన.

ఆ మహామహుని భారతకృతిలో ఆద్యమైనది విరాటపర్వము– అది "హృదయాహ్లాది," "ఊర్జిత కథోపేతంబు," "నానారసాభ్యుదయోల్లాసి". ఆ పర్వంలో ఆయన పరిఢవించిన శిల్ప ప్రౌఢిని సమీక్షించుట యన్నది తన డాక్టరు పట్టా పరిశోధన నిబంధమునకు విషయముగా నిర్దేశించుకొన్నారు మంగమ్మగారు. కూలంకషమైన కృషిచేసినారు. అసలు బ్రహ్మ చతుర్ముఖుడే. విశ్వతోముఖమైన దీ కవిబ్రహ్మ శిల్పము. ఒక్క మొగమే గల సరస్వతి చతుర్ముఖు నెట్లు ముద్దుపెట్టుకొన్నదో గాని, మంగమ్మగారు మాత్రము కవిబ్రహ్మను బహుముఖముగా ముద్దిడుకొని తత్సముఖమునకు సహృదయులను గూడ చేర్చిరి.

అంతటి తిక్కనగారికి నా మనస్సుమనస్సులు.
ఇంతటి మంగమ్మ గారికి నా సహృత్సాధు వాదములు.

వాల్తేరు,
30-8-85.

యస్వీ. జోగారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ ఎస్. అక్కిరెడ్డి, ఎమ్. ఏ., పిహెచ్. డి.,
రీడరు, తెలుగు శాఖ, మద్రాసు విశ్వ విద్యాలయం,
మద్రాసు - 600 005.

వ్యాస శిల్పం.

కేవలం పట్టా కొరకు పరిశోధన చేసేవారు కొందరయితే, సత్యాన్వేషణ దృష్టితో పరిశోధనలు సాగించేవారు మరికొందరు. రెండవ కోవకు చెందిన పరిశోధకురాలు డా॥ బి. మంగమ్మ.

చిలుకూరి నారాయణరావు గారితో ప్రారంభమైన విశ్లేషణాత్మక పరిశోధనలో క్రమేపి ప్రమాణాలు పడిపోతున్నాయని నేటి పరిశోధకులు భావిస్తున్నారు. ఈ భావనకు మినహాయింపు "తిక్కన నాటకీయ శిల్పము." (విరాట పర్వము) అనే పిహెచ్. డి., సిద్ధాంత వ్యాసం. పరిశోధకుని ప్రతిభా వ్యుత్పత్తులు పరిశోధనాంశాన్ని ఎన్నుకోవడంలోను, దత్తాంశాల్ని సేకరించడంలోను, వాటి విశ్లేషణలోను, ఆ విశ్లేషణ వల్ల తెలియవచ్చే సత్యావిష్కరణలోను కొట్టవచ్చినట్లు తెలియవస్తాయి.

పైని పేర్కొన్న సిద్ధాంత వ్యాస ప్రధానాంగాలన్నింటిని సమానంగా తీర్చిదిద్ది సిద్ధాంత వ్యాస శిల్పం ఇలా ఉండాలని "తిక్కన నాటకీయ శిల్పము" అనే సిద్ధాంత వ్యాసం ద్వారా భావి పరిశోధకులకు మార్గం చూపారు డా. మంగమ్మ. అందుకే ఆమెను అభినందిస్తున్నాను. ఆశీర్వదిస్తున్నాను. మున్ముందు అనేక ప్రామాణిక గ్రంథాల్ని ఈ రచయిత్రి వెలువరించాలని ఆశిస్తున్నాను.

మద్రాసు,
2-10-85.

అక్కిరెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యం. అంజన రాజు, యం.ఏ., బి.ఎడ్.,
ప్రిధానాచార్యులు,
ప్రభుత్వ జూనియర్ కళాశాల,
నార్పల.

శుభాశీసులు

"నాటకీయ శిల్ప" సౌధ నిర్మాణాన్ని, ఆద్యంతమూ చూశాను.

చెల్లాయి ఒక్కొక్క శిల్పకళికనూ- చిత్రిక పట్టి, దానిపై సంక్లిష్టమైన ఆకృతుల్ని తీర్చి దిద్ది, నగిషీ చేసి తయారు చేసింది. అలాంటి ఖండాలు ఒక రాశి కయ్యాయి. కొన్నింటితో పునాదీ, నేలబారూ ఏర్పడ్డాయి(భూమిక). మరికొన్ని సోపానాలయ్యాయి. (నాటకశిల్పం) నేలబారుపై వర్ణనాశిల్పమూ, అలంకార శిల్పమూ, ఛందః శిల్పమూ, సంస్కృతాంధ్ర భారత పరిశీలనమూ నాలుగు స్తంభాలు కాగా మనోజ్ఞమైన కవితాశిల్పమనే లోగిలి ఏర్పడ్డది. దీనిపై హృదయ రంజకంగా రస శిల్పం సంశోభిత మయిన పైకప్పుగా కూర్చబడి, తిక్కన నాటకీయ శిల్ప సౌధం కనులవిందు చేస్తున్నది.

సౌధపు అందచందాలకు ముగ్ధుణ్ణవడమే నాకు తెలిసినది. లోతు పాతులు నన్ను మించినవి. భాషా చమత్కృతులకూ, పాండితీ గరిమకూ గీటురాళ్ళయిన వివిధ అంశాలను గూర్చి ప్రస్తావించే సాహసమూ, చొరవా నాకు లేవు. అందుకు "భాషా పరశేష భోగు" లున్నారు.

"Wonder grows where knowledge fails" అనే నానుడి నాకు బాగా వర్తిస్తుంది. పరిజ్ఞానం లేని పసిప్రాయంలో "కీచకవధ" బయలునాటకంగా చూశాను. కీచకవేషధారి భీమవేషధారి కన్నా ప్రేక్షకులను, ముఖ్యంగా పసివారిని, ఎక్కువగా ఆకట్టుకొన్నట్టు నాకింకా జ్ఞాపకం. కీచకుని లోని దౌష్ట్యాన్ని, భీమునిలోని పరాక్రమ పటిమనూ సమభావంతో నేచూచా•

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనాడు— కీచకుడెందువల్ల దుర్మార్గుడో మా పసిమనసులకు బోధపడక. ఈ ఇద్దరి అట్టహాసం ఒకే స్థాయిలో వుండేది. ప్రతినాయకుడూ నాయకునికి తీసిపోలేదు, నాటక నిబంధనలన్ననుసరించి.

చెల్లాయి చేతిలో "కీచకవధ" ఘట్టం పొందిన treatment చక్కగా వుంది.

విలాసక్రియాజనితమైన కీచకుని దుర్మార్గ ప్రవృత్తి వాణ్ణి కలకాలం మననివ్వదని సూచన ప్రాయంగా ఒకటికి రెండుసార్లు హెచ్చరించింది. మాన భంగాన్ని మించిన విపత్తు మరొకటి స్త్రీకి ఉండబోదని ద్రౌపదికి తోడు నిలిచింది. అంతటి భీమసేనుడూ కోపోద్రిక్తతలకు లోనుగాక, అన్నగారి కనుసన్నల సూచన లర్థంచేసుకొని అదనుకై వేచి, కీచకుణ్ణి మట్టుపెట్టడం విపులీకరించింది. ధర్మరాజు నాయకత్వానికి నీరాజనా లిచ్చింది. ఆయన శాంతికాముకత్వానికి రూపకల్పన చేసి విరాటపర్వంలో జాలువారుతూన్న రసం శాంతమని నిర్ద్వంద్వంగా ఋజువుచేసింది.

విమర్శ ప్రక్రియకు Right Perception విధిగా వుండాలి. ఎప్పుడు ఏవేపునుంచీ ఏ ప్రేరణ వస్తుందోనని ఏమఱుపాటు లేకుండా శ్రద్ధాళువై ఉండాలి మనసుకు తోచిన నూతన భావాలను సరళంగా చెప్ప గలగాలి. ఎదుటివైపు నుండీ రాబోయే ప్రతి విమర్శలకు సమాధానాలిచ్చి నిలవగలగాలి. ఈ అంశా లన్నింటిలోనూ చెల్లి నిష్ణాత అయిందని నా నమ్మకం. ఆమెను "ఇంతటి మంగమ్మ"గా తీర్చిన జ్ఞానవారాశి డా. కోటీశ్వరరావు గారు వదాన్యులు.

చెల్లాయికి ప్రతిపనీ కొంత ఆలస్యంగా చెయ్యడం అలవాటు. 10 గంట లకు వెళ్లవలసిన రైలుంటే 9-55 కుగాని ఇంటినుండి బయల్దేరదు. కాని, అదేమి చిత్రమో ఏనాడూ ఏదీ మిస్సవలేదు. ఈ శిల్ప రచన కూడ నిర్ణీత కాలం లోనే ముగించింది. వ్రాత ప్రతుల్ని సమకూర్చడంలో నావల్లే కొంత ఆలస్యం జరిగింది. లేకుంటే మరికొన్ని రోజులు ముందుగానే వెలుగుచూచి ఉండేది, ఈ గ్రంథం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రచన ముగించి మూడు వసంతాలు గడిచేయి. సాహితీవనంలో ఈ మూడేళ్లగా ఆమె మరో మొక్క కూడ నాటలేదు. ఇదే మొదటి కృషి. చివరి కృషి కారాదని నా ఆకాంక్ష. రచనా వ్యాసంగానికి విధిగా కొంత సమయాన్ని వెచ్చించి, పలువురి మన్ననలు పొందమని మనసారా ఆశీర్వదిస్తున్నాను.

ఆరాధ్యదైవమైన ఆ వేణుగోపాలుడు ఆమెకు కోరినవీ, కోరనివీ వరాలిచ్చి పెంపు చేయాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నాను.

నార్పల,
3_10_85.

ఇట్లు
అన్నయ్య, అంజనరాజు.

—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య గందం అప్పారావు
తెలుగు శాఖ,
మద్రాసు విశ్వవిద్యాలయము,
మద్రాసు

ఆంధ్ర సారస్వత ప్రపంచమున సర్వతోముఖ ప్రజ్ఞాశాలి తిక్కన. ఈతడు వ్యాసభారతమును తన మూసలో పోసికొని రసవత్కావ్యముగా నిర్మించిన కవితాకళానిధి. శ్రీనాథుడు "వాక్ప్రౌఢి తిక్కయజ్వ ప్రకారము రసాభ్యుచిత బంధమున నొక్కొక్కమాట" అని చెప్పి తిక్కన రచనయందలి రసాభ్యుచిత బంధమునకు గల విశేషము నుగ్గడించెను.

తిక్కన తన విరాటపర్వము గూర్చి "హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు నానా రసాభ్యుదయోల్లాసి" అని ఆ పర్వమందలి ప్రత్యేకతను వివరించినాడు. ఈ పద్యమందలి విశేషము లన్నియు అతడు రచించిన అన్ని పర్వములందు నున్నను చతుర్థమగు విరాటపర్వము మేటియని స్పష్ట మగుచున్నది.

విరాటపర్వము ముఖ్యముగ అందలి కీచకవధ ఘట్టము తిక్కనార్యుని రసమయ సృష్టికి ప్రతిబింబమై ప్రకాశించుచున్నది. ఈపర్వము నాతడు ఒక ప్రబంధముగా, ఒక శ్రవ్యనాటకముగా జేయ నిశ్చయించి, ఇందు వస్త్వైక్యత సాధించెను.

విరాటపర్వమున మహాబలశాలి యగు భీమసేనుడు నాయకుడు. సర్వ సుగుణాలంకార శోభిత శృంగార రసదేవత ద్రౌపది నాయిక. ఇందలి సందర్భములు సన్నివేశములు అత్యంత సహజ సుందరములై పాఠకలోకము నలరింపజేయును.

తిక్కన తానుగ ఏదియు చెప్పడు. అంతయు సంవాద మూలమున నడిపించును. ఇది తిక్కనలోని ప్రత్యేకత. ఈతని సంభాషణము లన్నియు చిన్నమార్పులతో నంకమందలి సంభాషణముల వలెనుండును. సంభాషణములు మాత్రము చెప్పి యూరకుండక ఈతడు పాత్రల శరీరములందలి కానవచ్చు ఆంగిక విశేషములను అత్యంత మనోహర రీతిని వర్ణించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కన పాత్రోచిత భాష. భావ తీక్ష్ణత నిచ్చు మెత్తని అచ్చ తెలుగు మాటలకూర్పు. మృదుమార్గమున శృంగారవర్ణన. స్వభావోన్మీల చాతుర్యము. నాటకీయ రచన – అనన్య సామాన్యమని చెప్పనొప్పును.

తిక్కన వర్ణనలు అత్యంత సహజ సుందరములై హృదయాహ్లాదకరముగ నుండును. ఈతడు వర్ణన చేయునపుడు సాధారణముగ సీసపద్యములు వాడును. కీచకవధ ఘట్టమున ద్రౌపది సౌందర్య వర్ణన కొంచె మతిగా నున్నదని చెప్పక తప్పదు. ద్రౌపది పాత్ర యందు తిక్కనకు గల అత్యంత గౌరవమే దానికి కారణమేమో!

తిక్కన కథాప్రారంభమున చెప్పిన పద్యము "మహిత సముజ్జ్వలా కృతులు మానధనుల్ మాన్య అంగనా సహితముగాగ..." అను పద్యమే విరాటపర్వ శ్రవ్య నాటకమునకు నాంది అని చెప్పనొప్పును. ఇందలి వస్తువు బీజరూపమున ద్రౌపదిని చూచి కీచకుడు మోహించుట – దాని పర్యవసానము కథయందు క్రమముగ బిందువు మున్నగునవి చూతుము.

డా॥ మంగమ్మ గారు వ్రాసిన ఈ పరిశోధన గ్రంథము "తిక్కన నాటకీయ శిల్పము (విరాటపర్వము) ఒక క్రమ పద్ధతిలో నడిచినది. తిక్కన విరాటపర్వముపై యనేక పరిశోధన వ్యాసములు వచ్చినవి. ఎన్ని వచ్చిన నేమి? పరిశోధన అనగా పూర్వమున్న దానిపై నూతనాంశాలను ఆవిష్కరించుట కదా? డా॥ మంగమ్మ పరిశోధనలో అక్కడక్కడ కొన్ని నూతనాంశములున్నవి. తిక్కన నాటకీయ శిల్పము. రసశిల్పము గూర్చి చర్చించిన విధము చాలాబాగున్నది. శిల్పము మొదలగు వాని గూర్చి పూర్వాలంకారికుల నిర్వచనములను తిక్కన కవితా శిల్పమున కన్వయించి చర్చించుట అత్యంత ఉచితముగానున్నది. డా॥ మంగమ్మ పరిశ్రమను సహృదయ పండిత లోకము తప్పక గుర్తించ గలదని నమ్ముచున్నాను. డా॥ మంగమ్మ ఇట్టి పరిశోధన గ్రంథములు పెక్కువ్రాసి ఆంధ్ర సరస్వతికి కానుకలగా నర్పించ గలరని ఆశించు చున్నాము.

మద్రాసు
28–10–85

గంధం అప్పారావు

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

I ప్రథమ ప్రకరణము : భూమిక

1. నాటకీయ శిల్పము - నిర్వచనము 1
2. ద్వితీయాశ్వాస ప్రాముఖ్యము 5
3. మూలానువాద భేద పరిశీలనము 15
4. వర్ణనా శిల్పము 31
5. అలంకార శిల్పము 41
6. ఛందఃశిల్పము 54
7. రసశిల్పము 82
8. నాటకీయతను గూర్చి పలువురివిమర్శకుల అభిప్రాయము 104

II ద్వితీయ ప్రకరణము : నాటక శిల్పము

1. నాంది 112
2. ప్రస్తావన 115
3. అంక నిర్మాణము - రంగాలంకరణము 118
4. విరాటపర్వ కథా నిర్మాణము - కుంతకుని ప్రకరణ వక్రత 137
5. పతాకా స్థానకము 145
6. కథాకాల విచారణ 153
7. పంచ సంధులు 158
8. నాయకుడు 177

III తృతీయ ప్రకరణము : కవితా శిల్పము

1. సంస్కృతాంధ్రభారత భేద పరిశీలనము (ఆశ్వాసము 1, 3, 4, 5) 188
2. వర్ణనా శిల్పము 236
3. అలంకార శిల్పము 266

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. ఛందః శిల్పము-

శార్దూలము 301
మత్తేభము 313
చంపకమాల 324
ఉత్పలమాల 336
కందము 349
సీసము 363
తేటగీతి 381
ఆటవెలది 388

IV చతుర్థ ప్రకరణము - రసశిల్పము

1. ఆశ్వాసానుక్రమ రస నిర్ణయము 398
2. రస స్వరూప చిత్రణము. 407
సంస్కృతాంధ్ర భారత రస పరిశీలనము. (అనుబంధము)
3. వర్ణనాలంకార ఛందస్సులను భిన్న జీవులందు ఏకైక సూత్రమగు ప్రాణము అను నాటకీయతచే ఆత్మ యను రసమును అభివ్యక్తము చేయు విధము. 450
ఉపయుక్త గ్రంథములు
తప్పొప్పులు

——

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ప్రకరణము.

భూమిక.

1. నాటకీయ శిల్పము.

"కావ్యేపి నాట్యాయ మాన ఏవ రసః కావ్యార్థ విషయేహి
ప్రత్యక్ష కల్ప సంవేదనోదయే రసోదయః ఇత్యుపాధ్యాయాః"[1]

శ్రవ్య కావ్యమునకు ప్రయోగావకాశము లేదు. అది పొందగలది ప్రయోగత్వమును మాత్రమే. ప్రయోగత్వముగూడ పొందని శ్రవ్యకావ్యము వలన రసము సంభవింపదు. శ్రవ్యకావ్యము ప్రయోగత్వము పొందుటయనగా నాట్యాయమాన మగుట. దాని యర్థము ప్రత్యక్ష కల్పమగుట - భావము రూపింపబడి యనుభూతమగుట. కావ్యార్థము కావ్యగత పాత్రములచే చక్కగా అభినయింపబడినపుడు ప్రత్యక్ష కల్పమగును. ఆలంబ నోద్దీపన తటస్థ రూపమున త్రివిధములైన విభావములును. చిత్తగాత్ర వాగ్బుద్ధ్యారంభ రూపమున చతుర్విధములైన యనుభావములును చక్కగా వర్ణితము లైనచో కావ్యము నాట్యాయమానమై రసవంతమగును. కావ్యము నాట్యాయమాన మైన దనగా కావ్యరచన నాటకీయమని అర్థము.

తిక్కనగారి రచన నాటకీయ మనుటలో భంగ్యంతరమున రసప్రధాన మనుటయే. "కావ్యము రసప్రధాన మనుట" వాల్మీకినాటి మాట. "నాట్యము రసప్రధానమనుట" భరతునినాటిమాట. "నహిరసాదృతే కించిదర్థ ప్రవర్తతే" నాట్యరసమును విడిచి యే యర్థము నుండదు. కావ్యార్థ విషయమున ప్రత్యక్ష కల్ప సంవేదన ముదయించినపుడు రసోదయమగునని భట్టతౌతుల యభిప్రాయము.

1. అభినవ భారతి—అభినవగుప్తుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కనగారు రసాసక్తి వర్ణనాశక్తి ప్రౌఢోక్తిగల మహాకవి. ఆయన కావ్యరచనామార్గము నాటకీయము. భరతముని కావ్యార్థమనగా, అభినవులు ఆ కావ్యార్థము రసమే యనగా తిక్కనగారు "కావ్యరసము" అను మాటను ప్రచారము చేసిరి. శ్రవ్యకావ్యమును దృశ్య కావ్యకల్పముగా తీర్చి తెలుగు కవులకు రసవత్కావ్య రచనా మార్గము నుపదేశించిరి. అదియే నాటకీయ విధానము.

శిల్పము అనగా కౌశలము. కుశలునిధర్మము కౌశలము. శిల్పశబ్దము శీలధాతు నిష్పన్నము. శీలధాతువునకు అభ్యాసము., సమాధి యని యర్థములు చెప్పబడినవి. అభ్యాసము బాహ్యప్రయత్నము. సమాధి యాంతరప్రయత్నము, అభ్యాసమువలన కౌశలరూపశిల్పము, సమాధివలన నైపుణరూపశిల్పము సిద్ధించును. అనగా క్రియాసిద్ధమైన శిల్పము కౌశలము. మానస సిద్ధమైన శిల్పము నైపుణ్యము. ఈ ద్వంద్వమెవ్వనిలో నిబిడీకృతమైయుండునో వాడుకవి. సమాహిత చిత్త వ్యాపారమే మానస శిల్పము. దానికే భావన యనిపేరు. సాధ్యమైనదాని సిద్ధికి అనుకూలమైన వ్యాపారము భావన. భావన సాధ్యము, సాధనము, ఇతి కర్తవ్యత యను మూడంశములతో కూడియుండును. సాధ్యము రసము లోకోత్తరానందము: సాధనము కావ్యము-కవి కర్మ. ఇతి కర్తవ్యత ఛందోలంకారాది పరికర కల్పనము. ఆలంకారిక పరిభాషయందు భావన ప్రతిభలయొక్క వ్యాపారముగాచెప్పబడినది. అది కావ్యోత్పాదనమైన కవియొక్క మానసిక వ్యాపారము. కావ్యనిర్మాణ సంకల్పనాత్మకము. భావనా వ్యాపారము వలన కావ్యము మనస్సునం గల్పింపబడును. "సంకల్పం కర్మ మానసం"[1]

నాట్య కర్మ నిర్మాణమునందలి నటవ్యాపారము శిల్పమను అభిప్రాయమును కాళిదాసు వ్యక్తముచేసెను. కావ్య నిర్మాణమునందలి కవి వ్యాపారము శిల్పమనవచ్చును.

1. అమరసింహుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అమలోదాత్త మనీష నేను భయ కావ్యప్రౌఢిఁ బాటించు శి
ల్పమునన్ బారగుడన్ గళావిదుడు"... అని తిక్కన నిర్వచనోత్తర రామాయణ పీఠికయందు చెప్పుకొనెను. అనగా ప్రౌఢ కావ్య నిర్మాణమునం దలి కవి వ్యాపారము శిల్పమని స్పష్టముచేసెను. "కవిర్మనీషి" యను న్యాయమున "మనీష" యనగా కవి శక్తియైన ప్రతిభ. తిక్కనప్రతిభ యుదాత్తము. అట్టి ప్రతిభాశక్తిచే ఆయన ప్రౌఢకావ్యమును నిర్మించును. ప్రౌఢియనగా రసమయత్వము. కావ్యము ప్రౌఢిని పాటించుట శిల్పము. ఆ శిల్పమునందాయన పారగుడు. ఆయన కళావిదుడు. కళ యనగా సౌందర్యము-రసము. విషయి యందలి యానందమే విషయమునందలి సౌందర్యము. ఆనందము సౌందర్యము నొక్కడే. ఈయంశమునే George Santayana యను కళావేత్త "Beauty is objectified pleasure"-ఆనంద వ్యక్తియే సౌందర్యము-అని చెప్పెను. తిక్కన రసవేత్త. రసాశ్రయమైన ప్రౌఢకావ్యమును నిర్మించుటయందు కవి బుద్ధిపూర్వకముగా చేయు ప్రయత్నము శిల్పము. తిక్కన శిల్పమునఁ బారగుడు. శిల్పముయొక్క పారము రసము. తిక్కన రససిద్ధుడు. రసస్వరూపము, రసవ్యంజక సామగ్రి స్వరూపము, సామగ్రి సంయోజన స్వరూపము సమగ్రముగా నెఱింగినవాడు.

కావ్యమును నాట్యాయమానముచే రసవంత మగునట్లు ప్రయత్నము చేయుటకు వలసిన ప్రతిభ నాటకీయశిల్పము. అందును కథార్థము పాత్రముఖముగ నభివ్యక్తము గావలయును. నాటకీయశిల్పము బాహిరము, ఆంతరికము నని ద్వివిధములు. నాందీ ప్రస్తావనాది నాటక నియమముల పాటించి చేసిన రచన బాహిరము. సన్నివేశ చిత్రణలు, పాత్రల ఆంగికాభినయాదులు, విభావానుభావములు, రసోత్పాదన, వర్ణనా చిత్రణ, కథా చిత్రణయందు ఆశ్వాస విభజన, పద్యము నడపుతీరు ఆంతరములు. ఇవి యన్నియు రసోన్ముఖము లగునపుడు పాఠకుని మనసులో వస్తుసాక్షాత్కారముజరిగి తదనుభూతిపరమైన రసము నాస్వాదించి ఆనందసిద్ధుడగును. అపుడే శ్రవ్యకావ్యము నాటకీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగును. అనగా కవి తీసికొన్న కవితాసామగ్రి రసపుష్టి చెందవలెను. కావ్యమును రసవంతమగునట్లు చేయు ప్రయత్నము నాటకీయ శిల్పము.

కీచకవధ ఘట్టమునందలి నాటకీయశిల్పమును పై యంశముల ఆధారముగా నామమాత్ర పరిశీలన నిందు జరిపి ఆయా శిల్పములందు సమగ్ర పరిశీలన చేయబడును.

విరాటపర్వము చక్కని నాటకము, అందు కీచకవధ ఘట్టము చక్కని అంతర్నాటకము. ఈ యంతర్నాటకమున ప్రధాన నాయకుడు భీముడు. శ్రేష్ఠులైన నాటక కర్తలెల్లరు తమ నాటకములలో నేదో ఒక యంకమున కెక్కువ ప్రాముఖ్యము నిచ్చి వ్రాయుట గలదు. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలమున చతుర్థాంకమని ప్రాచీనమతము[1], భాసుని ప్రతిమానాటకమున తృతీయాంకము, అదేవిధముగ తిక్కన విరాటపర్వ ప్రతి యాశ్వాసము నంకమునుబోలినది. అందు ద్వితీయాశ్వాస మెక్కువ ప్రాధాన్యము గలది.

మూలమున జీమూతుడను మల్లునితో భీముడు యుద్ధము చేయుట సమయపాలన పర్వణిలోనే ముగిసినది. "కీచకవధ పర్వణి" కీచక ప్రవేశము తోనే ప్రారంభమగుచున్నది. ఉపకీచకమరణము నీపర్వమునందే చేర్చబడినది.

శిల్పము పాటిబండి మాధవశర్మగారి "ఛందశ్శిల్పము" ఆధారముగా వ్రాయబడినది.

1. పంచమాంకమని ఆధునికులు - విశ్వనాథ సత్యనారాయణగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ద్వితీయాశ్వాస ప్రాముఖ్యము.

ఆంధ్రమున సమయ పాలన మంతయు (పాండవులు విరాటరాజు కొలువుం జేరుట) ప్రథమాశ్వాసమునందే చెప్పబడినది. ద్వితీయాశ్వాసము పాండవులు విరాటునికొలువులో అన్యోన్యము సహకరించుచు, సకలజన హృదయానురంజకముగ మెలగుచుండిరను విషయము సంగ్రహముగ జెప్పి, భీముడు మల్లునితో యుద్ధముచేయుటతో ప్రారంభమయినది. ఇందు కథానాయకునే మొదట ప్రవేశపెట్టుట జరిగినది. ఇది నాటకానుసరణము, ప్రతి వీరుండు దండనాథుండు, బల గర్వితుండు, సింహబలుండును. అంతటివాని దుదముట్టింపబోవు నాయకుని దర్ప ప్రత్యక్షీకరణముకొఱకే - భీమ మల్లుల యుద్ధము. ఉత్తరోత్తర జరుగబోవుయుద్ధమున జయము నాయకునదే నని వ్యంగ్యముగ సూచితము. భీముని యుత్తమ నాయకత్వమున కిది బీజప్రాయము. ప్రేక్షకులకు తొలిచూపులోనే మంచి వీరుడనెడి విశ్వాసము కలుగుట కవకాశమున్నది. అనగా భీముడు ప్రేక్షకుల హృదయముల జూరగొనుచున్నాడు.

పిదప కీచకుని ప్రవేశము. వాని నడక తీరు, బలగర్వము ప్రేక్షకులలో అసహనము, విముఖత కలుగునట్లు చేయుటకాక మంచి సన్నివేశము. సింహబలుడు ద్రౌపదిం జూచెను. అంతియ ఆమెరూపమను నురిలోని మృగమయ్యెను. మన్మథుడను వేటగాడు వధింపకమానడు. గిలగిల తన్నుకున్నాడు. రక్షింపుమని సుదేష్ణ శరణుజొచ్చెను. సోదరుని పైని మమకారముతో ఆమె రక్షింతుననెను. కాని యా రక్షణ చివరకు భూలోక స్త్రీలకుశాశ్వత రక్షణ యైనది.

ద్వితీయాశ్వాసమే తరువాతి కథ నంతటిని జరిపించినది. స్త్రీ విషయముగ రాత్రి గూఢ యుద్ధమున కీచకుడు మరణించుట - అనగా ఆ స్త్రీద్రౌపతియైయుండును. కీచకుని భీముడు గంధర్వునిపేర జంపియుండునని[1] యాలోచించుటకు కారణభూతమై దక్షిణోత్తర గోగ్రహణములకుదారి తీసెనది. అజ్ఞాతవాసానంత

1. సింహబలుడు, భీమసేనుండు, శల్యుండు, హలధరుడు సమానబలము గలవారు. తక్కిన వార లాతనికి దవ్వుల చోటుల వారు."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రము పాండవులు బయల్పడుటకు కారణమైనది. రాబోవు వీరరసమునకిచ్చట రౌద్రము మెట్లు కట్టు చున్నది.

ద్వితీయాశ్వాసము కీచక వధతో ముగించి, తృతీయాశ్వాసము ఉపకీచకుల వధతో ప్రారంభించెను. తృతీయాశ్వాసము కీచక వధ సంబంధముతోనే ప్రారంభ మగుచున్నది - నాటకమున నంకావతారము వలె.

మూలగ్రంథము నందలి తాత్పర్యము చెడకుండ యథారీతి గాక నాటక పద్ధతిలో నాశ్వాసవిభజన చేయబడి చక్కని సన్నివేశ నిబిడత్వ మలవడు నట్లు తీర్చబడినది. అంక నిర్మాణ మేర్పరచుకొనుటయు పూర్వాపర సన్నివేశముల నడుమ చక్కని నిబిడత్వము నొనగూర్చుటకే.

శిల్పి యొక విగ్రహమును మలచునపుడు సాముూహిక సౌందర్యముననే గాక అంగాంగము లందును తన నిపుణత్వమును జూపి సౌందర్య ముద్భాసిల్లు నట్లుగ జేసి విగ్రహము మొత్తము నందగించు నట్లు జేయును. విగ్రహమున నంగాంగ సౌందర్య మెట్లు సాముూహిక సౌందర్య ప్రతిభాసిత్వమునకు కారణ మైనదో అదే విధమున ప్రతి యాశ్వాసము నందలి పటుత్వము, సౌందర్యము కావ్య పటిష్టతకు సౌందర్యమునకు హేతు భూతమగు చున్నది. అంగ భూతము లైన రసములు అంగరసము నెట్లు పోషించి యాస్వాద యోగ్యము చేయునో ఆశ్వాస విభజనము నందలి నిపుణత్వము కావ్యమునకు ప్రకృష్ట మైన బంధము వలన జిగిని, బిగిని కలిగించి ప్రకాశ మానము జేయును.

1. సన్నివేశ చిత్రణము : ప్రస్తుత రంగా లంకరణము భూత భవిష్యద్ కథార్థముల నూహింప జేయునదిగను. కథా గమనమున కుప కరించు నదిగ నుండిన సన్నివేశ చిత్రణ మనబడును. శ్రవ్యమును నాటకీ యముగ మార్చు సాధనములలో సన్నివేశ చిత్రణ ముఖ్యమైనది. ప్రథమ మున కీచకుని ప్రవేశ మొక చక్కని సన్నివేశము.

"మత్స్యపతి మఱందియుఁ దండనాథుండునుఁ గీచకాగ్రజుండును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపాభిమానియు నానాభరణ ధరణ శీలుండును, దుర్విదగ్ధుండును బలగర్వితుండును నగు సింహబలుండుఁ దన యప్ప సుదేష్ణకు మ్రొక్కంగ జనువాడ ద్దేవి కనతి దూరంబున నున్న ద్రుపద రాజ నందనం గనుఁగొని"-

కవి వర్ణించిన విశేషముల తోడనే కీచకుని పాత్ర ప్రాముఖ్యమంతయు విశద మగు చున్నది. రంగము మీద పాత్ర ప్రవేశించినది. "మ్రొక్కంగ జనువాడు"-కొంత దూరము విలాసముగ నడచి (దుర్విదగ్ధుండు గావున) నడచు చున్న పాత్ర టక్కున ఆగిపోవుట మంత్ర ముగ్ధుని వలె - ప్రేక్షకుల దృక్కులును ఆగినవి. వెంటనే ద్రుపద నందన దర్శనము. భీము మల్లుల యుద్ధముఁ జూచిన ప్రేక్షకుల నేత్రములకు వెంటనే బల గర్వితుండైన సింహబలుండు కన్పించుటచే భీముని ముందీ బలగర్వము నిలువదు సుమా యను భావము ప్రేక్షకులమదిలో కలుగును. ఈ ఘట్ట మంతయు భీమ కీచక ద్రౌపదుల ప్రాధాన్యము గలదను విషయము స్పష్టము. అప్పకు మ్రొక్కంగ జనువాడు - అనుటతో స్థలము అంతఃపురము.

మత్స్యపతి మఱందియు దండనాథుండును నను విశేషములు వీని సర్వాధికారిత్వమును - రూపాభిమాని, నానాభరణ శీలుండు - రసికత్వమును, స్త్రీలోలత్వమును, - దుర్విదగ్ధుండు బలగర్వితుండు - అనుటలో నదరు బెదరు లేని తనమును వ్యంజిత మగుచున్నవి. "అప్పకు" అనుటచే సుదేష్ణకు తమ్ముడు. పిన్నల యెడ పెద్దలకు మురిపెము. రూపాభిమాని యగుట వలన తన సౌందర్యము గాంచి యెదుటి వారు ముగ్ధులై కామింతురని దుర్విశ్వాసము, తదనుగుణమైన చేష్టలు వీనిని శృంగార రస నాయకునిగా జేసినవి. ఈ యల్పనాయకత్వము - వ్యతిరిక్త మైన భీముని యుదాత్త నాయకత్వమునకు కథలో నొక వ్యతిరేక సన్నివేశ నిర్మాణము కన్పించు చున్నది. ఇదొక నాటకీయ చమత్కారము.

ద్రౌపది వంటశాలలో నిదురించు చున్న భీముని గలిసి కొనుట మరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక చక్కని సన్నివేశము. "మంద మంద భాషణంబుల సంబోధించు పాంచాలి పాణి స్పర్శనంబున మేలుకని యిది యెవ్వరనపుడు నేనను సమ్మానిని యెలుగెఱింగి భీమసేనుడు"- మంద మంద భాషణంబుల సంబోధించినది. బిగ్గఅగా మాటాడిన పరు లెరుగుదురని భయము. కాని నిద్రిలో నున్నవాడు లేవలేదు. పాణిచే స్పృశించెను. మేలుకొనెను. చీకటి గదా - వచ్చిన దెవరో తెలియదు. అందుకని "ఇది యెవ"రనెను. ద్రౌపదియు క్లుప్తముగ "నేను" అన్నది. వచ్చినది నేను, గట్టిగ మాటాడకు మని హెచ్చరిక. భీమసేనుడు స్వరము గుర్తించెను. వారి సంభాషణ కొంత విచిత్ర ధోరణి యందే జరిగినది. ఈ సన్నివేశము ద్రౌపదికి భీముని యెడల గల చొరవ, పతులపై గల యనురాగము, పతుల ముందే పరాభవింప బడినను ప్రతీకారమునకు బూను కొనని వారి నుపాలంభించుట, వారికి గలిగిన యిక్కట్టుకు సానుభూతి, తనకు గలిగిన పరాభవమునకు దుఃఖము. ప్రతీకారము చేయని యెడల "నీరనైన, అగ్నినైన, విషంబు నైన మేను దొరగుదు"- అనుట స్త్రీ సహజ స్వభావము చక్కగ వ్యక్తీకరింప బడుచున్నది. లోకమునకు మిక్కిలి సన్నిహిత మైన విషయము.

అంతఃపురములో మొదట ద్రౌపది కీచకుల మధ్య సంభాషణము ఒక సన్నివేశము. చూపునకువ్రేగైన సౌందర్యము గలది ద్రౌపది. కాముకుడైన పురుషునిచేష్టలు, పరపురుషుని కన్ను తనపై బడుటచే పతివ్రత, అజ్ఞాతవాసిని, దాస్యములోనున్న స్త్రీ యొక్క మనోభావ పరివర్తనము కన్నులకు గట్టినట్లు వర్ణన. ద్రౌపది యందు మొదట భయమున దీనత్వము, క్రమక్రమముగా ధైర్యమలవడ ధిక్కారములోకాను సరణము. "మునుచెడిన రావణాదుల విని యెఱుగవేవివేక విహీనా! - ధిక్కారము, జుగుప్స వ్యంజితము.వివేక హీనా! యని అనవచ్చును. "విహీనా" యనుటలో వానియెడ గల ఛీత్కారము వ్యంజింప బడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభినయ చిత్రణ : అభినయచిత్రణ చతుర్విధములు.

(i) ఆహార్యము
(ii) సాత్త్వికము
(iii) ఆంగికము
(iv) వాచికము

(i) ఆహార్యము : ఆహార్యమను పదమునకు నేపథ్య సంబంధమైన కార్య కలాప మని యర్థము. ఇందు అంగ వర్తనము, వస్త్ర ధారణము, అలంకరణ మొదలైన వన్నియు చేరును. దీనినే ఆంగ్లమున Costumes and make-up అందురు. ఈ అభినయము పరిపూర్ణముగ నాటకము నందే చూడవచ్చును. కాని మహాకవి శ్రావ్యముగ వర్ణించ వచ్చును. ప్రథమ ప్రవేశమున కీచకుని వర్ణించిన తీరులో వాని వేష ధారణయు, తన యభిలాషంబు తేటపడం బలికిన కీచకునితో – "యీ యెుడ లీ చీర యిట్టి యేవపు జందంబు" – అని చెప్పుటలో సైరంధ్రీ వేషమును సూచించు చున్నది. కీచకునితో మాటాడు నపుడు సుధేష్ణాదేవి "ముసుగు వడ తను సంభావించు నెడ" – పురుషులతో (సోదరులైనా) రాచ స్త్రీలు పాటించు మర్యాద – "ముసుగు వడ" – అనుటలో సూచింప బడుచున్నది.

కల్లు దెచ్చుటకై ద్రౌపది కీచక గృహమున కరిగిన సమయమున కీచకుడు "హారములు చక్కగాఁ ద్రోచుచు", దుర్విలాసం బొడలికిఁ నొడఁ గూర్చుచుండ" – ఒడలికి దుర్విలాసంబు - గంధాది లేపనములు, పరిమళ ద్రవ్యాదులు పూసికొనుట - ఆహార్యమే. "తలచీర యాయితము నేసి" – నర్తనాగారము చేరుటకు సమయ మయ్యెనని ద్రౌపది యెఱింగింప నతడు "తలచీర యాయితము నేసి" – రుమాలు చుట్టు కొన్నాడు - పెళ్ళికి వెళ్ళు పెద్దమనిషి తీరు యిది. ఇదంతయు నాహార్యాభినయమే.

(ii) సాత్త్వికాభినయము: అభినయము లన్నింటి యందును సాత్త్వికాభినయము ప్రాధాన్యము గలది. సాత్త్వికాభినయము నందే నాట్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిష్ఠితమై యున్నది. నిజమునకు అభినయము నందు రోమాంచాదులే కాక సర్వ భావములును, సత్త్వ నిష్పన్నము లనియే చెప్పవచ్చును. కాని సూటిగ సత్త్వమునుండి నిష్పన్నము లగునవి కాన రోమాంచా ద్యష్ట భావములకే సాత్త్వికములని పేరు.

నిండు సభలో నందరు చూచుచుండగా కీచకుడు పరాభవించుటచే, ప్రియాంగన ద్రౌపదికి జరిగిన పరాభవమును కన్నులార గాంచిన భీముని సాత్త్వికాభినయము - అతని భయంకర మూర్తిని మన కన్నుల యెదుట ప్రత్యక్షీకరింప జేయుచున్నది.

"కనుగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల నంగము" - ప్రియాంగనను నిండుసభలో కూలదాచుట గాంచి కోప వేగముతోఁ గన్నులలో నిప్పులు రాలినవి. అంగములు కనలినవి. శరీరమంతయు నధికముగ జెమర్చినది. దంతములు పటపట లాడినవి. విరిగిన భ్రుకుటి విచిత్రముగ నర్తనము చేసినది. భయంక రాకర మూర్తియై నిలువ బడెను. సామాన్య నటుడయిన రంగముమీద మనోభావము నింత చక్కగా నభినయించ లేదేమో! సాత్త్వికాభినయము రౌద్రి రసమునకు దీప్తి నిచ్చినది.

(iii) **ఆంగికాభినయము:**- అనగా అవయవ చేష్టలు. చేష్ట మానవ స్వభావ బాహ్య వ్యక్తీకరణ. చేష్ట బాహుళ్యమున్న కథకు చిక్కదనము వచ్చును. అనగా రంగము నిత్యము చేష్ట బహుళము కానిదే ప్రేక్షకానుభవము పుష్టి చెందదు.

భీముడు కీచకుని జంపి ముద్ద జేసెను. ఆ విడ్డూరమును ద్రౌపదికి జూపుటకై అనలమును గూఢ యత్నమున దెచ్చి వెలిగింప, వింతయైన తీరులో బడియున్న పీనుగును చూచినది.

"చూచుచుఁ జేరి ప్రేల్మిడుచుచుం దల యూచి విలక్ష చిత్తయై
యా చపలాక్షి ముక్కుపయి నంగుళముం గదియించి" - చూచుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దగ్గఱకు చేరినది. పీడ విరుగడ యైనదని ఆశ్చర్యముతో ముక్కుపై వ్రేలుంచు కొన్నదట. అక్కజంబైన తీరులో బడియున్న పీనుగైనందున ద్రౌపది మనోగత భావములు పలుకు లేకనే చక్కగా మూకాభినయముచే[1] వ్యక్తీకరింప బడినవి.

(iv) **వాచికాభినయము** :- సుధేష్ణాదేవి ద్రౌపదిని కీచకు నింటినుండి ఆసవమును తీసికొని రమ్మనినది. ద్రౌపది తప్పించుకొన జూచినది. వీలుపడలేదు. చివరకు వెళ్ళెద నని సమ్మతించినది. అప్పుడు కవి ద్రౌపది యవస్థను చక్కగ వర్ణించినాడు.

“ అలసటఁ బొంది మాయ విధియా యని దైవము దూఱు నిత్తరిం”- మాయ విధియా యని దైవమును నిందించినది. నిస్సహాయత్వమున దిక్కెవ్వరు లేరని కన్నీరు ప్రవహించినది. తొట్రుపడుచు బెదరు డెందము గూడక

శ్రీరాముడు తన్ను పరిత్యజించెనని లక్ష్మణుని నోట విని సీత మూర్ఛిల్లి లేచిన సందర్భము.

(i) వడి మూర్ఛిల్లి మగుడ నొక వడికిం దెలివొంది బాష్పవారి కనుగవం
గడలు కొనుచుండ వాతెఱ తడుపుచు వెలవెల్ల నడుచు దల్లడ పడుచున్

(ii) పలు కుడిగి పెద్ద పొ ద్దాకుల దృష్టి మఱందిఁ జూచు; గొండొక నవ్వుఁ
దలయూచు; ముక్కుపై నంగుళ మిడు; వెఱగందు; వగలకుం గొలువిచ్చున్

(నిర్వచనోత్తర రామాయణము)

ఇది శుద్ధ మూకాభినయము. శోకమూకాభినయము నిట్లు వర్ణించిన కవి ప్రపంచమున నింకొక డుండెనో లేదో, సిద్ధహస్తుడైన అభినేత కూడ సాధింప జాలని నానా వ్యభిచారి భావ సన్నిపాత శబలితమై యాకస్మిక శోకాభివ్యక్తిని తిక్కనగారు శబ్దముచే నలవోకగా సాధించినారు.

(నిర్వచ నోత్తర రామాయణ పీఠిక - పాటిబండ మాధవ శర్మ గారు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దెచ్చుకొని కేవలము నన్ను ముట్ట నెవ్వరికి వచ్చునను ధీమసము - ఎంతయినను పతుల సమక్షమున నున్నది కదా - పతివ్రత. అందుకు ధీమసము.

ద్రౌపది కీచకుని రాత్రి సమయమున నర్తన శాలలో నొంటరిగా కలిసికొని రహస్య విధిని అనుభవించుమని చెప్పినది. కీచకుడు రాత్రి కొఱకు ఎదురు చూచుచున్నాడు. ఆ రోజు సూర్యుడు గ్రుంకడేమో నని యనుకొన్నాడు. సూర్యునిపై కోపము.

"మాయ రవి యేల గ్రుంకడొ యను నిట్టేల తడిసెనో" - యని దీర్ఘము సాగదీయుటలో కీచకునిలో అసహనము, ప్రేక్షకులలో హాస్యమును కలిగించుచున్నది, జాలి కలుగ వలసిన స్థానమున. ఇదియును వాచికాభి నయమే.

అలంకార చిత్రణ : కీచకుని పట్టు సడలించుకొని ద్రౌపది విరాటునిసభ వైపు పరుగిడుచు, వచ్చినది. కామాయత్త చిత్తుండును, గర్వోన్మత్తుండును గావున కీచకుడు ద్రౌపది వెంబడి వచ్చెను.

[1] "సమద వారణము జంగమలత వెనుగొని—"

మదించిన ఏనుగు, కదలుచున్న తీగను బట్టు విధమున, క్రూర దానవుడు భూచారి నిర్జర కాంతను బొదువ బోవునట్లు, ఘోర గృధ్రము సుకుమార నాగాంగనఁ బట్టు గతిని, అడవి పిల్లి బాల శారికమీదికి నరుగు విధమున, కీచకుడు ద్రౌపది వెంట బడెను. ఇందలి యుపమానములు పాఠకుని మనసున ద్రౌపదియెడ కరుణ భావమును, కీచకుని యెడ కోప భావమును మాలగా - కలిగించుచున్నవి. ఈ పద్య క్రమ నిర్వహణ దూరమున నున్న విషయమును పాఠకుని మనస్సునకు సన్నిహితము జేసి, తద్వారా రసా

---

1. తిక్కనగారి కవితా శిల్పము : అలంకారములు :

డా॥ కేతవరపు రామకోటిశాస్త్రిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుఘాలిని కలిగించుటకు వీలయినది. అలంకారములచే కావ్యార్థము సన్నిహిత మగుటయే గాక మరింత దీప్తిమంతమై రసోన్ముఖ మగుచున్నది. రౌద్ర రసమునకు బీజము పడినది. ఇక్కడ అలంకారముచేత నాటకీయత నిష్పన్నమైనది.

పద్య రచన : మహాకవుల రచనలో పద్యము ను అభినయించును. పద్యపు గతి, సమాస విన్యాసము, యతి ప్రాసముల విరుపులు పద్యమునకు ప్రాణము పోసి యభినయింప జేయును.

"అనుచున్ గ్రక్కున లేచి రోష కఠినంబౌ హాస మాసూతు నె
మ్మన ముద్వేగము బొంద జేయ బలసామగ్రిన్ సముజ్జృంభణం
బున వానిం దలపట్టి వంచుటయు నేపుం జేవయుం దోప వా
డనుమానింపక బెట్ట దల్చికొని కోపాటోపా దీప్తాంగుడై –"

నర్తనాగారము జేరిన కీచకుడు భీముని ద్రౌపది గా దలచి స్వోత్కర్ష చెప్పుకొన్నమీదట భీముడు ననుదాకిన నీవు ఇతర స్త్రీల జోలికి నిక వెళ్ళ వనుచు గ్రక్కున లేచెనట. గ్రక్కున – ఈ సమయముకొఱకు నిరీక్షించుచున్నవాడు. సమయభంగము కానివిధముగ కీచకుని తుదముట్టింప వలెను. అన్నగారి సూచన యిది. సమయము దొఱకినది. ఇంతవఱకు నోపికతో మనమున నణచికొని ద్రౌపది యను తలంపు గలుగజేయ దలంచి పరుండి యున్నవాడు. గ్రక్కున – మిక్కిలి లఘువుగా త్వరితముగా లేచెను. రోష కఠినంబౌ హాసము – హాసము – శత్రువునెడ ప్రత్యర్థి చూపు అవహేళనా విజృంభణము. అదియు రోషముచే కఠినమైనది. ఈ చేష్ట భీముని కోపోద్దీప్తిని వ్యంజించుచున్నది. కీచకునిలో నుద్వేగము గలుగ జేసినది. కోర్కి సఫలీకృతము కానున్నందున నిండు మనసుతో నున్నవాడు. భీముని చేష్టతో నుద్వేగము బొంది విదల్చుకొని కోపాటోప దీప్తాంగు డయ్యెను. భీముని కోపము పేర్చుకొనినది. కీచకుని కోపము అప్పటికప్పు డుదయించినది. తీవ్రత తక్కువ. కోపము తెచ్చుకోబడినది. అందులకే ఆటోపము. రెండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ త్తేభములు తలపడినవి. మ త్తేభ వృ త్తములో చెప్పుట సమంజసము. ఈ పద్యము రౌద్రరస స్థాయి వర్ణనము.

అనుచున్ - శత్రర్థక క్రియ. మాట పూర్తి కాకమునుపే అతడు గ్రక్కున లేచుట, భీమునిలోని ఆతురతను వ్యంజించుచున్నది. ప్రథమ పాదమున యత్యక్షరంబు "కతినంబౌ" - పదాంతమై కొంత విశ్రమించి తర్వాతి పదము వెంటనే ప్రారంభము కాకపోవుట అతడు నిలిచి చేసిన వికటాట్టహాసము కొంత సమయము తీసికొనినట్లు విలంబితము సూచించు చున్నది.

కాలము-ప్రదేశము (దేశ కాలములు): ఆంగ్ల నాటకము లందును Time, Place, Action- ఈ మేటి సమైక్యమున్నవాటిని ఉత్తమ నాటకములుగ పరిగణింతురు. స్థలము - విరాటనగరము. అదియు సుధేష్ణాదేవి యంతఃపురము. వంటశాల ఆ పరిసర ప్రాంతములోనే ఉండనోపును. నర్తనశాల - ఇది అంతఃపురమునకు దూరములోనే యుండవచ్చును. అంతయు విరాట నగరముననే. సమయము రమారమి రెండుదినములు. కీచకు డంతఃపురమునకు వచ్చి ద్రౌపది గాంచి కామమోహితుడై చివరకు ఆ దివసము లోననే నీ గృహమున కనిపెద అభిమతము తీర్చుకొనుమని సుధేష్ణ చెప్పగా వెడలెను, ద్రౌపది వెళ్ళినది, విరాట సభకు వచ్చినది - ఆ తతంగమంతయు ఆదినముననే. పరాభవింపబడిన ద్రౌపది రాత్రియే భీముని గలసికొని కీచకుని తుదముట్టించు నుపాయ మాలోచించినది. మరుసటిరోజు కార్యము ముగిసినది. రెండు పగళ్ళు, రెండు రాత్రిలు, రెండు రోజుల వృత్తాంతము. సమయ మెంత తక్కువ మైన నాటక ప్రదర్శన కంత యనుకూలము. స్థలమున నెక్కువ మార్పులు లేకున్న రంగాలంకరణము సులభము. షేక్స్పియరు 'Tempest' నాటక మంతయు నెక్కువగా పడవలోనే జరిగినది.

కావ్యార్థమును పాఠకుని మనసున ప్రత్యక్షీకరింపజేసి తాదాత్మ్యముతో రసానుభూతిని పెంపొందించుటకు చేయు ప్రయత్నము నాటకీయ శిల్పము.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. కీచక వధ

మూలానువాద భేదములు

సంస్కృత – ఆంధ్ర భారత కథానుశీలనము

కవి ఋతశిల్పి. వన్నెలు, చిన్నెలు తక్కువ. అందువలననే ఐతిహాసిక శిల్పులైన ఋషులు వస్తుశిల్పులు. దానిని గ్రహించి రస మూర్తులుగా దిద్దినది కావ్యనాటక శిల్పులు. వ్యాసుడు తాత్త్విక ధర్మ తత్పరుడు. తిక్కనగారు, కావ్యశిల్ప ధర్మ తత్పరుడు. ఋతశిల్పి కథను జెప్పు విధము తాతగారి పద్ధతి.[1]

మూలానువాదముల ఎడనెడ కన్పించు భేదములకు కారణము వ్యాస, తిక్కనల విభిన్న దృష్టియే. "వ్యాసుల వారిది తాత్త్విక దృష్టి, తిక్కన గారిది రసదృష్టి. లోకము నాశ్రయించి లోక విషయ మున్నదున్నట్లు కథ రూపమున చెప్పినవారు వ్యాసులు, ఔచిత్యానౌచిత్యముల నాలోచించి కథను ఆలంకారిక ముగా చెప్పినవారు తిక్కనగారు. ఆలంకారికముగ చెప్పుట కథను నాట్యాయ మాన మొనర్చుట. ఒకరు లోకధర్మి – మరియొకరు నాట్యధర్మి."[2]

ఏమాత్రమును చాటు, నీడలేని భగవద్విగ్రహమునకు నొక గుడి కట్ట వలయునను తలంపు వ్యాసుల వారిది. ఇట శిల్పదృష్టి తక్కువ. నిర్మితమైన గర్భగుడి చుట్టు వివిధ శిల్ప నిపుణత్వముల నభివ్యక్తము చేయుచు మిగిలిన దేవాలయ భాగ నిర్మాణము (ప్రాకార గోపురాదులు) తిక్కన గారిది. భక్తుల దృష్టి దేవాలయమునకు మరలించుట కన్నియు నవసరములే. కవి చెప్పదలచిన యంశము భగవంతుడు. ఆయంశమును కథారూపములో చెప్పుట గర్భగుడి నిర్మాణము. కేవలము కథ చెప్పినట్లుగా కాక ఆలంకారికముగ చెప్పుటకు చేయు ప్రయత్నము శిల్పమగు గోపుర ప్రాకారాదుల నిర్మాణము. ఇంతటి

---

1. అనుశాసన పర్వ పీఠిక – డా॥ తుమ్మపూడి కోటేశ్వరరావుగారు
2. నలదమయంతి కథాశిల్పము – ,, ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రియత్నము మానవుని దృష్టి భగవంతునిపై మఱలించుటకే. కేవల గర్భ గుడి మాత్రిముగానున్న దేవాలయములకు ప్రజల వారవడి తక్కువే. అంత మాత్రిమున శిల్ప నిపుణత్వము చూచి గర్భగుడిలోని భగవంతుని దర్శించక వెళ్ళువారు అరుదు.

ఈ విషయమును దృషిలో నుంచుకొనియే విషయ పరామర్శ జరుప బడును. మొట్టమొదట కీచకుని పరిచయము చేసిన తీరు గమనింప దగినది.

మూలము : తస్మిన్ వర్షే గత ప్రాయే కీచకస్తు మహాబలః
సేనాపతిః విరాటస్యద దర్శ ద్రుపదాత్మజం. (14-4)

అనువాదము : మత్స్యపతి మఱందియు, దండనాథుండును, గీచకాగ్ర జుండును, రూపాభిమానియు, నానాభరణ శీలుం డును, దుర్విదగ్ధుండును, బలగర్వితుండును న గు సింహబలుండు తన యప్ప సుధేష్ణకు మ్రొక్కంజను వాడద్దేవి కనతి దూరంబున నున్న ద్రుపదరాజ నందన గనుంగొని —

మూలము నందు మహాబలుడు, విరాటుని సేనాపతి కీచకుడు ద్రుపద తనయను జూచెనని మాత్రిమే చెప్పబడినది. మూలకథ కథానుగుణమై లోకానుసారియైనది. నాటకములో కథానాయకుడు రంగప్రివేశము చేసినపుడు వాని నడకలోనే వాని స్వభావము, ప్రాధాన్యము అభివ్యక్తమగును. తిక్కన గారు కీచకునిపట్ల నుపయోగించిన విశేషములే వాని స్వభావమును, కథలో వాని ప్రాధాన్యమును అభివ్యక్తము చేయుచున్నవి. శ్రివ్యకావ్యమైనను, విశేషములతోడనే అతడు రంగముమీద నడచిన తీరును కొంత ద్యోతము చేయక మానదు. మూలము నందు కీచకు డంతఃపురమున ప్రవేశించుటకు కారణములేదు. అనువాదమున తనయప్పయగు సుదేష్ణకు మ్రొక్కం జనువాడు- అని సందేహ నివృతి చేసియున్నాడు. లోకములో సహజములు, అసహ జములు అన్నియు నుండును. కావ్యమున పీలగునంత వఱకు ఔచిత్యము నకే ప్రాధాన్య మెక్కువ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకుడు ద్రౌపది జూచి వ్యామోహితుడై తన యభీష్టము నామెకు వ్యక్తము చేయగా నామె ఇయ్యకొనలేదు. సోదరి చెంతకేగి ద్రౌపదిని కూర్పకున్న తనకు మరణము తప్పదనెను. సోదరునిపైని మమకారమున నామె ద్రౌపదిని మధువు దెమ్మని నీకడ కంపెద. కోరిక దీర్చుకొనుమనెను. తమ్మునికిచ్చిన మాటను పాటించుటకై ద్రౌపదిని కీచకు నింటికి బొమ్మనుచు–

మూలము : ఉత్తిష్ఠ గచ్ఛ సైరంధ్రి కీచకస్య నివేశనమ్
పానమానయ కళ్యాణి పిపాసా మాం ప్రబాధతే – (15-10)

అనువాదము : కీచకుని యింట నెప్పుడు
వాచవి యగు బహువిధముల వారుణి గలుగున్
పేచని యిచటికిఁ గొని ర
మ్మా చూతము గాని నీ గమన వేగంబున్.

మూలమున సుధేష్ణాదేవి మహారాజ్ఞిగా కీచకుని యింటగల మద్యమును తీసికొని రమ్మని యాజ్ఞాపించినది. రాణులు సేవకురాండ్రను వేడికొనుట యుండదు గదా!

అనువాదమున తీరుమారినది. ఇట బుజ్జగించి పిల్లలచే పనిచేయించు కొను విధము – "చూతము గాని నీగమన వేగంబున్".– యనుటలో కన్పించుచున్నది. సాన్నిహిత్యము, ఆప్యాయత నొలుకబోయుచు పలికినది. ఇదంతయు నటనయే కదా! ఏవిధముగానైన ద్రౌపదిని కీచకు నింటికి పంపవలె. లేకున్న తనకు తమ్ముడు దక్కడు, ఒక్కొక్కప్పుడు ఆజ్ఞ కన్న ననునయమే కార్యసాధన కెక్కుడు తోడ్పడును.

వెళ్ళుటకు ద్రౌపది కిష్టము లేదు. కారణము కీచకుడు. అంతఃపురమున జరిగిన తతంగమే గనుక సుధేష్ణకు తెలియకుండ పోదు. అందుకే–

మూలములో: కీచకస్తు సుకేశాన్తే మూఢో మదన దర్పితః
సోఽవమంస్యతి మాం దృష్ట్వా న యాస్యే తత్ర శోభనే–
(15-14)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్కడకు వెళ్ళిన. కీచకుడు తనవమానించునని చిన్న పిల్లల తీరులో నిక్కచ్చిగా చెప్పినది.

అనువాదములో—

ఉత్పలగంధి నన్నుడుగు మొండ్లను బంపుము కల్లుదేర నే
సత్పథ వృత్తి నీకడన సంతతమున్ బహుమాన పాత్రినై
తత్పరతం జరించి యుచితంపుఁ బనుల్ దగఁ జేయగా కదు
షృత్పరివార యోగ్య పరిచారము మైఁ జనునట్టి దాననే-

వినయ మిళిత తిరస్కారము. మొదట సైరంధ్రిగా నియమింప బడు నపుడు చేసికొన్న నియమములు మరొక మారు గుర్తు చేసినది. ఆ పనికి నేను తగిన దానను కాను గదా. మరియొకరిని పంపుము. చెప్పిన తీరులో ఉదాత్తత. అభ్యర్థన వ్యక్తము.

వెళ్ళనని చెప్పిన రాజ్ఞ సమ్మతించునా? ఆమె యుద్దేశము తప్పక పంప వలెనని. అందుకే

మూలమున: నైవం త్వాం జాతు హింస్యాత్ స యితః సంప్రేషితాం మయా
ఇత్యుక్త్వా ప్రదదౌ పాత్రం సపిధానం హిరణ్మయం (15-16)

నాచే పంపబడిన నిన్ను అక్కడ యెవ్వరు హింసించరు - అని మూతగల గల బంగరు పాత్రను చేతి కందించినది. ఏమి చెప్పినను లాభము లేదు, తప్పక వెళ్ళుమని యాజ్ఞ.

అనువాదములో:

అక్కట యేను వేడ్కపడి యానెడు నాసవ మర్థిఁ దేరగా
నొక్క నికృష్టుఁ బంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో
సెక్కఁగఁ జేసి నిన్ను నవహీన విధాన నియుక్తఁ జేతగా
నిక్కమ యుమ్మలించి తిని నెయ్యము తియ్యము కల్మియే సఖీ-

లోకమున కొందరు తమ యంతస్తు దిగియైనను కార్యములను సాధింప వలంతురు. సుధేష్ణ తమ్ముని కొఱకు సైరంధ్రిని బ్రతిమాలుట యిట్టిదే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎట్టివారికి ద్రోహము తలపెట్టినను నది తియ్యగనే జేయుదురు. నీచములగు పనులకు నేను జాలనని మును జెప్పితిని గదా! ఇప్పుడు నన్ను వెళ్ళమనుట యేమి? — అని తిరస్కారమును వ్యక్త పఱచగా నేను ఎంతయు నిష్టపడి త్రాగు నాసవమును ఒక నికృష్టచేత దెప్పించుకొనె నిష్టము లేక — యనుటలో ద్రౌపదిని సేవకురాలిగా గాక సన్నిహితు రాలిగా మన్నించినట్టు. నెయ్యము తియ్యము కల్మియే సఖీ — అను మాటచే ద్రౌపది నోరు కట్టించినది. ఆమె ఇంకేమి పలుకును? ప్రియ స్నేహితురాలి కోరికను త్రోసిపుచ్చుట సమం జసమా? అందుకే మీరు కోరిన పని తప్పక చేయుదాన — అని యన్నది. ద్రౌపది సమ్మతిపై కాంచన చషకంబు నందించినది. సుధేష్ణాదేవి కౌటిల్య మును గూడ చాక చక్యముగా నెఱపినది.

స్వాగతంతే సుకేశాన్తే సువ్యుష్టా రజనీ మమ — (16-1)

మద్యము కొఱకు వెళ్ళిన ద్రౌపదికి, మూలమున కీచకుడు సహర్షముగ స్వాగతము పలికెను. అనువాదములో "దుర్విలాసం బొలికి" నొడగూర్చుచునే యున్నాడు. నానాభరణ ధరణ శీలుడు గదా మరి!

ఇత్యేతాం దక్షిణే పాణౌ సూతపుత్రః పరామృశత్ — (16—

స్వాగతము పలికి తన కోరికను దీర్చుమని దక్షిణ హస్తము పట్టుకొని నాడు. ఆమె విదల్చినది,

అనువాదములో:

"సింహబలుండు యంతరంగంబున నంతకంత కగ్గలించు తమకంబున దన్ను దా నెఱుంగక పయింబడి పట్టుకొనను"—

తన రక్షణార్థమై వెనుక వచ్చిన రాక్షసుని శక్తి తనలో ప్రవేశించి యుండుటచే వాని చేయి విదల్చి రభసమున బయటికి వచ్చినది.

సంప్రాం శరణ మాగచ్ఛద్ యత్రరాజా యుధిష్ఠిరః — (16-9)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకుని యింటినుండి బయలు వెడలి యుధిష్ఠిరుడున్న సభకు శరణు వేడుచు వెళ్ళినదట. ధర్మరాజు గదా, ధర్మమును రక్షించ గలడని. ధర్మ రాజు కాశ్రియ మిచ్చినవాడు విరాటరాజు గావున తనను కాపాడ గలడని యాశ.

అనువాదమున:

"విరాటుం డపుడు గొలువునికిం జేసి తత్సభా భాగంబు దెసకు వెసం బాఱిన"—

ఆ నగర పాలకుడు విరాటుడు. అతడు న్యాయము విచారించ వలసిన వాడు. విచారించు స్థలము కొలువు కూటము. ఆశ్రితులను రక్షించు వాడు. అందుకే వెస బాఱినది.

కాని ఆమె దలచినట్లు అక్కడ రక్షణ లభింపలేదు.

"పరోక్షం నాభిజానామి విగ్రహం యువయో రహమ్
అర్థ తత్వ మవిజ్ఞాయ కిం ను శ్యాత్ కౌశలం మమ"—(16-35)

రాజు బలహీనుడు. అదియును గాక సంపూర్ణముగ కీచకుని భుజ బల ముపై నాధార పడినవాడు. ఒక యనామకురాలికై తనకు రక్షకుడైన వాని నే విధముగ దండించ గలడు? అందుకే తన సమక్షమున జరుగని విషయము నకు న్యాయ మే విధముగ చెప్పుదునని తప్పించుకొన్నాడు. అచ్చమైన సామాన్య మానవుడు.

అనువాదములో:

"అనుడు విరాటుఁ డుల్లమున నక్కటికం బొలయంగ నంగనుం
గనుఁ గొని కీచకుం గినియగాఁ దగు సత్వము లేమిఁ జేసి సాం
త్వనములు పల్కి- రోష భరిత స్థితిఁ గుపిత మూర్తియైన యా
తని మది కుందువాపిన నతండును బోయె నివాస భూమికిన్"—

ద్రౌపది పొందిన పరాభవము విరాటుని మనమున నెంతయో జాలి కలి గించినది. అప్పటి ద్రౌపది స్థితి దయనీయ మైనది. కాని కీచకుని దండించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టకు తగిన సత్త్వము లేదు. కనుకనే స్వాంతన వచనములు పలుకుట. పాము చావకూడదు - కఱ్ఱ విఱుగకూడదు అన్నట్లు, తన యాశ్రమములో నున్న స్త్రీకి జరిగిన పరాభవము జూచియు నేమియు చేయలేని దుస్థితి. మనసు రోషముతో కంపించి పోయినది. విరాటు డతని ననునయింప ఇక అక్కడ నిలువక నివాస భూమి కేగెను. మనసు అయ్యో పాపమని నిట్టూర్చుచున్నది. పైగా అది ధర్మము కూడ. కాని నీవు చేసినది తప్పిద మనిన తాను సింహాసనము నధిష్ఠించు అర్హతను గోల్పోవును. తన్ను మాలిన ధర్మము మొదటికి చెడ్డబేరము కదా! ధర్మమునకు. దుర్మార్గమునకు వైరము. దుర్మార్గము గెలుపొంది నట్లున్నది. ఆలోచింపగా వ్యాసుని కాలపు సాంఘిక వ్యవస్థ వేరు. అందువలననే వ్యాసుల విరాటునకు, తిక్కనగారి విరాటునకు ధర్మము చెప్పు విషయమున భేదమున్నది. తిక్కన విరాటుని మానసిక సంఘర్షణను చూపించుచు, అతని మనస్తత్వమును, బలహీనతలను చక్కగా వ్యక్తపఱచెను. స్వభావ వ్యక్తీకరణలో తిక్కనగారి దిట్ట.

అట ధర్మరాజున్నాడు, ద్రౌపదియు నిల్చి యున్నది. ఆమె నక్కడ నుండి పంప వలసిన బాధ్యత తనపై నున్నది.

9693

"భర్తార మనుధంత్యః తం క్లిశ్యంతే వీరపత్నయః
శుశ్రూషయా క్లిశ్య మానాః పతిలోక జయంత్యుత."- (16-41)

విరాట ధర్మరాజుల పరిస్థితి యించుమించుగ నొకే విధముగ నున్నది. రాక్షస బలమునకు భయపడి రాజు ధర్మమును వ్యతిరేకించెను పరులచే భార్యయవమానితమైన రక్షింప వలసిన వాడు భర్త. భర్తగా కీచకు నెదుర్కొనిన తన రహస్యము బయటపడి తాము పాండవులుగా గుర్తింపబడుదురు. రహస్యము బయల్పడునని నిజసతి నవమానించిన వానిని వదలిపెట్టుటయా? అట్లు చేయుట పురుష ధర్మమునకు హాని. ప్రతీకారము తీర్చుకొన దలచిన. సమయ పాలన ధర్మమునకు హాని. ఒకటి గుండె. మరియొకటి శ్వాస కోశము. దేనిని వదలుకొనవలెను? క్లిష్ట సమస్య. వీరపత్నులు భర్తల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననుసరించుచు కష్టములను పొంది వారిని జయించు చున్నారని మెచ్చికోలు వాక్యములతో తన యశక్తతను వెల్లడి చేయుచున్నాడు. ప్రతీకారము తీర్చికొన దలంచు భీముని నివారించెను - రహస్యభంగమగు ననియే మెచ్చికోలుతో ద్రౌపది అక్కడి నుండి వెళ్ళలేదు.

" అకాల - జ్ఞాని సైరంధ్రి శైలూషిన విరోధిషీ
విఘ్నం కరోషి మత్స్యానాం దీవ్యతాం రాదీసంసది." - (16-43)

కాలాకాలము తెలియంగక శైలూషి వలె రాచకార్యములకు విఘ్నము కలుగజేయు చున్నావనెను.

సమాధానముగ ద్రౌపది -

" అతీప తేషాం ఘృణి నామర్థేஉ హం ధర్మచారిణీ
తస్వ తస్యైవతే వధ్యా యేషాం జ్యేష్ఠేஉష దేవితా " - (16-45)

అని పలికి రివ్వున సుధేష్ణ మందిరమునకు కోపముతో వెళ్ళినది. ద్రౌపది రాజసభకు పనిలేక నాట్యము చేయవలయునని వెళ్ళలేదు. ఆపద నుండి రక్షింపబడవలెనని విశ్వాసముతో వెళ్ళినది. అది జరుగక పోవుటయే గాక శైలూషి యని నిందింవ బడుట బాధ, కోపము కలిగించు విషయము. అట్టి సమయములలో కోపము వలన నోట మాటరాదు. అక్కడ నిలచి వారి ముఖము చూచుట కూడ యసహ్య మనిపించి అక్కడ నిలువక సుధేష్ణ మందిరమునకు వెళ్ళినది. ద్రౌపది ప్రవర్తన నుదాత్తత నాపాదించుకొన్నది. మహారాజ్ఞిత్వము ప్రకటిత మయినది.

అనువాదములో ధర్మరాజు ద్రౌపదిని జూచి,

" శంకనేడి ధిక్కరింపంగ జనునే " - చెపుమని మందలించెను ధిక్కరించుట ఏమి ? సభలో నిలువబడి రాజును నిందించెను. తిక్కన నాటి సామాజిక వ్యవస్థవేఱు అన్నాము గదా ! స్త్రీ బయటికి పోవుట తప్పు అసూర్యంపశ్య, స్త్రీకి నిర్బంధము లెక్కువ. అట్టి పరిస్థితి యందు పురుషు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్య నిలిచి గొంతెత్తి పల్కుట నేరము. అందుకనే ధిక్కరింపంగ జనునే – యనుట – వ్యాసుడు – ధర్మరాజు శైలూషి వలె రాజకార్యములకు విఘ్నము కలిగించు చుంటివనెను కాని ధిక్కరించు చుంటి వనలేదు. "గఱువ చందంబు తొలగుట "– ఆనాటి కులస్త్రీ రీతిని దొలగి–యని యర్థము. అంచులకే "పలు పోకలు బోవుచు విచ్చలవిడి నాట్యంబు నూపు చాడ్పున."– అని మందలించుట.

అప్పటి ద్రౌపది మనఃస్థితి పరిభవాగ్నిచే ప్రజ్వరిల్లుచున్నది. గోరు చుట్టుపై రోకటి పోటన్నట్లు ధర్మరాజు మందలింపు అగ్నిపై యాజ్యము పోసినట్లయినది. ద్రౌపది ఆ స్థితిలో నిలబడుటకు కారణము ధర్మరాజునకు జూదముపైగల ఆసక్తియే. మహారాజ్ఞి సామాన్య రాజమహిషికి సైరంధ్రిగా నూడిగము నేయవలసి వచ్చుట తత్కారణమే. సభలో నందరు చూచు చుండగా నొక నీచునిచే పరాభవింపబడుట – నిగ్రహమును కోల్పోయినది. అవధులను మఱచినది. భర్తనే ధిక్కరించి జూదరి యాలికి గరువ చందం బెక్కడిదని దెప్పి పొడిచినది. నటుని భార్య శైలూషి గాక మరేమి కాగలదు ?– అని ప్రశ్నించినది. ధర్మరాజునెడ ద్రౌపది నిర్లక్ష్యముచే చూచినది. తరువాత అటనుండి సుధేష్ణ మందిరమునకు వెళ్ళినది. సుధేష్ణాదేవి ద్రౌపది గాంచి విషయము తెలిసికొని –

"ఘాతయామి సుకేశాన్తే కీచకం యది మన్యసే
యోఽ సౌత్వాం కామ సమ్మత్తో దుర్లభామవ మన్యతే –" (16–50)

నీకు ఇష్టమయిన చంపించెద నన్నది. కాని తిక్కనగారి సుధేష్ణ

"దండితుం జేసి నీకు నాహ్లాదమొనర్తు" ననుటతో రాజ్ఞిత్వము నిలుపుకొన్నది. జఱిగిన పరాభవమును దలంచి దుఃఖించుచు –

"కీచకస్య వధార్థాయ వ్రతదీక్ష ముపాగతమ్ "– అన్నట్లు స్నాన భోజనాదుల నుజ్జగించిన దట, వ్యాసుల ద్రౌపది.

"అనిన సుధేష్ణయుఁ దత్పరిజనములు వెఱఁబొంది యెన్ని సాంత్వన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచనముల నెప్పినం దేరద మజ్జన భోజనములకుం జోరమ ద్రుపద సంభవ యెట్లున్ "-

తరువాత ప్రతీకారము చేయగలవాడు భీముడని దలంచి మహానస శాలకుఁ బోయి నిదురించుచున్న భీముని వ్యాసుల ద్రౌపది మేల్కొల్పిన తీరు-

" వీణేన మధురావాపా గాంధారం సాధు మూర్ఛతి
అభ్యభాషత పాంచాలీ భీమసేనా మనిందితా -"

[1] "ఉత్తిష్ఠోత్తిష్ఠ..."

వీణానాదమువలె మధురమైన స్వరముతో లేపినదట. అంతటి దుఃఖము లోనను ఆమె గొంతులోని మాధుర్యము పోలేదు. చచ్చిన వానివలె ఎందుకు నిద్రపోవు చున్నావు ? లేవెమ్ము - అనినది. వ్యాసుని కాలమున స్త్రీ పురుషులు సమానము. మంత్రద్రష్టయైన పురుషుడు సభలో నెంతటి గౌరవము పొందునో అంతటి గౌరవమును మంత్రద్రష్టయైన స్త్రీ కూడ పొందుచున్న కాలమది. భార్య భర్త అదుపాజ్ఞలకు లొంగియుండునది. అయినను సమానాధికారము కలది. అంతియకాక స్నేహితురాలి వంటిది. భార్యాభర్తలు స్నేహితులుగా నున్న కాలమది. భార్యను పరపురుషుడు అవమానించి నపుడు రోషముగల భర్తకు ప్రతీకారము తీర్చుకొనక నిద్రపట్టునా ? భార్య అర్ధాంగి. శరీరములో నొక భాగమునకు బాధ కలిగిన నిద్రరాదు కదా ! నిదుర బోవు చుంటివా ? ఏమనుకోవలయును ? మహామృగమువలె నిదురించు చున్నాడు భీముడు. చూచి ద్రౌపది కోపము భగ్గున మండినది. అందుకనియే చచ్చిన వానివలె - యని ప్రయోగించినది. ఈ ప్రయోగము ద్రౌపదికి భీముని యెడ గల చొఱవను చాటుచున్నది. తిరస్కారము నిర్లక్ష్యము కాదు.

మేల్కొన్న భీముడు " కేనాస్యర్థేన సంప్రాప్తా త్వరితేవ మమాంతికమ్ " - అని తెలియ నడ్డుగుచున్నాడు. ఏ యుద్దేశముతో నిటు వచ్చితి వన్నాడు.

1. చూ. అనుబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదములో —

" మందమంద సంభాషణంబుల సంబోధించు పాంచాలి పాణి స్పర్శనంబున మేలుకని యిది యెవ్వరనవుడు నేనను నమ్మాననిని యెలుంగెఱింగి భీమసేనుడు యాజ్ఞసేని కీచకు దురాచరణంబు నాకు ప్రకటించి వాని నిర్జింప నియోగించునదియై యరుగుదెంచెం గావలయు నత్తెఱం గిత్తెఱవ దాన చెప్ప వింపనని "— తలంచుట. ఇది నాటకీయముగ నున్నది. " ఇత్తెఱవ దాన చెప్ప విందు " నని భీముని మదిలో భావింప జేయుట. ఆమె నోటి నుండియే జరిగిన యుదంతము తెలిసికొన వలయునను ఉత్సుకత. కథానాయకుడు. జరుగ బోవు యుద్ధమునకు కావలిసిన ఉత్సాహము ఆతలంపు కలుగుటలో నున్నది.

భీముడు చెప్పిన రీతి కీచకుని నర్తనశాలలో రాత్రి సమయమున నొంటరిగా కలిసికొమ్మని యెడం బఱచినది. కీచకుడు సంతోషముగా సింగారించుకొనినాడు. అతడు ఆభరణములచే వెలిగిపోవు చున్నాడు. ఆ వెలుగు " నిర్వాణకాలే దీపస్య వర్తి మివదిదక్షతః "—

నియమానుసారము భీమకీచకులు నర్తనాగారము చేరుట :—

మూలము : " భీమో ఽథ ప్రథమం గత్వారాత్రౌ ఛన్న ఉపావిశత్
మృగం హరిరివాదృశ్యః ప్రత్యాకాంక్షత కీచకమ్. "— (22-38)

మృగము చెంతకు వెళ్ల సింహమువలె భీముడొక్కడు మొదట వెళ్లెను.

తిక్కనగారి భీముడు— " సతికేలు వట్టికొని జొచ్చెన్ భీముడత్యుగ్రతన్ "

సింగంబున్న గుహకు నతిశీఘ్రముగ వచ్చు మాతంగము వలె భీముడున్న యా నర్తనశాల లోనికి కీచకుడు ప్రవేశించెను. హరిణము కంటె మాతంగము పోలిక బాగున్నది. ప్రతివీరుడును ప్రధానవీరునితో సరితూగువాడై యుండవలెను. అందుకే కీచకుని గూడ మాతంగ మనుట.

వ్యాసుని దృష్టిలో సింహపు గుహ ప్రవేశించిన జింక మరి తిరిగి రాదని కదా। అదియు సమర్థనీయమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇరువురికి యుద్ధము ప్రారంభమైనది.

మూలము : "వాలి సుగ్రీవ యోర్భ్రాత్రోః పురేవ కపి సింహయోః
అన్యోన్య మపి సంరబ్ధౌ పరస్పర జయైషిణౌ." - (22-55)

అనువాదము : "ఇద్దరున్ భుజబలా టోపంబు మై నొండొరున్
మిగులం జాలక కొంతవడి మేమేఁ బోరిరుగ్రాకృతిన్."

వాలి సుగ్రీవులు స్త్రీ విషయమై యుద్ధము చేసినను అది బహిరంగము. అక్కడ తారయేగాక శ్రీరాముని ప్రేమేయమున్నది. స్వేచ్ఛ యున్నది. ఇక్కడ రహస్య భంగ భయ మిరువురిలో నున్నది. వందమంది గంధర్వులనైనను వధించగలనని ప్రగల్భములు పలుకు కీచకుడు ఒక్కడు ఎదురు పడినపుడు చంపవలయును గదా! అందుకని పట్టుదలతో యుద్ధము చేయుచున్నాడు. భీముడు వచ్చినదే కీచకుని వధించుటకు. ఒకరి కొకరు తీసిపోక యుద్ధము చేయుచున్నారు. [1] ఉత్తరదేశ ప్రతులలో ఈ శ్లోకములేదు.

భీముడు కీచకుని చంపి క్రింద పడవేసెను.

"నద్యంతంచ మహానాదం భిన్న భేరీ సమస్వనమ్
భ్రామయా మాస సుచిరం విస్ఫురంత మచేతనమ్." - (22 - 75)
(మూలము).

ఇది రహస్య యుద్ధోచితముగా లేదు. ఈ శ్లోకము ఉత్తరదేశ ప్రతిలో లేదు.

అనువాదము : "తన యగపాటొరు లెఱుగుదు
రని సూతుడు సమయభంగ మగుటకు భీముం
డును గొంకుచుఁ జప్పుడు సే
యని గూఢ విమర్దన ప్రహారములఁ దగన్."-

1. దక్షిణోత్తర ప్రతుల భేదములు - అనుబంధము I.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనయగపాటు — స్త్రీ విషయ లోలుడై వచ్చి, దాని భర్తచే నిష్ఠెదుర్కొన బడుట — ఇతరులకు దెలిసిన యవమానము కావున కీచకుడు చప్పుడు కాకుండ యుద్ధము చేయుచున్నాడు. వచ్చినవాడు వలలుండని తెలిసి భీమునిగా నిరూపింపబడి; సైరంధ్రి ద్రౌపదిగా రూపింపబడి సమయ భంగము వలన పండ్రెండు సంవత్సరములు వనవాసము, ఒక వత్సరము అజ్ఞాతవాసము — మరల చక్రము. వీరివలననే ఇంతటి ప్రయాస మరల కలిగెను — అని తోడివారి నింద; పూర్వము ద్రౌపదికి వ్యక్తము చేసి యున్నాడు భీముడీ విషయము. కనుక భీమునియుద్ధము చప్పుడుగాని విధముగా నున్నది. ఇరువురివి గూడ మర్దన ప్రహారము లయినవి. తేలు కుట్టిన దొంగలు.

భీముడు కీచకుని జంపి యవయవము లన్నింటిని ఉదరము లోనికి జొనిపెనట.

"సంఛిన్న సర్వాంగం కూర్మస్థల ఇవోద్ధూతం"—

ఆ దృశ్యము అవయవము లన్నింటిని ముడుచుకొన్న కూర్మమువలె నున్నదని మూలకారుడు చెప్పుట రమణీయము.

విచిత్రముగా వధింప బడిన కీచకుని దహనము చేయబోయి అచటనే స్తంభమున కానుకొనియున్న ద్రౌపది జూచి తమయన్న శవముతో బాటు నామెను దహనము చేసి సోదరుని యాత్మకు తృప్తి కలిగింప దలంచి ఉప కీచకులు విరటుని యనుమతి వేడిరట,

"పరాక్రమంతు సూతానాం మత్వా రాజాన్వ మోదత
సైరంధ్ర్యాః సూత పుత్రేణ సహదహం విశంపతిః"— (23-8)

కోరగనే విరాటరాజు అనుమతించును.

అనువాదము :

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆతండును దన మనంబున నియ్యుప కీచకుల చందంబు సూడ నేను వారించితి నేనియు నుడుగం గలవారు గారనియు (గంధర్వులు బలవంతురు గావున దదరక్షిత యైన సైరంధ్రి యపాయంబు నొందదని) నూహించి వారలం గలయం గనుగొని యట్లుగాక మీకుం బోలిన తెఱంగు సేయుండనిన నదియ యనుమతిగా గైకొని సరభసంబునం జనుదెంచి" -

చెప్పినను వినరు గాన, చెప్పి తన పెద్దరికము నేందుకు పోగొట్టుకొన వలయుననియు, ద్రౌపది గంధర్వులచే రక్షింపబడుననియు ననువాదకారుని యుద్దేశము. మూలములో వెంటనే సమ్మతించెను. ఎవ్వని భుజబలము వలన పరరాజులు తన రాజ్యమువైపు కన్నెత్తి చూడకుండిరో అట్టి వానిని చంపిం చిన వ్యక్తి గాబట్టి కోపముతోను దహనము చేయుమని చెప్పియుండవచ్చును.

విరాటుడు భుజ బలమున దుర్బలుడు. బుద్ధి బలమున దుర్బలుడు. చేత గాని మంచితనము మాత్రము మక్కుటము. కీచకునితో బాటుగ దహనమునకై గొనిపోబడుచున్న ద్రౌపది మొఱ నాలకించి, భీముడు వెళ్ళి ఉపకీచకుల జంపి ద్రౌపదిని బంధ విముక్తి చేయగా, సుధేష్ణ మందిరమునకు చేరుకొనును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము - I

దక్షిణోత్తర ప్రతుల భేదములు

—: కీచక వధ ఘట్టము :—

దక్షిణప్రతి : తస్మిన్ వర్షే గత ప్రాయే కీచకస్తు మహాబలః
సేనాపతిః విరాటస్య దదర్శ ద్రుపదాత్మజాం.

ఉత్తరప్రతి : తథా చరంతీం పాంచాలీం సుదేష్ణా యానివేశనే
సేనాపతి ర్విరాటస్య దదర్శ జలజాననమ్.

దక్షిణప్రతి : సహాం శరణ మాగచ్ఛద్ యత్రరాజా యుధిష్ఠిరః

ఉత్తరప్రతి : సహా శరణ మాధావద్యత్ర రాజా యుధిష్ఠిరః

దక్షిణప్రతి : అకాల జానసే సైరంధ్రీ శైలూషివ విరోదిషి

ఉత్తరప్రతి : అకాల జ్ఞాసీ సైరంధ్రీ శైలూషివ విధావసీ

దక్షిణప్రతి : ఘాతయామి సుకేశాన్తే కీచకం యదీ మాన్యసే
యోఽసౌత్వాం కామ సమ్మత్తో దుర్లభా మవ మన్యతే

ఉత్తరప్రతి : ఘాతయామి సుకేశాన్తే కీచకం యదీ మాన్యసే
యోఽసౌత్వాం కామ సమ్మతో దుర్లభా మభి మన్వతే

దక్షిణప్రతి : కీచకస్య వదార్థాయ వ్రతదీక్ష ముపాగతం

ఉత్తరప్రతి : ఈ భాగము లేదు.

దక్షిణప్రతి : వీణేవ మధురాలాపా గాంధారం సాధు మూర్ఛితే

ఉత్తరప్రతి : వీణేవ మధురభాషా గాంధారం సాధు మూర్ఛితా

దక్షిణప్రతి : వాలి సుగ్రీవ యోః భ్రాత్రోః పురేవ కపిసింహయోః
అన్యోన్య మపి సంరబ్ధౌ పరస్పర జయైషిణౌ (1)
నద్యంతంచ మహానాదం భిన్నభేరీ సమస్వనమ్ (2)

ఉత్తరప్రతి : ఈ రెండు శ్లోకములును లేవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము

1. ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే భీమసేన యథామృతః

నామృతస్యహి పాపీయాన్ భార్యామాలభ్య దీవతి. (7-15) అన్నది ద్రౌపది

అందరు భర్తలున్నప్పుడు ఒక్కడు బ్రితికి యున్నను సుమంగ
యనిపించుకొనుటకంటె ఒక్కడు పోయినను విధవ యనిపించుకొనుటకే అపె
కవకాశము లెక్కువ. అట్టిచో తానుగ తన భర్తను అందును అంతప్రాణ
వాయువుగల మహాకాయుని మారుతిని - చచ్చినవానివలె శయనించితి వేమి
అని ఎంత కోపముతో నైతేనేమి అంతమాట యనరాదు."

— మహాకవి మార్గము : పుట : 43 డా॥ యస్వీ జోగారావుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. వర్ణనా శిల్పము

"ఒక వస్తువు యొక్క సమగ్ర స్ఫూర్తిని తత్సంబంధి బహ్వంశముల చేత కలుగజేయు ప్రయత్నమేది కలదో అది వర్ణనము. కవి కర్మ కావ్యము. కవయతి - వర్ణయతి. వర్ణించువాడు కవి. కావ్యమంతయు వర్ణనమే. జడ, చేతన వస్తు విభాగముచేత కావ్యమందలి వర్ణనము ద్విధాభూతము. అంతర్వర్ణనమనియు, మరియు బాహ్యవర్ణనమనియు. చేతన వస్తువులు కథలోని పాత్రములు, జడములు ప్రకృతి స్థితములైన సూర్యోదయాదులు. కావ్యమునందు కవి జడములు చేతనమున కుద్దీప్తి హేతువగునట్లుగా వినియోగించు కొనును." 1

ఈ ఘట్టము నందలి వర్ణనా చిత్రణ పరిశీలనము.

"అక్కజమైన చెల్వమున నాత్మకు వేగిరయి పొల్చు పొల్తిపై..." 23

అప్పుకు మొక్కఁ జనుచున్న కీచకునకు అద్భుత సౌందర్యవతి యైన ద్రౌపది కంట బడినది. ఆకర్షణ, ఆనందము సౌందర్య లక్షణములు. అవి అందరిని ఆకర్షితుల జేయును. ఆకర్షణ తాత్కాలికము. తన్మయత్వము శాశ్వతము. తన్మయులు అందమైన దృశ్యమును మనసులో పదిలపఱచుకొని ఏదేపదే భావించుకొనుటలో కొందరు కవులు, కొందరు చిత్రకారులు, ఇంకొందరు శిల్పులు నగుచున్నారు. సౌందర్యోపాసకులు రెండు వర్గములు. ఆరాధకులు, కాముకులు. సౌందర్యము రెండు తెఱగులు. ఆరాధనీయము, అనుభవనీయము. అందముచే నాకర్షితులై, ఆరాధించు స్వభావము కలవారు కొందరు, అనుభవించవలయునని తలంచువారు మరికొందరు. అనుభవము ధర్మబద్ధమగునపుడు కళ్యాణము, తద్విరుద్ధమగునపుడు నాశనము. ధర్మక్షతి యైన యనుభవము రాక్షస ప్రవృత్తి.

ఆత్మకు వేగిరైన యద్భుత సౌందర్యవతి ద్రౌపది గాంచి కీచకుడు కాముకుడయ్యెను. మనసు కాముని చేఁ జిక్కి స్వాధీనము దప్పినది. అభిమానము

1. "వర్ణన స్వరూపము - తిక్కన కావ్య శిల్పము"
— డా॥ కేతవరపు రామకోటిశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలిగినది. అంగము లచేష్టితములైనవి. ధైర్యము తూలినది. నిగ్రహము కోల్పోయెను. నిస్సహాయముగ చూపు నామె నుండి మరల్చుకోలేక స్తంభీభూతుడై నిలచెను. సుధేష్ణకు మ్రొక్కి జనువాడు, ఆక్షణమున నక్కడే నిలచిపోయెను. హావభావ దర్ప విలాసములతోఁ బ్రవేశించిన పాత్ర యకారణముగ నిలువగ – ఎందుకోనని ప్రేక్షకుల సంశయము. ప్రథమమున ప్రేక్షకులకు కన్పించినది అంతఃపుర ప్రవేశము చేయుచున్న కీచకుడు మాత్రమే. సాత్త్వికానుభూతిపరుడై నిలచెను. తదుపరి ద్రౌపది దర్శనము సంశయ నివృతి. ఆశ్చర్యపోవలసిన వంతు ప్రేక్షకులకు వచ్చినది. వారి చూడ్కులు నస్పందములయినవి. నాటకమున పాత్రల ప్రవేశపెట్టురీతి యిది. చలన చిత్రము జూచినటు లున్నది. ఆ సమయమున కీచకునిఆంగిక, మానసిక, నిశ్చేష్టిత లక్షణములను తిక్కనగారు వర్ణించిన తీరు రమ్యము. ప్రతి నాయకుని లోని బలహీనత ప్రేక్షకులకు తెలుపబడుచున్నది. కీచకుడు రంగస్థలమున ప్రవేశించిన తీరులో నతని సామర్థ్యము, పిదప రంగస్థలమున నతడు పొందిన వికారములు అతని బలహీనతను ప్రకటించుచున్నవి. కథ కాయువుపట్టు ఈ బలహీనత. భావి యతని పరాజయమునకు మూల స్తంభము. కావ్యము చదువబడుటలేదు. చూడబడుచున్నది. వస్తు సాక్షాత్కారము నొదవించు యలతి మాటల సామర్థ్యీ ముగ్గడింప బడినది. అది నాటకీయత.

2. "వెఱవక నను(జూచె వీ(డని యెద(గలు
షించిన నొండొండ చెమట వొడమ..." (38)

మనోజవికార మగ్నుడయిన కీచకుని చూపులు ద్రౌపదిఁ గలవఱ పఱచినవి. కొంత ప్రయాసమీద సైరంధ్రిగా సుధేష్ణ యంతఃపురమున చేరినది. వివాహిత, పతివ్రత, అజ్ఞాతవాసి. ఇట్టి పరిస్థితులలోఁ గీచకు డామెను గాంచి కామవికారములకు లోనగుట – కీడును శంకించుచున్నది. ద్రౌపది దైహిక, మానసిక వికారముల చూపరుల దృష్టిలో నిలిపిన తీరు స్తుతింప దగినది. భయానక రసానుభావ వర్ణనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భయము లేని కీచకుని చూపులు ద్రౌపదికి భయమును కలిగించినవి. ఆ భయమున మనస్సాందోళితమై మేను చెమర్చినది. అనుచిత కృత్యము లాచరించుచున్న విధాతృని బలమునకు నివ్వెఱపాటు. ఇప్పటికే భరింపరాని యిడుములఁ గుందుచుండ "గోరుచుట్టుపై రోకటి పోట" న్నట్లు పాతివ్రత్య మునకే చేటు కలిగించు మరియొక విపత్తు. ఇట్లననుకూలముల నేర్పఱచు విధిచేష్టితములకు నివ్వెఱపాటు. విధియు వ్యతిరేకి, కీచకుడు — ఎదురు భయము లేనివాడు. దిక్కెవ్వరు లేరను [1]నిస్సహాయత్వమున శరీరమున కంపము. అతని బారినుండి తప్పించుకొను నుపాయముతోచక ఆననమున వెల్లదనము. ఇదంతయు సాత్త్వికాభినయము. కదలిక లేని కదలిక. తనలో తాను తిరుగు సుడి.

సీసపాదములు నాల్గింటి యందు మనోభావమును పురస్కరించుకొని కలిగిన శరీరగతములగు మార్పులు. భావోత్పత్తికిఁ గారణములఁ జెప్పి, కారణ కార్యసంబంధమును చక్కగ రూపొందించుట జరిగినది. మేను చెమర్చుట, నివ్వెఱపాటు, శరీరమున కంపము, ఆననమున వెల్లదనము-భయానక సాత్త్వికానుభావములకు కీచకుని చేష్ట ఉద్దీపనము. కాముకుడైన కీచకునకు ద్రౌపది భయ భావానుకూలమైన దైహికపు మార్పులు మదన వికారమువలె కన్పించినవి. కామోద్దీపన కాధారమైనవి. ఆమెలో కలిగిన మార్పులు కీచకునిలో శృంగార రసోత్పత్తికిని, సామాజిక హృదయములలో కరుణస్ఫూర్తికిని ఆధారమైనవి. సాత్త్విక, ఆంగికాభినయనములు రససోపానములై ప్రాణవంతము లైనవి.

3. "పంచిన కోపమున్ సమయ భంగ భయంబును నగ్గలించియు..." (134)

"అసహ్యంబయిన మనోవల్లభ యవమానము, నా సింహబలుని మద జృంభణమున్." — గాంచిపేర్చిన భీముని కోపాటోపము ధర్మజుని గూఢ భాషణములచే చెలచబడినది "అప్పుడు అయ్యన్నదమ్ముల చేష్టితముల

---

1. భర్తలున్నను సమయ భంగ భయమున ప్రత్యక్ష రక్షణకు వలనుపడదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దెల్లముగ సూచుచు నల్లలేచి ద్రౌపది విరాటుని సభఁజేరనరిగి నిలిచి."
ఆ యన్నదమ్ముల చేష్టితములు — ధర్మరాజ భీముల చేష్టితములు. నిజవల్ల
యవమానముగాంచి కోపమున భీముడు పొందిన రౌద్రిమూర్తిత్వము, అ
కోపమును నయనా కారమున వారించిన ధర్మజుని సంయమనపు చేష్టను తె
ముగ సూచుచు మెల్లగ లేచినది. ధర్మజుని నయనాకారము సభికులు గా
విరాటుడు గాని చూచియుండక పోవచ్చును. ధర్మరాజు "వలలుండెక్క
చూచె" — అని పలుకువరకు భీముని జూచి యుండరు. వారిదృష్టి యంత
ద్రౌపది మీదనే. పరాభవము నగరమున నేసందులోనో జరిగిన కృత్య
గాదు. రాచబాటన, భయకంపితమై పరుగిడుచు వచ్చుచున్న స్త్రీ సభామం
పము ముందట్లు బహిరంగముగ కూలదాచబడిన నెల్లరకు విభ్రమము కలిగించ
విషయము గదా! కనుక వారు దుఃఖితమైన ద్రౌపదినే జూచుచుందు
ద్రౌపది మాత్ర మయ్యిరువురి చేష్టితములను స్పష్టముగ జూచినది
"సూచుచు" — శతృర్థక "చు" వర్ణము ద్రౌపది విభ్రమమును సూచించు
చున్నది. వారి చేష్టితము లామెకు ఆశ్చర్యమును కలిగించినవి. ధర్మరా
తన్నాయవమానము నుండి కాపాడలేకపోయినను రక్షింపదలచినవాని వారిం
నేమి? అతడు వారించినంతనే యితడు వినుటేమి? తమసతి యెడ జరు
చున్న యీ పరాభవము వారికెట్లు సయించినది? — ఇన్ని భావము
"సూచుచు"లో నిమిడి యున్నవి. "విరాటుని సభఁజేర నరిగి నిలిచి"
ఇదంతయు ఆంగికాభినయము. కీచకుడు పాంచాలిని కూలదాచినది సభ
సమీపమున. సభలోనివారికి కనుపించు నంతటి దూరమున. సమీపము గ
కనే ద్రౌపదియు వారి చేష్టితములను జూడ గలిగినది. అవమాన దుఃఖమ
బాధ్యతా రహితమైన భర్తల కృత్యము లామె కోపమును రగుల్కొలిపిన
అతిశయించిన కోపము, సమయభంగ భయమును ఉల్లమున పెనుగొనిన
ద్రౌపది మానస సముద్రమున సుడిగుండము. ధర్మరాజు నర్మ భాషణము
భీముని కోపము చెఱచినవి గాని ద్రౌపది కోపమును పెంచినవి. కోపా
శయమున ఏమేని పల్కుదమన్న సమయ భంగమగునని భయము. సమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలన ధర్మమును పాండవులెట్టి స్థితియందును విస్మరించుటలేదు. సమయ భంగము కాకుండుటకై సభ్యులజూచు విధమున పతుల రూక్షముగ జూచినది. ఆమె వారి నేమన దలచెనో ఆ రూక్ష వీక్షణములు స్పష్టముగ వ్యక్తీకరించు నట్లు "సూచి" సంధివశమున వచ్చిన "స"కారము ద్రుపద కన్యకు వారి యెడ గలిగిన నిరసన భావమునకు సూచన. ఎలుంగు చలింప - గాద్గదికము. దుఃఖము వెల్లువికి వచ్చుటచే స్వరము చలించినది. ముఖ్యముగ ధర్మ నంద నుండు వాయునందనుని వారించిన తీరు దుఃఖము నధికము చేసినది. కనుకనే మహానస శాలలో భీముని గలిసి కొన్నప్పుడు —

"మీ యన్న పెద్దతనముఁ జూచితి నేమందు ననిల తనయ..." (125)

అని నిందించినది. నేను పొందిన యవమానము కంటె మీ యన్న మిన్న యయ్యె గదా ! యని సున్నితమైన నింద. ద్రౌపది పెంచిన కోపము సమయభంగ భయముచే నణచబడినను చూపులతో ప్రదర్శితమై వాటిని రూక్షముగ మార్చినది. రూక్షవీక్షణము నేత్రాభినయము.[1] మనోభావ వర్తన వర్ణనమున చక్కని నాటక సన్నివేశము చిత్రితమైనది.

చూపులలో పరిస్ఫుటమైన యా కోపము—

"గంధర్వు లేవురు నన్ను నిట్టు
లోకడు పఱుపంగ నూరక యునికి సూడ
నచ్చెరువు గాదె ! ఎవ్వరి యాండ్రిరింక
బరిభవంబుఁ బొందక బ్రతుకు వారు"—

అని పతుల పరోక్షముగ నిందించినది. ఈ నరపతి యాస్థానములో నొక్కరుడైన ధర్మలోప భయంబునఁ బూని తగవైన వెడపలుకైనను పలుకంగ జాలడయ్యె"— అని సభాసదుల నిందించినది. "మత్స్య దేశంబున యాజ్ఞ

1. తిక్కనగారు నేత్రాభినయముననే సర్వభావముల వ్యక్తీకరింప జాల సమర్థులు. సమ్మతి, ఆజ్ఞ, నివారణ, నిందాదులేగాక సూక్ష్మ భావముల నైతము నయనాభినయమున వ్యక్తీకరించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కతం గోడయందు నాకీ నరనాథు దూరదుగునని "— అని ప్రకటముగా పలికి నది. తనను వారింప జూచు ధర్మరాజును "జూదరి యాలికి గరువ తన మెక్కుడిదని" పరోక్షముగ దెప్పినది. "ఆదుకాత్మ సదనంబునకుం జను మన్న జంతకీ చిన్నము లన్నియుం దెలపి పైపై యిడనే — దూరనా" అని అటనుండి వెడలినది. నీట నణచ బడు కందుకము పై కెగయురీతి భావము నణచ ప్రయత్నించినను నది పై కెగసి దలచిన కార్యమును నిర్వర్తించినది. తద్గతమైన మార్యుల శరీరమున ప్రకటించునే గాని అణగదు. భీముని కోప భావము ధర్మజ శక్తిచే వారింపబడినను నర్తశాల యందు పై కెగసి కార్యో న్ముఖమైనది. ఈ సన్నివేశము ద్రౌపది కోపభావ విన్యాసము నిందు చక్కగ ప్రదర్శించినది.

4. "ధరణి పరాగము వొరసి ధూసరితమై
చేడియ నీ మేను చెన్నుఁ దఱిగె..." (156)

"తొట్రిలుచు నంగములు దూల" కృష్ణ సుధేష్ణ పాలికిం జన నప్పుడామె—

... ... సంభ్రమంబు
దెచ్చుకొని తానెఱుంగని తెఅగు దాల్చి
కార్యము నుమ్మళించి పాంచాలి తోడ
వెలుగు వేటొక భంగిగా నిట్టులనియె... (155)

లేని సంభ్రమమునుఁ దెచ్చుకొని యేమియు నెఱుంగని తీరు దాల్చి కపట దుఃఖమును గాద్గద్యమున నభినయించుచు నిట్లనియెను. — ఈ పద్య మంతయు సుధేష్ణ కపట నటనయే. ద్రౌపది కట్టిస్థితి సంభవించుటకు కారణ మేమియో తా నెఱుగును. అయినను ఎఱుగ నట్లామె దుస్థితికి వగచునది బోలె కపట గాద్గద్యము నభినయించి పలికినది. కీచకునిచే కూల దాచబడి క్రింద పడుటచే తనువు ధూళి దూసరితమై అందము చెడినది. దైన్యమున మోము చిన్న వోయినది. భయభావమున చెమర్చిన మోమున కురులంటి యొప్పు తొలగినది. వరదలుగా ప్రవహించిన కన్నీరు కన్నుల కాంతిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెలిచినది. ఇట్లు ద్రౌపది రూపు మారుటకు కారణమేమని అమాయకము నటించుచు ప్రశ్నించు చున్నది. ద్రౌపది యందమెట్టిదో సుధేష్ణ చక్కగ నెఱుంగును. ప్రథమమున ద్రౌపది తన యంతః పురమున నడుగిడి నప్పుడు—

" పదతలంబుల కెంపు పరగిన తలము కుం
కుమ లిప్తమైన చందము వహింప..." (1-308)

అపుడాపాద మస్తకముగ నతి కుతూహలముతో జూచినది గదా! ఆ రూపు ఇపుడు చెదరినది. నీసపాదము లందలి సుధేష్ణ పలుకులను ఎత్తుగీతి యందలి విషయ మపహసించి నట్లున్నది. దండన మల్పము నుండి యధికము నైపు చెప్పబడును. కాని సుధేష్ణ "చంపెద"నని తుదకు చెఱతు ననుచున్నది. చివరకు చెరచుటకైన తనకు సామర్థ్య మెక్కడిది? తన రాజ్యమంతయు నతని భుజస్కంధములపై నాధారపడి యుండెను. అంతటి సామర్థ్యమే తన కున్న "వనితా! యేనొక పల్కు పల్కెద"— నని కీచకుడెందు కనును? అవన్నియు తాను చేయునవి గావు. మాటలకు మాత్రమే. అట్లనిన "అయ్యో! పాపము! ఈమె ఏమియు నెఱుగదని ద్రౌపది విశ్వసించునని. చంపెద, చెఱపెద నన్నంత మాత్రమున ఊఱడిల్లునని. అల్పజ్ఞానికి తన తెలివి తేటలే ప్రమాణములు గదా! ద్రౌపది యామె శాఠ్యము నర్థము చేసికొన్నది. కనుక "నీవెఱింగియు నెఱుంగమి భావించిన నింక నేమని పలుకంగ దాన"— అని అనినది. సుధేష్ణ తుచ్ఛస్వభావ మిందు చక్కగా నిరూపింప బడినది. సుధేష్ణ పలుకు లామె స్వభావమును చక్కగా వెలార్చు చున్నవి. సుధేష్ణను మరే పాత్ర చేతను నిందింప జేయ నివ్వలేదు. ద్రౌపది చేత మాత్ర మొక్క మారు "జంతకి" యని నిందింప జేసినాడు. అయినను సుధేష్ణ భారతమున నీచ స్వభావురాలిగ నిలిచిపోయినది. ఈ నటనము, ఈ పలుకులు మరింత దృఢ పఱచినవి. ఒకపాత్ర దుష్ప్రవర్తన నాపాత్ర భాషణములచేతనే వెల్లడి చేయించుట — ఇదొక చిత్రమైన వర్ణనా విధానము. ద్రౌపది యెడ ఆమె పలుకుచున్న ప్రతి పలుకులోను కారుణ్యమునకు బదులుగా కాపట్యమే గోచరించు చున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. " ఎవ్వాని వాకిట నిభమద పంకంబు
రాజ భూషణ రజో రాజి నడగు... " (2-191)

ద్రౌపది యొనర్చిన ధర్మరాజ గుణస్తుతి వర్ణనము ఈ పద్యము
పరాభవిత యైన ద్రౌపది ప్రతీకారాపేక్షచే మహానస శాలలో నిద్రించుచున్న
భీముని చెంత కరిగి తమకు కలిగిన దుస్థితికి వగచుచు పూర్వ వైభవము
నుగ్గడించుచు ధర్మరాజు వ్యక్తిత్వ గరిమను పొగడిన తీరు శోభాయమానము.
పద్య ప్రారంభము " మహిత సమజ్ఞా లాకృతుల మానధనుల " స్ఫురిం
జేయుచున్నది. విరాట పర్వేతివృత్తమువలె సమస్యతో ప్రారంభమయి వివాహ
శుభకార్యములో ముగిసినట్లు " ఎవ్వాని " పదముతో ప్రారంభమయి " కేవ
మర్త్యుడే ధర్మసుతుడు "- అను విశేష్యము చివర వచ్చుటతో పద్య మద్భు
వహమైనది. సీసపాదము లన్నింటి యందును ఎవరో మన కపరిచిత మహా
భావుని గుణకీర్తనము వలెనుండి తెలియగోరు సుత్సుకతను కలిగించుచు చి
రకు సంశయ నివృతి చేయబడినది. అధికమైన ఏనుగుల సంపద యా రాజు
ఉదాత్త ప్రవృత్తికి ప్రతీక. మదపుటేనుగులు రాచనగరి వాకిట నిలుచు
యా నాటి సంప్రదాయమును తెలుపుచున్నది. మొదటి పాద మాతని సార్వ
భౌమత్వమును నిరూపించును. అంతటి సార్వభౌముడైనను నతడు వినయ
సంపన్నుడు. అతని కడకంటి చూపేయే అర్థుల సమస్త కోర్కెల దీర
సమర్థము. ఉదార స్వభావమే " అజాత శత్రు " డను బిరుదాంకితుని జే
నది. అతడు విజ్ఞవీగెడు శత్రు మదమణచ గలవాడు. సర్వుల తన పా
పీఠము గొలుచునట్లు వర్తించువాడు. ఇన్ని సుగుణ సంపదలు గలవాడు కేవ
మర్త్యుడెట్లగును? అట్టివారు మనుజకోటిలో నే ఒక్కరో ఉందురు.[1] ఈ గుణ
ప్రశంస కవి చెప్పిన నంత యందముగా నుండెడిది కాదు. పాత్రచే చెప్పిం
టచే నా పాత్ర కంత యౌన్నత్యమును కలిగించుచున్నది. ఇట్టి పద్యే
తృతీయాశ్వాసమున మరొక్కటి.

" వరుస నేనుంగులు గురిసిన దానధా
రావళి దగు కలయంపి గాగ... " (3-74)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది తృతీయాశ్వాసమున వివరింప బడును. పై పద్యము ద్రౌపదికి ధర్మరాజు నెడగల గౌరవాధిక్యత నిసుమడించు చున్నది. విరాటుని సభలో నట్లు నిందించుట ఆ సమయమున కుచితముగనే యున్నది.

6. "ఘనతర కోప వేగమునఁ గంపము నొందు నిజాంగ కంబులం..." (333)

నిశా సమయము. మిట్టపల్లము లరయజాలని, లోపల వెలుపల నొక్క రూపమై యున్న చీకటి. ద్రౌపది కీచకు తేర్పరచుకొన్న యొడం బడికచే కీచకుడు ద్రౌపది పొందుగోరి నర్తనాగారమున సెజ్జ యరసి ద్రౌపదియే నని మదిపొంగి చేసాచెను. ద్రౌపది వేషమున నున్న భీముని నిగ్రహ సామర్థ్యమిందు చూడదగినది. బాహ్య నేత్రమున కలవి గానిది. మనో నేత్ర మున నూహించుకొన వలసినదే. కీచకుడు తాకిన వెంటనే కోప వేగమున అసహ్యమున అంగములు కంపింప బోయినవి. కీచకుని చేష్టలను, వచనముల చొప్పును చూడ దలచి ధృతి పెంపుసొంపుచే నచలితము చేసెను. అనగా నిర్వికారు డయ్యెను. ఇట కీచకుని అజ్ఞానికపు చేష్టలు చక్కని హాస్యభాజక ములు. ఉద్రేకమే సహజ స్వభావముగా గల భీమునింత సంయమితుని జేసిన తిక్కనగారు ప్రతిభావంతుడైన సూత్రధారి. (Director) ఏపాత్ర నెప్పుడే విధముగ నభినయింపజేయ వలయునో చక్కగ నెఱింగిన వారు. సమయోచిత ప్రవర్తన ముత్తమ జాతి లక్షణము. కనుకనే ద్రౌపది "నీ యుత్తమ నాయ కత్వ మెఱిగి నిను గొనియాడ నేనెంతదాన" నని యన్నది.

1. చూడు: సీసములు – ఛందః శిల్పము (డా. పాటిబండి మాధవశర్మ)

7. "ధ్వాంతా కారిత కుడ్య కుట్టిమ ఘన స్తంభావలీ రూపముం..." (327)

భయానక ఉద్దీపన విభావ వర్ణనము. ధ్వాంతమే ఆకారముగా చేయ బడ్డ కుడ్యాదులు అనగా చీకటి చేత కాలశిల్పి నర్తనాగారము చెక్కెను. శిల లకు బదులుగా చీకటినే శిల్పి గ్రహించి భవన నిర్మాణము చేసినచో నెట్లుండును? స్మశాన ప్రాంతమందున్న ఆ నర్తనాగారము చీకటి దయ్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలె నున్నది. దూరాన చుక్కల వెలుగులో నడిచీకటి కొండవలె నిశాకాంత భవనము వలెనున్నది. ఇది మనోనేత్రమున చూడదగిన భయానక దృశ్యము. అద్భుత రంగాలంకరణము. చలనచిత్రములో దూరముగా నున్నట్లుగా నేపథ్యము నిర్మించి చూపుటకు యోగ్యముగా నున్నవి. దుర్యోధనుని కొలువు కూటము వలె నిదియు చక్కని రంగ నిర్మాణము.

ఆ నర్తనాగారము లోనికి భీముడు సతికేలు పట్టుకొని నూతన గృహ ప్రవేశము చేయు నవదంపతులవలె ప్రవేశించెను. ధ్వాంతాకారితమైన భవన నిర్మాణ వర్ణన నాయకోత్కర్షముగా నున్నది. "కామాతురాణాం న భయం న లజ్జ"— కాముకుడైన కీచకునకు నట్టి వాతావరణమే అనుకూల మైనదని తలంచునుగాని సంశయించడు. నిలువెల్ల నిండిన కాముక భావము భయమునకు సందియమునకు చోటీవ్వలేదు. నిగూఢక్రియ కనుకూలమైన వాతావరణము.

చీకటి వెలుగులు నిరాకారములు. వ్యాపన స్వభావకములు. మహాశిల్పియైన కవి చేతిలో నవియు మూర్తిమంతము లయినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. అలంకార శిల్పము

శబ్దము చేత చెప్పబడు పరోక్షార్థమును అలంకారము ప్రత్యక్షము చేయును. ఆ చేయుట నాటకీయత. ప్రత్యక్షీకరణము నాటకము. తత్సంబంధ శిల్పము నాటకీయత. అలంకారములు నాటకీయతను పోషించు తీరు పరిశీలనాంశము.

1. "ద్రౌపదీ రూపమను నురిఁ దగిలి తనదు..." (2-24)

సుధేష్ణాదేవి యంతఃపురమున నున్న ద్రౌపదిని కీచకుడు గాంచిన ప్రథమ వీక్షణము నందే ఆమెపై మరులు గొనెను. అప్పటి కీచకుని దైహి కాంతర్యముల స్థితిని కని [1] రూపకాలంకార మందు నెంత చక్కగా దృశ్య మానము చేసెనో పరిశీలనార్హము. ఇది సన్నివేశాత్మకమైన అలంకారము. బల్లదపు వేటగాని యురియందు దిగుల్కొన్న మృగము – సన్నివేశ కల్పనము. కీచకుని మనసు ద్రౌపది రూపమునందు తగులుకొన్నది. విల్లు మ్ములు – ఉరి – వేటగాని సాధనములు. మన్మధుడను వేటగాడు ద్రౌపది రూపమును వలబన్ని కీచకుని హృదయమను మృగమును జిక్కించుకొనెను. ఇందు ఉపమానము ఉపమేయపు స్థితిని చక్కగ రూపించు చున్నది. ఉరి యందు తగుల్కొన్న మృగము ప్రాణములు గోల్పోక తప్పదు. ప్రథమము ననే కవి భావిని సూచించు చున్నాడు. నర్తనశాలలో భీముడు కీచకుని మర్దించునపుడును "పంచానన మేణముం బొదువునట్లు"– (2-351) - కీచ

---

1. ఉపచారైక సర్వస్వం యత్రతత్ సామ్య ముద్వహత్
   యదర్పయతి రూపం స్వవస్తు తద్రూపకం మతమ్. –3-19

(వక్రోక్తి జీవితము – కుంతలుడు)

కథయందు ప్రధాన ప్రస్తువునకు లోక ప్రసిద్ధమగు సామ్యము కలిగి యున్న యే వస్తువు తన స్వరూపమును అర్పించునో అది రూపకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కునికి ఉపయోగింప బడిన యుపమానములు రెండును నొక్కటే. ప్రారంభాంతము లందును కీచకుడు మృగమయ్యెను. ఇట పంచబాణుడు-మన్మథుడు. అటు భీముడు పంచాననముతో పోల్చబడినాడు.

ఉత్కృష్ట ధర్మములు లేని వర్ణనీయ వస్తువునకు అలంకారములు చేర్చుట గూడ ఉచితము గాని యాధారముపై వ్రాసిన చిత్తరువు వలె శోభాతిశయమును పొందదు. కనుక వర్ణనీయ వస్తువు అత్యంత సుందరమగు స్వాభావిక ధర్మము గలిగినదై యొప్పుచుండ వలెను. అట్టి వస్తువునకు ఔచిత్యానుసారముగ రూపకాద్యలంకార యోజన చేయ వలయును. రూపకము సమస్త వస్తువిషయ వర్తియనియు, ఏకదేశవర్తి యనియు రెండు విధములు. ద్రౌపది రూపమను నురి దగిలి కీచకుని హృదయమను మృగము — కాముడను బల్లిదపు వేటగాడు — అని ప్రధాన పదార్థము లన్నిటి యందును రూపకమున్నది. కనుక సమస్త విషయ రూపకము. ద్రౌపది అక్కజమైన చెల్వమునకు కీచకుని హృదయము వశమైనది. ఉరిలోని మృగమును చంపుట వేటగానికి సాధారణ విషయము. స్త్రీ వ్యామోహితుడైన పురుషుని వేధించుట కాముని పని. మృగముస్థితి బలి యగుట.[1]

2. "వలలుండెక్కడ చూచె నొండెడ నసేవ్య క్షౌజముల్ పుట్టవే..." 2_136

విరాటుడుఁ గొలువు తీరియున్నవేళ యతని సమక్షముననే కీచకుడు ద్రౌపదిని పరాభవింపగా నా రాజతని దుర్మార్గమును మన్నించుట చేత భీము

---

1. తాం దృష్ట్వా దేవ గర్భాభాం చరంతీ దేవతా మివ
కీచకః కామయా మాస కామ బాణ ప్రపీడితః... 14_3

కీచకుడు పరసతియైన ద్రౌపదిని కామించుట లోని అనౌచిత్యమును సంస్కృత భారతమున కవి ఉపమాలంకారమున జెప్పెను. ఆంధ్రము అనుభావ భావ వర్ణనము. దేవత వంటి స్త్రీని జూచి కాముకు డయ్యెనన వాని దుష్ట బుద్ధి యది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుద్రిక్తుడై కీచక విరాటుల మట్టుపెట్ట దలచి చేరువనే యున్న వృక్షమును పెకలింప దలచి "ధర్మతనయుం గనుగొనిన" నతడు తన నయనాకారంబున వారించి ఇట్లనెను.

విరాటుడు పుత్రి బంధు వర్గము గలవాడు. ఆశ్రితుల నాదరించు నుదారస్వభావుడు. తమ కజ్ఞాతము గడుపుకొనుట కాశ్రయమిచ్చిన పరశ హృదయుడు. ఈ అంశమును ధర్మరాజు "ఫలితంబై వరశాఖ లొప్పగ"– అను మాటలచే గుర్తు చేసెను. ఫలించని, శాఖలు లేక నీడలేని, యెవ్వరు విశ్రమించుటకు వీలులేని పొదలు, వెదరు పొదలు, అసేవ్యక్ష్మాజములు, ఇట్ల ధ్వనితముగా విరాటుని యందు "సేవ్య భూజము"– అని ఏక వచనము నందును, కీచకోపకీచకులందు "అసేవ్య క్ష్మాజములు"– అని బహు వచనము నను ఉపకీచకులు గూడ చంప దగిన వారే యని ధ్వనితార్థము. భీముని యందు గజత్వారోపణము–వృక్షములను పెకలించుట, విరచుట గజ లక్షణము. మత్తేభ విక్రీడితమునందు వర్ణించుట చేత వృత్త నామముచే ముద్రాలంకారము. విరాటుని వధ అకర్తవ్యము; కీచకుల వధలు కర్తవ్యము నని ధ్వనితము. [1] సేవ్య భూజము, అసేవ్య భూజములు వాచ్యముగా చెప్పుటచే అప్రస్తుతాలంకారము వాచ్యముగా నున్నది. అప్రస్తుతముఁ జెప్పి ప్రస్తుతము నూహింప జేయుట ప్రతీకా రూపకాలంకారము. విషయము ధ్వనితమగుట నాటకీయత. ప్రతీకారూపమున ధ్వనిత మగుట ప్రతీకారూప నాటకీయత.

కనుక యిందు అర్థశోభ, సేవ్య అసేవ్య భూజముల్ – ఆరోపింప బడిన వగుచుటచే తచ్ఛోభ కుపకరించిన అలంకారము రూపకము.

3. నెత్తమ్మి రేకుల మెత్తదనము దెచ్చి
యచ్చునఁ బెట్టిన ట్లంద మొంది... (2–51)

కాముకుడైన కీచకుడు తన వాంఛితమును ద్రౌపది కెఱుక పఱచగా

1. మత్తేభ విక్రీడితము – ఛందః శిల్పము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామె దైన్యస్థితి దెల్పుచు "ఈ యొడలీ చీర యిట్టి యేవపు చందంబు మదన వికృతి చేయు ననుట విరుద్ధము గాదె"— అని పలుకగా నతడు యేవపు చందము గాదనుచు రూప వర్ణనము చేసెను. పతిత హృదయములో ప్రతిబింబించుటకు కవి కొన్ని యుపమానముల గైకొని తద్వారా ఆమె శరీరావయవ సౌందర్యమును రూపు కట్టించు చున్నాడు. [1] ఉపమాలంకారము కాళిదాసుకు వలె తిక్కన గారికిని అతిప్రీతి పాత్రమైనదియును, అతని వశమున వర్తించునదియును.

తిక్కనగారు ఉపమానము లన్నింటిని సీసపద్యము నాలుగు పాదములలో నాల్గింటిని పేర్కొని ఎత్తుగీతి యందు ప్రకృత వస్తువులగు ఉపమేయములను చెప్పుటలో నొక వైచిత్రి సాధించినాడు. అ ఉపమాన వస్తువులను యథా తథముగా గ్రహింపక వాటి స్వాభావిక ధర్మములను (నెత్తమ్మి రేకుల మెత్తదనము దాని సహజ ధర్మము) మాత్రము గ్రహించుట విషయార్ధ బోధనమునకు తోడ్పడినవి. నెత్తమ్మి రేకుల మెత్తదనము చక్రవాకముల చందము, చందురునునుఁ గాంతి, అళికులంబుల కప్పు—ఉపమానముల కాధారమైన పాదములు, కుచములు, కచభరంబు — ఉపమేయములను ఒక క్రమమున జెప్పి, యా యంగముల సౌకుమార్యంబు, ఆకృతి, సౌందర్యము, సౌభాగ్యము నూహింప జేయుటలో క్రమాలంకారము శోభిల్లుచున్నది. ఉపమానములు తమ యాధిక్యతను వర్ణనీయ వస్తువైన ఉపమేయము శోభకే వినియో

---

1. (i) వివక్షిత పరిస్పంద–మనోహారిత్వ సిద్ధయే
వస్తునః కేనచిత్ సామ్యంత దుత్కర్ష వతోపమా— 3-28

(ii) తాం సాధారణ ధర్మోక్తౌ వాక్యార్థే వాతదన్వయాత్
ఇవాదిరపి విచ్ఛిత్యా యత్ర వక్తి క్రియాపదమ్— 3-29

వివక్షితమగు స్వభావము నందలి మనోహరత్వమును ప్రతిపాదించుటకై ఒకానొక వస్తువునకు మనోహారిత్వోత్కర్షము కూడిన మరియొక వస్తువుతో సామ్యమును వర్ణించుట – ఉపమ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గింప బడినవి. అట్టి అలంకారమే కావ్య వస్తువును పరికాళమాన మొనర్చును. ఈ అలంకారము కేవలము ద్రౌపది సౌందర్యమునే గాక అట్టి సౌందర్యమును గాంచి కాముకుడైన కీచకునిలో కలిగిన కామ భావముల నూహింప జేయుచున్నాడు. రతి భావమునకు ఉద్దీపన విభావ వర్ణనము. అమూలకము.

4. "ఇట్లు ప్రార్థించి పాంచాలి యెట్టకేని..." (2-112)

సన్నివేశాత్మకమైన ఉపమ. ద్రౌపదిని గూర్తునని సోదరునకు జెప్పిన విషయమున సుధేష్ణాదేవి కల్లు నెపమున ద్రౌపది నతని గృహమున కనుపునపుడు. చతుర వచనము లాడి సమ్మత పఱచి శీఘ్రముగా వెళ్ళి రమ్మనగా. యామె జరుగబోవు సంఘటన నూహించినదై, కీచకుని దౌర్మార్గ్యము నుండి రక్షింప సూర్యుని ప్రార్థించి[1] సింహబలు మందిరమున బెబ్బులి యున్న పొదకు పోచ్చు లేడి చందమున ప్రవేశించిన దట. సమర్థుడైన కవి భావికథా సూచ్యార్థమై మరొక వస్తువును ప్రవేశపెట్టి తద్వారా పాఠకుడు ఊహించు కొనుటకు అవకాశ మిచ్చును. శత్రువగు బెబ్బులి పొదరిల్లు లేడి చేరుచున్నది. బిక్కు బిక్కు మని బెదరు చూపులతో భయాందోళనముల నేగుచున్న నిస్సహాయ యగు లేడి చందము – అదే స్థానమున ద్రౌపది నూహింప జేయుచున్నది. బెబ్బులి క్రూర స్వభావి. ముఖ్యముగా లేడి మాంసమన్న ప్రీతి జూపునది. పొదరింటి కరుగు దెంచిన మృగమును తన యాకలికి బలిగొన కుండునా?– అని. ఈ ఉపమానము జరుగ బోవు విషయము నూహింప జేయుటచే ప్రేక్షకునిలో నాందోళనమును, లేడి కట్టి స్థితి సంభవించునా యని జాలియు కలుగుచున్నది. కరుణమునకు విభావము.

1. తాం మృగిమివ సంత్రస్తామ్ దృష్ట్వా కృష్ణాం సమీపగామ్
ఉదతష్టన్ ముదా సూతో నావం లబ్ధేవ పారగః... (15-21)
ఇందు ద్రౌపదికి ఉపమానము చెప్పబడినది.
కీచకునకు లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. " సమద వారణము జంగమలత వెనుగొని
సరభసంబునఁ బట్టజను విధమున "... (2-1?

కీచకుని గృహమున ప్రవేశించిన ద్రౌపదిపై నతడు పదబోగా చేయు బయలు వెడలి రాజమార్గమున ద్రౌపది పరుగిడి వచ్చుచుండగా నామె వెంబడించి వచ్చుచున్న కీచకుడు-కీచకుని దౌర్జన్యము, ద్రౌపది నిస్సహా త్వమును ఉపమా సహాయమున ప్రత్యక్షీకరింప బడినది. కీచకుడు సిం బలుడు. ద్రౌపది చిగురుబోడి. వారిరువురు సమదవారణము - జంగమల క్రూరదానవుడు - భూచారి నిర్జరకాంత, ఘోర గృధ్రము - సుకుమా నాగాంగన, ప్రబల బిడాలము - బాలశారిక లతో పోల్చబడిరి. సీసపాదు లందు ఉపమానములు జెప్పి, గతిక్రమణమును రూపించుచు, ఉపమేయ లైన సింహబలుండు, చిగురుబోడి క్రూరత్వ నిస్సహాయత్వములను తేట యందు పొందుపఱచుట జరిగినది. చిగురు బోడిని వాడిచి, తలపట్టి, తిగి మహోగ్రవృత్తి కొంకు కొసరించుకయు లేక కూలదాచుట - కీచకుని యుపయోగింప బడిన ఉపమానములు స్వభావోచిత వృత్తి చెప్పబడిన ద్రౌపది, కీచకుల కుపయోగించిన ఉపమానములు పరస్పర వైరుద్ధ్యము ఒకరి యెడ క్రూర, దుష్ట స్వభావములు, మరొకరి యందుగల భీతి నిస్స యత్వములు స్పష్టము చేయబడినవి. ద్రౌపది రాచవీథిని పరుగిడి వచ్చు కీచకు డామెను వెంబడించి వచ్చుటయు, క్రిమక్రమముగ పాఠకుని మ సన్నిహిత మగుచున్నది. చలన చిత్రములందు దూరమున స్పష్టాస్పష్ట మున్న దృశ్యము క్రమక్రమమున సామీప్యమై స్పష్టమయినట్టి రంగస్థల ప్ర ర్శన మింపు కాననగును. సహృదయుని హృదయము కీచకుని ప క్రోధము, ద్రౌపది యెడ కరుణములకు తావల మగుచున్నది. తరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీముడు ధరింప బోవు దుష్టమూర్తిత్వమున కుద్దీపనమైనది.[1] అలంకారము మాలోపమ.[2]

6. "సింగంబున గుహాని కేతమునకుఁ శీఘ్రంబునఁ వచ్చు మా..." (2-331)

భీమ ద్రౌపదుల సమాలోచనమున కీచకుడు నర్తనశాలకు ఒంటరిగా చీకటి రాత్రి వచ్చునట్లుగ యేర్పఱచుకొని తన్నియమమున కీచకుడు నర్తనాగారము చేరవచ్చిన తీరు సింహమున్న గుహకు చేరవచ్చిన మాతంగముగ పోల్చబడెను. కీచకుడు ద్రౌపది ముందు బెబ్బులి. భీముని ముందు మాతంగము. ఒకే ఉపమేయము ఒకచో నున్నత స్థానము, మరియొకచో నిమ్నస్థానము. స్థానబలిమి గాని తన బలిమి గాదనుట నిట్టిదే. లోకపు దృష్టిలో కీచకుడు సింహబలుడు. భీముని సమక్షమున మాతంగము. [3]మూలము నందు సింహమున్న గుహకు చేరిన మృగము వలె – అని చెప్ప బడినది. అదియు ఔచిత్యవంతమే. పంచాననము ఏణము బొదివనట్లు - అని తిక్కన

---

1. కొందరీ వర్ణనమిచట అసమంజస మందురు. కాని అలంకారములలో గల నాటకీయత యిట్టి పట్టులందే చూడనగును. ఈ అలంకార వర్ణనము భావమును దృశ్యమాన మొనర్చును. అందులకు అవసరమైనది. "ఉపమానము లధిగమించి ప్రధాన కథా వస్తువును మఱుగు పఱచినపు డెట్టి యదనున నైనను అలంకారము లనౌచిత్యములే. పరస్పర వైరుధ్యముగల ఉపమానములు రౌద్రకరుణములకు బీజములు వేసినవి."

— కవితా తత్త్వ విచారము — డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు

2. పూవులను వరుసగ మాలకరి దండకట్టినట్లు పెక్కు ఉపమానములను క్రమముగా కూర్చుట ఒక విశిష్ట రచన. దీనిని అన్వర్థముగ మాలోపమ యందురు.

(అర్థాలంకార ప్రకరణము: పుట 454 ఆంధ్రప్రతాప రుద్ర యశోభూషణము- చెలమచెర్ల రంగారావు గారు.)

3. భీమోఽథ ప్రథమం గత్వా రాత్రౌచ్ఛన్న ఉపావిశత్
మృగం హరిరివాదృశ్యః ప్రత్యాకాంక్షత కీచకం. (22-38)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారు తరువాత చెప్పిరి. ప్రస్తుతోపమానము నాటకీయము. కనుకనే భీమ కీచకులు సింహమాతంగములుగా చెప్పబడుట. నర్తనాగారము చీకటి మయ మైనది. ఒకరి నొకరు గుర్తింప నలవిగాని చీకటి. గుహయు సూర్యకిరణ ప్రసారమునకు నోచుకొనినది. కనుక గుహ యని ఉపమింప బడినది.

7. "పల్లవ ప్రసూన ఫలభరితంబుగ... ..." (2-352)

నానావిధ రత్న భూషణ భూషితుండైన కీచకుని పల్లవ ప్రసూన ఫల భరితంబుగు వృక్షమును మత్తగజము వలె భీముడు గూల్చెనని చెప్పబడినది. "వలలుండెక్కడ జూచె..." పద్యమున కీచకుడు అసేవ్య క్ష్మాజముగా పోల్చ బడెను. పల్లవ ప్రసూన ఫలభరితంబైనను అసేవ్యమైనది కనుక కూల్చబడ వలసినదే. ధర్మరాజుచే విరాట రాజు కొలువు ప్రాంతమున నివారింప బడి "ఒండెడ"- అనగా నిక్కడ జరిగినది. పరులు చూడని స్థలము. తమకు సమయ భంగము కాని విధము. పద్యము ఉపమచేత అలంకారిక మైనది. కాలమాన మయిన సంవత్సరమునకు ఋతువులున్నట్లే మానవ జీవితమందును ఋతువు లున్నవి. పల్లవ ప్రసూన ఫల భరితంబగు ద్రుమాను- అనుటచే మంచియౌవనములో నున్నవాడని తెలియుచున్నది. యౌవనము వసంత మనుట లోక ప్రసిద్ధమే[1]. స్వయంచ జీవ శరదో యావ దిచ్ఛసి. (కఠోప నిషత్తు 1-1-23) నీవు కోరుకున్న శరత్తులు జీవించు- అని ఋతువునకును మానవ జీవితమునకును ముడి. అమూలకాలంకారము.

8. "ద్రుపద నందన పరిభవ దుఃఖమునకు..." (2-236)

ద్రౌపది పరిభవ దుఃఖమునకు మనసునందు దుఃఖపడుచున్న అంబు జముల వేడి నిట్టూర్పులో యనునట్లు కమలములు మూతులు విచ్చుకొనగా

---

1. "He has his lusty Spring, when fancy clear
   Takes in all beauty with an easy span."
   (The Human Seasons - John Keats.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రొత్త తావులు[1]. ఉత్ప్రేక్షిత మైనది. అలంకారము ప్రతీకా రూపమై వర్ణితాంశమును సాక్షాత్కరింప జేయుచున్నందు వలన అలంకారము నాటకీయమైనది. సూర్యోదయమున కమలములు పూతులు విచ్చుకొనుటచే వాటినుండి వెచ్చటి గాలులు వెడలుట సహజము. కాని కవి సామర్థ్యముచే ప్రకృతి కథాపాత్రలతో తాదాత్మ్య మొందునటుల చిత్రీకరించును. అనగా ప్రకృతిని మానవీకరించును. ద్రౌపది దుఃఖము తద్గతమున కమలములు నామెపై నున్న సానుభూతిచేత వేడి నిట్టూర్పులు వదలెనని చెప్పుటయే గాక ద్రౌపది దుఃఖించు చుండగనే సూర్యోదయ మైనదని సమయమును సూచించు చున్నది. అంతియే గాక రాత్రి యంతయు నిదురించక దుఃఖము తోడనే గడపినది. అలంకారము కావ్య శరీరము కంటె భిన్నమయినను మహాకవి తిక్కన దానిని కావ్య శరీరీకరణము గావించినాడు. అలంకారము కావ్యగత వస్తువై సమయమును సూచించుచు జరుగవలసిన పనులకు సక్రమణముగా నున్నది. అమూలకము.

9. "ఇనుడు దన కడకు నేతెంచిన..." (2-318)

సూర్యాస్తమయము గాక దినము తనను బాధించుటకే సాగి నిలచినదని పరితాపము నొందుచున్న కీచకుని హృదయ పద్మము అలరునట్లుగా తామరలు మొగడగా సూర్యుడ స్తమించెను. సాయం సంధ్యవేళ ప్రకృతి సహజముగా అరుణ కాంతులచే వింత శోభను పొందును. ఇనుడు పశ్చిమ దిశకు చేరగా పశ్చిమాంగన అనురాగము పొందు టుచిత మనునట్లు కెంపున మెఱసినదట. సూర్యాస్తమయమున ప్రకృతి యంతయు కెంపువర్ణమును పొందుట సాధారణము. కవి కావ్య వస్తువు నలంకరించు పట్ల మానవత్వమును వర్ణించునపుడు తదుత్కర్షకు ప్రకృతిని ఉపమానముగా గైకొనునట్లే ప్రకృతి యుత్కర్షకు మానవ చేష్టితముల నుపమానముగా గ్రహించుట కావ్యమును లోకమును

1. "సముల్లిఖిత వాక్యార్థ వ్యతిరిక్తార్థ యోజనం." — ఉత్ప్రేక్ష — 3-26
స్వాభావికముగా చెప్ప వలసియున్న ప్రకృతార్థము నందు మరియొక వాక్యము యొక్క అర్థమును గూడ చేర్చుట ఉత్ప్రేక్ష.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధారణీకరణము చేయుటకే. లోకము లేక కావ్యము లేదు. కావ్యము లోకమున కాదర్శప్రాయము. ఇందు సమయము సూచించుట కవి ముఖోద్దేశము. ఇట ఆ సమయమునకు ప్రత్యేకత యున్నది గావున కవి అప్పటి సౌందర్య చిత్రణమును రూపించెను. సూర్యాస్తమయమున పశ్చిమదిశ పొందిన యరుణ వర్ణము భర్త చెంత చేరినవేళ అనురాగవతి యగు స్త్రీతోడ నుత్ప్రేక్షించుట చరాచరములందు స్పందనను చూడగలిగిన క్రాంతదర్శనము కవి కున్నది కనుకనే. లయాన్వితమైన స్పందన ప్రాణశక్తి. కవిబ్రహ్మ స్థావరములకు ప్రాణము పోయును. భావోద్వేగముల స్పందనను కలిగించును.

ఇందువ్యతిరేక ముఖముగ కావ్య విషయము ప్రస్తావింప బడుచున్నది. భర్త చెంతచేరినవేళ స్త్రీ అనురాగ రంజిత యగును. పరపురుషు డట్లు చేరిన ఆ అరుణ వర్ణమే ఉద్రిక్తమైన కోపమును వ్యంజించును. కీచకుడు పరసతి యగు ద్రౌపదిని గోరగ "భీముడు కోపవేగమున" నిప్పులు రాల్చెను. తత్ఫలితము సూర్యాస్తమయము తరువాత దర్శితము. కీచకుని పక్షమున తను చెంత చేరగా ద్రౌపది యట్లనురాగవతి యగునని_ అతని రతి భావన కిడియు నుద్దీపనమైనది. అమూలకము.

10. "నేలయు నింగియు దాళముల్ గా జేసి
మేపున రేగి వాయించి యాడ..." (2–134)

విరాటుని కొలువున సభాసదు లందరు చూచు చుండగా కీచకుడు ద్రౌపదిని పరాభవింప జూచి క్రోధోద్రిక్తు డయిన భీముని భావోద్వేగమును రూపు కట్టించి చూపిన[1] అతిశయోక్త్యలంకారము.

---

1. యస్యా మతిశయః కేఽపి విచ్ఛిత్త్యా ప్రతిపాద్యతే
వర్ణనీయస్య ధర్మాణాం తద్విదాహ్లాద దాయినాం. (వక్రోక్తి జీవితము–
కుంతకుడు.) 3–27

"ఎచట సహృదయాహ్లాదములగు వర్ణనీయము లందలి ధర్మములకు సంబంధించిన ఒకానొక అతిశయము వైదగ్ధీ భంగిచే విశేషముతో ప్రతిపాదింప బడునో నచట అతిశయోక్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీ పరాభవ మెవ్వరికిని సహింప రానిది. అట్టిది భర్త సమక్షమున జరిగిన; నదియు ప్రతిపరాభవ మొనరించుటకు వీలుకాని సమయమున. అతని మనఃస్థితి యెటులుండునో కవి వర్ణనలో అతిశయోక్తి స్వభావోక్తి యైనది. అప్పటి అతని యాకృతి కేవల మొక్క కీచకుని మాత్రి మంత మొనరించు నదిగాలేదు. సృష్టినంతటిని భంగపఱుప దలచు రుద్రావతార మది. నేలను, నింగిని తాళములుగా జేసి రేగి వాయించవలయునని, కుల పర్వతములను గూల్చి యొక దానినొకటి తాకునట్లు తన్ని యాడవలయునని, ఏడు సాగర ములనిక్కడక్కడ బెట్టి మట్టిలో కలిపి రొంపిచే మైనలదు కొనవలయునని, నాల్గు దిక్కులనొక్క చోటికి దెచ్చి పిసికి పిండిలి నేసి పిడుచ కట్ట వలయునని, బ్రహ్మాండమును పగుల వేయ సంకల్పించుచు ప్రళయ కాలానలము వలె రూపు దాల్చినట్టు యతడు భయంకరాకారు డయ్యెను.

మానవ మాత్రున కిట్టివి యొనరింప నలవిగాని విషయము. అయినను అప్పటి భావోద్వేగమున అట్టివి చేయ వలయునను తలంపు అసాధ్యముల సాధ్యములుగా జేయ దలంచుట యతిశయోక్తి.

ప్రళయ కాలానలము మూర్తీభవించినదను నటుల భయంకరాకారుడైన భీముని మనః ప్రవృత్తి ప్రాఠకుల హృదయములలో రూపించినటుల అతిశయోక్తి తన సామర్థ్యమును సార్థకము చేసికొన్నది. కీచకుడొక్క ద్రౌపదిని భంగ పఱుపగా భీముడు సృష్టి మొత్తమును భంగపఱుప దలచెను. రౌద్రమునకు అనుభావము క్రోధము. అనుభావ ముఖమున ధ్వనిత మొనర్ప బడినది. అమూలకము.

11. "చీకటి వెలుగను వింత మానిసి మెలంగి ముసుంగు వచ్చినట్లు
మేలుకని యెలుకలు వాదల విదిర్చి కూర్చికొని కలగొనం
బలుకు పులుఁగుల యెలుంగులవలన నొండొంటిం దెలుపు
కరణి నొప్పె ధరణీ రుహంబులును[1]..." (2-240)

1. ... చీకటిఁ పాసినం బ్రభాతం బను వింతమానిసి..." (విరాటపర్వము- వావిళ్లవారి ప్రతి.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాత్రివేళ వృక్షములందు నిద్రించి ప్రభాతమున మేలుకొని రెక్కల విదిల్చి మరల కూర్చుకొను పక్షులకు ఉపమానముగా "చీకటి వెలుగను వింత మానిసి మెలంగి ముసుంగు వుచ్చినట్లు"— కవి స్వీకరించుట చిత్రము. ఉపమానము కావ్య విషయము గూడ నగుచున్నది. చీకటి వెలుగను వింత మానిసి - వేకువ జాము - పూర్తిగా చీకటిగాను, పూర్తిగా వెలుగును గాక యుండును. వెలుగు కిరణ ప్రసారమతి సూక్ష్మముగా నుండి చీకటి గాఢతను తొలగించుచున్న వేళయది. చీకటి - వెలుగు సమన్వయము. ఉపమానముచే ఆ సమయము తీరు విపుల మొనర్చి నటులున్నది. దీనిచే కథాశ్రోత, కావ్య భర్త హరహరనాథుండును స్మరింప బడుచున్నాడు. భాస్కర సుధాంశులు కాలప్రవర్తకులు. భాస్కరు డుష్ణ తత్వము. సుధాంశుడు శీత తత్వము. రెండింటి సమన్వయము కాలము. సమన్వయాధి దైవతము కాలస్వరూపుడు. చీకటి వెలుగను వింత మానిసి— చీకటి నలుపు. రాత్రి. వెలుగు తేజము — పగలు. నలుపు తెలుపు కలిసిన రూపము. నలుపు రేయికి చిహ్నము. తెలుపు పగటికి చిహ్నము.

"నాగ భువనంబులో గన్న పొలత లిద్దఱు ధాతయు, విధాతయును, వారి యన్వయించు సిత కృష్ణ తంతు రాజిత తంత్రమది యహోరాత్రంబు."— (ఉదంకోపాఖ్యానము. ఆ.ప. 1-119) అని నన్నయగారును సిత కృష్ణ వర్ణముల అహోరాత్రంబులుగ జెప్పిరి. "సురనదియు గాళిందియు బెరసినట్టు"— కాంతిపూరంబు శోభిల్లు శాంతమూర్తి." (1-12) అను వర్ణనమే చీకటి వెలుగను వింతమానిసి. హరి— నీలవర్ణుడు. హరుడు శుభ్రతేజుడు. రెండింటి కలయిక— చీకటి వెలుగను వింతమానిసి.

కాలపురుషుని పక్షిస్వరూపముగను భావింతురు. పక్షి రెండు రెక్కలు పగలు-రేయి. రేయి బగళ్ల ప్రవర్తిప జేయువాడు తన యధీనము నందున్న కాలప్రవర్తకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1 ప్రశ్నోపనిషత్తునందు పరబ్రహ్మము కాలస్వరూపుడుగా చెప్పబడినాడు. కాల మహోరాత్రముల చేత నేర్పడుచున్నది. పరబ్రహ్మము హరిహరనాథ తత్వము. ఉపమానము చేతకవి తనయధిదైవతమగు హరిహరనాథుని తత్వమును ప్రతిపాదించెను. ఇట ఉపమానము విశేష్యము. విశేషమును రెండును తానయై యొప్పుచున్నది. హరిహరనాథ ప్రతిపాదిత్వమునకు ఉచిత స్థలమునే కనుగొన్నాడు. పరబ్రహ్మ ప్రస్తావనతో దినప్రారంభము జరుగుచున్నది గాన ఆనాటి అధర్మ నాశనమునకు, ధర్మ సంస్థాపనమునకు కారకుడు అతడే. భీముని రూపమున అధర్మమును వధించి ధర్మమును స్థాపించుచున్నాడు. "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణుడు నుడివెను గదా! అది యిట ఋజువైనది.

1. హరిహరనాథ తత్వము : డా॥ కేతవరపు రామకోటి శాస్త్రిగారు.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. ఛందః శిల్పము - పద్యరచన

"శిల్ప మనగా చేయుట యని యర్థము కాదు. సౌందర్య మా పద్య రచనయందు భాసించుట, పద్యమెత్తుగడ బాగుండుట, దింపుగడ బాగుండుట, ప్రాస యతిస్థానములయందు కొన్ని రమ్యములైన శబ్దముల ప్రయోగించి, పద్యమంతయు బాగుగ నున్నదనిపించుట, పద్యము ధారాశుద్ధి కలిగియుండుట- ఇట్టివి పద్యమునకు సహజమైన సౌందర్యమును సంపాదించు లక్షణములు."[1]

ఛందః శిల్పమంతయు కవిత్రయము వారి స్వంతము. తెనుఁగు భారతమునందలి రమ్యత ఛందః శిల్పముపై నెక్కువ ఆధారపడియున్నది. సందర్భోచితముగ వివిధభావముల వక్తీకరణ కనువగు ఛందస్సును స్వీకరించి ఆయా ఘట్టములు రమణీయముగ భాసించునట్లు రచించిరి.

గణ, యతి, ప్రాసలు, వాక్య, పద అక్షర నిర్మాణములును భావదీప్తి కెట్లు పోషకములగునో చెప్పుటయే ఛందః శిల్పము - లేక పద్యరచనా శిల్పము. ఈ పర్వమునందలి పద్యములు_

సామాన్యవృత్తములు : (1) శార్దూలము (2) మత్తేభము (3) చంపకమాల (4) ఉత్పలమాల

జాతులు : కందములు

ఉప జాతులు : సీసము, ఆటవెలది, తేటగీతి

విశేష వృత్తులు : మహాస్రగ్ధర, మాలిని

ప్రధానముగ "కీచకవధ" ఘట్టము మచ్చున కొకటి రెండుదాహరణములతో తిక్కనగారి పద్య రచనా శిల్పపు తీరు పరిశీలించ బడును.

---

1. ప్రసన్న కథా కలితార్థ యుక్తి - పుట 23-24

— విశ్వనాథ సత్యనారాయణ గారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శార్దూలము :

ఆరు మాత్రిము స్వీకరింప బడినవి. కాని కథా పరిమాణము రేఖా పటము న చూపించినటుల వాని మధ్యనే యున్నది.

1. "దుర్వారోద్యమ బాహు విక్రమ రసాస్తోక ప్రతాపస్ఫుర..." (2-255)

కీచకుని బెదరించుటకై ద్రౌపది పతుల ప్రతాపము నుగ్గడించు చున్నది. పద్యము ఉచ్చ స్థాయిలో ప్రారంభింప బడినది.

2. "చింతాశల్యము వాసెనే భుజబలోత్సేకంబు నీకెక్కెనే..." (2-354)

చివరిది. ద్రౌపది బెదరించి నటులే భీముడతని నంత మొందించి కంటక ప్రాయమైన కీచకుని పీడ తొలగినది కదా యని సంతసమున సతికి ఊరడింపుగా చెప్పిన మాట. కీచక మరణముతో భీముని లోని ఆవేశము తగ్గుటచే పద్యము క్రింది స్థాయిలో చెప్పబడినది. కథానాడి రౌద్రము. పద్యము లన్నియు దాని చుట్టు తిరుగు చున్నవి. శార్దూలము లన్నియు నుద్ధత భావముల పోషించుటకే యుపయోగపడినవి. కరుణాదు లందు ప్రయోగింప బడినను రౌద్ర పోషకములే యగుచున్నవి.

3. "ఆరూపం బవికార మాభుజ బలం బత్యంత నిర్గర్వము..." (209)

ఉదాత్త ప్రకృతిగల వ్యక్తులు నీచక్రియలందు వినియోగింప బడుట శోకము. సందర్భానుసారము కరుణరసము వ్యంజితము.

4. "క్రోధంబప్రతీ-కారమై హృదయముం గుందింప నత్యంత చిం-(275)

ఉత్సాహాతిశయమును వ్యక్తీకరించు నీ పద్యము భీముడు చేయబోవు రౌద్రక్రియ కుద్దీపన మైనది.

5. "ధ్వాంతాకారిత కుడ్య కుట్టిమ ఘన స్తంభావలీ రూపముం..." (328)

నర్తనాగార వర్ణనము. భయానక ఆలంబన విభావ వర్ణనము. భీరువులకు భయము గొల్పునది. కవి చేత వర్ణితము.

6. "సింగంబున్న గుహాని కేతనమునకున్ శీఘ్రంబునన్ వచ్చుమా..."(331)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథావృత్తము నెఱుక పఱచునది. కీచకుడు నర్తనాగారము ప్రవేశించిన తీరు కవిచే చెప్పబడినది. జరుగుచున్న విషయముఁ జెప్పుచు జరుగబోవు విషయము సూచించబడుచున్నది.

మత్తేభములు :

మత్తేభములు ఎనిమిది. కథా వృత్తాంత క్రమపరిణామము మత్తేభములో రూపింప బడినది.

"వనితా యేనొక పల్కు పల్కెదఁ జతుర్వారాశి మధ్యంబునన్..."(75)

బల విక్రమ సంపన్నులు గంధర్వులు దాని పతులు గల రేపురని భయపెట్ట దలచుకొన్న సుదేష్ణతో కీచకుడు పలికిన పలుకులు, కవి గ్రహించిన మొదటి మత్తేభము. "వజ్రాహతిం గూలు శైల నికాయంబు మద్భుజా సమద లీలన్ గీటడగించెద"- అనుటతో ప్రారంభమై భీమకీచకుల ద్వంద్వ యుద్ధ వర్ణన పద్యముతో ముగియుచున్నది. భీమ సంబంధమైన పద్యములన్నియు వీలగునంత వఱకు మత్తేభముల లోనే వర్ణితములు.

(1) "వలలుం డెక్కడ చూచె నొండెడ ననెవ్య క్ష్మజముల్ పుట్టవే..."(136)

(2) "మహిష వ్యాఘ్ర గజాది సత్త్వ చయమున్ మల్లవ్రజంబుల గృహా..." (196)

(3) "బలియుండా సొబగుండు భావభవ దర్పభ్రాంతుడై వచ్చిని..." (281)

(4) "అవనీ చక్రము సంచలింపగ దిపంబల్లాడ నాళాచయం..." (284)

(5) "అనుచుఁ గ్రక్కున లేచి రోష కఠినంబే హాసమాసూతు నె..."(341)

ఆదిగా గలవి వృత్తాంత వివరణయందు మత్తేభములు.

2. (i) "నను నీ వప్పుడు సూత మందిరము నన్మద్యంబుఁ, దెమ్మన్న బో..." (158)

(ii) "వినుతింపం దగు రాజసూయమునఁ బృధ్వీ దేవతా కోటి కె..."(217)

కీచకుడు "గంధర్వుల గీటడంచెద"- అను పద్యము మొదటిది, తరువాతి పద్యము రౌద్రమూర్తి యైన భీముని వారించి యొండెడ నాపని పూర్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గావింపుమనీ సూచన. కీచకునిచే పరాభవిత యైన ద్రౌపదీ యా వృత్తాంతము సంగ్రహముగా సుధేష్ణ కెఱింగించుట — తరువాత ద్రౌపది కరుణాత్మకముగా భీముని గత సంపన్న స్థితిని, తన పావిత్ర్య ప్రాధాన్యమును చెప్పి భీముని కీచక వధోన్ముఖముగా నొనర్చుట. భీము డతనిపై విజృంభించిన తీరు, చివరలో నిరుపురి యుద్ధము. ఇట్లు కథా విస్తృత పరిణామము మత్తేభముల లోనే వర్ణితము. నాయక ప్రవృత్తి ననుసరించి మత్తేభములు వెలసినవి. క్రింది స్థాయిలో నారంభింప బడి ఉచ్చ స్థాయిలో అంతమైనది. కీచకుడు సోదరియైన సుధేష్ణతో చేసిన సంభాషణ కనుక నీచస్థాయిలో ప్రారంభింప బడి నది. మహా యోధు లిరుపురి ద్వంద్వ యుద్ధపు తీరు వర్ణించుట గావున కవియు ఔద్ధత్య స్వభావమును పొందినవాడు. గనుకనే పద్యము ఉచ్చస్థాయిలో సంతమైనది.

చంపకమాల :

చంపకమాలలు 30. చంపకమాల సుకుమార వృత్తమైనను, రౌద్ర భయానకాది రసవ్యంజనములుగ గూడ స్వీకరింప బడినవి. కరుణ శృంగా రము లందేవిధముగ తనసౌకుమార్యమును నెఱపుకొన్నదో రౌద్ర భయా నకము లందట్లే ఔద్ధత్యము ప్రకటించుకొన్నది. ఔద్ధత్యమును సంయమించు కొనుట యందును దిట్టయైనది.

"గమనము వీక పేరాక వికారము పుట్టక సంగరోత్స వో..." (325)

అవసరానుకూలముగా ఊఱడించను గలదు. "వాని దెగ జూడవై తేని... మేను దొఱగుదు" నను ద్రౌపది నూఱడించుచు, "జలజదళాక్షి కీచకుని జంపుట కిమ్మెయి ముట్టిఁ బల్కఁగా" (331) - అని యన్నది. శృంగార సాత్త్వికాభినయముతో ప్రారంభమయిన చంపకము భీమకీచకుల ద్వంద్వ యుద్ధముతో అంతమయినది. ద్రౌపది గాంచి నిశ్చేష్టుడైన కీచకుడు చివరకు భీమునితో ద్వంద్వ యుద్ధమునకు సిద్ధపడవలసి వచ్చినది. ఆ ఘట్టమున శృంగార భావము లెక్కువగా చంపకములందే వర్ణితములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్పలమాల.

ఉత్పల మాలలు నలువది రెండు. ఈ ఘట్టము నందలి మొదటి పద్యము ఉత్పల మాలయే. ద్రౌపది కీచకుల మధ్య జరిగిన వృత్తాంతమంతయు ఉత్పల మాలయే నడపినది.

"అక్కజ మైన చెల్వమున నాత్మకుఁ వ్రేగయి పొల్చు పొల్తిపై..." (13)

ద్రౌపది అద్భుత సౌందర్యము గాంచి కీచకుడు విశ్లేష్టితుడు కాగా "అక్కజంబైన చందంబును బడియున్న పీనుగుఁ" జూచి ద్రౌపది విలక్ష చిత్తయైనది. "చూచుచు జేరి వ్రేల్మిడిచుచూ దలయూచి విలక్ష చిత్తయై..." (357) ఉత్పలమాల పద్యము అద్భుత మాధుర్య దృశ్యముతో ప్రారంభమయి అద్భుత భయానక దృశ్యముతో అంతమైనది. కీచకుని మరణమునకు హేతుభూతమైన ద్రౌపది దర్శనముతో మొదలు. విలక్ష చిత్తయైన ద్రౌపది వర్ణన చివరిది.

"ఎందును నిట్టి రూపు నరులెవ్వరు గాంచిరే, నాక కాదు సంక్రిం..." (16)

సౌందర్యము గాంచి విస్మయము నొంది "ఇయ్యరవింద గంధి కులమేమి" — అని యామె వృత్తాంత మరయ గోరి "బుద్ధులు సెప్పఁబెల్లనటు వోవిడు యెమ్మెయినైన" (76) - తప్పకుండ ద్రౌపదిని తనకు కూర్పుమని "అవల వచ్చు నాపదల కన్నిటి కోర్చెద" ననియు "చిత్తము మెచ్చి నా వలన జిక్కగ వెండియు" (84) అని మోహమున పరితపించుటయు, కీచకు నింట కల్లు దెమ్మని సుధేష్ణ ఆజ్ఞనిడ "ఉల్లము దల్లడిల్ల దను పుద్ధత ఘర్మ జలంబు దాల్చుచున్" (91) - అని భయానక సాత్త్విక భావమును పొందినది. తిరస్కార ధర్మోపదేశములను ఉత్పల మాలయే యొనర్చినది. (63—65) "అక్కట! యేను వేడ్కపడి యానెడు నానవ మర్ధిఁ దేర" (98) - అభ్యర్థనమునందును తన చాతుర్యము నెరవేర్చుకొన్నది.

" అంబురుహాక్షి వచ్చు తెరవారయఁ గీచక ముఖ్యుడప్డ దెల్లముగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జా..." (113) – ఇత్యాదిగా ద్రౌపది కీచక కథా విషయ మంతయు దాదాపుగా ఉత్పలము లందే నడచినది. శృంగార కరుణ రసాదు లందెక్కువ వినియోగింప బడినది. రౌద్రానుభావాదు లందు "దాని నెఱింగి యెంతయు నుదగ్రత నా బకవైరి గ్రక్కనన్" (351) - అని ఒక్క చోట మాత్రముప యోగింప బడినది. సంభాషణల యందున, భావ సంయమమున నిందాదు లందెడనెడ కానసగును.

కందములు.

తిక్కనగారు స్వీకరించిన పద్యములలో కందము లధికము. లఘు వృత్తాంతమును జెప్పుటకు కంద మనువైనది. కవి దీని నుపయోగింపని తీరు లేదు. కథా కథనము, రసభావ వ్యంజకములుగ, సంభాషణ చాతురి, అధిక్షేపణ తిరస్కారము లందు, మనోభావ వ్యక్తీకరణము నందును, వక్తృత్వ వర్ణనలు (190), ప్రకృతి వర్ణనలు (317, 319, 322), విషయ వివేచన యందును (41) సర్వరంగముల సమర్థమైన కందము తిక్కన గారికి ప్రీతిపాత్రము.

"ఉన్న తటి వివిధోప దేశో
త్పన్నులు నద్భుత విధాయి బలవిక్రమ సం
పన్నులు నగు మల్లులు విభ
వోన్నతుడగు విరటుపాల నుద్భట వృత్తిన్."

మొదటి కందము జఱుగ బోవు కథకు వలసిన హంగు తేర్పరచు చున్నది. ఈ ఘట్టమున కథానాయకు నుత్కర్షకు తగు పరికరముల గూర్చు చున్నది. కార్య నిర్వహణానంతరము ద్రౌపదిచే పొగడబడి ముదితుడైన భీముడు రంగము నుండి తొలగిపోవుట చివరి పద్యము. అంకాంత పాత్ర నిష్క్రమణను సూచించు చున్నది. మొదటి పద్యము కథానాయక ప్రవేశమునకు ఏర్పాటును సూచించు చున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీసములు :

విస్తృత వృత్తాంత వర్ణనలందు సీసము అధికముగా గ్రహింప బడినది. రసభావ వర్ణనల యందును. కీచక గత శృంగార భావములను. మల్లయుద్ధపు తీరులు (15) భీమకీచకుల మల్లయుద్ధము. (349). వ్యక్తిత్వ వర్ణనలు (306) సీసము లందే చెప్పబడినవి. విస్తృత వివరణాదులందు సీసము గద్యమువలె సరళముగా నుపయోగింప బడినది. లయాన్వితమైన శ్రుతిగలదై. మాధుర్యోపేతమై. ప్రతిపాదము రెండు ఖండములుగా నుండుటచే సరళతయు, రాగయుక్తముగ పఠించుట కనుకూలమై. నాటకమును రక్తికట్టించు పద్యములు సీసములు. మల్లయుద్ధపు తీరు వర్ణించుటతో ప్రారంభింపబడి. మల్లయుద్ధ నాయక స్తుతివర్ణనముతో పరాకాష్ఠ నంది సుందరతను నెఱపుకొన్నది. తిక్కన గారు సీసములందు జూపిన మెలకువలు ఆయా సందర్భము లందు వివరముగా తెలుపబడియున్నవి. సీసపద్య రచన యందీకవి సిద్ధహస్తుడు. అందలి వైచిత్రి ఆయా పట్టులందు చూడనగును. ప్రతిపద్యము నందును నేదో యొక విధమైన వైచిత్రి చూప బడుచుండును. ప్రతిదియు పరిశీలనార్హమైనదే. గ్రంథ బాహుళ్య భయమున కొన్నిమాత్రమే పరిశీలింప బడినవి.

తేటగీతి :

తేటగీతులు ముప్పది యేడు. పూర్వాపర అన్వయములకును. హితోపదేశ, నింద, స్తుతుల యందును వినియోగింప బడును. ఇట్లు "దమ తమ వర్తిల్లునెడల సకలజనములకు" (3) విరాట కొలువున పాండవులు మెలగు చున్న విధముఁ జెప్పు ఉదంతముతో ప్రారంభింప బడినది. నాటకమున విష్కంభము వంటిది. కవిచే చెప్ప బడినది. తరువాతి కథ కుపక్రమణముగ నున్నది. కథ ఇక్కడ నుండి తీగవలె సాగి పుష్పించి ఫలించినది. కనుకనే పద్యము "కలిగి"— అసమాపక క్రియతో నంతమయినది. రసభావములు, వృత్తాంత వివరణములు, అభినయములు, వ్యంగ్యోక్తులు, ప్రకృతివర్ణనాదులు, అధిక్షేపణ, ధిక్కారములు, హితబోధ— ఇత్యాదులు తేటగీతి యందు వర్ణిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములు. అంత్యపద్యము భీమకీచకుల ద్వంద్వ యుద్ధము ప్రారంభాంతములుకైక్యము గూర్చుచు తన ప్రాతినిధ్యమును నిలుపుకొన్నది.

అటవెలది :

పద్యములు పదునాలుగు. విరళములైనను ఆయువు పట్టులందు నిలచినది. "కచ్చ యమరఁ బట్టి. కాళ్లు చేతులు" — భీముడు మల్లు నెత్తివైచిన ఘట్టముతో ప్రారంభింప బడి "పల్లవ ప్రసూన ఫల భరితంబగు మ్రాను గూలఁద్రోచు" (353) కీచకుని గూల్చిన సంఘటనతో నిష్క్రమించు చున్నది. ద్రౌపది కొఱకై పరితపించు చున్న కీచకునకు నవ్వెలదిని గూర్తుననుచు "ఇంత దలరనేల? ఎమ్మెయినైననుఁ గొమ్మ నలవరించి కూర్చుటరుదే" (30— ఆటవెలది యందే చెప్పినది. కీచకునింట కల్లుదెమ్మన "ఎవ్వనేని యింటికేదియే నొకటికి నన్నుఁ బంపదగునే" (96) అని ద్రౌపది సున్నితముగ తిరస్కరించినది. "నాదు వల్లభుండు నటుడింత నిక్కంబు" (152) అని తన సభాప్రవేశమును నిందించిన ధర్మరాజును వ్యంగముగ దెప్పి పొడిచినది. "అక్కట! యాడు కూయను నాలకూయను లాతివారికైన నరయ వలయుననిన తన్ను కీచకుడు దన్నంగ ధర్మ సూనుడెట్లు సూడ నేర్చె (177) అని నిందించినది. "అట్టి నీవు వంట కట్టియలకు లావు సూపుచుండ" (185) నని భీముని దైన్యస్థితికి వగచినది. "ఇట్టు లగుట యెఱిగి యెల్ల భంగుల రహస్యంబు గోలుపోని యట్లు గాగ" (262) ననుభవింపుమని యుపాయము చెప్పినది. 299, 304, 319 పద్యములు కీచకుని విరహ వర్ణనములు, నర్తశాలయందు ద్రౌపది రూపమున నున్న భీముని నిక్కముగు ద్రౌపది యని దలంచి కేలుసాచి మదన ఘూర్ణమాన హృదయుం డగుటయు, కీచకాధము లావు పిదవదఱుగ జొచ్చెనని చెప్పుటయు, కీచకుని గూర్చునదియు ఆటవెలదియే.

మాలిని :

ఆశ్వాసాంత పద్యము, హరిహర నాథుని స్తుతివర్ణనము.

ఇట్లు ప్రతిపద్యము ప్రధాన వ్యక్తీకరణ యందే పర్యవసించుచు నేపథ్యమున కా పద్యమే. కథా వృత్తము నడిపినదేమో ననుభావము పొడమురీతిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యముల స్వీకరించి చేసిన ఛందః శిల్పమంతయు నద్భుతమే. సుసంఘటిత మైన ఛందః శిల్పసుందరి పాఠకుని మనమును తన యందలయింప జేసికొను చున్నది.

ఉడుత, హనుమంతుల భక్తి నేకరీతిగా గారవించిన శ్రీ రాముని యుదార హృదయుం బోలి సీసము మొదలు ఆటవెలది వరకు అన్నియు ప్రధాన కార్య నిర్వర్తకములుగ గ్రహింపబడినవి.

శార్దూలము :

1. * "సింగంబున్న గుహా నికేతనమునకున్ శీఘ్రంబునన్ వచ్చు మా..." (2-330)

పద్యము పూర్వార్ధము కీచకుడు నర్తనాగారమున ప్రవేశించిన తీరును, ద్వితీయార్ధమతని మనోభావములను వ్యక్తీకరించు చున్నది. ప్రథమ ద్వితీయ పాదములందు ద్విప్రాసము భీమ, కీచకుల కుపమానముగ చెప్పబడిన సింగంబు, మాతంగములలో గూర్చబడి నాయక ప్రతినాయకుల ప్రాధాన్య మును చాటుచున్నది. సింగంబున్న గుహానికేతనము నర్తనాగార మనుట సముచితము. గుహ చీకటి మయము. భీకర జంతు నివాసము. సామా న్యులు ప్రవేశింప వీలుకానిది. ప్రస్తుతము నర్తనాగారము నంతియే. "ధ్వాంతాకారిత కుడ్యకుట్టిమ ఘనస్తంభావళీ..." చీకటియే నర్తగాలాకృతి దాల్చినట్లు లున్నదనుట స్పష్టమగు చున్నది. కనుక లోపల నున్నది శత్రు వులో, అనుంగులో తెలియుట కష్టము. శార్దూలము సింగంబువలె ఓజస్సు కలదగుటచే సింగపు ఆధిక్యతను దృఢ పఱచుటకై మాతంగ సమానుడైన

---

* సింగంబున్న గుహానికేతనమునకున్ శీఘ్రింబునన్ వచ్చు మా
తంగంబుం బురుడించుచుం బవన పుత్రి స్వీకృతంబైన యా
రంగాగారము నేరవచ్చి మదిలో రాగంబు ఘూర్ణిల్ల నిం
తిం గాముండిట (దేడె యింతకని యుద్వృత్తాంగజోన్మాదుడై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకుని ఉద్వృత్తాంగజోన్మాదుని గావించినది. మాతంగ ప్రాసస్థాన బిందు పూర్వక "గ" కారము భిన్నధ్వనుల ధ్వనింప జేయుచు కీచకుని యాపదను వెలార్చు చున్నది. "రాగంబు, ఘూర్ణిల్ల" త గణ ద్వయము విలంబితము. అవరోహణము నగుటచే రాగంబు ఘూర్ణిల్లిన విధమును సుడితిరిగి నటుల యభినయించుచు అనురాగమే కీచకుని పాలిట సుడిగుండమై నాయువుల బలి గొను భావికథా విషయము సూచింప బడును. చతుర్థ పాదమున శబ్ద ఘట నయు ఖండ ఖండములై ఓజస్సులేనిదై కీచకుని మనోబలహీనతల నాధార ముగ భావినతని దుర్మరణము సూచితము. చతుర్థపాద ప్రారంభాక్షరము మీద విరుగుటచే నొక చమత్కారము కలుగుచున్నది. అదియు కీచకుని వాంఛతో అపవిత్రతను ధ్వనించు చున్నది.

2. * చి"ంతాశల్యము వాసెనే భుజబలోత్సేకంబు నీకెక్కెనే..."(2-358)

కీచకుని వధానంతరము భీముడు పీనుగును ద్రౌపదికి జూపించుచు పలికిన పలుకులు.

" నిఖిల ధర్మాధర్మ నిపుణంబులైన శు
ద్ధాంతరంగంబుల నతిశయిల్ల..." (140)–

పద్యమును తాకుచున్నది. విరాటుని సభలో సతిపరాభవమును గాంచి అడ్డుకొనలేని భర్తపై నింద. ఇది దానికి సమాధానము. చింతాశల్యము వాసెనే– యని ప్రశ్నరూపమున నున్న జవాబు. భీముని భుజ బలమును ద్రౌపది నమ్మినది. "నీవల మూపులావు మునునేల వహించిన" (193)– పద్యము నాకర్షించు చున్నది. కనుక నతని మరణము భీమునకును శాంతి

---

* చింతాశల్యము వాసెనే భుజబలోత్సేకంబు నీకెక్కెనే
శాంతిం బొందెనె రోష పావకుడు దుశ్చారిత్రునిం జూచితే
సంతోషించితె యిట్లుగాక బ్రదుకఁ శక్యంబె దుర్వృత్తి నీ
చెంతం జేరిన యట్టి వీరులకు నా చెంతం బ్రయోజనానా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిగించినది. భీముని యౌద్ధత్యము ద్రౌపది యెడ నతనికి గల గాఢానురాగమును తెల్పుచున్నది. మొదటి రెండు పాదములు సగమునకు తెగి సమాన వాక్యములుగా నగుట కలక దేరిన మనః ప్రసన్నతను వ్యక్తము చేయుచున్నది. బిందుపూర్వక "త" కారము ప్రాసస్థానమున నిలిచి సుకుమారమై ప్రీతిమాధుర్యమై భార్యవగపు తీర్పగలిగిన భర్త సంతోషాతిశయమును వెలార్చు చున్నది. ప్రథమ పాదము నందలి బలోత్సేకంబు - యత్యక్షరము సంయుక్త మేత్వమై భీముడు గర్వాతిశయమున భుజము లెగుర వేసిన విధము నభినయించినది. ద్వితీయ పాదమున "శ్వా"-యత్యక్షర దీర్ఘము కీచకుని శవము మొత్తము పరిశీలనగా భీముడు మరొక్కమారు పరికించిన విధమును తోపించుచున్నది. చతుర్థ పాద యత్యక్షరము ప్రథమాక్షరముతో చక్కని సంబంధము గలదై ద్రౌపది భీముల యన్యోన్యతను వ్యంజించును. పయోజాననా! - సామర్థ్యముగల సమాసము. పద్మము నీటినుండి పుట్టినను మలినము కాక ప్రకాశించు రీతి ద్రౌపది పాపాత్ముల బారిపడినను కళంకము పట్టదను సార్థకమైన సంబోధనము. చింతాశల్యము- చింత యనెడి శల్యము. రూపకము కీచక గత ద్రౌపది దుఃఖమును చక్కగ రూపించు చున్నది. ప్రథమ చతుర్థపాదములు తేటయైన పదములచే భీముని ప్రసన్నతను, ద్వితీయ తృతీయ పాదములు పరుషపద యుతములై అతడొనర్చిన కార్యము యొక్క ఔద్ధత్యమును ప్రకటించు చున్నవి.

మత్తేభములు.

1. * "వనితా! యేనొక పల్కు పల్కెద(జతుర్వారాశి
మధ్యంబునన్..." (75)

కీచకుని మనసును ద్రౌపదినుండి మరలింప దలంచి సుధేష్ణ -

(i) "బల విక్రమ సంపన్నులు
గలరేవురు దానిపతులు గంధర్వులు వా
రల దలచిన నాచిత్తము
దలకెడునది యేల నీకు(దమ్ముడ(జెపుమా..." - 72

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) "కాని తెరువునఁ బోయిన కలుగునయ్య బ్రదుకు... - 73

అని సుధేష్ణ ద్రౌపది పతులైన గంధర్వుల వలన తాను భయపడు చుంటి నన్నది. అనగా వారు కీచకునికి కీడొనరింతురని భయము. ఆ మాటలు సహింపరాక యుద్ధతుడై కీచకు డిట్లనుః.

వనితా! సంబోధనము నీవు నిజముగా స్త్రీవే సుమా - నా బలమెట్టిదో నీకు దెలియదా ? వారికి భయపడుటకు. నీరాజ్య మంతయు నా భుజబలము పైననే కదా ఆధారపడి యున్నది - అను భావము వ్యంజిత మగుచున్నది "వనితా" - "తా" దైర్ఘ్యము ఆమె తెలివి లేనిదన్న కీచకుని దృష్టిని ధ్వనించు చున్నది. ఆమె తెలివితక్కువ మాట లతని నుద్ధతుని జేసినవి. ఇందుకే "ఉద్ధతుడై" అని పై వాక్యమున కవి సూచించెను. "చతుర్వా" సంయుక్తమైన యత్యక్షర వ కారము శ్రుతి కాఠిన్యమై కీచకుని యహంకారము సూచిత మగుచున్నది. ద్వితీయ పాద యత్యక్షరము "గ" అల్పప్రాణమై అతి ఘన బాహా బలము నల్పము జేయు చున్నది. "నెదురంగా" - అక్షరము లన్నియు సుకుమారములే. ప్రారంభము లోని ఊనిక ప్రిదిలి భావిని సూచించును. ద్వితీయ పాదాంత పదము ఒక్క అక్షరము మాత్రము పై నిలిచి "వ్వ" ద్విత్వ వ కారము క్రిందికి దిగుటతో శిరము నొక విధముగా పై నుండి క్రిందికి ఆడించిన నిర్లక్ష్య భావాభినయము ధ్వనించును. "న" కార ప్రాసము సుకుమారమై ఉద్ధతుడైనను స్త్రీతో భాషించుటచే కొంత సరళత్వము పొందిన తీరును ప్రకటించు చున్నది. "వనితా" యని పద్యము ఉచ్చ స్థాయిలో ప్రారంభింప బడి "కీటడగించెదన్" - అని నీచస్థాయిలో అంతమగుటయు సుధేష్ణ యుంచు ఆవేశము తగ్గించుకొని మాటాడుటకు చేసిన ప్రయత్నమే. పద్య మంతయు వక్త గర్వచిత్తవృత్తికి వాచికాభినయమే.

2. • "అవనీ చక్రము సంచలింపగ దివంబల్లాడ నాశాచయం..." (284)

భీముడు నర్తనాగారమున కీచకునిపై విజృంభించు విధము ద్రౌపది తిలకించు సందర్భము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాటుని కొలువున అప్రతికారమైన క్రోధమెట్లు కృతార్థతం బొందున యిందు ప్రకటితము. "నేలయు నింగియు" (134) పద్యమే ఆవృత్తము చున్నది. విషయ మంతయు నదియే. కాని అందలి యౌద్ధత్య మిందులేదు పేర్చిన కోపాటోప మది. ప్రత్యక్షానుభవ వర్ణన. ప్రత్యక్ష దర్శనీయము పాత్రగతమైన క్రోధ భావావేశము కవి వర్ణితము. ధర్మరాజు మందలింపు ప్రజ్జ్వలించక "అప్రతికారమై హృదయము కుందింప" చేసినది. ఆ పేర్చి కోపాటోపము జ్వలించుట కనుకూలముగ ద్రౌపది కార్యమును సంఘటించినది కార్యానుకూల కర్త ద్రౌపది. కావున ఆమెకు విశ్వాసము కలుగునట్లు తాను విజృంభించు తీరు నభివ్యక్తము చేయుచున్నాడు. విషయము స్త్రీతో చెప్ప బడున దగుటచే "వ" కార ప్రాసము ఔచిత్యము పాటించి ఔద్ధత్యమును తగ్గించి పలుకు లందు సుంత సౌమ్యతను ప్రకటించినది. మాటల యందలి తీవ్రత సౌమ్యతలు వక్త స్వభావము ననుసరించియే గాక శ్రోత స్వభావము ననుసరించియు నుండును. ఔద్ధత్య మసలు లేదని కాదు. అంతగా ప్రస్ఫు మగుట లేదు. వాక్యము లన్నియు ఖండ ఖండములై భీముని ప్రతీకా కాంక్ష యందలి యుద్వేగమున నాగియాగి పలుకుతున్న తీరును సూచించు నటులున్నవి. ప్రథమ పాదమున ఆది పదము "అవనీ" ఊనిక లేని యక్షరము "అ"తో ప్రారంభమై "నీ" అంత్యదీర్ఘ "ఇ"కారము మీద ఊనిక పడి గ యారపు ముల్లు తిరిగిన రీతిని అభినయించుచు భూమి చక్రాకృతిని రూపించు నటులున్నది. సమాసము రూపకము సార్థకమైనది. నాతిదీర్ఘ సమాసము అర్థ స్పష్టతకు తోడ్పడుచు భీముని విజృంభణము వివరించు తెలుగు దాళ్ళ యున్నటులున్నవి. ప్రథమ ద్వితీయ పాదములందలి యత్యక్షరము పదాదులై ఊనికలేనివై "అల్లాడు" "కంపము" లందలి తేలిక తనము ప్రకటించు చున్నవి. చతుర్థ పాదమున యత్యక్షరముపై ఊనికపడి (త-ద్ర) భీముని పలుకుల దృఢిమను కథయందలి రసమును ధ్వనించు చున్నవి. తృతీయ పాదము నందలి "రేఫ" వృత్త్యనుప్రాసము కంపింప బడిన హృద యమున "చిరిగి" ప్రజ్వలించి క్రోధావేశము ఘూర్ణమానమై భావిరౌద్రకార్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్వహణకు వలయు పారుష్యమును నింపుచున్నది. పద్య ద్వితీయార్థము పరుషమై ఆవేశపూరితుడైన భీముని హృదయ భారమును వెలార్చు చున్నది. రౌద్రి భయానకాదులు తామస భావ పూరితములు గనుక బరువైనవి. అట్టి భావముల బొందిన హృదయమును బరువగును. సంతోష శాంతాదులు సాత్త్విక భావములు. తేలిక యైనవి. హృదయము హాయిగా గాలిలో తేలియాడినటు లుండును. స గణ భ గణములు విడివిడిగా భాసించుటచే భావస్ఫూర్తిని కలిగించును. తృతీయ పాదపు యత్యక్షరము పరుషాక్షర సంయుక్తము గనుక కోప భావము వ్యంజితము. చి"త్రవధ" న గణము ప్రౌఢిశబ్దముచే గురుత్వము పొందుటచే వధించుట యందలి దృఢాభిప్రాయము వ్యంజితము. ఈ పలుకులలో ప్రౌఢి నాలుగు పాదములలో క్రమక్రమ ప్రవర్ధమానమై రౌద్ర భావమును ధ్వనించు చున్నది. మొదటి పాదము విశ్లథ బంధము. ద్వితీయ పాదమంతకంటె బరువు. "అవధూతము, గోత్రి" పదముల చేత వాక్యమునకు బరువుకలుగు చున్నది. మూడవ పాదమున వృత్త్యనుప్రాసము. నాల్గవ పాదమున ప్రథమ గణము, ద్వితీయ గణముల ఆరంభమందలి సంయుక్తాక్షర సంయోజనము చేత గణమునందు చిక్కదన మేర్పడ యతిస్థానమందలి "ద్ర" చేత పోషింపబడి. యతిస్థానము నందు గణము తెగి పైకి గంతువేసినట్లు స్ఫురించుచున్నది. ఇట్లు భీముని కోపము సుకుమారముగా ప్రారంభింపబడి తీక్ష్ణముగా ముగింపబడిన తీరు ధ్వనితము. నాలుగు పాదములందు యతులు "అల్లాడ", "ఆకంప", "కృతార్థము", రౌద్రింబు తరువాత వచనముపై విమర్శకు సాక్ష్యము గొల్పుచున్నవి. భీముడు కోపభావ తన్మయత్వమును పొందుచున్నాడు.

చంపకమాల.

1. * "అనియని యుగ్గడించు, ధృతి యల్లల నాడిన(
దల్లడించు బై..." (31)

శృంగార రసానుభావ వర్ణన. ద్రౌపది యక్కజమైన చెల్వమున తగుల్కొన్న మనసు గలవాడై కీచకుడు —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"దీని బొందఁ గాంచు తెఱగు నాకెయ్యది
యొక్కొ యిట్టి పనికి నూఅడిల్ల
తొడుకొనఁగ నిచట నీపగు చుట్టంబు
దడవి యెట్టులొక్క పడయువాఁడ."—

అనియని పలువరించుచు. ధైర్యము చెడగా దల్లడించు— ఇందు ప్రతి వాక్యాంతము "ఇంచు" పదము చేరి పద్యమునకు సుకుమారత్వము నాపాదించుచు, పలుమారావృత్త మగుటచే హాస్యభాజన మగుచున్నది. కవియే కీచకుని స్థితిని వెక్కిరించి నట్లున్నది. మనోజ వికార చేష్టలిందు వర్ణితములు. దీనికి రెండర్థములు (1) మన్మథుని లక్షణమును (2) మన్మథుని వికార చేష్టలు. వికారమునకు రెండర్థములు. వ్యవహారి కార్థమున అసహ్యము. శాస్త్రార్థమున పరిణామము. కీచకుడు నిజముగనే ద్రౌపదిపై మనసుపడి యున్నవాడు గావున నతనిలో రతిభావము క్రమక్రమ ప్రవర్ధమానమై ఆయా చేష్టల రూపమున బహిర్గత మగుచున్నది. క్రమ, అక్రమముల గమనించు స్థితిలోలేదు. క్షణక్షణమున నతని చేష్టలలో పరిణామము జరుగుచున్నది. పాఠకున కది యనుచితమని దెలియును గాన వ్యవహారికముగా వాని చేష్టలు అసహ్యమనిపించు చున్నవి. శాస్త్రీయముగా నిందలి రసము శృంగారమే, వ్యవహారిక దృష్టితో జూచిన శృంగార రసాభాసము, పరస్త్రీయెడ గలిగిన రతి భావన యగుటచే అనౌచిత్య కారణమున వాని చేష్టలకు సానుభూతికి బదులుగ హాస్యమొదవును. అసహ్య మనిపించును. కీచకుడు కామ మగ్నుడు గావున ద్రౌపదియు తనను కామించిన దనియే తలంచును. ఏక నిష్ఠమనుకొనుట లేదు. "మదన వికృతియకాఁ దనమదిఁ దలచి రాగసాగర పూర నిర్మగ్నుడయ్యె"— (33) ద్రౌపది భయభావము కీచకునకు మదన వికృతివలె గాన్పించినది. "చిత్తము మెచ్చి నావలనఁ జిక్కఁగ"— కీచకుడు రూపాభిమాని కనుక ద్రౌపదియు తన్ను మోహించి యుండునని తలంచు చున్నాడు. చిన్న చిన్న వాక్యములు గతి విలంబితములై కీచకుని ప్రత్యవస్థను చూచుట కాగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నటులున్నది. "న" కార ప్రాసము సుకుమార మాధుర్యము పోషించుచు శృంగారానుభవమును వెలార్చు చున్నది. ప్రథమపాద యత్యక్షరము "య"- శృతిగోల్పోయిన కీచకుని ఆననము రూపించునది బోలె ఊనిక లేనిదై పేలవముగా నున్నది. ద్వితీయ పాదములోని "కో" ఓత్వ దీర్ఘము కీచకుని అసమంజసమైన కోర్కెలను హేళన చేయుచున్నది. తృతీయ పాదపు యత్యక్షరము "టన్" పదాంతమై ఆగి చూచినటులే యున్నది. ప్రతిపాదము తర్వాతి పాదము నందలి ద్వితీయాక్షరము మీద ఊని భావ భావమునకు నడుమ కీచకుని నిట్టూర్పుల విలంబనమును సూచించును. నాల్గవ పాదము నందలి "మనోజ, వికార" జగణములు రతిభావ క్రమవర్ధమాన మిందు చూడనగును.

2. "మగలకు మేటి యైన బలమర్దన నందను(బేడి(
జేయగా..." (207)

ద్రౌపది అర్జునుని ప్రస్తుత దైన్యస్థితికి అంగలార్చు చున్నది. పద్యమున మూడు నిడుద వాక్యములు, ఒక కుఱుచ వాక్యము. ప్రథమ వాక్యము దాదాపుగా రెండవ పాదమును ఆక్రమించినది. వాక్యముల దీర్ఘీకరణము ద్రౌపది చింతా దైర్ఘ్యమును రూపించు చున్నది, "ఏమి సేయుదున్"- చిన్న కుఱుచ వాక్యము నేనేమి చేయగలనని నిస్సహాయత్వమును చాటుచున్నది. "గ"కార ప్రాసము ద్రౌపది బాధకు సానుభూతి చూపునటుల బరువుగ నిలిచి యున్నది, "నెవ్వగ"- ద్వితీయ పాదాంతపదము ప్రథమాక్షరము మాత్రము పైన నిలిచి "వ్వగ" క్రిందికి ప్రాసాక్షరమున విశ్రమించి బాధతీవ్రతను వ్యంజించు చున్నది. "నిద్దురవస్థ"- ద్విత్వ దకారము అవస్థ కాఠిన్యమును ప్రకటించు చున్నది. తృతీయ పాదాంతపదము "యెన్నదో"- ఓత్వ దీర్ఘము కావున అసహన నిస్సహాయత్వములను వ్యంగ్య మొనర్చుచున్నది.

ఉత్పలమాల:

1. "అక్కట! మోసపోయి యడియాసల(జావక
యున్నదాన..." (226)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుఃఖాతిశయమున ఆత్మనింద. ద్విత్త్వ పరుషాక్షర ప్రాసము భరింప రాని పరాభవ బాధను గ్రహింపుచున్నది. ద్వితీయ పాదమున "దురంత, దురి తోత్కట"— జ గణ స గణములు ఉత్ప్లుతి ఆరోహణల నభినయించుచు భే పరాకాష్ఠను వెల్లడించు చున్నవి. భరింపరాని బాధలలో పూర్వ జన్మముల కర్మముల తలంచుట సహజము. ఏ జన్మమున చేసికొన్న పాపమో యిపుడను భవింప వలసి వచ్చినది.— అని యనుకొను విధము. ఇతరు లాదుకొనుటకు వలనుగాని సమయము లందును, ఆత్మీయు లుండియు మిన్నకున్నపుడు వారిలో ఉద్రేకము కలిగించుటకును; ద్రౌపది ఆత్మనింద రెండు కార్యము తెలుపుచున్నది.

(1) పూర్వజన్మలో చేసికొన్న దుష్కృత్యముల దలచుట — ఇది సర్వులు చేయుపనియే. ద్రౌపది కంత ముఖ్యము గాదు. (2) భీముని కీచక వధోన్ముఖుని చేయుట కతనిలో నుద్రేకము కలిగించుటకు "మీ ముక్కు నూర్పు గల్గ"— అన్నది, దానిని పోషించుచున్నది. అదియు నొక మూర్ఖు నిచే - అనుటచే పతుల యసమర్థ్యమే గదాయని. స్త్రీ జనోచిత స్వా ముమ కవి చక్కగా ద్రౌపది మాటలలో రూపించెను. చతురయైన స్త్రీ యీపని చేసిపెట్ట వలయునని యెన్నడు నాదేశింపదు. వ్యంగ్య చమత్కా ముచే తన యవసరము నర్థము చేసికొను నటుల చేయును. వారే చేయుదురు కావ్య ప్రయోజనముల లోని కాంతా సమ్మిత మిట్టిదియే. "మున్నొక్కెడ దురంత దురితోత్కట బాధల బెట్టియున్న నాకెక్కడి దుఃఖశాంతి"— అని ప కులలో తన బాధను పతుల నుండివేఱు చేయుచున్నది. వివాహిత స్త్రీ బాధ్యత భర్తదే గదా! మరి యిట్లు పలుకుటేమి? ద్రౌపది దాంపత్య ధర్మ తెలియంగనిదా? కాదు. భీమునిలో క్రోధము కలిగించుటకే. ప్రథమ పా మున అడియాసల— అన్నియు తేలికైన యక్షరములు. యత్యక్షర దీర్ఘ భర్తల యెడ నిష్ఠురమును వ్యంజించుచు మీరు నన్నుద్ధరించుట సున్న యను భావమును వ్యక్తము జేయుచున్నది. అభిమానించు వారిముందు తన బాధలు తమవిగా జెప్పుట వారి లోని యభిమానపు పాలు నితోధిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయుటకే. ఇట్టి రహస్యములు ద్రౌపది చక్కగా నెఱింగినది. తిక్కన గారును స్త్రీల స్వభావము చక్కగా నెఱింగిన వారు గనుక ద్రౌపది స్వభావమును బాగుగ చిత్రించిరి. సంతాపాత్మక మైన ఆత్మనింద కరుణమునకు విభావ మగుచున్నది.

2. "అక్కజమైన చెల్వమున నాత్మకుపేర్చిగయి పొల్చు
పొల్తిపై..." (23)

శృంగార విభావ సాత్త్వికానుభవము లున్న పద్యము. ద్విత్వ క కార పరుష ప్రాసాక్షరముపై ఊనిక చేష్టితముల దక్కిన యంగములతో నిలిచిన కీచకుని స్తంభీభూత రూపమును సాక్షాత్కరింప జేయుచున్నది. భ గణములు యథాస్థానమున అర్థానుగతములై పద్యలక్షణగతి ననుసరించుచు సమతా గుణము నాపాదించుచున్నది. ర గణముల విఱుపుల వలన గలము తేర్పడి తరువాతి విషయము నం దాసక్తి నొదవించు చున్నది. చెల్వము, పొల్చు, పొల్తి సంయుక్తములై పద్యగమనమునకు ధృతత్వమును కల్పించుచు కీచకుని భావ తీవ్రతను వ్యంజించు చున్నవి. మదన కంపిత చిత్తవృత్తి ఆవేగ ద్రుతి యతి విరామము లొక్కటై భ గణములు చక్కగ రూపుకట్టుటచే పద్యమతి శయించినది. పొల్చు, పొల్తి, చూడ్కి, నిల్చె— చివరి సంయుక్తాక్షరములు మనో మదన భావ తీవ్రతను వ్యంజించుచు విడివిడిగ నుండవలసిన యక్షర ములు సంయుక్తము లైనవి. అప్పుడయ్యెడన్— ద్రౌపదిని జూచిన యాక్ష ణము నందే— అక్కడే— ఆ యంతః పురముననే యని - అయ్యెడన్ - స్థల నిర్దేశము. అతడరిగినది అప్పకు మ్రొక్కుటకు. అట్టియెడ నిట్టి భావములు జనించు టనుచితము. కాని అక్కడే కాముని చేఁ జిక్కిన నెమ్మొగము గల వాడై నాడనుట విశేషము. అనాగరికత, ఇంద్రియ లోలత్వములు. స్పష్టము. ప్రథమ ద్వితీయ పాదాంత పదములు "పొల్తిపై, గాముచే"- ర గణములై రెంటికిం గల అవినాభావ సంబంధమును చాటుకొనుచు, కీచకుని చేష్టదు మానము, అచేష్టితాంగములు. తలకు ధైర్యము గలవానినిగా రూపించినవి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౩. * "వచ్చు మదాంధ వృత్తి ననివారణ నొక్కడు
నాట్యశాలకుం..." (२७१)

కీచకుడు "రాత్రి సమయంబున నయ్యేడకు నొంటీ మెయిం జనుదెంచు వాడై చనుటయు దెలియం జెప్పిన"- భీముడు సంతసించి ప్రతీకారమున కవకాశము కల్పించితివి. ఇక ధర్మాత్మజుడు మెచ్చునట్లు కార్యము తీర్చుటయు సులభము గాదనియు "కొండొక విచారించి" చిన్నవచనముచే నెట్లు చంపిన ధర్మాత్మజు డాత్మమెచ్చునో నిర్ణయించుకొని "వెఱవక సంకేతించిన తెఱగున నయ్యేడకు నరుగు దెంచునొకో"- అని సందేహించి "ఇట్టట్టన దెట్టులైన హృదయంబున నెక్కుడి శంక వానికిన్"-యని సందియ నివృత్తి గావించుకొని యిట్టులను. అతడు వచ్చి యేమిచేయునో తెలుప బడుచున్నది.

"వచ్చు. చొచ్చు. ఇచ్చు. చచ్చు"- పదాది ద్వ్యక్షర పదములొక క్రమ పరిణామమును సూచించును. పద్యార్థమంతయు నీ నాలుగే నిర్వహించు చున్నవి. ప్రతిపాద ద్వితీయాక్షరము మీద విరామము ఊనిక యేర్పడి చెప్పు తీరంతయు ఆంగికాభినయముతో చెప్పినటుల. కొంచుటకు కొంత విరామ మిచ్చినటుల తోచుచున్నది. ద్విత్వాక్షర చకార ప్రాసము భీముని సంతోషాతిశయమును వెలార్చుచు ప్రాసాక్షరము పద్యముపై నాధిక్యమును సంపాదించు చున్నది. ప్రథమ పాదమున ఆది భ గణపు విఱుపు వలన గలము లేర్పడి నిర్ధారణను సూచించు చున్నవి. "మదాంధ" జ గణమేర్పడి భ గణ ర గణముల రూపు చెఱపి కీచకుని మదమును చెఱపు తీరు నభినయించును. ప్రథమ పాదపు "వారణ"- "వా" యత్యక్షరము ఊనిక లేనిదై నివారింప రాని కీచకుని దైన్య మరణము సూచిత మగుచున్నది. తృతీయ పాదమున "హీ" యత్యక్షరము పదాది నిలిచి సన్నగిల్లిన బలముతో నతడు కూలబడు విధము రూపిత మగు చున్నది. "మదీయ"- జ గణ ఉత్ప్లుతి "హీన బలుపై" దూకుచున్నది. ద్వితీయ పాద విరామ యతులొక్కటై నందున వెనుకుటకు వలయు విలంబము సూచితము. "వెదకి చూచి ననుంగని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యప్డు సంగరం బిచ్చు"- వెదకి చూచి- వెదకి ద్రౌపది యని నిర్ణయించుకొని, "ననుంగని" - ద్రౌపది యను భ్రమ పోయి భీముడని యెఱింగి - అప్డు యుద్ధమునకు సంసిద్ధమగును. అప్డు- సంయుక్తాక్షరము - కీచకుని చంపుట యందు గల ఆవేశ, ఆతురతా భావముల వ్యంజితము చేయుచున్నది. "విచారము లింక యేటికి"– చచ్చుట తథ్యము. ఇక ఎట్లు, ఏమిచేయుదువు — అను విచార మనవసరమని కడకు తీర్పు.

అని నిశ్చయించి వృకోదరుండు వెండియు - విచారమెందుకు - అని అనుచు మరల కీచకునిపై కెట్లు విజృంభింతునో యని చెప్పుచున్నాడు, తాను చేయబోవు కార్యము భార్యను సంతోషపఱచునది గాన ఆ సంతోషమున ఎంత చెప్పినను భీమునికి తనివి దీరుట లేదు. చిన్నచిన్న వాక్యములు సరళ పదములచేత విషయార్థ స్ఫుటత్వమునకు తోడ్పడుచున్నవి.

సీసములు :

1. "ఇయ్యంతి ప్రాపున నయ్యనంగుడు పార్వ
   తీశు నైన దక్క నేలకున్నె"... (27)

శృంగార రసాలంబన విభావ వర్ణనము. ఆలంబన విభావము ద్రౌపది. పార్వతీదేవి, శచీదేవి, సరస్వతీదేవి, లక్ష్మి దేవతలను మించిన సౌందర్యము గలదని కీచకుని యుద్దేశము. ద్రౌపది గాంచిన దేవతలుకూడ మరులు కొందురనిన తనసంగతి వేఱుగ చెప్పవలయునా యని కీచకుని యనుతాపము. నాలుగు పాదములందలి విశేషణము లెవరికొఱకో సీసపాదము లందవగతము కాదు. ఎత్తుగీతియందు "యిట్టి చేడియలు గలరె" - అను మాటతో ద్రౌపది స్మరింప బడుచున్నది. ఇట్టి చేడియలు - పార్వతీ ప్రభృతి దేవతా స్త్రీలే సరి రానపుడు భూలోకములో ఉపమాన మెవరు? శృంగారమున కాలంబన విభావము. ద్రౌపది సౌందర్యము అద్భుతరీతిలో చెప్పబడినది.

ప్రతిపాదము ద్విత్వాక్షర సహాయమున ప్రథమాక్షరము గురువయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యమునకు చిక్కదనమును గూర్చినది. ద్విత్వాక్షరము మీద ఊనిక పదీ ద్రౌపది యెడ రాగబద్ధమైన కీచకుని గాఢ కాముకత్వమును ప్రకటితము చేసినది. పద్యము చివర "గలరె" న గణము ద్రుతగతిని సూచించును. తనలో తాననుకొనుట గదా! లఘువులతో సౌశ్చర్యమును స్ఫురింప జేయుట విచిత్ర పద్యరచన. తరువాత నోట మాట పెగులుట లేదు. అట్టి వారెచ్చటను లేరనుట నిశ్చితార్థము. నాలుగు పాదములందు ప్రథమ దళములలో ప్రాస యతి పాటింపబడి కీచకుని హృదయాంతర భావ వీచికలు గుడుసుళ్లు తిరుగుచున్నటులున్నది. మొదటి పాదము సౌభాగ్యము. రెండవ పాదము ఆధిపత్యము. మూడవ పాదము జ్ఞానము. నాల్గవ పాదము సంపదలకు ప్రతీకలుగా నాయా దేవతలను జెప్పి వారొక్కొక్కరు ఒక్కొక్క సంపదకు మాత్ర మధిపతులు కాగా ద్రౌపది యా సంపద లన్నింటిని యొక్కతియే పొందగలిగినది. ఆ నాల్గింటికి ద్రౌపది ప్రతీక. అందువలననే విస్మయము. దుర్యోధనాదులును తమ భార్యల కట్టి సౌందర్యము లేమిచే నీర్ష్యతోడనే పాండవుల నడవులపాలు చేసిరి. ఆ సౌందర్యమే యిపుడు అజ్ఞాతమునకు కంటక ప్రాయమైనది.

ద్రౌపది సౌందర్యములోని చిక్కదనమంతయు ఎత్తుగీతిలో చెప్పబడినది. అనంగు నైదు బాణముల కరగించి మాలిన్యము తొలగించి గట్టిచేసి దానిచే చేయబడిన "చైతన్య సంపుటము" - అని ఉపమానింప బడినది. ఎత్తుగీతి ద్రౌపది సౌందర్యమును పైకెత్తి పట్టినది.

2. "వెలువక ననుఁ జూచె వీడని యెదఁ గలు
షించిన నొండొం డచెమట వొడమ"... (33)

సాత్త్వికానుభవ వర్ణన ప్రతిపాదమున మొదటి దళమున కారణము. రెండవ దళమున కార్యము జెప్పబడి కారణకార్య సంబంధరీతి యభివర్ణింప బడినది. అనుభావ వర్ణనము చేయు అభినయములు. అభినయ ప్రాధాన్యము నాటకీయత. సీసపాదములందు ద్రౌపది పొందిన మానసిక శారీరక పరివర్తనము చెప్పబడి ఎత్తుగీతియందు కీచకుని మనోభావము వెల్లడింప బడి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది యెడ కరుణము, కీచకుని ప్రవర్తనమునెడ హాస్యము కలుగుటకు కారణ మగుచున్నది.

తన్నుగాంచి మనోవికార మగ్నుడయిన కీచకుని జూచి ద్రౌపది పొందిన సాత్త్వికావస్థలు కేవల వస్తువర్ణనల యందేగాక రసపరిపోషకములుగా కూడ సీసముల నుపయోగించిరని తెలియుచున్నవి. కీచకుడు చూచుట కారణము కాగా ద్రౌపదికి చెమట వొడముట, నివ్వెఱపాటు, కంపము, వెల్లదనంబు - కార్యము జరిగినది. భయమువలన ద్రౌపది పొందిన సాత్త్వికానుభావములు కారణము కాగా కీచకుడు "రాగసాగర పూర నిర్మగ్ను" డయ్యెను. నాలుగు సాధనము లాధారముగా నాలుగు క్రియలు చెప్పబడినవి. ఎత్తుగీతిలోని "యన్నరాధముడు" - "వివేకహీనుడు" - సార్థక్యము దక్కించుకొన్న సమాసములు. కష్టముల కుందుచున్న వారి గాంచి ముదితులగుట నీచుల లక్షణము. కనుక నరాధముడని కవిచే నిందింపబడెను. వివేకి ఎదుటివారి యాంతర్యమును పసిగట్ట గలడు. కీచకుని జూచినంతనే అతని భావ మేదియో ద్రౌపది తెలిసికొన గలిగినది. కాని కీచకుడు ద్రౌపది భయ భావమును గాంచి మదన వికృతి యని దలంచుట వివేక హీనత. ఆమె మనసులోని భావ పరంపర తీవ్రతను సూచించుటకే పద్యము. దాదాపుగా అసంయుక్తముగ, అద్విత్వముగ ద్రుతగతిని నడచినది. "అన్నరాధముడు" - కవివాక్కు. ఇట కవి ప్రేక్షక స్థానీయుడు. పుణ్యస్త్రీల యెడ పరపురుషుల కామభావన సత్పురుషులు సహింపనిది. కనుక నిట్లు నిందించెను.

3. "కొలువు లోపల నిన్న కోపమగ్గలిత్తిన -
దలకక నిలచిన ధైర్యమహిమ..." (361

కీచక వధానంతరము ద్రౌపది గుణకీర్తనము చేసిన పద్యము మొదటి పాదము నందలి విషయమునే "కనుగొని కోపవేగమున" - స్ఫురింప బడుచున్నది. భీముని "నయనాగారమున" వారించుట - ధైర్యమహిమ, అనగా సమయ స్ఫూర్తిగల మనోవిగ్రహము గలవాడను భావము, గౌరవంబు -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిగూఢత్వము. గూఢముగా పరు లెఱుంగక రభసలేక కార్యము సాధించుట తెలివిగలవాని లక్షణము. భీముడు మొరటు స్వభావుడు. కపటములేని భోళా శంకర ప్రవృత్తి. భావ సంయమన మతనికి తక్కువ. కాని యప్పటి యా కార్యమును తెలివిగా నొనర్చెను.

సీసము మొదటి రెండు పాదములందును యతిపాటింపబడి యతిస్థానమున వాక్యము విరిగి అర్థ సౌలభ్యముగా నున్నది. తరువాతి రెండు పాదములలో ప్రాసయతి, ప్రథమదళము ద్వితీయ దళములోనికి చొచ్చుకొని ద్రౌపది మానసికోద్వేగమును సూచించును. మాటలును ద్రుతగతిలో నున్నవి. "పిల్వ కుత్సాహంబు" - అక్షరములు త్వరితగతితో నొకదానిలో నొకటి చొచ్చుకొను చున్నవి. చతుర్థ పాద ప్రథమదళలో "ప్రా"తో వాక్యము విఱుగక ద్వితీయ దళములోనికి చొచ్చుకొని దానిబరువు "ల్న" మీదవేసి - అతడొనర్చిన కార్యపు బరువు సూచింప బడినది. పై కార్యము లన్నిటిని సమర్థవంతముగ నిర్వహించిన వాడు గనుక యుత్తమ నాయకుడని సమర్థింప బడినది. ద్రౌపది చేత భీముని యుత్తమ నాయకత్వమున ప్రశంసింప జేయుట ఔచితీవంతము. ప్రళయ కాలమున గండరించిన అనల రూపంబు కరణి - కోపమ్మెత్తిన - "ఎత్తిన" - భీముని కోపోద్రేకృతిని ఎత్తి పట్టినట్లున్నది.

కందములు:

1. "నీ వింత యలుగ నేటికి, నావంతయుఁ బొరదిన మనః
ఖేదముగా..." (161)

కీచకుని దుండితుని జేతునను సుధేష్ణతో ద్రౌపది పల్కిన తీరు ఆమె నియంతృత్వమును దెలుపుచున్నది. అన్యాయమునకు పాల్పడు యజమానులను సేవకులైనను సరకు గొనరు. జరిగిన పరాభవ మంతటికిని కారణము సుధేష్ణ యని ద్రౌపది ఎఱుంగును గనుక నామెయెడ నిర్లక్ష్య భావము. ప్రథమార్థము నందలి త్రిప్రాసము సుధేష్ణయెడ గల యలుసు భావమును, ద్వితీయార్థము నందలి ద్విప్రాసము పతుల యెడగల విశ్వాసమును ప్రకటించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[1] ప్రాస స్థానము నందావృత్త మైనది యేకాక్షర మైనప్పటి కంటె ద్వి. త్రి. చతుర్థాద్యక్షర సంపుటి యైనపుడు కలుగు శ్రుతి సంస్కారము ఉత్తరోత్తరము బలీయమై యనుభవము ప్రధీయ మగును. కనుకనే కవు లెడనెడ ద్విప్రాసాపలను యత్నించి నిర్మింతురు. నీవింత - యందు "వింత" వింతనే స్ఫురింప జేయుచున్నది. నీ వింత యలుగుట వింతగా నున్నది సుమా ! అని సుధేష్ణ యెడ నిందను వ్యంజించును. ఇంతటికిని కారణ భూతురాలవు నీవు. ఇపుడు కీచకుని దండితుని జేయుదు ననుట వింతగా నున్నదే యని వ్యంగ్యోక్తి. చాదాది గగములు ద్రౌపది హృదయ భారమును వ్యంజించు చున్నవి. అంతటి భారమునను బలవంతులైన పతుల దలంచుటలో హృదయము పొందిన మార్దవమును బిందుపూర్వక "త" వర్ణ సౌకుమార్యము చాటుచున్నది. పద్యగతి విలంబితము. త్రి. ద్విప్రాసములు శ్రుతి మాధుర్యమునే గాక తనపతులు తప్పక పగతీర్చ గలరన్న దృఢీకరణ భావమును సూచించుచు. తీర్పన్ - పాదాంతమున నిలచుటచే భావి కీచకవధ కార్యము సూచితమగు చున్నది.

2. "ప్రబలుండారయ నాసిం. హ బలుండాతని జయింప ననిలతనయు..."

(164)

కీచకుని వధించ గలవాడు భీముడే నని ద్రౌపది నిశ్చయించు కొనినది. ప్రథమార్థమున "డ" కారముతో త్రి ప్రాసము శ్రుతి కాఠిన్యమై సింహబలుని బలము దరించుటలో భయమును, పలుకులలో పారుష్యము ప్రకటితము. ద్వితీయార్థము బిందుపూర్వక బకారముతో త్రిప్రాసము శ్రుతిమాధుర్యము. భీముని తలంచుటలో నానందము. పదములును సరళములై ద్రౌపది నిశ్చితాభిప్రాయమును సౌకుమార్యముగా చాటుచున్నవి. ప్రబలుం. హబలుం-ఆరయ, ఆతని - స గణ భ గణముల ఆరోహ ణావరోహములు సింహబలుని బలాధిక్యతను అవరోహణము గావించుచు అనిల తనయుచేత నతడు జయింప బడునను విషయమును ధ్వనించుచున్నవి. భీముని బలమునెడ విశ్వాసము. భీము

1. ఛందః శిల్పము : పాటిబండ మాధవ శర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నకు ద్రౌపదియందు గల యనురాగము సూచితము. భార్యను పరాభవించిన మూర్ఖుని యందు ప్రతీకారము తీర్చుకొనగల శీలము గలవాడుగ భీముని పాత్ర సమర్థింప బడుచున్నది.

3. "అనుచుం దొరగెడు నశ్రుల మునిగిన మో మతని వక్షమునఁ జేర్చి" (222)

ద్రౌపది సుధేష్ణను సేవించునెడ పొందుచున్న కష్టమును భీమున కెఱింగించుచు, జారుచున్న కన్నీటి మోమును భీముని వక్షమున జేర్చెను. కరుణరస విభావము, శోకము ననుభవించు వారిలోనే గాక ప్రేక్షకులలోను ఆర్ద్రతాభావ తాదాత్మ్యమువల్ల కరుణరసము జనించును. భీముడును అవ్వనిత యవస్థయ దాల్చెనట: అనగా నతడు దుఃఖితుడయ్యెను. ప్రథమార్ధమున షష్ఠస్థానమునందలి జ గణము ఉత్ప్లుతిచే వారి హృదయోద్వేగముల సూచించు చున్నది. పూర్వార్థమున వక్షము, ఉత్తరార్ధమున డెందము రెండును హృదయ శబ్దార్థకములే. కాని యొకటి బాహ్యము, మరియొకటి అంతరము. బాహ్యము దుఃఖపు బరువు పడగా అంతరము నలిగినది. భీముడు ప్రేక్షక స్థానీయుడు. నటుని భావములలో తాదాత్మ్యము నొంది సాధారణీకరణము నొంటనపుడే రసోద్భవ మగును. నట్టిదైన ద్రౌపది దుఃఖముగాంచి భీముడును "యవ్వనిత యవస్థ దాల్చె" ననున భావతాదాత్మ్యము.

తేటగీతి :

1. "కాని తెరువునఁ బోయినఁ గలుగునయ్య..." (73)

ద్రౌపదిని వీక్షించిన ప్రథమ క్షణమునందే మనోజ వికారమగ్ను డయిన కీచకుడు సోదరియైన సుధేష్ణ చెంత కరిగి ద్రౌపదిని తనకు కూర్పు మని యొత్తిడి చేయగా పరసతి సంగమ ముచితము కాదని యామె చేయు హితోపదేశము ద్వితీయ పాదమున అపథ్యములకు – పదమధ్య ప వర్ణముపై యతి నిలిచి శ్రవణ మాధుర్యమునకు కంటకమై అనుచితమైన కీచకుని వాంఛను తిరస్కరించుచున్నది. పద్యమంత పొట్టికాక – పొడవును గాక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యమ గతియందు నడచి కీచకునిలో సమభావమును కలిగించుటకు ప్రయత్నించుచున్నది. అయ్య - త్రిరావృత్తమై హితోపదేశమునందలి సున్నితత్వమును, తమ్ముని దుష్టపుటాలోచన నతని కెట్టి విపత్తు నొదవించునో యను నార్ద్రితాభావమును వ్యంజించు చున్నది. వాక్యములేపాదమున కాపాదము తెగక తరువాతి పాదములలో జొరబడి పద్యమున కుండవలసిన లయను తప్పించి మతిదప్పిన కీచకు ననుసరించినది బోలెనున్నది. "అయ్యా" సంబోధనము వాక్యమధ్యములందు నిల్చుటచే శ్రుతి మాధుర్యమును గోల్పోయి విషాదమును వ్యంజించును.

2. "వానిఁ దెగజూడవై తేని వాయుపుత్ర..." (229)

కీచకావమానితయైన ద్రౌపది భీముని చెంత జేరి జరిగిన యుదంతమును వాక్రుచ్చి యతని జంపని యెడల ఉరినైన, నీరనైన, నగ్నినైన, విషంబుననైన మేను దొరగుదునని భీమునకు బెదరింపు ఈ పద్యము. అది జరిగితీరునని ప్రతిజ్ఞ యొనర్చునట్లున్నది. "న" వర్ణము పలుమార్లావృత్తమై ద్రౌపది యొనర్చిన ప్రతిన యందలి ఔచిత్యమును మ్రోగించుచున్నది. పద్యము లఘు బహుళమై ద్రుతగతినంది యామె హృదయావేగ తీవ్రత ప్రకటితము. పాదము లన్నిటి యందును అంతమున "గల" సూర్యగణమే నిలచి ద్రౌపది దుఃఖభారమును ధ్వనించుచున్నది.

3. "అనుచు గ్రుంకింప రాని పొద్దరసి యరసి..." (314)

ఒంటరిగ రహస్యవిధిని నిశీధిని నర్తనశాల యందు గలసికొని అభిమతమును తీర్చుకొనుమని ద్రౌపది నుడువ ముదితుడై కీచకుడు గృహమునకు జనెను. రాత్రివరకు వేచియుండుట దుర్భరమైనది. మన్మథతాపము భరింపలేక సూర్యాస్తమయము కొఱ కెదురు చూచుచు పడుచున్న వేదన ఈ పద్యము. పద్యము లఘుబాహుళ్యమై క్షణక్షణమునకు అధికమగుచున్న తాప తీవ్రతను వ్యంజించుచు ద్రుతగతిని నడచినది. చతుర్థ పాదమున మాత్రము ప్రాస యతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటింపబడీ భరింపరాని కీచకుని మదనతాప గాథతను ప్రకటించుచున్నది. పాదాంత సూర్యగణము పునరావృతమై కీచకుని చేష్టల ప్రత్యక్షీకరింప జేయుచు హాస్యమునకు భాజనమగుచున్నది. అతని యనుతాపము ధర్మోచితము కానందున సానుభూతికి బదులు హాస్యము చోటు చేసికొనుచున్నది.

ఆటవెలది :

1. "కచ్చ యమర బట్టి కాళ్ళను చేతులు..." (17)

భీమ మల్లుల మల్లయుద్ధ పరిదర్శనము. మల్లుడు నడుమునకు బిగించిన వస్త్రమును బట్టుకొని పైకెత్తగా నతని కాళ్ళచేతులు వ్రేలబడినవి. అవి యేనుగు నాలుగు పాదముల స్ఫురింపజేయ నతని దేహముదాని శరీరమును బోలినది. ఆకృతినిచేసి – ఇది యేనుగని చూపించినటులున్నది. యుద్ధము నందు వీరులు బొందు భంగిమ పరిదర్శనలు ప్రదర్శించుటలో పాఠకుని మనోగతమున వస్తువు సాక్షాత్కరింప జేయుటకే ఆంగికాభినయ వర్ణనము.

ద్వితీయ పాదము నందలి ల-ల చతుర్థ పాదమున త్తు-త్తి ప్రాస యతిని గూర్చి భీముని మల్లయుద్ధ లీలను, కీచకు నెత్తివైచిన తీరును ప్రదర్శించెను. రంగ చిత్రీకరణ యోగ్యములైన యిట్టి పట్టులే కావ్యమును నాట్యాయమాన మొనర్చును.

2. "నాదు వల్లభుండు నటుడింత నిక్కంబు..." (15)

నిందాగర్భితమైన వ్యంగ్యోక్తి. ద్రౌపది యనుచితముగ సభను ప్రవేశించినదని నిందించుచున్న ధర్మరాజు మాటలకు సాభిప్రాయముగా నొసగిన సమాధానమిది. నే నొక్కదానినేకాదు, మనమందరమును నటులమే. యను సత్యమును జెప్పుచున్నది. "పెద్దవారియట్ల పిన్నవారు" – లోకోక్తిని జెప్పి యజమానియే యనుచిత జాడల బడిన పిన్నవారు పోకుందురా యని ధర్మరాజుకు నింద. పిన్నవారిని చక్కని మార్గమున నడిపింప వలసిన పెద్దల

పాటిబండ మాధవశర్మగారి ఛందః శిల్పమునందు దీని వివరణము చూడనగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మార్గము చక్కనిదై యుండవలయునని లోకమునకు నీతి. నీతి ప్రత్యక్ష బోధనము కాకుండుట నాటకీయము. "ఏ శైలూషిగా ననంగరాదు"— అని ఆటవెలది పద్యము నుడువుటచే నే నాటవెలంది గానసంగరాదని పద్యమే చెప్పుచున్నట్లున్నది. ప్రతిపాదము నందును విరామ యతులొక్కటై పెద్ద పిన్నవారిలో చూడదగు గుణసామ్యమును ధ్వనించుచున్నది. ద్రౌపది కోప తీవ్రతకు, ధర్మరాజు వేషమును రూపించుటకు నిలచిన సంబోధనము "కంకభట్ట," ధర్మరాజు బలహీనతను కవి పాత్రవలన చెప్పించుట యుచితము. తమ్ములు అగ్రజుని యధీనము నందుండి అన్నచేసిన దోసగుల లెక్కింపరైరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. రసశిల్పము

తిక్కనగారికి స్వప్నమున సాక్షాత్కరించిన హరిహరనాథుడును "ఆత్మ సమ్మోదము బొంద కావ్యరసముం గొనియాడు చుండుదెప్పుడున్" - అనెను "తెనుగుభాష వినిర్మింప దిపురుటరయ భవ్యపురుషార్థ తరుపక్వఫలము గాదె". అని భారత వినిర్మాణమునకు ఫలము. అనగా పురుషార్థములు సార్థక్యము నొందును. రసమయ మయిన కావ్యరచన చేయుమని తిక్కనగారికి భగ దాదేశము. తదాదేశ బద్ధుడు గావుననే పదునేను పర్వముల భారతమును రస వత్తరముగా వినిర్మించెను. కావ్యము రసాత్మకమైన దన్నచో కథ నాట్యాయ మాన మైనదని యర్థము.

కీచకవధ రౌద్రరస ప్రధానము. నాయకుడు భీముడు - ప్రతినాయకుడు కీచకుడు. కీచకుడు ద్రౌపదిని కామించెను. ఇది రతిస్థాయి కాదు. దీనియం దౌన్నత్యము లేదు. ఆ రతియు ద్రౌపదియందు లేదు. కాగా రతి యుభయ నిష్ఠము కాదు. కీచకుని విప్రలంభము, ఇందువల్లనే హాస్యమై పోయినది. ఈ ఆభాస రూప శృంగారము నుండి కరుణము, రౌద్రము పుట్టినవి. సాధారణముగా రౌద్రము నుండి కరుణము పుట్టినది. అది యిచట నిరూపితము కాలేదు. కాని ఉపకీచకుల క్రోధము నుండి ద్రౌపదికి కలిగిన బాధలో కరుణరసస్థాయి శోకమున్నది. దానిచే మరల భీముడు ఉపకీచకుల నాశనము చేసినాడు. కరుణము మరల రౌద్రహేతువయ్యెను. ఇది యీ కథలో రససంపుటి.

శృంగార రసాభాసము

"సింహబలుండు దనయప్ప సుధేష్ణకు మ్రొక్కం జను వాడద్దో కనతి దూరంబున నున్న ద్రుపదరాజ నందనుం గనుగొని -"

"అక్కజమైన చెల్వమున నాత్మకు వేగయి పొల్పు పొల్తిపై...
దక్కిన యంగముందలకు దైర్యమునై యతడపు డయ్యెడన్." -
(2-23)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది యొక్క అక్కజమైన చెల్వము — విభావము.

" నొక్కొను చూడ్కిఁ గ్రమ్మఱుప నేరక యూరక " నిల్చుట —
(అనిమేషత్వము) చేష్టితంబులం దక్కిన యంగములు (స్తంభనము) సాత్త్విక
కానుభావము — కామునిచేఁ జిక్కిన నెమ్మనంబు. చేడ్పడు మానసము —
అను భావము. తలకు ధైర్యము — వ్యభిచారీ భావము. 1

"దీని బొందగాంచు తెఱగు నాకెయ్యది యొక్కొ"-అని వాపోయినాడు.

" అనియని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ దల్లడించు బై
కొను తలపోత నించు మదిఁ గోర్కులు పేర్చిన నప్పళించు నె
ట్టన తెగ నగ్గలించు నచటన్ జనులం బరికించు బుద్ధి మా
లిన వెస నెంతయుం గళవళించు మనోజ వికార మగ్నుడై."

(2-31)

ఆభాసము ధ్వనించుచున్నది. నాయకుని చేష్టలలో యౌదార్యము లేదు.
అనుదాత్త చేష్టలు, అల్పానుభావములాభాస కారణములు. వికార చేష్టలు
హాస్యమున కాలంబనము, రసము హాస్యము పాలగును. హాస్య సమ్మిశ్రనము
చేత శృంగార రసాభాసము. విభావ దృష్టిచే ఆభాసము.

రతిభావమున కీచకునిలో కలిగిన అనుభావములు శృంగారమునకు
రసస్థాయి భావములు. నాయికా నాయకులు ఆలంబన విభావము. ద్రౌపది
సౌందర్యము కీచకునిలో రతిభావము కలిగించుట కాలంబనమైనది. అందు
వలననే " దీనిబొంద గాంచు తెఱగు నాకెయ్యదియొక్కొ"- అని విలపించెను.

" వెఱువక ననుజూచె వీఁడని యెద గలు
షించెన నొండొండ చెమట వొడమ..."- చెమట వొడముట,
నివ్వెఱపాటు, కంపము, వెల్లదనంబు — ద్రౌపదిలో కలిగిన సాత్త్విక
భావములు. అనుభావములు భయానక రసానుకూలములైనవి. భయమువలన

1 అనుబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిగినవి. శృంగారానుకూల అనుభావములు కలుగలేదు. కనుక అనుభావా భావమని చెప్పవచ్చును. ఈ అనుభావము లన్నింటిని మదన వికృతియే యని మది దలంచుట చేత అతని రతి భావన కుద్దీపనమైనది. "కీచనముఖ్యు లోచనంబులు" - "నయనం ప్రధాన" మను పూర్వ వచస్థితి తప్పకుండగా "నెలమి వహించె" - ననుట అనిమేషత్వము. అనుభావము.

స్థాయి ముఖముగనే వ్యభిచారి. అనుభావములు నిర్ణయింప బడవలెను. స్థాయిలేని యే భావ మేరసమునకు సంబంధించినదో చెప్పుట కష్టము. కీచకుడు స్థాయినిబట్టి భావము నిర్ణయించగల సామర్థ్యముగలవాడు కాదు. నాయకు డపండితుడు. "కామి స్వతాం పశ్యతి" - కాళిదాసు. కాముకుడు. తననే చూచుకొనును. కనుక ద్రౌపది భయానక సాత్త్వికానుభావములు శృంగార సాత్త్వికానుభావములుగ భాసించినవి.

"ఎవ్వరి తనయవు - నీపతి యెవ్వండు - పేరేమి సెప్పుమా" - అనుటయు అనుభావాతిశయమే. లలిత సుకుమారులుగ మధురలుగ భాసింపవలయుననుట శృంగార ధర్మమే. అది వాచికాభినయము.

"నాయున్న భాము దలపవ
యీ యొడల్ చీర యిట్టి యేవపు జందం
బోయన్న మదన వికృతిం
జేయుననుట నెంతయు నిషిద్ధము గాదె." - (2-49) తనను

గాంచి గాముకుడగుట కవకాశము లేదనుచున్నది. ఉద్దీపన విభావాభాసము. వివాహిత స్త్రీలయెడ పరపురుషుని కామభావన అనౌచిత్యము గదా! అందు వలననే నిషిద్ధము - అనుట. మేని యలంకారములు విభావము లగు గాని తన శరీరము, మాసిన చీర — అటువంటి వాటి కవకాశ మివ్వదు గదా! [1]

---

1 తరువాతి ప్రబంధ కవుల చంద్రోపాలంభనమునకు మార్గదర్శకమైనది.
"శృంగారాద్ధి భవేత్ హాస్యః" - శృంగారమునుండీ హాస్యము పుట్టు చున్నది - అన్న భరతోక్తి కర్థము శృంగారాభాసము. అభినవ భారతి - రు త్తపాదులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎట్టకేలకు బలవంతముగానైన ద్రౌపదిని తనవశము చేసికొనఁ దలచెను. ఆ ప్రయత్నము ద్రౌపది కీచకు నింటికి సురకై వచ్చినపుడు జరిగినవి. బలవంతము - శృంగారాభాసమే. కీచకునిలోని రతిభావమునకు విఘాతము.

ద్రౌపది భీమునితో మంతనము లాడిన తదుపరి కీచకుని కొడంబడి నట్లు నటించి రాత్రిసమయంబున "రహస్యంబు గోలుపోని" యట్లుగాగ నడరు నీమ కోర్కి కనుమాప మెట్టిది యట్టిభోగభంగి ననుభవింపు" - మను ద్రౌపది మాటలతో ఆభాసమనుకొన్న శృంగారము తిరిగి తలయెత్తినది. కీచకునకు మాత్రము. ప్రేక్షకునకు కాదు.

కీచకుని విరహ తాపము. భరింపజాలని తాపముతో నతడుద్యానవన విహారము చేయుచుండ నదియు తనని రతిభావన కుద్దీపనమే యయినది.

"ఇంపైన ప్రియ కాననిచ్చి నిల్చిన మధు
పాదట నాను మత్తాలి విభుని,
ఇట్టుఁల్ పచరించి చుట్టుఁ గ్రుమ్మరి మనో
రమ నియ్య కొలుపు మరాళ విభుని,
ఫలరస మొండొంటి కెలమిఁ జంచుల నిచ్చి
మెయిన చొక్కెడు శుక మిథునములను,
గమిఁ బాసి తలిరు జొంపమునకు మెయిమెయి
దాఁకంగఁ జనుపిక దంపతులను,
జూచి చూచి యుల్లంబున నేచి కోర్కు-
లడరఁ జిడి ముడిపడు, మార్రినుపడు, వెడంగు
పడు, వెనుఁబడుఁ దళ్లటపడుఁ దురంత
చింత బారికి నగపడు సింహబలుడు." (2-307)

సీసభావముల లోని విషయము కీచకుని రతిభావనమున కుద్దీపనము. తేటగీతి యందలి చిడిముడి పడు, మార్రినుపడు, వెడంగు పడు, వెనుంబడు-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుభావములు. తల్లడపడు, దురంతచింత బారికి నగపడు - వ్యభిచారీ భావము. నునుగాడ్పు, చూతము, లేలేత జొంపములు - మదనతాపము నుద్ధృతముచేసినవి. శిశిరోపచారముల నొక కొంత ప్రొద్దు గడపెను. అయినను ప్రొద్దు గడచుట లేదు. సూర్యోపాలంబనము.

"మాయరవి యేల క్రుంకడొ
కోయను నిట్టేల తడసెనో యను గ్రుంకం
బోయెడుఁ జూ యిప్పుడ యను
దాయ వటిచె నను మనోజతాపము పేర్మిన్." (2-312)

మాయరవి యనుట కవి యుద్దేశము. సూర్యుడు ద్రౌపదికి మిత్రుడు. తనకు శత్రువు. కనుక మాయరవి యని నిందించుట. మాయతోడనే ద్రౌపదికి సహాయముగ తనను డొల్ల వేసివాడు గనుక. దివము ఆమెకొఱకే సాగి నిలిచినదేమో—యని విలపించుటలోఁ గీచకుని కామము తారస్థాయి నందుకొనినది. "తలరు, నలందురున్ నవయుఁ దాప భరంబున వెచ్చనూర్చు" — వ్యభిచారీ భావములు.

"పడతి నన్నూరడఁ బలికిన భంగిన
నిచ్చమై నిక్కము వచ్చునొక్కొ"—వ్యభిచారీ భావము.

"పెను మిఱ్ఱిది పల్లంబిది/యనకుండగ నోలమున బయలు నొకటిగా
గనువిచ్చుటయును మోడ్చుట/యును సరిగా దమము పర్వె నుర్వీం
దోత్తోన్"—(2-322)

చీకటి వర్ణనము. రౌద్ర రసానుకూలము. కీచకుని దృష్ట్యా శృంగారము. ద్రౌపది దృష్ట్యా రౌద్రము. కీచకుని విరహము పాఠకునకు హాస్య భాజనమైనది. ధర్మ బద్ధమగు విరహమగునెడల సానుభూతి చోటుచేసికొని యుండెడిది. వ్యతిరేక మయినందున హాస్యము, "మాయరవి యేల క్రుంక దొకో"—అను కీచకుని విలాపమున విప్రలంభము. బదులు హాస్యమే పుట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నది. శృంగారము ఏకముఖముగా నుండిన శృంగారాభాసము. నర్తనశాల యందు పాన్పుపై నున్నది ద్రౌపది కాదను భావముతో - భీముని విజృంభణ ముతో-కీచకుని రతికి విఘాతము కలిగినది. శృంగార మాభాసమైనది.

గృహస్థాశ్రమమునకు విరుద్ధమైన కామము అపురుషార్థము. కామము అపురుషార్థమైన సాంఘిక విప్లవము జరుగును. కీచకవధ తన్ముఖముగ జరిగినదే. "ఇట్టి విసుమానపుఁ బీనుగులైన వారినెందైననుఁ గంటిమే" - "క్రొవ్విన చేటుఁ దప్పునే" - ప్రజావాక్కు. అధర్మమును వ్యతిరేకించుట విప్లవము. రసాభాసము నింత దీర్ఘముగా వర్ణించరాదని కొందరి యాక్షేపము. కాని వాల్మీకాదు లీపని ఆదిలోనే జేసిరి. సీతను వశపఱచు కొనుటకు రావణుడు చేసిన ప్రయత్నమంతయు ఆ భాసమే. ఆలంకారికులును సమ్మతించి రసాభాసమునకు లక్షణముల నిర్ణయించిరి.

ఈ ఘట్టమున శృంగారాభాస హేతువుగా కరుణ రౌద్రములు జనించినవి. రౌద్రము ప్రధానరసము. తదంగములు శృంగారాభాస, కరుణములు. భీముడు రౌద్రరస నాయకుడు. ఉద్ధత స్వభావుడు. వీర శృంగార రసముల నాయకులు ధీరోదాత్త ధీర లలితులు. ఉత్సాహము స్థాయిగలది వీరము. కీచకుడు ద్రౌపదిని పరాభవించిన కారణమున భీముని క్రోధము వానిని "హతమార్చుట"-అను రౌద్రక్రియకు పురికొల్పినది. క్రోధస్థాయి నాశ్రయించి వృద్ధిచెందినది కనుక రౌద్రమే యగును. వీరము కాదు.

రతి స్థాయిగలది శృంగారము. రతి కీచకునిలో నున్నదిగాని ద్రౌపది యందులేదు. కీచకుని కామపు జూపులు ద్రౌపదికి భయము గొల్పినవి. విరుద్ధ భావములకు సంఘర్షణ. ఏకత్వము కుదరదు. రతి ఏకనిష్ఠ మగుటచే శృంగార మాభాసమైనది. కనుక రసము శృంగారమనుటకు వీలులేదు.[1]

1. అనుబంధము (b)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భయానకము

ద్రౌపది అసమ్మృత సౌందర్యము గాంచి కీచకుడు మదన వికార మగ్నుడయ్యెను. వానిచందముగని భయపడి ద్రౌపది చెందిన తనువికారము—చెమట వొడముట, నివ్వెఱపాటు, మేని కంపము, వెల్లదనము — భయభావమున సాత్త్వికానుభావములు. అవి కీచకునకు మదన వికృతివలె గనుపట్టినవి. కీచకుడు ద్రౌపదిని గాంచుట ఆలంబనము. అతని శృంగారగతి వ్యభిచారీ అనుభావములు ద్రౌపది కోపమున కుద్దీపనము లైనవి. కోప భయాదులు, ఉపాయములేమి, దీనత్వము, విధాతృ బలిమి నిర్వేదము—వ్యభిచారీ భావములు.

"ఎమ్మెయినయిన కొమ్మ నలవరించి కూర్చెద"— అని సుధేష్ణ తమ్మునకు మాట నిచ్చినది. అందువల్లనే—

"కీచకుని యింట నెప్పుడు
వాచవి యగు బహువిధముల వారుణి గలుగున్
వే చని యిచటికి గొని ర
మ్మా చూతము గాని నీ గమన వేగంబున్." (2-81)

అని ద్రౌపది తోడ చెప్పినది. కీచకుడు ద్రౌపదిని జూచిన చూపు్కులు— ఆలంబనము. సుధేష్ణ కీచకుని ఇంటికి వెళ్ళమనుట ఉద్దీపనము. శరీరము ఉద్గత ఘర్మ జలంబు దాల్చుట, డిల్లపడుట — అనుభావములు. ఉల్లము తల్లడిల్లుట, కడిండి విచారము, డోలాందోళిత మానసము — వ్యభిచారులు.

"దైన్యంబు తలపోత తలకొన్న జెలువ కా
ననమున వెల్లదనంబు గదిరె..."

వెల్లదనంబు, తనులత కంపము, తొట్రుపాటు, ఘర్మాంబు కళికలు— భయానక భావములు. తలకు పుట్టె, కొంకు గొలదికి మీఱె, వెన్నాటు దోచె, ముట్టుపాటు దొడరె — ఇత్యాదులు వ్యభిచారులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకునింటికి కల్లుదెచ్చుటకై వెళ్ళ నిశ్చయించుకొని కాంచన చషకంబు పుచ్చుకొన్నది. వెళ్లుటకు కాళ్ళాడుట లేదు. దైన్యము, బెగడు, తల్లడము - వ్యభిచారీ భావములు. వెల్లదనంబు, కంపము, తొట్రుపాటు, ఘర్మంబు కళిక లెసగుట – సాత్త్విక భావములు. కీచకుని భయము వలన ద్రౌపదియందు జరిగిన మానసిక, శారీరిక చేష్టలు సహృదయుల లోను ఖేదము కలిగించి ఆర్ద్ర హృదయు లగునట్లు చేయుచున్నది. కీచకుని కామ హేతువుగా ద్రౌపదిలో జనించిన దుఃఖము సహృదయుని దుఃఖమునకు హేతువగుచున్నది. ఆ దుఃఖమునుండి విముక్తుడయిన తదుపరి పాఠకుడు వ్యక్తపఱచెడి భావము సానుభూతి—కరుణము.

* (ii) భీముని ప్రళయ సమాకృతి – ఆలంబనము
మహావృక్షమును పెఱికి భుజమునం
దమర్చుకొనుట – ఉద్దీపనము
భీముని గనుగొని నడవక అంతంత
నిలచుట – అనుభావము
"ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రింకెట్లొకో - అంచు
భయదొదవం...
... భరిత సంక్షోభాత్ము లై రత్తఱిన్."—(3-27)

దొఁగియు, ప్రాకియు, నీరుసొచ్చియు – అనుభావములు.
నిశ్చేష్టం బదద్వంద్వముల్ గుదిపడ్డ – సాత్త్వికానుభావము.
బెగడొంచుట, సంక్షోభాత్ములగుట – వ్యభిచారులు.

భయం బొదవన్ – స్థాయి భావము.

* ఇట్లు లంఘించి సోయపరేత భూమి, యొద్ద నలుదిక్కులును జూచి యొక్క యున్న తావనీజంబు వెఱికి రౌద్రాతిరేక, మదర భుజ శిఖరంబున యం దమర్చి. (3-24)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుశ్రిపద సూతి సమేతము గాగ నగ్రజపేశ్రితము వై చి వీటిదెసన్ బెల్లుగ
బాఱ దొడంగినన్ - అనుభావము.

భీముని రుద్రావతారము గాంచి ఉపకీచకులు గంధర్వుడని భ్రమపడి
భయపడి ద్రౌపది తోడ శవము పాఱవైచి వీటిదెస పరుగెత్తుట - భయానక
పరిపుష్టి.

భీముడు కీచకుని చంపిన విధము. కీచకుని శవాకృతి - బీభత్సము
జుగుప్స స్థాయిగలది. అనిష్ట దర్శనము జుగుప్స. బీభత్సము కేవలము
సూచితము. భావమును పెంచలేదు కనుక రసత్వ సిద్ధిలేదు.

శృంగార రసాభాసము, కరుణము, రౌద్రిమును పోషించి పుష్టి నొం
దించినది. ఆరౌద్రకార్యమున బీభత్స, భయానకములు జనించినవి. శృం
గార రసాభాసము, కరుణము- అంగరసములు. పోషింపబడి వృద్ధిచెంది ఫల
వంత మైనందున రౌద్రిము అంగిరసము. భయానక బీభత్సములును రౌద్రి
పరాకాష్ఠను సూచించునవి కాన నవియు నంగరసములే.

కరుణము :

"సమద వారణము జంగమలత వెనుగొని
సరభసంబునఁ బట్టఁ జను విధమున్-"

ద్రౌపదిని కీచకుడు రాచబాటను వెంబడించుట ఆలంబనము. ఓడి
తలపెట్టి తిగిచి మహోగ్రవృత్తి కొరకు కొసరించుక లేక కూలదాచుట
ఉద్దీపనము. తద్గతమైన అనుభావములు, వ్యభిచారీ భావములు సభికులలో
సూచించుట రసౌచిత్యము.

"శుభలక్షణాంగి యీసుందరి సైరంధ్రి
యెట్లొకో యని వగచువారు"-
"ఉల్లమున నిండిన ఖేదము వెల్లివిరిసె
నాగ మోముల విన్నదనంబు గదుర."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుజగుజ లాడుట, మోమున విన్నదనంబు గదురుట— అనుభావములు.

వగచుట, మఱుగుట — వ్యభిచారీ భావములు,

అప్పుడు ధర్మసూతి హృదయంబు గలంగుట — వ్యభిచారీ భావము,

లలాట భాగమున ఘర్మవారి గప్పుట — సాత్త్వికానుభావము.

ద్రౌపది యెడ గలిగిన కరుణ భావమే. ధర్మరాజు సహృదయ ప్రేక్షక స్థానీయుడు.

ఈ కథలోనే కరుణమున్నది. మహితాత్ములైన పాండవులు విరాటుని కొలువు కూటమున అణగి మణగి పడియుండుట కరుణమునకు హేతువే గదా! "మహిత సముజ్జ్వలాకృతులు మానధనులు"- గతవైభవ స్మృతి. దానిచే ప్రస్తుత దైన్యము పుష్టమై కరుణము వెల్లివిరియుచున్నది. కవిబ్రహ్మకీ కథారహస్యము దెలియును గనుక ఘట్టమును రసవంతముగా చిత్రించినాడు. అనగా రసవర్ణముల నద్దినాడు.

ఉదాహరణకు కొన్ని పద్యములు :—

పరాభవమునకు ప్రతీకార మొనరింప జేయుటకై ద్రౌపది రాత్రివేళ భీముడు నిదురించుచున్న మహానసశాల జేరినది. తనకు జరిగిన భంగపాటునకు కారణంబెల్ల వివరించి చెప్పి తదుపరి తనపతులకు సంభవించిన దుస్థితికి వగయుచున్నది.

"ఎవ్వని వాకిట నిభమద పంకంబు

రాజభూషణ రజోరాజి నడగు"- అని ధర్మరాజు గతవైభవమును స్మరించి—

"అట్టి మహాత్ము డొక్కనికి నాశ్రితుడై వెడకూడు జీరయం బెట్టగ.." ప్రస్తుత దీనస్థితి. ఈరెంటిచే కరుణము పుష్టమగుచున్నది.

ధర్మరాజు భీమాదుల గాంచి విరాటు కొలువున నేవిధముగా నుండగలవారని వగచిన విధమును పోలినదీ ద్రౌపది దుఃఖము గూడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీమగత దుఃఖము :

"నీవలమూపు మునునేల వహించిన నాగకూర్మ గో
... ...
విధంబు వైరులకుఁ గాలము చేరువగాదె పావనీ..." ఆలంబన ఉద్దీపనము.

"అట్టినీవు వంటకట్టియలకు లావు
సూపు చుండ నెపుడు జూచి చూచి
వగతు..." -ప్రస్తుతస్థితి, ఉద్దీపనము. వగపు...
వ్యభిచారి. దీనిచే చేష్టాదికము సూచితము.

అర్జునుని గతవైభవము :

(i) "తొడరిన హరునైన దోర్బలంబునఁదన్ను
మిగులంగ నీడను మేటిమాట..." ఆలంబన విభావము.

ప్రస్తుత దైన్యస్థితి :

"మగలకు మేటియైన బలమర్దను నందనుఁ బేడిఁ జేయగా
దగునె విధాత నీకనని దైవము దూఱుదు. నోర్వరాని నె
వ్వగ తలకొన్న నెంతయును వందుదు, నిద్దురవస్థ యెన్నడో
తెగుటని సంతతంబును మదిం దలపోయుదు నేమిసేయుదున్."

దూఱుదు, వందుదు, తలపోయుదు-వ్యభిచారీ భావములు. అమూలికములగు పద్యముల వ్రాయుటలో గతస్మృతిని చిత్రించుట "మదిం దలపోయుదు"- నన్నది వ్యభిచారియొక్క అనుభావమును, అభినయమును ధ్వనించును.

రసానుభవము లేనపుడు వ్యభిచారీ భావములు సూచించుట దోషమగును గాని రసానుభవ మున్నపుడు గాదు. వ్యభిచారీ భావములచేత అనుభావములు అనుమీయ మానము లగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నకులుడు :

(i) తన యొప్పెదురుఁ గన్నదగిలి యెవ్వరికైన
మలగి క్రమ్మఱ జూడవలయు వాడు. – ఆలంబన విభావము.

(ii) నకులు డొౢలకు నశ్వశిక్షకుడు కాగ
నగునె యాతని దుస్థితి యను దినంబు
గాంచి కన్నీరు డించుచుఁ గడవఱాని
దైవఘటనకు నొత్తు చిత్తంబులోన.

దుస్థితి– ఉద్దీపనము. సాత్త్వక వ్యభిచారులచే అనుభావము లనుమీయమానములు.

సహదేవుడు :

(i) ఆరూపం బవికారము భుజబలం బత్యంత నిర్గర్వ మా
... ...
స్త్రారోదాత్తము మ్మాద్రిపిన్న కొడుకేతన్మాతృడే జూడగన్"–
ఆలంబనము.

(ii) "సుకుమారు డతడు గో
పాలకవృత్తి వహించి యడవులం గుృమ్మరుచు – ఉద్దీపనము.
న్కికి నాక కాదు పగవా
రికైన నకట మనమురియదే." వ్యభిచారి.

ద్రౌపది :

(i) దృపద భూవిభుడు పుత్త్రిల కంటె నెంతయు
తెంపు సేయుచు గారవింపఁ బెఱిగి..."

(ii) వినుతింప దగు రాజసూయమునఁ బృథ్వీ దేవతా కోటి కె
ల్లను ... ... ప్రియాం
గన లందెల్లఁ బొగడ్త గంటి నతిలోకంబైన మీమన్ననన్."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

216_220 పద్యముల భావములు — విభావములు:

"నున్నదనంబుగా నలుగు నూరియుఁ జందనమట్లు రాచియుం

... ...

మున్నటున్న పాణి తలపుల్ బలుకాయలుఁ గాచె చూచితే."_

"అనుచుం దొరగెడు నశ్రుల
మునిగిన మోమతని పక్షమునఁ జేర్చిన న
వ్వనిత యవస్థయ తాల్చుచు
ననిలసుతుం డడలె దెంద మలమటఁ బొందన్."_

ద్రుపదనందన పుట్టిన దాదిగా తాననుభవించిన వైభవము ఆలంబనము కాగా యప్పటి దుస్థితి యుద్దీపనమై ఆమెలోని దుఃఖము నతిశయింప జేసినది ఆ దుఃఖాతిశయమే దొరగెడు నశ్రుల మునిగిన మోమతని వక్షమున జేర్చుట- అనుభావము. అనిల సుతుడును అవ్వనిత యవస్థ దాల్చెనట_ పేృక్షకానుభావము. అనగా దౌ్రపది పొందినంతటి దుఃఖము నతడు పొందెను. ఆ దుఃఖ ప్రతిఫలమే_

"ఎల్లి ఎల్ల విధంబుల నెందుఁ జొచ్చెనేని నాధర్మతనయుండు తానవచ్చి

యడ్డు పడెనేని నీవ పెంపారు కదణ గాచితేని నాచేఁ బడుఁ గీచకుండు_" అనిప్రతిన సలుపుటకు దారితీసినది. కరుణము రౌద్రమునకు పోషకమైనది. ఈ కరుణ రసము భవిష్యద్ రౌద్రమునకు ఉద్దీపన మైనది. బండరాతి హృదయము గలవారికైనను కరుణము కలిగి, వారిని కరగించి జాలువారించును. కనుకనే భవభూతి_

"ఏకో రసః కరుణేవ_" అని సిద్ధాంతీకరించెను."[1]

ఉపకీచకులు దౌ్రపదిని గూడ కీచకునితో పాటు దహించుట కతని శవముతో నామెను బంధించి గొనిపోవుచున్న సమయమున దౌ్రపది శోకము కరుణము.

---

1. ఉత్తర రామ చరిత్రమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"... ... ... న
య్యతివ భయభ్రాంత చిత్తయై బాష్ప జలో
ద్గతి మొగముఁ గప్ప నిట్లను
యతి రావముగా నొనర్చె నాక్రందనమున్."—

బాష్ప జలోద్గతి— సాత్త్వక భావము. ఉపకీచకులు ద్రౌపదిని తమసోదరు శవముతో బంధించుట ఆలంబనము. పితృవనము దెసకు గొనిపోవుట ఉద్దీపనము. "అనదనైతి నిచట నాలి కుయ్యాలింపు డకట—" అని అతిరావముగా నాక్రందనము చేయుట— అనుభావము. "రక్షింప వేగ రావలయు మీరు—" అని పలవించుట వ్యభిచారి. ద్రౌపది శోకస్థాయి నాశ్రయించుకొని ప్రేక్షకుల మదిలో వృద్ధిచెందిన కరుణమిది. ప్రేక్షకుడు భీముడు. ఉపకీచకుల రౌద్రక్రియ వలన శోక మంకురించినది. అదివెల్లువై ప్రవహించి భీమునిలో కరుణ చోటు చేసికొనుచున్నది. "నాదు వల్లభకు వీండ్రును నింతసేసిరే—" అనుచు "సంభ్రమత నాయితమై వెసఁ బాఱి"— సరోష సంభ్రమత. వెసన్ బాఱుట— ప్రేక్షకానుగత అనుభావము. కరుణము తిరిగి రౌద్రమునకు హేతువైనది.

రౌద్రము :

ద్రౌపది కీచకుని పట్టు దప్పించుకొని విరాటుని సభచేర, కీచకుడు వెన్నంటి వచ్చి కూలదాచెను. సభికులు దిగ్భ్రమ చెందిరి. భీముడు కోపోద్రిక్తుడయ్యెను.

"... కోపవేగమున కన్నుల నిప్పులురాల నంగము
గ్గినలగ...
... భయద స్ఫురణా పరిణద్ధ మూర్తియై."

సింహబలుడు ద్రౌపదిని పరాభవించుట — విభావము.

కన్నుల నిప్పులు రాల— రక్తనయనము, చెమటలు గ్రమ్ముట, దంతపీడనము, వికట భ్రుకుటి— భీముని భయంకర స్వరూపుని జేసినవి. భ్రుకుటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విచిత్రి నర్తనము—ఇదొక ప్రళయ నర్తనము. రుద్రుని దలపింప జేసినది. నాయికవలన నాయకులలో రసమునకు బీజము పడవలయునని అలంకారికులు. రౌద్రిమునకు బీజముపడినది. కీచకుడు ద్రౌపదిని కాలదాచుట— ఆలంబనము. కన్నుల నిప్పులు రాలుట, నితాంత దంత పీడనము, వికట భ్రుకుటి చటుల ప్రివృత్తి నర్తనము — అనుభావములు. అంగము కనలుట, సాంద్ర ఘర్మ సలిలమ్ముల గ్రిమ్మట—సాత్త్వికానుభావములు. ఆసమయమున కీచకుని కీటడగింప దలంచుట, మత్స్యపతి తన సేవకులలోని వాని దలంచుట వ్యభిచారులు. ఉద్ధత స్వభావోచితము. తత్ఫలమే వృక్షంబు పెకలింప జూచుట, అసామాన్య కార్యమునకు ప్రారంభము జరిగినది. ధర్మరాజు సూచనచే రౌద్రిస్థాయి అణచబడినది.

"దుర్వారోద్యమ బాహువిక్రమ రసాస్తోక ప్రతాప స్ఫురత్—" రెండవ మారు చెప్పబడినది. వాయుపుత్రునిలోని పరాక్రమమును ఈ పద్యము గుర్తు చేయుచున్నది. భీమునిలో నుద్రేకమును రగుల్కొల్పుటకే తిక్కనగారీ పద్యమును పునరావృత్తము చేసిరి.

"వాని దెగ జూడవైతేని వాయుపుత్ర నీవు గనుగొన నురిసైన నీరసైన నగ్నిసైన విషంబుసైన పేనుదొరగుదు నెట్లు నీయాననుమ్ము..."— అను ద్రౌపది ప్రితినయు రౌద్రిమున కుద్దీపన మైనది.

"కీచకుని జంపుట కిమ్మెయి పుట్ట బల్కగా వలయునె—"

అను పలుకులచే కోపఫలము నిర్ణయింప బడినది.

"పెను మిట్టిది పల్లంబది"— చీకటి వర్ణనము. రౌద్రిరసానుకూల వాతావరణము. చీకటి గావున పరులు చూడకుండ రహస్యభంగము కానివిధముగ కీచకుని వధింప వీలగును.

"ధ్వాంతాకారిత కుడ్యకుట్టిమ ఘనస్తంబావళీ రూపము"— నర్తనాగారము చీకటి యాకృతి ధరించి నటు లున్నదనుటలో చీకటి సాంద్రత చెప్పబడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీమకీచకు లిరువురు నర్తనశాలలో తలపడిరి. తనయగపాటొరు తెరుగుదురని సూతుడు, సమయ భంగమగునని భీముడు భయపడుచు చప్పుడు సేయని గూఢ విమర్ధన ప్రహారములతో యుద్ధముచేసిరి. రోషకలినంబొ హాసము, సముజ్జృంభణము, దలపట్టి వంచుటయు,—అనుభావములు. ఉగ్రా కృతితోఁ బోరుట రౌద్రరసలక్షణము, యుద్ధమునందు ఒండొరుల తిగుచుట, పొడచుట, వొత్తుట, ఆయుధముల నొంచుట— రౌద్రవృత్తి. వ్యభిచారులు.

"నెగయు నెడ నగ్గమైనను
బిగి యూరుచు, బిఱుదు సనినఁ బిడికిట గొఱసం
ది గడు బెడిదముగఁ బొడిచెం
బగతుడు గనుమిడిసి నేలఁ బడి తన్నికొనన్," (2-352)

"పల్లవ ప్రసూన ఫలభరితంబగు మ్రానును కూలద్రోచు మత్తగజము వలె వివిధరత్న భూషణ భూషితుండైన" సూతుని భీముడు గూల్చెను.

రౌద్రము పరవినాశనమును ఫలముగ జేసికొని ప్రవర్తించును. కావున భీముడు కీచకుని చంపకవదలలేదు. అతడీ సందర్భమున నుద్ధతు డగుచున్నాడు. రౌద్రము పరిపుష్టినందినది, కీచక సంహారముతో భీముని కోపోపశమనము కాలేదు. "వికృతపుఁ జావుసంప మది వేడుక పుట్టి"— కీచకుని కాళ్లు చేతులు, తల ఉదరములోనికి జొనిపి చక్కని ముద్ద జేసెను.

మానవునిలోని యధర్మ ప్రవృత్తిని క్రూరముగ హింసించుట రౌద్రము. క్రూరముగ వధించుట రౌద్రరసదీప్తి. రాక్షసులు సహజనాయకులు. భీమాదులు వికృత నాయకులు. సమయానుకూలముగ నౌద్ధత్యమును పొందువారు.

భారత మితిహాసము. ధర్మాధర్మ ప్రసంగము చేయును. కీచకు డధర్మ ప్రకృతి కాలంబనము. భీముడు ధర్మ సంస్థాపకుడు. ధర్మాధర్మ సంఘర్షణయందు ధర్మవిజయమును[1] చెప్పుట జరుగబోవు కురుక్షేత్ర యుద్ధమునకు నాందిగా నున్నదనవచ్చును.

1. అనుబంధము (c).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రౌద్రము క్రమక్రమ ప్రవర్ధమానమై ఉపకీచకులను వధించినది.

ఉపకీచకులు ద్రౌపదిని కీచకుని శవముతో బంధించి తీసికొని పోవు చుండ ద్రౌపది చేసిన ఆక్రందనము ఆలంబనము. కీచకుని వధ గాంచియు ద్రౌపదిని మరల సోదరుని శవముతో బంధించుట ఉద్దీపనము. ద్రౌపది నవ మాన పరచుటచే కీచకుడు చంపబడెను. మరల ద్రౌపదికి అపాయమును కలిగించిన నటులే జరుగునను భయములేక యని– "క్రిమ్మర" పదప్రయోగ ములోని భావము.

"అవనీజంబు పెఱికి భుజశిఖరంబున యందమర్చుట"– అనుభావము.

"వికట భ్రూపుటి ఘోరసాల కలిత స్వేదోద్భటుండుం జల

... ...

... ... నిలిచె శుంభన్మూర్తి విస్ఫూర్తితోన్,"– (24,25)

వికట భ్రూకుటి, కదలుచున్న పెదవులు – అనుభావములు.

స్వేదము, ప్రళయ సమయాకృతి దాల్చుట, మనస్తాపము, ఉత్సాహము కోపముగల వాడుట– సాత్త్విక భావములు, క్రోధము–స్థాయి.

విశృంఖల విక్రమంబున "నందఱం జేతుల తీటవో నుఱుము సేయుట–" రౌద్రఫలము.

అధర్మము కూకటి వ్రేళ్లతో పెల్లగింప బడినది.[1]

---

1. రసములు పురుషార్థములు, అపురుషార్థములని రెండుతెఱగులు, వీర, శృంగార, శాంతములు– పురుషార్థములు. కరుణ, రౌద్ర, బీభత్స భయానకములు– అపురుషార్థములు. వీరశృంగార శాంతములు ధర్మబద్ధ మగునపుడు అర్థకామ మోక్షములు సిద్ధించును. రౌద్రము అపురుషార్థ మైనను, ధర్మబద్ధమై అధర్మనాశనము చేసి ధర్మ సంస్థాపనము జేసినది. శిల్పి నిపుణుడైన జీవము పోసికొనని పదార్థమేమి గలదు? కనుక తిక్కన రసబ్రహ్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధర్మపు వంశమంతయు నంతమొందింప బడినది. కురుక్షేత్రమున దుర్యోధనాదు లిట్లే యని భావిసూచితము.[1]

ఈ రసపోషణలో కవిచూపిన నిపుణత్వ సామర్థ్యమే నాటకీయత. కవి యుద్దేశితమైన యనుభూతి పఠిత పొందగలిగిన రచన నాటకీయ మైనదని యర్థము.

"ఏ రసము నుత్పాదింప జూచునో దానిని కవియే మనః పూర్వకముగ దాల్చిన(గాని చదువరుల యందు అభిమతమగు చిత్త విభ్రమము కలుగనేరదు."

(కవిత్వ తత్త్వ విచారము : పుట 50.
డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు.)

తిక్కనగారు అట్టి రసానుభూతిపొంది అందులీనమై చేసిన రచనకనుక పాఠకుడు సునాయాసముగ నారసానుభూతిని పొందుచున్నాడు. రెడ్డిగారి చిత్త విభ్రమము అనుభూతియే, చదువరులయందు అభిమతమగు చిత్తవిభ్రమము కలుగజేసిన రచనా విధానమే నాటకీయము.

---

1. అనుబంధము. (d)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము II - రసశిల్పము.

రసలక్షణములు: కరుణము.

(i) ఇష్టవధ దర్శనాద్వా విప్రియ వచనస్య సంశ్రవాద్వాపి
ఏభిర్భావ విశేషైః కరుణ రసో నామ సంభవతి.- 262.

(ii) సస్వనరుదితైః మోహాగమైశ్చ పరదేవి తైర్విల పితైశ్చ
అభినేయః కరుణరసో దేహా యాసాభి ఘాతైశ్చ- 263.

ఈ రసము శోకస్థాయి ప్రభవము. అదిశాప, క్లేశ, వినిపతితేష్టజన విప్రయోగ, విభవనాశ, వధ, బంధ, విద్రవోప ఘాత, వ్యసన సంయోగాది విభావములచే కలుగును. అశ్రుపాత పరిదేవన, ముఖశోషణ వైవర్ణ్య సస్త్ర, గాత్రతా, నిశ్వాసస్మృతి లోపాది అనుభావములచే తదభినయము ప్రయోగింప వలయును. నిర్వేద, గ్లాని, చింత, ఔత్సుక్యవేగ, భ్రమ, మోహ, శ్రమ, భయ, విషాద, దైన్యవాది జడత, ఉన్మాద, అపస్మారత్రాలస్య, మరణ స్తంభ, వేపదు, వైవర్ణ్య, అశ్రుస్వరభేదాదులు కరుణమున వ్యభిచారులు.

రౌద్రము:

(i) యుద్ధప్రహార ఘాతన వికృతచ్ఛేదన విదారణ శ్చైవ
సంగ్రామ సంభ్రమాద్యైరేభిః సంజాయతే రౌద్రః. - 264.

(ii) నానా ప్రహరణ మొక్షైః శిరః కబంధ భుజక ర్తవైశ్చైవ
ఏభిశ్చార్థ విశేషై రస్యాభినయః ప్రయో క్తవ్యః. - 265.

(iii) ఇతిరౌద్ర రసాదృష్టో రౌద్ర వాదరణ చేష్టితః

శస్త్ర ప్రహార భూయిష్టా ఉగ్రకర్త క్రియాత్మకః - 266.

రౌద్రరసము క్రోధస్థాయి భావాత్మకము. రక్షోదానవోద్ధత మనుష సంగ్రామహేతుకము. రౌద్రము, క్రోధము, ఆదర్షణము, అధిక్షేపము, అ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానము, అకృత వచనము, ఉపఘాతము, వాక్పారుష్యము, అభిద్రోహము, మాత్సర్యము, విభావాదులగును. తాడన, పాటవ పీడన, ఛేదన ప్రహార ణాహరణ శస్త్ర సంపాత, సంప్రహార రుధిరాకర్షణాది కర్మలిందుండును. రక్తనయన, భ్రుకుటీ కరణా, అవష్టంభ దంతోష్ఠ పీడన గండ స్ఫురణ హస్తాగ్ర నిక్షేపాది అనుభావములు.

రౌద్రము రక్షోరీతి, ఉద్ధతరీతి యని రెండు విధములు. కీచకవధ ఘట్టమున ఉద్ధతరీతి. ఉద్ధతగల మనుష్యులు బహు బాహు ముఖములతో నుండరు. అయినను వారిలో రౌద్రాది వికారము సంగ్రామ సంప్రహారము లతో నుండును. తామస ప్రకృతులై తత్సదృశముగా గోచరింతురు. కేవలము రక్షోదానవ కార్యములుండక పోయినను సంగ్రామ సంప్రహారములు తాడన పాటవాదు లుండును. బహు బాహుత్వాదులు లేక పోయినను నుద్ధతులు క్రోధోచితము లైన వాగంగ చేష్టితములచే రౌద్రప్రకృతు లగుదురు.

భయానకము :

భయస్థాయి భావాత్మకము. వికృత రసము. సత్త్వ దర్శనము, శివోలూక త్రాసము, ఉద్వేగము, శూన్యాగారము, అరణ్యగమనము, స్వజనవధ, బంధనముల దర్శనము, శ్రవణము, కథనము మొదలగు విభావములు. ప్రవేపిత, కర, చరణ, నయన, చపల, పులక, ముఖవైవర్ణ్య, శంక, మోహ, దైన్య, ఆవేగ, చాపల, జడతా, త్రాస, అపస్మార మరణాదులు వ్యభిచారులు. రౌద్రాంతము భయానక క్రమ ప్రాప్తము.

(a) శృంగార రసాభాసము :

"శృంగారము రెండు విధములు. తదాభాస రూపము, తదనుకార రూపము. శృంగారాభాసమున శృంగారము హేతువగుట కలదు కదా! విభావాభాసమున, సమభావాభాసమున, రత్యాభాసము ప్రతీతము కాగా చర్వణాభాసరముగా శృంగారాభాసము నిష్పన్నమగుచున్నది. శృంగారాభాసము నం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుందు రతికామ నాభిలాషమాత్రముగ నుండును. కావున నది వ్యభిచారి భావమే కాని స్థాయి భావము కాదు. అది స్థాయి కల్పముగ భాసించును. తద్వశమున విభావాదు లాభాస రూపము పొందుచున్నవి. రతి యిట్టి పట్టుల స్థాయ్యాభాస మాత్రమే. సీతను కామించు రావణుని హృదయమున "సీత నన్నుపేక్షించు చున్నది" అనుభావము స్ఫురింపదు. "నేనామెకు శత్రువును—నన్నామె యుపేక్షించినది" అనెడు భావము నాతని హృదయము స్పృశించిన రావణాభిమానమే విలీనమగును. "సీత నాయం దనురక్త" అను నిశ్చయ భావము అతని కుండుటయు ప్రకృతమున నుపయోగము కూర్పదు. కామజ మోహాసారముతో నిది యుపేక్షితము కాదు. ఇదియంతయు రంగము చూచి రజతమని భావించుట వంటిది. "శుక్తౌ రూప్య భాసవత్"- రావణు డాకప్పుడిట్లు భావింపవచ్చును. సీతనామ మాకర్షకము. మోహమంత్రము విన్నంతనే సీత లేనిది క్షణమేని సహింపడు, కామాతురు డయినవాడు. సీతా ప్రాప్తి సుఖమెన్నడు కల్గునో తెలియదు కదా! ఈ రావణ వాక్యమున నింతలో రత్యాభాసము నిశ్చయింప వలెను. హాస్యము స్ఫురించునన నక్కఱలేదు. సీత విభావ మనుట రావణుని వయసునకును ప్రకృతికిని విరుద్ధము. చింతా దైన్య మోహాది వ్యభిచారి గుణము. అప్రాజాత పరిదేవి తాద్యనుభావము ననుచితమై యాభాస రూపము పొందుచున్నది. ఇట్లాభాస రూపమై హాస్యమునకు విభావము కావచ్చును." (నాట్యవేదము).

(b) ఇట్లీ కీచకవధ ఘట్టమునకు భీముని నాయకుం జేసి శృంగార వీరరసముల కంగాంగి భావము కల్పించి యనేక విధములగు నూతన వర్ణనలం జేర్చి యీకథనొక చక్కని ప్రబంధముగా రచించినాడు."

(మహాభారత కవితా విమర్శనము - కోరాడ రామకృష్ణయ్యగారు.)

(c) "భీమకీచకుల నాయక ప్రతినాయకులగను, వీరము ప్రధానరసముగను. ధర్మాధర్మములు ఫలములుగను గలిగిన యీఘట్టము నొక చిన్న ప్రబంధముగ తిక్కన పోషించినాడు."

(భారతము—తిక్కనరచన—పుట 24. భూపతి లక్ష్మీనారాయణగారు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీమ కీచకుల నాయక ప్రతినాయకులుగను, యీ ఘట్టము నొక చిన్న ప్రబంధముగ పరిగణించుటయు సర్వసమ్మతమే. ఫలము మాత్రము ధర్మమేకాని అర్థముకాదు. కీచకోపకీచకుల వధవలన భీమునకు గాని ద్రౌపదికి గాని యొఱిగిన యర్థములేదు. మానవతియైన స్త్రీ పాతివ్రత్య రక్షణార్థము జరిగినవధ. అంగిరసము రౌద్రము. అధర్మ ప్రవర్తనము ఆలంబనము కాగా క్రోధము జనించినది.

(d) "మనవారిలో నొక్కనినైన బిల్వకుత్సాహము సేసిన సాహసంబు–"

అని ద్రౌపది కీచక వధానంతరము ప్రశంసించునట్లు భీముని యుత్సాహము వీరరస స్వరూపము దాల్చినది. (భారతము – తిక్కన – భూపతిలక్ష్మి నారాయణ గారు.) ద్రౌపది సెప్పిన 'ఉత్సాహము' వీరరస స్థాయియైన ఉత్సాహము కాదు. ఉత్సాహము సర్వకార్య నిర్వహణములకు మూలము. వీరమున స్థాయియైన యీ భావము–రౌద్రమున వ్యభిచారి. అది పుష్టి నందినది కనుక యింప అంగిరసము రౌద్రమేకాని వీరముకాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. నాటకీయతను గూ ందరి విమర్శకుల యభిప్రాయములు.

1. నాట్య లక్షణము నంతయు స్ఫురింపజేయునట్టి రచన చేసినచో దానిని వ్యంజకమైన రచన యందుము.

కొందరు కవులు నాటకీయముగా కథా సంవిధానము చేయుట గలదు. అనగా నాటకము నందువలె రసవద్ఘట్టము తీసికొని యారంభించుట విష్కంభ ప్రవేశములలో చెప్పదగిన కథను పరిత్యజించి కావ్యాది చేయుట. ఈపద్ధతి ప్రభావతీ ప్రద్యుమ్నములో కొంత గలదు. నాటకీయముగా కథాశిల్పమును జేయుట యనగా ఉపశ్రుతి సూచ్యార్థ సూచనము. చూళికాదులు మొదలైన వానిని నిక్షేపము చేయుటయో లేదా తద్వాసనా భరితముగా కథను నడుపుటయో యగును. ఆధునికులు కొందరు ఉక్తి ప్రత్యుక్తి వైఖరీ సమేతమైన యొక రచనను నాటకీయముగా నుండెనని చెప్పుచుండిరి. అది యంత సమంజసము కాదేమో! మఱియు నీ యుక్తి ప్రత్యుక్తి కావైఖరి, వృత్త, వృత్తిష్యమాన కథాంశములు లుప్తములో, సూచితములో కా రచించిన నది మఱియు నాటకీయ రచనగా ననుకోవచ్చును.

— అల్లసాని వాని అల్లిక జిగిబిగి: విశ్వనాథ సత్యనారాయణ గారు.

2. సూచ్యమైన కథాంశమును విష్కంభాదులతోఁ జెప్పి దృశ్యమైన కథకు రంగములు, రంగాలంకరణములు - పాత్రప్రవేశములు, వానివేష భాషలు, తత్తదుచిత హాసభావాకారేంగిత చేష్టాదులు - అన్నియు పుంజుకొను చుండగా సంభాషణ క్రమచాతురితో రచన యందగించుట నాటకీయత యగును.

— ప్రభావతీ ప్రద్యుమ్నము : పీఠిక : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రతి : కీ.శే. గడియారము వేంకటశేష శాస్త్రిగారు.

3. సంభాషణా విస్తృతియే నాటకీయత కాజాలదు. ఇతివృత్త కల్పన, కావ్యము యొక్క ఆద్యంతముల తీరు, ఘట్టముల నిర్మాణము, సన్నివేశ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చమత్కృతి, నాటకీయతకే ప్రయోగించిన రచనపుటెత్తులు, నాయక పాత్రోన్మీలనము, మున్నగునవి నాటక శిల్ప సంబంధములు.

— శివభారత దర్శనము : శ్రీ సర్దేశాయి తిరుమలరావు గారు.

4. (a) శ్రవ్యకావ్యము ప్రత్యక్ష కల్పమగుట – కన్నులకుఁ గట్టినట్లుండుట నాట్యాయమాన మగును.

(b) కావ్యము కావ్యగత పాత్రములచే చక్కగా అభినీతమైనపుడు ప్రత్యక్ష కల్పమగును. అభినీతమగుట యనగా చతుర్విధములైన అభినయములచేత సుష్ఠుగా వ్యంజితమగుట. అప్పుడు కావ్యము నాట్యాయమగును.

— నాట్యకల్పము.

(c) ప్రయోగత్వస్థితి వచ్చువఱకు కావ్యరసాస్వాదము సాధ్యముకాదు. కవి ప్రౌఢోక్తితో ఉద్యాన, కాంతా, చంద్రాదులను ప్రత్యక్షమగునట్లు స్ఫుటముగ వర్ణించినపుడు, కావ్యమునకు నాటకము యొక్క ప్రయోగత్వ యోగ్యత వచ్చును. దీనినిబట్టి శ్రవ్యకావ్య రసాస్వాదము కూడ ఆ కావ్యము నాటకీయ శిల్పమును సంతరించు కొనునప్పుడే సాధ్యమని తెలుచున్నది.

— నిర్వచనోత్తర రామాయణ పీఠిక : డా॥ పాటిబండ మాధవశర్మగారు.

5. కావ్యేపి నాట్యాయమానే ఏవ రసాః కావ్యార్థ విషయేహి
ప్రత్యక్ష కల్ప సంవేద నోదయే రసోదయః.

— అభినవి భారతి ; అభినవ గుప్తుడు.

కావ్యము నాట్యాయమాన మైనపుడే కావ్యార్థముల ప్రత్యక్ష కల్ప సంవేదన ముదయించి రసోదయ మగునని భావము. రామాయణ గానము వినిన మునులకు రామాయణార్థము ప్రత్యక్షముగా కనుబడినదట. అనగా ప్రత్యక్ష కల్ప సంవేదనము జరిగిన దన్నమాట. అందుకు నిదర్శనము "తచ్ఛ్రుత్వా మునయస్సర్వే బాష్ప పర్యాకులేక్షణాః"— అనగా రామాయణ గానము వినిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునులు బాష్ప పర్యాకులేక్షణులై నారట. చిత్తద్రవీకరణము జరిగినది. కావ్యము కవిప్రతిభచే నాట్యాయమాన మైనది. కావ్యము నాట్యాయమాన మగుటకు నాటకీయత సాధనము.

— శిల్పప్రభావతి: కథన శిల్పము: డా॥ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి గారు.

6. కావ్యమును శ్రవ్య కావ్యమనియు, దృశ్య కావ్యమనియు, అలంకారికులు విభజించిరి. ఇది స్థూలదృష్టి. కావ్యము ముఖ్యముగ దశరూపాత్మకమే యని అభినవగుప్తుడు.

"అన్యేతు కావ్యేపి గుణాలంకార సౌందర్యాతిశయ కృతం
రస చర్వణ మహం! వయంతు బ్రూమః కావ్యం
తావన్ముఖ్యతో దశరూపాత్మక మేవ!
(అభినవ భారతి: అభినవ గుప్తుడు.)

కొందరు కావ్యములోని గుణ, అలంకార, సౌందర్యాతిశయములనే పరిగణించి రసాస్వాదనము చేయుదురు. రసము గుణాలంకార సౌందర్యాతిశయ కృతమని భావింతురు. కాని ముఖ్యముగ కావ్యము దశ రూపాత్మకమనియే మా మతము.

కవిచేయు వర్ణనములు ప్రతిభా సంపన్నము లైనప్పుడు పాఠకులకు కన్నుల కట్టినట్లు స్ఫురించును. భట్టతౌతుని ఈమతమును అభినవ గుప్తుడిట్లు చెప్పుచున్నాడు.

కావ్యేపి నాట్యాయమాత ఏవరసః కావ్యార్థ విషయేహి
ప్రత్యక్ష కల్ప సంవేదనోదయ రసోదయః ఇత్యుపాధ్యాయాః
(అభినవ భారతి- అభినవ గుప్తుడు)

కావ్యములో రసము నాట్యాయ మానమే అగును. కావ్యార్థ విషయములో గూడ ప్రత్యక్ష కల్పమైన అనుభావోత్పత్తి మూలమున నే రసోదయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మును సంభవమగును. శ్రవ్యకావ్యములో గూడ కావ్యార్థమునకు ప్రత్యక్ష సాక్షాత్కారమగు శక్తి యున్నపుడే రసముత్పత్తి యగును- అని దీనిభావము.

ప్రయోగత్వ స్థితికి వచ్చునంత వఱకు కావ్యరసాస్వాదము కష్టము గదా! అట్టి సమయమున శ్రవ్య కావ్యము ప్రయోగత్వ యోగ్యతలో దృశ్య కావ్య గౌరవ మెప్పుడు పొందును? అభినవ గుప్తుని ప్రకారము భట్టతౌతుని మతమిది.

"ప్రయోగత్వ మనాపన్నే కావ్యే నాస్వాద సంభవః
వర్ణనోత్కలికా భోగ ప్రౌఢోక్త్యా సమ్య గర్పితాః
ఉద్యాన కాంతా చంద్రాద్యా భావాః ప్రత్యక్షవత్ స్ఫుటాః."
అభినవ భారతి- అభినవగుప్తుడు)

ప్రయోగత్వ స్థితి వచ్చువరకు కావ్య రసాస్వాదము సాధ్యము కాదు. కవి, ప్రౌఢోక్తితో ఉద్యాన, కాంతా, చంద్రాదులను ప్రత్యక్షమగునట్లు స్ఫుటముగ వర్ణించినపుడు కావ్యమునకు నాటకము యొక్క ప్రయోగత్వ యోగ్యత వచ్చును. దీనిని బట్టి శ్రవ్యకావ్య రసాస్వాదము కూడ ఆ కావ్యము నాటకీయ శిల్పమును సంతరించుకొని నప్పుడే సాధ్యమని తేలుచున్నది.

7. నాట్యరసములు కావ్యరసములుగా నిరూపింపబడి, సంధి సంధ్యంగముల తోడి నాటకేతి వృత్తము వలనే, కావ్యేతివృత్తము నిష్కర్షింపబడి, ఆనందవర్ధనులచేత ధ్వని సిద్ధాంతము నెలకొల్పబడినది. నాటకము యొక్క నిర్మాణ వైలక్ష్యమును భావించి తిక్కనగారు ఆనందవర్ధనుల మతము యొక్క ఆంతర్యము నెరిగి ఉభయ కావ్యప్రౌఢిని బాటించు శిల్పమే కావ్యశిల్పమని రచన కుపక్రమించెను. ఏతచ్ఛిల్పమున బారగుడు కళావిదుడు. కావ్యకళా స్వరూపము చక్కగా నెఱింగినవాడు. దానికి మూలము అమలోదాత్తమయిన మనీషత్వము. అనగా దృశ్య శ్రవ్య కావ్యముల యొక్క నిర్మాణ వైలక్ష్యములోని ప్రౌఢి యనేక ముఖముల పాటించి కావ్యమును నిర్మించు శిల్పవిద్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందు, తన యుదాత్త మనీషచేత పారగత్వమును పొందినట్లుగా తిక్కనగారా పద్యమున చెప్పికొనెనని యర్థము. ఈ యర్థము తిక్కనగారి విమర్శకు లందరును నంగీకరించి చెప్పుచున్న నాటకీయ శిల్పము నుంచి పుచ్చుకొనుచున్నది.

— నిర్వచనోత్తర రామాయణము : పంచమోన్మేషము - కావ్యదృష్టి పై లక్షణ్యము - తిక్కనకావ్యశిల్పము : డా॥ కె.వి. రామకోటిశాస్త్రిగారు.

8. (a) నాటకమును జూచుట వలన నేయే యనుభూతి విశేషములెంత సుకరముగఁ బ్రేక్షక లోకమునకుఁ గలుగునో నాయా యనుభూతి విశేషములెంత సుకరముగ శ్రవ్యకావ్య పఠనము వలన భావులకుఁ గలుగ వలయును. ఇది నాటకీయతకు సరియగు నిర్వచనము.

— తిక్కన భారతము : నాటకీయత : సాహితీ సమీక్ష.

ఆచార్య కాకర్ల వేంకటరామ నరసింహం గారు.

(b) శ్రవ్యకావ్యమును నాటకీయముగ మార్చునవి వర్ణనలు. వర్ణనలవలన వస్తు సాక్షాత్కారము జరుగును.

— ఆంధ్ర ప్రబంధము : అవతరణ వికాసములు.

ఆచార్య కాకర్ల వేంకట రామ నరసింహం గారు.

9. (a) నాటకం అభినయ ప్రధానము. అంటే చేష్టాప్రధానం. చేష్ట వుంటే కథయున్నట్లు. కథ అంటే మానవ స్వభావం. చేష్ట అంటే ఆ స్వభావానికి బాహ్య వ్యక్తీకరణ. కథలో చక్కదనముంటే చేష్టా బాహుళ్య ముంటుంది. ఈ దృష్టితో పారిజాతంలో 1, 5 ఆశ్వాసాలు, 4 లో కొంత అంటే సుమారు రెండున్నర ఆశ్వాసాలు చేష్టాప్రధానమైన నాటకం. మిగిలిన రెండున్నర ఆశ్వాసాలు దాదాపు వర్ణనా విభాగమే. ఇది నాటక కథలో శ్రవ్యగుణపాదకమైన అంశం అంటే మాధుర్య గుణదాయికాంశం. దీన్ని ఆంగ్లంలో aracle element అంటున్నాం. నాట్యపరిభాషలో కైశికి - లాస్యంగాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథను సంగీతంగా మార్చే శిల్ప సామగ్రి, కథ నాటకీయంగా_dramaticగా, కావ్యంగా - ఆరికల్ గా ఉండేటట్లు మలచుకోవటమే సిద్ధహస్తుడైన నాటక శిల్పి చేసేపని.

_పారిజాతాపహరణము: నాటకీయత - డా॥ తుమ్మపూడి కోటేశ్వరరావుగారు.

(b) స్నానంచేసి దమయంతి పైకి లేచింది, నీళ్ళలో నుండి చంద్రుడు పైకిలేచినట్లు. తరువాత పీన పయోధర దర్శనం. తర్వాత నడచి ఒడ్డుకు వస్తున్నది గజపతి గామిని. ఇలా పద్యమంతా నాటక రంగంమీద నాయికా నాట్య చలనాన్ని ధ్వనిస్తోంది. నన్నయగారితో నాటకీయత యిలాగే ప్రతిచోట వుంటుంది. దీనికి వాచ్యత వుండదు.

కవివర్ణన ద్వారా చైతన్యవస్తు సాక్షాత్కారం గావించి తద్వారా రసానుభూతిని కలిగించిన నాటకీయతగా గురువుగారి (విశ్వనాథవారి) భావమై యుండనోపును.

– నలదమయంతుల కథ : డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావు గారు.

నాటకీయతలో రెండురకాలు. ఒకటి గర్భితం, మరొకటి దృష్టం. మొదటిది అచలనంలో అంతర్నిహితంగా ఉండే చలనం, రెండవది స్పష్ట చలనం _

– నలదమయంతుల కథ : డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావు గారు.

(d) దేశకాల వస్తు సమైక్యము నొనరించుచు మానవుని జీవిత సంఘటనల యందున్న పరమార్థము. ఏక వాక్యతను సన్నిహితము జేయు మహాకవి యాత్మము నాటకీయత. మహాకవి చేతిలో ప్రతిశబ్దము నటిసయించి అర్థ స్ఫూర్తి గలిగించుచు రసానుభవము వైపు దారి చూపును.

(ప్రసంగవశమున - డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావు గారు)

బాహ్యజీవిత సంఘటనలు లౌకిక దృష్టికి సమన్వయ రహితములై గోచరించటం వ్యవహారికం, దార్శనికుడైన మహాకవి యోగదృష్టితో వాటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందు సమన్వయము దర్శించి భిన్నకథా సంఘటనలకు యేక వాక్యతా వా
మును చేయును. ఈ కథాకథన నిర్మాణ సూత్రమే నాటకీయత.

(e) భౌతిక దేశకాల వ్యక్తి వస్తు స్వరూపమైన జగత్తుయొక్క ఉని
యెంత అంతర్నిహితమైన పారమార్థిక సత్తపేరు చమత్కారమని కాశ్మీర
శివాద్వైత సిద్ధాంతమున, దానిని దర్శించినపుడు మహాకవికి యోగికి అద్భుత
రసానుభవము కలుగును. కావున ఈ అద్భుతావహమైన దర్శనమే చమత్కా
రము. అంటే స్థూలదృష్టిలో నున్న జగత్స్వరూపము అయిన కథయొక్క
అంతః సత్తా స్వరూపమైన సత్యాన్ని దర్శించి దాన్ని వ్యాఖ్యానించటం నాటకీ
యత. జగత్తును నాటకంగా దర్శించటం. ఈ దర్శనాన్ని ఋషిత్వమని
ప్రాచీనులన్నారు. ఈ దర్శనమే చమత్కారము. ఇది కథలో నుంటే నాట
కీయత అంటారు.

— కోమల చమత్కృత్యర్థము - కిష్కింధము అన్న అంశముపై
హైదరాబాదులో తుమ్మపూడి వారిచ్చిన ఉపన్యాసమునుండి.

10. నాటకీయత యనగా వట్టి సంవాదము మాత్రమే గాదు, పాత్రల
నడుమ సంవాదము లేనప్పుడు తద్భావ ప్రతిస్పంద సమున్మీలనముతో ఆ సన్ని
వేశమున కొాక నాటకీయమైన విన్నాణమేర్పడును.

— మహాకవి మార్గము : పుట 16. డా॥ యస్వీ జోగారావు.

From "The Literary Endeavour." (A quarterly journal devoted to English studies in India)

(11) First a clearly visualised scene etched upon the canvas of the mind of the reader, secondly characters in conflicting interaction the pull and the tug between those that are one different levels of life's eternal merry-go-round. The third important dramatic element is the plot, however crude it is, and its organic

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

growth to all its logical 'jints'. Fourthly the dialogue where the characters involved may be living human beings or some abstract entity like nature. The fifth impoartant characteristic that renders a poem dramatic is the flavour of its language which includes diction, speech-rhythms and voice inflexions.

Commenting on the importance of speech tones in poetry. Houst said :

Music in poetry is obtained by catching conversational tones, which are the special property of vital utterances. There is the sense the words convey and there is also an emotional quality, an interpretative quality, in the tone in which words are uttered. Conversational tones are numerous in dramatic poetry. It is the most surcharged with emotion.

The dramatic mode of Hoote's "Home-Burial."

(Sri J. Srihari Rao.)

(12) "The dramatic spirit breathes not only in the weaving of the plot, but equally well in the characterisation, dialogue and other details of the whole poem."

— Pingali Suryanarayana : Tekumalla Achuta Rao.

(13) "The Virata is one of the major 'parvams' full of action and excitement, the audience remaining enraptured with different sentiments, as they listen to and visualise the ever-changing scenes."

— Introduction– Mahabharata Virata Parvam : "Raghuvira."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయ ప్రకరణము

నాటక శిల్పము

1. నాంది

1 "ఆశీర్నమస్క్రియా రూపః శ్లోకః కావ్యార్థ సూచకః నాందీ గర్భితే"-

అని ఆదిభరతుడు చెప్పినట్టు రాఘవభట్టు శాకుంతల వ్యాఖ్యానములో పేర్కొనెను. ఆశీస్సు నమస్క్రియా కావ్యార్థ సూచన - ఈ మూడు లక్షణములు నాందీశ్లోకమున నుండవలయునని నియమము. వాగ్రూపమైన పూర్వరంగము, నాటక శ్లోకము లేక పద్యము. మంగళప్రదమైన యిష్ఠదేవతా ప్రార్థనముపై యుండును. నాటకీయత నెఱిగిన కవుల కావ్యములందు ప్రారంభ పద్యము లీ లక్షణములతో నొప్పుచుండును.

అధర్వణవేద ముఖంబగు "మ" గణము వసుమతీ దేవతాకంబు గాన శివప్రదంబు కనుక నన్నయ "శ్రీవాణీ గిరిజాశ్చిరాయ" - మ గణ ప్రారంభమైన శార్దూలమును రచించెను. తిక్కనగారి విరాటపర్వము భ గణమాది గణము గల ఉత్పలమాలతో ప్రారంభమైనది. భ గణము ఉత్తర దిశ నివాసస్థానము గలది. విరాటపర్వమున ఉత్తరదిశకు ప్రాధాన్య మెక్కువ. సాధారణముగ పరేతభూమి ఉత్తరదిశ యందే యుండును. పాండవులు విరాటనగరమున నజ్ఞాతమును గడుప నెంచి నగరప్రవేశమునకు పూర్వము ఉత్తర దిశ యందుగల స్మశానమున వారి యజ్ఞాతమున కతి ప్రతిబంధకములైన ఆయుధముల నిక్షిప్తము గావించిరి. తృతీయాశ్వాసమునందు ఉపకీచకులు ద్రౌపదిని కీచకుని శవముతో బంధించుకొని పరేత భూమికి గొనిపోయినప్పుడు భీముడు ఉపకీచకుల వధించి యామెను బంధవిముక్తను గావించెను. చతుర్థాశ్వాసము, పంచమాశ్వాసము ముప్పాతిక వఱకు ఉత్తర దిశనే జరిగినది. పాండవుల

1. అప్పకవీయము: అప్పకవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యజ్ఞాతవాస ప్రారంభాంతములు రెండును ఉత్తర దిశయందే జరిగినవి. కను కనే ఉత్తరదిశ నివాసముగల 'భ' గణాదివృత్తముతో విరాట మారంభమగుట చిత్రము.

ఈ గణాధిపతి జాబిల్లి గాన ధనప్రదంబు. ధనహేమ మణి వస్త్ర పశు తనూజ పరిజనాద్యాది సంప్రాప్తి. ప్రకాశులైన పాండునందనులు శమీ వృక్ష నిక్షిప్తములై సమస్త సాధనంబులును పూజా పూర్వకంబుగా దెచ్చికొని యుప ప్లావ్యమున వసియించిరి. వాసుదేవుండు వారిజాడ నేతెంచి—

"లలిత మణిమయ విభూషణ
ములు రుచిరాంబరములును బ్రమోద మెడద ని
ట్టలముగ హరి కుంతీ పు
త్రుల కెల్లను నిచ్చి పిదప ద్రోవది కిచ్చెన్."

ఇట్లు గట్టనిచ్చి వేలువేల రథ కరి తురగ దాస దాసీజనంబుల నొసంగి పద్మనాభుండు పాండవులు దానునుం గలసి సంతసంబున నలరారుచుండి - వన వాస అజ్ఞాత వాసంబుల పాండవులు గోల్పోయిన ఐశ్వర్యమంతయు తుదిని ప్రాప్తించినది.

"మహోరగంబులం బెట్టియలం బెట్టి ... ...

ధర్మనందనుండు ఆయుధముల నన్నిటిని మహోరగంబులం బెట్టియ లం బెట్టిన చందంబున బంధించి, ఆయుధముల మోపును శమీ వృక్షశాఖ వ్రేలగట్టి తదీ యాధి దైవతంబుల నుద్దేశించి నమస్కరించి—

"నరునకు నాకుం దక్కగ
నొరులకు మీరూపు సూపకున్నది ; విష వి
స్ఫురిత భుజగ భంగి భయం
కర మూర్తులు దాల్చి యుండగా పలయు జుడీ"—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని విషస్ఫురిత భుజగ భంగి - యనుటయు. ఉత్తరుడు అర్జునుని యాజ్ఞగా శమీవృక్షము నెక్కి యందున్న ఆయుధముల మోపుసడలించి-

"ఇది యొక చాపము విస్మయ, మొదవించుచు గొండ చిలువ
యొకనాఁ డగి యు
న్నది ఖచిత కనక కమలస, ముదయ ద్యుతి సముప గుహానో
జ్జ్వల మగుచున్."- (4-118)

అని సర్పస్మరణీయము భ గణ పరిభావమే.[1]

జనకుదైంద్రము - ఉత్తర గోగ్రహణ నాయకుడు ఇంద్రాంశజుడైన అర్జునుడు స్ఫురింప బడుచున్నాడు. ఆది గణము మాత్రముచేతనే కవి కావ్యార్థమును స్ఫురింప జేయుట అనన్య సామాన్యమైనది.

ఇది హరిహరనాథ ప్రార్థనము కనుక- పరతత్త్వము గొల్చెద- నమ స్త్రియ. "విష్ణురూపాయ నమశ్శివాయ" యనిపల్కెడు భక్త జనంబు వైదిక ధ్యాయిత కిచ్చమెచ్చు"- ఇచ్చమెచ్చు- ఆశీర్వచనము.

ఈప్రార్థన పాండవులు అజ్ఞాతవాస ప్రారంభమున చేసిన దేవతా ప్రార్థ నకు సూచకము. వారి అభీష్ట సిద్ధి అజ్ఞాతవాస నిర్వహణము. అదే జరు గుట ప్రార్థనా ఫలము.

---

1. భ గణ లక్షణము.
ప్రథమాక్షరము వ్వమాత్రము కాపిలము గోత్రము త్తరం బరపు మహోర గంబు యోని మృగోత్తం బులుడు రాసులుశనుడు ఖచర మాతడు మల్లికా నిభాంగుఁ డూరు జయకులంబు సూరదైవత్వంబు జనకుదైంద్రము చాలుస్వ రము షడ్జ మధిపతి జాబిల్లి యాదితేయంబు గణంబు సప్తమము జన్మ ప్రహ రము రసము హాస్యంబు వన్నెను రజత నిభము. ఫలము ధన హేమ మణి వస్త్రము తనూజ పరిజనాశ్వాది సంప్రాప్తి భ గణమునకు దానవ వినాశకామి పలిని వేళ. -

(అప్పకవీయము- చతుర్థాశ్వాసము- 83).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ప్రస్తావన

తిక్కన గారి కృతినిర్మాణ ప్రస్తావన నాటకమున ప్రస్తావన వంటిది. సూత్రధారుడు కవియే. "ధర్మార్థ కామమోక్ష స్థితికి మూదలయైన" భారతము నందున మూడు పర్వములు నన్నయగారు రచించియుండుటచే.

"... విరాటపర్వమట యుద్యోగాదులుం గూడగా
బదియేనింటిఁ దెనుగుఁ బాసఁ జన సంప్రార్థ్యంబులై పెంపునం
దుది ముట్టన్ రచియించు టొప్పు ..."

అని ఈయన విరాట పర్వము నుండి తక్కిన పదునైదు పర్వములు తెనుగు బాసలో రచియింప దలచెను. కావ్యనామము, కావ్యకర్తయు సూచింపబడెను. ఇది కవి స్వగతము. ఆచేసిన రచన బుధుల సంతోష పఱచవలెను. "రచనా కౌతుక మనమలరగ"_ సర్వకార్య నిర్వహణములకు ఉత్సాహము ప్రధానము. రచన తప్పక చేయవలయు నను నుత్సాహ మతిశయించినది. కావ్యకన్యకు భర్త గావలె గదా! ఈ కన్యకు పుట్టుక పూర్వమే భర్త నిర్ణయింప బడును, మనుమసిద్ధి యందుల కర్హుడు గాడు. "ఏ పురుషుని బేర్కొనువాడనో" యని దీర్ఘాలోచనలో నించుక నిద్రించు సమయమున తండ్రి కొమ్మనామాత్యుని సాక్షాత్కారము. హరిహరనాథ దేవుడు దన మనము నందలి యభిలాషను తిక్కన కెఱుక పఱచుటకు కొమ్మనామాత్యు నాకర్షించుకొని తీసికొనివచ్చెనట.

"కిమస్థిమాలామ్ కిము కౌస్తుభమ్ వా
పరిష్క్రియాయాం బహుమన్యసేత్వం
కిం కాలకూటః కింవాయశోద స్తన్యమ్
తవ స్వాదు పద ప్రభో మే_"

అని తొల్లి రచియించిన పద్యమునకు ముదితుడై తిక్కనగారిని కృతార్థు జేయుటకు కార్యార్థియై వచ్చెనని హరిహరనాథు జూపుటయు, నతడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అవ్వలనుం గనుగొన నప్పుడు"– "అవ్వలను" పదముచే హరిహరనాథుడు నిలుచున్న దిక్కు సూచితము. అనగా హరిహర నాథుడొక దిక్కున నిలిచి కవికి కనుపింప కుండె నన్నమాట. కొమ్మనామాత్యుడు చెప్పగా నతడు చూచెను. పరబ్రహ్మ సాక్షాత్కారము తండ్రివలన జరుగుచున్నది. తండ్రి ప్రథమ గురువు. బ్రహ్మజ్ఞానముపదేశించు వాడు. 'వలను' పదమున రంగా లంకరణము సూచితము.

"కరుణా రసము వొంగి తొరగెడు చాడ్పున
శశిరేఖ నమృతంబు జాలువాఱ"–

హరిహరాద్వైత యాకృతి వర్ణనమిది. భావనామయమైన "రసము" కవిచేతిలో కావ్యాకృతిని ధరించుచున్నది. "భక్తిమయమగు సాష్టాంగ దండ ప్రణామం బాచరించి." "కొండొకఁ దొలంగి"– "నంతంత నిలచి"– ఆంగి కాభినయములు. భక్తి రసానుభావములు.

అద్దేవుండు "అనుకంపాతి శయమున" తిక్కనగారిని జూచి "పారా శర్యుని కృతియయి భారతమను పేరఁ బరగు పంచమవేదమును తెనుఁగు బాస వినిర్మింపు మనెను. అట్లుచేసిన "భవ్య పురుషార్థ తరుపక్వ ఫలము గాదె" యనెను. ఇట్టిఫలము నివ్వగల యట్టి కావ్యరచన చేయుటకు తిక్కనగారి యర్హతలు. (1) వైదిక మార్గ నిష్ఠయగు వర్తనము. భేదములేని భక్తిచే పొందిన మది నిర్మలత్వము (2) హరిహర దేవుని సేవించుటచే పొందిన కర్మ. కావ్యమును వినిర్మించిన యాత్మ సమ్మోదము పొంది కావ్యరసము నెప్పుడును గొనియాడు చుండుననెను. అనగా కావ్యము రస నిష్పందియై యుండవలయునని కృతిభర్త యభిలాష. "పురుషార్థ తరుపక్వ ఫలము" "జనన మరణాదులైన సంసార దురితములకు నగపడకుండంగ తొలగు తెరువు గను వెలుంగు నీకిచ్చితి" ననుటయు మోక్షమును వ్యంజితము జేయుచున్నది. శాంతిరస ఫలము మోక్షము. ఇది కేవలము తిక్కన గారికే కాదు, భారతము పఠించిన వారికి కూడ– అని, కావ్య మే రస పరముగ నుండవలెనో సూచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైనది. ప్రస్తావన యందు ఋతు గానాదులచే రసము సూచింపబడుట సంప్రదాయము. పురుషార్థ తరుపక్వ ఫలముచే శాంతము సూచితమైనది.

విరాటపర్వమున తరువు ప్రాధాన్యము మెండుగా గలదు. పాండవులు తమ యాయుధములను దాచినది శమీవృక్షము నందు. విరాటుడు నేవ్యవృక్షముగను, కీచకోపకీచకులు అసేవ్యక్ష్మాజములుగను రూపింప బడిరి. భీముడు కీచకుని కూలవేసిన సమయమున "పల్లవ ప్రసూన ఫలభరితంబగు మ్రాను" అని పోల్చబడెను. కీచకు డపురుషార్థ తరువుకాన ఫలభరితంబై నను ప్రెల్లగింపబడెను. గంధ వనములో ముళ్ళ చెట్టుండ తగదు కదా!

అప్పర మేశ్వరుని మాట తిక్కనగారికి పరమ భావ్యమైనది. కనుకనే "నాపుట్టు కృతార్థం బౌరసె"- అని తలంచెను. "నూత్న రత్నములకు గన కంబునకుం దగ గూర్చుట" "జనాభ్యర్థితమైన భారతమును దేవదేవునకుం బ్రీతిగనుచ్చుట సర్వసిద్ధి"- అని తలంచెను. మోక్షము వలసిన వారికదియు, రసానందము బొందగోరు వారికి రసానందమును అని సర్వసిద్ధి పద ప్రయోజనము. ఇది పాఠకులను దృష్టిలో నుంచుకొని చెప్పినమాట.

ఇందు కావ్యము, తత్కర్త, భర్త రసములు ప్రస్తావింప బడినవి. కావ్యము నవధరించుటలో ప్రేక్షకుడు శ్రోత యగుటలో హరిహరనాథుడే ప్రేక్షక స్థానీయుడు. ప్రస్తావనా విషయమున మారీషాదుల స్థానీయుడు. మారీషుడు హాస్యమున కాలంబనము కాగ నిట ధర్మవీర నాయకుని యుదాత్తత కాలంబనము. విరాటపర్వ అవతారిక సర్వవిధముల ప్రస్తావన లక్షణ సమన్వితమై యున్నది. ఇది చక్కని రసోచితమైన సన్నివేశము. సన్నివేశాత్మకమైన ప్రస్తావనచే కావ్యము నాటకీయమగు చున్నది.

ఇందలిపాత్రలు కవి, కవితండ్రి, హరిహరనాథుడు. కవితండ్రి కొమ్మన భగవత్పాత్రప్రవేశమునకు దారిచూపిన వాడు, ఈ పాత్ర ప్రవేశించు చున్నదన్న సూచనవంటివాడు. రాబోవు పాత్రను సూచించి ఉన్న పాత్ర తెరలోనికి బోవును. అట్లే యిక్కడను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అంకనిర్మాణము – రంగాలంకరణము

విరాటపర్వ మైదాశ్వాసాముల విభాగము, ఈ విభాగము నాటకమున అంకములను పోలినది. ఒక్కొక్క అంకము నందొకనాటి వృత్తాంతము మాత్రము ప్రదర్శింప వలయును. అంకములు సుదీర్ఘముగా నున్న యెడల ప్రేక్షకులను, ప్రయోక్తలకును ఇబ్బంది. అందువలన అంకమందు వృత్త మధికమైన ఆవృత్తాంతమంతయు ప్రదర్శన యోగ్యమైనదే యగునపుడు అంకమును రంగములుగ విభజింప వచ్చును. సన్నివేశమునకు తగిన హంగుల నేర్పఱచు కొనుటకీ రంగవిభజనావశ్యకత యెంతేని గలదు. కాలాధికమును ప్రదర్శింప వలసినపుడును, దేశభేదమును తెలుప వలసిన సమయము లందును రంగ విభాగ మవసరము. ప్రతిరంగమున కొక నేపథ్యముండును. అదే రంగాలంకరణము. తద్దృష్టితో కావ్య నిర్మాణము జేయుట నాటకీయత. కథా సంఘటన యొక్క దేశకాల చిత్రణము జరుగును. కావ్యములందివి వర్ణనముల ద్వారా సూచింప బడును. దేశకాలాదులు రంగాలంకరణమునకు సంబంధించినది. రంగాలంకరణము భావికథా సూచకముగను, రసస్ఫోరకముగను, రంగస్థలము మీద ప్రవేశింప బోవు పాత్ర మనస్తత్వమును చిత్రించునది గను నుండవచ్చును.

"కథ కొన్ని సంఘటనలుగా విడగొట్టబడును. అవి వేనికవి ప్రత్యేక శిల్పముగానై, సమిష్టిగా ఒకే సూత్రమున అమర్చిన ముత్తెముల వలె భాసిల్లుచుండును. కవి ప్రతి సంఘటనకు ప్రత్యక్షముగనో, పరోక్షముగనో సన్నివేశ కల్పనము చేయును. ఇది రంగాలంకణము! వాతావరణ కల్పన. ఈ కల్పనవల్ల పాఠకునకు ఆ సన్నివేశము, దేశకాలాదులు వ్యక్తమగును. అది వ్యంగ్య ఘాతము అగుట నాటక లక్షణములు."[1] కనుక ముఖ్యముగా కావ్యమును నాటకీయమానము చేయునవి సన్నివేశ కల్పనలు. వర్ణనాధికముచే నివి రూపు కట్టును.

---

1. "శిల్పపరిభావతి" : డా॥ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ఞాత వ్యాస వృత్తము ఐదాశ్వాసములమధ్య నిబిడీ కృతమైయున్నది. ఒక సంవత్సరకాలపు వృత్తమును కవి [1] ఐదుదినములలో జరిగిన యుదంతముగా నిర్మించెను. ఐదాశ్వాసముల నైదంకములుగా పరిగణింప వచ్చును.

ప్రథమాశ్వాసము - ప్రథమాంకము: ఇందు కథ ఐదు ఘట్టములుగ నున్నది. కనుక నైదురంగములుగా విభజించ వచ్చును.

ప్రథమరంగము: "పాండవులు వనవాసంబు సముచితంబుగా సలిపి"— అని "వనవాస" పదముచే నప్పటికి వారున్న ప్రదేశము అరణ్య ప్రాంతమని సూచితమగుచున్నది.

పాండవులు దమతోఁ గలిసి యున్న విప్రులకుఁ దమ యజ్ఞాత వాస విషయము దెలిసి అందుల కనుజ్ఞ ఇండని గోరుటయు, తమకు సంభవించిన యిక్కట్టునకు ధర్మరాజు దుఃఖించగా ధౌమ్యుడూరార్చుటయు, విప్రులు, పరిచారకులు, రథచోదకులు ధర్మరాజేర్పఱచిన విధమున కొందరు పాంచాలదేశమునకు, కొందరు ద్వారకకు, విప్రులుఁ దమకు తోచిన ఆశ్రమములకు వెడలుట వరకు ప్రథమరంగము. ప్రాంతము అరణ్య భూభాగము. "వనవాసంబు" పదముచే నూహించుకొన వలయును.

[2]దుర్యోధనుని తొడలు విఱుగ గొట్టెద నన్నప్పుడు భీము డాయుధము లున్న వలనికి దృష్టి నవుపు చుండెనని వ్రాయబడి యున్నది. ఈ యాయుధములున్న దిక్కేది? వీరిచ్చట నుండిరి. ఆయుధము లెచట నుంచబడినవి? దీనిని గూర్చి కొంతవిచారించినచో నాటి యాచారము తెల్ల మగును. రాజసభలోనికి,సాయుధులై యెవరును బోరాదు. సభలో ప్రవేశింప బోవునపుడు ప్రస్తుత కాలమున పాదరక్షలు, ఛత్రిములు వెలుపల వదలి వచ్చినట్లు, పాశ్చాత్యులు పైకోట్లు వాకిలియొద్ద నున్న సేవకుని పరముగా నప్పగించి

1. చూడు : కథాకాల విచారణ.
2. ప్రసన్నకథా కలితార్థ యుక్తి : విశ్వనాథ సత్యనారాయణ గారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చినట్లు సభలోని కాయుధములు తేరాదు. సభప్రవేశించు నందరును తమ తమ యాయుధము లొకచోట పెట్టి రావలయును. ఆ స్థలము సభలో యొకమూల లేదా యొక ప్రత్యేక ప్రదేశము. "ఆయుధము లున్న వలనికి" అని వ్రాయబడినది. కాని "యాయుధాగారము వంక" అని అనలేదు. సభ నుంచి వెడలిపోవునపుడు వారు తమతమ యాయుధములను తీసికొని పోవుదురు.

ద్వితీయ రంగము :

తమ్ములు ధౌమ్యుడున్ సతియుఁ దా నరదంబులతోడ క్రోశమా దూరము జని నాటిరేయి అక్కడనే గడపి వేకువనే తాము విరాటరాజు నగ మున మెలగ వలసిన విధము నిర్ణయించుకొని, అభ్యంతర పరివారము వీడుకొలిపిన తదుపరి ధౌమ్యుడు వారికి సేవాధర్మముల నెఱింగించి వారి కొంతదూరమేగి నిష్క్రమించు వరకు.

మొదట నున్న యరణ్యమునుండి క్రోశమాత్ర మరుగుటయు సరణ్య నందే. పల్లెపట్టు లేవియును సూచింప నందున రాత్రి శయనించినదియు ద్వితీయరంగ వృత్తాంత మంతయు నరణ్యమునందే. "దప్పి జనించె, పుటంబులు పొక్కఁ దొడంగె"–(1-148) పాత్రాభినయముచే అరణ్యమ మంతయు గులకరాళ్లు, కంటకముల మయమై దుర్గమముగా నున్నట్లూహ్య

తృతీయరంగము :

పాండవులు ఆయుధముల నిక్షిప్తముఁ జేయు వృత్తాంతము. శ్మ భూపరిసర ప్రాంతము. అందు శమీవృక్షము. ఆ వృక్షము పక్షి వ్యాకుల ఢాకినీ రక్షో భూత పిశాచ నిలయము. భయానక విభావము. శ్మశాన భూ యగుట దుర్గంధము, జుగుప్స కలిగించును. భయ జుగుప్సాదులు కలిగి పరిసర మగుటచే నెవ్వరును చేరరారు. ఆయుధముల నెవ్వరును చూడని ముల దాచవలయును గదా! కార్యమున కనుకూలమైన స్థలము. శ్మశా వందు దాచబడినవి గనుకనే ఉత్తర గోగ్రహణమున తిరిగి తీసికొనుటకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడినది. అసంకల్పితముగనే భావి ప్రయోజనము సిద్ధించుచున్నది. ఈ రసా నుగుణ రంగాలంకరణము భయానక బీభత్సములకు విభావమగుచున్నది.

చతుర్థ రంగము:

పాంచాలితో గూడి పాండవులు విరాటనగరములో ప్రవేశించి విరాటుని యాస్థానమున నియమితులగు సన్నివేశము. రాజులకు బయలికొలువు, లోపలి కొలువు – రెండుండును. లోపలి కొలువు యథేచ్ఛగా నందరును ప్రవేశింప వీలుగానిది. బయలికొలువు బహిరంగ సభవంటిది. బీదసాదలు ప్రభువును దర్శించి ఆర్తిని నివేదించుకొనుటకు అనువైన స్థలము. పాండవు లెవరి యనుమతి లేకయే సరాసరి వెళ్లి రాజును దర్శించి అందు నియమింపబడిరి. కనుక విరాట రాజప్పుడు తీరియున్నది బయలి కొలువు. బయలి కొలువు గనుక రాజదర్శనమున కభిముఖముగ రావచ్చును. పార్శ్వముల నుండియు రావచ్చును. దూరము నుండి వచ్చుచున్న ధర్మరాజును విరాటరాజు గాంచె నన్న నతడభిముఖముగనే వచ్చియుండును. రాజోన్ముఖులైన ప్రజలు ధర్మరాజువైపు తిరిగిరి, – రాజున కిరువైపుల బారులుతీరి కూర్చొని యున్న టుల సూచితము. ధర్మనందనుని రంగప్రవేశము విరాటుడు కొలువు తీరి యున్న విధమును సూచించుచున్నది.

"సమీరణ పుత్రుడు అగ్రజుండు వోయిన దెసదప్ప నొండువలన సభజేర నరుగుటయు –" అనుటచే భీముడు పార్శ్వమునుండి ప్రవేశించెను కాబోలు. అంతంతం గనుగొని – కొంత దూరమునుండి వచ్చునపుడే విరాట రాజు జూచెను.

"అవ్విరటు కొలువు జేర నరుదు వచ్చె–" అర్జునుడు కొలువుకూటము సమీపించి నపుడే చూచుట జరిగినది. అర్జునుడు వచ్చిన దిక్కు సూచితము కాలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అభిముఖంబులుగాఁ జనుదెంచి, ఆస్థానంబున సేరవచ్చి ఘోటకంబుల నుపలక్షించుచున్న నన్నరేంద్రుడు గనుంగొని"— నకులుడు రాజున కభిముఖంబుగా ఆస్థానము సేరవచ్చి ఘోటకముల పరీక్షించుచుండ రాజు కనుగొనెను. కొలువు కూటమునకు సమీపముననే ఘోటకశాల యున్నటు లున్నది. హంపిలో రాయలవారి యంతఃపురము ప్రక్కననే గజశాల. ఈనాటికిని యున్నది. ఘోటకముల పరీక్షించుటలో నాతడావిద్యయందు నిపుణడనని జెప్పుకొనుటయే.

"సహదేవుండు ససంభ్రమతం జనుదెంచి నల్లనల్లన వెడభీతిఁ దోపవచ్చి మత్స్యమహీవల్లభు నంతంత జేరి"— వచ్చిన దిశ చెప్పబడ లేదు. కొలువు దీరియున్న విరాటరాజు సభామంటపము పంచపాండవులు భిన్నదిశల నుండి కొలువుకూటము చేరసరుగుట చక్కని రంగాలంకరణము.

పంచమరంగము.

"పురము ద్రుపద కన్య సొచ్చెన్."—

ద్రౌపది పురములో ప్రవేశించెను. అంచితగతిఁ జనగ రాజవీధిఁ బౌర జనంబు లవ్వేలదిఁ జూచి"— పురనిర్మాణము సూచింప బడుచున్నది. పుర ద్వారమున కెదురుగా రాజమార్గము. పురజనులు జూచి గుంపులు గుంపులుగా మూగిరి. కొంత దూరములో సుధేష్ణాదేవి రమ్యహర్మ్యము. దానిపై భాగమున చెలులతో విహరించుచున్న సుధేష్ణ, పై భాగమున నున్నది గనుక రాజవీధిలో మూగిన గుంపు జూచుట కవకాశమున్నది. ప్రౌఢాంగనలు పిలువగా ద్రౌపది వచ్చి "సౌధంబు నుపరి భాగం బెక్క"— ఉపరిభాగమెక్కు క్రియచే సోపాన నిర్మాణము సూచింప బడుచున్నది. ఇంటి రంగాలంకరణ మున్నట్లు సంస్కృత నాటక వాఙ్మయము చెప్పుచున్నది.

అజ్ఞాతవాసము సంవత్సర కాలము. దానిని పరిసమాప్తి నొందించుట కార్యము. తన్నిమిత్తులగుట ఫలాగమము. ప్రథమాంకముననే—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"... ... ... ఏమిగతి సమ్యగుపాయ నిగూఢ వృత్తిమై
నహితుల కప్రిభేద్యమగు నాపదుమూడగు నేడు మత్పితా
మహులు చరించి రంతయుఁ గ్రమంబున నాకెఱుఁగంగఁ
జెప్పుమా." (1-44)

అను జనమేజయుని ప్రిశ్నలోనే కార్యమునకు బీజము వేయబడినది.

"మనలోన నెవ్వ డెమ్మెయి
పనివెంటను విరటు మనము వడయుద మది యె
ల్లను నేర్పరించి యందఱు
దనతన మదినున్న తెఱగు తథ్యమ చెపుడా!"—

అను ధర్మరాజు ప్రిశ్నకు సోదరుల ప్రిత్యుక్తులతో కార్యసిద్ధికి ప్రారంభమయినది. ఈ ఏడురంగములందు గడచిన వృత్తము ఏకదివస మాత్రి పరిమితము. ఇంతటితో నొక సన్నివేశము ముగియు చున్నది. కార్యమునకు బీజము, ఫలసాధన కారంభమును జరిగినది. అంకవిచ్ఛేదము జరిగినను అర్థవిచ్ఛేదము జరుగరాదు, అంకము బహుపాత్రి ప్రవేశార్హమై యుండవలయునను నియమము పాటింప బడినది. ప్రిథమ రంగమున పాండవులు, పరివారము. ధౌమ్యుడు_ తృతీయ రంగమున పాండవులు. ద్రౌపది మాత్రిము. చతుర్థ రంగము విరాటరాజు కొలువుకూటము. సభాసదులు, పాండవులైదుగురు. పంచమ రంగమున ద్రౌపది, సుధేష్ణ, అంతః పురమున సుధేష్ణ పరిచారికలు, పరిజనులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయాశ్వాసము

ద్వితీయాంకము:

పాండవు లేయే విధమున విరాటుని కొలువున వర్తించి రను విషయ వృత్తాంతము విష్కంభము. వైశంపాయనుడు జనమేజయున కెఱింగించు చున్న విషయము శుద్ధ విష్కంభము. నేపథ్యము ప్రదర్శించుటకు వీలుగాని దీర్ఘకాల వృత్తమైనప్పుడు విష్కంభాదుల వలన దెలుపబడును. "ఇతివృత్త మునందు కవి గావించిన మార్పులను, అధికారికేతివృత్తమునకు సంబంధించిన భూత భవిష్యద్వృత్తాంతములను సూచించుటకు విష్కంభములు ప్రయుక్తము లయినవి."[1] పాండవులు కొలువున నియమితులైన తదుపరి పదునొకండున్నర మాసముల కాలమెట్లు గడపిరో తెలుపు ఉదంతమిది. భూతకాలమునకు చెందినది.

ద్వితీయాంకము ఆఱు రంగముల విభాగముగా కన్పట్టును.

ప్రథమరంగము: విరాటుడు అద్భుత విధాయ బలవిక్రమ సంపన్నులు నగు మల్లులతోఁ గూడి యున్నవేళ విశాలోరస్కుడు, అమితబలుండు. పంచానన మూర్తి స్ఫూర్తి యన్నరపతి కట్టెదుర నిల్చి మ్రొక్కి— ఇదియును రాజు బయలి కొలువు దీర్చియున్నపుడే యని యూహింప వచ్చును. రాజు మల్లయుద్ధ ప్రదర్శన మేర్పాటు చేసినటులున్నది. కొలువుకూటమునకు సమీపముననే గరిడీశాలయు కలదు కాబోలు. ఆ గరిడీశాలలో రాజు ప్రముఖ మల్లులతో కూడియున్న సమయమున మరొక్క మల్లుడు ప్రవేశింప నాతనితో పోరుటకు ధర్మరాజు సూచనచే భీముని పిలువనంప నతడువచ్చి— పాత్ర ప్రవేశము. "ప్రాంగణంబు సొచ్చి — యుద్ధరంగంబు మన్ను ఫాలభాగమున ధరించి"— ప్రాంగణము - మల్లయుద్ధముచేయు ప్రదేశము. మన్నుఫాల భాగమున ధరించి - మల్లులు సాధనచేయు స్థలమదియే కనుక దెబ్బలు తగుల కుండుటకు ఇసుక పఱచి యుందురు. ఈనాటి గరిడీ శాలలందును చూ

1. నాట్యశాస్త్రము: డా. పోణంగి అప్పారావు గారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నగును. మట్టిని శరీరముపై జల్లుకొని-ఇవన్నియు మల్లయుద్ధపు మర్యాదలు. భూదేవికి నమస్కారాది పూజాదికము. ఇసుకయు దట్టముగ ఒరుపబడినది. గరిడీశాల నిర్మాణము సూచింప బడుచున్నది.

మల్లునితో భీముని యుద్ధమును ప్రకరిగా పరిగణింప వచ్చును. పతాకా నాయకుడైన భీముని యుత్కర్షకు తోడ్పడుచున్నది. మన్నుపాల ప్రదేశంబున ధరించుట. శరీరముపై జల్లుకొనుట- ఆంగికాభినయము. మల్లుని ప్రవేశము ఆహార్యము. "మత్స్యపతి మెచ్చి తనకిచ్చిన ధనంబు లచ్చటి జనంబులకిచ్చి నిజ నివాసంబునకుం జనియె."- నాయకుని ఉదార గుణము. పాత్రి నిష్క్రమణలు సూచితము.

ద్వితీయ రంగము:

రూపాభిమాని, సింహబలుండు దన యప్ప సుధేష్ణకు మ్రొక్కం జను- ప్రతినాయకుని రంగప్రవేశము. సుధేష్ణకు మ్రొక్క- అనుటచే ప్రదేశము అంతఃపురము. రూపాభిమాని- సౌందర్యలోలుడు. సౌందర్య వతులగు స్త్రీల యెడ ఆసక్తిగలవాడు- ద్రుపదరాజు నందనం గాంచి మోహితుడయ్యెను. "కాంచన పీఠము వెట్టగం బంచి"- సుధేష్ణయు నాసీనురాలని యూహించ వలెను. తమ్మునకు కాంచన పీఠము వేయించినది. ఆసీను జేసినది. వారికి కొంతదూరములో ద్రౌపది. కీచకుడు సుధేష్ణ యొద్దనుండి ద్రౌపది చెంతకు, అక్కడినుండి తిరిగి సుధేష్ణ వద్దకు తిరుగుట - అంతఃపుర వైశాల్యము సూచింప బడుచున్నది. తరువాత ముదిత హృదయుండై నిజసదనంబునకుం జని - అంతఃపురమునకు నిష్క్రమించును. పాత్రి నిష్క్రమణము సూచితము

కాంచన చషకంబు పుచ్చుకొని చారువిలోచన యార్తమూర్తియై చను చుండి- ద్రౌపది అంతఃపుర నిష్క్రమణ. ఎట్టకేని సింహబలు మందిరం బల్లం జేరనరిగి - కీచక గృహప్రవేశము. తన్మందిరము ద్రుపద పుత్రిక వెడలెన్ - కీచకునింటి నుండి నిష్క్రమణ. అటనుండి వెలువడి కొలువుకూటము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైపు బరువెత్తెను. "పేర్చిన కోపాటోపంబున వృకోదరుండు కీచకుని గీటడగింపం జూచి మత్స్యపతి దన యలుకలోని వాని గా దలంచుచు అచ్చేరువు నున్న వృక్షంబు వీక్షించి"— బయలి కొలువు గనుక వృక్షంబు లుండుట కవకాశ మున్నది. లేక లోపలి కూటంబు — మందిరాంగణమున వృక్షము లుండుట సాధ్యమే యగును. ఇది యొక విధముగ గ్రామము లోని రచ్చబంఢ వంటిది. తగవు పరిష్కారము లందు జరుగుచుండును. న్యాయాన్యాయములు విచారింప బడును. ఉన్నత వృక్షము లుండును. వాటి నీడన అరుగులు. ఆ యరుగు రచ్చబండ. గ్రామాధికారులు మాత్రమందు కూర్చొనెదరు. తదితర జనులు వృక్షముల క్రింద నీడలో కూర్చొనెదరు. కొన్ని విషయములలో వీరును గల్పించుకొందురు. అట్టిదే యీ బయలి కొలువు. కీచకుని దౌర్జన్యము నుండి రక్షించుమని యందరిగినది. సార్థకమైన రంగాలంకరణము.

కొలువుకూటము నుండి మరల సుధేష్ణ యంతః పురమునకు. అంతః పురము ద్రౌపది నిజశయన స్థానము- తల్పము. గృహాంతర్భాగము సూచితము. ఇక్కడ రంగముల మార్పున వేగమున్నది. ఇట్టిది ప్రేక్షకుల రక్తికి హేతువు.

తృతీయరంగము:

రాత్రి సమయం బగుటయు- సమయ సూచన. "మహానస గృహంబున సుప్తుండైన వృకోదరు కడకుం జని— మహానస శాలియందు పడక మొదలగు వాని యమరిక. పాణి స్పర్శనంబున మేలుకొని - యిది యెవ్వరనపుడు - అనుటచే చీకటి యని స్పష్టము. వంటశాల గనుక పాకపరికరములు కాననగును, అచ్చెలువ దన నివసించు నెలవునకు బోయి - తిరిగి శయన గృహము. తరువాత ప్రభాతము. రంగాలంకరణము చకచక మారుచున్నది.

ప్రాతఃకాల నేపథ్యము. సూర్యుడు విచ్చుచున్న పద్మములు. మేలు కొనిన దంపతులు. పుష్పముల విదల్చి పక్క బఱచిన సెజ్జలు. నక్షత్రములేని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంబరము- సూర్యోదయము - ప్రభాతకాల వర్ణనము. ఉపమేయోపమాన వర్ణనలచే కాలసూచన చేయుట - ముద్రారాక్షసాదు లందును జెప్పబడినది. ఇది నాటి ప్రాతఃకాల ప్రాధాన్యమును చాటుచున్నది. కీచకుడు సూర్యోదయము కొఱ కెదురు చూచుచున్నాడు. సుధేష్ణ మందిరమున కేగి యే విధముననైన లోబఱచుకోవలయునని. ద్రౌపది తత్కాలము కొఱకే నిరీక్షించుచున్నది. భీముని సూచన మేరకు కీచకుని, నర్తనశాలకు ఒంటిగ నుదేర నియమించుటకు. సూర్యోదయ వర్ణన ముదాత్తము. ప్రకృతి వర్ణన మిట కథలో నంతర్భాగము. సూర్యుడు తటస్థముగా గాక పాత్రలలో నొకరుగా చేర్చబడుచున్నాడు. ధర్మరక్షణార్థమై నిలచినవాడు. ద్రౌపది రాక్షసునిచే కీచకుని నుండి కాపాడ బడుట-ఇత్యాదులు స్పష్టములే.

చతుర్థ రంగము :

"సింహబలుండు అతిత్వరితంబు సుధేష్ణ మందిరమున కరుగుచు"- కీచకుని గృహంబునుండి సుధేష్ణ మందిరమునకు. ద్రౌపది సమ్మతిగొని కీచకుడు ఆత్మగేహమునకుఁ బోయె- కీచకుని గృహము. ద్రౌపది మహానసశాలలోనికిఁ జని- వంటశాల. ద్వితీయ తృతీయ రంగాలంకరణములే పునః ప్రదర్శితము లగుచున్నవి.

కీచకుని మందిరమున ఏకాంత స్థలము, తదుపరి ఉద్యానవన విహారము. కమల వనము, ఆమ్రవనము, పూపొదరిండ్లు, లతా గుల్మ తరువులు, పుష్పము నందలి మధువును గ్రోలుచున్న తుమ్మెద, సరస్సున హంసతో క్రీడించుచున్న మరాళ విభుడు, పండు రసము నొకవాని కొకటి చంచువుల నందించు కొను శుక మిథునములు, తరుల జొంపమునకు మెయిమెయి దాకంగ జను దంపతులు- ఉద్యాన వనము- సూర్యాస్తమయము- చీకటి కార్యానుకూలమైన రంగప్రదర్శనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచమ రంగము :

తమము పర్వె నుర్విం దోట్రోన్- అప్పుడా కృశోదరి వృకోదరు కడకుం జని- అంతఃపురము నుండి మహానస శాలకు - రంగాలంకరణము చీకటి మయము.

"ధ్వాంతాకారిత కుడ్య కుట్టిమ ఘన స్తంభావలీ రూపముం

... ...

... ... యాలోమని

శ్చింతుండై సతికేలు వట్టికొని జొచ్చెన్ భీముడత్యుగ్రితన్"-

భయానక విభావము. భీముడు ద్రౌపది సహితుడై నర్తనశాలలో ప్రవేశించెను. పవన పుత్రి స్వీకృతంబైన యారంగాగారము సేరవచ్చి- కీచకుని నర్తనశాల పరివేశము. నర్తనశాల మధ్యప్రదేశమున విరాటనందన లీలా పర్యంకము. అందు ద్రౌపది రూపమున నున్న భీముడు. కొంత దూరమున నొక ప్రక్కగ ద్రౌపది. కీచకుడు సెజ్జ జేరవచ్చుట. పై పద్యము నర్తనాగార బాహ్య నిర్మాణమును సూచించు చున్నది. తరువాతిది అంత ర్భాగ వర్ణనము. రంగాలంకరణమే కథను నడపుచున్నది. రసోచిత లంకరణము. నాట్యరంగము నేపథ్యముతో కలిపి వ్రాయబడినది. కీచకుని మరణానంతరము భీముడు గూఢ యత్నమున అగ్నిని తెచ్చి వెలిగించుట- తరువాత తదయం జనదని ద్రౌపది జెప్పి చయ్యన నేగెన్ - భీముని నిష్క్ర మణము. ప్రవేశ నిష్క్రమణలు చెప్పబడినవి. తరువాత కోల దివియలతో కావలి వారి ప్రవేశము.

షష్ఠమ రంగము :

విరాటుని కెఱింగించి ద్రౌపదిని కీచకుని శవముతో దహించువారై అతని పాలికిఁ బోయి- నర్తనాగారము నుండి విరాటుని శయన గృహమునకు కరదీప నికాయము ప్రజ్వరిల్లగ పితృవనము దెసకుఁ జన- స్మశానమార్గము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరదీపములతో కీచకుని కళేబరము గొనిపోవుచున్నారు గనుక – చీకటి సూచితము. భీముడు లంఘించిపోయి పరేతభూమి వద్ద ఉన్నతావనీజంబు వెతికి– స్మశాన భూమి– అందలి వృక్ష జాలములు – వేఱొక మార్గమున మహానస గృహమున కరుదెంచి – మార్గాంతరము చూపబడినది. సుధేష్ణ అంతఃపురము.– విరాటుని ప్రవేశము. రాజవీధి నరుగుదెంచుచున్న ద్రౌపది. ప్రథమమున పురములో ప్రవేశించివచ్చిన రాజవీధియే పునర్నిర్మితము. వారు మొదట పురప్రవేశము చేసినది ఉత్తర దిక్కునుండియే గదా! ఉత్తర దిశన స్మశానముండును. మొదట మహానస శాల వాకిట– భీముని ప్రశంసించును. లతాంగి యరిగె మండపోపాంతమునకు– నర్తనశాల. పంచమ రంగపు నర్తనశాల చీకటిమయము. సమయము రాత్రి గనుక. ఇప్పుడు పగటిదృశ్యము. కన్యకాజన పరివృతయై యరిగి అంతఃపురము సొచ్చె– మరల అంతఃపురము. తృతీయాశ్వాసమున ఉపకీచక వృత్తాంతము, ద్వితీయాంకమునకు గైకొన బడినది.

ప్రథమాంకములో వేయబడిన బీజము మొలకెత్తి స్ఫుటము గావలయునన్న దానిపై నున్న మట్టిపెల్లలను తొలగించుటకు కొంత ప్రయాస పడవలయును. అనగా కొంతకష్టము, ప్రయత్నము అవసరము. కీచకుడు ద్రౌపదినిగాంచి మోహించుట. ఆమె వ్యతిరేకించుటచే పరాభవించుట–పాండవుల యజ్ఞాతమునకు ప్రతి ఘటనము, కీచకవధ ప్రతిఘటనమును తొలగించుటకు చేసిన ప్రయత్నము. తరువాతి యంకము వరకు వ్యాపించుట బిందు లక్షణము. కీచక వధ వృత్తమే దక్షిణోత్తర గోగ్రహణములకు మార్గమయినది.

కీచకోపకీచక వధానంతరము ద్రౌపది అంతఃపురము జేరగా సుధేష్ణ విరాటుని మాటగా నామె నెక్కడికైనను తమపురము వదలి వెళ్లుమనగా నిక పదుమూడు దినములు మాత్రమే గడపెదనని, తరువాత తనపతులు వారికి మేలుచేకూర్తురని చెప్పుట దక్షిణోత్తర గోగ్రహణములం దాకుచున్నది.

కీచక వధా ఘట్టమును పతాకగా గణింప వచ్చును. భీముడు నాయకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ఞాతవాసమునకు సంభవించిన ప్రతిఘటనము తొలగించిన వాడు. నాయకునకు సహాయభూతుడు. పంచసంధులలో దీని వివరణము చూడవచ్చును.

* * *

తృతీయాశ్వాసము – తృతీయాంకము

ప్రథమరంగము:

హస్తిపురంబు చొత్తెంచి నరపతి మందిర ద్వార భూమిసేర నరిగి యా వేగుల వారు సముచితంబుగాఁ బ్రవేశించి - మహార్హ కాంచనోన్నత ఆస మునఁ గొలువున్న వానిఁ గని- హస్తిపురము- రాజమందిర ద్వారము- కొలువుకూటము - రాజసభ - మంత్రాంగ సభ - విరాటరాజ కొలువు వంటి గాదు. సముచితంబుగాఁ బ్రవేశించి - సభలోనికి ప్రవేశించుట కనుమ పొందిరి. యథేచ్ఛగా వెళ్లుటకు వీలులేదు. మంత్రాంగ సభ గావున అభ్యంత సభ. వారుచేయుచున్న సమాలోచనము పాండవుల యజ్ఞాతము భంగ ప విధము. కనుక పౌర జనాదు లుండుటకు వీలులేదు. మహార్హమైన బంగా సింహాసనము - అం దాసీనుడైన దుర్యోధన చక్రవర్తి. ద్రోణ గాంగేయ కర్ణ కృప సుశర్మ దుశ్శాసనులు సర్వసైన్య పతులు ఆర్యజనములు గొలువ - వీరందరు ఆంతరంగిక జనము. వీరందరు గొలువ- వారికి దగు ఆసనాద యేర్పాటు. వైభవోపేతమైన సన్నివేశ చిత్రణము. సార్వభౌముని కొలు కూటము తీరు ఇది. రంగాలంకరణమే దుర్యోధనుని యాధిపత్యము నిరూ పించు చున్నది. వారలం బోవ బనిచి- రాజోచితాజ్ఞ. వేగుల నిష్క్రమణము ఈ క్రమవిన్యాసము- విరాటుని కొలువుకూటమునకు విరుద్ధము. రెండింటి పోల్చినచో నితని సార్వభౌమత్వము- అతని అల్పత్వము స్పష్టమగును.[1]

ద్వితీయరంగము:

గోపాలకులు మత్స్యనాథు సనకు నేగి- విరాటరాజు కొలువుకూటము దక్షిణపు దిశనుండి కొలువు కూటమునకు మార్గము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాటుండు బలంబుల గూర్చుకొని తలంపునం బుర బహిరంగణంబున కొండొక నేపునిలచె — పురము వెలుపల నున్న బయలు ప్రదేశము. గోపాలకులు వచ్చిన దారినే గోవులు విడిసి యున్న ప్రదేశమునకు వెళ్లి - విరాట రాజ సైన్యము, త్రిగర్త సైన్యము తలపడును. యుద్ధభూమి చిత్రణము.

"పొలిగలను గలయం గొనుచు వెడలి చంద్రికా సుందరంబగు నొక్క సైకత స్థలంబున"—చంద్రికా సుందర మనుటచే వెన్నెల విరియ బూచినదని- సమయ సూచనము.

సైకత స్థలంబు — ప్రాంత సూచనము.

ఇదంతయు సొగసైన రంగచిత్రణమే.

బీజము ఫలోన్ముఖ మగుచున్న తరుణమున విఘాతము. చారులు కీచకుని వృత్తాంతము నెఱింగించగా జంపినవాడు భీముడై యుండునని యూహించి విభేదనము నకై దక్షిణోత్తర గోగ్రహణములకై కౌరవులు నిశ్చయించు కొనుట ప్రాప్త్యాశ. ఫలము లభించునో లేదో నను సంశయము. ప్రాప్తి అప్రాప్తి సంశయము. పాండవులు కూడ యుద్ధమున పాల్గొనుటచే బయలుపడుదురేమో నని సంశయము. పతాక ద్వితీయాంకముననే నిర్వహింప బడినది. పతాక ప్రధాన వృత్తముతోపాటు ఫలాగమము వర కనుసరించి యుండ వలయునని నియమము. ఫలము సిద్ధించుటకు మార్గ మేర్పరచినది పతాక వృత్తాంతమే.

* * *

చతుర్థాశ్వాసము — చతుర్థాంకము

ప్రథమ రంగము :

గవాధ్యక్షుండు పురంబున కరుగుదెంచి రాజమందిర ద్వారంబునం జొచ్చి రథావతరణము నేసి యంతఃపురమున నున్న భూమింజయుం గాంచి-పురము, రాజమందిర ద్వారము, తరువాత అంతఃపురము. ద్రౌపది రెండుమార్లు వచ్చిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మార్గమే. గవాధ్యక్షుండుత్తర దిశనుండి వచ్చుటచే నా మార్గము పునర్నిర్మిత మగుచున్నది. తత్ప్రదేశంబున నునికిం జేసి విని ద్రౌపది చనిజెప్పె నింద్ర తనయు తోడన్ — అది అంతఃపురము గనుక ద్రౌపది యట నుండుట సంభ వించినది. కార్యమునకు దైవానుకూలము కూడ నున్నది. అర్జునుడున్న స్థలము నర్తనశాల. అంతఃపురము నుండి నర్తనశాలకు వెళ్లినది. పి పించు నట్టి తెలుంగు గావింపుమన సైరంధ్రి యుత్తర యున్నయెడకు బోయి. అంతఃపురముననే ఉత్తరుడున్నస్థలము గాక ఉత్తర వేరొక చోట నున్నదన్న మాట. ఎఱింగింత ముత్తరునకు అని యమ్ముదితయుఁదానును జని—అక్క నుండి మఱల నుత్తరుని యొద్దకు వచ్చె. సోదరు ననుమతిచే ఉత్తరయు నర్తనశాలకు జని నతనిని దోడ్కొని వచ్చుటయు—అంతఃపురము, నర్తనశా ఉత్తర నివాసస్థలము, అంతఃపురము. ఉత్తరుడు కౌరవుల నెదుర్కొనుట కావలసిన సంసిద్ధత ఈ మూటి మధ్యనే జరిగినది. ఉత్తరుడు బృహన్న సారథ్యముతో బయలుదేరుట— తిరిగి రాజవీధి. కురుసేన గానిపించినవిధ "అభినవ జలధర శ్యామంబులగు చోట్ల" — చక్కని నేపథ్యాలంకరణమి చిత్ర చిత్రితమైన రంగస్థలము నందలి తెరను బోలినది. తరువాతి కథయం హాస్యమున కుద్దీపనము, రసోచితము. నాటక ప్రారంభమునకు పూర్వ వ్రేలాడుచున్న తెరయందలి చిత్రముల జూచి వినోదించుచున్న ప్రేక్షకున తెరలేవగనే భయంకరమైన దృశ్యము కానుపించిన నతని స్థితి యెట్లుండు ఉత్తరునకు కౌరవసేన దర్శన మట్టిది. ఇది భయానక విభావము.

ద్వితీయరంగము :

ప్రేత భూప్రాంతము, కొంత దూరమున కౌరవసేన, శమీవృక్షము ఆయుధముల తీయుట. రంగాలంకరణము పునరావృత్తమగుచున్నది. మొ ఆయుధముల నిక్షిప్తము చేసిన దిక్కడే కనుక. తీర్చియున్న సైన్యము యుద్ధభూమి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయరంగము:

స్మశాన భూప్రాంతమున యుద్ధభూమి- యుద్ధము. పూర్వాంకమందలి అంత దృశ్యము తర్వాతి యంకమునకు ప్రారంభ మగుటను అంకావతార మందురు. ఇది అంకావతారము. సమ్మోహనాస్త్రమున సైనికులు నేల కొఱంగుట-తలచీరలు కోయుట, సైన్యము మేల్కొనుట - కౌరవ సైన్యము హస్తినాపురము వెడలుట- నిష్క్రమణము.

గవాధ్యక్షుడు వచ్చి యుత్తరునకు కౌరవసేన యావులబట్టి గోపాలురు వారితో పోరిన విధముఁ జెప్పుట ప్రవేశకము. అంకప్రారంభముననే ప్రవేశక నిర్మాణము.

ఉత్తరుడు కౌరవసేన నెదుర్కొనుటకు బయలుదేరి సేన గాంచి భయపడి వెనుదిరిగి పరుగెత్తు హాస్యోచిత వృత్తాంత మంతయు అర్థప్రకృతి యైన ప్రకరి. అర్జునుని నాయకుని చేసినది ఉత్తరుని భీరుత్వము. తరువాతి యుద్ధమునకు నాయకునకు సహాయకుడుగా నుండి కౌరవులను జయించుటకు

"అజ్ఞాతవాస వత్సరం బతీతం బగుట" నిరూపించి నపుడే కార్యసిద్ధి నిశ్చయము చేయబడినది. ఈ యవస్థ నియతాప్తి. "పదునూడు హాయనములు దప్పక నిన్నటి తోడనె నిండె"- అను భీష్ముని వాక్యంబులతో కౌరవులును సమయ పాలన కాలం బతీతమైనదని తెలిసికొనుట జరిగినది. కనుక కార్యము దృఢమైనది. పంచమాశ్వాసము నందలి కొంత విషయము చతుర్థాంకమునకు గైకొనబడినది.

* * *

పంచమాశ్వాసము – పంచమాంకము.

ప్రథమరంగము:

"మత్స్య మహీవల్లభుం డాహవ జయదర్పిత వాహినీ పరివృతుండై నగరంబు సొత్తెంచి మందిరాభ్యంతరమున కానందలీల పాండవులు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దక్కటి బంధు జనులు దానుఁ జని"— మందిరాభ్యంతరము లోపలి కొలువు. కంకునితో పాచికలాడి, వాటితో నతనిని గొట్టుటయు. విజయముతో తిరిగి వచ్చిన యుత్తరుని గాంచి, అతడు చెప్పగా యుద్ధసమాచారములు విన్నదియు నిక్కడే. తరువాత సుధేష్ణ యంతఃపురమున కుత్తరునితో విరాటుడు వెడలుటయు. అర్జునుడు నర్తనశాలకుఁ బోయి ఉత్తరకు కురువీరుల శిరోంబరము లిచ్చుటయు – తిరిగి నర్తనశాల దృశ్యము. నర్తనశాల చివరి ప్రదర్శన మిదియే. ధర్మతనయుని నివాస మందిరము నందేకాంత స్థలమున తారేపురుసు ద్రౌపదియు సమాగం బగుట– ధర్మతనయుని నివాస మందిరము. ధర్మరాజు కొలకు ప్రత్యేక మందిర మేర్పాటు చేసినటు లున్నది.

ద్వితీయ రంగము :

"పాండు సూనులు కూడుకొని నగరి కరిగి ప్రీతితో ధర్మ సుతుడు సింహాసనమున, భీమాదు లాత్మ రుచిరాసనముల సభాస్థలిం గయి కొని—" "పంచాగ్నుల బోలి కూర్చున్నంతన్—"

ముఖ్య మంత్రాంగముతో తీరు కొలువు కూటము. అభ్యంతర మందిరము. నగరి– కొలువుకూటముండు రాజభవనము— ఆ పరిసర ప్రాంతము సూచితము. పాండవులుగా వారు బయలు పడుటయు, ఉత్తరాభిమన్యుల వివాహ నిర్ణయము నిక్కడే.

తృతీయ రంగము :

విరాట నగరాలంకరణము. నిజ మందిరాలంకరణము. ధర్మరాజు బంధు ముఖ్య పరివార సహితంబుగ నభిమన్యుని విరాట మందిరమునకు దోడ్కొని వచ్చుటయు, తరువాతి తతంగమంతయు ఆ మందిరముననే. వివాహవేదిక, వధూవరుల మధ్య తెర, సాంవత్సరిక దత్తకాల కళా విశేషంబుల మంగళ తూర్యంబులు చెలంగ తెర యెత్తించి, దోయిలులు నినుపొంద జేయు నక్షత ప్రకరంబు లన్యోన్య మస్తకంబుల పోసికొనుట – పాణిగ్రహణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకాసీను లగుటయు - రంగాలంకరణము చేతనే కార్యములు సూచింప బడినవి. సంభాషణా వృత్త మిందేమియులేదు. అంతయు మూకాభినయము వంటిది. మూకీ చలన చిత్రమును బోలినది.

కథావృత్తము పలుతావులందు జరిగినది గాక పరిమిత ప్రదేశమున నొదిగినది. ప్రదర్శనమునకు యోగ్యము దేశము. అజ్ఞాతవాసము నందలి వృత్తము విరాటనగరమున జరిగినది మాత్రము. దుర్యోధనుడు కొలువు తీరియున్న స్థలము - హస్తిపురము. తరువాత వారును విరాటనగరమునకే వచ్చిరి. దక్షిణోత్తర గోగ్రహణములు విరాటనగరపు బయలు భూములందే జరిగినది. ప్రాంతమును సూచించు సన్నివేశమునకు దగిన యేర్పాట్లు రంగ స్థలమున అమర్చుటయే రంగాలంకరణము.

ప్రథమాంకమున దలపెట్టిన కార్యము పంచమాంకమున సఫలీకృత మయినది. అజ్ఞాతవాస పరిసమాప్తి కార్యము.

"నిండె సమయాబ్దములు నిం
కొడన లేదిపుడు చని సుయోధనుతో భీ
ష్ముండును గురుండును వినగా
నిండె నను, నిండెనిండె నిక్కంబునకున్" - (5-370).

అని కార్యము ప్రకటింప బడినది. "వలదనుమానము సమయకాల మటమును కడచెన్" - అని భీష్మునితో వాక్కులతో మరొక్కమారు నొక్కి చెప్పబడినది. ఫలాగమము, ఉత్తరాభిమన్యుల వివాహము. పంచమాంకమున విశదమైనది.

అవసరానుకూలముగ నంక విభాగ మొనర్చినను ఏ యంకమున కా యంకము విడివిడిగా నుండకూడదు. ఒక అంకము తరువాత మరియొక అంకమువలె గాక ఒకదాని నుండి మరొకటి మొలచి వచ్చినట్లు గొలుసు నిర్మాణమును పోలియుండ వలెను. వృక్షమునందు వ్రేళ్లు, కాండము, శాఖోప శాఖలు భిన్నముగా జెప్పబడినను వాని యునికి ఒకదానినుండి మరొకటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టుకొని వచ్చినట్లుగనే యుండును. బీజముతో ప్రారంభమయి బీజము నివ్వగల ఫలముతో నంతమగునట్లు నాటకమున ప్రథమాంకము బీజముతో ప్రారంభమయి విస్తరించి ఫలాగమము చివరి యంకముతో ముగియవలెను. వృక్షమునం దే భాగమును తొలగించినను సంపూర్ణ వృక్షమునకు లోపము కలుగునట్లు నాటకమున నే యంకము తొలగించినను నాటక మసంపూర్ణము కావలెను. నాటకకర్త ముఖ్యముగా అంకాంకముల సమైక్యతను గమనించి నిర్మించిన వస్త్వైక్యమునకు లోపముండదు.

ప్రస్తుత పర్వమున శ్రవ్యకావ్యానుకూలముగ నాశ్వాస విభాగమొనర్చినను నవి ప్రదర్శనానుకూలములగు నంక విభాగమున కొరుగుచున్నవి. ప్రథమాంక ద్వితీయాంక మధ్య కాలవిలంబనము జరిగినది. తరువాతి కథ యందు వేగమున్నది. స్వల్ప వ్యవధిలో జరిగిన సంఘటన లెక్కువ. పదునొకండున్నర మాసములే విఘాతము లేక నడచిన కథకు కీచకుడు ద్రౌపదిని కామించుటతో నలజడి ప్రారంభమైనది. ఉత్తర గోగ్రహణము వఱకు స్థిమితములేదు. కథాగమనమునందు వేగముండుటయు నాటకీయ ధర్మమే. త్వరిత గమనము అంకములందు గూర్చుకొన్న సంఘటనలపై నాధారపడి యుండును.

వ్యాసభారతమున విరాటపర్వము ఐదుపర్వములుగ జెప్పబడినది.

పాండవప్రవేశపర్వము: పాండవుల అజ్ఞాతవాసము నెచ్చటి గడుప వలయునను నాలోచనముతో ప్రారంభమయి విరాటరాజు కొలువున ఎట్లు వారు వెల్లడించిన పనులలో నియుక్తులగుటతో ముగియుచున్నది. ఈ విషయ మంతయు పన్రెండు ఆధ్యాయములలో నొదిగినది.

సమయ పాలన పర్వము: భీమసేనుడు మల్లయోధుడైన జీమూతునితో చేసిన యుద్ధము. పాండవులందు మెలగిన తీరు యిందలి విషయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకవధ పర్వము: కీచకుడు ద్రౌపదిని జూచుటతో ప్రారంభమయి కీచకోపకీచక వధానంతరము స్మశానము నుండి తిరిగివచ్చిన ద్రౌపది బృహన్నలతోడను. సుధేష్ణతోడను సంభాషించుటతో నంతమగుచున్నది. ఏది ఆధ్యాయములుగా విభజింప బడినది.

గోగ్రహణ పర్వము: వేగులవారు సభతీర్చియున్న దుర్యోధనుని దర్శించుటతో ప్రారంభమయి, ఉత్తర గోగ్రహణ విజయము పొందిన విషయమును విరాటోత్తరులు సంభావించు కొనుటతో ముగియుచున్నది. నలువది యైన ఆధ్యాయముల విషయము.

వైవాహిక పర్వము: అర్జునుడు విరాటునకు తమ్మెఱింగించు కొనుటతో ప్రారంభమయి ఉత్తరాభిమన్యుల వివాహముతో ముగియుచున్నది. పర్వములకు ప్రత్యేక నామములుండుటచే భిన్నభిన్న కథలేమో యనునట్లున్నది.

పై విభజనమున ప్రథమ తృతీయ విభాగము లుచితము గానున్నవి. నాల్గవ పర్వమతి దీర్ఘము. రెండవ పర్వమతి స్వల్పము. వ్యాసుల వారిది కథాకథన ధోరణి గనుక పర్వవిభాగమున శ్రద్ధ వహించినట్లు లేదు. తిక్కనగారి రచన నాటకీయము గావున ఆశ్వాస విభాగమును తదనుగుణముగనే తీర్చెను. అనగా అంక విభాగమునకు సరిపోలునట్లు ఆశ్వాసముల నేర్పరచుటలో అంకమతి దీర్ఘముగా నుండరాదను నియమమునకు కట్టుబడుచున్నది. నాటకాంక లక్షణము లన్నియు ఆశ్వాసము లందొదుగుచున్నవనుట చేత తిక్కనగారి విరాటపర్వేతివృత్త నిర్మాణము నాటకీయము.

4. విరాటపర్వ కథానిర్మాణము- కుంతకుని ప్రకరణ వక్రత

కుంతకుని యుద్దేశమున ప్రకరణ వక్రత యనగా ప్రబంధ వక్రత. ప్రబంధము కావ్య. నాటకార్థము లందును వాడుకలో నున్నది. సహృదయైక వేద్యమగు రసోత్పత్తికి ప్రకరణ వక్రతా నిర్మాణ మెట్లు తోడ్పడునో తదాధారముగా విరాటపర్వ కథా నిర్మాణమును పరిశీలించుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తుతాంశము. తిక్కనగారి దృష్టియందును కావ్యమునుపరిబంధ మే[1]

యత్రనిర్యన్త్ర బోత్సాహ పరిస్పన్దోప శోభినీ
వ్యావృత్తి ర్వ్యవ హర్తృణాం స్వాశయోల్లేఖ శాలినీ-
అప్యామూలా దనాశంక్య సత్థానే మనోరథే
కాప్యు న్మీలతి నిస్సీమాసా పరిబంధస్య వక్రితా –

ప్రబంధమునందు నూతనమును, అద్భుతమైనదియు, ఆస్వాద విశేష సుందరమును, ప్రత్యక్షముగా గాక కథాచిత్రణ వలన వ్యక్తము చేయుట పరిబంధ వక్రత.[2]

విరాటపర్వమున ప్రథమాశ్వాసమునందు పాండవులు అజ్ఞాతము నెఱపుటకై విరాటరాజు కొలువున కరుదెంచిన సమయమున ధర్మజ విరాటుల సంభాషణము నూతనమును, అద్భుతమును నై యున్నది. "మత్స్యరాజ పదవీపరిపాలన సేయగామదిం దలంచుట యెంతయుం బ్రియంబు, తమ్ములుఁ బుత్త్రిలు బంధులుం బ్రధానులును బలంబు నేను సుమనోవిభు తుల్యుడవైన నిన్ను మిక్కిలి యగు భక్తిఁ గొల్చికృతకృత్యతఁ బొందుదు" (1-203) అని మత్స్యమహీపాలుడు ప్రార్థింపగా, పాండవాగ్రజుడు నవ్వుచు-

"ఏను హవిష్యము కుడుతును
భూనాయక నాకుశయ్య భూమియు యిమ్మై

1. "ఈ ప్రబంధమందలి కథి నాథునిగా నీపురుషుని జేర్కొనువాడవా" (1-8)

2. రఘు వంశము పంచసర్గలోని కౌత్స వృత్తాంతము. గురువున కీయవలసియున్న దక్షిణకు మించి బంగారమును ప్రతిగ్రహింపని కౌత్సుని యొక్కయు, పార్థించిన వానికి నూరురెట్లు లేదా వేయిరెట్లిచ్చుచున్న రఘువు యొక్కయు. నిరవధి యగు నిస్పృహత్వ మనెడి ఔదార్యము యొక్క సంపద, సాకేతమున నివసించు జనము నాశ్రయించి ఒకానొక అపూర్వమగు మహోత్సవ ముద్రను విస్తరింపఁ జేసినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బూని వ్రతంబులు సలిపెడు
వానికి నిన్నియును నిట్లు వలయునె చెపుమా-" (1-205)

ధర్మరాజును గాంచినంతనే సార్వభౌమ పదవికి తగినవాడని పించినది. అందుకే తన రాజ్యము నేలుమని కోరుట. ఇది అద్భుతము. ఆశ్రయమునకై వచ్చినవారి నధిపతులు గమ్మని కోరుట వింతయే గదా! అందుకే ధర్మరాజును దరహాసిత వదను డయ్యెను. రాజ్యపదవి కొఱకే మాయ జూదమాడి సర్వ మపహరించి యొకరు అడవుల పాలుసేయ. మరొకరు రాజ్యాధిపత్యము కట్టబెట్టుమన్న విస్మయము. ధర్మరాజు సమాధానము నూతనమే. ఆయన యడిగిన తీరు, యీయన చెప్పిన తీరు సుందరము. నూతన పద్ధతిలో అద్భుతము పోషింప బడినది. పంచపాండవుల ప్రవేశమంతయు సుందరము, నద్భుతమే.

2. ఇతివృత్త ప్రయుక్తేఽపి కథా వైచిత్ర్య వర్త్మని
ఉత్పాద్యలవ లావణ్యా దన్యా భవతి వక్రతా... 3
తథా యథా ప్రబంధస్య సకలస్యాపి జీవితమ్
భాతిప్రకరణం కాష్ఠాధిరూఢ రసనిర్భరమ్... 4

ప్రసిద్ధమగు నితివృత్తము నందు ప్రయుక్తమగు కథా వైచిత్ర్య మార్గమునందు గూడ ఉత్పాద్య కథాలేశము యొక్క లావణ్యముచే నొకానొక వక్రత కలుగును. దానిచే ఆప్రకరణము పరాకాష్ఠ నధిరోహించిన రసముతో నిండినదై ప్రబంధమున కంతకును జీవితము వలెనగును.[1]

3. ప్రబన్ధస్యైక దేశానాం ఫలబన్ధానుబన్ధవాన్
ఉపకార్యోప కర్తృత్వ పరిస్పన్దః పరిస్ఫురన్... 5
అసామాన్య సముల్లేఖ ప్రతిభా ప్రతిభాసినః
నూతే నూతన వక్రత్వ రహస్యం కస్య చిత్కవేః 6

1. ఉదా:- అభిజ్ఞాన శాకుంతలమున కాళిదాస కల్పితమగు దుర్వాస శాప వృత్తాంతమును గూర్చి చర్చించి దానివలన రాజు మనస్సున కలిగిన మార్పును చూపెడి అవకాశము కలిగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రధాన కార్యము యొక్క ఫలబంధముతో సంబంధము కలిగి స్ఫురించు చున్నదియు, ప్రబంధైక దేశములకు (ప్రకరణములకు) సంబంధించినదియు నగు ఉపకార్యోపకారక భావరూపమగు స్వభావము అసాధారణమగు వికాసము గల ప్రతిభతో ప్రకాశించు నే యొక్క కవి యందు మాత్రమే కానవచ్చును. నూతన వక్రిత యొక్క రహస్యము నావిర్భవింప జేయును.[1]

ప్రథమాశ్వాసమున ద్రౌపది సైరంధ్రిగా విరాటరాజ అంతఃపురమున నిలిచి మత్స్యరాజమహిషి మనసున మక్కువ నేలకొనంగ నిట్లు గొలువ నేర్తునని చెప్పగా ధర్మరాజు –

"మన వంశంబును వృత్తం
బును బెంపును గావజాలు పుణ్యసతివి దు
ర్జనులగు తులువల తలపులు
గనుగొని యేమఱక మెలగగావలయు జామీ–" (1-110)

అని ధర్మరాజు హెచ్చరిక.

ఈ పలుకుల యుపకారము మనకు ద్వితీయాశ్వాసములో కన్పించు చున్నది. తులువ తలుపులు గలవాడు కీచకుడు. కనుకనే పరదార యని

1. ఉదా:- ఉత్తర రామ చరితమున అధికగర్భ భారముచే అలసట చెందిన దేహముగల సీతాదేవి వినోదమునకై ప్రాచీన రాజ చరిత్రమును చిత్రించిన చిత్తరువులందు ఆసక్తినిచూపుచున్న శ్రీరాముడు సహజముగ విజయ స్వభావము గలిగి విజృంభించుచున్న జృంభకాస్త్రముల నుద్దేశించి సీతతో "ఇవితప్పక నీ సంతానము చేరగలవు" అని పలికెను. ఆ పలుకు పంచమాంకమున, మహావీరులు అనుసరించు మార్గమున నేర్పుగల చంద్రకేతువుతో క్షణకాలము పాటు యుద్ధక్రీడ చేయవలె ననెడి యభిలాషచే దానికి అంతరాయముగ కలకలాడంబరము చేయుచున్న సేనలను జయింపవలెనని సహజమగు ఉత్కంఠచే ప్రకాశించు లవుడు జృంభకాస్త్రములను ప్రయోగించుటచే నుపకారమును కలిగించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలిసినను మోహితుడయ్యెను. ద్రౌపది వ్యతిరేకించుటచే సభలో నందఱు ముందు పరాభవింపబడినది. పతాక స్థానకము వంటిది.

"నా నృషిః కురుతే కావ్యం.—"

అను లోకోక్తి సార్థకమైనది.

క్రాంతదర్శనము గలవారు ఋషులు, భావిని చూడగలవారు. కనుకనే ధర్మరాజు నోట నా మాటలు పలికించినాడు కవి ఋషి.

4. ప్రతి ప్రకరణం ప్రౌఢ ప్రతిభా భోగ యోజితః
ఏక ఏవాభిధేయాత్మా బధ్య మానః పునః పునః 7

అన్యూన నూతనోల్లేఖ రసాలంకరణోజ్జ్వలః
బధ్నాతి వక్రితోద్భేద భంగీ ముత్పాది తాద్భుతామ్ 8

ప్రౌఢమగు ప్రతిభా వైశాల్యముచే కూర్చబడినదియు, ప్రతి ప్రకరణము నందు మాటిమాటికి నిబంధింప బడినదియు, అన్యూనమును, నూతనమును అగు ఉల్లాసముగల రసముచేతను, అలంకారముచేతను ప్రకాశించునదియు నగు ఒకే వస్తుస్వరూపము ఆశ్చర్యజనకమగువక్రతా వికాస భంగి నేర్పరచును.

ద్రౌపది యాకృతిపలుమార్లావృత్తమైనను నెక్కడి కక్కడ సౌందర్యోపేతమై రసానుగుణముగ నున్నది. విరాటనగరమున నెవరేయే విధముల వర్తిల్లుదరని యడుగుచు ద్రౌపదిని గూర్చి పలికిన పలుకులు కరుణ రసాత్మకములు.

1) "ఇది గడు ముద్దరాలు, పనులేవియు జేయగ నేరదెంతయున్-"
ద్రౌపది సౌకుమార్య మిందు వర్ణితము. (1-103)

2) "పఱమొయిల్ గప్పినఁ బాటి నునుగాంతి
గదలిన యమృతాంశు కళయు బోలె..." (1-294)

ఉదా: తాపస వత్సరాజు భార్య కొఱకు విలపించుట పలుమార్లు వర్ణింపబడినను అది కరుణ రసపోషకముగా నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాట నగర వీధుల సైరంధ్రి వేషమున జనుదెంచుచున్న ద్రౌప
కవి వర్ణించినతీరు. కరుణమునకు విభావము.

3) "పద తలంబుల కెంపు పరిగిన తలము; కుం
కుమలిప్తమైన చందము వహింప..." (1-308)

సుధేష్ణాదేవి అంతఃపుర సౌధోపరి భాగంబెక్కిన ద్రౌపది అంగా
వర్ణనము. కవి చేసినదే. అద్భుతావహము.

4) "తన్వంగి మవ్వంపు దనులత నెసగెడు
సునుఁగాంతి వెల్లువ మునుగఁ బాల..." (2-37)

కవి గాంచిన ద్రౌపది యద్భుత సౌందర్య వర్ణనము. శృంగారమున
విభావము. కీచకుని కాముకుని జేసినది.

5) తెలి గన్నుగవ కాంతి పొలుపార నించుక
గనువిచ్చి చూచిన గాదె యబల! ..." (2-45)

ద్రౌపదిని తనతో నియ్యకొలుపుటకు కీచకుడు చేసిన ప్రయత్న
వర్ణనము. ఎత్తుగీతి యందు కీచకుడు పొందు యనుభావ సాత్త్వికాను
వములు తేటపఱుప బడినవి.

"ఈ యొదలీ చీర యిట్టి యేవపు జందము...
మదన వికృతిం
జేయు ననుట యెంతయును నిషిద్ధము గాదె" (2-4

ఓయన్నా! అని అన్నది.

సంబోధనము పరికించు వివేకము నెన్నడో గోలుపోయి యున్నా
కీచకుడు. ఆమె సౌందర్యము "యేవపు జందము" గాదనుచు ఆమె స
మునసే మరియొక మారు వర్ణించిన తీరు చూడుడు.

"నెత్తమ్మి రేకుల మెత్తదనము దెచ్చి
యచ్చున బెట్టి నట్లుంద మొంచి..." (2-51)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(6) "నీరసాకార సైరంధ్రి గోరదగునే-" యని సోదరు తలంపు వారింప దలచిన సుధేష్ణాదేవితో కీచకుడు మరొక్కమారు ద్రౌపదిని వర్ణించిన తీరు వాచి కానుభావములు. ద్రౌపది సౌందర్యము ఆలంబనము కాగా ద్రౌపది నిర్వికారతయు, పతుల తెఱఁగుజెప్పి భయపెట్ట దలచుట, సుధేష్ణాదేవి వారింప దలచుహితోపదేశము, ఉద్దీపనములై కీచకునిలో రతిభావమును రెచ్చగొట్టినవి. కీచకుడు కామావేశితుడైనను, అసభ్య వర్ణనకు పాల్పడక సంయమితుడై ద్రౌపదిని వర్ణించిన తీరు రమ్యము. పలుతాపుల వర్ణితమైనను కథా గమనమున కడ్డురాక విసుగు కలిగింపని రీతిని కథకు వేగమును. పాఠకునకు ఉత్సుకతను కలుగజేసినది.

"గండు మీలకు బుట్టి కామబాణములతో గలిసి యాడెడునట్టి కన్నుగవయు"

5. "కథావైచిత్ర్య పాత్రం తద్వక్రియాణం ప్రపద్యతే
యదంగం సర్గ బంధావేః సౌందర్యాయ నిబధ్యతే..." 9

స్వర్గ బంధాదికము (కావ్యాదికము) యొక్కయే యంగము(ప్రకరణము) సౌందర్యము కొఱకై కూర్చబడునో, అది కథా వైచిత్ర్యమునకు స్థానమగు వక్రత్వమును పొందును.

దక్షిణ గోగ్రహణమున సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనలు కథ కవరోధము గాక సమయ సూచకములై కథాపాత్రలతో తాదాత్మ్యము నొందు నవియై దోహదకారులై కథావైచిత్రికి తోడ్పడినవి.

6. ముఖాది సంధి సంధాయి సంవిధానక బంధురం
పూర్వోత్తరాది సాంగత్యాత్ (ఛం) అంగానాం నివేశనం...14.
సత్వమార్గ గ్రహగ్రస్త గ్రహకాండ కదర్థితం
వక్రతోల్లేఖ లావణ్య ముల్లాస యతి నూతనం.... 15.

ముఖాది సంధులను కూర్చెడి పద్ధతిచే సుందరమైన పూర్వోత్తరాదులకు సంగతి యుండునట్లుచేయబడిన అంగముల సంనివేశము. ఆ మార్గమున గ్రహించుట అనెడు గ్రహగ్రస్తత్వముచే నిందితము కానిచో నూతనమగు వక్రతోల్లేఖా లావణ్యమును వికసింప జేయును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాట పర్వమున ఉత్తరోత్తర ఆశ్వాసములు పూర్వా ఆశ్వాసముల నుండి మొ చికొని వచ్చినట్లుగా నుండి చక్కని కథా నిబిడత్వమునకు సన్నిధానమునక తోడ్పడినవి. పంచసంధి నిర్మాణముచే చక్కని బంధముకలిగియున్నది.

7. ఇతివృత్తాన్యథా వృత్త రససంపదుపేక్షయా
రసాన్తరేణ రమ్యేణ యత్ర నిర్వాహణం భవేత్... ||
తస్యా ఏవకథా మూర్తేరా మూలోన్మీలిత శ్రియః
వినేయా నంద నిష్పత్త్యాసా ప్రబంధస్య వక్రితా... ||

ఇతివృత్తము నందు మరియొక విధముగ నున్న రస సంపద ఉపేక్షించి సామాజికాదుల కానందము కలుగుటకై ఆ కథాస్వరూ మొదటి నుండియు వికసింప చేయబడిన శోభ కలదానిగా జేసి కథను ర మగు మరియొక రసముతో నిర్వహించుట ప్రబంధ వక్రిత.

మూలేతివృత్తము ఇతిహాసపు ధోరణిలో కథాకథనముగా ప్రారంభి బడినది. రసవేత్తయైన తిక్కనగారు ఆరంభమునందే అద్భుతమును పోషిం "మహిత సముజ్జ్వలాకృతులు–" కథ ప్రారంభింప బడినది. విరాటపర్వ నవరసముల పోషించి నానారసాభ్యుదయోల్లాసి గా నొనర్చెను. 'రసఏవనాట్య రసస్ఫూర్తి గలిగిన తిక్కనగారి రచన నాటకీయమైనది. శాంత మం మిగిలిన రసములు అంగభూతములై ఈ కావ్యము ఆహ్లాద యోగ్యమై ఆ వళి మోదంబందు నట్లున్నది.

8. తత్రైకఫలసంపత్తి సముద్యుక్తోఽపినాయకః
ఫలాన్తరేష్వ నన్తేషు తత్తుల్య ప్రతిపత్తిషు...
దత్తే నిమిత్తతాం స్ఫార యశ్యః సంఛార భాజనం
స్వ మాహాత్మ్య చమత్కారాత్ సావరాచస్య వక్రితా...

నాయకుడు ఏక ఫలోన్ముదు కాగా – తన వ్యక్తిత్వ మహాత్మ్య ఇతరములైన ఆనంద ఫలములు సాధింపబడుచున్నవి. అది అతని కీ హేతువగుచున్నది. ఇట్టిపట్ల మరియొక వక్రత యేర్పడును. ఇది నాయ పాత్రపోషణకు సంబంధించినది. అతనివ్యక్తిత్వ మాహాత్మ్య చిత్రణ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తర గోగ్రహణమున ప్రధానముగా గోవుల విడిపించుటయే యైనను తన్మూలమున పాండవులు బయల్పడుటకు మంచి యదను దొరికినది. ఉత్తరను కోడలుగా స్వీకరించుటయు జరిగినది. నాయకునకు మరి రెండు ఫలము లధికముగ బొందుట కవకాశము గలిగినది.

9. నూతనోపాయ నిష్పన్న నయ వర్త్మోప దేశినాం
మహాకవి ప్రబన్ధానాం సర్వేషా మస్తి వక్రతా.... 26

నూతనోపాయములచే సాధ్యమగు నీతి మార్గమును ఉపదేశించెడు మహాకవి ప్రబంధము లన్నింటికిని వక్రత యున్నది.

"ఓర్పున కష్టముల తరించిన శుభముల్ బడయవచ్చు-" నను నీతిని కవి ఉత్తరాభిమన్యుల వివాహము నేర్పఱచి బోధించుట జరిగినది.

కొన్ని సందర్భము లందు దప్ప కుంతకుని ప్రకరణ వక్రతారీతులు విరాటపర్వమున సమన్వయింప బడుటచే కథా నిర్మాణము నాటకీయ మనవచ్చును.

* * *

5. పతాక స్థానకము

పతాకస్థానకమునకు అర్థప్రకృతులలో నొకటి యయిన పతాకకును సంబంధము లేదు. పతాక- అనగా లింగము, నిగూఢముగా నున్న అర్థమును స్ఫురింప జేయునది, లింగమనబడును. అట్టి అర్థము కలిగినది పతాకాస్థానక మనబడును. ఈ రెండవ యర్థము మొదటి యర్థము నుండియే జనింప వలెను.

"ఈ పతాకా స్థానకములు భావ్యర్థ సూచకములుగా నుండవలెనని ధని కాదులు తెలిపినారు."

ఈ పతాకా స్థానకమునే పాశ్చాత్యులు 'Dramatic Irony' అని యందురు. ఇది సంఘటనములందు కాని, సన్నివేశములందు గాని, శబ్దమునందు గాని వీటి మిశ్రమ మందుగాని వ్యక్తమగు చుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎచ్చట " Ignorance of the sequel on the part of the personages represented clashes with the knowledge of it on the part of the audience.-" అనునది జరుగునో అచ్చట యీ Dramatic Irony యుండును. సింగ భూపాలుడు పతాకా స్థానక నిర్వచనములకు భరతుని శ్లోకములనే గ్రహించినను 2, 3, 4 పతాకా స్థానములకు శ్లిష్టము, శ్లిష్టోత్తరము, తుల్యవిశేషణము-అను పేరు పెట్టెను.

"యత్రార్థే చింతతేఽన్యస్మిన్ తల్లింగోఽన్యః ప్రయుజ్యతే
అనంతుకేన భావేన పతాకా స్థానకంతు తత్."...(నాట్యవేదము : 481)

ఒక ప్రయోజనమును చింతన మొనరింపగా ప్రయోజనాంతర మను నన్యము సంబంధించి యున్నచో పతాక స్థానకము. పతాక యొక్క స్థానమిది వృత్తము. అందర్థము సంపాదిత మగుచున్నను పూర్వ పదార్థమున సంక్రమించు చుండును, కాన పతాక స్థాన మితివృత్తమే యగును.

కీచక వధానంతరము వాయునందనుడు నిష్క్రమించిన తదుపరి ద్రౌపది నర్తనశాల వెలువడి కాపలి వారల బిలిచి_

2. "నాపతులగు గంధర్వుల
చేపడి మృతిఁ బొందె వీడె సింహ బలుడే
పాపాత్ముని(జూడుడు దు
ర్వ్యాపార ఫలంబు గాంచెనని పలుకుటయున్.... (3-3)

---

1. నాట్యశాస్త్రము : డా॥ పోణంగి అప్పారావు గారు.

2. సంస్కృత భారతము నందును ద్రౌపది కావలివారల బిలిచి పరస్త్రీకామ మత్తుడైన కీచకుడు గంధర్వులైన నాపతులచే వధింపబడెను, చూడుమనెను.

"కీచకోఽయం హతః శేతే గన్ధర్వైః పతిభిర్మమ
పరస్త్రీ కామ సమ్మత్త స్తత్రా గచ్ఛతపశ్యత."... (22-90)
సంస్కృత భారతము : దక్షిణప్రతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపదియు భీమునివలె నిష్క్రమించిన కథ మఱొకవిధమైన మలుపు తిరిగి యుండెడిది. కాని పాపపు బుద్ధులగు వారు దుర్మరణముఁ బొందుదురని యామె చాట దలంచినది. అందువలననే కావలివారల కా వృత్తాంత మెఱింగించినది. ఆమె యుద్దేశము విషయము వారికి తెలియజెప్పుటయే. కాని కథ అనుకొనని మఱొక ప్రయోజనమును పొందినది. కోల దివియలతో ప్రవేశించిన కావలివారల కలకలములు విని ఉపకీచకులును ప్రవేశించి రూపఱిన కాయమును గాంచి విలపించిరి. వారి విలాస చందములు గాంచి వినోదించ దలచు ద్రౌపదిని కీచకుని శరీరముతో గలిపి కట్టి దహింప దలచుట హఠాత్సంఘటన, ద్రౌపది యూహించనది. తత్ఫలితముగా ఉపకీచకులును మర్దింపబడిరి. ద్రౌపదీ భీములు కీచకుని వధించ వలయునని సమాలోచన చేసిరిగాని యుపకీచకుల దలంచలేదు ఒక ప్రయోజనము దలంచి యొక కార్యము చేయ దానివలన మరియొక ప్రయోజనము సిద్ధించుట పతాకస్థానకము,

పతాకస్థానకములు నాలుగు విధములు.

1. సహసైవార్థ సంపత్తిః గుణవత్యుపకారతః
పతాక స్థానక మిదం ప్రథమం పరికీర్తితం.... (482)

ఉపకారము ననుసరించి సముత్కృష్ణ మయిన ఫలసంపత్తి వెంటనే యచింతితముగా సంప్రాప్త మయినట్లు వర్ణించినచో మొదటి పతాక స్థానక మగును.

ధర్మరాజు బీభత్సు వీక్షించి ఘూర్ణమాన మానసుండగుచు "మహానుభావుఁ డీతండొక మర్త్యుఁజేరి యనుదాత్తత నెమ్మెయి గొల్చువాడొకో-" యని చింతించగా సంక్రందన నందనుండు దైవంబు కతంబున నాకు నొక్క చందంబునవై యున్నయది - అమర నగరంబున కరిగిన యెడ నూర్వశి నన్ను నపుంసకునిగా శపియించిన నాకు నా కేశవుండు గరుణించి- "ఈ శాప ఫలంబు భగవదజ్ఞాతవాస వత్సరంబున ననుభవించి, తదనంతరంబ శాపమోక్షంబు వడయు-" మని దీవించె-నని యొఱుక పఱచెను. అర్జునుడు తన యుదాత్తాకృతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేవిధముగా మఱుగు పఱచునని ధర్మరాజు సందియము. కాని మరియొక ప్రయత్నము జేయకనే దాని కనువగు ప్రయోజన మొకటి యున్నదని తెలియ జెప్పుట—ఊర్వశీ శాపము నజ్ఞాతమున ననుభవింపుమని దేవేంద్రుని వరము పూర్వమే యున్నది గనుక వేరుప్రయత్న మక్కర లేదని సారాంశము పతాక స్థానక మగుచున్నది. [1]

2. వచః సాతిశయం శ్లిష్టం కావ్య బంధ సమాశ్రియం
పతాకా స్థానక మిద్ధం ద్వితీయం పరికీర్తితం.... (483)

కావ్య బంధము నాశ్రియించిన సాతిశయ శ్లిష్ట వచనము రెండవ పతాకా స్థానకము. ప్రస్తుత వర్ణనీయ కావ్యబంధము నాశ్రియించి యున్న వచనము అతిశయోక్త్యాదులతో గూడుకొనినదై తన్నిమిత్త వశమున సాతిశయ మగును. బృహన్నల సారథ్యము నెఱుగనని ద్రౌపది యుత్తర సహితయై "లేటికి బృహన్నల సారథియైన దీన. నవ్వరే! పురిలోన నింత కఱవా రథచో దకుల్ అని యుత్తరుడు హేళనసేయ—.

"కౌరవసేనగాదు త్రిజగంబులు నొక్కటనెత్తి వచ్చినం
దేరు బృహన్నలా వశగతిం జరియించిన గెల్వవచ్చుఁద
ద్వీర గుణంబు సొంపు పృథివీవర నందన మున్నెఱుంగుదుం
గారణజన్మమై తనువికారము వచ్చినఁ బెంపు దప్పునే.... (4—22)

అని ద్రౌపది యతిశయోక్తిగా మాటాడిన దనిపించును. ప్రస్తుతము పేడి రూపమున కన్నియలకు నాట గఱపుచు నున్నవాడు — అట్టివాని సహాయమున కౌరవసేనయేగాదు. త్రిజగము లెత్తివచ్చినను గెల్వవచ్చుననుట యతి

1. "నాగానంద నాటకమున నాయకుడయిన జీమూతవాహనునకు శంఖచూడుని వధ్యపటము లభింప బోయినను సరిగా నిదేసమయమున కంచుకి యత్తగారిచ్చినవానోయుగల మర్పించుట ప్రకృత లక్ష్యము. రక్తవస్త్రయుగల మర్థించు జీమూత వాహనునకుపాయముగా నత్తవారిచ్చిన యుపాయన మగు రక్తవస్త్రయుగలము సహసా సంప్రాప్త మయినది."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శయోక్తిగా భాసించుచున్నది.[1] "త్రిజగంబులు నొక్కట నెత్తివచ్చి"— అని సంస్కృత భారతంబు నందులేదు. తెలుగునందే అతిశయోక్తి యెక్కువగ స్ఫురితమగుచున్నది, "ఇది యమ్మహాపురుషు చేసిన విధంబు"— అని యుత్తరుడు విరాటునకు కౌరవసేనతో అర్జునుడు పోరాడిన విధము జెప్పుచు పలికెను. వేరొకచోట నట్టి వచనార్థమే ప్రకృత సహకారియై పతాక స్థానమగును— అనుదానికి పైనుదంతము చక్కగా నొదుగుచున్నది. ప్రస్తుతమున కసమంజసముగా గన్పించి భావియందు సార్థక్యము నొందును. కనుక రెండవ పతాకస్థానకము. [2]

రామాభ్యుదయ నాటకము మూడవ యంకములో సుగ్రీవుడు సీత నుద్దేశించి యిట్లనెను.

"బహునాత్రకి ముక్తేన పారేపి జలధేః స్థితాం
అచిరా దేవదేవి ! త్వామా హరిష్యతి రాఘవః"—

సీతాదేవీ! అధికముగ జెప్పనేల ? జలధికావల నున్నను నిన్ను రాఘవుడు అచిరకాలములోనే తీసికొని రాగలడు — జలధికావల నున్న — ననుట యతిశయోక్తి. కాని ఉత్తరోత్తర కథలో నది సాధితము.[3]

---

1. యదివై సారథిః సస్యాత్ కురూన్ సర్వాన్ నసంశయః
జిత్వాగాశ్చ సమాదాయ ధ్రువ మాగమనం భవేత్.— (36.22)
"ఇంక సురలకైన శంకింతునే భవద్బాహు వప్రగుప్తి బలుపు గలుగ"— అని ఉత్తరుడే పలికెను.

3. యోహి మాంపురుషో గృద్ధ్రిద్యేత్ యథాన్యాః ప్రాకృతాః స్త్రియః
తామేవ నివసేద్ రాత్రిం ప్రవిశ్యచ పరాంతనుమ్.... (9—33).
ముద్రారాక్షసము : అపినామరాక్షసః దురాత్మా గృహ్యేత?" (ఆరాక్షస దురాత్ముడు చేజిక్కునా ?) అని తలంచునంతలో "ఆర్య ! గృహీతః" అర్యా! చేజిక్కెనని) యనును. "హంత ! గృహీతో దురాత్మారాక్షసః (అహో !

[150వ పెజి చూడుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. "అర్థోపక్షేపణం యత్రలీనం సవినయం భవేత్
శ్లిష్ట ప్రత్యుత్తరోపేతం తృతీయం మిదమిష్యతే"... (454)

అస్ఫుటమై లీనముగా నున్న యర్థోపక్షేపణము శ్లిష్ట ప్రత్యుత్తర సహితమై విశేష నిశ్చయ ప్రాప్తితో నున్నచో మూడవ పతాక స్థానకము. రూపకము నస్ఫుటముగా నున్న యర్థజాతమును సముచితముగా సూచిత మొనర్ప వలసియున్నది. ఆసూచనము శ్లిష్ట సంబంధ యోగ్యమగు తాత్పర్యాంతర ప్రయుక్తమయిన ప్రత్యుత్తరము విశదము కావలయును. అది సవినయముగా నాట్యభాష.

"నినుగై కాని / నాకై నిర్భర విధ్వంస దశావిర్భావము దెచ్చికొనుట వెరపై యున్నె..." (1–322)

అని సుధేష్ణ తన సందియమును వెళ్లగ్రక్కినది. ఇది సందియము మాత్రమే. తప్పక జరుగునని కాదు. తప్పక ద్రౌపదిని సైరంధ్రిగా స్వీకరింపదు. అస్పష్టమైన యూహ. ద్రౌపదియు "నీచమతి నన్ను నెవ్వడు సూచిన నారాత్రిలోన జూతురు(దెగన్.–" (324) నాదు పతులని బదులుపలికినది.

"బంధు శతంబులు శౌర్య మ
దాంధములై శక్తి సంపదా భీలములై
సింధుర సదృశత నున్నను
సంధుల సంధులెడలించి చంపుదురతనిన్" (1–325)

(149వ పేజి తరువాయి)

దురాత్ముడు రాక్షసుడు చే జిక్కినాడు) అని తనలో తలంచును. ఇది చివరలో సార్థకమైనది. పై యుదాహరణము దీనితో పరిపూర్ణముగ సమన్వయించబడదు. ముద్రారాక్షసము నందొకరు మనసులో ననుకొన్న మాటను మరియొకరు బహిర్గతము. తమ కాజ్ఞానము లేకనే బలపఱచు చున్నారు. ఇందట్లుగాక ఇరువురు సందర్భవశమున ఒకరి మాటలకు మరియొకరు లోకవృత్తిరు ననుసరించి చెప్పికొనిన సమాధానమే. కాని చివరకు అది సార్థకమైనది. ప్రధానేతివృత్తమునకు కేంద్ర బిందువైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకుని వధింపబోవు తీరుగూడ ఇందు తెలుపబడినది. కాని ద్రౌపది యతని నుద్దేశించి పలికినదికాదు. సుధేష్ణకు సోదరుడున్నాడనియు నెఱుగదు. "అలాంటివేషాలువేస్తే కీళ్లిరుగ దంతారు.-" అని అనుట లోకపు తీరుగదా! ద్రౌపదియు నటులే యనినది. కాని యిది అక్షరాల ద్వితీయాశ్వాసమున నెరవేర్పబడినది. మొదట వక్తృప్రయోజనము గాక పుట్టినిల్లు విధ్వంసకమైనది.

4. ద్వ్యర్థో వచన విన్యాసః సుశ్లిష్టః కావ్యయోజితః
ఉపన్యాస సంయుక్తిశ్చ తచ్చతుర్థ ముదాహృతం..... (485)

కావ్య యోజితమయిన వచన విన్యాసము కాని కథారూపముగా నుండునది గాని శ్లేష వశమున నర్థద్వయము కలదై వస్త్వంతర ముపక్షిప్తము చేసినచో నాల్గవ పతాకస్థానక మగును. కావ్యమున ప్రయుక్తమయిన వచన విన్యాసాలంకారత్వ సంపత్త్యాశయమున శోభనము పరిపాదయుక్తమై శ్లేషవశమున ననేకార్థ సంప్రయుక్తమగును. అప్పుడది వస్త్వంతరోపక్షేపములో సమర్థము కాగలదు. అప్పుడు చతుర్థ పతాక స్థానమందురు.

"ఇట్లు నీవాక్కతవె నన్నునేలుకొంటి
గాక మాటలింకేటికి గమలవదన"... (2-336)

అని నర్తనశాలలో ద్రౌపదిగా దలంచి కీచకుడు భీమునితో పలుకగా నతడు_

1) నాపాలిక్క యాడు / దానిపెదకి నెయ్యడనైన నీకు
బడయ వచ్చునె! ఎఱుగక పలికితిట్లు...(2-338)

2) నా మొదలు సేర్చినప్పుడు నీయొద్ద లెట్లగునో దాని నీవెఱిగెదు; న
న్నేయబలల తోడిదిగా జేయ దలంచితివి? తప్పు సేసితి గందే_(2-339)

3) ననుముట్టి నీవు వెందియు. వనితల సంగతికి బోవు వాడవె? ఐనం
దనుపే బడసిన ఫలమే. కనియెద విదె చిత్తభవ వికారము లెల్లన్...
(2-340).

అని బదులు పలుకును. ఈ పలుకులందు శ్లేష వశమున ద్వంద్వార్థము లేకున్నను సందర్భవశమున కీచకున కొక యర్థమును, పాఠకునకు మరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక అర్థమును స్ఫురించి చమత్కారావాహమై సున్నితమైన హాస్యమునకు భాజనక మగుచున్నది. రసోచితమైన వ్యంగ్య చమత్కారము నాటకీయత. దీనినే ఆంగ్లమున Dramadtic Irony అందురు.[1]

పతాక స్థానకము లన్నియు చమత్కారములే. ప్రధాన కథ కుత్కర్షను కలిగించునదియై కథను నాటకీయముగ నొనర్చినవి.

ఈః చమత్కారము మూలము నందు కాననగును.[2]

---

1. Dramatic Irony is a form of contrast. Often it happens that what is being said or done on the stage has one meaning for the agents (ie. the characters) concerned and another for the spectators, who know some thing that the characters don't know. The device on the part of the play-wright which produces these two points of view is called Dramatic Irony. If it arises out of what is said, it is verbal irony, if out of what is done, it is irony of situation.

(A Background to the Study of English Literature, B. Prasad.)

2. దిష్ట్యాత్వం దర్శనీయోఽథ దిష్ట్యాఽత్మానం ప్రశంససి
ఈః దృశస్తుత్వయా స్పర్శం స్పృష్ట పూర్వోన కర్హిచిత్. (22-47)

స్పర్శం వేత్స విదగ్ధస్త్వం కామధర్మ విచక్షణః
స్త్రీణాం ప్రీతికరో నాన్యస్త్వ త్వమః పురుష స్త్విహ. (22-48)

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

With Compliments of the Department of Education Government of India, New Delhi

6. కథా కాల విచారణ

ఏక దివస ప్రవృత్తం కార్యస్త్వం కోర్థ బీజ మధికృత్య
ఆవశ్యక కార్యాణా మవిరోధేన ప్రయోగేషు....[1] (309)

అంకమునందు నిబంధింపబడు వృత్తము ఏకదిన వర్తనముగా నుండవలెనని లాక్షణికుల వాక్కు. మానవ జీవిత కాలమందును గుర్తుంచుకొనదగిన సంఘటన తారసిల్లిన సందర్భములు స్వల్పముగనే యుండును. కాని వాని ప్రభావము జీవితకాలమంతయు స్మరింప బడుచుండును. కావ్యము కొన్ని యంకములకు పరిమితము. కనుక కాలమును పరిమితముగా నుండుట సముచితము.

"... ... ... నీ వత్సర
మొకడు నెట్టులయిన నుడిగి మడిగి
సంకటముల కోర్చి చరియించి యాపద
నిస్తరించి పిదప నెగడ వలయు."— (1-143)

అని ధౌమ్యుడు పాండవులకు సేవాధర్మము నెఱింగించి పలుకుటతో అజ్ఞాతవాస కాలము పరిమితము.

"ఇది పదుమూడగు నేడు; మా కజ్ఞాత
వాసంబు సలుపంగ వలయు...." (1-47)

పాండవులు తమతోడి బ్రాహ్మణులతో అజ్ఞాతవాసంబు పదుమూడగు నేడు గడపవలయునని చెప్పిరి. "వనవాసంబు సముచితముగా సలిపి పండ్రెండగు నేటి కడపట—" అని కవి వచనము. సమయపాలనము పండ్రెండు వత్సరముల వనవాసము గడిచినది. చివరి రోజున తమతోడ నున్న బ్రాహ్మణులను, బాహ్య పరివారమును వీడ్కొలిపి మిగిలిన పరివారముతో "క్రోశ మాత్ర దూరమున నొకచోట నాటి రేయిమ్మల జల్పి"— ఆనాటి రాత్రి యక్కడనే గడిపిరి. "వేగగుటయు"— మరుసటి దినము ప్రారంభము. అది

1. నాట్యవేదము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అజ్ఞాతవాస దిన ప్రారంభము. వేకువనే అజ్ఞాతము నెట్లు తరించ వలయును
ఆలోచన.

ఈ వత్సర కాలమ్మును ఐదాశ్వాసములలో నెన్నిదినముల వృత్తము
సూచించెనో పరిశీలించుట ప్రస్తుతాంశము.

విరాటరాజు కొలువున్నుండ నిశ్చయించుకొన్న నాడే విరాటనగ
మునకు ప్రయాణము. స్మశానమునందు శమీవృక్షమునందాయుధము
దాచుటయు, కొలువులోన ప్రవేశించుటయు జరిగినది. ఒకరోజు వృత్తాంతము
ప్రథమాశ్వాసము. పాండవులు తమతమ నిపుణత్వముచే రాజుమెప్పు బడ
తమతమ ప్రవర్తనచే దినముల హృదయానురంజనముగ గడుపుచుండిరి
కొంతకాలమునకు భీమునితో మల్లుని యుద్ధము. ఇదంతయు దాదాపుగా సం
త్సరకాలము మూడు వంతులుపైగా గడిచిపోయినది. "కొంతగా నేడు
కాలంబు గతిపయ దినంబులు గడపిన సమయంబునకు కీచకుడు ద్రౌప
గాంచె" నని చెప్పుటచే మూడువంతులుపైగా నడచెనని వ్యక్తమగుచున్నది.
తొమ్మిది మాసములు పైబడి యుండవచ్చును.

భీముడు ద్రౌపది నూరార్చుచు "అజ్ఞాతవాసంబునకుం జొచ్చి పదున
కండు నెలలు సని పండ్రెండవ నెల వర్తించుచున్నయది-" అని నుడువుటచే
కీచకుడు ద్రౌపదిని పరాభవించునాటికి పండ్రెండవనెల గడచుచున్నది.

"రాత్రి సమయం బగుటయు సమస్త జనంబులు గ్రామంబు
నిద్రింపం దొడంగినం-" 'రేయిని' సూచించుటచే పరాభవింపబడిన దిన
మొకటియే.

"ఎల్ల యెల్లవిధంబుల నెందు జొచ్చె
... నాచే బడు గీచకుండు."— (ii-23)
రేపటి కథావృత్తాంతము ముందుగ సూచింప బడినది.
" ... ...
దమ్మి కొలంకులు మొగుడ వ
నమ్ములు సొగియంగ దివసనాథుడు గ్రుంకెన్-"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనాటి సూర్యాస్తమయము. చీకటిపడిన తదుపరి రహస్యముగా ద్రౌపదిఁ జేరుటకు నర్తనాగారము చేరవలయునని కీచకుడు నిర్ణయించుకొనుట అతని విరహము నాటి పగటివృత్తాంతము.

(i) "చుక్కలు తోడుతోడఁ దలిచూపఁదొడంగె. మనోభవుండు వి" 2-320.

9693

(ii) "పెనుమిట్టిది పల్లంబిది యనకుండగ నోలమును బయలు నొక్కటిగా"...2-322.

(iii) "అనలము గూఢ యత్నమున నయ్యెడకుం గొనివచ్చి దానిఁ జయ్యన వెలుఁగొంద జేయుటయు"...2-356.

కీచకవధయు రాత్రియే జరిగినదని నిరూపిత మగుచున్నది.

కావలివారు "కోల దివియలు గొనుచు నులివు మిగులం గూడ బాఱి" చీకటినే తెలుపుచున్నది. (3-4)

(iv) "అంతం గుంతీనందన కాంతాచింతా మహాంధకారముతో న
త్యంతంబు మచ్చరించెనొ సంతమసంబన బ్రభాత సమయం
బయ్యెన్"-(3-34)

కీచక ఉపకీచక వధానంతరము ప్రభాతము. ఈ వృత్తాంత మంతయు రెండు రోజులదని స్పష్టమగుచున్నది.

(v) "ముందటి యట్ల ఇంకఁబదుమూడు దినంబుల మాత్రకున్ భవ
న్మందిర వాస మియ్యకొనినన్ గడుతేరు మదీయవాంఛ"- అని

సుధేష్ణతో ద్రౌపది చెప్పుటచే నిక సంవత్సర కాలములో పదుమూడు దినములు మాత్రము కొఱవడి యున్నదని స్పష్టము. కీచకుడు ద్రౌపదిని జూచునప్పటికి పదునొకండు మాసములు పదునైదు దినములు గడిచినవి. కీచక వృత్తాంతము రెండురోజులు, ఇక మిగిలినది పదుమూడు రోజులు.

కీచకోపకీచక వధానంతరము దుర్యోధనుని చారు లాతనికీ విషయ మెఱింగించుటకు మధ్యకాలము దాదాపుగా వారము గడిచి యుండవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"బహుళాష్టమి నాడు నీతడు స
న్నహనముతో బసుల బట్టు నవమిని మన గో
గ్రిహణమని నిశ్చయించిన..." (3-129)

—అని దుర్యోధనుని వాక్కు. నిర్ణయమునకును బయలుదేరుటకును మధ్యనున్న కాలము స్పష్టముగా చెప్పబడలేదు.

"దుష్కరంపు ఉేడు దుదినేరం బాతె నె
వ్వరును దీని దలప వలనులేర...." అని కవి సెప్పుటచే సుశర్మ బయలు దేరునప్పటికి దాదాపుగా నొక్కరోజు మాత్రిమే మిగిలి యుండును.

1) "అరయగ నయ్యేడు తెఱగుల
నరయుట కార్యంబు వారి నాలస్యముతే
కరయునది..." (3-106)

2) "బయల్వడని యట్లుగ నుండెడు వత్సరంబునుం
జేరువ చేరువల్ గడచె..." (3-107)

అని కృపాచార్యుడు సంవత్సర కాలము సమీపించినదని చెప్పినట్లు తెలియుచున్నది.

నవమి రోజున కౌరవులు ఉత్తర దిశ నున్న గోవులను పట్టికొనిరి. ఆ విషయము గవాధ్యక్షుడు వచ్చి యుత్తరున కెఱింగింపగా నతడు సారథి నరయుడని యాజ్ఞాపింప నా విషయమును ద్రౌపది మెత్తని పలుకుల నింద్రి తనయుని తోడ జెప్పగా "అతండు నజ్ఞాతవాస వత్సరం బతీతంబగుట నిరూపించి-" (4-14) దీనివలన. బహుళాష్టమి సుశర్మ దక్షిణ గోగ్రహణము నాటికే గడువు కాలము గడచినదని నిరూపిత మైనది. దుర్యోధనాదులు పాండవుల నరయు విధము తర్కించు కొనుట యొక దినము. దక్షిణ గోగ్రిహణము మరియొక దినము.

"పదమూడు హాయనములు దప్పక
నిన్నటి తోడనె నిండె..." (5-233)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని భీష్ముడు నిర్ధారించెను. చతుర్థాశ్వాసమున దుర్యోధనాదులు ఉత్తర దిశ గోవుల నాక్రమించుట మొదలుకొని పంచమాశ్వాసమున పాండవు లేవురు ద్రౌపది తోడ ధర్మతనయుని నివాసంబున గలిసికొన్న వరకు నొక దినము వారు "ఆ రాత్రి గడపి వేగుటయుం"— అనుటచే దశమినాడు పాండవులు తమ్మెఱుక పఱచికొనిరి. తత్ స్మరణార్థమే యీ నాటి 'విజయదశమి' పండుగ తరువాత వివాహ మొక రోజు.

1. ప్రథమాశ్వాసము : పాండవులు బాహ్య పరివారమును, బ్రాహ్మణులను పంపి తామున్న యడవి వదలి క్రోశమాత్రి దూర మరిగి యందు నాటి రేయి గడపుట - విరాటుని కొలువు ప్రవేశము ... 1 దినము, 1 దినము
2. ద్వితీయాశ్వాసము : కీచకుడు ద్రౌపదిని పరాభవించుట. 1 దినము.
   కీచక మరణము 1 దినము.
3. తృతీయాశ్వాసము : దుర్యోధనాదులు పాండవుల నరయు చర్చ. 1 దినము.
   దక్షిణ గోగ్రహణము. 1 దినము.
4. చతుర్థ పంచమాశ్వాసములు : అర్జునుడు కౌరవుల జయించిన తదుపరి ధర్మరాజు నింట వారు సమావేశమగుట 1 దినము.
   పాండవులు బయల్పడుట 1 దినము.
   ఉత్తరాభిమన్యుల వివాహము. 1 దినము.
   మొత్తము ... 9 దినములు.

మొత్తము తొమ్మిది రోజుల వృత్తాంతము.

ఇందు అజ్ఞాత వాస వత్సరమునకు పూర్వ మొకరోజు. తదుపరి మూడు రోజులు పోగా అజ్ఞాతవాస వత్సర కాలము ఐదురోజులు మాత్రమే.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. పంచ సంధులు

భారతేతి-వృత్తము నాటకేతివృత్తమునకు చక్కగ నొదుగుచున్నది. [1]నన్నయ్యగారి శైలి ఆఖ్యానక శైలి. ఎఱ్ఱనగారిది ప్రాబంధిక శైలి. తిక్కనగారిది నాటకీయ శైలి. ఇతిహాసమైన భారతమును తిక్కనగారు నాటకముగా తీర్చిరి. నాటకమున ప్రధానముగా వస్త్వైక్యము (Unity of Plot) ఉండవలెను. ఇది నదీప్రవాహము వంటిది. ఉపనదులన్నియు దానిలో కలియుచు దానిని బలపఱచుచుండును. పతాక ప్రకరులు ప్రధాన కథ కుత్కర్ష కలిగించును గాని వాటికి స్వయం ప్రకాశముండదు.[2]

[3]భారతము నాటకమని విమర్శకాభిప్రాయము.

[4]"భారత మొక నాటకము. ఆదిముఖసంధి."

---

1. ఇంత మాత్రమున నన్నయ శైలిలో నాటకీయత లేదనలేము. కాని సామాన్య దృష్ట్యా అన్నమాట.
2. "నాటకము అరటిపువ్వు వలె నుండును. ఒకచోటనుండి వెలువడి విస్తృతమై తుదకొకచోటనే సమాప్తమగును. ఇదియే ఆద్యంతముల సమన్వయము."
   ద్విజేంద్రలాల్ రాయ్ : మూలము - అనువాదము : గొడవర్తి సూర్యనారాయణగారు. (కాళిదాస భవభూతులు : Page. 82)
3. అనుబంధము. (a)
4. స్వర్గారోహణము నిర్వహణము – నడిమి పర్వాతితరములు. పూర్వసంధి గతావస్థాతుల కిట-స్వర్గముననే ముడి. అదే అవ్యక్తము! దానినుండి వికసించిన దచటికే పోవును. కాగా ప్రకృత రస నివృత్తియే. అనగా శాంతమే. నడిమి యంకాలవంటి పర్వాలు ప్రతిముఖాదులై - దీనికే పోషకములు కావలెను గదా ! లేనిచో కుకవి కల్పిత నాటకమై ముఖ నిర్వహణభేదము సిద్ధించును.
(అనుశాసనిక పర్వపీఠిక : డా. తుమ్మపూడి కోటీశ్వరరావుగారు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసభారతమున విరాటపర్వ మైదు పర్వములుగ విభజింప బడినది.

1. పాండవ ప్రవేశ పర్వము.
2. సమయ పాలన పర్వము.
3. కీచకవధ పర్వము.
4. గోగ్రహణ పర్వము.
5. వైవాహిక పర్వము.

అనువాదము నందును అయిదాశ్వాసములు. అయితే తిక్కనగారి ఆశ్వాస విభజనమున కొలది మార్పులు కన్పట్టుచున్నవి. ఆ మార్పులు నాటకానుసరణములు.

ఇతివృత్తంతు నాట్యస్య శరీరం పరికీర్తితం
పంచభిః సంధిభిః తస్య విభాగః సంప్రకల్పితః (నాట్యవేదము : 455)

ఇతివృత్తము నాట్యశరీరము. అయిదు సంధులు నివృత్త విభాగముల నాపాదించును. ఇతివృత్తాత్మకమగు నాట్య శరీరము ప్రకార వైచిత్ర్యమున శోభించును. పంచసంధులచే నావైచిత్ర్యము కలుగును. సంధులన్నియు ప్రకార వైచిత్ర్య కల్పనామయములు.

ద్రౌపది తోడ పాండవులు విరాటుని కొలువు ప్రవేశము (ప్రథమాశ్వాసము) ముఖసంధి. సమయపాలనము, కీచక ఉపకీచకుల వధ (ద్వితీయాశ్వాసము, తృతీయాశ్వాసములలో కొంత) ప్రతిముఖసంధి. దక్షిణ గోగ్రహణము (తృతీయాశ్వాసము) గర్భసంధి. ఉత్తర గోగ్రహణ యుద్ధమునకు సన్నద్ధము. (చతుర్థాశ్వాసము) అవిమర్శసంధి. అర్జున కురువీరుల మధ్య యుద్ధము కౌరవులు బృహన్నలను అర్జుననిగా గుర్తించుట. భీష్ముడు అజ్ఞాతవాస పరిసమాప్తి జెప్పుట కార్యము ముగింపు. నిర్వహణము - ఫల సమాగమము ఉత్తరాభిమన్యుల వివాహము.

నాటకానుసరణమైన కావ్య రచనా విధానము నాటకీయము.

మూలము నందలి పర్వముల విభజనమున సమతా గుణము లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమయపాలన పర్వము, వైవాహిక పర్వము చాలచిన్నవి. గోగ్రహణపర్వము నందు దక్షిణోత్తర గోగ్రహణముల పోరాటములు కలసి యుండుటచే అది మరింత విస్తరమైనది. పరిదర్శన కనుకూలమైనది. మూలభారతము కథాకథన పద్ధతి గనుక నట్లు చేయుటయు నొప్పిదమే. అనువాదము నందలి విభజనము కొన్నిపట్టుల భేదించుటచే నాటకీయ మనిపించుకొనినది.

విరాటపర్వమున ప్రధానేతివృత్తము పాండవుల అజ్ఞాతవాసము. ఒక సంవత్సర కాలముమాత్రము. అది ఉత్తర దిశ స్మశానమున ఆయుధముల దాచుటతో ప్రారంభింపబడి అక్కడే ముగియుచున్నది. తుమ్మపూడి వారు చెప్పినట్లు "కుకవి కల్పిత నాటక ముఖ నిర్వహణ భేదము" లేక ప్రారంభాంతములు సమన్వయము నొందుచున్నవి.

విరాట పర్వము నందలి పంచసంధి బంధ పటిష్టత పరిశీలించ దగినది.

పంచసంధి నిర్మాణము.

ముఖం ప్రతిముఖం చైవ గర్భో విమర్శ ఏవచ
తథా నిర్వహణంచేతి నాటకే పంచసంధయః (నాట్యవేదము : 486)

ముఖము, ప్రతిముఖము, గర్భము, విమర్శ, నిర్వహణము సనునవి నాటకమున పంచసంధులు. రూపకార్థము మహావాక్యార్థము. అందు అవస్థా విభాగము కథాగమనమునకు సంబంధించినది కాగా కథకు సంబంధించిన విభజన మింకొకటి కలదు అదియే సంధి విభాగము. అవస్థా విభజనమున కనుగుణముగానే ఈ సంధి విభజనము నుండును. కావున ఐదు అవస్థలుండు నటులే కథ యందును ఐదు భాగము లుండును. ఆకథాభాగములకే సంధులని పేరు.

ఒకనాయకుని జీవిత మందలి ఒక ప్రధాన ఘట్టమునకు సంబంధించిన ముఖ్య సన్నివేశములనే ఎన్నుకొని వానినిఔచిత్య దృష్టితో సంస్కరించుకొని కవి అంకములందు నిబంధించును. ఆ సన్నివేశము లన్నియు ఏక సూత్రితకలవై పరస్పర సంబద్ధములగు నట్లుగా కూర్చుకొనుట కవియొక్క ప్రథమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్తవ్యము. వస్త్వైక్యమునకు భంగముకాని రీతిగా నంక విభాగ మొనర్పవలెను.

ఇట్లు కవి కథను సమ్యగ్విభజనము చేసికొనునపుడు ప్రారంభము మొదలు ఫలయోగము వరకు వ్యాపించి యుండెడి ఏ సమగ్ర కథలోనైనను ఐదుభాగములు తప్పక వచ్చును. ఈ క్రమబద్ధ విభజనా విధము పాశ్చాత్య నాటకములందును కాననగును.[1]

అభిలాష జనించి యీ కార్యము సాధించవలయునను తలంపు మనసునందు దృఢముగా నిశ్చయించుకొను కథాభాగము మొదటిది. ఆ అభిలాషను వ్యక్తముచేసి దానిని సిద్ధింప జేసికొనుటకు వీలుగా మొదలుపెట్టెడు కథాభాగము రెండవది. ప్రయత్నము ఫలించు విషయమున ఆశా నిరాశలు కలిగెడి కథాభాగము మూడవది. ప్రయత్నము ఫలించు ననియెడి నిశ్చయము కలుగు కథాభాగము నాలుగవది. ఫలము సిద్ధించెడు కథాభాగ మైదవది. ఈ అయిదు కథాభాగములను అలంకారికముగా 'పంచసంధు' లని యందురు.

పంచసంధులలో కార్యావస్థలైదు. అర్థప్రకృతులైదు సమ్మిశ్రితములై యుండును. ముఖాది సంధుల ననుసరించి ప్రారంభయత్నాదు లనుసరించును. కాని అర్థప్రకృతులైదైనను అన్నివేళల ఈ నియమము నిర్వర్తింప బడవలయునని ఆంక్షలేదు. కొన్ని నాటకములలో పతాక ప్రకరులుండవు. బిందువే వాటికార్యము నిర్వర్తించును.

కథాగతిలో సంభవించు భిన్న సన్నివేశములకు చక్కని నిబిడత్వము నొనగూర్చి మహాకావ్య లక్షణమగు వస్త్వైక్యమున కుపకరించునవి 'పంచసంధులు'.

ముఖసంధి:

యత్రబీజ సముత్పత్తి ర్నానార్థ రస సంభవా
కావ్యే శరీరానుగతా తన్ముఖం పరికీర్తితం. ... (నాట్యవేదము : 487)

ముఖసంధి యందుగుర్తింప దగిన యంశములు మూడు.

1 అనుబంధము (b).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(i) బీజ సముత్పత్తి.

(ii) నానార్థ రససంభవము.

(iii) కావ్య శరీరానుగతముగా నుండుట.

నాయకుడు పొందగోరు ఫలము నివ్వగలిగిన బీజమిందుండ వలయు నను - బీజసముత్పత్తి. నానావిధములుగా నుండునట్టి యర్థవశమున గలుగు రస సంభూతి యిందుండును. ప్రారంభ మనెడి కార్యావస్థ ననుసరించి యుండుటయే కావ్యశరీరానుగత మనుట. ముఖము స్వతంత్రము. ఇతివృత్తమున సమస్త ప్రయోజనము స్వభావము. ఇతివృత్తము యొక్క స్వభావమును సూచించున దగుటచే ముఖసంధి. కావుననే నాయకునకు స్వసుఖమున గాని ప్రారంభావస్థ యొకటి వ్యాఖ్యాతమైనది. తద్రూప సంబంధము కల సర్వార్థరాశి ముఖసంధి యగును. ఫల సాధనోపాయములలో ముఖ్యమైన బీజముయొక్క నిష్పత్తి తోను ప్రారంభావస్థల తోను కూడియుండు కథాభాగము 'ముఖసంధి' అర్థవశమున వచ్చు వివిధ రసముల కది యాకరము. కావ్యఫలమునకు బీజము కావ్యార్థ సాధనకు ప్రారంభము.

పంచాశ్వాసములు గల విరాట పర్వము పంచసంధి సమన్వితమై యున్నది. ఇందలి ప్రధానేతివృత్తము పాండవులు ఒక సంవత్సరపు పాటు అజ్ఞాతముగా నుండుట. వారున్న స్థితిలో నది యేవిధముగా ఫలించునని ప్రధాన సమస్య.

ఇతివృత్త ప్రారంభము సమస్యా ప్రధానమగు నెడల పాఠకుని మనమున నుత్సుకత జనించి కావ్యోన్ముఖుని జేయును. ప్రారంభ మద్భుతముగా నుండవలయు నను నదొక నిర్ణయము.

[1]"మహిత సముజ్జ్వలాకృతులు మానధనుల్ జనుమాన్యులంగనా
సహితము గాగ నేమిగతి సమ్యగుపాయ నిగూఢ వృత్తిమై

1. మూలశ్లోకము :

"కథం విరాటనగరే మమపూర్వ పితామహాః
అజ్ఞాతవాస ముషితా దుర్యోధన భయార్తితాః" (1-1).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నహిల క్రప్రభేద్యముగ నా పదమూడగునేడు మత్పితా
మహులు చరించి రంతయు గ్రమంబున నా కెఱుగంగజెప్పుమా" (1-44)

అనునది ప్రధాన సమస్యగా తిక్కనగారు ప్రదర్శించు చున్నారు. అనగా నాటక ప్రారంభముగా కావ్య మవతరించు చున్నదన్నమాట. ఈ సంశయము కేవలమొక జనమేజయునిది కాదు. పాఠకుల సంశయము కూడ. పాండవుల యితివృత్తము వారికిమాత్రమే సంబంధించినది కాదు. లోకపు టితివృత్తము. అనగా లోకమునందు జరిగెడు కథ. దాయాదులలో సామరస్యము లేకపోవుట లోకమున నీనాటికిని సాధారణ విషయమే. భారతేతివృత్తము లోకేతివృత్తము. కనుక జనమేజయుని సంశయము పాఠకునకు ఉత్సుకత కలిగించుచున్నది. కావ్యము లోకముతో సాన్నిహిత్యము నొందినపుడే పాఠకుని తన వానినిగా జేసికొనును.

జనమేజయుడు పాండవులకు జెప్పిన విశేషణములు వారు దాగియుండుట కనువుగావని స్పష్టమగుచున్నది. అదియు నే యొకటి రెండు దినములు గాదు. సంవత్సరము. శత్రువులు రాజ్యలోభులు గనుక రహస్యము భేదించుటకు ప్రయత్న మొనరింతురు. అట్టి ప్రయత్నమున కాగి సమ్యగుపాయ నిగూఢ వృత్తిమై చరించుట సామాన్య విషయము కాదు. ఇక్కడనే కార్యమునకు బీజము[1] వేయబడినది. ముఖసంధి లక్షణములలో మొదటిది బీజ సముత్పత్తి. ఉత్తమ నాటకములు (కావ్యములు) వీర, శృంగార ప్రధాన రసములుగా నుండుట పరిపాటి. నానావిధరసావ సంకులముగా నుండుటయు ముఖసంధి లక్షణములలో రెండవది. సముజ్జ్వలాకృతులు, ఉదాత్త చరితులు - ఇవి వీరరస.

1. బీజము :

స్వల్పమాత్రం సముత్సృష్టం బహుధా యద్విసర్పతి
ఫలావసానం యచ్చైవ బీజం తత్ పరికీర్తితం. 473. (నాట్యవేదము)

ప్రథమమున స్వల్ప మాత్రముగ సముత్సృష్టమై యనంతరము బహు ప్రకారముల ప్రసరించునదై ఫలావసానముగ నుండునది బీజము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకుని లక్షణములు. అందువలన నీ నాటకమున వీరము అద్భుతముతో ప్రారంభమై యద్భుతముతోనే ముగియును. కావ్యశరీరానుగతముగా నుండుట మూడవది. ప్రారంభమనెడి కార్యావస్థననుసరించి యుండుటయే శరీరానుగతము. కథను విస్తృతము చేయగలిగినదై యుండవలెను.

... ... నేమిగతి సమ్యగుపాయ నిగూఢ వృత్తి - మెలగదలచుట బీజము.

"మనలోన నెవ్వడెమ్మెయి
పనివెంటలు విరటు మనము వడయుద మది యె
ల్లను నేర్పరిచి యందఱుఁ
దనతన మదినున్న తెలుగు తథ్యమ చెపుడా!_" (1_65)

అని ధర్మరాజు సోదరుల విచారించుట ప్రారంభము.[1] బీజప్రారంభాదులతో గూడినది భావికథకు ముఖముగానుండి యితివృత్త క్రమ విస్తరణ కనుకూలించిన దగుటచే ఈ భాగమంతయు ముఖ సంధి. ఇతివృత్త క్రమవిస్తరణము - సమ్యగుపాయ నిగూఢవృత్తి. విఘ్నములు కలిగినను బయల్పడకుండ కార్యములను సాగించుట - కీచకవధ విషయమున ద్రౌపదీ భీముల సమాలోచనమును స్ఫురించుచున్నది. అహితుల కప్రభేద్యముగ - తృతీయాశ్వాసమున దుర్యోధనాదుల చారులవృత్తాంతము. వారి మంతనములు దక్షిణోత్తర గోగ్రహణములు సూచితము. భావికథా విస్తరణ యీ పద్యము నందే ధ్వనితమయినది,

ప్రతిముఖసంధి :

బీజస్యోద్ఘాటనం యత్ర దృష్ట నష్టమివ క్వచిత్
ముఖన్యస్తస్య సర్వత్ర తద్వై ప్రతిముఖం స్మృతం నాట్యవేదము (488

---

1. ఔత్సుక్య మాత్ర బంధస్తు యద్బీజస్య నిబధ్యతే
మహతః ఫలయోగస్య సఫలారంభ ఇష్యతే నాట్యవేదము (461

ప్రధాన ఫల యోగమునకు సంబంధించిన రూపక బీజార్థమునకు ఔత్సుక్య మాత్రబంధమును ఫలారంభమందురు. ఫలారంభమే యారంభము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖసంధిలో నిరూపితమయిన బీజమొకచో దృష్ట నష్టముగా నుండగా దాని యుద్ఘాటన ప్రతిముఖ సంధి యగునని స్థూలభావము. బీజము యొక్క యుద్ఘాటన మనునది ఫలానుగుణమైన దశా విశేషము. అదిదృష్టమయినను విరోధి సన్నిధివలన నష్టమువలె నుండును. బీజము పాంసు పిహితము కాగా దాని యంకురము స్పష్టముగా గోచరము కాదు. ముఖసంధిలో కన్పట్టిన బీజము విరోధి సన్నిధానముచే నష్టమైనట్లు మరుగుపడి యుండును. అవాంతరము తొలగినచో బీజాంకురము స్పష్టముగ దృష్టమగును. ముఖసంధిలో దృష్ట నష్టముగ న్యస్తమైన బీజార్థమును కథా భాగ సమూహము నందుద్ఘాటనము చేయుట ప్రతిముఖ సంధి. [1]యత్న బిందువు లందుండును.

పాండవులు ద్రౌపదితో బాటు విరాటుని కొలువున కుదురుకొనుటతో కథ శాంతముకాగా నవాంతరముగ కీచకుడు ద్రౌపదిని గాంచి కామించుట, పరాభవించుట బీజోత్పత్తికి అవాంతరము. బీజవిరోధాంశము. పాండవుల యజ్ఞాతమునకు భంగ కారణమగు చున్నది. కీచక ఉపకీచకులవధ. ఆ యవాంతర భేదనము ప్రయత్నము.[2] బీజోత్పత్తికి నిరాటంకము. తరువాత విస్తరించుటకు కారణ భూతమైనది. కీచకవధ లేని యెడల దక్షిణోత్తర గోగ్రహణములు లేవు. ఇవిలేని యెడల ఉత్తరాభిమన్యుల వివాహముకూడ

---

1. బిందువు : ప్రయోజనానాం విచ్ఛేదే యద విచ్ఛేద కారణం
యావత్సమాప్తి ర్బంధస్య సబిందుః పరికీర్తితః(నాట్యవేదము484)
ప్రయోజన ముపాయానుష్ఠాన రీతులచే విచ్ఛేదనము పొందినదిగా నున్నను విచ్ఛేదనము లేకుండునట్లు చేయునది. బిందు వవిచ్ఛేద కారణము. ప్రబంధ సమాప్తి పర్యంత మది యుండును.

2. ప్రయత్నము : అవశ్యతః ఫలప్రాప్తిం వ్యాపారో యఃఫలం ప్రతి
పరం బౌత్సుక గమనం సప్రయత్నః ప్రకీర్తితః (నాట్యవేదము46[illegible])
ఫలప్రాప్తి కన్పడు నప్పుడు ఫల ముద్దేశించిన యౌత్సుక్య సహిత వ్యాపారము ప్రయత్నమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండెడిది కాదేమో! బిందు స్థానము సార్థక్యమైనది. కీచకోపకీచకుల వధ పతాక.[1] ప్రకరి. పతాక ఇతివృత్తమున అప్రధాన కథలు—(sub plots) పతాకావృత్తము పరార్థమై ప్రధానమున కుపకారక మగును. ప్రధానమువలె క్రియాప్రక్రియా చతురమగును. పతాక గర్భసంధి యందు నిబంధింప వలయునని అలంకారికుల మతము. కాని కొన్ని నాటకములందు పతాకప్రకరు లుండక బిందువే వాటిస్థానమును నిర్వహించును. అట్టిచో స్థానభ్రంశము చెందుట దోషముకాదు. ముద్రారాక్షసము నందు చందనదాసు వృత్తాంతము ప్రకరి. అదిప్రథమాంకమునందే సంధింపబడినది. ప్రస్తుతపర్వమున కీచకవధ ద్వితీయాశ్వాసము నందలి వృత్తము. అనగాపతాక ప్రతిముఖ సంధియందే నిర్వహింప బడుచున్నది. పతాక నాయకునకు స్వప్రయోజన ముండును. కీచకవధ యందు పతాక నాయకుడు భీముడు. స్థూలముగ జూచిన కీచకవధ పాండవుల యజ్ఞాతవాసమునకు భంగపాటుగా గోచరించును. సంవత్సరకాల మజ్ఞాతమున తరువాత బహిర్గత మగుట ప్రధానఫలము. కీచకవధ వలన పాండవుల యునికి కౌరవు లూహించుకొనుటకు వీలైనది. దానిఫలితమే దక్షిణోత్తర గోగ్రహణములు. పాండవుల నిజ స్వరూపములు బహిర్గత మగుటకు చక్కని యవకాశము. వ్యతిరేక ముఖముగ కీచకవధ ప్రధాన నాయకునకే యుపకారక మగుచున్నది. ఈ కార్యము భీముడు నిర్వర్తించనిచో ధర్మరాజే చేపట్టవలసి వచ్చెడిది. అట్టి కార్యము భీముడు చేపట్టి కథానాయకునకు సహాయభూతుడయ్యెను.

ద్రౌపదిని ఉపకీచకుల నుండి రక్షించుకొనుట స్వప్రయోజనము. నాయకుని సూచనచే అజ్ఞాతమునకు భంగము కలుగని రీతిని గంధర్వునిపేర కీచకుని గుప్తముగ వధించి ప్రధానాంశమునకు పటిష్ఠతచేకూర్చుట పరార్థము. నాటకములలో పతాక అన్వయ ముఖముగానే ఉపయోగించుట పరిపాటి. కాని ఇందు అన్వయ ముఖముగా కాక వ్యతిరేక ముఖముగ నుపయోగ పడుచున్నది.

---

1. పతాక : యద్వృత్తంతు పరార్థం స్యాత్ ప్రధానస్యోపకారకం
ప్రధాన వచ్చకల్ప్యేతసా పతాకేతి కీర్తితా....(నాట్యవేదము. 475)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గర్భసంధిః

ఉద్భేదస్తస్య బీజస్య ప్రాప్తిరప్రాప్తిరేవ వా
పునశ్చాన్వేషణం యత్ర సగర్భ ఇతి సంజ్ఞితః నాట్యవేదము 489.

బీజమున కుద్ఘాటనము. ప్రాప్తి యప్రాప్తి యన్వేషణ ముండుట గర్భసంధి. ఇందు బీజము ఉద్భేదనమును అనగా ఫలజననాభి ముఖ్య స్థితిని పొందును. అనగా బీజము ముఖసంధి యందు ఉత్పన్నమై ప్రతిముఖ సంధి యందు ఉద్ఘాటితమై గర్భసంధి యందు ఫలోన్ముఖ మగునని సారాంశము. ఇందు ప్రాప్తి సంభవావస్థ యుండును కాన అప్రాప్తి ప్రధానముగను. ప్రాప్త్యంశము అప్రధానముగను సూచింపవలెను. [1]ప్రాప్త్యాశ. పతాక లిందు నిర్వహింప బడును. పతాక వృత్తము ద్వితీయాశ్వాసమున ప్రతిముఖ సంధి యందే నిబంధింప బడినది.

కీచకవధ కాలము నాటికి పాండవు లింకను గడుపవలసిన అజ్ఞాతవాసము పదుమూడు దినములు మాత్రమే.

"ముందటి యట్ల యింక బదుమూడు దినంబుల మాత్రకున్ భవన్మందిర వాస మియ్య కొనం గదు తేరు మదీయ వాంఛ"-అని ద్రౌపది. "మాపురమును రాష్ట్రంబు వదలి పొమ్మెందైనన్"- అని పలుకుచున్న సుధేష్ణతో ననినది. అనగా వారి కార్యమింక పదుమూడు దినములు గడచిన ప్రాప్తించును. ఆ కార్యము అజ్ఞాతము గడిచి బయల్పడుట.

మొదటి రెండు ఆశ్వాశములు పదునొకండు నెలల పదునేడు దినములు తరువాతి మూడాశ్వాసములు పదుమూడు రోజులలో జరిగినది. కనుక యాశ్వాసములలో, కథా గమనములలో వేగమున్నది. నాటక కథాకాలము సంవత్సరముగా నాలంకారికులు జెప్పిరి. దానికిది యనుగుణమే.

---

1. ప్రాప్త్యాశా : యత్ర ప్రాప్తిర్యదా కాకచిత్ ఫలస్య పరికల్ప్యతే
భావమాత్రేణ తం ప్రాహుర్విభిజ్ఞాః ప్రాప్తి సంభవః. నాట్యవేదము 483

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింహబలుండు గంధర్వులచేత నొక్క
సతికి గానిట్లు ఘోరంపు జావు చచ్చె
నకట రిత్తకురిత్త మత్స్యావనీశు
లావుగోల్పోయె సూతకులంబు పొలిసె...(3-71)

ఇట్టి జనాపవాదము క్రిమక్రిమంబున సమస్తదేశంబుల నెరసి చెల్లుచుండె. అట్టియెడ దుర్యోధనాదులచే నియోగింపబడి చారులెందును పాండవుల జాడ నరయజాలక దుర్యోధనుని దర్శించి వారి ప్రయత్నము లన్నియు వమ్మయినవని తెలుపుచు ఒక సతికిగా జచ్చిన సింహబలుని వృత్తాంతము విన్పించిరి. ప్రాప్తింపబోవు ఫలమున కాటంకము. సతిద్రౌపది యనియు చంపినవారు గంధర్వుల నెపమున బాండవులై యుందురనియు. అంతన కీచకుడు, భీముడు, శల్యుడు, హలధరుడు సమబలులు. నలుగురు నెదుర్కొను భుజసంపన్ను లితరులు లేమిజేసి యా నలువురిలో నెవరు మడిసినను తత్కారకులును నా నలువురిలోననే యుందురనియు. కీచకుని జంపినవాడు భీముడై యుండనోపునని యూహించి దుర్యోధనునిచే వ్రతము భంగపఱచుటకై దక్షిణోత్తర గోగ్రహణములు నిర్ణయింప బడినవి. సమయాంబుధమును తరించి తీరము చేరబోవుచున్నామను నుత్సాహముతో నున్నవారికి దక్షిణ గోగ్రహణము అప్రాప్తిని సూచించుచున్నది. విరోధు లూహించినటులే యతనికి బాసటగా ధర్మరాజ, భీమ, నకుల సహదేవులు సుశర్మతో పోరుటకు యుద్ధభూమి చేరియున్నారు. అప్రాప్తి ప్రధానముగను, ప్రాప్త్యంశము అప్రధానముగను సూచింపబడుచున్నవి. నాటకము ముగియబోవు చున్నదను ప్రేక్షకుని మనోగతాభిప్రాయమునకు అవాంతరము అప్రాప్తియే ధృవీకరింపబడుచున్నది. ధర్మరాజు. భీమ నకుల సహదేవులు గూడ విరాటు ననుమతితో సుశర్మ నెదుర్కొన బోవుట యన్వేషణము. ఫలిత మేమగునో యన్న సందిగ్ధత. ప్రయత్నము వల్లతాత్కాలికముగా ఫలసిద్ధి కలిగినట్లు కనుపించినను అవాంతర మేదియో యొకటి వచ్చి సంపూర్ణ ఫలసిద్ధికి ఆటంకము కలిగించ వచ్చును. ఆ యాటంకమే సందిగ్ధత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిగర్తులు దండెత్తి వచ్చి గోవుల గొనిపోవు చున్నారన్న వార్త వినిన విరాటరాజు "యుద్ధానుక్రోధ శిఖా కలాపి వికటోద్యద్భ్రుకుటి స్ఫూర్తియై" (3-140) విరాటరాజు కోపము స్పష్టముగ జెప్పబడినది. సుశర్మచే బంధితుడైన విరటుని గని ధర్మరాజు "ఉగ్రరిపుల పాలుపడకుండ" విడిపింపు-అని భీమునికి జెప్పుటలో వ్యసనమున్నది. భీముడు పోరి సుశర్మను బంధించుటలో పట్టుదల, ఉద్రేకము పొడసూపు చున్నవి. దక్షిణ గోగ్రహణము కథలో ప్రముఖస్థానము వహించి నాయక ఫలమున కధికముగా తోడ్పడుచున్నది.

విమర్శసంధి :

గర్భ నిర్భిన్న బీజార్థో విలోచన కృతోఽధవా
క్రోధ వ్యసనో జోవాపి సవిమర్శ ఇతిస్మృతః.(నాట్యవేదము490)

గర్భసంధిలో సముద్భేదనము పొందిన బీజాంశ ఫలమును పరామర్శ మొనరించుట విమర్శసంధియగును. ఇది విలోభమున, క్రోధమున, వ్యసనమున నింక నితరమున ననుసంధానము కలదియగును. ఇట్లు విమర్శ సారభావము గుర్తించి నిర్వహణము నందుకొన వచ్చును. ఫలోన్ముఖమైన బీజార్థమేదేని యొక తీవ్ర విఘ్నముచే భంగపడుట జరుగును. ఫలప్రాప్తిని వాంఛించు నాయకాదులు క్రొత్తగా వచ్చిన యా విఘ్నమును తరించుటకు తమశక్తి నంతయు వినియోగింప వలసియుండును. అపుడే దానికి ఫలసిద్ధి చేకూరును 'విమర్శ' యనుపదము విఘ్నము లేదా సందేహము అను అర్థములందు ప్రయుక్తమైనదని చెప్పవచ్చును. నియతాప్తి. ప్రకర సమ్మేళన మిందు నిర్వర్తితము.

దక్షిణ గోగ్రహణ సమయమున విరాటునకు తోడుగ ధర్మజ, భీమ, నకుల సహదేవులు త్రిగర్తుల నెదుర్కొనుట కేగిరి. మరుసటి దినమున నూహించని విధమున సంభవమైన ఉత్తర గోగ్రహణమున కురువీరుల నెదుర్కొనుటకు మత్స్యనగరమున నెవ్వరును లేనందున చివరకు ఉత్తర కుమారునకు సారథియు లేమిచే బృహన్నల రథసారథిగా వెళ్లనవకాశము లభించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నది. ఇది యూహించని మత్స్యరాజు వీరలందరిని తరలించుకొని త్రిగర్తుం పైకి వెడలెను.

సారథిగా బయలుదేరిన అర్జునుడెపుడు రథికుడుగా నిశ్చయింప బడెనో, అపుడే ప్రతివీరుల ధైర్యము సడిలినది. అయినను వారిలో నొక సంతోషము గలదు. అతడు నిజముగా నర్జునుడయిన సమయ పాలన భంగము చెప్పి మరల పండ్రెండు సంవత్సరముల వనవాసము, ఒక వత్సరము అజ్ఞాతవాసము విధింప వచ్చునని. ఈతృప్తి ప్రతివీరులలో నున్నదిగాని ప్రేక్షకులలో లేదు. ద్రౌపదితో తనను సారథిగా నేర్పరచు విధము చూడుమని బృహన్నల చెప్పి నపుడే సమయపాలనము తీరినదని తెలిసినది గనుక.

ఉత్తరుని హాస్యకథ ప్రకరి :

ఫలం ప్రకల్ప్యతే యస్యాః పరార్థమైవ కేవలం
అనుబంధ విహీన త్వాత్ ప్రకరీతి వినిర్థిశేత్. నాట్యవేదము : 476.

ప్రకరీఫలము కేవలము ఫలార్థమై ప్రభవిష్ణువగును. దాని యందే వృత్తాంతాను బంధము నుండదు. ప్రకరిని అనుబంధ విహీనముగనే నిర్దేశింప వలెను. కేవలము ఫలార్థమే సర్వమనుష్ఠించునది ప్రకరి. ఉత్తరుని హాస్యకథ అర్జునుని నాయకత్వమున కుత్కర్ష నాపాదించు చున్నది. డాంబికములు పలికి యుద్ధభూమి కరుదెంచి కురుసేన గాంచిన వెంటనే యాతడు భయపడిన తీరు హాస్యజనకము.

"కని యుత్తరుడు గరుపా
టీన మేనును దలకు మనము జీచ్చవడిన చూ
పునునై త్రొట్రుపడుచు ని
ట్లనియె దిగులుసొచ్చి యాబృహన్నలతోడన్." ... (4-51)

"... వారలనే మార్కొనమి నిశ్చయ మట్లగుటన్, రయంబునం
దేరు మరల్పు ప్రాణములు దీపన మున్ వినవే బృహన్నలా" (4-55)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"దవ్వుల ఎఱిగిన బౌరులు
నవ్వుదురటె ! మేలు మేలు నను నగకు నీ
క్రొవ్వుఱుగ దేని దలపడు..." (4-71)

ఉత్తరుని భీరుత్వ మర్జుని నాయకుని జేసినది.

"వెఱవకు మన్నవోటు కురువీరుల తోడ నశక్యమేని న
త్తెఱగది యేల నీ కుడుగు తేరికి సారథి గమ్ము...
... ...
... ... శూరుల మొత్తము నుగ్గనేసెదన్." ... (4-52)

రథిక సారథులు స్థానభ్రంశము చెందిరి. సారథిగా వచ్చిన బృహన్నల. రథికుడుగా - అర్జునుడుగా - మారుట ముదావహము.

"ఇంక సురలకైన శంకింతునే భవ
ద్బాహు వప్రగుప్తి బలుపు కలుగ...." (4-162)

"...నాకుం బనియెయ్యది పనుపు మనిన"- అర్జునుని నాయకత్వమును ఉత్తరుడు అంగీకరించు చున్నాడు. ఉత్తరుని భీరుత్వము అర్జునుని నాయకుని జేయుటకును, దక్షిణ గోగ్రహణ యుద్ధముజూచి అలసిన ప్రేక్షక లోకమునకు వెంటనే కౌరవులతోడి అర్జునుని యుద్ధము విసుగు కలిగించవచ్చును. ఈ హాస్య కథ వారి మానసికోల్లాసమునకు తోడ్పడినది. పాండవులు బహిర్గతులగుటకు చక్కని యవకాశము. గోవుల మరలించుట ఉత్తరునకు స్వార్థమైనను, అర్జునునకు ప్రధానము కాదు. కురువీరులతో యుద్ధము చేయుట వారినోడించుట. ఫలితము గోగ్రహణము, అర్జునుడుగా ఎఱుకపడుట. కనుక నిది ప్రకరి. మల్లునితో యుద్ధము ప్రకరి. ఇది కేవలము విరాటరాజు వినోదము కొఱకు చేయబడినది భీమున కిందు స్వార్థమిసుమంతయులేదు. "నీదువేడ్కకని బెనగెద నేర్చినట్లు" (2-13) విరటునితో భీముని పలుకులు.

నియతాప్తి : నియతాంతు ఫలప్రాప్తిం యథా భావేన పశ్యతి
నియతాం తాంఫలప్రాప్తిం సుగుణాం పరిచక్షతే" నాట్యవేదము 464.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపాయ సంపత్తిచే ఫలప్రాప్తి నియతముగ గల్గుట భావించినపుడు నియతఫలప్రాప్తి యనవచ్చును. ఫలప్రాప్తి ప్రకర్షముగా నిందుండును. ఉత్తర దిశ గోవులు కౌరవులు వశపఱచికొనిరని విని ఉత్తరుడు వారి నెదుర్కొన పోవుట "కెట కలందేని సూతు నరయుదెందైన"—అని యనం ద్రౌపది తత్ప్రదేశమున నున్కి జేసి విని తద్వృత్తాంతము నిందిరతనయునితో మెత్తనిపలుకుల జెప్పె. "అతండు అజ్ఞాతవాస వత్సర మతీతంబగుట నిరూపించి"— "నన్నని యమించు నట్టి తెలుంగు గావింపుమనియె" అతడు సారథిగా నియమింప బడిన తరువాతి కార్యము సానుకూలమే. ఉపాయ సంపత్తిచే ఫలప్రాప్తి నియతముగ గల్గుట బావించుట.

నిర్వహణసంధి :

సమావయవ మర్థానాం ముఖద్యానాం సబీజ నాం
నానా భావోత్తరాణాం యద్భవే న్నిర్వహణం హితత్...

బీజ వికారావస్థా చతుష్టయముతో గూడుకొనిన ముఖ, ప్రతిముఖ, గర్భ విమర్శలనెడి నాలుగు సంధుల నానాభావ సముత్కర్ష కల యర్థముల సమాహార ముండుట నిర్వహణ సంధియగును. సబీజకముగా బీజము యొక్క ఉత్పత్తి - ఉద్ఘాటన - ఉద్భేదన - గర్భనిర్భేదము (భంగపడుట) లనెడి నాలుగు వస్థలతో కూడినవి. నానాభావోత్తరములు సుఖ దుఃఖాత్మకములైన హాస, శోక క్రోధాది భావములచే జనించి చమత్కారముతోకూడినవి. ఆ యాస్థలములలో వేరువేరుగా నున్నముఖాది సంధులలోనిప్రయోజనము పరస్పరము సంబంధించి యున్నట్లుగాని అవి యన్నియును ప్రధాన బీజముతో సంబంధించి యున్నట్లు గాని సుస్పష్టముగా భాసింపవు. వానికి గల పరస్పర సంబంధము నిశ్చయించెడి కథాభాగము నిర్వాహణ సంధి యనబడునని సారాంశము. కార్యఫలమును నాయకుడు పొందుట ప్రధానాంశము. అదియు నద్భుతావహముగ నుండును.

ముఖసంధిలో జెప్పబడిన సమ్యగుపాయ నిగూఢ వృత్తి - ఇందు స్పష్టమైనది. జనమేజయునకు సంశయ నివృత్తి. 'ఏమిగతి' తోప్రారంభింప బడిన వృత్తాంతము—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"... ... కుంతీ నందనులట్ల
త్యంత విభవ మెసగ బరిణయము నేసి సుహృ
త్సంతోషోజ్జ్వలు లైరి ... ..." (5-404)

కార్య ఫలాగమములు రెండు నీ పద్యమున స్పష్టమగుచున్నవి.[1] కుంతీ నందనులట్ల-అనుట ఆ విధమున బయల్పడి - అజ్ఞాత వాసము పూర్తిగావించుకొని - యని. ఇది కార్యము. పరిణయము నేసి - ఫలాగమము[2]- అని జనమేజయునిచే చెప్పించుట యతని సంశయము తీరినదని స్పష్టము జేయుటయే. సమయభంగము చేయవలయునని అహితులు యత్నించినను వీలుకాని రీతిని అహితుల కప్రభేద్యముగా సమయపాలన మొనరించుటయే గాక పాండవు లద్భుతావహముగా తద్విముక్తులగుట. ఫలాగమమైన ఉత్తరాభిమన్యుల వివాహము మరింత యద్భుతము.

ఉత్తమ కన్యయైన ఉత్తరను కులవధువుగా పొందుట యద్భుతము.

కీచకవధ, దక్షిణోత్తర గోగ్రహణములు లేనియెడల పాండవులు సంవత్సర కాలము పాటు అజ్ఞాతవాసము నెఱపి తదుపరి మేము పాండవులము సమయపాలనమునకై మీకొలువున మారు రూపమున మెలగిన వారమని చెప్పుకొనిన యెడల చప్పగా నుండెడిది. అందునూత్నత్వము లేదు.

---

1. కార్యము : యదాధికారికం వస్తు సమ్యక్ ప్రాజ్ఞైః ప్రయుజ్యతే.

తదర్థో యః సమారంభః తత్కార్యం ప్రతికీర్తితం. (నాట్యవేదము 477)

కథానాయక వ్యక్తులు సమ్యక్ప్రయోగ మొనరించు అధికారిక వస్తు సిద్ధికై యర్థమగు సమారంభము కార్యము.

2. ఫలాగమము : అభిప్రేతం సమగ్రం బప్రతి రూపం క్రియాఫలం

ఇతివృత్తే భవేద్యస్మిన్ ఫలయోగః ప్రకీర్తితః. (నాట్యవేదము 465)

అభిప్రేతమైన సమగ్ర క్రియాఫలము కథావృత్తమున ప్రతిరూపముగ సంభవించినచో ఫలయోగము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులు కొలువున్న నిజరూపముల ఉపవిష్టులగుట. ఉత్తరను వివాహమాడుమని అర్జునుని క్షేరగా కోడలిగా స్వీకరింతు ననుట - ఉత్తరాభిమన్యుల వివాహము - ముగింపంతయు నద్భుతమే. వీరము పార్యంతిక ఫలము శృంగారమున పర్యవసించినది.

కీచకవధ, దక్షిణోత్తర గోగ్రహణాదులు విడివిడిగా జూచినపుడు వేనికవి స్వతంత్రముగా సంబంధము లేనివిగా కన్పట్టును. కాని కీచకవధ లేనిది దక్షిణోత్తర గోగ్రహణములు లేవు. వీనిఫలితము విరాటరాజుకంటె పాండవులు పొందినదే యెక్కువ.

ఉత్తరాభిమన్యుల వివాహము తరువాత ఆవంశాంకుర మైన పరీక్షిత్తు జననమున కాధారమైనది. కుమారోదయము సూచించుట ఉత్తమ నాటక లక్షణము. అభిజ్ఞాన శాకుంతలము, విక్రమోర్వశీయములందు కుమారోదయాంతములే కృతము. కుమారోదయమును సూచించుట ఒక తరము కథను జెప్పుట. నిర్వహణమున నాయకుడు పొందుఫలములలో నిదియొకటి.

పంచసంధి నిర్మాణము కేవలము అభినేయ కావ్యములందే కాక శ్రవ్య కావ్యములందును మహాకవి కృతములగునపుడు సమన్వయ మగును. కావ్యమేదైనను ఇతివృత్త ప్రధానమైనది గనుక వస్త్వైక్యమును గూర్చు పంచావస్థలతో నిండియుండును. చక్కని నిబిడత్వమును కలిగించుటయే పంచసంధుల పరమప్రయోజనము. కావ్యకథకు పటిష్ఠత సిద్ధించును. పతాక ప్రకరులు కొన్ని కావ్యములలో లేకపోయినను దోషములేదు. బిందువే నిర్వహణ సంధి వరకు వ్యాపించి వాటి కార్యమును నెరవేర్చును. పతాక ప్రకరులు ప్రాసంగికేతివృత్తమునకు సంబంధించినవి. బీజ, బింద ఫలములు ప్రధానేతివృత్తమునకు చెందినవి. ప్రసిద్ధి నొందిన కొన్ని అభినేయ కావ్యము లందును ప్రాసంగి కేతివృత్తము నిబంధింప బడదు. అయినను వాటి సంపూర్ణత్వమునకెట్టివంటి లోపము లేదు. అధికారి కేతివృత్తమునకు సంబంధించిన బీజ, బిందువు, ఫలము ప్రధానమైనవి. బీజము, ఫలము నద్భుతావహము గావలయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ననుట మరువరానిది. బీజము నం దద్భుతము భావిలో జరుగు కథపై నాసక్తి కలిగించి పాఠకుని కావ్యోన్ముఖుని చేయును. అద్భుతావహమైన ముగింపు చమత్కార జనకమై సద్యఃపర నిర్వృతిని కలిగించి తద్ధితమును పాఠకుని హృదయమున స్థిరపడి లౌకిక జీవితము నందును సమన్వయ పఱచుకొని కార్యసాధకు డగుటకు దోహదమగును.

అనుబంధము.

(a) "విరాటపర్వరచనయందు తిక్కనార్యుడు నాటకమునకు వలయు సంధ్యాది లక్షణములను గూడ నొక విధముగ సమకూర్చి నాడని చెప్పవచ్చును. ఆయాపాత్రల కనుగుణంబులును, సంయుక్తంబులు, సక్రమంబులునగు సంభాషణముల మూలమునను, ఆయా సందర్భముల నామాటలాడు వారియొక్కయు, వినువారియొక్కయు నాకారేంగితములను, హావభావాదులను వర్ణించి నాటక కర్త యాయాసందర్భముల నాయాపాత్రలు చేయవలసిన పనులను (stage directions) రీతి నా పాత్రలను మనకనుల యెదుట బెట్టుచుండుట చేతను, రసానుగుణంబుగ వారి మనోవృత్తులను వివరించుచు నెక్కడికక్కడ నాయా పాత్రల కృత్యములను, చేష్టలను (action) పదములచే నతి స్వాభావికముగ వర్ణించి చూపుచుండుటచేతను తిక్కనార్యుడు తనరచనకు నాటకతా లక్షణ మబ్బునట్లు చేసియున్నాడు."

(ఆంధ్రభారత కవితా విమర్శనము : పుట 327 : కోరాడ రామకృష్ణయ్యగారు)

"విరాటపర్వము పాండవుల క్రియాపరతకు నాందిగను, దుర్యోధనుని విజృంభణమునకు భరత వాక్యముగను పరిణమించినది."

(తిక్కనగారి కవితా శిల్పము : పుట 223. డా. కేతవరపు రామకోటి శాస్త్రిగారు).

(b) A tragedy may be devided into three parts; the first sets forth the situation and is called the exposition. The second deals with definite beginning, the growth

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

and the vicissitudes of the conflict. The final section of the tragedy shows the issue of the conflict in catastrophe.

A well-marked play can be divided into five parts instead of three regarding construction. 1. A situation not yet of confict 2. Rise and development of conflict in which ...... advances on the whole till it reaches 3. the crisis on which follows 4. the decline...... towards 5. the resolution.

(Shakespearian Tragedy ... A. C. Bradley.)

1. "ఇట్టి ధ్వని కావ్యాన్ని నాటకంగా సమన్వయించి చెప్పడం ఆధునిక పండితుల్లో ఒక ఫ్యాషన్" అయింది. పంచసంధులను అందులో సమన్వయంచేసి పద్యాల్లో వ్రాసిన నాటకం అని ఒక క్రొత్తవింతగా చెప్పుకుంటున్నారు. కాని అది తిక్కన హృదయం కాదు. తిక్కన సంభాషణాధోరణి వ్యావహారిక సహజ వచో రచనా చాతురి ఇత్యాది లక్షణాలు బాహ్యంగా కన్పిస్తూ ఉన్నందుచేత నాటకం అని భ్రమపడి ఈ పాట్లు పడుతున్నారే గాని అసలు ఇది కావ్యంగానే ఉద్దేశించి వ్రాయబడింది. నాటకానికీ కావ్యానికీ సంధులవ్యవహారం మినహాయిస్తే వస్తునాయక రసాదులైన యితర లక్షణాలన్నీ సమానమే. అందుచే భ్రాంతికి ఎక్కువ అవకాశం వుంది. కాని ఆలంకారికులు ధ్వనిని కావ్యానికి నికషోపలంగా చెప్పారుగాని నాటకానికిగాదు. కనుక "ప్రబంధ మండలి అవడంచేత ధ్వని భూయిష్ఠంచేయడంచేత కవి దీన్ని కావ్యంగానే ఉద్దేశించాడనాలి. ఒక అపూర్వమైన ధ్వనికావ్యం నిర్మాణంచేస్తే దాన్ని ఆస్వాదించక, అందులో పంచసంధులున్నాయా, లేవా, నాటకమా, కాదా, అని విచారించడం నీవీమోక్షణ వేళాయాం, వస్త్రమూల్య విచారణం" అన్నట్లుంది. ఇంతచేసి కూడ కవి ఏమీ చేయని వాడువలె కనుపిస్తాడు.

తిక్కన సోమయాజి ఏకైక ధ్వనికావ్య ప్రణేత : పుట 106.
సాహిత్య కౌముది శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు. *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాటపర్వము — నాయకుడు.

ఉత్తమ కావ్యములలో వీర శృంగారములలో నేదో యొకటి యంగి రసము. ఇట్టి కావ్యములందు ప్రధాననాయకుడు ధీరోదాత్తుడు. "నయతి ప్రాప్నోతివృత్తం ఫలం చేతివా నాయకః" - అని నిర్వచనము. కథాశరీరము నంచంతను వ్యాపించి యుండువాడును, ముఖ్యఫలభోక్తయు నగువాడు నాయకుడు.

నాయకుని గుణములు :

"యశమును బ్రతాపమును గల్గి యలరువాడు
ధర్మకామార్థము లందుఁదగులువాడు
అతిధురంధరుడు, గుణాఢ్యుడైనవాడు
సరయఁగా నిల నాయకుడనఁగ జెల్లు"[1]

వీర శృంగార రసనాయకుడు ధీరోదాత్తుడు.

"భూరి బలాఢ్యుడు, బహు గం
భీరుడు, నవికత్థనుండు, వీరుడు కరుణో
దారుడు, రుద్ర సమండిత
ధీరోధాత్తుండన బడు ధీమహితులచే."[2]

ధీరోదాత్తుని మాయాకృత్యాదుల వలననే రసస్ఫూర్తి కలుగు చూడవలెను. ధీరోధాత్తుడు సర్వనాయక శ్రేష్ఠుడు. గావున పరిబంధము తద్విష యకమైనచో సర్వశ్రేయము. కావ్య ప్రయోజనములలో నుపదేశము కూడ నొకటి. కావున ధీరోదాత్తుని వంటి యుత్తమనాయకుని గుణ వర్ణనము గావించినచో కావ్యపఠితలకును, శ్రోతలకును నట్టివానివలె సత్పథమున సంచరించ వలెనను 'సముచితోద్బోధము' కలుగును.

---

1. 2. నాయక ప్రకరణము - ఆంధ్రప్రతాపరుద్ర యశోభూషణము
—చెలమచెర్ల రంగాచారి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాయలు మహాచక్రవర్తి. అతని చక్రవర్తిత్వము రాజనీతి యందు ద్రష్టవ్యము. ఆయన స్వభావము–

“నీతిందాన (రాజే) దలంచి చేయ పనిగాని కాకపోనీ”– యనగా నితడు స్వాయత్త సిద్ధి. నాయకుడు స్వాయత్త సిద్ధుడైయుండ వలయు ననుట.[1] ఇతరుల యాధిపత్యమును సమ్మతించువాడు గాదు. అట్టివాడు కథానాయకుడు. విరాటపర్వమున భీమార్జునులు ప్రధాన పురుషులు. వీరిలో ప్రధాననాయకుని నిర్ణయించుట ప్రస్తుతాంశము.

భీముడు

‘ధజర్మరాజు భీముదేవిధముగా విరాటుని కొలుచువాడు’–అని అనగానే పనియందునియుక్తుడగును అని విచారించు సందర్భమున నాతని భుజబలము నుగ్గడించుచు—

“నితడు పుట్టిన కోలెను నెసకమెసగ
దర్పమునన వర్తిల్లు నుదగ్ర మూర్తి
యకటా యొరు చిత్తమున కెక్కునట్లుగాన్
మెలంగి యే విధంబునఁగొలుచు వాడు.”—

అని వ్యక్తము చేయుటలో భీమసేనుడు సేవావృత్తి నెఱుంగని వాడని స్పష్టము. ఒరుల చిత్తమున కెక్కునట్లుగ మెలగ వలయునన్న అణకువ యవసరము. అనగా సేవావృత్తితో కూడిన విషయము. దర్పమున వర్తిల్లు నుదగ్రమూర్తి యనుటచే నాధిపత్యము వహించగల అధిపతి నాయకుడు. మల్లుని తోడి భీముని యుద్ధమతని భుజబలమును చాటుచున్నది. “మహాబలు పట్టి యాజెట్టి నెట్లన గెల్చిన మత్స్యపతి మెచ్చి తనకిచ్చిన ధనంబులచ్చటి యర్థ జనంబులకిచ్చి”– మసిబట్టచే కప్పబడిన మాణిక్యము కాంతుల నీనుకీతి విధి వైపరీత్యమున సేవావృత్తిలో నియమితుడైననుఁబై వాక్యమాతని బాహాసంపదను, దాతృత్వమును సూచించుచున్నవి.

1. ఆముక్తమాల్యదా సౌందర్యము – డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచకుడు ద్రౌపదిని విరాటుని సభలో "తలపట్టి తిగిచి మహోగ్ర వృత్తి గొంకు కొసరించుకయు లేక కూలఁదాచె" అట్టి సమయమున

"తానును నన్నయు నయ్యా
స్థానమున నుండి పవనతనయుండసహ్యం
బైన మనోవల్లభ యవ
మానము నాసింహబలుని మదజృంభణమున్."– కనుగొనెను.

"కనుగొని కోపవేగమున కన్నులనిప్పులు రాల నంగము. గ్గనలగ" (2-133) "నేలయు నింగియుఁదాళముల్ గాఁ జేసి, యేపున రేగి వాయించి యాక–" భీము డతి భయంకరాకారత నతిశయిల్లె" (2-134)

భీముడిట్లు భయంకరాకారుడగుటకు కారణమేమి ? మనోవల్లభ యసహ్యంబైన యవమానమును కనులార గావించినందున. అనగా చూచి సహింపరానిది. ఇది కేవలము నిజ వల్లభకు సంభవించినది కనుకనా ? కాదు. ధర్మబద్ధమైన యేస్త్రీకి జరిగినను నింతయే. ఎవడెవరి యెడల జేసినను క్షమింపరానిది. భర్త భరించువాడు. తన కేమియు పట్టదన్నట్లు మిన్నకుండిన మానవ ధర్మము సమ్మతింపదు. అందులకే రౌద్రిమూర్తి యగుట. ధర్మమునకుఁజేటు కలుగుచున్నది. ధర్మరక్షణార్థము తద్ద్రోహిని వధించుట యార్యసమ్మతము. "పారపుధర్మమున్ విమల సత్యము బొంకుచే బాపముచే జెడుబారినదైన యవస్థ దక్షులెవ్వారలది యుపేక్ష జేసిన వారల జేటగు గాని"–భీముడు దక్షుడు గనుక ఉపేక్షించుట లేదు. తత్పరిణామమే కీచకవధ ధర్మార్థకామము లందు దగులువాడు నాయకుడు. అన్న శాస్త్రవాక్యమున కిచ్చట అర్థము లభించుచున్నది.

పరాభవింపబడిన నాటి రాత్రి ద్రౌపది "మహానస గృహంబున సుప్తుండైన వృకోదరుని కడకు" వెళ్లినది. పాండవులేవురు విరాటుని కొలువుననే యున్నవారు. ఇతరులను గురించి యాలోచింపక యొక్క భీముని కడకే వెళ్లినది ద్రౌపది మనమున కార్యసాధకుడాతడనియే యభిప్రాయమున్నటులే గదా ! కావున నాయకుడు కార్యసాధకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీచక వధయు నొరు లెరుగకుండ గూఢముగా నుపాయముతోఁ జేయ బడినది. ఈ ఉపాయమాలోచించినవాఁడు భీముడు. ఒక్క కీచకునే గాక యుప కీచకులనందఱిని యాహుతి గొన్నదావాగ్ని భీమసేనుడు.

భీముని నాయకత్వము మరల దక్షిణగ్రోహణసమయమున నవసరమైనది. అందును ధర్మరాజు నకుల సహదేవులును భీముడు నుండగా సుశర్మచే బంధితుడైన విరాటుని విడిపించుటకు ధర్మరాజు భీమునే నియోగించెను. విరాటుని బంధవిముక్తుఁ జేయుటయే గాక సుశర్మను బంధించి. విరాటున కప్పగించెను. ఈ విషయమునను ధర్మము కొఱకే పోరాటము. సుశర్మ యన్యాయముగా విరాటుని గోవులఁ బట్టుకొనెను. అప్పటికి పాండవులు విరాటు నాశ్రయమున నున్నవారు. అధర్మమున దాడిచేసిన సుశర్మను బంధించుట యుక్తమే. ప్రజాక్షేమమునకు కంటకప్రాయుడు కనుక. అదియును భీముని వలననే జరుగుట యతని నాయకత్వమును నిరూపించును.

కీచకుని వధానంతరము ద్రౌపది "నీయుత్తమ నాయకత్వ" (కీచకుని వధకు మాత్రమే) మెఱిగి నిను గొని యాడ నేనెంతదాన -ననుచు నతని ధైర్యమహిమ. గౌరవంబు. సాహసంబు, కడిమి సొంపుల నుగ్గడించినది. కావున నాయకుడు భీముడు.

కానీ భీముడు నాయకుడుగాడు. ఎట్లు? అతడు నాయకుడని నిరూపించు సాక్ష్యముల కంటె, కాడను ఋజువులే ప్రబలమైనవి. నాయకుడు స్వాయత్త సిద్ధి గదా! భీముడు ధర్మజునాజ్ఞాబద్ధుడు. ధర్మరాజు మాటగానే విరాటుడు వలలుని మల్లునితో యుద్ధమునకై పిలువ బంపెను.

"అవనీ వల్లభుండమ్మల్ల ముఖ్యుంజూపి యితని తోడి. యుద్ధంబునకు సన్నద్ధుండవు గమ్మనక నతండును ధర్మతనయు కనుసన్న గనుంగొని", కనుసన్న కనుగొను టెందులకు? అనుమతిగొనుటకే.

కీచకవధ ఘట్టమునను నిజవల్లభకు జరిగిన పరాభవమును గనుగొ రుద్రుడయ్యెను. "కీచకుని గిటడగింప నచ్చేరువ నున్న యున్నత వృక్షము వీక్షించి యానము పల్లటిల్ల ధర్మతనయుంగనుంగొనిన"-కీచకుని గిటడగిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దలచినది తాను. ధర్మరాజుఁ జూచు టెందులకు ? అతఁడేమి సూచించునో యనియే గదా! అనగా స్వతంత్రించి యనుకున్న కార్యముఁ జేయలేనివాఁడు, పరాధీనుడు నాయకుఁ డెట్లగును ?.

"వలలుండెక్కఁడఁ జూచె! నొండెడన నేవ్యక్ష్మజముల్ పుట్టవే!
ఫలితంబై వీరశాఖలొప్పఁగ ననల్పప్రీతిసంధించు చున్.
విలసచ్ఛాయ నుపాశ్రిత ప్రతతికిన్ విశ్రాంతి గావింపఁగా"
గల యీ భూజము : వంటకట్టియల కై ఖండింపఁగా నేటికిన్. (2-136)

కీచకునివధ రహస్యముగా జరుగవలయునని సూచించినది ధర్మరాజు గావున నిదియు స్వాతంత్రముగా నొనర్చినఁ గార్యముగాదు.

సుశర్మచే బంధితుడైన విరాటునిఁ జూపి.—

"ఇతని యాశ్రయమున మనమెల్ల బ్రదికి
యున్నవారము గావున, నుగ్రరిపుల
పాలువడకుండ విడిపింపఁ బాడి యితని
నెయిదు మెయిదుము రథరయ మెసకమెసగ" (3-203)

అని ధర్మతనయుడుఁ జెప్పి నంతననే భీముడు విరాటుని బంధవిముక్తుఁజేయుటకై "సాలవృక్షముచే శత్రుసైన్యము నుగ్గుజేసి సుశర్మఁ బదిలంబుగ నడిచి విరాటుని విడిపించెద ననగా"— తరువు వెసఁ బెరికి గొన్న వృకోదరుడని యెఱుగకున్నె కావున లోకసామాన్యమైన యుద్ధము జేయుమనగా అను "పలుకంకుశ యంబు గ్రకియంగుదియించి"— భీముడు మదపుటేనుగు. ధర్మజుడు మావటీడు ఏనుగెంత మదించినదైనను మావటీని యంకుశమునకు లొంగును. ధర్మజు నాజ్ఞాబద్ధుడై కీచకవధ, సుశర్మ బంధనము గావించెను. సైన్యాధక్షునివలె; చతుర్థ, పంచమాశ్వాసములందు భీమ ప్రసక్తియే లేదు.

అర్థప్రకృతులయిదింటిలో కార్యమును సంఘటించువాడు పతాకనాయకుడు. నిర్విఘ్నమున కార్యసాఫల్యమునకు తోడ్పడిన వాడు భీముడు— (నియమిత కాలానంతర మజ్ఞాతము నుండి బయల్పడుట కార్యము) కనుక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పతాక నాయకుడుగా నిర్ణయింపవచ్చును.

అయిన నాయకుడెవరు : తరువాతి కార్యదక్షుడు.

అర్జునుడు.

చతుర్థాశ్వాసము వరకు అర్జునుడు పేడి రూపమున కన్యలకు నాట్య గఱపువాడు. కౌరవులుత్తర దిక్కుననున్న గోవుల నపహరించిరన్న వార్తను గవాధ్యక్షుడు వచ్చి యుత్తరునకెఱింగించెను. సారథి లేడని చింతిల్లుచున్న యుత్తరునకు బృహన్నల సారథ్యముఁజేయగలడని జెప్పి యొప్పించినది ద్రౌపది. ఉత్తరుడు కురువీరుల జూచి భయమంది వెనుదిరిగి పరుగిడువరకు బృహన్నలసారథియే. తరువాత రథికుడు.

'వచ్చిన వాడుఫల్గునుఁడవశ్యము గెల్తుమనంగరాదు' అని భీష్మునిమాట అతని శౌర్యమంతటిది. పరశురాము నెదురు నిలిచియుద్ధ మొనర్చిన భీష్ముని మాట యిది. శత్రువులకు భయంకరుడైనవాడు నాయకుడు. మేటికురువీరుల నందరిని యొక్కరుడ జయించుట యతని నాయకత్వమును నిరూపించుచున్నది. ఉత్తరగోగ్రహణమున నాయకుడు పొందిన ఫలము కౌరవవిజయము. భవిష్యద్విజయమునకు సూచన. తదనంతరమున ఉత్తర కన్యను అర్జునుడు కోడలుగా బొందుట అభిమన్యుడర్జునుని కుమారుడు. ఫలమర్జుననకు లభించినట్లు. ఫలభోక్త నాయకుడు. కనుక నర్జునుడును నాయకుడు.

కాని వనవాస అజ్ఞాతవాసములు అర్జునుని స్వయంకృతములు కావు. ధర్మరాజు జూదమాడుటయే. అదియునుంగాకఁదమ్ములను భార్యనుగూడ పణముగ నొడ్డెను. వారిపై సర్వాధికార మతనికున్నది. వారతని యేల్బడి లోని వారు.

ధర్మనందనుడు విషణ్ణ హృదయుండై 'ఇప్పాటెంచగలదె యొరులెవ్వరికిన్'-అని దగ్గుత్తిక వెట్టి దుఃఖపరవశుడుగాగ ధౌమ్యుడతని నోదార్చెను. ఆసందర్భమున భీముడు___

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"భవదాజ్ఞా దృఢబంధ సంయమిత శుంభద్వేగమై కాకనా
డవ లీలన్ మన యర్జున ద్విపముఁగోగ్రహావేశదుర్దాంత ద
ర్ప విలాసోద్భట భంగి నేపడరి కౌరవ్యాంబుజశ్రేణి జ
క్కుఁవడం జేయదె...... " అని పలుకుటలో

నర్జునుడును ధర్మజునాజ్ఞాబద్ధుడని స్పష్టము.

ఉత్తరగోగ్రహణమునకు తరలునపుడు నగ్రజుని సంప్రదించ లేదు. స్వతంత్రముగా వెళ్లి విజయముతో దిరిగి వచ్చినవాడు. కావున స్వాయత్త సిద్ధి గలవాడు. నాయకుడు. యౌగంధరాయణుడు, చాణక్యుడాదిగా గలవారు, రాజు అనుమతి లేనిదే తమకు తోచినట్లు చేసినవారు. అంతమాత్రమున వారిని నాయకులన లేముగదా; 'రాజనప్రతికార్యమును తానే జేసి కొనడు. అతడాజ్ఞా రూపమున నుండును. యుద్ధము లందు కొన్నిచోట్ల ముందుండి తానే సైన్యము నడిపించును. ఇది యాంధ్రోక్తి యధార్థనామ - అన్న 5వ ఆశ్వాసమందువలె' (ఆముక్త మాల్యదా సౌందర్యము : నిర్మాణ మార్మికతా దర్శనముP 131). మఱి కొన్న చోట్ల చమూపతుల కాజ్ఞలిడి పంపును. వారు యుద్ధము జేసి విజయముతో దిరిగి వత్తురు. ఇట్టి పట్ల నాయకులు చమూపతులా ? వారికి స్వాతంత్ర్యములేదే ! రాజాజ్ఞకు బద్ధులు" బద్ధుడునాయకుడెట్లగును ? అర్జును డట్టివాడు. ఉత్తర గోగ్రహణమున వెళ్లమని ధర్మతనయుని ఆజ్ఞలేదే! ఆ సమయమందున నగరునందు కూడ లేరు - అనవచ్చును. ఎపుడేవిధముగ ప్రవర్తింపవలయునో ఎట్లు ప్రవర్తించిన యగ్రజునకు సమ్మతిగ నుండునో యెఱింగినవాడు గనుక నట్లుచేసెను. రాజు హృదయము నెఱింగిన సచివుడెల్ల వేళల రాజాజ్ఞ కొఱకెదురు చూడడు. కనుక భీమార్జున నకుల సహదేవులు సైన్యాధక్ష సచివాదుల వంటివారు.

(i) "...ఈప్సిత కార్యము నేయగా విచారమ్మున నున్నచో
నసుర రాజ తనూభవుఁజూచి యిట్లనున్...."

(ii) "మనమొక యేపురమిా యంగన...... యిద్దినంబులు గడపంగ దెఱగెయ్యేడిదో ......" అని అర్జునునితో విచారించిన అతడు ధర్మదేవత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరమున నెట్లున్నను ఇతరు లెఱుగరని పాంచాలి. చేవె మత్స్య, సాళ్వాదీ దేశంబులు జెప్పి 'వానియందు మీకుం జూదం బోలినయెడఁదగిన చందమున నిలుచువారము - అని పలుకుట సచివత్త్వము. ఉపాయము తోచినప్పుడు సూచించువారు మంత్రిలు 'మీకుంజూద బోలిన' యనుటలో మాకుఁదెలిసిన దేశంబులవి. వీటిలో మీకిష్టమగు నెడ నిలుచువారమనియేగదా! ధర్మజునకే ప్రాధాన్యము.

అభిమన్యుడర్జునుని కుమారుడు. ఉత్తరను వివాహమాడుటచే ఫలము అర్జునునకు దక్కినట్లు - అనినను దానినిట్లు వ్యతిరేకింపవచ్చును. జూద మాడి నది ధర్మరాజు. మరి సోదరులను, భార్యను ఎందుకు పణముగ బెట్టెనన నేమందుము? వారిపై నతని కధికారము గలదు కనుక, వారిని తన సొత్తుగ భావించుచున్నవాడు గనుక, అదియునుగాక అభిమన్యుడు తనకు పుత్రుడే. వంశమునకు ఆధారముగ నిలచినవాడు. అది సామూహికమైనదే. అభిమన్యుని వివాహము ధర్మజు నాధిపత్యముననే జరిగినది. కావున అర్జునుడు నాయకుడు గాదు.

తరువాత ప్రముఖుడు ధర్మజుడు. చతుర్థాంకమునందు దప్ప ప్రతి యంకమునందును ధర్మజుప్రవేశమున్నది. ప్రథమాశ్వాసాదితో దుఃఖపరవశు డైన ధర్మరాజు నోదార్చుచు ధౌమ్యుడు "ధర్మ నిరూపకత్వమున ధైర్యము నన్ మహనీయవృత్తి సత్కర్మ విధిజ్ఞతం జతురతా మహిమన్ దృఢ బుద్ధి నెవ్వరున్ ధర్మరాజు సాటిగారనగ ధాత్రి ప్రసిద్ధుడ..." అని నిపుణ సత్క ర్మాచరణము, దృఢ బుద్ధి - ధీరోదాత్తుని లక్షణములు. సన్యాసి వేదమున విరటుని కొలువు కూటమునకు వచ్చుచున్న ధర్మరాజుఁగాంచి విరాట రాజను కొన్న తీరు గమనింపదగినది.

"జగముల నెల్లను నేలగఁజాలు తేజమా, మువ్వురి తోడిఁజోడియగు మూర్తి" (1-184)

అతడు కేవల మొక రాజ్యమునకు మాత్రము నాయకుడుగాదు. జగములకే నాయకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మూర్ధాభిషిక్త వర్గంబుఁ దనదు
చరణ యుగ్మంబు గొలిపింప జాలు సార్వ
భౌమ పదవికిఁ దగియెడు భంగివాడు" (1-185)

అతడు సామాన్య రాజు గాదు. రాజులకు రాజు. సార్వభౌమపదవికి తగినవాడు. ద్వితీయాశ్వాసమున ద్రౌపది మహానసశాలలో భీమునకు తన పరాభవము నెఱింగించి తనపతులు ఇతరుల ఏలికలో నుండవలసి వచ్చినందులకు దుఃఖించుచు ధర్మజు మహాత్మ్యమును కీర్తించిన తీరుదాత్తము.

"ఎవ్వాని వాకిట నిభమద పంకంబు రాజ భూషణ రజోరాజినడంగు"
(2-191)

ఈతని పద్య మతని సార్వభౌమత్వము. వినయము, దాతృత్వము, శీలములను మహోన్నతముగా చాటుచున్నది. ప్రజానురంజకుడైన ప్రభువు లక్షణములివి. అతడు 'కేవల మర్త్యుడే' సామాన్య మానవుడు గాదనుట. సామాన్య మానవుల నుండి భేదించి తన విశేష సామర్ధ్యముచే పసుగురనొక్కదారిలో నడిపించు వాడే నాయకుడు. ధర్మరాజు నాయకత్వమును నిరూపించుటకీ యొక్కపద్యము చాలును.

ఈత డజాత శత్రుడు మహిఁదగ దిగ్విజయంబునేసె వి
ద్యాతి శయార్థి వాసపు మహాసన మైనను నెక్క నర్హుడు
ద్ద్యోతిత మూర్తిఁ గౌరవ కులోద్వహుఁ డార్య నికాయ సంతత
ఖ్యాత చరిత్రుఁ డీ చిఱుత గద్దియకుం దగడే నరేశ్వరా. (V-331)

పై నుదహరించిన పంచమాశ్వాసము నందలి యర్జునుని పలుకులు ధర్మరాజు సార్వభౌమత్వ గరిమకు నివాహలు.

ధర్మరాజు నొక్కడు మహత్త్వగుణములు కలిగి యుండుటకాదు. అతడెచ్చోటి నిలచునో నక్కడి ప్రజలలో నా మహత్త్వగుణము లలవడునని భీష్ముడు ధర్మతనయుని పొగిడినతీరు గమనార్హము. ప్రజలను సన్మార్గులను జేయును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"బ్రాహ్మణ భక్తియుఁ బరహితశక్తియు......
......నక్షీణ పుణ్యదోహలుఁడు ధర్మ
సూనుఁడున్న దేశంబునఁ మానవులకు" (3-102)

ఉత్తరను పాణిగ్రహణము జేయుమని విరాటుడు అర్జునుఁగోరగా నతడు తన కుమారుడైన యభిమన్యుడు స్వీకరించునని చెప్పెను. ఆసమయమున విరాటరాజు—

"అర్జునుని వియ్యమనియెడు నంతికంటె
గడుఁబెంపు నాకెయ్యది కార్య
నిశ్చయంబు ధర్మతనుభవుండానతిచ్చు
వాడు మనమెల్ల వారుఁగావించు వార మదియు" (5-365)

"మన మెల్లవారు గావించువారము"— అని విరాటరాజు నుడివెను. అనగా నతడు చెప్పునట్లు చేయువారమని, అతని యాధిపత్యమునకు సమ్మతించు వార మనుచున్నాడు. కనుక వారి నాయకుడు, వారిని నడిపించువాడు ధర్మరాజు.

ఉత్తరాభిమన్యుల వివాహ సందర్భమున "లగ్నం బాసన్నంబయ్యెనని ధర్మతనయున కెఱింగింపంబనిచిన" అభిమన్యుడర్జును కుమారుడైనను నతని కెఱింగింపక ధర్మరాజునకెందులకు తెలుపవలెను? 'అతండు తనుజ సహితం బుగా ... విరాటు మందిరమున కేతెంచి'— ధర్మరాజు తనుజాదిగాగలవారి నందరిని విరాటుమందిరమునకు నడిపించెనన్నమాట. అభిమన్యునకు శృంగారంబు నేయించి భద్రగజారూఢుంజేసికొని - అభిమన్యునకు పెళ్లి కుమారునకు తగిన శృంగారము తాను చెంతనుండి చేయించి భద్రగజారూఢుంగా జేసికొని వచ్చెనట. ఇక్కడెక్కడను అర్జునుని ప్రసక్తియే లేదు. భీమాదులలో నతడొక యనుజుడు. అంతియే కావున నిట ఫలశ్రోక్త ధర్మరాజు కూర్పు వారనజులు. ముఖ్యముగ భీమార్జునులు. అనుజులడు గడుగునను అగ్రజుని యాజ్ఞాబద్ధులు గనుక నతని యాజ్ఞాపనముల నెరవేర్చి యుండవచ్చును. సంఘర్షణ ధర్మాధర్మములకు, అధర్మమును జయించిన ధర్మతనయుని నాయకుడనుటుచితము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమయ పాలన భయమును ధర్మరాజునకున్నంత తక్కిన వారి కున్నట్లుతోచదు. భీముడు కీచకుని వధింప దలచినపుడు వ్యంగ్యముగా సమయ పాలనమును గుర్తుచేసెను. ద్రౌపది రాత్రివేళ భీముని వంటశాలలో గలిసి కొన్నప్పుడు 'మీ యన్న పరాక్రమంబు వలదన్న నొకోదయమాలితక్కటా' (2-166) యని ప్రశ్నింపగా నతడు గుర్తింపజేయకున్న జరిగిన కార్యము వలన మనము పాండవుల మని గుర్తింపబడెడి వారముగదా ! అని అను టలో ఆవేశమున భీముడు సమయపాలనము మఱచెనన్న మాటయే గదా! తృతీయాశ్వాసములో విరాటుడు సుశర్మచే బంధితుడు కాగా నాతనిని మంద లింపుమని భీమునకాదేశమిచ్చెను. భీముడట సాలవృక్షము పెకలించి దానిచే శత్రు సంహారము చేయుదు ననగా నట్లుచేసిన భీముడని గుర్తింతురు. గనుక సాధారణమైన పద్ధతిలో యుద్ధము జేయుమనెను. ఈ పనులు ముఖ్యకార్యము నకు భంగకరములు కాక వారించుట. ముఖ్యకార్యమునందు ధర్మరాజునకు దీక్ష యొక్క దీక్షా దక్షుడే నాయకుడు.

కాబట్టి భీమార్జునులు అంగ ఉప కథానాయకులుగా, ధర్మరాజు అంగి కథానాయకునిగా నిర్ణయింపవచ్చును. భీముడుద్ధతుడు-కీచకవధలోని రసము రౌద్రము. అర్జునుడు ఉదాత్తుడు-ఉత్తర గోగ్రహణమునందలి రసమువీరము. ఈ రెండు కథలు పతాకా ప్రకరులుగా గ్రహించినచో వీరు ప్రాసంగిక కథా నాయకులనవచ్చును. న్యాయమునకు ఈ పరిగణన అసమంజసమే. ప్రాసంగిక కథానాయకులితరులు. సుగ్రీవుడు పతాకా నాయకుడు. జటాయువు ప్రకరీ నాయకుడు. ఇక్కడ ఇతరులుగారు. కాని సంస్కృత నాటకములలోనే ఈ విష యము కుదర లేదు కనుక, ఈ వివేచన క్లిష్టకల్పనమే రాజు ప్రతిసారియు తనపని తానే చేసికొనడు. అర్హులను నియోగించును. ఫలాఫలములు నాయకు నివి దప్పవారికి జెందవు. అట్లే ఇక్కడ భీమార్జునులన్య కథానాయకులగుచునే ప్రధాన నాయకత్వ సిద్ధి ధర్మరాజునకు కట్టబెట్టుచున్నారు. ఇదే సమంజస మార్గము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయ ప్రకరణము

కవితా శిల్పము

1. సంస్కృతాంధ్ర భేద పరిశీలనము

సంస్కృతాంధ్ర భారతములను ప్రత్యేకించి విరాటపర్వమును డా. యస్వీ. జోగారావు, శ్రీయుతులు కోరాడ రామకృష్ణయ్య, కాశీభట్ల వ్యాసమూర్తి గారలు. తదితరులు భేద సాదృశముల పరిశీలించి బాగోగుల నిర్ణయించిరి. ఇందలి భేదములు తెలుఁగు కావ్యము నెట్లు నాటకీయముగ మార్చినవో, సాదృశములచే సంస్కృత భారతమునందు నాటకీయపు ఛాయ లెట్టివో గమనించుటయే నే నీపరిశీలనమునకు బూనుకొనుటలోని ముఖ్యోద్దేశము తెనుగు భారతము వినిర్మాణమే[1] గాని యథానువాదము కాదు గదా! కావున నెడనెడ నున్న భేదముల కొక ప్రత్యేకత యుండును. ఆ ప్రత్యేకత కవి నాగరికపు చందము దెలుపు నాటకీయత యనియే ఇందలి సారాంశము.

ఆశ్వాసక్రమము ననుసరించి యిందలి భేద సాదృశ్య పరిశీలన గావింపబడును. ద్వితీయాశ్వాసము భూమిక యందే యనుశీలింప బడినది.

ప్రథమాశ్వాసము

సామాన్యముగ ననువాదకుని పని మూల విస్తృతిని కుదించుట. మూల క్లుప్తతను వర్ణనా ముఖమున విశదీకరించుట. మూలము కొన్నిచోట్ల గర్భిత సౌందర్య పరకము కాగా తిక్కన దానిని విస్తరించి వ్యాఖ్యా ప్రాయముగ వర్ణించును.[2]

---

1. "తెనుగు బాస వినిర్మింపు దివురుటయు..." భారతము (1-18)
2. అనుశాసనికపర్వ పీఠిక : కథానువాదము - డా. తుమ్మపూడి కోటీశ్వరరావు గారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాటపర్వమున మూలమును విస్తరించుటయే జరిగినది. కథా ప్రారంభమే తన్నిరూపకము. సంస్కృతము కథా కథన పద్ధతి. ఇతిహాసపు ధోరణి.

సంస్కృతము : కథం విరాటనగరే మమ పూర్వ పితామహాః
అజ్ఞాతవాస ముషితా దుర్యోధన భయార్దితాః ... (1-1)

తెలుగు : జనమేజయుండు వైశంపాయనునకిట్లనియె.

మహిత సముజ్జ్వలాకృతులు మాన ధనుల్ జనమాన్యు లంగనా
సహితము గాగ నేమిగతి సమ్య గుపాయ నిగూఢ వృత్తిమై
నహితుల కప్రభేద్యముగ నా పదుమూడగు నేడు మత్పితా
మహులు చరించి రంతయు గ్రమంబున నా కెఱుగంగ జెప్పుమా.

సంస్కృతము నందలి "దుర్యోధన భయార్దితాః"- అనుమాట కంటె "సమ్యగుపాయ నిగూఢ వృత్తిమై నహితుల కప్రభేద్యముగ"- అనుటయే బాగున్నది. ప్రారంభమే నాటకీయముగా నున్నది. ఊహించుటకు వీలుగాని కథా వస్తువును స్వీకరించి పొసగని విషయము లెట్లు సంభవ మగునని ఆయువు పట్టుపై ప్రశ్న వేయుటచే సమస్యతో ప్రారంభ మగుచున్నది. కనుక నది యెట్లు పరిష్కరింప బడునో చూడవలయు నను యుత్సుకత జని యించును. ప్రశ్నలో చమత్కారము ధ్వనించు చున్నది. ఈ నాటకమునకు ప్రేక్షకులు ఆంధ్రావళి. ఆంధ్రావళి మోద మందగ - అనియే గదా తిక్కనగారు నుడివినది.

కేవలము దుర్యోధనుని భయము వలన ననుటచే పాండవుల భీరుత్వమే వ్యక్త మగునని కాబోలు తిక్కనగారు తెలుగునందు పాండవుల కుపయోగించిన విశేషణములు వారెచట నున్నను దాగ లేరను విషయమును స్పష్టము చేయు చున్నవి. ముఖ్యముగా "అంగనా సహితముగాగ" అను వలననే పట్టి సంశ యము జనమేజయునకు కలిగినది. "దుర్యోధన భయార్దితాః"- ప్రయోగము "మాః సప్రకన్యంగన్మధుకరపటలీ" (3-77) పద్యమును తాకుచున్నది. సా(మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్యాధినేత వర్ణనమిది. ఆ యధినేతృత్వము దక్క వలయునన్న పాండవుల యజ్ఞాతమునకు దప్పక భంగము కలిగింప వలయును. అట్టి ప్రియత్నము చేయువాడు దుర్యోధనుడే. అంతటి వైభవము ననుభవించు వాడు గనుక. అతని వలన కలుగు నపాయమునకు భయపడి యని వ్యాసుని యుద్దేశమై యుండును.

2. ఒక నాడేమును నాపదలకు విడుమర గాంచి విప్రులం జుట్టల బె
ట్టుకొని సుఖముండ బడయుద మొకొ యిప్పాటెందు యొరులెవ్వరికిన్.

అని డగ్గుత్తిక వెట్టి దుఃఖ పరవశం డగుటయు నమ్మహీసుర వరులుం దమ్ములు నతని నాశ్వాసించు చుండ దత్పార్శ్వంబున నున్న ధౌమ్యుండు పాండవుల నూరార్చుటయు—

భవదాజ్ఞా దృఢ బంధ సంయమిత సంభద్వేగమై కాక నా
దవలీలన్ మన యర్జున ద్వీపము గ్రోధావేశ దుర్దాంత ద
ర్ప విలాసోద్ధృట భంగి నేపదరి కౌరవ్యాంబుజ శ్రేణి జి
క్కు వడం జేయదె యొక్క వ్రేల్మిడిన నీకున్ వేడ్క సంధిల్లగన్-

అను భీముని యాశ్వాస వచనములు మూలము నందు లేవు. తెనుగు విరాటము కరుణముతో ప్రారంభ మగుచున్నది. "అర్జున ద్వీపము". "కౌరవ్యాంబుజశ్రేణి జిక్కువడునట్లు జేయుట"-ధర్మరాజు చింత బాపువాడు, కార్య సాధకుడు అర్జునుడనియు. ఉత్తర గోగ్రహణమును సూచించు చున్నది. భీముడు కేవలము ధర్మరాజు నోదార్చుటకు పలికిన పలుకులు గాక ఉత్తర గోగ్రహణమున సార్థకమగుచున్నవి. పూర్వపు మాటల తలపించు ప్రస్తుత కార్యసిద్ధి చమత్కారావహము. నాటకీయము.

3. ధర్మరాజు తమ్ములను విరాట రాజు కొలువున నెవరేయే విధమున నియమింపబడుదురను విషయమును ప్రస్తావించుచు—

"వృకోదరం విరాటే త్వం రంస్యసే కేన కర్మణా"-(1-10).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనిమాత్రిము మూలము.

కడిమిమై సౌగంధికమున యక్షుల మద
మడచి కృష్ణకుఁ బువ్వులట్లు దెచ్చెఁ
గిమ్మీర దానవు నమ్మెయి నిర్జించి
విగత కంటకముఁ గావించు వనము;
బకదైత్యుఁ దొడరి యాభంగి రూపఱఁ జేసి
రక్షించె నేక చక్రాపురంబు;
నప్పాటఁ బ్రిబలు జటాసురు నడరి దుం
డితుఁ జేసి మనలఁ బెట్టించుకొనియె;
నితడు పుట్టిన కోలెను నెసఁక మెసఁగ
దర్పమున వర్తిల్లు నుదగ్రమూర్తి;
యకట యొరు చిత్తమున కెక్కునట్లు గాఁగ
మెలగి యేమి విధంబునఁ గొలుచువాడు.... (1-74)

భీము డుద్ధత స్వభావుడు. ఇతరుల కనుకూలముగ వినయ వర్తనమున మనుట వీర లక్షణము గాదు. భీముని భుజ బలము నెడ ధర్మరాజునకు గౌరవము. అతనికి సంభవింప బోవు దుస్థితికి విచారము వ్యక్త మగుచున్నది. భీముడు తన తరువాతి వాడు. అతనిని తనంతటి వానిగానే భావించును. భీమునకు పనుల పురమాయించునెడ నెప్పుడును సూచించునే గాని యాజ్ఞాపింపడు.

(i) ఆరు రసంబులం జవుల యందలి క్రొత్తలు పుట్ట నిచ్చలున్
వేటాక భంగిఁ బాకములు విన్నను వొప్పగ జేసి చేసినన్
మీఱగ బానసీని నొకనిం బురి గానని యట్లుగాగ మేన్
గాఱియ వెట్టియైన నొడికంబుగ వండుదు గూడు గూరలన్....(1-77)

(ii) పఱియ వాపంగ దునియగా విఱువ వలయు
నెఱల గాళ్లల జేతుల దొడల బట్టి
కఱగి యనువుగ జేసి పొయ్యిడుదు గాని
కత్తి గొడ్డలి యడుగనే గట్టియలకు.... (1-78)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటి పద్యమున పాక శాస్త్రమునందు భీముని కుశలత్వము, రెండవ పద్యమున నతని భుజబలమును నుగ్గడింప బడినవి.

"సూపానశ్య కరిష్యామి కుశలోఽస్మి మహానసే—"

అని మాత్రము సంస్కృతము. ఆంధ్రమున కుశలత్వము రూపింపబడినది.

4. అర్జునుడు ఊర్వశి శాపము వలన దాను పేడిగా బృహన్నల నామమున విరాటరాజు కొలువున జేరుదు నను విషయము మూలమునందు లేదు.

కర్ణయోః ప్రతి ముచ్యాహం కుండలే జ్వలనప్రభే. ...2-22.

వేణీ కృతా శిరా రాజన్నామ్నా చైవ బృహన్నలా. ...2-27

ఆంధ్రము: బాహుల దీర్ఘత్వమునకు గుణ కంకణంబులకుఁ గంచుకంబును,
శంఖ వలయంబులును మాటుసేసికొని... అని.

ఏతేన విధినా చ్ఛన్నః కృతకేన యథానలః
విహరిష్యామి రాజేంద్ర విరాట భవనే సుఖం. ...2-32

ఆంధ్రమున లేదు.

అనలము వలె దాగి యుందు ననుట యొప్పిదము. నిప్పు బూడిదచే కప్పబడినను గాలి విసరి బూడిద తొలగి రగుల్కొనును గదా! అజ్ఞాతమను బూడిదచే కప్పబడినను తరువాత మెఱయ వచ్చునని ఉత్తర గోగ్రహణము ఊహింప బడుచున్నది.

"కారణ జన్మమై తను వికారము వచ్చినఁ బెంపు దప్పునే ...(4-22)

5. కింత్వం నకుల కుర్వాణ స్తత్ర తాత చరిష్యసీ
సుకుమారశ్చ శూరశ్చ దర్శనీయః సుఖోచితః ... (3-1)

"ఒప్పెడు మేనుఁ బెంపు గల యుల్లము నాగరికంపుఁ జందముం
జెప్పక చూపకీతని విశేషముఁ దెప్పెదు; గొల్చుటెంతయున్
దెప్పర; మేమి సేయుదు గడింది విచారము పుట్టెనెట్లితం
డప్పురి సంచరించు నొకొ యన్యులెఱుంగక యుండునట్లుగన్."1-92

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతము నందును నకులునకు విశేషణములు చెప్పబడినను నకులుని యెడ ధర్మరాజునకు గల వాత్సల్యము నంత తేట పఱచుట లేదు ఆంధ్రమున కరుణానుభావ వ్యక్తీకరణలతో రసాత్మకముగ, పాఠకుని మది లోను వారి కష్టపు పాటునకు జాలి పొదవునట్లు చేయబడినది.

6. సహదేవ కథం తస్య సమీపే విహరిష్యసి
కిం వాత్వం కర్మ కుర్వాణః ప్రచ్ఛన్నో విహరిష్యసీ ...(3-5)

"అకుటిలుఁ డార్య సమ్మతుఁ డహంకృతి దూరుడు నీతి నిర్మలా
త్మకుఁ డనవద్య శీలుడు సధర్ముడు దాంతుడు గొంతి ముద్దు నే
యు కొడుకు, మేనుతేత, తనయుల్లము మెత్తన యిట్టి యితడె
ట్లోకొ యొరు నాశ్రయించు విధియోపదె యెవ్వరి నెట్లు నేయగన్."

ధర్మరాజునకు భీమార్జునుల యెడ గౌరవము, నకుల సహదేవుల యెడవాత్సల్యము, ఆంధ్రమున ప్రస్ఫుటమైనంతగా సంస్కృతము నందు లేదు. కారణము వ్యాసమహర్షి కథా నిర్మాత, కావ్య మితిహాస మగుటయే. తిక్కన గారి ప్రతి పలుకు రసనిష్పంది. పాఠకుడేపలుకును వదిలినను కొంత యను భూతిని గోల్పోవును. మధుపము నాకర్షించు అరవిందము తిక్కనగారి కావ్యము వటవృక్షపు నీడను శిష్యుల గూర్చుండ బెట్టుకొని నియమ బద్ధముగ చేయు గురూపదేశము వ్యాసులవారిది.

7. ఇయంహి నః ప్రియా భార్యా ప్రాణే భ్యోఽపి గరీయసీ
మాతేవ పరిపాల్యాచ పూజ్యా జ్యేష్ఠేవ చస్వసా. ... 3-14

—ఆంధ్రీకృతము కాలేదు. తిక్కనగారి దృష్టి కతిశయోక్తిగా దోచిన దేమో. సహధర్మ చారిణి స్థానము వేదకాలము నాటికి తిక్కనగారి కాలము నాటికి మారినది. అట పరస్పరము గౌరవించుట గలదు. ఇట భార్య గౌరవించును, భర్త ప్రేమించును. సున్నితమైన భోగ్యవస్తువుగా భార్య భావించ బడుచున్న కాలము తిక్కన గారిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1 "ఇది కడు ముద్దరాలు పను లేమియుఁజేయగ నేరదింతయున్
మృదు వాక కీడు పాటునకు మేకొన జాల దుదాత్త చిత్త యొం
టి దిరుగు దాని కోర్వ దొకటిం దనుఁదా సవరించు చొప్పెఱుం
గదు తగ నొడ్లనుం గొలువగా వెరవెమ్మెయి గల్గునక్కటా"—

ఇందు ద్రౌపది మహారాజ్ఞీత్వము స్మరింప బడుచున్నది. ద్రౌపది యెడగల యనురాగ ముట్టి పడుచున్నది. కాని ప్రాణేభ్యోఽపి గరీయసీ-(ప్రాణముల కంటె నధికమైనది)- అంత బరువైన మాట ఒక్కటి యిందులేదు. 'మాలిని' యను ద్రౌపది మారుపేరు సంస్కృతమున చెప్పబడలేదు. సాహం బ్రువాణా సైరంధ్రీ కుశలా కేశకర్మణి అని మాత్రమే వ్యాసమహర్షి.

కలపంబు లభినవ గంధబులుగ గూర్చి
తనువున నలదుదుఁదనుపు గాగ.... సైరంధ్రిగా ద్రౌపది చేయు పనులు విపులముగా జెప్పబడినవి. ఆ చెప్పుటలో తన భోగములను నెమరు వేసికొను నట్లున్నది.

8. ధర్మరాజు ద్రౌపదితో నామె మెలగ వలసిన తీరు వివరించుచు—

కళ్యాణం భాషసే కృష్ణేకులే జాతాసి భామిని
న పాప మభిజానాసీ సాధువ్రతే స్థితా ... (3-22)

పాప మభిజానాసీ-దురాత్ముడు కీచకుడు సూచింపబడు చున్నాడు.

మన వంశంబును వృత్తం/బును బెంపును గావఁజాలు పుణ్య సతివిదు
ర్జనులగు తులువల తలంపులు/గనుఁగొని యేమఱక మెలగగా వలయుఁ
జుమీ ... (1-110)

తండ్రి కూతురుకు జేయు హిత బోధను పోలినది. సతికి యేడుగడ పతియేగదా ! ఆంధ్రమున స్త్రీపై బాధ్యత యెక్కువగా నున్నది. వేదకాలము

---

1. మహాభారతము : మహిళ - శ్రీ జక్క వేంకటరమణగారు. చూ
అనుబంధము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాడు బాధ్యతలు, హక్కులు స్త్రీపురుషులకు సమానము. శీలము నెడ స్త్రీకున్న నియమము పురుషునకు తిక్కనగారి కాలము నాటికే పోయినది. సంస్కృతాంధ్రముల రెండింటి యందును భావి (కీచక వృత్తాంతము) సూచిత మగుచున్నది. ఈ మాటల ఉపకారము ముందున్న దన్నమాట.

అను శిష్టాః స్మ భద్రంతే నైత ద్వక్తాస్తి కశ్చన
కుంతీ మృతే మాతరం నో విదురం వ మహామతిం ... (4_52)

ఆంధ్రీకృతము కాలేదు. ధౌమ్యుని నీతి బోధను విన్న తరువాత ధర్మరాజు పలికిన పలుకులు—

తల్లియుఁ దండ్రియుఁ దైవము/నెల్ల సుహృజ్జనము
మీర యిట్లు గొలిచి వ
ర్తిల్లుడు తెరంగు లెంతయుఁ/దెల్లము చేసితిరి
బ్రతికితిమి మీ కరుణ ... (1_142)

అనిన ధౌమ్యుఁ డిట్టులని యె నీ వత్సర మొకడు నెట్టుల యిన
నుడిగి మడిగి
సంకటముల కోర్చిచరియించి యాపద నిస్తరించి పిదప
నెగడ వలయు ... (1_143)

—అమూలకములు.

ధౌమ్యుడు అరణ్యవాసాంతము వఱకు వారి ననుసరించి వారికి పెద్ద దిక్కుగ నున్నవాడు. వారి కష్టసుఖములలో పాలు పంచుకున్న వాడు ధర్మరాజంతటివాడు దుఃఖించు చుండ అతనిని స్వాయత్త పరచినవాడు. ఇతరుల యేలుబడి లోని కష్టనష్టముల నెఱింగించువాడు, కనుకనే ధర్మరాజుచే తిక్కన గారట్లుపలికించుట యెంతయు నొప్పిదమైయున్నది. పాండవులనిన నతనికి పుత్ర వాత్సల్యము గలదు. ఆ వాత్సల్యమే అంతటి యుపదేశము చేయించినది. పాండవులు మత్స్య మండలంబు గడిసేరు వఱకు ధౌమ్యుడు వారి ననుసరించి తరువాత నొక యాశ్రమమున నిలచుట_ అమూలకము. పాఠకులట్లూహించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందరని వ్యాసుడు తలంచి యుండును. అల్ప విషయములఁగూడ పాఠకుని మనో నేత్రము ముందు నిలిపిననే తప్ప తిక్కన తృప్తి నొందడు.

9. మత్స్య నగరోన్ముఖముగ పాండవులు త్వరితముగ నరుగు చున్నవే ద్రౌపది యలసి పోయి అడుగు ముందుకు వేయలేని స్థితిలో—

"పసామేహా పరాం రాత్రింబలవాన్ మే పరిశ్రమః ... (5-6)

అని మాత్రము సంస్కృతము. ఆంధ్రము నందు—

"డప్పి జనించె వ్రేపల పుటంబులు పొక్క దొఱంగె గోళ్ళలో
జిప్పిలఁజొచ్చె నెత్తురులు చిత్తము నాకు గడున్ వశంబుగా
దప్పర మిచ్చటచ్చటను నాసల వచ్చితి నెంత దవ్వొ కో
యిప్పటి భంగి నొక్కడుగు సేగెడు దానికి నోర్వనెమ్మెయిన్."—

నాటకీ యానుభావము. పాఠకునిలో కరుణమునకు విభావమగు చున్నది. ద్రౌపది అబలాత్వము, సౌకుమార్యము పొందికైన తేట తెలుగు పదములు చక్కగ నమరి ధ్వనించుచున్నవి.

ధర్మరాజు ద్రౌపదిని మోచి తెమ్మని నకుల సహదేవులకు జెప్పగ వారు తాము అలసి యున్నామని జెప్పినట్లు గలదు. అర్జునుడు మోచి తెచ్చెను.

ధనంజయ సుమధ్యమ్య పాంచాలీ వహ భారత
రాజా ధాన్యాం వివత్స్యామో విముక్తేశ్చ వనాదితః ... 5.
"ఏహి వీర విశాలాక్ష వీర సింహ ఇవార్జున
ఇమాం కమల పత్రాక్షీం ద్రౌపదీం ద్రుపదాత్మజాం
పరిగృహ్య ముహూర్తం త్వం బాహు భ్యాం కుశలం వ్రజ ....."
144 P.

ఆంధ్రము నందు లేదు. అర్జునుని నాయకత్వము సూచితము.

"మధ్యమ పాండవుండా సుమధ్య నొక శీతల సికతా తలంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దించుట_అమూలకము. "సుమధ్య"- రసోచితమైన పదము. పురుషుని వీరత్వము. స్త్రీ సౌకుమార్యము. రెండింటి కలయిక_లోక కళ్యాణము.

10 సాయుధాశ్చ వయం తాత ప్రవేక్ష్యా యో వయం తాతే
సముద్వేగం జనస్యాస్య కరిష్యామో న సంశయః ... 5-10
_ తతో ద్వాదశ వర్షాణి ప్రవేష్టవ్యం వనేపునః ... 5-11

అని ధర్మరాజు అర్జునునితోఁజెప్పినట్లు మూలము. తెనుగునందులేదు. గాండీవము_ గొనిపోయితిమేని సుయోధనునకు నగపాటు నిశ్చితం బూహింపన్"- అని ఆంధ్రము. సంస్కృతమున "సాయుధాశ్చ"- అనగా. ఇందు గాండీవమునకు మాత్రము ప్రాముఖ్యమివ్వబడినది. అది దైవదత్తము గావున సులభముగా దాచ వీలగునది కాదు. గాండీవ వర్ణన, శమీ వృక్ష వర్ణన మూలమున లేదు.

వ్యాస భారతము నందు నకులుడు ఆయుధము లను శమీ వృక్షమున నిక్షిప్తము చేయగా తిక్కన ధర్మరాజు చేతనే యాపనిని నిర్వర్తింపచేసెను. నలువురు సోదరులుండగా ధర్మరాజును వృక్షము నెక్కించుట యంత యుచితముగ తోచ లేదేమో. కనుకనే వ్యాసుడు నకులు నా పనికై నియోగించెను. కాని కొన్ని ముఖ్య కార్యము లెందరుండినను అగ్రజులే చేయుట ఆంధ్రులకు పరిపాటి. కనుక తిక్కనగారు ధర్మరాజును చెట్టెక్కించిరి. ధర్మరాజు దేవతలను స్తుతించుటయు. అర్జునకు తనకును దప్ప నితరులకు సర్పముల వలె కనుపింప వలయుననియు, భీముని కెట్టిస్థితి యందును కనుపింప కూడదనియు. ప్రార్థించుట_ధర్మరాజు భీముని కౌగిట చేర్చి యనునయించుటయు అమూలకమే. ధర్మదేవత ప్రసాదమున పాండవుల కాయా రూపములు వచ్చుటయు మూలమునలేదు. ఆంధ్రమున నివి యన్నియు కథను నాటకీయ మొనర్చుచున్నవి. ఆయుధముల దీసికొను నవకాశముండిన భీముడు కీచక వధా సందర్భమున దప్పక తీసుకొని యుండెడివాడు. చీకటి గాన నితరులు చూడక తీసికొనుటకు వీలున్నది. ధర్మరాజు భీమునననునయించుట భాత్రు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాత్సల్యము పొంగులు వారినది. హృదయస్పందనము భీమున కున్నంత యితరులకు లేదు. శారీరికముగ మోటు-హృదయము మార్దవమైనది. కనుక త్వరగా ఉద్రిక్తుడగును. అందువలన ననునయించెను. ఇదంతయు లోకము లోక సత్యమును చెప్పుటయే నాటకీయత.

11. ధర్మరాజు ద్విజరూపమున విరాట రాజసభకు వెళ్ళి తనకు సంబంధించిన వివరముల నెఱింగించుచు—

శ్రుతంచ శీలంచ కులంచ కర్మంచ
శృణుష్వ యే జన్మచ దేశమేవచ
గురూప దేశాన్నియ మాశ్చమే వ్రితం
కులక్ష మార్థం పితృత భిర్ని యోజితం
ద్విజో వ్రతే నాస్మి నచద్విజః ప్రిథో !
సముండితః ప్రవృణీత స్త్రి దండ భృత్ ... 79-84...

అని పలికినట్లు గలదు. ఆంధ్రము నందులేదు. వైయాఘ్రిపద గోత్రుడనని చెప్పకొనినట్లును ఆంధ్రమునలేదు.

అథాపరో భీమ బలాః శ్రియా జ్వల న్నుపాయ యా
సింహ విలాస విక్రిమః
ఖజంచ దర్వీంచ కరేణ ధార యన్నశించి కాలాగమ
కోశ మవ్రణం ... (7-1)

పై పాదమున భీముని యుత్తమ నాయకత్వమునకు తగినట్లు విశేషములు. పతాక (కీచకవధ) నాయకుడు, భీముడే గదా ! పోష కార్థముగా నున్నవి విశేషణములు. ద్వితీయ పాదమున వంట పరికరములు ధరించిన భీముడు—

చట్టువంబొక చేత బట్టి ఖడ్గము చంక
దగిలించి సురియతో బిగి-మ్రదిండు ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేషధారణ వర్ణనము. రూప చిత్రణము; ఆహార్యాభినయము.

భీముడు విరాటుని కొలువు నేరి-

సంస్కృతము : సూదో అస్మి నరేంద్రబల్ల వో
భజస్వమాం వ్యంజన కార ముత్తమమ్. ... 7-5

ఆంధ్రము : మనుజేంద్రునకు జయశబ్ద యుతముగ
వినయం బున మ్రొక్కి విన్నవించె నిభృతుడై
నరేంద్ర సూదః పరిచారికోఽస్మితే
జానామి సూపాన్ ప్రథమాంచ కేవలాన్
ఆశ్వాదితా యే నృపతే పురాభవన్
యధిష్ఠి రేణాపి నృపేణ సర్వశః ... 7-8

దేవా [1]నాలవ జాతివాఁడ నిను నర్థిం గొలువగా వచ్చితినే
సేవా దక్షత నొందుమై నెఱుంగ నీ చిత్తంబునన్ మెచ్చున
ట్లే వండం గడు నేర్తు బానసంబు నందిచ్చోటనే కాదు న
న్నే వీటన్ మిగులంగ నెవ్వడును లేఁ డెబ్బంగులం జూచినన్. ...

స్వభావోచిత వాక్పాటవము. రూపమే గాక మాటలును అద్భుతావహములు. ని చిత్తంబునన్ మెచ్చునట్లే వండం గడు నేర్తు"- ఆత్మ విశ్వాసము. నన్నే వీటన్ మిగులంగ నెవ్వడును లేడు"- ఆత్మ స్థైర్యము. ఈ రెండును భీమునకు జన్మతః అబ్బినవి. విరాటుడు భీముని "గజవజ్రము పరికింపు పెంపుతోన్"- అని నుడువగా "మోఅకు చందంబున మోమడ్డము గదిల్చి"- ఆంగికాభినయము. అనాగరికునిలవలె నటించుట. నాటకానుసరణము.

1. నాల్గవ జాతివాడనని భీముడు చిత్రముగా బలికినాడు. పంచ భూతములలో నాల్గవ భూతము వాయువు. కావున భీముడు వాయు పుత్రుడను నేనని చెప్పిన ట్లంతర్భూతముగా నిందర్థ మేర్పడుచున్నది.
— తిక్కన కళా సామ్రాజ్యము — కాశారి వ్యాసమూర్తిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొలువు గొన నొల్లకుండుట
గలిగినఁ బొమ్మనుట యంతకంటెను మేలే
వలసిన కడ కేగెద నీ
తలపెయ్యది యానతిమ్ము ధరణీనాథా ।-

నిజముగా వెళ్ల వలయునని యిట్లు పలుకునా ? లోకభావము నెరిగి మాటాడిన మాట ఇది. "వలసిన కడ కేగెద" ననగా వలదు - ఇక్కడనే నీ యిష్టము వచ్చిన రీతి నుండు మందురని. అదియే జరిగినది కదా ! వ్యాసునికి కథ మీద దృష్టి యెక్కువ. అది ఇతిహాసపు ధోరణి కదా !

12. అర్జునుని ప్రవేశము :

సంస్కృతము : గాయామి నృత్యా మ్యథ వాదయామి
భద్రోస్మి నృత్తే కుశలో౽స్మి గీతే ... 10-8
నిన్నుఁ గొలువంగ వచ్చితి
గన్నియలకు నాట గఱపగా నోపుదు - అని ఆంధ్రము.

మూలమే విపులముగా నున్నది.

ఏము నిను మత్స్య రాజు
శ్రీమహిమకు నెల్ల యుక్తుఁ జేయ దలంప... అని విరాటరాజనగా-

(i) ఒండు పనులకు నెలవు లేకునికిఁ జేసి
యభ్యసించితి శైశవ మాది గాగ
దండలాసక విధమును గుండలియును
ద్రెక్కణంబు తెఱంగును బేరణంబు. ... (1-240)

(ii) విపులిత వాద్యంబులు మం
జుశ్రుతి సంభావ్య గీత సుగతులు సద్భా
వాశ్రియములు, దజ్జన్య ర
సాశ్రియములు నైన యభినయంబు నెఱుఁగుదున్ (1-241)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(iii) ఇన్ని తెఱఁగుల క్రమము చేయింతుఁ జతుర
తా విహీనములైన పాత్రముల నైన
నట్టువొజ్జనై మెలఁగుదు నగణులందు
నిపుణ నైపథ్య విదులకు నేర్తు నధిప. ... (1-243)

తిక్కనగారి రచన మెట్లు నాటకీయ మైనదో పై మూడు పద్యము లందలి విషయ పరిజ్ఞానమే చెప్పుచున్నది. అర్జునుడు చెప్పుచున్నాడనగా తిక్కనగారు వాటి నెఱుగుదు రన్నమాట. మొదటి పద్యమున దేశ వృత్త విశేషములైన నాట్య భేదములు. రెండవ పద్యమున సంగీత నైపుణ్యము, రసాశ్రయమైన చతుర్విధాభినయములు, మూడవ పద్యమున రంగాలంకరణ విశేషములు—వివరింప బడినవి. చతురతా విహీనములైన పాత్రము లందును 'నట్టువొజ్జ' యగునట. తిక్కన తన సూత్రధారిత్వము నిందు నిరూపించుకొను చున్నాడు.

అహంత్వ మవ్యస్య నిశమ్యచ స్థిరం
తతః కుమారీ పురముత్స సర్జతం. ... 10-11.
స శిక్షయామాస చ గీత వాదితం
సుతాం విరాటస్య ధనంజయః ప్రభుః. ... 11-12. (సంస్కృతము)

"నైపుణంబున నుచితంపుమై నరసి పొచ్చెము లేమిఁ దదీయ సేవఁ గైకొనుటకు నిశ్చయించి తన కూతుఁ విరాటుండు బిల్వఁబుచ్చె"-అని ఆంధ్రము ఈ విషయమున వ్యాసుని పద్ధతి కంటె తిక్కన పద్ధతి నాగరికముగను సముచిత ముగనునున్నది.

ఉత్తర కన్య కొలువుకూటమునకుఁ జనుదెంచిన వేళ యామె యౌవన ప్రాదుర్భావ వర్ణనము. తండ్రి యామెను బృహన్నలకప్పగించి ఉత్తర చేతిని బృహన్నల చేతిలో పెట్టుటయు, కుమార్తెతోఁ గూడ—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎల్ల చుట్టంబులును దల్లియుఁ దోడును
జెలియుఁ బరిజనంబుఁ జెలువ నీకు
గురువ యింక నొక్క కొఱతయు లేదిందుఁ
జేరి బ్రతుకు బుద్ధి గౌరవమున.

ఈ ఘట్టము ఉత్తరను శిష్యురాలిగ నప్పగించు విధము కంటెను అత్తవారింటి కనుపు వేళ అత్తమామల కప్పగించి నటులున్నది. భవిష్య దూ్సచకము. ఇందు తెనుఁగు దనపు మర్యాద వెల్లివిరిసినది.

13. నకులుని ప్రవేశము :

అశ్వ విషయంబైన విచక్షణంబు దనకు గలదని రాజు పలుకరించకయే నకులుడు చెప్పినట్లు- ఆంధ్రభారతము. విరాటుడు తన ధనాగారమున కధిపతిగా నుండుమని కోరినపిదప వ్యక్తము చేసినట్లు- సంస్కృతము. అనువాదమున కన్నమూలమే ఉచితము.

మాతలిరివదేవ పతేర్దశరథ నృపతేః సుమన్త్రిస్త్ర యివయస్తా
సుమహా యివ జామదగ్న్యేస్త దైవ తవ శిషయా మ్యశ్వాన్. (12)

తిక్కన భారతము నందీ విషయములేదు. మాతలి, సుమంతుడ్రు గణన కెక్కిన రథ చోదకులు అందువలననే వారిని చెప్పుట. అట్లు చెప్పిన అంతటి వాడు తనకుఁదప్పక రథసారథిగా నుండ దగినవాడను అభిప్రాయము కలిగి కొలువున నియమించు కొనునని లోకపు తీరెఱిగి సంభాషించు పద్ధతి, మిత భాషిత్వము వెల్లడి యగుచున్నవి.

నా కలిమికి రక్షణం బొసరించు మని మత్స్యరాజు నుడువగా-

(i) అనుడు. నకులుఁ డిట్టులను; దేవ తమతమ / నేర్పు పనులవెంట నెగడి బ్రదుక
వలయు గాక, నగరఁ దలము దప్పిన మెలం / కువల కలుపు లియ్య కొనుట దగునె ... 1-266

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) తిరిగితిరిగి లోకో_త్తర / చరితుడు సుజనుండు మత్స్య విభుండు యుధి
ష్ఠిరునట్ల యనగ విని నిను / గర మనురాగముగఁ గొలువగా
నియ్యెడకున్. ... 1_269.

(iii] చను దెంచి, కాంచి నానే / ర్చిన తెఱగున విన్నపంబు నేసితి నన్నుం
బనిగొనఁ దలచిన నేలెడి / దను మానము గలిగెనేని నరిగెద
నధిపా! ... 1_270.

మొదటి పద్యమున ధనాగారాధిపత్యమును సున్నితముగ తిరస్కరించి, రెండవ పద్యమున "మత్స్య విభుడు యుధిష్ఠిరు నట్లు యనగ"_ మాటలచే బంధించి, మూడవ పద్యమున ముద్దు లొలుకు ముచ్చటైన పదములచే నరిగెద నన విరాటుడు వెళ్లమనునా ? హృదయమును కరగించి యభిమానముఁ జూర గొను పద్ధతి దియే గదా! ఇట్టి వారినే లోకమున లౌక్యమెరిగిన వారందురు. తిక్కనగారు లోకమును చక్కగ చదివినవారు గనుక నీ సంవాదము నంతటిని చక్కని రసవ_త్తర సన్నివేశముగ తీర్చిదిద్దెను.

14. సహదేవుని ప్రవేశము :

సహదేవుడు గోపవేషమున సమీపింపగా విరాటరాజు_

కస్య వాత్వం కుతోవా త్వం కిం వాత్వంతు చికీర్షసీ
నహిమే దృష్టి పూర్వ_స్త్వం తత్వం బ్రూహి నరర్షభ. ... 9_3

అని విచారించెను.

ఆంధ్రము నందు సహదేవుడే_

నీ పసులఁ గావ బెట్టుము
భూపాలక నున్న నేను బూని యరసినన్
గోపం_క్తులు రుజువడ వారు
చే పడ వెన్నడును డప్పిఁజేడ్పడ వెచటన్ - అని కోరెను.

త్వం బ్రాహ్మణో యదివా క్షత్రియో ఽ అసీ
సముద్ర నేమీశ్వర రూపవా నసీ ... సంస్కృత భారతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ... సూర్య శశి నిర్మల వంశజులైనరాజులం
దొక్క మహానుభావు తనయుండవు గావలయున్ నరోత్తమా 1_281

ఆంధ్ర భారతమున క్షత్రియుడుగనే భావింప బడుచున్నాడు.

భూతం భవ్యం భవిష్యంచ యచ్చ సంఖ్యా గతం గవామ్
నమేఽస్త్వ విదితం కించిత్సమ స్తాద్దశ యోజనం. ...(9-10)

ఈ విషయమును తిక్కన గారాంధ్రీకరించలేదు.

"హీన కులుడ బాలుడ మును నాగరికంపుఁ[illegible]గార్యముల వెరవెఱుగన్".
అని సహదేవుడు నుడివినట్లు సంస్కృత భారతము నందు లేదు.

ద్రౌపది విరాట పుర ప్రవేశము:

ద్రౌపది మత్స్యరాజనగర వీధులలో వెళ్లుచున్నది. సైరంధ్రీ జాతి వేష సముచిత భంగిన్" అలవరచుకొను విధము. "వలపలి దిక్కున కించుక మలగంగాఁదుఱుమిడి కుఱు మాపుడుఁ బుట్టం బలవడఁగట్టి" అమూలకము.

అథ సాచ్ఛిన్న ఛిన్న పట్టాభ్యాసం వల్కలాజిన సంవృతామ్- అని మాత్రము వ్యాసులవారు రచించిరి. ఆంధ్రమున తిక్కనగారి కాలమునాటి సైరంధ్రీ వేషముగా నోపును.

"పఱమొయిల్ గప్పినఁబాడటి నునుగాంతి
గదలిన యమృతాంశు కలయుఁ బోలె"-

సైరంధ్రీ రూపమున నున్న ద్రౌపది వర్ణనము.

"రోహిణి యొండె నొందెను నరుంధతి గాక మనుష్య జాతియే"
అనిపురస్త్రీలు తమలోదామనుకొనుటయు అమూలకమే.

ద్రౌపది సౌందర్యమునకు సంస్కృతాంధ్ర భారతముల రెంటి యందును సుదేష్ణ యబ్బురపాటు నొందినది.

(i) కలపములు గూర్చ బహువిధ / తిలకంబులు పెట్టి వింత తేరువునఁబలుపు
వ్వులు గట్టకట్టి ముద్దుగ / దల ముడువగ సరులు గ్రువ్వ దద్దయు
నేర్తున్. ... 1-3[illegible]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) ననుఁ గుచ్చితపుఁబనులకు / బనుపక యెంగిలికి లోను పఱుపక తగు మ
న్నన తోడ నరయు వారల / కనురాగము నెఱపి నడతు
రస్మత్పతుల్. ... 1_329.

మొదటి పద్యమున మహారాజ్ఞిగ తను చేయించుకొన్న సేవలు స్మరించు కొనుచున్నది. అవన్నియు తాను చేయుదు ననుచున్నది. రెండవ పద్యమున తనను వారు సంభావనగా చూచుకొనవలయునను నియమము పెట్టినది. అట్లు చేసిన తన పతులు వారికి మేలుచేకూర్తురని ఆశపెట్టినది. ఈ నెఱజాణతనము సంస్కృత ద్రౌపది యెఱుగదు కాబోలు.

అనుబంధము 1

"ఈ పద్యార్థమున సత్యము చాల తక్కువ. ఇంతకు పూర్వమే ద్రౌపది సామర్థ్యమును ధర్మరాజు అనేక పర్యాయములు చూచినాడు. రాజసూయ యాగమున ఆమె కష్ట సహిష్ణుత యెట్టిదో విపులముగ వర్ణింప బడినది. అరణ్య వాసములో నామె ఎన్ని యిడుములు పడెనో ధర్మజుడు స్వయముగా చూచెను మరి ఈ వాక్యమున కర్థమేమి ? ఇది అనురాగాతిశయము వలన వాత్సల్యాధిక్యము వలన ద్రౌపది యిట్టిట్టిది కావలయు నను ధర్మజుని ఆశంస నభివ్యక్తము చేయును."

—శ్రీ జక్కా వేంకటరమణప్పగారు.

రాజసూయము నందు. అరణ్యవాసము నందు— అధిక శ్రమ కోర్చియుండ వచ్చును. దాస్యమువేఱు. శ్రమవేఱు అందు పతుల, పరిచారికలతోడు న్నది. ఇందట్లుకాదు. పట్టపురాణి, సామాన్య మండలాధిపతి భార్యకు పరిచర్యలు చేయుటనిన న్యూనతా విషయము. మహారాజ్ఞిగా రాజ్య పరిపాలనా దక్షత ఆమెలో నుండవచ్చును. అట్లని సేవికా వృత్తిని నిర్వహించ గలదనుట ఒప్పదము ? అట్లు చేయలేదు గనుకనే సుధేష్ణతోడ నీచములగు పనులకు వినియోగ పడననినది. కనుక ధర్మరాజు మాట లెంత సత్యదూరములో విమర్శకులే నిర్ణయించవలెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయాశ్వాసము

తస్మాత్ క్షిప్రం బుబూషధ్వం యథాతేఽత్యంత మవ్యయం
రాజ్యం నిర్ద్వంద్వ మవ్యగ్రం నిః సఫలం చిరంభవేత్ ... 26.

ఈ విషయము ఆంధ్రమున లేదు. ఇదే అర్థము ఉద్యోగ పర్వములో శ్రీకృష్ణ రాయబారమున "వాడి సూది మొన యించుక మోపిన యంతన్"- అన్న పద్యములో వ్యక్తమగును. పాండవుల జాడ నరయుటకై అతడు సల్పుచున్న తీవ్రమైన కృషికి యతడాశించిన ఫలమిదియే.

సమయ సముచిత కృత్యంబు చక్కఁ జేసి
పాండవులు రాజ్యమున కానపడక మున్న
యఱసి యెఱిఁగి యరణ్యంబు నందుఁ దొంటి
యట్ల యిడుమలఁ గడువక బో నడుప వలయు ...

[1] నిర్ద్వంద్వముగ రాజ్యలక్ష్మిని తా నొక్కఁడే యేలవలయునని సంస్కృతము. రాజ్యమున కానపడక మున్న- యనుటలో గడువు తీఱక మునుపే నని. అఱసి యెఱిఁగి మునుపటి వలె మరల సమయపాలనమునకు బంపిన మఱియొక పదుమూఁడు వత్సరములు తాను సార్వభౌముడుగా వెలుఁ గొంద వచ్చునని యభిప్రాయము.

2. వేగులవారు దుర్యోధనుని పాలికి వచ్చి పాండవుల జాడ తెలియ లేదని చెప్పుచు కీచకుని వధను గురించి యెఱింగించి "ఇటమీఁద చిత్తగించి తెఱంగాన తిచ్చునది" యనిన విని "యట్ల సేయుదము గాక" యని వారల బోవం బనిచి కొంత సేపు చింతాక్రాంతుండై —

మూలమున చారుల ప్రవేశము చెప్పబడినది గాని నిష్క్రమణము చెప్పుటచే సందర్భమునకు పొందిక యేర్పడినది.

1. చూడు : అనుబంధము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. యేన త్రిగర్తా నిహతా బలేన మహతా నృప
సూతేన రాజ్ఞో మత్స్యస్య కీచకేన బలియసా ... 5-19

ఏ కీచక సహాయముచే మత్స్యరాజు త్రిగర్తులను బలముతో నిర్జించి యుండెనో ఆ కీచకుడు ఒక్క స్త్రీ కతమున గంధర్వులచే విచిత్రముగా వధింపబడెనని వేగులు చెప్పినట్లు కలదు. వారి మాటలచే కీచకుని అడ్డు తొలగినది కనుక విరాట రాజుపై దండెత్త వలయునన్న కోరిక సుశర్మలో కలుగుచున్నది. ఆంధ్రభారతమున మత్స్యదేశాధీపు మఱది- అని మాత్రమే కలదు త్రిగర్తాధిపతియైన సుశర్మ దుర్యోధనునితో దక్షిణ గోగ్రహణమునకు తన్ను నుపుడనిపై వాక్యములు చెప్పినట్లు గలదు. దక్షిణ గోగ్రహణమునకు బీజము పడుచున్నది. సుశర్మ విరాటరాజుపై దండెత్త దలంచుట స్వామికార్యము. స్వకార్యము.

4. పాండవులు మరణించి యుందురని "వారు చచ్చిన చోటఁ బూరియు న్మొలవదె"- అను దుశ్శాసనుని పలుకులకు మూలములో పది శ్లోకములలో ద్రోణాచార్యులు పాండవ ప్రశంస చేసెను.

"క్షాత్ర సమగ్ర శౌర్య నుత గౌరవ దీప్తులు వర్ణనీయ నే."- అని తిక్కన యొక్క యుత్పలమాలా వృత్తములో మాత్రమే ప్రశంసించెను.

5. భీముడే కీచకుని వధించి యుండుననుటకు కారణములు మూలమున చెప్పబడలేదు.

"సింహ బలుండు భీమసేనుండు శల్యుండు
హలధరుండు సమాన బలము వార
లొండొరులను గెలుచు నుత్సాహమును గల
రుద్ధతులును బాహు యుద్ధపరులు.

'తక్కినవారలాతనికి దవ్వుల చోటులవారు వాయుజుండొక్కడ యింకసింహబలు నుద్ధతి మాన్పిన మాన్పు వాఁ డతండక్కడ నిల్చె గావలయు నా సతి ద్రౌపది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాగ నొప్పు..."_ అని దుర్యోధనుడు పాండవులు విరాట నగరమున నుండు రని నిర్ధారించుకొనెను. వారక్కడ యుండుటను నూహను పై కారణములు బలపఱచుచున్నవి.

6. బహుళాష్టమి నీతడు స/న్నహనముతోఁబసులఁబట్టు నవమిని మన గో గ్రహణమని నిశ్చయించి స/నహికేతను పలుకులకు మహాహ్లాదమునన్.

అష్టమి నాడు సుశర్మ దక్షిణ గోగ్రహణము చేయునట్లును, నవమి నాడు కౌరవులు ఉత్తర గోగ్రహణము చేయునట్లును ఆంధ్రము.

ఆదాతుంగాః సుశర్మథ కృష్ణ పక్షస్య స ప్తమీమ్ ... 30-2-6

అపరే దివసే సర్వే రాజన్ స కౌరవాః ... 30-2-7

సుశర్మ స ప్తమి నాడు, కౌరవులు అష్టమినాడు గోగ్రహణములు చేయునట్లు మూలము.

7. సంస్కృతము నందు కంక వలలాదులకు రథములు సిద్ధము చేయుమని విరాటుడు తనకు తానుగా చెప్పెను.

ఆంధ్రము నందు ధర్మరాజు కోరిక మీద విరాటరాజు వారికి రథాదుల నేర్పఱుప యాజ్ఞాపించెను. వలదన్నను వచ్చి త్రిగర్తుల నుండి రక్షించినందులకు విరాటునకు పాండవులపై గల యభిమానము మరింత యినుమడించుట కవకాశము కలిగినది. తిక్కనగారి యౌచిత్య దృష్టి యిందు చూడనగును. విరాటరాజును యోధుడు గనుక ధర్మరాజాదుల యాకృతుల బట్టి వారు యుద్ధము చేయ జాలుదు రని తలంచి యుండును. కనుకనే మూలమునందట్టి యాజ్ఞ. వారు తన ఏలిక లోని వారు కాబట్టి.

8. విరాట రాజ యోధులు, త్రిగర్తులు పోరు ముమ్మరముగ సలుపు చుండగా సూర్యాస్తమయ మయినది. చీకటి పడినది. యుద్ధ మాగినది.

తమసాభిప్లుతే లోకే రజసాచైవ భారత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలీష్ఠన్ వై: ముహూర్తేంతు వ్యాథా నీకా: ప్రహారిణా: ... 32-1
తతో అంధకారం ప్రణుదన్నుదతిష్ఠాత్ చంద్రమా: ... 32-2
కుర్వాణో విమలాం రాత్రిం నందయన్ క్షత్రియాన్యుధీ
తత: ప్రకాశ మా సాథ్యపునర్యుద్ధ మవర్తత్. ... 32-3

"సమరంబున భటులు కడు(శ్రమ మొందిరి తమము గవిసినం గాని సము ద్యమ సంరంభ ముడుగరిది సమయం బని తొలగినట్లు సవితృడు(గుంకెన్"

యోధులకు విశ్రాంతి నివ్వదలచి సూర్యుడస్తమించెనట. "శ్రమించెడి మానవుని పరికృతి నేదదీర్చు"– నను సత్యోక్తి నిదర్శితమగుచున్నది. కవి యుద్దేశము పగలంతయు విశ్రమింపక యుద్ధము చేయుటచే యోధులు అలసి పోయిరని చెప్పుట యొకటి. సూర్యాస్తమ యమయినదని సమయము సూచించుట ఇంకొకటి, రెండిటికిని చక్కని లంకె. 'ఇది సమయం' బని యనగా సూర్యాస్తమయమని, శ్రమ నొందిన యోధులకు విశ్రాంతి నివ్వ సమయమని రెండర్థములు సూచితము లగుచున్నవి.

సూర్యాస్తమయ మయిన పిదప చంద్రోదయము పరిపాటి. తిక్కనగారు దానికి కారణ కార్య సంబంధమును చెప్పుచున్నారు.

"తన మనుమలు పాండు తనయు / లని నేతకు వేడ్కనేయు టాత్మ గనితమం బున వారు మెరయ రని వ / చ్చిన క్రియ శశి పూర్వశైల శిఖిరం బెక్కెన్.

చంద్ర వంశజులైన పాండవులు యుద్ధము చేయుట కొఅకే చంద్రు డుదయించె నన చమత్కారము. సూర్య చంద్రాదులు తటస్థులుగా కాక కావ్య పాత్రలలో వారును ఒకరగుచున్నారు. సమయమును సూచించు వారుగ మాత్రమే విలువక వారును కథను నడపించు చున్నారు.

9. రాత్రి యుద్ధమున త్రిగర్తులు విరాటు నోడించి తీసికొని పోవుచుండగా ధర్మరాజు భీమునితో నతని బంధ విముక్తు జేయమని చెప్పనతడు సాలవృక్షము పెటికికొని శత్రుసేన దొల్ల నడచి విరాటుని విడిపించెద నన ధర్మరాజు అ విధముగ జేసిన భీమునని పరిజలు గుర్తింతురు గాన నకుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహదేవులు చక్రి రక్షకులుగా నుందురు. లోక సామాన్య యుద్ధము జేయుచ నుట సంస్కృతాంధ్రము లందు సమమే.

కాని అప్పలుకులు భీముడను మదగజమునకు అంకుశ క్రియంబని జేసెనని చెప్పుట తిక్కనగారి విశేషత. మదించిన యేనుగు నొక క్రమములో నడపించుట కష్టము. కాని అది మావటీని చేతిలోని యంకుశమునకు లొంగును. సోదరుల యెడ ధర్మరాజుని ఆధిపత్యమించు సూచితము. ముఖ్యముగ భీమునకు గజోపమానము సార్థకము. ఇట అలంకారము నాటకీయమైనది.

భీముడు త్రిగర్తుని పై బడిన విధము సంస్కృతము నందు రమణీయము.

భీమస్తు భీమ సంకాశో రథాత్ప్రస్కంధ్య క పాండవః 45
త్రిగర్తరాజ మాదతుం సింహః క్షుద్రి మృగం యదా ... 33-47

త్రిగర్తుని బంధించుట భీమునకు కేళీవిలాసమైనది. ఇభ కుంభస్థలము జీల్చవలయునన్న సింహమునకు కొలది శ్రమ యగునేమో గాని క్షుద్రి మృగ బంధనము క్రీడా సమయము.

తం భీమసేనోధావ న్త మభ్యధావత్ వీర్యవాన్
త్రిగర్తరాజ మాదాతుం సింహ - క్షుద్రిమృగం యదా ... 47-33

ఉపమానము భీమ సుశర్మల మధ్యగల వ్యత్యాసమును వ్యంజించుచున్నది. అలంకారము విషయమును పాఠకునూహకు సాన్నిహిత్య మొనర్చు చున్నది.

11. త్రిగర్తుల యాపద బాపిన కారణముగ నేదైన కోరుడని విరాటరాజు ప్రాథేయ పడగా—

... సరథ గజాశ్వం
బుగ విడిచి వుచ్చు మిప్పుడ
త్రిగర్తపతి నిదియ నాకు బ్రియ మెబ్భంగిన్—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిగర్తపతిని విడువుమని కోరినట్లు మూలమున లేదు. ధర్మరాజు నౌదార్యమునకు మెఱుగు పెట్టి నట్లైనది.

12. ధర్మరాజు విరాటునితో— దూత బంపి విజయవార్త చాటించి "శోభన ధ్వజోన్నయనంబును మంగళతూర్య నాదంబులును బరస్పర గంధ సలిల సేచ నంబులును గీతవాద్య నృత్తంబులును నాదిగా గల వివిధ శుభాచారంబులం బ్రవర్తింప నియోగింప వలయు"— అని చెప్పినట్లు ఆంధ్రము. ధర్మరాజు. రాజ్యములో విజయవార్త నందించిన వేళ నగరమున వినోదము లిట్లు ఏర్పరచెడు వాడు కాబోలు. కంకుని స్థానములో నున్నను సంప్రదాయమును మరువలేదు. అనుభవము లోనిది మఱపురాదు. అదియును గాక విరాటునకు విజయము గూర్చిన వాడు తాను గావున దూతను బంపి విజయవార్తను చాటింపు మను టయు నొప్పిదము. విరాటరాజు కృతజ్ఞతా భావముతో తనను పదేపదే పొగడు చున్నాడు గదా! ఆ యభిప్రాయము నుండి మరలించుటకును.

గచ్ఛన్తు దూతా స్త్వరితం నగరం తవ పార్థివ—
సుహృదయాం ప్రియ మాఖ్యాతుం ఘోషయన్తు చ తేజయం. 4-4

ధర్మరాజు దూత తోడనే చెప్పినట్లు కలదు. తిక్కనగారు ధర్మరాజుచే విరాటునకు చెప్పింప నతడు దూతకు పురమాయించును. ఔచిత్యవంతము.

13. సైన్య సమేతముగవిరాటాదులు యుద్ధభూమిని గడచి చనువేళ భయం కరమైన పొలికలను తిక్కన బహురమణీయముగ చిత్రించెను. ఎంతటివీ రుల కైనను రాత్రిసమయమున నిట్టి భయంకర దృశ్యము భీతావహమే. యుద్ధము చేయునపుడు జయ కాంక్షులై యుద్రేకము పొందుదురు. అట్టితటి భయాదు లుండవు. ఈ వర్ణన మిట సమయానుకూలమే.

చంద్రికా సుందరంబగు నొక్క సైకత స్థలంబున నారాత్రి పుచ్చిరను విషయము అమూలకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తేగత్వా తీత్రితాం రాత్రిమధ సూర్యోదయం ప్రతి
విరాటస్య పురాభ్యాశే దూతా జయ మఘోషయన్. ... 34-19

అని వ్యాస భారతము నందలి విషయము.

దక్షిణ గోగ్రహణము, ఉత్తర గోగ్రహణమున అర్జునుని నాయకత్వ మును రూపించుటకు దోహదము చేసినది. దుర్యోధనుని యాశ తలక్రిందు లయినది. ఇది యొక విధముగ భావ సూచితము. కీచకుని సైన్యాధిపతిత్వ మున మత్స్యరాజు తనను జయించెగాపున నిపుడా కక్ష తీర్చుకొనవచ్చునను తలంపున త్రిగర్తుడు, పాండవులు విరాట నగరమున నుందురేని విరాటునకు బాసటగా వారును యుద్ధమునకు బయలుదేరి వత్తురు. అట్టి తఱి వారిని గుర్తింప వచ్చును. మరియొక మారు సమయపాలన చక్రము త్రిప్పవచ్చు ననియు, అట్లుగాని యెడల విరాటుని నిర్జించి యతని ధన మపహరించ వచ్చు ననియు దుర్యోధనుని దురుద్దేశము. జరిగినది తద్వ్యతిరేకము. భీముని చేతనే త్రిగర్తుడు బంధింప బడి నప్పటికిని వారు గుర్తించలేదు. ఇది పాండవులకే మేలు చేకూర్చినది. ముద్రారాక్షసమున రాక్షసుని ప్రయత్నము లన్నియు చాణక్యున కనుకూలించినట్లు. విరాటునకు పాండవుల యెడ కృతజ్ఞతా భావ మధికమైనది. మాన ప్రాణములు కాపాడిన వారు కదా!

సర్వసైన్యము దక్షిణ గోగ్రహణ యుద్ధమునకు తరలివెళ్లుటచే, చివరకు ఒక్క సారథియు లేడయ్యెను. బృహన్నల ఉత్తరునకు సారథి యగు నవకాశ మబ్బినది. పాండవులు బయల్పడుటకు చక్కని యవకాశము. ఈ రెండు యుద్ధములు పాండవులకు విరాటు నతి కృతజ్ఞునిగా జేసి వియ్యమందు నట్లొనర్చినవి.

అనుబంధము

ఏమును వారుఁ బంచికొని యేలుట కల్గదు పల్కకుండు మిం
కేమియు వాడి సూది మొన యంచుక మోపిన యంత మాత్రయున్
భూమి యొనర్చి పాండు నృప పుత్రుల కిత్తునె యెవ్వరైన సం
గ్రామమునన్ జయంబు గొని రాజ్యము చేయుట నిశ్చయించితిన్.

(ఉద్యోగ పర్వము : 3-363)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుర్థాశ్వాసము

వ్యాస భారతమున దక్షిణోత్తర గోగ్రహణములు రెండును ఒకే పర్వము. తిక్కన భారతమున వేరువేరు పర్వములు. ఉత్తర గోగ్రహణము చతుర్థాశ్వాసము పూర్తిగను, పంచమాశ్వాసము మూడు వంతులు వ్యాపించినది. చతుర్థాశము అర్జునుడు కౌరవుల తోడి యుద్ధమునకు సంసిద్ధ మగు వఱకు.

1. జ్ఞాత్వాతు సమయాన్ముక్తం చన్ద్రం రాహు ముఖాదివ
యుధిష్ఠిరం ధర్మపరం పత్యార్జవ సతేస్థితమ్
అమర్ష యన్తి తద్దుఃఖం కృష్ణా కమల లోచనా ... 12-14

ఉత్తరునకు తనను సారథిగ నియమించు నేర్పాటు చూడమని అర్జునుడు ద్రౌపదికి జెప్ప. అక్కడి నుండి బయలుదేరిన ద్రౌపది వ్యాసునిచే పై విధముగ వర్ణింప బడినది. అజ్ఞాతవాస కాలము పరిసమాప్తి యయినదని యెఱిగిన ద్రౌపది హృదయము సంతోషముతో నిండినది. అది ముఖము నందు పరిస్ఫుట మగుచున్నది. రాహువు ముఖము నుండి వెలువడిన చంద్రుని వలె నున్నదను పోలిక సార్థక మైనది. అజ్ఞాతము రాహువు ముఖము వంటిది.

"నన్నుం బిలిపించు నట్టి తెఱంగు గావింపు మన నట్లు చేయుదు నని సైరంధ్రి యుత్తర యున్న యెడకుఁ బోయి"- అని ఆంధ్రము. మూలమే సొగసుగా నున్నది. అది భావ వర్ణన కనుక.

2. అర్జునుని సారథ్యమును సైరంధ్రివలన విన్నదై యుత్తర సోదరుని చెంతకుఁ బోయి-

అభ్యర్థయే మాం సారథ్యే వీర శీఘ్రం బృహన్నలాం
శిక్షితై షాంహి సారథ్యే నర్తనే గీతా వాదితే P -154-625
సైరంధ్ర్యాహ మహాప్రాజ్ఞాస్తు వసీవై బృహన్నలాం ॥సంస్కృత భారతము.

అమ్మదితయుఁ దానును
జప యతనికి నత్తెఱంగు నేమచితముగఁ జె
ప్పిన ... ... అని మాత్రము ఆంధ్రము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అర్జునుని సారథ్యము విని యుత్తరుడు సైరంధ్రితో నిట్లన్న_

సైరంధ్రీ జానాసీ మమ వ్రతంహి
క్లీబోన ఏష పురుషః స్వయం హి
నాహం ప్రవక్ష్యామి బృహన్నలాం శుభే
వక్తుం స్వయం యచ్ఛ హయా స్మమేతి ... వ్యాస భారతము

అక్కట। సైరంధ్రీ నన్నునిట్లాలి గొనగ
నేల చక్కగ గనువిచ్చి యేను బేడి
జూడ రోయుదు రమణ సూత కృత్య P-154_627
భరము దాల్చుట కెమ్మెయి బనుచువాడ "తిక్కనభారతము.

మూలము నందు నపుంసకుని చూచకూడదన్న వ్రతమున్నదని చెప్ప బడినది. అట్లు ప్రతినబూనుట ఆ కాలములో మహా వీరుల కలంకారప్రాయమే మో. అట్టి ప్రతినలు సలిపి నెగ్గించు కొనటయు గలదన్నమాట. ఉత్తరుని యీ మాటలు భావిలో నతని యధైర్యము వలన హాస్య పోషకమునకు పాదు లగుచున్నవి. పేడి జూడ రోయుదు- అని ఆంధ్రము. తెలుగునాట అనిష్టతను వ్యక్తము జేయుటకు వాడుకలో నున్నమాట. అవకాశము గల్గిన చోట తెలుగు దనమును తిక్కనగారేదో యొక రూపమున వెల్లి విరియించు చుందురు.

4. భయ కాలేతు సంప్రాప్తే నవ్రతం నావ్రతం పునః
యథా దుఃఖం ప్రతి రతి కర్తుం యుక్తం చరే ధృధః P-154_628

భయకాలము సంప్రాప్తమగు తఱి నియమములు సడలించు కొనవల యునను ద్రౌపది యుపదేశము సమయానుకూలము-ఉచితము. వ్యాసభారత మితిహాస మార్గము గనుక అవసరమగు నెల్లచోటులను ఉపదేశము చేయబడు చుండును. ద్రౌపది పెద్ద దిక్కుగ వ్యవహరించినది. ఈ ధర్మోపదేశము ఆంధ్ర భారతమున లేదు.

"తేరికి బృహన్నల సారథి యైన దీన నవ్వరే, పురిలోన నింత కఱవా రథచోదకులెంత యేటికిన్"_ అని యుత్తరుడు పలుక_

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కౌరవ సేనగాదు త్రిజగంబులు నొక్కట నెత్తివచ్చినం
దేరు బృహన్నలావశ గతిం జరియించిన గెల్వవచ్చుఁ ద
ద్వీర గుణంబు సొంపు పృథివీ వరనందన మున్నెఱుంగుదుం
గారణ జన్మమై తనువికారము వచ్చినఁ బెంపు దప్పునే" ...

అని తిక్కన

అర్జునుని వీరగుణంబు సొంపు ద్రౌపది గాక మరెవ్వరెరుగుదురు ? ఆమె [1]జన్మకు కారణమతని వీరత్వమే గదా ! సారథి యగు తెఱగు జూడుమని అర్జునుని యాదేశము గదా ! కనుక బృహన్నల పెంపు[2] పొగడుటయే యుచితము. "పేడి జూడ రోయుదు" నని యుత్తరుడనుటచే రోషము చెందినది గాబోలు. అందుకే "కౌరవ సేన గాదు త్రిజగంబులు నొక్కట నెత్తి వచ్చినం"- బృహన్నల సహాయముతో గెల్వవచ్చుననెను. ఆత్మీయుల నితరులు నిందించిన రోషము వచ్చును. ఇది మానవ స్వభావము. ఉత్తరుడును పని గట్టుకొని నిందించ లేదు. సందర్భ వశముగ ననిన మాటయే. బృహన్నలను సారథిగా నియమింప జేయు బాధ్యత తనపై నున్నది గనుక నిప్పట్టున నీ పద్యము ద్రౌపది నోట వెడలుటయు సముచితము.

5. వ్యాస భారతమున ఉత్తరుని యనుమతితో ఉత్తర బృహన్నలను దెచ్చుట కేగినది, తిక్కన భారతము—

... ... ధరణీశ్వర నం
దనుండు బృహన్నల బిలువం
బనుచుట కొడఁ బడిన పలుకు పలుకుటయుఁ దగన్."—
సైరంధ్రి దెసన్ గనుగొని యేను బోయి తోడ్కొని వచ్చెద—

1. నన్నయ భారతము ఆది పర్వము.
2. అతనిని కారణ జన్మునిగా గుర్తించినది ద్రౌపది. అది ఆమె మహానుభావకతకును తార్కాణము.

—మహాకవి మార్గము : పుట 94. డా. యస్వీ. జోగారావుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తానే స్వయముగా వెళ్లినది. అందు ఉత్తరుని మనసు ద్రౌపది బోధచే మారి నది. ఇందు విధి లేని పరిస్థితిలో సమ్మతించుట జరిగినది. ఒడంబడిన పలుకు పలుకుటయును-అతనిని యొప్పించుటకు కిరువురును చాల శ్రమ పడినట్లున్నది.

6. సావజ్రి వైడూర్య వికార కుండలా
వినిద్రి పద్మోత్పల పత్ర గంధినీ
ప్రసన్న తారాధిప సం నిభాననా
పార్థం కుమారీ వచనం బభాషే ... (1–4) వ్యాస భారతము

మూడు పాదము లందు ఉత్తరకు విశేషణములు. కుమారీ పదము సార్థకము. గురువునకు శిష్యురాలు పుత్రిక వంటిది. విశేషణములును ఉచిత మైనవే.

"అడుగుల నునుగాంతి నయ్యెడ పద్మరా
గంబుల నెలకట్టు కరణి నొప్ప"— అని నర్తనశాల కరుగుచున్న ఉత్తరను తిక్కన వర్ణించిన తీరు. వర్ణన మూలాతిరిక్తము. 2,3 పాదములు సమయోచితములు కావు. ఉత్తర దిశ యందు కొంప లంటుకొను చుండగా తిక్కనగారు సారథిని త్వరగా రప్పింపక తీరికగా కూర్చుండి ఉత్తర అంగాంగ వర్ణనము చేయుట అనుచితము. [1]కథా పాటవమున కనువుగాని వర్ణనము అనౌచితము. ఇట నీ వర్ణనము కాల విలంబనము కూడ.

---

1. ప్రథమాశ్వాసమున పాఠకుల కామె పరిచయ మేర్పడి నప్పటికి నిప్పటికి నొక యేడు తిరిగి వచ్చినది. ఆమె యెదిగినది. అనగా వయసు వచ్చుటయే గాదు. ఒక విద్య వచ్చినది. వచ్చిన విద్య నాటక విద్య. తను సౌష్ఠవమును తరణి పట్టునట్టి విద్య. ప్రకృతము నర్తనశాలకు నాట్యాచార్యా నయనార్థ మగుచున్నది. అందుకే ఆ వర్ణన యందును ఒక పైలక్ష్యము చూపినారు తిక్కన. —మహాకవి మార్గము : డా. యస్వీ. జోగారావుగారు.

ఆమె యెదిగిన వయసును, నేర్చిన విద్యను చూచుట కది తటి గాదు. పంచమాశ్వాసమున పాండవుల సమక్షమునకు గొనివచ్చినపుడు — తీరికగా వర్ణించ వచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తంసా వ్రజ స్తం త్వరితం ప్రభిన్నమివ కుంజరమ్
అన్వ గచ్ఛ ద్విశాలాక్షీశిశుర్గజ వధూరివ ... 35-9

పోలిక చమత్కారావహముగను ఔచిత్య వంతముగను నున్నది. అలంకారము విషయమునకు దీప్తి గూర్చినది.

"సలీలంబుగా మెత్తమెత్తన నడతెంచు మత్త కుండాలంబునుంబోలె"- అని అర్జునుడు మాత్రము ఆంధ్రమున వర్ణింప బడుటయు ఔచిత్యమే. "కౌరవ సేనగాదు త్రిజగంబులు నొక్కటనెత్తి వచ్చినను"- జయింప నలంతి గదా అర్జునుడు. ఉత్తర గోగ్రహణ నాయక పరివేశము సలీలముగా నున్నది.

మూలమున మాతలి, సుహోత్రుడు, దారుకుడు, అరుణుడు సుమన్త్రుడు- వీరందరును బృహన్నలకు సమముగారని ద్రౌపది చెప్పినట్లు ఉత్తరుడు బృహన్నలతో పలికెను.

ఖాండవ మేర్చునప్పుడు తగన్ రథ చోదక వృత్తి సల్పియా
ఖండల సూతికిన్ జయము గల్గ నొనర్చిన యట్టి బుద్ధియున్
దండి తనంబు నీ యెడన తక్కెనె నాదెస మైత్రి పెన్పు మిం
కొండొక మాట దక్కుము రణోత్సహసం బొనరింపు గ్రక్కునన్.

దండితనము తెలుగువారి వాడుకలో మాట. దండి బుద్ధి- ఉదారత్వమునకు పర్యాయ పద మనవచ్చును. ఉత్తరుడు సారథి యం దౌత్సుక్యమును కలిగించు చున్నాడు.

7. సర్వమాణా మివకాశే వనం బహుల పాదపమ్. ... 36.5.
దదృశే పార్థివో రేణుర్వనిత స్తేన సర్వతా
దృష్టి ప్రణాశో భూతానాం దివ స్పృష్ట రసత్తమ ... 36-6

[1] "అభినవ జలంధర శ్యామంబు లగునెడ
లాకు జొంపంబు లనుకరింప
... ...
నడచు కౌరవ రాజు సైన్యంబుఁ గనియె."

1. చూడు : తిక్కన కవితావైభవము - డా. పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కన భారతము మూలమున కన్న విపులము. చక్కని నాటకీయ రంగాలంకరణ చిత్రము. నేపథ్య నిర్మాణమిందు కాననగును.

8. ఉత్తరుడు కురుసేన గాంచి భీతినొంది గోవులను వదలి వెళ్లుద మని బృహన్నలతో జెప్పుచు —

క్షీరం వాదధీ వాజ్యం వాతక్రిం వానపి బామ్యహం
ఆరనాలంహి పాస్యామి సమే గోభిః ప్రయోజనం ... P-162-653

గోవులు లేక పోయినను నష్టము లేదన్నట్లు పలికెను. ప్రాణభీతి నొందిన వానికి భోగముల యెడ తలంపుండదు. "బతికి యుంటే బలుసాకు తిని బతుక వచ్చు" నను సామెత యిట్టి పట్టుల వెలువడిన దేమో.

బృహన్నల ఉత్తరునకు ధైర్యము జెప్పుచు—

నైష పూర్వైః స్మృతోధర్మః క్షత్రియస్య పలాయనమ్
శ్రేయస్తే మరణం యుద్ధేన భీతస్య పలాయనమ్. ... 36-26

ఇవి వీరుని మాటలు. అర్జునుడు ఉత్తరున కెఱింగించిన క్షత్రియ ధర్మములు తిక్కన భారతమునలేవు. ఈ ధర్మములు యుద్ధమునుండి తిరిగి పోవుచున్న దుర్యోధను నుపాలంభించునపుడు చెప్పబడినవి. ఇక్కడి కంటె నక్కడనే యుచితమని తలంచెనేమో.

9. వచ్చినవాడు ఫల్గుణు డనియు, అప్పటికి సమయపాలనము చెల్లిన దనియు తెలిసికొనిన ద్రోణు డర్జునుని ప్రశంసింపగా—

సదా భవాన్ ఫల్గునస్య గుణై రస్మాన్ వికత్థసే
న చార్జునః కలాపూర్ణా మమ దుర్యోధనస్యవా ... 37—13 అని

కర్ణుడు వ్యాస భారతమున ద్రోణాచార్యులను నిందించెను.

ఆంధ్రమునందు—

(i) పాండవ పక్షపాతమునఁ బల్కెదు నోరికి వచ్చినట్లు ని
న్నొంం డనరామిఁ జేసి యిది యొప్పునె కౌరవసేనకెల్ల నో
క్కొండన మేటి వీ బలము గర్వముఁ గుందగ నిట్లు శత్రుదో
శ్చండిమ కోహటించితి నిజంబుసకన్ నగుశంత మెచ్చదే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) ... నస్మచ్ఛిలీ ముఖ
పాత చలిత హృదయ పద్మం జేసి
వెగడు పఱచి...

సంస్కృతమున—

నాకంటెను, దుర్యోధనుని కంటెను గొప్పవాడా? అతనిని నీ వెల్లప్పుడు స్తుతింతువు- అని. ఇందుకొంత దురుసు దనము తక్కువ. ఆంధ్రమున - కర్ణుని యహంకార మతిశయముగ నున్నది. అస్మచ్ఛిలీముఖ పాత చలిత హృదయ పద్మం(జేసి" - అనుట గర్వోక్తి. కర్ణుని గర్వోక్తులు దుర్యోధనునకు ధైర్యము జరుగ బోవు యుద్ధమున కుద్దీపనము.

అర్జును డయిన యుద్ధము చేయవలసిన యవసర మనలులేదు. తిరిగి సమయపాలనమునకు వెళ్లుదురు. ఒరులైన పరిమార్చ బడుదురు - అని పలుకు చున్న కర్ణ, దుర్యోధనుల పలుకు లాలించి—

భీష్మండును/ద్రోణుడు ద్రోణ సూనుడును గృపుడును మే
లని యియ్యకొనిరి హృదయా
నను రూపములై తెలుపు లాస్యముం బొందన్—

ఆ పెద్దలందరును మాటల కేమో మేలు మేలనిరి. కాని ఎవరి భావ మేవిధముగ నున్నదో ఆయావిధముగ వారి నవ్విరట. భావుకుని హృదయపు లోతునకు పరీక్ష. ఆణిముత్యము వంటి సాత్త్వికాభినయము. పాత్ర అభినయ మిందు సూచింప బడుచున్నది. నాటకానుకరణము.

10. శమీ వృక్షము నందున్న యాయుధములు పాండవులవి యని తెలుప "భూపాల వల్లభా! జనదీపిక యనం జాలు ద్రౌపదికి నెయ్యద లం దేపాటులు వాటిల్లెనో కాపురుషుల వలన కాఱియపుజైన్" - అను నుత్తరుని సంశయ నివృత్తియే గాక ఉ తరున కామెను పరిచయము చేయుట కదను దొరకినది. ఈ సంశయమును వెల్లడించుట వ్యాస భారతమున లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాస భారతము నందు అర్జునుడు మొదట తన్నెఱింగించుకొని పిదప తక్కిన వారి గూర్చి వివరించెను. తిక్కన భారతమున నలుగురు సోదరుల గూర్చి చెప్పిన పిమ్మట తన్నెఱింగించుకొనెను. ఉత్తరుడు విశ్వసించుట కనువాదము నందలి తీరు బాగున్నది. అప్పటికి,

"చిరకీర్తి ప్రియుఁడగు న
న్నరునకుఁ బది గలవు భవ్య నామములు మనో
హరముగ నవి నెవుమా యెం
దరయక యే సమ్మొద బృహన్నల నిన్నున్"—

బృహన్నలా యన సంబోధించుటలో అర్జును డను విషయమునింకను సందేహముగా నున్నటు లున్నది. ఆంధ్రభారతమున పదిపేర్లు సెప్పుమని మాత్రమే. సంస్కృత భారతమున ఉత్తరుడు అర్జునుని ప్రతినామమును పేర్కొని అడెందువలన కలిగిన దనుట పునరుక్తి. ఏమి కతంబున నిట్టి నామంబు సంభవిల్లె- ఆంధ్రభారతమున సంక్షిప్తము. బృహన్నలను అర్జునుడని ఎఱింగిన పిదపఉత్తరుడు "దాసోహం భవిష్యామి పశ్యమా మనుకమ్పయా"- అని సంస్కృతభారతము. ఆంధ్రీకరణము కాలేదు. ఉత్తరుడును రాకుమారుడే కదా! దాసోహమనుట తిక్కనకు నచ్చలేదేమో!

అర్జునిచే నాలింగతుడైన యుత్తరుడు—

"మనము కలంక దేఱె రిపుమర్దనవిక్రమ యెక్కు తేరు నీ
ఘనభుజశక్తి ప్రాపున నఖండిత శౌర్య మహోన్నతుండనై
యని మొన సారథిత్వము మహత్త్వము వైరులు మెచ్చ జూపెదన్
ననుఁ బనిగొమ్ము లెమ్ము కురునాథు నదల్పు మరల్పు గోవులన్.

ఉత్తరుని యుత్సాహాతిశయము తిక్కన కల్పితము. అర్జునుని శరీర స్పర్శచే వీరరస మల్లన విద్యుత్ప్రసారమువలె నుత్తరునిలో ప్రవేశించినది కాబోలు. అదల్పు, మరల్పు - క్రియలు ప్రక్కప్రక్కన బడి యుత్తరుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యు త్తేజమును ధ్వనించుచున్నవి. నిజమున కతడు వీరుడే. కాని కురుబలము ముందు చాలవనుకొనెను. అందువలన భీతి. అదియు గాక సారథియైన బృహన్నల పేడి యనిగదా అతని భావన. కనుకనే "క్రొవ్వుఁ గదేని తలపడు" మనెను. నాయంతటి వాడనే భయమొందు చుండ నీ ధైర్యమెంతటిదని ఆ పలుకులు వ్యంగ్యములు. ఇప్పుడట్లు గాదు. మేటివీరుడు తనకండ. కనుకనే ధైర్యము.

ఈ సన్నివేశమంతయు త్రిగర్తుల యుద్ధము చూచి యలసియున్న పాఠకలోకమునకు వినోదార్థముగా నున్నది. నాయకోత్కర్షముగను నున్నది. మొదట వీరాలాపములు, తరువాత భీరువు చేష్టలు హాస్యమునకు భాజనము లైనవి. కావ్యము ప్రయోగత్వమును పొందుట యన నిట్టిదే.

11. కేశవేనాపి సంగ్రామే సాక్షాదింద్రేణ వాసమమ్ ... 40-8
ఇదంతు చిన్తయన్నేవ పరిముహ్యామి కేవలమ్
నిశ్చయం చ అపి దుర్మేధాన గచ్ఛామి కథంచన ... 40-9

ఆంధ్రీకరణము చేయలేదు.

"నిను నర్జునుండని యెఱిం/గిన యంతనె వాసె నెల్ల కిల్బిషములు నీ
తను వేల షండ భావం/బున బొందెనో యెఱుగ వలయు పుంస్త్వాభరణా"

అమూలకము ఇది తప్పక యడుగవలసిన ప్రశ్నయే. అంతటి వీరు డట్టి నీచస్థితి బొందెనన నేదో ప్రబలమైన కారణమే యుండునని యుత్తరుని యభిప్రాయము.

దారుకో వాసుదేవస్య యథా శక్రస్య స్వమాతలః
తథా మాం విద్ధి సారథ్యే శిక్షితం నరపుంగవ. ... 40-17

అని యుత్తరుడు. నకులుడు, బృహన్నల, ఉత్తరుడు - ముువ్వురును దారుకుని, మాతలిని పేర్కొనిరి. పునరుక్తి. అర్జునుం డతిరథ శ్రేష్ఠుండగుట మూలమున విపులము కాదు. ఈ ఘట్టమున ప్రధాన ఏకైక నాయకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"భీష్మద్రోణ కృపాది ధన్వినికరా భీలంబు"—

అట్టి సైన్యము నొంటిగ నెదుర్కొన బోవుట యన సామాన్యమా? కావున ఆంధ్రము నందలి అర్జును డతిరథ శ్రేష్ఠుడైన విధము నుగ్గడించుట, అతిశయోక్తి కాదు. అనవసర ప్రసక్తియు కాదు.

12. అర్జునుని స్తుతించి మనకు జయమనుమానాస్పదమని నుడివిన ద్రోణుని దుర్యోధను డుపాలంభించగా అశ్వత్థామ రోషముఁ బొంది దుర్యోధ నుని నిందించునట్లు ఆంధ్రము. మూలము నందు కర్ణుడు వెంటనే—

యద్యేష రాజా మత్స్యానాం యది బీభత్సురాగతః
అహమావార యిష్యామి వేలేవ మకరాలయమ్. ... 43-2

అని కర్ణుడు. చక్కని పోలిక. అర్జునున కన్న తాన అధికుడ నన్న భావ మిందు స్పష్టము. తిమింగలము మొసలికంటె పెద్దది, క్రూరమైనది. ఓడలను సయితము అటకాయించును గదా! వీరులకు అహంభావము అందమునే ఇచ్చును అది యున్నపుడే ప్రతి వీరు నెదుర్కొనును.

కర్ణుని యహంకారపు పలుకులు విని కృపుడు అర్జును డొక్కడే యొనర్చిన మహత్కార్యముల నుగ్గడించుచు—

"ఏకశ్చ పంచవర్షాణి బ్రహ్మచర్య మధారయత్"— (44-6)

— ఆంధ్రీకృతము కాదు.

ఇంద్రోపహిన పార్థేన సంయుగే యోద్ధు మర్హతి
యస్తేనా శంసతే యోద్ధుం కర్తవ్యం తస్య భేషజం. ... 44-11

ఇదియు నాంధ్రీకృతము గాదు. ఇంద్రున కసాధ్యులైన రక్కసులను వధించిన వాడు గావున పై వాక్యము లొప్పిదములు, అర్జునుని నాయకత్వమున కుత్కర్ష నాపాదించు విషయము. మూలము సమర్థనీయము.

13. అశ్వత్థామ దుర్యోధన కర్ణుల నిందించుచు—

తథైవ కతమం యుద్ధం కృష్ణాజితాత్వయా ... 45-11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-అని మూలము. తిక్కన భారతమున కృపాచార్యుడు కర్ణుని నిందించుచు-

"భూవరు లెల్లను నొక్కట/ద్రోపది కై తొడరి యతనితోఁ బెనగి కడుం
జేవనెడి పోవునప్పుడు / నీ వచ్చట గలవా నిక్కమ చెపుమా"- అని

ప్రశ్నించెను.

నైషదేవాన్న గన్ధర్వాన్నా సురాన్నచ రాక్షసాన్
భయాది హన యుధ్యేత కున్తీ పుత్రో ధనం జయం 45.6 వ్యాసభారతము.

"ప్రళయాంతకుండు బడబా/నలమును మృదువును నెదిరినం గొఱత వడన్
నిలిపినను నిలుపు మార్కొని/చెలగిన నరుశరములనవ శేషము సేయున్"-

ఆంధ్రభారతము. కృపాచార్యున కర్జునునిపై గల యభిమానము అతని పరాక్రమము నెడ గురి యిందు వ్యక్తము చేయుచున్నది.

"యుధ్యతాం కామ మాచార్యో నాహం యోత్స్యే ధనుంజయం"-45-26 అను మూలము కంటె—

"సిగ్గుమాలి రణంబు నేనెనేనియు ద్రోణుండు సేయుగాని యేసిట్టిదానికోర్వ"-

"ద్రోణుడు శిష్య వాత్సల్యమున నిందింప బడినను వారిని క్షమించి - వారి శ్రేయస్సు కొఱకు యుద్ధము చేసినను చేయనిమ్ము." ప్రతిభావంతుడును, గురువునైన తండ్రిని నిందించినట్టి వారి కొఱకు నేను యుద్ధము చేయనని భావము. వారి తప్పిదమును ద్రోణుడు క్షమించినను నేను క్షమించనని - అశ్వత్థామ యభిప్రాయము.

కృపుడు దుర్యోధన కర్ణులను నిరసించిన విధమును - అశ్వత్థామ యుద్ధ విముఖుడుగా బలికిన పలుకుల నాలించి భీష్ముడు—

సాధు పశ్యతి వై ద్రోణిః కృపః సాధ్వనుపశ్యతి
కర్ణస్తు క్షత్ర ధర్మేణ యథా వద్యోద్ధు మిచ్ఛతి. 46-1 వ్యాసభారతము

ద్రోణాచార్యుండు నీతి పథంబునం బలికె, నాచార్య తనయు వచనంబు లుచితంబులు, కృపాచార్యుండాడిన చందంబును దెఱంగు పడియున్నయది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన్నన గల మానిసి యగుట నంగరాజునకు సంగర పాటవంబు మాటలు దగుంగాక మాన్యుల నధఃకరింప నగునె. వెండియు-

ఏల పొర్రిద్దెఱంగి చాలు మానిసి రణో/ద్యమ మొనర్చికాక తగినవారి
చెవికిఁ జేదుగాగ నవమాన వాక్యంబు / లుడుగ కిట్లు పలుకు టొప్పునెట్లు"-

ఆంధ్రభారతమున భీష్ముడు కర్ణుని సున్నితముగా నిందించు చున్నాడు. కర్ణుని 'మానిసి' యనుట నతని తక్కువ దనము నెత్తి చూపుటయే. వీరుడు చేసి చూపించ వలయు గాని ఎక్కుడు మాట లెందుకు? అవియు తగిన వారికి చేదుగాగ-అనుటలో అట్లు మాట్లాడుట దుర్యోధనున కింపుగా నుండ వచ్చును. అటుపక్షపు ఆత్మీయులకది చేదగునని. 'తగినవారి' లో తాను నొక్కడు. వారిపై ఆత్మీయ భావము కలవాడు. కృపాశ్వత్థామలు వాచ్యముగా నిందించగా భీష్ముడు ధ్వనితముగా నిందించును. ఇదంతయు భిన్న స్వభావ ముల వర్ణించుటయే. నాటకీయత.

బీరము లావును మిగులంగ ... 4-222

అరుల గుణములైన నగ్గింతు రెప్పుడు ... 4-223

ఈ మాటలలో ద్రోణు డర్జునుని మెచ్చుకొనుట తప్పిదము గాదని భీష్ముడు సమర్థించుచున్నాడు. సమైక్యతావసరము సూచించుచున్నవి.

భీష్మ డశ్వత్థామ, ద్రోణ, కృపులను క్షమాగుణము వహించు మనగా మూలము నందు—

ఆచార్య యేవ క్షమతాం శాన్తిరత్ర విధీయతాం
అభిషజ్య మానేహి గురౌతత్ వృత్తం రోషకారితం. 46-12

—అని అశ్వత్థామ పలికెను.

ఆచార్యులైనవారు పూజా వాక్యంబుల కర్హులు గాక గర్హించుటకు విషయంబె- యనుట గృపాశ్వత్థామల కరంబులకు-దుర్యోధనుడు నిజ పాణి పుటంబులు సాచి యిరువురను క్షమించ వలయునని కోరగా—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"క్షమియింప నెవ్వరము భూ / రమణుని కార్యమున కెవ్వరము ద్రోణుల చి
త్తము శాంతి వొందఁ జేయుట/మముఁ దెలచుట యిట్టులేల మా కాల
దులకున్"—

అని యశ్వత్థామ బదులు పలికెను. ద్రోణుని నిందించిన కారణముననే వారు గోపితులైరి కావున నతని పలుకు లుచితములు. కార్యము నెడు తటి పెద్దలు ఉచిత వాక్యముల నందఱు నైక్య పఱచి కార్యనిర్వాహకులు గావలెను కదా! వివాహాది మహాకార్యము లందును నిట్టివి జరుగుచుండును. ఈ సన్నివేశ మంతయు లోక వ్యవహారము. భీష్ముని పెద్దరికము చూడ దగినది.

14. "వచ్చిన వాడు ఫల్గుణుడు" గావున తప్పక గెల్తుమని చెప్ప వీలుకాదు. కష్టమున కోర్చి యుద్ధము కైన సిద్ధ పడవలెను, లేదా పొందు చేసికొన వలయునన్న భీష్మునితో—

"మనకుఁ బాండురాజ తనయ వర్గమునకు నెట్లు
పొందు గలుగు"— నను దుర్యోధను వచనములు తిక్కనగారి కల్పిత ములు. ఎట్టి పరిస్థితుల లోను పాండవులతో పొత్తు కుదుర దను దృఢాభిప్రాయ మును వెల్లడించెను. ప్రస్తుతమునకే కాదు — భావి యందును.

"అహం సర్వస్య సైన్యస్య పశ్చాత్ స్థాన్యామి పాలయన్"— (47–19) అని భీష్ముడు సైన్యాధ్యక్షుడుగ సైన్య విభాగము స్వయముగ నొనర్చెను. ఆంధ్రమున— సైన్య విభాగము ద్రోణాచార్యుడు చెప్పినట్లు, భీష్ముడు అందులకు సమ్మతించి తగు విధమున నేర్పాటు చేసినటు లున్నది. తిక్కన భారత మున ద్రోణాచార్యులకును ప్రాధాన్య మివ్వబడినది.

15. అర్జునునకు కౌరవులకు జరుగుచున్న యుద్ధము జూడ వేడుకతో దేవేంద్రాది దేవతలు, స్వర్గము నందున్న చక్రవర్తులు, రాజులు— పాండురాజు వచ్చి ఆకాశమున నిలచినట్లు తిక్కన కల్పితము.

గురు, కృప, గాంగేయుల కభివాదము చేయక మున్నే అర్జునుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తరునకు కౌరవసేన గూర్చి వివరించుచు దుర్యోధను డున్న చోటునకు రథము బోనిమ్మనుట ఆంధ్ర భారతము. మూలమునందు మొదటనే యెక్కా క్కరికి నాలుగేసి బాణములతో నభివాదము చేసెను. ఆంధ్రమున కన్న సంస్కృతమున నొప్పిదము.

16. అర్జునుడు కౌరవసేన నిర్మాణము జూపి వివరించునెడ మూలము నందు మొదటనే ఆయాస్థానము లందున్న వీరులు సెప్పబడిరి. ద్రోణుడు సైన్య విభాగ మొనరించు నపుడే ఆ విషయ మెఱింగింప బడినది. పునరుక్తి భయమున తిక్కనగారు "మధ్య దక్షిణ వామాగ్ర పశ్చిమోత్తర భాగంబుల విట్టిట్టి వారలు నడచు చున్నారని అర్జునునిచే చెప్పించెను.

సుయోధనున కై వెడలుచున్న అర్జునుని గాంచి భీష్ముడు సేనల పురికొల్పెను- ఆంధ్రభారతము.

మూలము నందు ద్రోణుడు పురికొల్పెను. భీష్ముడు సైన్యాధిపుడు గావున నతడట్లు చేయుట సముచితము.

ఆంధ్రమున చతుర్థాంక మసంపూర్ణము. అనగా నిందలి కథ తరువాతి యాశ్వాసము నందును జరుగు చున్నది. తీర్చియున్న కౌరవ సైన్యము. వారి నెదుర్కొన నర్జునుడు సిద్ధముగా నున్నవేళ ఆశ్వాసము ముగియుచున్నది ఆశ్వాస విభాగము నాట కానుసరణ మైనది.

* * *

పంచమాశ్వాసము

1. ఏతస్యా రథ మాస్థాయ రాధేయస్య దురాత్మనః
   యత్తో భవేతః సంగ్రామే స్పర్థ త్యేష మయాసదా: ...50-16

ఇందు కర్ణుడు దురాత్ముడని యర్జునుడు నిందించెను. ఆంధ్రభారతమున నతనిని యర్జునుడు మహావీరునిగా పొగడెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోధాగ్రేసరుఁ డిద్ధతేజుఁడు రణోద్యోగానురక్తుండు దు
స్సాధ పరిక్రమ బాహు వీర్యుఁడు కురుక్ష్మాపాల వాల్లభ్య ల
క్ష్మీ ధామాత్ముఁడు జామదగ్న్య కలిత శ్రేష్ఠాస్త్ర విద్యాఢ్యుఁ డీ
రాధేయుం డొక చీరికిం గొనఁడు వీరవ్రాతముం బోరులన్. 5-11

'కురుక్ష్మాపాల వాల్లభ్య లక్ష్మీ ధామాత్ముఁడు' దప్ప మిగిలిన నాలుగు విశేషణములు అతని వీరత్వమును చాటునవే. అదియు ప్రత్యర్థిచే స్తుతింప బడుట విశేషము గదా! ఈ చెప్పుటలో నర్జుని యౌదార్యమును ద్యోతక మగుచున్నది. సాటివీరునిఁ జులకన చేయకుండు టనునది యుత్తమ వీరుని లక్షణము.

"... బరికించి చూడు మీ... ... నీవు సాయకో
ద్ధతిఁ బ్రకటించుచో బహు విధంబుల నిద్దఱ తారతమ్యముల్"

కర్ణుని ప్రశంసించుటయే గాక వారిద్దరును యుద్ధము చేయుతటి తారతమ్యమును గమనించు మని యుత్తరునకు జెప్పెను. ఇది ఉత్తరుని ఉత్సాహవంతుని జేయుటకు. మునుపు కురుసైన్యము గాంచి భయపడి యున్న వాడు గదా! ఈ మాట ఉత్తరుని కొక్కనికే కాదు. పరోక్షముగ ప్రేక్షకులకును తారతమ్య పరిశీలనయందు వేడుక మెండు. [1]ప్రేక్షకులను కథోన్ముఖుల (నాటకోన్ముఖుల) జేయుచున్నాడు.

2. ప్రభాసితి మివాకాశం చిత్రరూప మలంకృతమ్
సంపతద్భిః స్థితైశ్చైవ నానారత్నావ భాసితైః
విమానైర్వివిధై శ్చిత్రై రూపా నీతైః సురోత్తమైః 51-17

అర్జును డుత్తరునకు కురువీరుల వేఱువేఱ నిరూపించి చెప్పి యుద్ధోన్ముఖుడు కాగా జరుగ బోవు సమరమును గాంచుటకు దేవత లాకాశమున సమావిష్టులైరని తెలుప బడినది. విషయము విపులము. తిక్కన భారతమున కురువీరు లందరు వారివారిస్థానము లేర్పరచుకొని నిలచినపుడే—

1. ప్రేక్షకుడు, పాఠకుడు అభిన్నులు. ప్రేక్షకుడు నాటకమును బాహ్యనేత్రముతో తిలకించును. పాఠకుడు పఠించుచు అంతర్నేత్రముచే చూచును. ఇద్దరును చూచువారే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అరుదుగ నిట్టు లొక్కనికి నంత బలంబునకున్ మహో(గ సం
గరమగుడన్ మనం బతుల కౌతుక మొంది"— దేవతలు చూడవచ్చుట సంక్షిప్తముగా జెప్పబడినది. వారు చూడ వచ్చుటకు కారణమును దెలుప బడినది. అర్జును డొక్కడు. కౌరవసైన్య మపారమైనది. ఇరువురి మధ్య పోరు ఇది చూపరుల కద్భుతమైన విషయము. కనుక దేవతలలో కౌతుక మొదవినది.

3. ఆ జగామ మహాసత్వః కృపః శస్త్ర భృతాం వరః
అర్జునం (ప్రతి సంయోద్ధుం యుద్ధార్థి సమహారథః ... 5-1

అర్జునుడు మొదట కృపాచార్యు నెదుర్కొనెను.

ఆంధ్రమున అశ్వత్థామ కర్ణు నుపాలంభించుచు—

"నిను నీవ పొగడు కొని పలి/కిన పలుకులు పెక్కుగలవు కిరీడి యనికి వ
చ్చిన వాఁడిదె పులివలె మా/ర్కొనరాదె కర్ణసేనకుం (బియమెసగన్ 5-22

"తలకు గలదేని శకునిఁ బిలిచి విచారింప బొమ్ము" (5-23)అని నిందించగా—

"తలకెడు వానికిన్ మగడఁ తానటె నన్నదకించు వాడిసీ ... 5-25

అని బదులు పలుకును. కురువీరు లందరు అర్జునునితోఁ దలపడగా నతడు వారి జిక్కు వడునట్లు జేయ వారందరు భీష్మని మరుగు జొచ్చిరి. పిదప అర్జునుడు కర్ణునితో యుద్ధమునకు సన్నద్ధుడు కాగా, చిత్రాంగద ప్రభృతి కుమారు లడ్డురాగా, వారిని నిర్జించి కర్ణునితో పోరి యాతని నోడించి—

"వీడొకడు కురుబలంబున/వాడి మగండనగఁజాలు వాడిభంగిం
బోడిమి నెడియెను ద్రోణుల / వేడిమి యిట మనకు మునుము విక్రమ
మునకున్" ... 5-10

అని అర్జునుడు "వీరావేశమునఁ గౌరవానీకము నాలోకించు నప్పుడు" కర్ణార్జునుల యుద్ధము జూచి భీతిల్లిన యుత్తరుడు "అశక్య మింకిట రథ వ్యవహారము నిర్వహింపగన్"— అని పలుక "ఏను కలుగంగ నీకేమి"-యని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యతని నూల్కొల్పెను. కర్ణాశ్వత్థామల సంభాషణ, కర్ణార్జునుల సంభాషణ ఆసక్తిదాయకము. నాటకోచితము. యుద్ధము మాత్రమే చూడవలయు ననిన చూపరులకు (పాఠకులకు) విసుగు కలిగింపని రీతిని రసవత్తరముగ నక్కడక్కడ సంభాషణలు ప్రవేశ పెట్టుట నాటకకర్త పని. ఇట్టిచోట భాషణము లును రసస్ఫోరకములు. ఇదంతయు తిక్కనగారి కల్పితము.

4. అర్జునుడు దుర్యోధను నెదుర్కొని నతని నొచ్చునట్లుగా జేసి విజృంభించి వచ్చి పైబడిన సైన్యమును జెదర గొట్టగా నందరు భీతి విహ్వలులై వెనుదిరిగి బోవుచుండ జూచి కర్ణుడు–

"కూడముష్టైఁ గ్రీడి గురువంశమునకెల్ల/మూలకంద మీ నృపాలుఁ డతని
నిచటఁ గాచి కొనుట యెల్ల పౌరుషములు / జేత ! నిలచి లావు నేయ
వలయు"–5–199

–అను కర్ణుని పలుకులు వినుచును సరకు చేయక మఱలిపోవుచున్న భీష్మ గురు, గురుపుత్ర. కృపాదుల గాంచి దుర్యోధనుడు దీన వృత్తితో–

" ... ... మగటిమికి గుఱిగాదే
నా కెడరైన యెడం దగ / జేకొని యది మీరు చక్కఁజేయుట
యరయన్."–(5–201)

ప్రతివీరుని దీనత్వము ప్రేక్షకుల కాసక్తి దాయకము. దుర్యోధనుని నిస్సహాయత దీనత్వములు కర్ణుని పలుకులందు కాననగును.

5. గెలుపు నీదిగనే ప్రకటించుము. నా విషయము మరగు పఱచు
మను నర్జునునితో–

"అనవుడు నీచేసిన యీ / పని నాచేఁ గాకయునికి పతి యెఱుగఁడొకో
జనులు నిజము సేయుదురే/నిను నెఱింగింపకయ చెప్పనేర్తునె పొసగన్"
అని పలికి మరియు–

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నీ వలచిన యప్పుడ ధాత్రీ వల్లభుఁ డెఱుగునట్టి తెఱగు నడపెదన్"

దేవేంద్రి పుత్రుడను నామమున ప్రస్తుత విషయ మెఱింగింతును జెప్పుట సంస్కృతభారతమున లేదు. ఈ సంఘటన యుత్తరుని పాత్రకు విశిష్ట తను కూర్చుచున్నది. ప్రగల్భ, భీరువు నైన యుత్తరుడు అర్జునుని స్పర్శచే వీరత్వమును పుంజుకొని రథసారథ్యము నడపి, యిపుడు నిజాయితీగల పురుషుడుగా ప్రేక్షకుని మదిలో స్థానమును సంపాదించుకొనెను "జనులు నిజము నేయుదురే"- ఇది పాఠకులను దృష్టిలో నుంచుకొని చెప్పిన మాటయే ఉత్తరుని పాత్రి క్రమవర్ధమానమై విశిష్టత నాపాదించు కొన్నది. లోకము మంచి చెడుల కలగలుపు. అందు జన్మించిన మానవుడు నంతియే. పరిపూర్ణ శిష్టులు లేరు. సంపూర్ణ దుష్టులు నుండరు భీరు వన్న సెల్ల వేళలు భీరువుగానే యుండడు గదా !

దేవాశ్చ గాన్ధర్వ గణాశ్చ పార్థం
రాజర్ష యశ్చాపి ముదం ప్రతీతాం
సంపూజ యన్తో జవమేవ సర్వే
యయుం పురస్కృత్య తదా మహేన్ద్రిమ్. 1050(263)

-కౌరవులు పరాజయమున మఱలి పోవుచుండ దేవత అర్జునుని ప్రశంసింతురు. అర్జునుడు తిరిగి బృహన్నల రూపమున సారథియై రథము నొగలపై కూర్చున్నపుడు తిక్కన పై స్తుతిని దేవతలచే చేయించెను. మూలమే సందర్భోచితముగా నున్నది.

6. హయములు మరల్చు మీాత/ల్లియు బంధులు నెదలు సంచలించు గుమురు ప

ట్టి యెదురు సూతురు వారికి / బ్రియముగ శ్రీఘ్రమ్మునన్ బురికి బోవలయున్.

ఉత్తరుడు పరాజితు డగుటయే గాక యెట్టి యాపదకు గురియై యుండునో యని అతని తల్లియు, బంధువులు హృదయము సంచలించు చుం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెదురు చూచు చుందురను పలుకులు సమంజసమైన యూహ. జరిగిన దంతయే గదా !

"చనికుమారు దేమయ్యెనో"– అని విరాటుడు విలపించును. కనుక విజయోత్సాహముతోఁ బురి జేరిన వారు సంతసింతురను నుడువు లొప్పిదములు.

7. తిక్కన భారతము నందు ఓడిపోయిన కురుసైనికు లర్జునుని ప్రాణదానంబు వేడగా నత "డభయ హస్త మిచ్చుచు దయ పెనుపార బలుకు" అని మాత్రమే.

వ్యాసభారతము : స్వస్తి వ్రజత భద్రం వోనభేతవ్యం కథంచన
నాహమార్తా ఇచ్ఛ ఘాం సామి భృశ మాశ్వాస యామివః ...62-5

సైనికులు ప్రాణదానంబు వేడినవారు గనుక నిట్లు చెప్పుట వారికిని సంతోష దాయకము.

8. యుద్ధము ముగిసిన తరువాత తిరిగి శమీ వృక్షము చెంతకు వెళ్లి ఆయుధముల నిక్షేపించుటయు, కపిధ్వజ దేవదత్తాది దివ్య పరికరంబుల నంతర్ధానము నొందించుటయు వ్యాస భారతమున లేదు. ఇది యవసరమే. లేని యెడల నర్జునుడు వాటిని తనతోడన తీసికొని పోయెనా ? ఏమి చేసెను ? అను సందేహము కలుగును. ఆయుధములు తీసికొనుట – ఆయుధపూజా కార్యక్రమ మొకటి యున్నది. అదియును గాక అప్పటి కప్పుడతడు బయల్పడ లేదు గనుక ఆయుధములతో బృహన్నల యేగిన ఉత్తరుడు దేవేంద్ర పుత్రుని వలన తనకు జయము లభించినదని చెప్పుటకు వీలుండదు. ఆయుధ సామగ్రిని జూచి వారు గుర్తింతురు గనుక. తరువాత నాటకీయ సన్నివేశమున కిది తప్పని సరియైనది.

9. ఉత్తరుని విజయ వార్తను వినిన విరాటుడు కంకునితో "నెత్తం బొక పలక యాడుదమే"– యని "యుబ్బుమై మాటగాఁ బలికిన" అని తిక్కనగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షనాహర సైరంధ్రి కంకం ద్యూతం ప్రవర్తితాం ... (63-29)
వ్యాసభారతము.

—అని విరాటరాజు ధర్మజుని సమ్మతి గోరకయే చెప్పెను. సైరంధ్రిని పాచికలు తెమ్మనుట ఉచితము గాదు. "నీచము లయ్యెడి పనులకు నా చాలమి యెఱిగి"— మొదటనే సుధేష్ణతో పలికినది. ఇది సేవకులు చేయుపని.

జూద మాడుచు మత్స్యరాజు ధర్మరాజుతో—

"పశ్య పుత్రేణ మే యుద్ధే తాదృశాః కురవోజితాః" ... (63-36)

అని పలుక—

"బృహన్నలాయస్య యన్తా కథం సనవిజేష్యతి"— ... (63-37)

—అని ధర్మరాజు బదులు పలికెను. ఇది సాధారణముగా నున్నది. ఆంధ్రభారతమున—

"నరనాథుండు ప్రమోద సంప దుదితోన్మాదంబుమై నిట్లను
... ...
... ... నె
వ్వరు నెక్కాలము నిట్టు నేసిరె కులైశ్వర్యం బవార్యంబుగన్"—

అని విరాటుడు సంతసంబున బలుకగా—

"కురుపతి భీష్మ కర్ణ కృప కుంభజ ముఖ్య మహోగ్ర యోధవి
... ...
... ... నింక న
చ్చెరువునుఁ గల్గునే ధరఁ బ్రసిద్ధికి నెక్కెడి యాత డొక్కడున్." అని ధర్మజుని ప్రతిభాషణములు. విరాటుని సంతోషము ప్రేక్షకులకు హాస్యోపేతమైనది. వ్యంగ్యముగ ఉత్తరు డల్పుడని చెప్పినట్లయినది.

10. ఉత్తరుడు యుద్ధము చేసిన తెఱగు వినుపించు మని మత్స్యాధిపతి యడుగ మూలము నందు సంక్షిప్తముగా జెప్పబడినది. అనువాదము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విపులము. పునర్వీకరణము విసుగు గావున మూలమే యుచితము. ఉత్తరునకు విజయమును గూర్చిన మహానుభావుని జూడవలయునని విరాటుడు కోరగా "తా నచ్చట నంతర్హితుండై యిచ్చం జనియెఁ దోచునేటి యెల్లిటి లోనన్"- అని యతడనెను.

సతుశ్వోవా పరశ్వోవా మన్యేక ప్రాదుర్భ విష్యతి ... (64-3.!)

వ్యాసభారతమున రేపో మఱునాడో కనుపించు ననెను. రెండింటి యందును విషయము దాచబడుచున్నది. దాచిదాచి విషయమును బయల్పఱచుట నాటకీయత.

11. సారథియైన బృహన్నల విరాట రాజును దర్శించుట కరుదెంచిన సమయమున "కౌంతే యాగ్రజుండు ముఖప్రాంతంబుపై చీర చెఱంగును బొదివికొని ధనంజయునిఁ జక్కఁ జూడక యుండె"- అమూలకము. ఆంగికాభినయము. వర్ణన మభినీత మగుచున్నది. నాటకీయత.

అర్జును డుత్తరకు బొమ్మ పొత్తికలుగాఁ గురువీరుల శిరోంబరంబు లిచ్చుట, ధర్మతనయు నివాసంబున నందరును కలిసికొనుట, ధర్మరాజు మత్స్యరాజు సారెతో గొట్టిన విషయ మరసి. భీమార్జును లుద్రిక్తులగుటయు నతడు వారిని శాంతింప జేయుటయు - అమూలకము.

ఉత్తరుడు కురువీరుల శిరోంబరముల గ్రహించెను గదా! వాటిని కోరినది ఉత్తర. బృహన్నల వాటినప్పగించుట కథా సంవిధానము చక్కఁగ జేయుట. భీమార్జునులు మత్స్యరాజు తమ యన్నను సారెతో గొట్టిన విషయ మరసి యుద్రిక్తులగుట అగ్రజునిపై వారికి గల యభిమానము సూచిత మగుచున్నది.

12. సంస్కృత భారతమున-

మరుసటి దినమున పాండవులు రాజోచితాలంకారులై విరాటుని సభయందు ఉచితాసనముల నుపవిష్టులై యుండ విరాటు డేతెంచి జూచి ఇదేమని యడుగ నర్జునుడందరిని నెఱుగఁ జెప్పి తనను గుఱించి గూడ తానే తెలుపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొనెను. తిక్కనగారు భీమునిచే యర్జునుని పరిచయము గావించెను. ఆత్మ స్తుతి యుచితము గాదు కావున తిక్కనగారి తీరు బాగున్నది. వారు పాండవు లని తెలిసికొన్న విరాటరాజు వినయముతో ధర్మరాజునకు సమస్కరించి భీమ కవలల నాలింగనము చేసికొనుట— అమూలకము. నమస్కరించుట, కౌగలించు కొనుట ఆంగికాభినయము. రంగము మీద రక్తి కట్టించు సన్నివేశము.

13. అర్జునుడు తమ్మెఱింగించు కొనిన తదుపరి విరాటుడు—

"అహం ఖల్వపి సంగ్రామే శత్రూణాం వశామాగతః
మోక్షితో భీమసేనేన గావశ్చ విజితా స్తథా" ... 4-16-18

—అని పలికెను. ఇది ఆంధ్రభారతమున లేదు. తన కుమారుడు ధనంజయుని వలన విజయము నొందగా, సుశర్మచే బంధితుడైన తాను భీముని వలన బంధవిముక్తుడ నైతినని చెప్పుటలో తండ్రి కొడుకు లిరువురు పాండవులచే రక్షింప బడిరని దెల్లమగుచున్నది. ఆవిషయ వ్యక్తీకరణమున ఆయనకు వారిపై గల కృతజ్ఞతా భావము ద్యోతక మగుచున్నది.

14. ఉత్తరను అర్జునున కిచ్చెదనని - వ్యాసభారతమున విరాటుడు తిక్కన భారతమున— "నూతనమగు కానుక యీ వలయును వేఁ దోద్దేర బనుపుము త్తరంబీ్రితిన్"— అని ఉత్తరుడు పలికెను. జనకునకు కూతురుపై నెంత హక్కున్నదో సోదరిపై సోదరునకు నంతే హక్కు గలదు. ముఖ్యముగా తెలుగునాట చెల్లెలి జీవితపు బాగోగులు అన్నగారి బాధ్యతగానే యున్నవి. తిక్కన గారిది తెలుగు సంప్రదాయము. రెండును ఉచితములే.

15. ఉత్తరను అర్జునున కివ్వ దలచితిమని విరాటుడు జెప్పగా ధర్మరాజేమియు పలుకక అర్జుని వెస జూడ నతడు "నేనామెను కోడలిగా స్వీకరింతు" ననెను. వ్యాసభారతము నందు—

"కిమర్థం పాండవ శ్రేష్ఠో భార్యాం దుహితరం మమ
ప్రతి గ్రహీతుంనేమాంత్వం మయాదత్తామిహేచ్ఛసి" ... 67-1

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

-అని విరాటుడు ప్రశ్నించెను. ఆంధ్రమునం దట్లు ప్రశ్నించినట్టులేదు కాని అర్జునుడే శిష్యురాలిని భార్యగా గ్రహించుట ఉచితముగా నుండదనెను. తెనుగున విరాటు డర్జునుని యభిప్రాయము నర్థము చేసికొని యుండును. విరాటుని మంత్రు లుత్తరను పాండవుల యొద్దకు తెచ్చుట మూలమున లేదు. ఆంధ్రము నందలి తీరు సందర్భోచితము.

16. కౌరవుల దూత వచ్చి అర్జునుడు సమయభంగము గావించెనని ధర్మరాజుతో నుడువగా నిండె సమయాబ్దము అని భీష్మ ద్రోణాదులు వినగ చెప్పుమనియెను. దుర్యోధనాదులు తాము దూతను పంపిన విషయమును కప్పి పుచ్చి భీష్ముని సమయకాలము గడచినదో లేదో తెలుప వలయు ననగా—

" ... ...యేను విప్వచ్చుడు వ

చ్చిన యపుడ తెలుపనే వల / దనుమానము సమయకాల మట

మునుకడచెన్"- ఇది తిక్కన గారి కల్పితము. నాటకమున కార్య నిర్ణయము చేయబడినటుల ఇట ఖచ్చితముగ సమయము తీరినదని భీష్మునిచే నొక్కి చెప్పబడుట కార్య నిశ్చయము చేయుట కొఱకే. దీనిచే కావ్యము నాటకానుసరణ మైన[illegible].

17 ఉత్తరాభిమన్యుల వివాహము మూలమున సంక్షిప్తము. ఆంధ్రమున విపులము, సుందరము. "మౌహూర్తికులు లగ్నం బాసన్నం బయ్యెనని ధర్మతనయున కెఱింగింప భద్రగజారూఢుం జేసికొని"- అభిమన్యుని విరాటరాజు మందిరమునకు దోడ్కొని వచ్చి వధూవరులను తెరయొద్ద నిలుపుటయు మంగళ వాద్యములు మ్రోగుచుండగా తెరయెత్తుట, వధూవరుల యన్యోన్యావలోకనములు అక్షతలను దోసిళ్లతో ఒకరి తలపై నొకరు పోసికొనుటయు, పాణిగ్రహణము – అన్నిటిని సవ్యముగా చేయించి యీ నాటికిని తెలుగు వారికది యొక సంప్రదాయముగా నేర్పరచిరి. ఉత్తరాభిమన్యుల వివాహము ఫలాగమము. దీనిని సూచించుట నాటక లక్షణము.

తిక్కనభారతమున ఎడనెడ గల భేదములు కావ్యమును నాటకీయముగ నొనర్చినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 వర్ణనా శిల్పము

కవి కావ్యమునకు వస్తువు లోకమే. కవి తన వర్ణనానిపుణత్వముచే దానిని లోకోత్తరము, రమణీయము చేయును. కంసలి బంగారమును నైపుణ్యముచే రమణీయముగ రూపొందించునట్లు, కవి తన "వర్ణనా సామర్థ్యముచే రసాస్వాద యోగ్యమగు నట్లు కావ్యమును సారవంతము చేయును. కనుకనే "వర్ణనా నిపుణః కవిః" యని యార్యోక్తి. "అతిశయ శోభాస్పదమైన కర్మ నిపుణకర్మ. సమాధి వలన నైపుణ రూప శిల్పము సిద్ధించును. సమాధి యాంతర ప్రయత్నము. సూక్ష్మర్తావాప్తి[1] నిరతమైన ధీవ్యాపారము నైపుణ్యము." కావ్యము కవి నిపుణ కర్మము. ఆ నిపుణ కర్మము వర్ణించు సామర్థ్యము. వర్ణన మభినయోపేతమైన వస్తు సాక్షాత్కృతియు రసాస్వాదము నగును. అనుభావ, సాత్త్వికా భావముల వర్ణనము అభినయము. కావ్య మభినయాత్మక మగుట నాటకీయము.

"కబ్రి వర్ణా, వర్ణస్తుతౌ" (గుణనిష్ఠ గుణాభిదానం స్తుతిః)- అను న్యాయమున వస్తువున నిగూఢముగ నున్న గుణములను అభివ్యక్త మొనరించి తన్మూలమున దానిని లోకోత్తరము, సహృదయ రంజకము గావించు కవి యొక్క విలక్షణ వ్యాపారము వర్ణన. ఎప్పుడు, ఎట్లు, ఎంతవరకు వర్ణింపవలెనో తెలిసి యుండుట నైపుణి, శిల్పము. ప్రకరణోచిత గుణోద్దీపక వస్తు వర్ణనము కవి శిల్పము.[2]

తిక్కనగారి వర్ణనాశిల్ప చాతుర్యము నిట్లనుశీలింప వచ్చును.

1. ఆకృతి వర్ణనలు.
2. గుణశీలన వర్ణనలు.
3. అభినయాత్మక వర్ణనలు

---

1. భావప్రకాశము : 3వ అధికారము పుట – 75.
2. నిర్వచనోత్తర రామాయణ పీఠిక :
తిక్కనగారి సాహితీ దర్పణము : డా. పాటిబండ మాధవశర్మగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. సన్నివేశాత్మక వర్ణనములు
5. ప్రకృతి వర్ణనలు
6. రసస్ఫోరక వర్ణనలు.

1. ఆకృతి వర్ణనలు

"చట్టువం బొంక చేతబట్టి, ఖడ్గము సంక దగిలించి సురియతో బిగియ (దిండు "— (1-211)

పాండవులు మారువేషముల విరాటరాజు కొలువు నుండ నిర్ణయించు కొన్నవారై - మొదట ధర్మరాజు బ్రాహ్మణవేషధారియై కంకుడను నామమున వచ్చిచేరెను. తదుపరి భీముడు వచ్చిన తీరు రమ్యము. ఒక చేత వంటచేయు పాత్ర, చంకయందు ఖడ్గము, సురియతో బిగించి మొలకు కట్టిన వస్త్రము, ఎడమ చేతిలో వంటకట్టియలు, బహువర్ణ చిత్రితమైన చర్మము పైచీరగా ధరించి, చూచువారి దృష్టికి అతనిరూపు బరువుకాగా నాశ్చర్యము బొందుచుండ ధర్మరాజు పోయిన దారి తప్పించి మరియొక మార్గమున మదించిన ఏనుగు నడకతో భీముడు విరాటరాజ సభ జేరవచ్చెను.

చేతిలోని పరికరము లతడు వంటవాడని చెప్పక చెప్పుచున్నవి. కాని రూపము చూపునకు వేరైనది. అందువలన చూపరులకు విస్మయము. గమనము మదపు టేనుగును బోలినది. క్షత్రియోచితము. వస్తువెచ్చట దృశ్యమాన మగునో నట నాటకీయత. విస్మయము భావానుభూతి. పదుగురు నడచు దారి. ఆదారి విరాటరాజ సభ కరుగుచున్న భీముడు. అతనిని వింతగ జూచుచున్న జనులు - కన్నులకు గట్టినట్లు వస్తువు రూపు గట్టుచున్నది. అతడు భీముడని మన మెఱుగుదుము. విరాటరాజు, ప్రజలు నెఱుంగరు. ఆ పాత్రాభినయము చూడవలసినది. ఆసక్తిదాయకము. పఠిత మనసు కావ్యోన్ముఖమై బాహ్య ప్రపంచ స్మృతి గోల్పోవుచున్నది. లౌకికము నుండి యలౌకికము వైపు మళ్లింపు. నాటకీయత. ఆహార్యాభినయ వర్ణనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కాళ్ల యొప్పిద మాడుకట్టు నుజ్జ్వలము సే
యంగ సంకుల బాహు లంద మెడల" ... 1-238

ఆహార్యాభినయము. కాళ్ల నాట్యోపకరణములన నలంకరింప బడి. ఉరు కాంతిచే అవయవములు భుజములు నందగించగ. కంచుకము మెడ యందలి హేమపట్టిక మెఱయకుండ శరీరకాంతిని మాటుచేయ. వదనమున పురుషభావము దోపించుచుండగ. స్త్రీ జనోచితమైన కృత్రిమపు వెంట్రుకుల నమర్చుకొని. ఎఱ్ఱని కాంతులనీను పగడపు ఆభరణముల చెవుల ధరించుకొని. పురుషోచిత మైన విధము తప్పునట్లు పాపట భంగి దప్పించి (పురుషోచితమైన భంగి తప్పించిన పాపట - స్త్రీలు సాధారణముగా మధ్యపాపిట తీర్చికొందురు. అర్జునుడు అప్పటి వేషమున మధ్యపాపటయే యమర్చు కొనెనేమో) మేఘము చాటుబడిన సూర్యునివలెను. బూడిదచే గప్పబడిన నిప్పువలెను. నపుంసక వేష ధారియైన విష్ణువవలెను. నరుడు విరటుని కొలువు చేర వచ్చెను.

అభినయ ప్రధానమైనది నాటకము. అభినయములు చతుర్విధములు ఇందు బృహన్నల రూపవర్ణన ఆహార్యాభినయ ప్రధానమైనది.

అర్జునుడు బృహన్నల నామముతో పేడి రూపమున నట్టువరాలిగ నివసించుటకు విరాటుని యాస్థానమున కరుదెంచుచున్నాడు. కాళ్ల యొప్పిదము ఆడుకట్టు. అలతి మాటల యనల్పార్థమును వ్యక్తపఱచుట తిక్కనగారి కుగ్గుపాలతో వచ్చినవిద్య. ఆడుకట్టు - అనుటలో ఆడుటకు సంసిద్ధమైన నర్తకి కాళ్ల విధమును తెల్పుచున్నది. ఇందు వస్త్రధారణ (చీరను కట్టుతీరు) మువ్వలు మొదలగు అలంకరణలను సూచించుచున్నది. కాళ్ల నర్తకివి వలె నొప్పి యున్నవనుట-స్త్రీత్వము. ఉరుకాంతిచే యవయవములు బాహువులు అందముగా నొప్పియున్నవి. పురుషోచితము. మెడయందున్న బంగారుపట్టిక మెరయకుండ శరీరకాంతి మరుగు పడునట్లుగా ధరించిన కంచుకము.— పురుషత్వము మాటు పడునట్లు చేసిన ప్రయత్నము. ముఖము నందున్న పురుష భావము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోగొట్టుటకు నుదుటియందు కృత్రిమముగా నుంచబడిన చిఱువెంట్రుకలు స్త్రీవ నిరూపణకు ఎఱ్ఱని కాంతుల నీనుచున్న పగడంపు దుద్దులు చెవుల నందగించుచుండగ. పురుషోచితమైన తలకట్టువిధము తప్పునట్లుగనున్న పాపిట షండరూప వర్ణన. స్త్రీ జనోచితమైన **వేషధారణలో** నున్నప్పటికి నతని పురుషత్వము అస్పష్టముగ కనుపించుచునే యున్నది. సహజ రూపము దాచుకొనుట కెంత ప్రయత్నించినను దాగుటలేదు. మబ్బు క్రమ్మినంత మాత్రమున పగటి పూట చిమ్మచీకటి యలముకొనదు. బూడిదచే కప్పబడినంత మాత్రమున నిప్పు కాల్చకపోదు. విష్ణువు-వేషము ధరించినంత మాత్రమున మహాత్మ్యము పోదు. అజ్ఞాత రూపమనెడి మబ్బువలన సూర్యుని వంటి అర్జునుడు మరుగు పడవలసి వచ్చినది - ఉపయోగించని కత్తి త్రుప్పు పట్టినట్లు, రగుల్కొనని నిప్పు బూడిదచే కప్పబడినట్లు. వీరత్వము ప్రకటించుట కవకాశము లేనందున నాట్యము నాశ్రయించుట. అర్జుననిగా మెరయుటకు వీలులేమి షండ రూపము ధరించిన అర్జునుని రూపవర్ణన ఆహార్యాభినయమునకు చెందినది.

"తలుగుల పొది యొకదెస ... గోప భావంబలరన్" ... (1-275)

సహదేవుడు గోపాలుని వేషములో మత్స్యరాజును సేవించుటకు వచ్చినప్పటి రూపము. త్రాళ్ల అల్లిక చేయబడిన చిక్క యొకవైపు. పశువులను కట్టివేయుటకు చిన్న తలుగులచే కూడిన పెద్దత్రాడు మరొకవైపు వేసికొని నడుముకు పెక్కు చుట్టలుగ చుట్టబడిన త్రాళ్లతో గోపాలుడను భావము కలుగునట్లు సహదేవు డరుదెంచెను. తలుగుల పొది- చిన్నచిన్న త్రాళ్ల యల్లికచే నేర్పడిన చిక్కములను పశుపు మేతకు వెళ్ల సమయమున నిర్ణీత స్థలమునకు వెళ్ల వరకు పైరు మేయకుండ జంతువుల ముఖభాగమున తగిలింతురు. మేత మేయు స్థలములందు వీటిని తొలగింతురు. పెయ్యల దామెన - దూళ్లను కట్టివేయుట కుపయోగించునది. దాని కతుకు కొని యున్న పెద్దత్రాడు- కొయ్యకు కట్టుట కుపయోగించునది. ఇంకను కొన్ని త్రాళ్లను నడుముకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుట్టుకొని యున్నాడు— అవసరమైన తఱి నుపయోగించుటకు. ఇవన్నియు గోపాలుడను భావము కలిగించుచున్నవట. నునుసెలగోల యొకటి చేతిలో— పశువుల నదలించుట కుపయోగపడు సాధనము. చెర్లకోల, చెలకోల యనియు నందురు. నటుని వేషధారణ. ఇదియు నాహార్యాభినయమే. గోపాలుని రూపములో సహదేవుడు వచ్చెననుట కథాకారుని పద్ధతి. తిక్కన నాటక కర్త కావున గోపాలుని రూపమును పరికర వర్ణనచే మన కనుల ఎదుట నిలువ బెట్టుచున్నాడు.

"అల్లదనంబున యనువు మైకొనఁ జూచు
నడపు కాంతికి వింత తొడవు గాగ..." (1-245)

బృహన్నల శిష్యరికమునకై మత్స్యపతి పుత్రికను రా బనుపగా నామె సభ కరుదెంచినది. దేవతా వర్ణనము పాదములతో, మానవుల వర్ణనము శిరస్సు తోడను పారంబించుట సంప్రదాయము. కాని తిక్కనగారు ఉత్తర యంగాంగ వర్ణనము పాదములతో ప్రారంభించిరి. ఆమె యరుదెంచిన స్థలము సభామంటపము. సామంతాది పురజనులతో నిండినది. విరాటరాజు కొలువుంద వీరందరును అవనతముఖులు. అందువలన ఉత్తర కొలువున ప్రవేశించినపుడు సభాసదులు మొదట కారంతులీను పాదపల్లవముల గాంచిరి. ఆ కాంతులు క్రమక్రమముగా వారి దృక్కులను ఆమె నడుము, వక్షస్థలము, కనులపై ప్రసరింప జేసినవి. ఉత్తర యవయవ వర్ణనము గావించినతీరు సుమనోహరము చరణము లత్తుక పూతలచే పల్లవముల వలె నెఱ్ఱనైనవి. మృదువులును. మంజీరాది యాభరణముల కాంతులచేనామె నడకయే కాంతియైనది. ఆమె పాదముల కాంతికే వింతయైన యాభరణము లయ్యేనట. ఆభరణాదులచే శరీరమునకు కాంతి కలుగుట లోక సహజము. కాని ఉత్తరనడక కాంతికే యాభరణ మైనదట.

నూగారు వింత సౌందర్యము నొనగూర్చుచుండగా మొలక సౌందర్య మును, వళులేర్పడిన నడుమును, చనుదోయిబిగి పల్లముల పరివృతము చేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వక్షః స్థలోన్నతిని సూచించుచున్నది. చీకటిరాత్రిలో తారకల వెలుగుఆకాశము నల్లనగుటచే ఇనుమడించును. కౌటుకతో గూడిన యుత్తర కన్నులు ఆకాశము నందలి నక్షత్రములవలె మెరయుచున్నవి. పాదములు, నెన్నడుము, కుచములు నయనములలో యౌవనాతిశయము వెలార్చుచుండగా మన్మథుని పూల బాణమువలె ఉత్తర వచ్చినది.

ఇదొక చక్కని సన్నివేశము. సన్నివేశ చిత్రణము నాటక ప్రధాన మైనది. కొలువుకూటము, కొలువు తీరియున్న విరాటరాజు, సభాసదులు—నాటకరంగమును తలపించు చున్నది. ఆ కొలువునకు సుకుమారముగా వచ్చి నిలచిన యుత్తర రూపము సౌందర్యాతిశయము. సభికుల దృక్ప్రసారము ననుసరించియే పాఠకుని దృష్టియు.

వర్ణనలఁ జేయుటలో నే యంగమున కా యంగము వర్ణించుట కంటె నాకారము నంతయు స్మృతి పథమున బడునట్లు వర్ణించుట సుందరము. "Beauty is unity and totality"- (E. D. Puffer) ఏకత్వ పూర్ణత్వా ఖండత్వములు ఏ యంగి యందు సిద్ధించునో దాని యందు సౌందర్యమను ధర్మము దీప్తించును.

2 గుణశీల వర్ణనము

"మహిత సముజ్జ్వలాకృతులు మానధనుల్ జనమాన్యు లంగనా" (1-44)

ఇది యుత్తివృత్త ప్రారంభమునందలి పద్యము. ప్రవేశింప బోవు ముఖ్యపాత్రల గూర్చిన విషయము, వారు పాండవులు. వారికై యుపయోగింప బడిన విశేషణములు నాలుగు. ప్రేక్షకుల మనసులు రంగముపై నాకర్షితము లగుచున్నవి. ప్రవేశింప బోవు వారు సామాన్యులుగారు. మహిత సముజ్జ్వలా కృతులు - తేజోవంతమైన దివ్యాకృతి గలవారు. ఎక్కడ దాగినను దాగుటకు వీలుకాని వారు. ఆకృతి చేతనే గొప్పవారను విషయము ప్రస్ఫుట మగుటచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాగియుండుటకు వీలు లేదు. మానధనులు. అభిమానము గలవారు. నీచము
లగు పనులవెంట వెళ్లువారు గారు. వారి యభిమానమే వారి క్షత్రియత్వమును
బట్టియిచ్చెను. జనమాన్యులు–జనులచే గౌరవింప బడువారు. బడినవారు
జనులకు తెలిసినవారు. వారిని గుఱించి సర్వులెఱింగి యుందురనుట. ఎక్కడ
నివసించినను, యెవరిచేతనో యొకరిచేత గుర్తింపబడకపోరు. అంగనా సహి
తము గాగ– స్త్రీతోడుండగ. ఇది సర్వ విదితము. ఒకస్త్రీ పంచ భర్తృకయగుట
లోకవిరుద్ధమైన విషయము. లోకవిరుద్ధ మాశ్చర్యకర మైనది. వింతమైనది.
వింతలు పలుతావులు వ్యాపించును. పలువు రెఱుగుట కవకాశము. ఒక స్త్రీ,
యైదుగురు పురుషులనిన ద్రౌపది. పాండవులు దప్ప యన్యులుకారు. అదియు
గాక నామె కేదైన విపత్తు సంభవించిన నాదుకొన వలసినవారు వీరే. సమయ
పాలనమున నదెట్లు కుదురునని – కీచక వధా వృత్తాంతమును తాకుచున్నది.
ఈ అహితులకు భేదించుటకు వీలుకాని యే యుపాయముచే నిగూఢముగా నా
పదుమూడగు నేడు గడిపిరి ? అహితుల క(ప్ర)భేద్యముగ– అనగా దక్షిణోత్తర
గోగ్రహణములు సూచితములు. దుర్యోధనాదుల యీరెండు ప్రయత్నములు
వారిని భేదించవలయు ననియే గదా! శ్రోత యీ విషయమై వింత యాసక్తి
చూపుటకు కారణము వారతని పితామహులు గనుక. మహిత సముజ్జ్వలాకృ
తులు కావుననే వారు విరాటుని కొలువు చేరబోయినపుడు ప్రతియొకరిని
రాజుగానే తలంచి వారినే తన రాజ్యము నేలుమని విరాటుడు కోరెను. వారి
యాకృతి విశేషము వారిని తనవంటి సామాన్య రాజులుగా తలపింప జేయుట
లేదు. అందువలననే వారు కోరిన వాటికంటె నెక్కుడు పదవుల నొసంగుదు
ననుట. ఈ పద్యమున అజ్ఞాతము నంతటిని దీప్తిమంతము చేయుచున్నాడు.
సామాన్యముగా ప్రవేశించ బోవు పాత్రల గురించి మొదటనే పరిచయము
చేయుట యనునది నాటక సంప్రదాయము. తిక్కనగారి రచన నాటకీయ
మనుట యీ సాంప్రదాయానుసరణమే. నాటకమున ప్రస్తావన వంటిది. నాటక
విషయమును ప్రస్తావించునది ప్రస్తావన.

"క్షాత్ర సమగ్రు. లార్యనుత దీప్తులు. వర్ణనీయ సా" ... (3-97)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహిత సముజ్జ్వలాకృతులు ... ...

... ... గ్రమంబున నాకెఱుంగగ జెప్పుమా (1-44)

పద్యమునకు సమాధాన మీ పద్యము. పాండవులు వన్య సత్వముల పాల్పడి మరణించి యుందురు. వారిభయము లేక నేకఛత్రాధిపత్యముగ రాజ్యము నేలు మన్న దుశ్శాసనునితో ద్రోణుడు పలికిన పలుకులు. వర్ణన కథకు గతిని కల్పించునదిగా నున్నది. ఆర్యులు సమ్యక్ జ్ఞాన సముపార్జితులు. యోగ్యతా యోగ్యతలు నిర్ణయించు వారు. యోగ్యులను గౌరవించువారు. నుతించువారు. పాండవులు అట్టివారి నుతులచే నొదవిన గౌరవముచే ప్రకాశించువారు. ఎన్నదగిన సోదరభావము గలవారు. సర్వులకు ప్రీతిపాత్రులు. ఎగ్గుచేయ వలయు నను తలంపును కలిగించని వారు. ఉదాత్త దైవబలముచే తరింప బడుచున్నవారు. క్షత్రియ ధర్మము చక్కగా నెఱింగినవారు. సమయ స్ఫూర్తితో కార్యముల సాధించు నేర్పరితనము గలవారు.

ఈ పద్యము రథమునకు కేతనము వలె పాండవుల విశిష్టతకు తలమానికము వంటిది.

పృథాపుత్రులనుట-పాండవుల విశిష్టత యంతయు కుంతిపై పు మొగ్గు చున్నది. వారి నాపదలు వొందునె - అనగా పాండవులు వన్యమృగముల పాల్పడి మరణించు నంతటి నిర్బలులు కారనుట. వారికి మరణము నాపాదించు యాపదలు కలుగవనుట. "ఏగతిన్ చరించి" రను జనమేజయునకు కూడ నిది సందేహ నివృత్తి.

"బ్రాహ్మణ భక్తియుఁ బరహిత శక్తియు
నిర్మల మతియును నీతిరతియు..." (3-102)

"... ... ...
... ... గోధనముల్
మెఱుఁగెక్కు పాడినేమిం
గొఱత వడక యుంచ జేసి కురియుచు నుండున్" ... (3-103)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుణశీల వర్ణనము పరోక్షముగ పురవర్ణన మైనది. ధర్మరాజు నీ పురమున నున్న నా పురము సౌభాగ్య సంపదలచే నొప్పారుచుండునని భీష్ముని యభిప్రాయము. అప్పటికి వారున్నది మత్స్యనగరముగనుక వర్ణన మత్స్య నగరమునకు సంబంధించినది. అష్టాదశ వర్ణనలలో పురవర్ణన మొకటి. ధర్మ రాజు గుణ స్తుతి. సర్వసౌభాగ్యవంతమైన పురవర్ణనముల రెంటిని యీ పద్యము చక్కగ ప్రకటించు చున్నది. పాండవులు మత్స్యపురము నం దుందురని కౌరవు లూహించుటకు భీష్ముడు తగినవాతావరణము కల్పించెను. వర్ణన లెక్కడి వక్కడ నిలువక భావికథను సూచించున వగునప్పుడు రామణీయక ముతోఁబాటు కథాగతికి వస్తువగునపుడు సార్థక్యము నొందును. ఒక్క వర్ణనము బహు ప్రయోజనకారి యగుటను జూపబడినది. ధర్మమాహాత్మ్య ముగ్గడింప బడుచున్నది.

"నడ దివియలు నేసె నగరికి మాణిక్య
మకుటముల్ పూనిన మనుజ పతులఁ ..." (5-320)

మా గద్దియపై పదిలంబుగ గూర్చుండితి వదియును గాక యిపుడు దిగవహంకారమున– అని పలుకుచున్న విరాటరాజుతో అర్జునుడు చెప్పిన ధర్మరాజు ఒకనాటి వైభవము. ధర్మరాజు నాజ్ఞకు నేల నాలుగు దిక్కుల రాజులును బద్ధులై యుండెడివారు. రాజసూయ యాగము స్మరింప బడు చున్నది. తిరస్కరించిన వారులేరు. తిరస్కరించిన వారు శత్రువులు. ధర్మరాజు అజాత శత్రువు. అర్థించినవారి సంప్రీతికై భూరి దానములు చేసెడివాడు. అన్ని దేశములు ధర్మరాజు త్యాగధ్వజము క్రింద సుభిక్షముగా నుండెనట. ధర్మరాజు యశస్సు దశదిశల వ్యాపించి తెల్లని పూత పూసినట్లున్నది. పై గుణములచే ప్రజలచే కీర్తింపబడు చున్నవాడు. వైదిక కర్మాచరణుడు. సత్యవ్రతుడు. పాండురాజు వంశమును పావన మొనరించు పాలసముద్రము వంటివాడు.

మత్స్యావనీ రమణ– సంబోధనమున విరాటరాజు పరిమితత్వము సూచి తము. అతడు కేవల మొక మండలమునకు మాత్ర మధిపతి. కాని యతడె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరిసి యహంకారి యనుచున్నాడో-అతడు భారతదేశమున కంతటికిని సార్వభౌముడు. విషయ మెఱిగిన విరాటరాజు స్థితి నీటనుండి బయటపడిన చేపగతి యైనది.

దిగ వహంకారమున - అని చులకనగా పలుకు విరాటరాజునకు ధర్మరాజు వ్యక్తిత్వ వర్ణన మనసమున విస్మయ సంశయములు కలిగించి తరువాతి వారి గూర్చి విచారించుట కవకాశము కలిగించినది. వ్రతార్థ మొక సంవత్సరము వాటు నిలచెదనన్న సామాన్య బ్రాహ్మణ రూపధారి ధర్మరాజని యెఱుగుట విస్మయాస్పదమైన విషయము. ఇతడు నిజముగ ధర్మరాజే యైన తక్కిన పాండవు లెక్కడ నున్నట్లు ?-అని సంశయము.

ఈ చిఱుత గద్దియకు తగదే- అనుట విరాటరాజు అతి సామాన్యమయిన యొక మండలాధిపతి. "ఎవ్వని వాకిట నిభమద పంకంబు రాజభూషణ రజోరాజి నడగు"- స్మరింప బడుచున్నది. విరాటుడు మా గద్దియ-యనుట నతని యోగ్యత కవ మిక్కిలి యున్నతము. ధర్మరాజు యోగ్యతకు చిఱుత గద్దియ. అర్జునుని ప్రతివచనములువారిరువురి మధ్యగల వ్యత్యాసమును చక్కగ వెలార్చుచున్నవి. నడదివియలు చేయగలిగిన కాంతివంతమైన మకుటములు ధరించిన రాజులు ధర్మరాజు నాజ్ఞకు బద్ధులయ్యెడి వారనగా-నీ సింహాసనమున కర్హుడు కాడా యనుటలో నీ గద్దెయు నతని కర్హమైనది కాదని అర్జుని వాక్కు.

అర్జునుడు ధర్మరాజును స్తుతించినది రెండుమార్లు. ప్రథమాశ్వాసమున తామందరు విరాటరాజు కొలువున నజ్ఞాతకాలమును గడుపవలయునని నిర్ణయించుకొనిన పిదప ధర్మరాజేవిధముగా విరాటుని అనుసరించువాడని "సవితర్కంబును, సవిషాదంబును, సగౌరవంబునుంగా"- అతని నుపలక్షించుచు చేసిన స్తుతివర్ణన మొకటి. అజ్ఞాతమునకు ప్రారంభము. తాము గుట్టుగా నితరు లెఱుగని రీతిని గడుపవలయు. ఇది దుస్సాధ్యము. దుస్సహము. కనుక అర్జునుని మనసు నందలి దుఃఖ సముద్రము పొంగి పలికిన పలుకులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మహనీయ మూర్తియు మానవైభవమును
సౌకుమార్యంబును సరళతయు..." (1-67)

దుఃఖముచే పలికిన పలుకు లగుటచే ప్రతిపాదము బరువుగా సాగి అర్జునునకు ధర్మజుని యెడగల గౌరవాభిమానములను వెలార్చుచున్నది. ప్రస్తుతము అజ్ఞాతవాసకాల పరిసమాప్తియు, కౌరవులపై సాధించిన విజయము అతని నిలువెల్ల నూతనోత్సాహమును పొంగులు వాఱ చేసినది. విరాటునకు తామెవరో నెఱింగించుకొను సదవకాశము లభించినది. తదనుగుణముగనే ధర్మరాజు గుణస్తుతి మహోన్నత శిఖరము నందుకొను నటు లున్నది. రెండింటి యందును అగ్రజు సాధికత్యమెడ గల గౌరవము ధ్వనించుచున్నది.

ప్రతి నాటకము నందును ప్రధాన పాత్రలను రంగము మీద సమావేశపఱచుట సంప్రదాయము. పాండవులు నిజరూపధారులై విరాటుని కొలువు తీరుటయు నట్టిదే. విరాటుడును కొలువుంద బుద్ధిని ఉత్తరునితో నచటి కేతెంచెను. కథలో ప్రధానపాత్రలు వీరే. కొలువు తీరుటలో సున్నితమైన హాస్యము పోషింపబడినది. పాండవులకును విరాటుని నొక యాటపట్టించ వలయునను నుత్సుకత యున్నటులున్నది. ముఖ్యముగా నర్జునునకు. కనుకనే విరాటరాజు కంటె మునుపే వచ్చి యట్లాసీనులైరి. అతడు వారిని గాంచి వెఱగంది–

"ఇది యేమి! కంక నీ
వున్మద వృత్తిని శంకఁ దక్కి నాగద్దియపై
బదిలంబుగ గూర్చుండితి
వదియును గా కిపుడు డీగ వహంకారమునన్" (5-318)

వారెవరో పాఠకులకు తెలియును. విరాటు డెఱుగడు. తన కొలువున సేవకవృత్తి నున్నవారే వనియతని భావన. కనుక నట్లనెను. విరాటుని తెలియనితనము పాఠకులకు హాస్యభాజనమైనది. ఇది యేమి కంక! –సంబోధనమే హాస్యపూరితము. (పాఠకులకు) దానికి సమాధానమే "నదదివియలు చేసి నగరికి"-విరాటునకు విస్మయ సంభ్రమములు. అతడట్లు జేయ చూచుటకే పాండవు లట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసిరి. తమ్మె జేంగించుకొనుటలోను వైచిత్రిని పాటించిరి. ప్రతిభావంతు లేమి చేసినను సామాన్యులకు విచిత్రముగనే నుండును. ఈ వైచిత్రి యానంద దాయకము.

దక్షిణోత్తర గోగ్రహణముల యుద్ధముల జూచి బరువుగ నున్న పాఠక హృదయముల కీ సన్నివేశము వికాసము గూర్చుచున్నది. వారి యజ్ఞాత మున కెట్టి భంగము వాటిల్లునో యని. అజ్ఞాతతి సంభవించి నపు డేమగునో యని యాందోళిత మానసులై నపఠితలకు ఈ దృశ్యము కన్నుల పండువుగ నున్నది. క్షణమున కొక గండముగా సంవత్సరము పాటు గడిపిన పాండవు లకు అజ్ఞాతవాస పరిసమాప్తి నిర్మలత్వమును గూర్చినది. వారి హృదయ నిర్మలత్వమును సూచించుటకే వారిని తెలుపులగు చీరలు, తలపువ్వులు ధరించునట్లు చేసెను. ధర్మదేవత ప్రసాదమున వారి యుజ్జ్వలత్వ మింతవఱకు మరుగుపడిన ది. సమయపాలనము తీరుటచే మరల నలవడినది. పాండవులు వేషధారులై రంగము మీద ప్రవేశించుటతో కథ ప్రారంభమై వేషముల మార్చి నిజరూపధారు లగుటతో సంతమగు చున్నది. కథ యద్భుతముతో ప్రారంభమై యద్భుతముతో నంతమగుట సామాజిక వికాసమునకే.

నాటక కర్తలు పాటించిన నాటకాంతపు తీరు ఇందు సూచితము. తిక్కనగారి వర్ణనలు సన్నివేశాత్మకములై కథకు ప్రాణ మనదగిన నాటకీ యతను పోషించు చున్నవి.

✵ ✵ ✵

3 అభినయాత్మక వర్ణనలు

"ముదమున నెలమి సొం పొదవి నెమ్మొగమునఁ
దోఁపంగ వచ్చినఁ దోఁచి త్రోచి..." (3-56)

మన సంబుధి యని, భావములు తరంగములని చెప్పుట పరిపాటి. గంభీర స్వభావుని సముద్రముతో బోల్తురు. మనము నందు జెలరేగు భావము లను ముఖము నందు తోపింప నీయని సంయమనము గలవాడు గంభీరుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విపత్తున దగులుకొని యే కీడు నొందకయే విముక్తులయిన, వారి యానందమున కవధు లుండవు. సంతసము వలన ముఖమున వికాసము, కన్నులలో మెఱపు, శారీరికముగ అసంకల్పితములుగ జేయబడు చేష్టలు, ఏమేమో మాటాడ వలయునను తలంపు లుండుట సహజోచితములు. కీచక - ఉపకీచక పరాభవము నుండి తప్పించు కొనుటయే గాక వారికయిన తగిన శిక్షను కన్నులార గాంచిన ద్రౌపది మనస్థితి యట్టిది. ధర్మయుక్త మయిన ప్రతీకారము జరిగినది. వారి పీడ శాశ్వతముగ విరగ డయినది. కీచకోపకీచకుల మరణము తన కానంద దాయకము. వేధించిన వారు గనుక. ఆనందాతిశయమున నేమేమో చేయవలెనని తలంపు. కాని ప్రకటించుట కదనుకాదు. మనస్సముద్రమున సంతోష పూర మొప్పంగ నీయక ద్రౌపది గంభీరమను బలవత్తర మయిన చెలియలి కట్టను నిర్మించగల సామర్థ్యము గలది. కీచక-ఉపకీచక సంహారము తన యెఱుకతతో జరిగిన పనులు గావనున ట్లేవికారము లేక సుధేష్ణ మందిరమున కరిగినదట. చతుర్విధాభినయములలో నాహార్యము దక్క తక్కిన వింప సూచితము - మూకాభినయము.

పాఠకునకు ద్రౌపది యాకృతి రెండు విధములుగ రూపింపబడినది. ఆ భావాభినయము చేయగల ద్రౌపది రూపు ఒకటి. వాటి నణచి నిర్వికారముగ నున్న రూపు మరియొకటి. ద్రౌపదిని గంభీర మూర్తిగ నిలిపినది సమయపాల నావశ్యకత.

"ఆయుధములు విడిచి యంగముల్ సోలంగ..." (5-208)

భీష్మద్రోణాది యోధ వీరులు ఒక్కుమ్మడిగా క్రీడి రథంబును పొదవి కొనగా తన తోబుట్టువుల ప్రతినల దలంచి వారిని వధింప నొల్లక సపరివారంబుగా ధార్తరాష్ట్రుల భంగపఱుప దలచి సమ్మోహనాస్త్రమును అర్జునుడు వారిపై ప్రయోగించెను. ఆ సమయమున సైన్యమంతయు నేల కొఱిగిన తీరు వర్ణనాతీతము. అంగములు సోలిపోగా కరము లందలి యాయుధములను విడచి తలలు మెడలు చక్కగ నిలువక నేల కొఱగిరి. స్పృహ దప్పి గాఢ నిద్రయందు మునిగినవారి తీరైరి, అంగములు స్వస్థతను కోలుపోగా నాయుధములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వనలుట, తరుపరి తల, మెడ వ్రేలాడగా నేల కొఱగుట - స్పృహదప్పి గాఢ నిద్రలో నున్నవారి వలె అగుట - క్రమానుగతమైన యవస్థను వారుపొందిరి. అదియు రంగస్థల ప్రదర్శనమున కనుకూల మగు రీతి కన్నులకు గట్టినట్లు వర్ణించుట క్రమపరిణామము. క్రమపరిణామము నాటకీయత. వర్ణన వస్తు సాక్షాత్కారమున కుపయోగపడుట - రచనను నాటకీయము చేయుట. సాముహి కాంగి కాభినయము,

వర్ణన లన్నియు నాటకీయతను సాధింప లేవు. ఆయా రూపము లందున్న విశిష్టతను వర్ణనలు వ్యక్తము చేయవలెను. ఆ విశిష్టత వ్యక్తీకరింప బడినంతనే యా రూపము తజ్జాలినుండి పృథఃకరింప బడి మన మనోనేత్రముల యెదుట స్వస్వరూపములతో సాక్షాత్కరింప బడును. వర్ణనలు ఆయా పాత్రల చేష్టలను వ్యక్తీకరించ వలెను. సూక్ష్మాతి సూక్ష్మములగు చేష్ట లొక్కొక్కప్పుడు మహత్తరార్థములను వ్యక్తీకరించును.[1]

4 సన్నివేశాత్మక వర్ణనలు

"మౌళి స్రక్సంగ రంగన్మధుకర పటలీ మానసాకృష్టి విద్యా" (3-78)

మహార్ఘ కాంచ నోన్న తాసనమున కొలువున్న దుర్యోధన సార్వభౌముని వర్ణనము. రాజ్యమునెడ నితనికున్న కాంక్షను వ్యక్తము చేయుచున్నది. వైభవము ననుభవించు చున్నవాడు గనుక దానిని చేజార నివ్వక సంరక్షించుకో వలయునను కాంక్షయుండుట సహజమే. ఆ కాంక్ష తరువాత నతడు మంత్రాంగముతో చేయు నూహలవలన తేటమగును. ఆ యాలోచనయే దక్షిణోత్తర గోగ్రహణములకు దారి తీసినది. దుర్యోధనుని బాహ్యాడంబర మును చాటుచున్నది. సామంతరాజుల కలువ లనెడు కన్నులకు చంద్రునివలె నొప్పుచున్నాడు. సామంతరాజుల తలలందు ధరింపబడిన పుష్పము లందలి

1. సాహితీ సమీక్ష : తిక్కన భారతము - నాటకీయత.
— ఆచార్య కాకర్ల వేంకటరామ నరసింహంగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధువును గ్రోలుటకై వచ్చిన తుమ్మెదలు వారి ముకుళించి యున్న నుదుటి యందుంచుకొన్న కరముల గాంచి పద్మములని భ్రమపడుచున్నట్లున్న వను టలో మహావీరుడుగా భ్రమ గొల్పువాడే కాని భీమార్జునుల ముందు దాగవని స్పష్టమగుచున్నది. నాగేంద్ర కేతున్ – స్వభావమును చెప్పు విశేషణ మిది యొక్కటయే. మిగిలిన విశేషణము లన్నియును నతని బాహ్యాడంబరమును చాటును కాని. ఈ విశేషణము మాత్రము అతనికి పాండవుల యెడగల పగను ధ్వనించుచున్నది. సర్పస్వభావము గలవాడు. పాలు పోసినను విషము గ్రక్కు బుద్ధి. దుష్ట స్వభావము సూచితము. ధర్మరాజునకు ప్రతినాయకుడు – దుర్యోధ నుడు. ధర్మరాజు నందలి యుదాత్తత యిందుకొలవడినది. ప్రతి నాయకులకు ఆత్మ పరిశీలనా జ్ఞానము తక్కువ. బాహ్యాకారమునకే ప్రాధాన్య మిత్తురు. కనుకనే అపజయము నొందుదురు. బుద్ధి కుయుక్తులకే వినియోగింతురు.

"అభినవ జలధర శ్యామంబు లగునెడ
లాకు జొంపంబుల ననుకరింప ... " (4-50)

ఉత్తరుడు బృహన్నల సారథ్యములో స్మశాన భూప్రాంతము జేరి తమ ముందు గోవులతో వెడలుచున్న కౌరవసేన అతనికి ఒక సుందరోద్యానము వలె గన్పట్టినది. భిన్న వర్ణములు గల గోవులలో కొన్ని నల్లని మేఘముల నుండి యాకులవలెను, రాజమరాళము వలెనున్న తెల్లని గోవులు వికసిత పుష్పముల వలెను, పసుపు కాంతి గలవి పుప్పొడుల వలె నొప్పుచుండగ, వాటి నడక వలన రేగిన ధూళి పైకెగయగ చిత్రవిచిత్ర సమ్మేళన మయిన లలిత వనము దివికి గాపు వోయిన విధముగ భ్రమను గొలిపినది. ఆవులు – సైన్యము అని స్పష్ట ముగ గుర్తింప రానంత దూరము. అదియు నందమైన యుద్యాన వనము వలె గన్పట్టును. రథములో చేరువ బోవు సరికి కౌరవసైన్యము గనుట ఊహా లోకములో నున్నవారికి సత్యము గోచరించి నట్లైనది. నాటకీయతకు చక్కని దృశ్యము.

ఉత్తరుడు కౌరవ సైన్య బలము నింతకు పూర్వము చూచి యెఱుగడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలవోకగా క్రీడ కేతెంచిన విధమున బయలుదేరెను. అనుగుణముగానే అంద మైన వనమువలె గన్పట్టుట "ఎత్తునఁ గొండుఁ గౌరవుల నెల్లను మార్కొనిరేని గోవులం దెత్తు ముహూర్తమాత్రమున"- అనుక్రమలోనే యున్నాడు. దవ్వు దవ్వుల నున్న దృశ్యము సమీపమగుసరికి స్పష్టముగా గోచరించినది. అప్పుడు కౌరవ రాజ్యసైన్యము—

"గని యుత్తరుండు గరుపాఱిన మేనును దలకు మనము ఱిచ్చవడిన చూ
పునునై తొట్రుపడుచు నిట్లనియె దిగులుసొచ్చి యా బృహన్నలతోన్" 4-51

కౌరవసేనను గనినంతనే ఉత్తరునకు శరీరము గఱుపారినది. అనగా రోమాంచిత మైనది. ధైర్యము సడలినది. ఏదో పెంపుడు కుక్కపిల్ల యని పట్టుకొన బోయిన అర్జుననకు సింహపు కొదమ గనిపించిన చందమైనది— ఉత్తరుని పరిస్థితి. అట్టి దృశ్యమును గాంచుటలో చూపు ఱిచ్చవడినది. అస్పం దమైనది. తరువాత సంభ్రమమున తొట్రుపాటు. అన్నియు కలసి యతనిలో దిగులు రేపినది. రోమాంచము, స్తంభనము, తొట్రుపాటు - భయానక సాత్త్వికానుభావములు. ఇవి కార్యములు. దీనికి విభావము తరువాతి పద్యము. ఉద్వేగోల్లాసముల వచ్చిన వైరాటిలోని మార్పులు ప్రేక్షకుల చూపును ఱిచ్చ వడ నేసినది. కారణ మేదియోనని.

"వరుస నేనుంగులు గురిసినదాన ధా
రావలి దగు కలయంపి గాగ..." (3-75)

దుర్యోధన చక్రవర్తి మందిరద్వార వర్ణన. చారులు దుర్యోధనుని దర్శించి నిష్క్రమించిన విషయ మంతయు సుందర సన్నివేశము. పాండవుల జాడ నరయుటకై కురుపతిచే నియోగింప బడిన వేగులు— "మడిగి వచ్చి హస్తిపురంబు సొత్తెంచి"- దేశములన్ని తిరిగి తిరిగి వారి పొడ గానక వచ్చి పురము ప్రవేశించి నరపతి మందిర ద్వార భూమి నేరనరిగి-మహనీయ వైభ వమే సహజాలంకారమై విలసిల్లుచున్న ద్వారమది. కలయంపి, ముగ్గులు, పుష్పోపహారములు, తోరణములు మందిరద్వారమున కలంకార ప్రాయము. అవి ప్రయత్నము చేత సాధితములు. కాని ధార్తరాష్ట్రుని రాజమందిర ద్వార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున వరుస నిలచిన యేనుగుల మదజలము కలయంపి. చక్రవర్తి దర్శనార్థమై ఏతెంచిన రాజుల యాభరణముల యొరపిడి వలన రాలిన రజము ముగ్గులు. కాంతల సంగతి వలన దెస్సి తొరగినహారములు, పుష్పోపహారములు, పరదేశ రాజులు బహుమానములచే పైకెత్తిన పావడములు తోరణములుగ, ద్వారభూమిని యలంకరించ వలయునను ప్రయత్నము లేకయే అలంకారములుగా శోభిల్లినవి. ఈ పద్యము రచనా విధానము నాటకీయ విన్యాసము గలది "ఎవ్వని వాకిట నిభమదపంకంబు" ధర్మరాజు వ్యక్తిత్వ వర్ణనవలె. ఈ రెండు పద్యములందలి నాటకీయ రచన చమత్కారము, అంతయు భావము క్రమమున నున్మీలిత మగుటయే. చివర కేగునంత వరకు అర్థము బోధపడదు.

తరువాత "సముచితంబుగా ప్రవేశించి"- అని చిన్న వచనము. పాండవులు విరాటకొలువున ప్రవేశించినంత సులభముగా నిక్కడలేదు. అక్కడి కందరును యథేచ్ఛగా వెళ్లవచ్చును. ఇక్కడట్లు కాదు. రాజును దర్శింప దలచిన వారెవరో ముందుగా రాజున కెఱుక పఱచుకొన వలయును. అనుమతి లభించిననే ప్రవేశము. లేని పక్షమునలేదు. విరాటరాజు కొలువు ప్రవేశము, ఇక్కడి ప్రవేశము తీరు, రెండింటిని పోల్చిన ఒక మండలాధిపతికి, సార్వభౌమునకు నున్న వ్యత్యాసము స్పష్టమగును. వేగులు పాండవుల జాడ నరయ వెళ్లినవారు గనుక ననుమతి యివ్వబడినది. అప్పుడు ప్రవేశించి- ఇది సముచిత గతి. ద్రోణ భీష్మాదులతో గూడి "మహార్హ కాంచనోన్నతాసనమున గొలువున్నవానిని" ఇట సభాలంకరణము రూపింప బడుచున్నది. తగు ఆసనముల వారు, ఉన్నతమైన యాసనమున దుర్యోధనుడు. తరువాత "మౌళి స్రక్సంగ రంగన్మధుకర పటలీ"- పద్యము దుర్యోధనుని వైభవమును చాటుచున్నది. చక్కని రంగాలంకరణము. అట్టి రాజుంగని "జయజయ శబ్దపూర్వకంబుగా సాష్టాంగ దండ ప్రణామంబు సేసి" - రాజును దర్శింప బోవువారు 'జయ' శబ్దము పలుకుటయు, సాష్టాంగదండ ప్రణామములు - రాజ మర్యాదను సూచించుచున్నవి. విరాటరాజ కొలువున భీముడు మాత్రము "జయశబ్ద యుత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముగ విసయంబున మ్రొక్కి "విన్నవించెనని చెప్పబడినది. మిగిలిన వారట్లు చేసిన వారు గాదు. "మొగిచిన చేతులు ముందల నిగిడించి"— అంగికాభినయము. కొద్దిగ నడుము వంచి ముందుకు సాగి నమస్కరించుచున్న తీరు విన్నవించుకొను సేవకులు నిలువబడు తీరు ఇది. పాండవులు వెదకుటలో వారుపడిన శ్రమయంతయు విన్నవించుకొన్న తదుపరి "మ్రొక్కి విశేషంబునం బ్రియమంది వచ్చితిమి. చిత్తగింపు" మని కీచకుని వధ వృత్తాంత మెఱింగించిరి. వారి దృష్టిలో నిది ప్రధాన కథ కుపయోగ పడునది యనికాదు. తాము వెళ్లిన కార్యము సాధింపబడలేదు. ఈ వార్త నైన జెప్పవలెనని. "విరాటుడు పగతుండు గావున దదీయ వ్యసనం బెఱింగింప వలయునని విన్నవించితిమి"— పగతుని దుఃఖము సంతోషదాయకము గదా! అలవోకగా మాటాడిన మాటలో లోక సత్యము చెప్పబడినది. తరువాత "పాండవుల నన్వేషించు తెఱం గానతిచ్చునది."— అనగా "అట్లసేయుదము గాకయని వారల బోవఁ బనిచి"— పోవన్ బనిచి — వెళ్లమని రాజు స్వయముగా జెప్పలేదు. అందుల కితరుల నియోగించెను. రాజు సూచనా మాత్రముగా జెప్పువాడే. ఇతరు లా కార్యము నిర్వర్తింతురు.

మహాచక్రవర్తిని దర్శించుటలోని క్లిష్టత యిందు కాననగును. ఆ శ్రమ విన్యాసముగల పద్యము, తరువాత చిన్న వచనము. ఆ వచన మతిప్రాధాన్యము గలదగునట్లు వ్రాయుట మహాశిల్పము. ఉచిత స్థలము లందు వర్ణనలను ప్రవేశపెట్టుట మహాకవి రచనా సూత్రము లందొకటి. "ఎవ్వని వాకిట" పద్యమునకు తీసిపోవుట లేదు. ప్రతి నాయక వర్ణనము నాయక వర్ణనముతో సమానముగా చేసినపుడే విభావ గ్రథనము చక్కగ జరిగినట్లు. ధర్మరాజు గుణకీర్తన వర్ణనము కథాపాత్ర చేత చెప్పించుటచే ఉదాత్తతను పుంజుకొన్నది. ఇది కవి వచనము. ఆ పద్య మెత్తుగడలో సొగసున్నను "ఎవ్వని వాకిట..." పద్యమందలి సమత లేదు. ఇది ప్రతినాయకుని క్రించుదన మించుక ధ్వనించుచున్నటు లున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5 ప్రకృతి వర్ణనలు

"నెగసిన కొనలేచి నింగి నంతంతకు
నవులఁ దోఁచుచుఁ దనరారు దానిఁ ...(1-162)

ఆయుధముల, ముఖ్యముగా గాండీవముతో బాటు వెళ్లిన యెవ్వరైనను సులభముగా గుర్తింతురు. సుయోధనునకు నగుబాటు కలుగునని ధర్మరాజు సుదువుగా ఆయుధములు నిక్షేపించుట ముఖ్యకర్తవ్యముగా దలంచి యర్జునుడు స్థల నిరూపణంబునకు నలుదిక్కులు పరికించి స్మశాన భూమి పరిసరారణ్యము నందున్న శమీ మహీరుహంబు గాంచెను.

తిక్కనగారు "మహామహీరుహంబు"- అని చెప్పుటలో వృక్ష యున్న తత్వ విస్తీర్ణములు వ్యక్త మగుచున్నవి. సహజముగా శమీ వృక్షము వట వృక్షాదులంత గొప్పదిగా నుండదు. కాని యీ వృక్షము వానిని బోలియున్నది. అందువలననే మహా మహీవృక్షమనుట. శమీ వృక్షము నందాయుధములు దాచిరని చెప్పుట కథాకారుని పద్ధతి. తిక్కన నాటక నిర్మాణ కర్త. వీరు చెప్పిన శమీ వృక్షము అడవిలోనే మార్గ మధ్యము నందున్నదో కాదు. స్మశాన పరిసర భూమిలో. సామాన్యులకు స్మశాన భూమి భయావహము. అందువలన నెక్కువ జనసంచార ముండవీలు లేనిది. శమీ వృక్షము అగ్నిగర్భ. అందువలననే అగ్నుల వంటి యాయుధము లందు నిక్షిప్తము చేయుట. ఇతరుల కంట బడకుండుటకు వీలుండును గావున.

పై కెగయుచున్న కొనలతో నాకాశము నంతకంతకు పైకిదోఁచుచున్న దనుటలో వృక్షము ఉన్నతత్వము, ఆశాచక్రము యొక్క పరిమితులను త్రుంచి మరింత వ్యాపించినట్లు చేయుచున్నదో యనునట్లు పొడవైన శాఖలతో గూడియుండుట. వృక్ష విస్తీర్ణము, శాఖలధికముగా నుండి యొక దానితో నొకటి కలసియుండుట వలన చిక్కదనమును- చిక్కగా నున్న శాఖలతోడను నిండుగా నున్న పత్రములతోడను పగటిని గూడ చీకటి చేయుచున్నటు లుం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుట. అందున్న వేవియు నితరులకంటికి కాన్పించుటకు వీలులేదను విషయము వ్యక్త మగుచున్నది. గాలి వీచుటచే వృక్షము కదలి వివిధములుగా నర్తించు చున్నటు లున్నది. కాక, ఘూక ధ్వనులతో గూడి భయంకర వాతావరణము నేర్పరచుచు భయావహముగా నున్నది. రంగస్థలము మీద నైతము చూపుట కలవిగానిది. చూపించినను ప్రేక్షకుల మనో వైశారద్యమున కొక పరీక్ష వంటిది. మహాకావ్యకర్తకు వస్తు ప్రత్యక్షీకరణము కొఱకు వర్ణనము రంగస్థలము వంటిది.

ఈ వృక్ష వర్ణనము చక్రవర్తి మూర్తిని తలపించు చున్నది. సద్గుణముల లక్షణము దినదిన ప్రవర్ధమానము. అట్టి గుణవంతుని కీర్తి యాకాశమున కెగసి యతని యున్నతత్వము రూపించును. చక్రవర్తి యభ్యుదయ కార్యముల చేపట్టి సఫలీకృతు డగుట వలన కీర్తిమంతుడగును. వస్తుతః కూడ చక్రవర్తి పొడగరియై యుండును. తన బలిమి కడిమి నెఱపి రాజ్యమును విస్తరించి సామంతులను తన గొడుగు క్రింద నుండునట్లు చేయును. శరీరతః విశాల వక్షస్థలము గలవాడు. స్వపర భేదములు లేక నందరిని తనవారిగ తనతో కలుపు కొనుటలో నైక్యతాభావము. ఆశ్రయించు వారి గుట్టు బయల్పరచ కుండుటలో నిగూఢత్వము. సుఖదుఃఖముల కతీతుడై యుండుటలో గాంభీర్య స్వభావము వ్యక్తమగును. సామాన్య మానవుడు సుఖదుఃఖానుకూలము తద్గతమైన దైహిక ప్రవర్తన చూపెట్టును. మహానుభావులు రెండింటి యందును నిగ్రహ భావముతో నుందురు. ఏ వృక్షమునకు తగినంత గాలి యా వృక్షమున కనునట్లు మహానుభావులకు నైతము జీవితమున నొడుదుడుకు లుండును. అట్టి స్థితులను సంతోషముగానే స్వీకరింతురు. లోకము మంచి చెడుల కలగలుపు. సుజనులే గాక దుర్జనులును చక్రవర్తుల వంటి వార మనునట్లుగా ప్రవర్తింతురు. వృక్షముల నున్న కాక ఘూకముల వలె.

పరోక్షముగా ధర్మరాజు వర్ణనయే ఇందు ప్రతిబింబించు చున్నది. పాండవులు సుక్షత్రియులు. వారి యాయుధములును నిప్పువంటివి. అంతటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాత్మ్యము గల యాయుధములనే సామాన్య వృక్షమో నిక్షేపించుకొన జాలదు. అందువలననే కవి యగ్నిగర్భమైన శమీ వృక్షము నెన్నుకొనెను.

"తన మనుమలు పాండుతనయు...శశి పూర్వశైల శిఖరం బెక్కెన్" (3-198)

సూర్య చంద్రాదులు లోకము మన నెరిగిన వారు. సైనికులు యుద్ధమునం దలసి యుండుటచే వారికి విశ్రాంతి కల్పించుటకై సూర్యు డస్తమించెను. పాండుతనయులకు యుద్ధము సేయవలయు నన్న నుత్సాహమున్నదని చంద్రుడాత్మలో నెఱింగెను. చీకటి యున్నతదవకాశ ముండదు గదా! అందువలన వారికి వెలుగును కల్పించుటకై పూర్వశైల శిఖరం బెక్కెనట. శిఖరంబు నెక్కుట చేత వెన్నెల భూభాగము నం దంతటను బాగుగా ప్రసరించినదని యర్థము. సౌప్తికము నందు దప్ప కురుక్షేత్ర సంగ్రామము నందును రాత్రి వేళల సమరము లేదు. దక్షిణ గోగ్రహణము నందిది విశేషము. చంద్రోదయ వర్ణన కావ్యమునకు కావ్యత్వము నాపాదించుటయే గాక కావ్యమునందలి పాత్రల కష్టసుఖములలో పాలు పంచుకొనినట్లు వర్ణించుట కథాగతికి విఘాతము కలుగకుండుటకే.

పాండవుల యెడ చంద్రునకు గల వాత్సల్యమునకు కారణము వారు చంద్ర వంశీయులు కాబట్టి. తన వంశీయుల ప్రతాపాదుల జూడ నుత్సాహము. చూడ నుత్సుకత గలవాడు పై భాగముననే యుండును. కనుక పూర్వశైల శిఖర మెక్కెను.

"అమలరత్న ప్రదీపావలి మెఱుఁగిడ
బనిచి, మణి స్తంభ పంక్తిఁ గ్రొత్త..." (5-386)

వివాహ గృహాలంకరణ మిందు చక్కగ వర్ణింపబడినది. మణిస్తంభ పంక్తి, రత్న దీపములు మెఱయునట్లుగ శుభ్రపఱచిన సోపానములు, ముత్యాల హారములతో కుసుమ మాలలు గూర్చి వ్రేలాడు నట్లుగ మాలలు గట్టి చిగురాకుల తోరణములు, చందనములచే నలికి ముత్యములచే పెట్టిన ముగ్గులు, సమస్తా లంకరణలను తీర్చి దిద్దిన వారు పుణ్యాంగనలు. అనగా ముత్తైదువలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివాహ శుభకార్యములలో నధికముగ కాంతినివ్వ గలిగిన దీపముల వెలిగించుట. గుమ్మము లన్నియు, శుభ్రపఱచి హారములు వ్రేలాడదీయుట, మామిడి తోరణముల గట్టుట, అలుకుట, ముగ్గులు పెట్టుట ఆనాటి యలంకరణమే యీనాటి వారికి ఆచరణీయ మైనది. సార్వకాలికమైన యలంకరణ.

"ప్రకృతి జడము. వర్ణన మనగనే అది సగుణ మగుచున్నది. అట్లు సగుణము చేయబడినప్పు డది ఆయా ప్రకరణముల కనుకూలమై గ్రంథ సందర్భములను దీప్తికి తేవలయును. ఆ విధమైన ప్రకృతి వర్ణనమే వర్ణనము అనగా కవి తన యూహాశక్తిచేత జడమునందు చేతనత్వము కల్పించి దానిని కావ్యార్థ నుద్దీప్తి హేతువుగా నిర్వహించుటయే శిల్పము."[1]

తిక్కనార్యుని వర్ణన లన్నియు దేశకాల పాత్రమునకు దగినవై సందర్భానుకూలములై సహజ వైఖరిని చేయబడినవై యుండును. కాని యప్రస్తుతములు, పాండిత్య ప్రదర్శకములు, సాంకేతికభావ గర్భితములునై యుండవు.[2]

* * *

6 రసస్ఫోరక వర్ణనలు

"దప్పిజనించె ! వ్రేళుల పుటంబులు పొక్కె, దొడంగె ! గోళ్లలో" (1-148)

ద్రౌపది పాండవులతోడ విరాటపురంబునకు బయలు దేఱినది. ఊళ్ల మీద ప్రయాణము సాగిన వారువెళ్లిన దిశనుబట్టి ప్రజలు వారి యునికి నూహింప వచ్చునని, యితరు లెఱుంగ కుండుటకై అడవి మార్గమున నడిచిరి. అట్లు కొంత దూరము వెళ్లిన తరువాత, పాంచాలి మార్గాయాసము నొందినదై నడువం జాలక ఇట్లు పలికెను.

దప్పిజనించె- దప్పి కగుచున్నది. అడవిమార్గమున ప్రయాణము. ఎండ తాపమునకు దాహ మగును. దాహము తీర్చుకొనుట కడవిలో నన్ని

1. భీష్మపర్వము :- ఉపోద్ఘాతము : ప్రకృతి వర్ణనలు
— కేతవరపు రామకోటిశాస్త్రిగారు.
2. ఆంధ్రభారత కవితావిమర్శనము- కీ.శే. కోరాడ రామకృష్ణయ్యగారు P313

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చోటుల యందును నీరుండక పోవచ్చును. శరీర మలసిన సమయ మందును దాహ మగుట సహజము. వ్రేళుల పుటంబులు పొక్కఁదొడంగె- కాలివ్రేళ్ల చివుళ్లు పొక్కినవి. బొబ్బలై చితికినవి. వ్రేళ్ల చివుళ్లు—వేళ్ల చివరి భాగములు. సుకుమారములు. అడవి మార్గము. విశ్రమించక సాగిన ప్రయాణము. ద్రౌపది దూర భూముల నడచుట కలవాటు లేనిది. ఇప్పటి వరకు రథములు తమ యొద్దనే యుండుటచే పండ్రెండు సంవత్సరముల వనవాస మున్నప్పటికిని నడువ వలసిన యవసరము సంభవించలేదు. ఇప్పుడును రథములపై వెళ్లిన హాస్యాస్పదము. రహస్య భంగము. అందువలననే కాలి నడక. వ్రేళ్ల పుటంబులు పొక్కినవి. గోళ్లలోఁ జొప్పిలఁ జొచ్చె నెత్తురులు - గోళ్లనుండి రక్తము బయటకు చిందినది. పాదసౌకుమార్యము. ఇంకను నడువ వలసిన దూరమున్నను మనసు స్వాధీనముగాక యున్నది. శరీరము పూర్తిగా డస్సి కాళ్లు నడవలేని స్థితిలో నుండుటచే మనసు ముందు బోవుట కిచ్చగించ లేదు. కాలివేళ్ల చివుళ్లు పొక్కినట్లుగను. గోళ్లనుండి రక్తము చిప్పిలు నట్లుగ-నింతటి స్థితి సంభవించు వరకెట్లు నడువ గలిగినదను సంశయము కలుగక మానదు. ఆపురము-తాము చేరబోవు పురము ఇక్కడనే యెక్కడనో కొంత దూరమున నుండునని, త్వరగా అక్కడికి చేరుకొన్న ప్రయాస తప్పునను నాసచే నంతదూరము నడచినదట. కాని ప్రస్తుతమున్న స్థితిలో నొక్క యడుగైనను ముందుకు వేయుటకు శక్తి చాలకున్నది. రక్తము చిట్లి పాదములు విపరీతముగా నొచ్చుచున్నవి. ఆ బాధ కోర్వలే ననుచున్నది. ఇది అనుభావము అనుభావము శరీర గతము. మానసికము (సాత్త్వికము) నని ద్వివిధములు. శరీర గతమైన బాధను మాటలతో వ్యక్తము చేయుటచే చతుర్విధాభినయములలో నొకటి యగు వాచికాభినయ మగును. కాంతారములం బడి నడచుచున్న ద్రౌపది సౌకుమార్యము, దీనస్థితి పతిత హృదయమున కరుణభావ జనితము. పురుషుడు దీనుడైన అపహాస్యము.[1] స్త్రీ దీనయైన కారుణ్యము జనించుట లోక స్వభావము- అబల గనుక. రస స్ఫోరక వర్ణనము నాటకీయత.

1. ఉత్తర గోగ్రహణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వికటభ్రూకుటి ఘోరఫాల కలిత స్వేదోద్భటుండుం జల" (3-25)

భీముని రౌద్రాకృతి. ద్రౌపది విలాపము కరుణము. కరుణమును విభావముగా జేసిన వృద్ధిపొందిన రౌద్రాకృతి. రౌద్రాకృతి సాత్త్వికవ్యభిచారి భావ ప్రకటనము. స్వభావ శీల వర్ణనము.

నాదు వల్లభకు గ్రమ్మఱ నింతనేసిరే - అని కోపవేగము. కీచకు డవమానింపగా నతనిం దుద ముట్టించెను. ఇపుడు మరల నామెను కీచకుని శవముతో బంధించి తీసికొని పోవుచున్నందున-గ్రమ్మఱ నింతనేసిరే-యనుటలో కీచకుని వికృత పుం జావు దలంచియైన భయము నందక పోయిరే - యనుట. నాదువల్లభ- అనగా కీచకుని జంపిన గంధర్వుని భార్యగా నైన వీరికి భయము లేదా - యని. అందువలననే సరోష సంభ్రమత.

ఫలితము - కోపమున కనులు పైకెగుర వేయుట వలన కనుబొమలు వంకర తిరిగినవి. విశాల నుదుటి భాగమున స్వేదము క్రమ్మినది. వికృతముగ చలించుచున్న పెదవులు (ఔడు గఱచుట) ప్రళయ సమయాకృతి బోలిన యంగములు. భార్యకు జఱిగిన యవమానముచే దహింపబడి మనమున రేగిన క్రోధమతిశయించగా శుంభన్మూర్తితో యాక్షణమున ఒక విధ్వంసకుడు నిలచెను ఆకృతి రౌద్రము. చూడ భయంకరము. అట్టి మూర్తి విస్ఫూర్తితో నిలచిన శుంభన్మూర్తి యనుట కవిశిల్పనైపుణ్యము. ధర్మ సంరక్షణ కొఱకు, దుర్మార్గ నాశనము కొఱకు చెక్కిన శిల్పమది. కనుక శుంభన్మూర్తి ధర్మము నిత్య సుందరము. కరుణమునకు సాత్త్వికాను భావాదులు. భయానకమునకు విభావము. భయంకరాకారము భయమునకు విభావము. కథ గమనమునకు అడ్డు తగలక రసస్ఫోరక మగుచున్నది. భీముని యౌద్ధత్య స్వభావమున కాకృతి కల్పన జేయబడినది. దీనిననుసరించినదే మరియొక వర్ణన.

"ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రింకెట్లొక్కొ- యంచున్ భయం"(3-28)

ద్రుపది సూతి సమేతముగా సూతు శవము తీసికొని ఏగుచున్న ఉపకీచకులు భయంకరాకారుడైన భీముని గాంచి గంధర్వులు వచ్చి చుట్టుకొనిరని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తలచిరి. గంధర్వులు సోదరుని తుదముట్టించిరని తెలిసి ద్రౌపదిని కీచకుని శవముతో బంధించునపుడు లేని భయమిపు డొదవినది. తదనుగుణమైన అనుభావ వర్ణన మిందుచక్కగ వర్ణితమైనది అనుభావ వర్ణనము అభినయము. ఇంకె ట్లొక్కొ-యనుట. ఇంక తప్పించుకొను నుపాయ మేమున్నదని. భయముననే గుంటలలో దాగిరి. సమీపమున నున్న భూరుహముఁ బ్రాకిరి. మనుష్యులు వృక్షముల నెక్కుటయే సహజము. సర్పాదులు వృక్షములపై కెగబ్రాకును. కాని సంభ్రమమున ఉపకీచకులు వృక్షములపై బ్రాకిరనుటలో వారి ప్రాణభీతి వ్యంజితము. కొందరు తోచిన దిక్కుకు చెదరి పారిరి. ఇంకొందరు నీట ప్రవేశించిరి. కొంద రేమిచేయుటకు పాలుబోక నిశ్చేష్టులై కూలబడినవారు. సంక్షోభాత్ములై మిక్కిలి భయమునందిరి. ఆపదల బడిన కాతరజన స్వభావము. తదను గుణమైన చేష్టలు తిక్కనగారు సహజ సుందరముగా వర్ణించిరి. ఉపకీచకుల భయము ప్రేక్షకులకు హాస్య భాజనమైనది. ఆంగికాభినయము. కావ్యము నం దభినయము కథా వస్తువును నాట్యాయమాన మొనర్చును.

"గుత్తులకొలందికిఁ గృత్తంబులయి పండియున్న పాదంబుల వలన ... తుత్తునియలై పడియున్న గాత్రంబుల వలనం గృతాంత మహానస శాలల పగిది నొప్పునట్లును గల పొలికలను గలయం గనుగొనుచు వెడలి..."

విరాటరాజు సైనికులు ఆరాత్రి యుద్ధభూమి దాటి యొక రమ్యస్థలమున విశ్రమించిరి. యుద్ధభూమి చూడ బీభత్సము. రాత్రివేళల మరియు భయంకరము. అట్టి యుద్ధభూమింగాంచి యాసైనికులు మరేవిధమైన భయమునకును లోనుగాక నిశ్చింతగా నిద్రించుట మహావీరోచితము. తచ్చిత్రణ కథానుగుణము గనుక కవిరస వ్యగ్రిత ధ్వనించును.

"భీష్మద్రోణ కృపాది ధన్వినికరా భీలంబు దుర్యోధన..." (4-52)

విభావముల చెప్పి అనుభావముల జెప్పుట పరిపాటి. కాని తిక్కనగారు కారణముల జెప్పుటలో కొంతవైచిత్రి సాధింపబడుచున్నది. వైచిత్రి చమత్కారము. చమత్కారము నాటకీయత. లలిత వనమువలె సుందరముగా గన్పించిన దృశ్యము. ఇప్పుడు భయంకరమైనది. అందువలననే ఉత్తరునిలో పైమార్పులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీష్మద్రోణ కృపాదుల ధనస్సులచే భీకరమైనది. కుఱచలు అలతి బలంబులీ విండ్లు- అన్నమాటను తాకుచున్నది. తాను ధరించు విల్లమ్ములు కుఱచలు. అలతి బలములు. కనుక వారి ధనస్సుల యాకృతి భీకరముగ నున్నది. దుర్యోధను డనెడి గ్రీష్మకాల మార్తాండుని పరితాప మనెడి ప్రతాప దీప్తకాంతిచే వ్యాపితమైనది. తేరి చూడరానిది. వివిధ శస్త్రములతో కూడి యుగ్రమైన చతుర్విధ సైన్యము. మనసును వ్యాకులపాటు నొందించునట్లు రెపరెప లాడుచున్న గొప్పవైన రథకేతనములు. వీరితో యుద్ధము చేయుటకు తగదా. కనీసము సమీపించుటకైన శక్తిగలదా? రసోచితమైన రచనయే కావ్యమును నాటకీయము చేయును. కార్యకారణ సంబంధమును నిరూపించుట నాటకీయత. ఉత్తరుని పాత్ర విదూషకుని బోలియున్నది. మొదట డాంబికములు, కార్యము గల్గిన తఱి ఏహ్యాభావము జెప్పి తప్పించుకొన జూచుట ప్రేక్షకునకు అలుసు భావముతో గూడిన హాస్యము కలిగించును. అర్జునుడు బయల్పడుట కిది యుచితసాధన మగుచున్నది.

"వెలవెల బాఱుచు వెగడొందు, బెదవుల
తడియార నెంతయుఁ దల్లడిల్లు..." (4-80)

పలాయితుడగుచున్న ఉత్తరుని, సమయమున కుచితమగు భంగికాదని, అర్జునుడు పట్టుకొనిన, ఉత్తరుడు పొందిన దీన స్థితి, మునుపటి అహంకృతపు మాటలు లేకున్న కరుణ పోషితములే. ఆ బీరము లిపుడు హాస్యపోషకములైనవి. కావ్యగత పాత్ర అస్వాదించునది భయానకము. ప్రేక్షకు డాస్వాదించునది హాస్యము. తదనుగుణమైన అనుభావ వ్యభిచారీ భావ వర్ణనలు, తిక్కన మనస్తత్వశాస్త్ర పారీణతను, అభినయ వర్ణనా చాతుర్యమును వెల్లడించుచున్నవి. తన్ను వదల పెట్టుమని అర్జునున కతడు ఎఱగా చూపిన వస్తుసముదాయము మరింత హాస్యాస్పదము. దీనికంతటికిని కారణము అర్జునుడు సామాన్య సారథి యని తలచుటయే. ఎదుటివాని లావెఱుంగని యజ్ఞాని తెలుగు ఉత్తరునది. ఉత్తరుని నిలువెల్ల భయమావహించినది. ఉచితానుచిత విచక్షణాదుల కింద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తావులేదు. భయకారణముగ మనోదౌర్బల్య మేర్పడినది. అందువలననే క్షత్రియ ధర్మ వ్యతిరేకియై సామాన్యుని వలె దీనుడైనట్లు పలుకుట.

"కలగెం దోయధి సప్తకంబు, గిరివర్గం బెల్ల నూటాడె సం" (4-175)

అర్జునుడుత్తరుని సారధి జేసికొని అగ్నిదేవునిచే ప్రసాదించ బడిన రథము నధిరోహించి రణకౌతుక ముల్లసిల్లగా దేవదత్త శంఖమును పూరించగా ప్రకృతిలో కలిగిన సంచలన వర్ణనము విజయుని విజయము నిస్సందేహమని చాటుచున్నది.

సప్త సముద్రములు కలగుండు వడినవి. గిరి సమూహములు తలక్రిందు లైనవి. భూమండలము సంచలత నొందగా అష్టదిశ లల్లాడి త్రిదశేంద్రుని పట్టణము వ్యాకులము నొందినది. పాతాళము ఘూర్ణిల్లగా, గ్రహతారకలు ఆకులము నందగా బ్రహ్మాండము సంక్షోభము నొందినది. శంఖ ధ్వనిచే ప్రకృతినింత కలచివైచిన యర్జునుడు ఇక యుద్ధమునకు జొరబడిన నిలువరించుట కౌరవుల తరమా యని సందేహము గొల్పును. "పొచ్చెము లేని బల్మిఁ బోరి కమర్పుము దర్పమేర్పడన్"- అని ద్రోణుడనుటకు హేతువైనది.

"దేవదత్తాఖిల రావంబు వెసఁ గర్ణ
ముల దీటు కొన లేట మొగము వడుచు...". (4-243)

ద్రోణాచార్యులు చెప్పినట్లు సైన్యము నేర్పఱచుకొని భీష్ముడు నడపించు చుండగా వెన్నంటి యర్జునుడు చేరబోవు చున్నాడు. కౌరవులు నదియెఱింగిన వెన్నంటి వచ్చుచున్న అర్జునుని దేవదత్త శంఖధ్వని చెవుల నాటుకొనగ సైన్యము లేటమొగము వైచినదట. భీకరమైన ధ్వని విన్నవైపు తలనొంచుట సహజము. వేగమున వచ్చు రథచక్ర తాకిడిచే పైకెగసిన ధరాధూళి శరీరమంతయు వ్యాపింపగ వెలవెల్ల పడినది. భయము వలన మొగము వైవర్ణ్యము నొందుట సాత్త్వికానుభావము. కపిధ్వజము కాంతులు కన్నులకు మిఱుమిట్లు గొల్పుచుండ మూతలు పడుచున్నవి. అర్జునుని ఆకృతి వైభవము మనసులందు సంభ్రమము కలిగించగా తల్లడపాటు నొందుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్జునుని శంఖారావము, రథనేమి దళితము, కపిధ్వజ ప్రభలు, ఉద్భటాకార సముద్ధతి – కౌరవులకు భయము గొల్పినవి. తదను గుణమైన సాత్త్వికానుభావములు, అనుభావములు వారిలో వ్యక్తమగుచున్నవి. కారణములు రెండు, కార్యమొకటి. శంఖారావధ్వని భయంకరమై కర్ణములకు కటువైనది కనుక లేటమొగము పడినది. ఆ ధ్వని కలిగించిన భయము వలన లేటమొగము పడినది. రథ గమనము వలన రేగిన ధూళి శరీర భాగముల కప్పుటచే అంగము లన్నియు వైవర్ణ్యము నొందినవి. ఆ రథ ఘోషకు అంగములు వైవర్ణము నొందినవి. రథవేగ మతిశయించిన ఘోషయు నధికమగును. కపిధ్వజ ప్రభలు మిఱుమిట్లు గొల్పుటచే కనులు మూతలు పడుచున్నవి. రెపరెప లాడుచున్న ధ్వజకాంతి భయమును కలిగించగా చూడజాలక కనులు మూతలు పడుచున్నవి. అర్జునుని యుద్భటాకృతియే మనసుల సంభ్రమ పఱచుటచే తల్లడిల్లుచు అతని యాకృతి గాంచి భయపడుటచేతను దల్లడిల్లుచున్నవి. అర్జునుడు వారిని సమీపింపకయే సైన్యమంతయు భయభావముతో వికృత చేష్టలు గలదైనది. ధైర్యము సన్నగిల్లినది. రంగముమీద సయితము ప్రదర్శింప నలవిగాని వర్ణనము. రసానుభావ వర్ణన. విషయ వర్ణన యందొక సామంజస్యము నున్నది. అర్జునుడు శమీ వృక్షము నుండి రథారోహియై వచ్చుచున్నాడు. అతడు రథికుడుగా రథమధిరోహించిన వెంటనే దేవదత్తమును పూరించెను. రథచక్రముల తాడనమున భూమినుండి పైకెగసిన ధూళి, తనుపరి రథధ్వజ ప్రభలు, రథికుడు – బహుదూరమున నున్న రథముసమీపమునకు వచ్చిన క్రమ మిందు వర్ణితము. రథము బహుదూరముననున్నపుడు శంఖము ధ్వని మాత్రము విన్పించినది. కొంత సమీపముకాగా రథచక్రవేగమున నెగసినధరాధూళి. సైనిక సమూహమును గప్పినది. మరి కొంత సమీపముకాగా ధ్వజ ప్రభలు మిఱుమిట్లు గొల్పినవి. క్రోశమాత్ర దూరమున రథము సమీపించు నప్పటికి రథికుని యుద్భటాకార సముద్ధతి కనుపించి మనసులు దల్లడిల్లుచున్నవి. వినా వానుభావము లంచును క్రమముపాటింపబడినది. కౌరవసేన పొందిన వైకల్యములే వారికి జయము లభించుట కల్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యని చాటుచున్నవి. భయానక విభావానుభావము. ఇది నాయకుని వీరత్వమును వ్యంజించును.

"బలమెల్లన్ వెఱ రెండు పాయలుగ శుంభద్వేగుడై భోచ్చియా..." (5-48)

మహామత్స్యంబు సముద్రమున విహరించిన చందమున అర్జునుని రథము కౌరవ సైన్యమునందు సంచరించిన తీరు వర్ణన మొక రేఖాచిత్రము. మొదట సైన్యమంతయు రెండు పాయలగునట్లు ప్రవేశించి తరువాత నాలుగు పాయల గునట్లు అడ్డముగా బోయి మరల మూలల నుండి సైన్యమునందు ప్రవేశించి అనేకములైన ఖండములుగా సైన్యము విచ్చిపోవునట్లుచేసి, విచ్చిన యాసైన్యమును పారిపోవ నీయక చుట్టును తిరుగుచు లోలోపలనే సైన్యమును చిక్కు పఱచుచు వికలత్వమునొందునట్లు చేసెనట. మత్స్యము నీటి కెదురీదును. కౌరవ సైన్యము సముద్రము. దాని నెదుర్కొన నర్జును డెదురీదుటగా సార్థకమైన వర్ణన. చటుక్కున కోణములో తిరుగును. గమనము మిక్కిలి వేగము. నీటిలో చేప సంచారము చూపరులకు రమణీయము. ఈపద్యము వీరరసానుభావ వర్ణనము. అర్జునుని రథముశత్రుసైన్యమున జొరబడుట ప్రాణాపాయము నొన ర్చునదిగా కనుపట్టుట లేదు. ప్రాణాధార మగు నీటి యందలి చేప సంచారము వలె నున్నది. నీటి యందీదుట మత్స్యమున కెట్లు జన్మతః వచ్చినదో యుద్ధ విద్యయు నర్జునునకు ఉగ్గుపాలతో వచ్చిన విద్య. క్రీడారంగమున క్రీడించు నట్లున్నది. కౌరవుల నెదుర్కొనుటయే యర్జునుని వీరత్వమునకు ప్రాణము పోసినట్లున్నది. సైన్యమును విచ్చి పోనీయక మరల రథమును పోనిచ్చెనట. ఈ రథగతిలో ఉత్తరుని సారథ్యము మెప్పుపొంద దగియున్నది.

"రవి దీప్తులు సొరనేరమిఁ గవిసెం జీకట్లు...నద్భుత భంగిన్" ... (5-97)

కర్ణార్జునుల ద్వంద్వ యుద్ధమున నొకరిపై నొకరు నానాస్త్ర నిశిత విశిఖంబుల బఱపికొనిరి. వారిరువురి వివిధాస్త్రములు అంబర తలమును గప్పగా సూర్యకిరణములు ఆ బాణముల నుండి భూమికి ప్రసరింప లేక పోవుటచేత చీకట్లు వ్యాపించినవట. వాయుదేవుని గమనమును అడ్డగింపబడినది. వెలుతురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాలి ప్రవేశించుటకు వీలుకాని రీతి వారి బాణములు గగనమును గప్పినవని కర్ణార్జునుల బాణప్రయోగ శీఘ్రవేగ చాతుర్యమును చాటుచున్నది. రవిపుత్రుని అస్త్రంబులు, కపిధ్వజుని అస్త్రంబులు ఆకాశముఁ గప్పగా పుత్రుని పరాక్రమము జూడ నుత్సహించు సూర్యుని. పుత్రుని యాకృతి నికేతనమును గల యర్జునుని విజృంభణమును జూడ దలంచు వాయుదేవుని జొరనీయని దట్టమైన కప్పు భూమ్యాకాశముల మధ్య నేర్పఱచినట్లు దట్టముగా వ్యాపించినవి. చీకట్లను చీల్చు తీక్ష్ణ కిరణ ప్రసారమును వాయువును నిశిత బాణాస్త్రము లడ్డగించినవి. శత్రువులు శరజాలముచే బాధింపబడుటయే గాక గాలి వెలుతురు లేని గుహలో వలె నుక్కిరి బిక్కిరైరి. సైనికుల కూపిరి త్రిప్పుకొన నలవిగాని విధమున నున్నదని యర్థము. వీరానుభావము.

"వరుచూడ్కి ముద్దియ వదనంబుపైఁ బాఱి
తివుటమై నునుఁ గాంతి తీపుగ్రోలు ..."(5-395)

వధూవరుల అన్యోన్యావలోకనంబుల వర్ణన. రసోచితమైనది. ఒకరి రూపము మరియొకరిలో శృంగార భావన కుద్దీపనమై తనివిదీర చూడ వలయునని కాంక్ష నధికము గావించుచున్నది. లేఁ జెమట - సాత్త్వికానుభావము. మఱపునఁ దడయుట - స్తంభనము, సాత్త్వికానుభావమే. ఒకరి యెడ మరియొకరు ఉత్సుకతను చూపుట తేటపఱచుచున్నవి. నూతనవధూవరులలో ఉత్సుకత, జంకు, సిగ్గు - సహజము. ఉత్తర మొదట అభిమన్యుని పాదములు మాత్రమే జూచుట సేవాభావము. మోమున సోకి మగుడ వచ్చుట - జంకు, సిగ్గు, ఉత్తర సుందర సుకుమార ముగ్ధత్వము ఆమె చేష్టలలో స్పష్టము. ఉత్తర చూపులు వాల్చి యుండుటచే పాదములే కన్పించినవి. అభిమన్యుడు భావ గలవాడగుటచే మొదట వదనమునే గాంచెను. తరువాత అతని చూపులు ఆమె సర్వాంగముల యందు అక్కడక్కడ తిరుగుచున్నవట. అతని యుత్సుకత నిర్వృతితో కూడినది. తదనుగుణమైన సాత్త్విక వ్యభిచారీభావము. ఇరువురి యందును మధుపత్వ మారోపింప బడినది.[1]

1. చూడు- తిక్కన కవితా వైభవము : డా॥ పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతనాచేతన భేదములేక సర్వము సచేతనమై వస్తు సాక్షాత్కారములును, ఉపదేశాత్మకములును, ఆనంద దాయకములును, రసస్ఫోరకములై, రసాస్వాద యోగ్యములునై, కథాగతి నడ్డగింపక కాలగతిని సూచించుచు, మనోభావ చిత్తవృత్తులను వెలార్చు సన్నివేశాత్మకములై భూతవర్తమానముల యైక్యమును గూర్చి భావిని బోధించుచు వర్ణనలు కావ్యమును నాటకీయముగ నొనరించు సాధనములలో ప్రథమ స్థానము నధిష్ఠించు చున్నవి. మహాకవి కావ్య నిర్మాణ మిట్టి వర్ణనలచే ప్రౌఢమును - నాటకీయమును నగుచున్నది.

* * *

3 అలంకార శిల్పము

"అంక్రియతేఽనేనేతి చారుత్వ హేతురలంకారః"-[1] అని విద్యానాథుడు 'అలం'- అనగా భూషణము, దీనివలననే అలం + కృ - వృద్ధిచే అలం+ కార్ -అలంకారశబ్ద మేర్పడుచున్నది. అలంకారమునకు కారణభూత మైనది అలంకారము.

[2] "అలంకారము సారము సౌందర్యము. సౌందర్యము శిల్పమూలకము కాన వర్ణ్యమును సౌందర్యోపేతము చేయుటకు పాటించు శిల్పమే అలంకారము కావలెను. కావ్య సౌందర్య రహస్యము అనుభూతి మార్గము అలంకారము లందే కలదని[3] భామహాదులు భావించిరి."

రసమునకును, స్వభావమునకును, అలంకారములకును - వీనికన్నిటికిని కవి కౌశలమే జీవితము. ఐనను వర్ణింప బడుచున్న వస్తువునకు భూషణముగా నుండవలెనని అభిమతమైనదియు, కేవలము స్వరూపము తోడనే స్ఫురించు

1. ప్రతాప రుద్రీయము
2. అలంకారనిర్వచనము : ఆంధ్రమహాభారతము-అలంకార సమీక్ష (సర్వారాజు లక్ష్మీనరసింహారావుగారు)
3. కావ్యాలంకారము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున్నదియు. యదార్థ రూపమున కూర్చబడు చున్నదియు నగు అలంకారము ప్రత్యేకముగ కవికౌశ లానుగ్రహము లేనిచో నది యాహ్లాదకారి కాజాలదు. అట్టిదాని వలన కొంచెమైనను వైచిత్ర్యమును ఊహింపజాలము. ఏలన నట్టి యలంకారము ప్రచురమగు ప్రవాహములు కొట్టుకొని వచ్చిన యితర పదార్థముల వలననే నిస్సారముగ ప్రతిభాసించును.

వాక్యస్య వక్రభావోఽన్యోభిద్యతే యరి సహస్రధా
యత్రాలంకార వరోఽసౌసర్వోఽప్యన్తర్భవిష్యతి. ... III - 20

భిన్నమగు వాక్య వక్రత యున్నది. అది సహస్రభేదభిన్నము. ఈ యలంకార సముదాయ మంతయు దానియందే అంతర్భూత మగును.

కావ్య వస్తువునకు అలంకారములు సౌందర్యమును గూర్చును. సౌందర్యము ఆహ్లాద జనకము. ఇవి కావ్యకథా వస్తువులతో సహృదయుని మనసును సాధారణీకరించును. ఆ యనుభూతియే సద్యఃపర నిర్వృతికి సోపానము. కథా వస్తు సాక్షాత్కారమునకు తోడ్పడునట్టి యలంకారములు నాటకీయతను నెఱపును.

లోక వృత్తాను వర్ణనాత్మకమైన ఉక్తి విశేషము కావ్యము. దానియందు లోకధర్మము, కావ్యధర్మము నుండును. స్వభావోక్తి లోకధర్మి. వక్రోక్తి కావ్యధర్మి. అనంతములైన వక్రోక్తి ప్రకారములే యలంకారములు. అలంకారములు అలంకరించునవి. భూషణములు అలంకరించునవి యనుమాట ప్రసిద్ధమే. అట్లే కావ్యమునకు ఆశ్రియాశ్రియ భేదముతో అలంకార్యాలంకార భావము సమ్మతమైనదే. గుణాలంకారములు రెండును కావ్యశోభ హేతువులే యైనను అట్టియాశ్రియ భేదము వలననే యొకదానినుండి మరియొకటి భేదిల్లు చున్నది. శబ్ద సంఘటనము గుణముల కాశ్రయము. శబ్దార్థములు అలంకారమున కాశ్రియము. అలంకారములు కావ్యార్థ భావన యందు సహృదయునకు తోడ్పడును.

శబ్దాలంకారములు, అర్థాలంకారములు, శబ్దార్థోభయాలంకారములు_అని త్రివిధములు. దీనిలో కొన్ని వస్తువును, మరికొన్ని ఔపమ్యను. ఇంకను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని రసభావాదులను, మరికొన్ని వస్తు రసభావాదులను అస్ఫుటముగ ప్రతీయమాన మొనర్చును.

"[1]అర్థౌచిత్య వతా సూక్తి రలంకారేణ శోభతే
పీన స్తన సితేనేవ హారేణ హరిణేక్షణా..."

పీన స్తనము నందున్న హారముచే హరిణేక్షణ వలె అర్థౌచిత్యముకల యలంకారముచే సూక్తి శోభించును- అనుటచే నలంకారము ఔచిత్య శోభనమై యుండవలెను. ఔచిత్య రహితమైన అలంకారము అనలంకారము.

తిక్కన అలంకార లోలుడు కాకపోయినను తద్విముఖుడు గాదు. శబ్దార్థాలంకారములను రసభావ వ్యంజకములుగా యథావసరమున నిర్మించెను. తిక్కనగారి విరాటపర్వమునందలి అలంకారాను శీలన మిట్లు చేయబడును.

1. రసౌచిత్యాలంకారములు.
2. వ్యక్తిరూప వర్ణాలంకారములు.
3. చరాచరరూప వర్ణితాలంకారములు (ప్రకృతి వర్ణనాలంకారములు)
4. వక్త్రౌచిత్య, భావౌచిత్య, ప్రబంధౌచిత్యాలంకారములు.
5. ఉపమాలంకారములలో క్రమ విన్యాసము.

(i) రసౌచిత్యాలంకారములు

పరంపరముగా రసము నలంకరించునవి యలంకారములు. కావ్య జీవిత మగు రసమునకు ఉపస్కారక మైనది యలంకారమని ఫలితార్థము. కావుననే కావ్యప్రకాశకారు డిట్లనెను.

[2] "హారనూపురాదుల వలె నుండు అనుప్రాసము, ఉపమ మున్నగు అలంకారములు అంగములకు శబ్దార్థములకు ఉత్కర్షమును గలిగించుచు, ముఖ్య మగు రసముచే విలసిల్లఁ జేయుచున్నవి."

1. వాక్య ప్రకరణము- కుంతకుని వక్రోక్తి జీవితము.
2. కావ్య ప్రకాశము : viii- 67.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) "పులిఁ గనుఁగొన్న లేళ్లను బోలె విభీతిఁ గలంగఁ బాఱిన" (iii_38)

భీముడు ఉపకీచకులను గూడ వధించి కీచకుని శవముతో బంధింపబడిన ద్రౌపదికి బంధమోక్షంబు గావించి మహానసశాలకు వెళ్ళెను. తద్బంధ విముక్తయైన ద్రౌపది రాజవీధి సుధేష్ణాదేవి యంతఃపురము జేరనరుగుచున్నది. అరుదెంచుచున్న ద్రౌపదిఁ గాంచి పురజనులు పులిని జూచి భయపడు లేళ్లవలె పాఱిరట. ఆమెపైఁ జూచిన తనకు నదేగతి పట్టునేమోనని భయము. గంధర్వులెంత పనినైన చేయగల సాహసులు. ఆమె గంధర్వుల భార్య. లేళ్ళు ధైర్యములేనివి. బెదరుట వాటి లక్షణము. పులి కన్పించిన నెదుర్కొను శక్తిలేమి జేసి కాలికొలది పరుగిడును. దౌర్జన్యము, అధికారము ఉన్న కీచకోపకీచకులే హతము నెడిరి. ఇక తాము సామాన్య పురజనులు. అందువలననే ఆమెను గాంచి పరుగిడుట— భయానక భావపోషకాలంకారము. ఇది గతించిన కథనను వదించుచున్నది. ఉపమేయ భావములను ఉపమానములచే స్పష్టము గావింపబడినవి.

2. "క్షతములఁ బెల్లు తొరగు...దత్సమయం బతి ప్రకాశత నొప్పెన్" (iii-192)

విరాటసైన్యము, సుశర్మ సైన్యము సంకుల సమర మొనర్పగా భూరేణువులు దట్టముగా పైకెగసి అంతయు వ్యాపించగా రాత్రిగాకపోయినను సైనికు లొకరి నొకరు జూడలేక పోయిరి. అట్టి సమయమున వారి గాయముల నుండి స్రవించిన రక్తము, ధూళినంతటిని వణచి నేలయంతయు ప్రవహించగా ఆ యెఱ్ఱని రక్తపు కాంతి వ్యాపించి చీకటి తొలగించు వేకువ జామువలె వెలుగును కలిగించెను. బీభత్సమునకు విభావమైన అంశము ఉపమానముచే సౌందర్యోపేతము గావింపబడినది.

3. "రోహిణి యొండె నొండెను నరుంధతి గాక మనుష్య జాతియే" (i-295)

విరాటపురము నందలి జనులు ప్రథమమున పురముఁ బ్రవేశించి రాజవీధి నరుగుచున్న ద్రౌపది గాంచి తమలో దాము తలచినవిధము.[1] రోహిణి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యైన, అరుంధతి యైన. కావలెను గాని మనుష్య జాతి మాత్రము గాదనుట- ద్రౌపది విశిష్టతను చాటుచున్నది.

4. గుత్తుల కొలంది(గృత్తంబులయి పడియున్న పాదంబుల...మృణాళ నాళంబుల నొప్పు" (iii-236)

త్రిగర్తుల నోడించిన తరువాత విరాటరాజు సైన్యముతో నారాత్రి యచటనే విశ్రమించుటకు ఒక యనువైన స్థలమును వెదకుచు యుద్ధభూమి గడచి చనిరి. ఆ సమయమున తిక్కనగారు యుద్ధభూమిని వర్ణించిన తీరు రమ్యము. రాత్రి సమయము భయావహమైన యుద్ధభూమిని ఉపమానములచే రమణీయమును చేసి భీతిస్థానమున సౌందర్య దిదృక్ష కలిగించెను. తెగిపడి యున్న పాదములు ఎర్రని చివుళ్ల సమూహము వలెను, తునిసి చిక్కుపడి యున్న యూరుకాండములు మదపు వేసుగులు ప్రవేశించి చిందర వందర చేసిన అరటివనముల వలెను నున్నవని వర్ణింప బడినవి. బీభత్సము సుందర ముగా చిత్రింప బడినది.

5. మందరాచల చటుల ...... తిరుగుడు వడియె సంకులముగాగ." (iii-178)

విరాటరాజు ప్రథమ పుత్రుడు శంఖుడనువాడు ఉగ్రగతి సుశర్మ సైన్య మును దాకగా మందరాచలము త్రిప్పగా కలతనొంది గాఢ సంక్షోభము చెందిన సముద్రమేమో అనునట్లు త్రిగర్తుని సైన్యము తిరుగుడు వడియె- వీరరసాను భావము. ఉపమాన ముత్ప్రేక్షితమై పరాక్రమమును ప్రకటించుచున్నది.

6. "భీకరబాణవర్షముల పెల్లున వైరులు పెల్లగిల్ల మా" (3-172)

మత్స్యపతి యనుజన్ముడైన శతానీకుడు సుశర్మ సైన్యమును దాకిన తీరు గమనార్హము. ప్రళయకాలమున విజృంభించిన మహాభ్రము వలె భీకర

---

1. "అనగా అందమున చంద్రికామిని, చందమున మునికామిని వలె నున్నదనుట."

(మహాకవి మార్గము : డా॥ యస్వీ జోగారావుగారు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాణవర్షమును గురిపించుచు వింటినారి మ్రోత యనెడి ఉరుముల మ్రోతలు భూమ్యాకాశ మంతయు నిండగ శత్రుసైన్యముఁ గదిసెను. ప్రళయకాల మండలి మహాభ్రమమువలె అనుట యుపమాలంకారము. శతానీకునకు కురియుచున్న ప్రళయకాల మహాభ్రమముతో పోలిక యతని ధనుర్విద్యా నిపుణత్వమును వెల్లడించును. బాణవర్షము. మౌర్వీధ్వానగర్జనము రూపకము ప్రళయకాల మందలి వర్షము ప్రజలకు నష్టహేతువు. అనగా జనక్షయము జరుగును. సర్వనాశన మగును. శతానీకుని బాణవర్షము శత్రువుల పాలిటి కట్లున్నది. వీర రసానుభావ పోషకమైనది. అనగా అలంకారము రసోచితమైనది.

7. మెఱసి యుదయించు గ్రహముల ... దృష్ట్లు మిఱుమిట్లుగొనన్ (4-114)

ఉత్తరుడు శమీవృక్షము నందు గుప్తముగా బంధింపబడిన యాయుధములు దీయుటకు నధిరోహించి యాయుధముల శీఘ్రముగా విడువుమని యర్జునుడు చెప్పగా నుత్తరుడు వాని బంధంబు సడలింప మెఱసి యుదయించు గ్రహముల కాంతుల నధిగమించి యావిండ్ల నుండి వెడలిన దీప్తులు ఉత్తరుని కన్నులకు మిఱుమిట్లుగొనునట్లుగ దశదిశలువ్యాపించెను. ఆయుధముల తేజస్సు ఉత్ప్రేక్షింప బడినది. అట్టి యాయుధము లదివరకు జూడనివాడు గావున కన్నులకు మిఱుమిట్లు గొల్పినవైనది. వాని కాంతులు విభావములు కాగా దృష్ట్లు మిఱుమిట్లు గొనుట అద్భుతానుభావము.

8. శక్తి స్ఫార ధనంజయాయత భుజా సంరంభ గాండీవ ని (5-38)

ధనంజయు గాండీవ నిర్ముక్త శరజాలముచే బాధింపబడిన శత్రు సమూహ దేహములు రక్తసిక్తములై దట్టముగ పుష్పించిన రక్తాశోక వృక్ష సమూహము వలె నొప్పియున్నవని కవి జుగుప్స స్థానమున సుందరత్వమును నింపెను. రక్తాశోకవృక్షముపుష్పించినపుడు ఆకులన్నియు డుల్లి పోవును. వృక్షమంతయు నెఱ్ఱని పుష్పములచే చూడ రమ్యముగా నుండును. అర్జునుని ధనుర్విముక్త శరములచే క్షతములై రక్తము స్రవించుచున్న శత్రువుల దేహములు అరుణవర్ణమున నున్నవి. ఉపమానముచే బీభత్సము రమణీయ మగుటయే గాక సవ్యసాచి బాణములు శత్రువుల నెంత గాయపఱచెనో వ్యక్తమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. ఒకమాత్రిన్ వితత ప్రసార నిబిడాత్యస్త్ర సంతానములన్ 5-42

ఒకే మారు సవ్యసాచిచే వదలబడిన భయంకరాస్త్రములు కురుసైన్యము అంతటను వ్యాపింపగా లోకమంతటికి వెలుగు ప్రసరించు కిరణములు గల సూర్యుని వెలుగును అడ్డగించెను. అనగా అంత దట్టముగా అంత తీవ్రముగా నతడు బాణప్రయోగము గావించెను. అతని విలువిద్య నేర్పరితన మట్టిది. వీర రస భావము. మార్తాండుడు కిరణప్రసారముచే జగత్తునకు వెలుగు ప్రసాదించును. కిరణములు తీక్ష్ణములు, తేజోవంతములు. అర్జునుని బాణకిరణములు తీక్ష్ణములు. అత్యధికముగా సైన్యముపై ప్రయోగించుటచే సూర్యకిరణ ప్రసారము నరికట్టుచు అర్జునుడు భాస్కరుడుగను, అతని బాణములు కిరణములుగను భాసించినవి. విలువిద్య అర్జునునకు సహజవిద్య. ప్రయత్న సాధ్యము. మండలాకృతి సూచించు దశదిశల బాణప్రసారము. అర్జునుని వీరత్వమును భాసింప జేసిన యలంకారము రూపకము.

10. నలుదెసల నంతంతః గవియంజాగి ... సంగ్రామం బభిరామం
బయ్యును ఘోర ప్రకారం బయ్యె. (5-60)

చతుర హాలికుండు సల్లు పరువంపు మొలకల చెలువున - అర్జునునిచే చెదర గొట్టబడి శత్రురాజుల కిరీటము లందలి వజ్రములు క్రిందకు దుల్లపడి చతురహాలికుడు సల్లుపరువంపు మొలకల చెలువున నున్నవనుట యుద్ధభూమిని చూచుట వలన కలుగు జుగుప్సా భావమును పోద్రోచుటకే నని స్పష్టము. ఉపమానము వలన తిక్కనగారు యోధుడు, కవియే గాక వ్యవసాయపు తీరుతెన్నులను చక్కగ నెఱింగినవాడు.

11. ... ... వృషభంబున కాదికొను బెబ్బులియునుం బోలె రాధేయ
దెస నడచు కవ్వడి ... ... (5-73)

వృషభము గాంచి మీది కురుకు బెబ్బులివోలె అర్జునుడు రాధేయునిపై నడచెను. ఉచితోపమానము. వృషభము యాకృతి గొప్పది. కాని పరాక్రమమున బెబ్బులితో నీడగునది కాదు. అర్జునుని పెద్దపులి తోడను, కర్ణుని వృష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భము తోడను నుపమించు టౌచిత్యవంతము. అర్జునుని బెబ్బులి[1] గరుడులతో బోల్చి కర్ణుని వృషభ సర్పములతో పోల్చుటచే కర్ణుని మరణము అర్జునుని చేతనే నని భావిని నిర్ణయించు చున్నది. పుట్టినదాది వాటిమధ్య వైరము. బాల్యము నుండియు ప్రథమ వీక్షణ మాదిగా వీరిరువురి మధ్యవైరము. అర్జునుని ప్రత్యర్థి దుర్యోధనున కన్నను కర్ణుడే. పరస్పరము వీరమున కుద్దీపన మగుచున్నారు.

12. ప్రళయాంభోధర ముక్త సాంద్ర విసరత్పాషాణ వర్షంబు మి 5-84

ప్రళయాంభోధరము వర్షించిన పాషాణ వర్షము పర్వతమును గప్పునట్లు అర్జును నక్షీణాస్త్రజాలములు కర్ణుని గప్పగ ఝుంఝూమారుతము మేఘముల చెదర గొట్టునట్లు అర్జునుని బాణవర్షమును తొలగించెను. సహజ కవచధారి యైన కర్ణుడు పర్వతముతో బోల్చ బడుటెంతయు నౌచిత్యము. ప్రళయాంభోధరమునకు ప్రత్యర్థి ఝుంఝూమారుతము. అర్జునుని కాకే యొక ఉపమానము. కర్ణునకు రెండు-పర్వతము, ఝుంఝూమారుతము. అర్జునుడు బాణప్రయోగము చేసెను. కర్ణుడు వాటిచే నొప్పింపబడి మరల వాటిని వాయువేగము బోలిన తన బాణములచే వాటిని చెదర గొట్టును. కార్యానుగుణము. ఉపమానములు గైకొనుటలో తిక్కనగారు దిట్ట. వీరరసానుభావముల నీయలంకారము అభివ్యక్తము చేసినది.

13. చని ధర్మసుతుడు...పంచాగ్నులులును బోలెఁ గూర్చున్నంతన్. (5-316)

పాండురాజపుత్రులు విరాటరాజ కొలువు దీరియుండ వారు పంచాగ్నుల వలె గూర్చుండిరని కవియుక్తి. ఇట నుపమానము వెనుకటి సత్యమును చాటుచున్నది. [2]పూర్వజన్మమున వారి నిజాకృతుల వెల్లడించుచు భూతమును మన

1. "... ... కపి కేతను డత్తఱి ... వేసం బొదివె నర్కసుతుం
గరుడుండు పామును
... పొదువు భంగి..." (5-82)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నకు దెచ్చుచున్నది. అప్పటి వారి దివ్యాకృతి నిప్పటికిని వారియందు విరాట రాజు చూడగలుగు చున్నాడు.

14. వరుచూడ్కి ముద్దియ వదనంబుపై బాటి
తివుటమై నునుఁగాంతి తీపు గ్రోలు ... 5-395

ఉత్తరాభిమన్యుల వివాహ సందర్భమున నిరువురి మధ్యగల తెర తొలగింప బడిన సమయమున వధూవరుల యన్యోన్యావలోకనములు సహజముగను, సుందరముగను వర్ణింపబడినవి. వరుచూడ్కి ముగ్ధయగు ఉత్తర వదనముపై ప్రసరించి నునుగాంతి తీపును గ్రోలుచున్నదను కవి యుక్తిలో వరునిపై మధుపత్వము. వధువు వదనముపై పుష్పము. లావణ్యముపై మకరందత్వము ఆరోపింపబడినవి.

సుందరీ రత్నంబు చూపు మనోహరము. పాదముల యందముపై వ్రాలినదనుట-

---

2. హరుడుఁ గ్రన్ననయ్యింద్రుల నేవురను మహానుభావ మెసగ మనుజయోని పుట్టుడని పనిచె ... ... (7-276)

వారలు ధర్మానిల శక్రాశ్వినులు దమకు సాధారకర్తలుగా ధర్మజ భీమార్జున నకుల సహదేవులుగా బుట్టిరి. అయ్యింద్రుల కేవురకును నేకపత్నిగా దపంబునేసి శ్రీమూర్తి యయిన యాజ్ఞసేని యజ్ఞవేదిఁ బుట్టె. (7-277)

వేదవ్యాసులు ద్రుపదునితో- నమ్మ వేని వారిపూర్వదేహంబులు జూడుమని దివ్యదృష్టి యిచ్చి చూపిన-

చారుమణి ప్రభాపటల జాల విచిత్ర కిరీట మాలికా
భారములన్ సముద్యచిన పావక వర్ణములన్ సువర్ణకే
యూర విభూషణావళుల నొప్పుచునున్న తదీయ దేహముల్
ధీరుడు సూచెఁ దాళ సమదీర్ఘతఁ బొల్చిన వానినేనిటిన్. (7-278)

— చూడు : పంచేంద్రియోపాఖ్యానము- 7వ ఆశ్వాసము.
ఆదిపర్వము : ఆంధ్రమహాభారతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరుని పాదములపై పుష్పత్వము. వధువు చూపులపై మధుపత్వము ఆరోపింప బడినవి. అవలోకనములు శృంగారరస వ్యభిచారీభావములు. నూతన వధువు లజ్జచే శిరమువంచి పాదములనే చూచుచున్నది. పతి,విలోకనములు పడతి మైదీవ యంతయు పలుమాఱు గలయచూచు- ననుటచే ఉత్తర శరీర మునం దంతటియందును పుష్పత్వ మారోపింపబడుచున్నది. రూపకము నూతన వధూవరుల సున్నితమైన లలిత శృంగార భావనను సూచించుచున్నది. శృంగారరస వ్యభిచారీ భావముల వ్యక్తము చేయు నీయలంకారము రసోచితమైనది.

15. ఒండొరుల దోయిళుల నినుపొంద...నొండొంటిపైఁ గురియునట్లు.
(5-397)

మందార కల్పలతలు పుష్పముల నొకదానిపై నొకటి గురియునట్లు వధూవరులు దోసిళ్లతో అక్షతలను అన్యోన్య మస్తకములపై పోసికొనుటలో ఒకరియెడ నొకరికిగల యనురాగము తెల్లమగుచున్నది. శృంగార వ్యభిచారి. మందార కల్పలతలు అన్నివేళల పుష్పించునవి. పుష్పములు వాడనివి. వారి దాంపత్య జీవితము నిత్యసంతోషముగా నుండవలయు నున్నట్లు కవి మందార కల్పలతల ఉపమానమును గొన్నాడు.

16. ... ... ముక్తాఫల ప్రాలంబ మాలికలతోడి గొడుగు వట్టించి
యత్యాదరంబున ... ... (5-356)

తె. కొలువున నున్న కంకాదులను పాండవులని యెఱింగిన విరాటుడు తన తప్పిదముల మన్నింపుమని ధర్మరాజును కోరగా ఉత్తరుడు రాజ్యము వారు ప్రసాదించినదే గావున నూతన కానుక నీవలయు ననుచు ఉత్తరను పిలిపింపు మనెను. శృంగారింపబడి యమాత్యులచే తీసికొని రాబడుచున్న ఉత్తర వర్ణనమిది. ముత్యాల సరులు వ్రేలాడుచున్న గొడుగును బట్టించుకొని తేబడుచున్న ఉత్తర ధారాధర నికర మనోహరమైన పర్జన్య లక్ష్మివలె నున్నదని సాదృశ్యము చెప్పుట మనోహరము. శృంగార భావనోచిత రసాలంకారము. మెఱపులతో గూడిన మేఘమనెడి గొడుగును ధరించివచ్చిన పర్జన్య లక్ష్మివలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తర యొప్పుచున్నది. పర్జన్యలక్ష్మి పంట పండించునది. పాండవుల వంశము నిలచునదీయమ వలననే. ఇది భావముల నిరూపించు అలంకారము. గుణవర్ణన మొనర్చుచున్నది.

17. మానవకోటి నిట్టి విసుమానపుఁ బీనుగులైనవారి నెం ... (3-7)

కీచకుడు ద్రౌపదిని పరాభవించుట జేసి ప్రతీకారము తీర్చుకొనుటకై భీముడతని తుద ముట్టించ వలయునని నర్తనశాల చేరెను. ద్రౌపది యొడంబడికపై నామెను గలిసికొనుటకు కీచకుడు నర్తనశాల చేరెను. ఇరువురి ద్వంద యుద్ధమున కీచకుడు మడిసెను. భీము డంతట తృప్తి నొందక వికృతపు చావు జంప మది వేడుకపుట్టి మస్తక, కర, చరణాద్యంగములు ఉరము లోనికి జొనిపి, చక్కని ముద్దజేసి తనకార్యము నిర్వర్తించి, ద్రౌపదికి జూపి మహానస శాల చేరుకొనెను. అంతట ద్రౌపది కావలి వారికి తన గంధర్వపతులచే కీచకుడుచంపబడె చూడుడన వారు కోలదివియలతో ప్రవేశించిరి. ఆ తరువాత వచ్చిన బంధుజనులు అతని వికృతపు శవముగాంచి అనుకున్న జనవాక్యములను అర్థాంతరన్యాసమెంతో సహజముగ వెల్లడించుచున్నది.- అద్భుతమునకు విభావము.

"సామాన్యం వా విశేషోవా తదన్యేన సమర్థతే
యత్ర సోఽర్థాంతరన్యాసః సాధర్మ్యేణేతరేణచ" (మమ్మటుడు)

సాధర్మ్యముచే గాని వైధర్మ్యముచే గాని విశేషముచే సామాన్యమును గాని, సామాన్యముచే విశేషణమునుగాని సమర్థించుటయే అర్థాంతరన్యాసము.

మానవకోటి నిట్టి విసుమానపు బీనుగులైన వారినెందైనను గంటిమే- అనుట విశేషము. ఉక్కని మనంబు కీడు శంకించునే, క్రొవ్విన చేటు తప్పునే -అనుసామాన్యముచేత సమర్థింప బడుచున్నది. మానవకోటి సంఖ్యామాత్రము గాదు-లోకమని. దుర్జయంబైన బలంబు గానితెరువై తనకి త్తఱిఁ దోడుగాదు- అతడు బలవంతుడే. "ప్రబలుం డారయ సింహబలుండు"- అని ద్రౌపదియు నన్నది గదా! కాని యతడనుసరించిన మార్గ ముచితముగాదు. రాత్రివేళ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒంటరిగా ప్రేకొంటినై చనినందున- "కాని తెరువున బోయిన కలుగునయ్య బ్రతుకు-" సుధేష్ణ వాక్యములు సత్యములైనవి. అహంకారము ముంగలికాగ వెళ్లిన దుష్టుడు. "క్రొవ్విన చేటు దప్పునే-" ఎంతసహజమైన నిందా వాక్యము? ప్రజల కతని బలముపై విశ్వాస మున్నది. కనుకనే తనకి త్రతి దుర్జయంబైన బలము తోడుగాదనుట. అత డనుసరించిన మార్గము మంచిదికాదు. లేనియెడ గొప్పవాడే. ఎప్పటికిని కాల మొకేతీరున నుండదుగదా! అర్థాంతరన్యాసము లోకుల స్వభావమును చక్కగా వెల్లడించుచున్నది. ఆశ్చర్యము. సానుభూతి కొంత. ఈవధ యర్హమైనదే నను సమ్మతి- ఇందు వ్యంజితములు.

18. రవితనయు బాణములు ... విషాదంబు నొందుఁ గౌరవసేనల్. (5-86)

వీరరస విభావము. కౌరవసేన సంతోష విషాదములు-విరుద్ధ భావములు పర్యాయమును[1] ఆశ్రయించినవి. ఉత్తరగోగ్రహణమున కర్ణార్జునుల ద్వంద్వ యుద్ధము జరుగుచున్నది. వారిరువురి బాణప్రయోగ చాతుర్యము ప్రకటింప బడుచున్నది. కర్ణుని బాణములు అర్జునుని దాకినపుడు సంతోషము. ఆబాణ పరంపరల వలన నర్జునుడు నొచ్చుకొనుచున్నాడు. ఆ విధములైన యస్త్రములచే కర్ణుడు బాధనొందినపుడు- కర్ణుని పక్షపు వారు గనుక విషాదమును పొందు చున్నారు. వారి సంతోష దుఃఖములు క్షణక్షణము మారుచున్నవి. హృదయాను భూతులను పర్యాయమున వర్ణించుటలో తిక్కన సిద్ధహస్తుడు. పర్యాయాలం కారము సైనికుల హృదయానుభూతుల చక్కగ వెలార్చుచున్నది. యుద్ధరం గము లందైనను సరే, మానవ స్వభావముల వర్ణించుట మరువడు, సాత్త్వికాభి

1. "ఏక మనేక స్మిన్ననేక మేకస్మిన్ క్రమేణ పర్యాయః"- అలం కార సర్వస్వము : రుయ్యకుడు.

ఇందు రెండు భేదములు. ఒకే వస్తువున భిన్నరీతులుగాని, భిన్నవస్తు వుల యందొకే రీతిగాని క్రమముగా చెప్పబడిన పర్యాయము. కర్ణుడొక్కనిని గాంచి భిన్న అనుభూతులును సైనికులు పొందిరి. అతడు అర్జునుని నొప్పించి నపుడు సంతసము, అర్జునుడు కర్ణుని నొప్పించినపుడు దుఃఖము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నయనమున ప్రవీణత నొందిన నటుడే యుత్తమ నటుడు. ఉత్తమ నటులచే రసవత్తరమగు నాటకమును ప్రదర్శించు ఉత్తమ సూత్రధారుడు తిక్కన.

* * *

(ii) ఆకృతి వర్ణనా పరములు

1. కాళ్ల యొప్పిద మాడుకట్టు నుజ్జ్వలము చే
యంగ సంకుల బాహులందమెడల ... (1-228)

విరాటరాజు ఆస్థానమునకు పేడిరూపమున నేతెంచిన యర్జునుని యాకృతిని ప్రత్యక్షీకరింప జేయుటకు కవి మూడుపమానముల నుపయోగించెను. మేఘాచ్ఛాదితమైన మార్తాండునకు సహజ తీక్ష్ణత యుండదు. కాని సూర్యబింబము అస్పష్టముగా కన్పించుచునే యుండును. వేషమున పురుషాకృతి దప్పియున్నది. కాని మహాపురుషుని యందలి దీప్తి కాన్పించుచునే యున్నది. నీఱుగవిసిన నిప్పు– బూడిదచే కప్పబడిన నిప్పు బూడిదవలెనే ఉండును. తాకిచూచిన చుఱ్ఱుమనును. వేషధారియైన విష్ణుడు బోలె– సర్వలోక సంరక్షకుడగు విష్ణువు వినోదము కొఱకు వేషము ధరించి యున్నటుల అర్జునుడు కొలువు జేర వచ్చెను. ఉపమానములు అర్జునుని మహానుభావుకతను చాటుచున్నవి. ఉత్తరగోగ్రహణ నాయకుని గుణదీప్తిని ప్రకటించుచున్నవి.

ఆడు చందంబు పురుష సమాకృతి ... (4-75)

కౌరవసైన్యము గని భీతినొంది పరుగిడుచున్న ఉత్తరుని పట్టుకొనదలచి వెనుక పరుగిడుచున్న బృహన్నల గాంచి, "అతడర్జునుడేమో"– నని విజ్ఞులైన కౌరవులలో కొందరు సందేహపడు నవసరమున కవి వర్ణించిన యర్జునుని రూపమిది. ఊష్మలత సొంపు, వికృత వేషాకృతి– నివురు గవిసి మెఱయని నిప్పువోలె ననుటచే– ఉపమానముచే మారువేషము నందున్న పాత్రి గుర్తింప బడుచున్నది. పైపద్యపు టుపమానములలో నిదియు నొక్కటి. ఉపమానము పునరావృత్త మయినది. వికృతవేషము–నివుఱు(బూడిద) వలె నిప్పు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంటి అర్జునుని ప్రకాశింప చేయకపోయినను ఆ ఊష్మలత సొంపు ఆతడేమో నను సందిగ్ధమునకు కారణమైనది. సిద్ధహస్తుడైన కవిచేతిలో భావాభివ్యక్తిని వెలార్చగల ప్రసిద్ధ యుపమానము లెన్నిమారులు స్వీకరింప బడినను అవి భావమునకు చక్కని రూపు కట్టునేగాని వెలతెల బోవు.

2. పఱమొయిల్ గప్పినఁ బాదటి నునుఁగాంతి
గదలిన యమృతాంశు కలయు బోలె ... (1-294)

సైరంధ్రీ వేషమున విరాటనగరము ప్రవేశించిన ద్రౌపదిరూపవర్ణనము. మబ్బుచాటున చంద్రుడు కళలు గోల్పోయినట్లును, మంచుచే గప్పబడిన తామర అందవిహీన మగునట్లును, ధూమ పరివృతమగుటచే కాంతులనుచక్కగ వెదజల్లలేని దీపకళిక వలెను, ధూళి దూసరితమైన తీగ లావణ్యము బయల్పడ నట్లును, సైరంధ్రీ వేషము ధరించుటచే ఆమెయొక్క మూర్తి యుజ్జ్వలత్వము మఱుగు పడినది. అధి కోపమానములచే వస్తు సాక్షాత్కృతినే గాక చదువరి హృదయములో పాత్రపై అభిమానము, సానుభూతి చోటు చేసికొనుచున్నది. రాజవీధి యందు అంచితగతి వెళ్లుచున్న ఆమెనుగాంచి జనులు విభ్రమము చెందిరి.

సైరంధ్రీ వేషముచే మఱుగుపడిన మహారాజ్ఞిత్వము ఉపమానములచే సూచింపబడినది.

3. విహరింప మానవాకృతి ... ...గృహమేధియొ కాక యితడు
కేవలనరుడే ... (1-215)

నాల్గవజాతి వాడుగ వంటలవాని వేషమున వచ్చిన వలలునిగాంచి విరాటు డబ్బురపడెను. సామాన్య నరుడుగా నగుపించుట లేదు. మానవాకృతితో భూలోకమున విహరింప వచ్చిన సూర్యభగవానుడో, చంద్రుడో, దేవేంద్రుడో యని తలచెను. ఆశ్చర్యార్థముగా పలికిన ఉత్ప్రేక్షావాచకమిది. భీముడు సామాన్యనరుడు కాకపోయినను మర్త్యుడే. తీక్ష్ణతచే సూర్యుడు, వేషము వలని సౌమ్యతచే సౌమ్యత. ఆజానుబాహుడైన అతని దేహాకృతివలన కలిగిన అధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్యముచే-దేవేంద్రుని దలపింప జేయుచున్నాడనుటలో నతని రూపాతిశయము స్పష్టపడుచున్నది. అద్భుతమునకు విభావము.

4. భావన శాంతత్వము...శిఖి శరీరి యయ్యెనో యనగన్ (1-274)

గోపవేషమున మత్స్యరాజు కొలువు చేరవచ్చిన సహదేవుడు భావనకు శాంతత్వము.- బాహ్యాకృతి శాంతమునకు. నిజభావన యందు ఊష్మలతయు ప్రకటంబులుగాగ చంద్రుడు మనుజవేషమున వచ్చెనో లేక అగ్నిదేవుడు ఆకృతి ధరించెనో యనునట్లుండెనని యూహ చేయుటచే నుత్ప్రేక్ష. రంగము మీద సైతము ప్రేక్షకుడు బాహ్యాకృతిలోని శాంతభావమును చూడగలడేగాని, అంతర్యములోని ఊష్మలత నరయంజాలడు. శాంతత్వమునకు చంద్రుడు, ఊష్మలతకు అగ్ని-ఉపమానములు. ఈ యుపమానములు ఆయా భావముల నుద్దీపించుచున్నవి. ఈ ఘట్టమంతయు నద్భుతమునకు విభావమే.

5. ధీరయై యిట్లు సమ్మద ... నెప్పటి యటుల యరుగుటయును. 3-56

సహోదర మరణమున దుఃఖితయగు కైకేయి కడకుం జనునప్పుడు ద్రౌపదికి వారి మరణము వలన కలిగిన ఆనందమనెడి యుదకము పొంగి పొరలుటకు ప్రయత్నించు చుండగ దానిని పొరలనీయక, గాంభీర్యమనియెడి చెలియలికట్ట పెట్టిన ధీరత్వ మిందు నిరూపితము. సముద్రము లోతు తెలియరానట్లు గంభీరస్వభావములును ఎఱుకపడవు.

ఆనందాతిశయమున తలమున్కలగుచు దానిని బహిర్గతము చేయ వీలులేని తఱి వారి యవస్థలిందు చక్కగరూపింపబడినవి. ఆనందము ముఖమున వికాసరూపమున బహిర్గత మగును. కన్నులలో మెఱపు విరజిమ్మును(ఇవి రెండును సంతోష సాత్త్వికాభినయములు). సంతసమున తెలియరాని చేష్టలేవో చేయుదురు. (ఆంగికాభినయము). పట్టరాని సంతసమున నేమేమియో మాటాడుదురు. (వాచికాభినయము) కాని ద్రౌపదికాయవకాశము లేదు. కీచకాదుల మరణము ద్రౌపదికి సంతసము, సుధేష్ణకు దుఃఖము. తన కాశ్రయ మిచ్చిన తల్లి దుఃఖించుచుండగ తన సంతస ప్రకటన కవకాశమెక్కడిది ? అందువలన సంతోషపూరమును పొంగనీయక గఱువ తన మనుగట్టుపెట్టినది? ఆమె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణచుకుంటున్న యీ భావములు ప్రేక్షకుని (పాఠకుని) మదిలో భావింప బడవలె గదా ! అహో యనిపించు మూకాభినయము. ఆహార్యము దప్ప తక్కిన యభినయముల మూడింటిని అణచబడిన రీతి ఉపమానముచే చక్కగ చూపబడినవి. సముద్రమునందు కెరటములు పొంగివచ్చును. కాని చెలియలి కట్ట దాటవు. ద్రౌపదిచే ఉబికివచ్చు భావము, అణచబడిన రీతియు నభినయింప బడుచున్నవి. పాఠకుడు ఉపమానముచే దానిని భావించుకొనుచున్నాడు. ఇట్టి యద్భుత భావాభినయ ప్రకటనము పాత్రిచే చేయించగల సమర్థులు తెనుగున తిక్కనగారికి అనుపమానము.

6. అడుగుల నునుగాంతి నయ్యెడ పద్మరా
   గంబుల నెలకట్టు కరణి నొప్పు ... (4-26)

బృహన్నల సారథ్యము నెఱుంగునని ద్రౌపది దెల్పగా సోదరు ననుమతితో ఉత్తరునకు సారథ్యము నెఱపుమని ప్రార్థించుటకు ఉత్తర నర్తనశాల కరిగినది. కౌరవసేన వచ్చి గోవుల పట్టుకొని పోవుచున్న దనువార్త గవాధ్యక్షు డందించెను. ఉత్తరుడు తక్షణమే బయలు దేరవలెను. లేనియెడల గోవులు దక్కవు. నగరములో సారథి అలభ్యుడు. సైన్యమంతయు త్రిగర్తుల మీదకు వెళ్ళినది. తన గురువు నొడంబఱచి శీఘ్రముగ పంపవలెను. ఆమె మనసు తొందర పడుచున్నది. మనసుతోబాటు శరీరాంగములును తొందర పడుచున్నవని రయముగా నామె వెళ్లిన తీరుచే సూచింపబడుచున్నది. ఆ యాత్రతా భావము రాయంచ వేగముగ నడచు విధమును అభ్యసించుదాని వలె నున్నదను ఉపమానముచే కవి పాఠకుని యూహ కందజేయు చున్నాడు.

"మెఱుగు మొగిలు సొచ్చు తెఱగున నాట్యమందిరము సొచ్చి..."

మెఱపు ఒక క్షణము మెరసి ఆపై నెట్లదృశ్య మగునో అట్లు నర్తనశాలలోని కరిగినదని యుపమించుట మానవుల సందర్భానుకూలగతిని దెల్పుచున్నది. స్త్రీలు సహజముగ మందగమనలు కాని యవసరానుకూలముగ శీఘ్రగమనలును కాగలరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. సింగం బాకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి మా (4-95)

దుర్దశలో గుహాంతరము నం దుండి యాకలి గొన్న సింగము మాతంగ దర్శనముచే, ఆకలి మంటచే నధికమైన క్రోధముతో దానిపై లంఘించు విధమున వనవాస, అజ్ఞాతములకు లోనగుట వలన ఆయాసపడి, కౌరవసేన గాంచిన వెంటనే క్రోధోద్రిక్తుడై సేనపై లంఘింపబోవు అర్జునుని సమరోల్లాసము అతని నభిరామునిగా దీర్చినది. సింహోపమానము పాత్రకు ఉదాత్తత నాపాదించుచున్నది. కౌరవసేనను మాతంగ యూథముతో బోల్చుటచే అర్జునుని చేతిలో వారి యోటమి తథ్యమని సూచితమగుచున్నది. ఆకలి గొన్న సింహమునకు మదించిన యేనుగుల దర్శనముపండుగ గదా! పేడిగా శక్తిసామర్థ్యములన్నింటిని దాచుకొని అనువుగాని వృత్తిని కాలము గడుపుచున్న అర్జునునకు కౌరవసేనాదర్శనము పండుగసమమే. తామట్టి స్థితిలోనుండుటకు కారణభూతులు కౌరవులు. సమయపాలనము పాండవుల బంధించి గుహాంతరమున నుండునట్లు చేసినది. (వీరత్వ ప్రకటన కనువుగాని అజ్ఞాత ముపవాసమే) వికృతాకారుల జేసినది. సమయము తీరినది. కనుకనే సమరస్థేమాభిరామాకృతుడయ్యెను. అర్జుననకు కౌరవుల యెడ క్రోధము. గడచిన కాలము ఆటపాటలతో సున్నితముగాగడచినది. యుద్ధము వీరభోజ్యము. అట్టి యవకాశ మిప్పుడు లభ్యమయినది. కనుక ఉల్లాసము: ఉపమానము వీరరస స్థాయియైన ఉల్లాసమును చక్కగా అభివ్యక్తి మొనర్చినది.

8. అనుచు సంగీత నిలయంబు వెలువడి సలీలంబుగా మెత్తమెత్తన
నడతెంచు మత్త శుండాలంబునుం బోలె ... ... (4-32)

ఉత్తర కోరికను మన్నించి బృహన్నల "సంగీత నిలయంబు వెలువడి సలీలంబుగా మెత్తమెత్తన నడతెంచు మత్త శుండాలము" వోలె అరుగుదెంచెను. అర్జునుడు నడచుచున్న తీరు మదించిన ఏనుగు మెత్తమెత్తగా నడచుచున్నట్లున్నదని ఉపమించుటలో నడకలో గాంభీర్యము, ధీరత్వము, ప్రతిభ ద్యోతక మగుచున్నవి. సలీలంబుగా-లీలత్వము ప్రాణోచితము. ఇందు ఏనుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలె వచ్చినవాడు పైపద్యమున సింగముగా మారెను. కౌరవసేన మాతంగ యూధమైనది. కీచకవధ ఘట్టము నందును భీముడు నర్తనశాలలో ఇభరాజము వలె ప్రవేశించి కీచకు దెదురుపడు సమయమునకు పంచానన మయ్యెను. ఒక్కనిని వర్ణించు సమయమున పాత్ర విశిష్టతను వెలార్చుటకై మిత్రేభోప మానమును గైకొనెను.

9. ధార్తరాష్ట్రకులధూమకేతువగు కపికేతనుండు దోచె (4-195).

కపికేతనుడైన యర్జునుడు ధార్తరాష్ట్ర కులమునకు ధూమకేతువు-అని సామ్యము. అర్జునుని పరాక్రమము నమ్మియే ధర్మరాజు కురుక్షేత్ర యుద్ధమునకు సిద్ధపడినది. ధూమకేతు దర్శనము లోకమునందును అరిష్టదాయకము. కనుక కౌరవులకిది భావి పరాజయమును సూచించును. అర్జునుని దర్శనము కౌరవులకు అశుభమే.

10. విపిన వాసంబు నజ్ఞాత విధము వర్తనంబు గడిపి నవాభ్యుదయంబు నొంది రాత్రి బుచ్చి తోతెంచు మార్తాండు మాడ్కి జూడ నుజ్జ్వలుండగుచు నర్జునుడు పోలిచె ...

(4-254).

బృహన్నల వేషమున నున్నది యర్జును డని యెఱింగి ద్రోణాచార్యుడిట్లు ప్రశంసించెను. కష్ట సుఖములను చీకటి వెలుగు లనుట పరిపాటి. పాండవులకు వనవాసము, అజ్ఞాతము చీకటి రాత్రులు. ముఖ్యముగా నజ్ఞాతము. ఆ సమయమున తమ ప్రజ్ఞను ప్రకటించుకొనుట కవకాశము లేదు. అట్టి దశ నధిగమించి యుద్ధభూమిలో నధికోత్సాహముతో కౌరవసేన యెదుట నిలబడిన అతనిని రాత్రి గడచిన తదుపరి ఉదయించుచున్న సూర్యునితో పోల్చిచెప్పిన గురువర్యు పలుకు లుచితము.

చీకటి చీల్చుకొని క్షణక్షణ ప్రవర్ధమాను డగుచున్న బాలభానుడు రేకిరణ ప్రసారమున నెట్లు కన్నుల పండువుగా నాహ్లాదము గూర్చునో, అట్లు చీకటి రాత్రుల వంటి కష్టముల నధిగమించి సమధికోత్సాహముతో యుద్ధభూమిని ప్రవేశించుచున్న అర్జునుడు ద్రోణాచార్యుల కన్నులకు ఆనందము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిగించెను. బాలభాస్కరుని పసిడి కిరణములు క్రమక్రమమున తీక్ష్ణతను పుంజుకొను విధము ఉత్తరోత్తర కౌరవులపై అర్జునుని విజృంభణమును ధ్వనించుచున్నది. ద్రోణునకు అర్జునుని యెడలగల[1] పుత్రవాత్సల్య మభివ్యక్త మగుచున్నది.

* * *

(iii) చరాచర రూప వర్ణితములు

1. మహోరగంబులం బెట్టియలం బెట్టి కట్టు చందంబున బంధించి (1-173)

పాండవు లజ్ఞాతమును విరాటనగరమున గడుప నిశ్చయించుకొనిరి. ఆయుధములతో వెడలిన రహస్యము బయల్పడును గనుక వాటిని ఉత్తర దిక్కున పరేతభూ పరిసరము లందున్న శమీవృక్షమునందు నిక్షిప్తము చేయ దలంచి ఆయుధముల గొనయములు ధర్మజు నాజ్ఞచే విప్ప నతడు మహోరగంబులం బెట్టియలంబెట్టి బంధించు విధముగా నొక మోపుగా బంధించెను. సర్పములు పగగొన్నవారిని సంహరింపక మానవు. మహాయుధముల నుండి వదలబడిన బాణములు శత్రువును తుదముట్టింపక వదలవు. ఆకృతియందును రెంటికి పోలిక యున్నది. మహోరగములు దాచిన దాగవు. బంధించుట సులభ ముగాదు. పెట్టెలో బంధింపవచ్చును. దివ్యాయుధములు గావున దాచుటకు వీలు గానివి. తమతమ ప్రకాశములచే బయల్పడును. అయినను సర్పములను పెట్టెలో బంధించునటులే ఆయుధములు బంధింపబడినవి.

ఉరగములు కేవలము ఉపమాన పరముగా గాక కథావిషయముగను రూపొందుట పై చిత్రి. అప్రకృతమైన ఉపమానమే ప్రకృతముగా నుండవల యునని ధర్మరాజు ఆయుధముల వృక్షశాఖ యందు బంధించిన తదుపరి అర్జునునకును దనకును దప్ప నితరులకు "విషవిస్ఫురిత భుజగ భంగి" భయంకర మూర్తులు దాల్చియుండగా వలయునని(1-176)అధిదైవతంబుల ప్రార్థించెను.

---

1. "పుత్రనిర్విశేషుండగు నిజప్రియ శిష్యు నగ్గించుట గురునకు కొఱంతయే" —అని అశ్వత్థామ పలుకులు. (4-195)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తర గోగ్రహణమున ఆయుధములకై శమీవృక్షముపై కెక్కి ఆయుధ సంచయం బెడలించి "పెనుబాముల చందంబున నునికికి భయమంది"

ధర్మరాజు వాక్శుద్ధి యిట సిద్ధించినది. కనుక ధర్మజ్ఞునేతరుడైన ఉత్తరున కవి పెనుబాములుగా గోచరించి భయము గొల్పినవి. మొదట ఉపమాన మాత్ర గ్రహీతములైనవి. తదుపరి కావ్యవస్తువులుగా మారినవి.

2. భానుడు పశ్చిమాద్రిఁ గనుపట్టెఁ దలిర్చిన మావిమ్రోకనన్ (3-193)

ఇరుసైన్యములు పోరుచుండగా భానుడు పశ్చిమాద్రి చేరెను. పశ్చిమాద్రి జేరిన భానుడు అప్పుడు చిగిర్చిన మామిడి వృక్షమేమో యనునట్లున్నాడనుట శోభాయమానము. సంధ్యాసమయమున పశ్చిమదిశ నున్న సూర్యుడు అరుణ వర్ణమును దాల్చుట పరిచితము. అప్పుడే చిగిర్చిన మామిడి వృక్షము కూడ అరుణ రంజితము. కనుక సంధ్యాసమయ సూర్యుడు చిగిర్చిన మావిమ్రోకుగా నుత్ప్రేక్షింప బడెను.

భారతములో భానుడు కేవల మష్టాదశ వర్ణనలలోని వాడు కాడు. పాత్రధారియు. ద్రౌపది ప్రార్థింప ఆమె రక్షణార్థమై రాక్షసు నామె వెనుకగా అదృశ్యరూపమున బంపించెను. ఈ దక్షిణ గోగ్రహణమునందును హోరాహోరిగా పోరాడుచున్న సైన్యము తా నస్తమించిన విశ్రమించునని వారి విశ్రాంతి కొఱకే అస్తమించెనని చెప్పబడినది. కథ సంబంధమున్న వాడు గనుక పాత్రధారి. అందువలననే తిక్కనగారు సూర్యప్రసక్తి వచ్చిన ప్రతి చోటను ఎంతో ఉదాత్తముగా వర్ణించును. పశ్చిమదిశ జేరిన సూర్యవర్ణనము యుద్ధము నందలి బీభత్సము చూచి విసుగుజెందిన పాఠకులకు సౌందర్య దృశ్య వర్ణనచే వికాసము కలిగించుటకును సమయ సూచనకును నుపయుక్తమయినది.

3. అంతం గుంతీనందన ... ప్రభాత సమయం బయ్యెన్ (3-35)

కీచకవధ నిశాసమయమున జరిగినది. తెల్లవారక మున్నే ఉపకీచకులును మరణించిరి. తరువాత సూర్యోదయ మగుచున్నది. సమయ సూచన చేయుట కవి ముఖ్యోద్దేశము. మహావ్యసనమునకు కారకులైన కీచకోపకీచకుల మరణమున ద్రౌపది వ్యసనము బాసినది. రెండు విషయములును ప్రధానగతమైనవే. వాటిని ఉత్ప్రేక్షచే జెప్పుట శిల్పము. కీచకు డామెనుగాంచినది మొదలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చింత యను నంధకార మలముకొన్నది. వారి మరణముతో చింత తొలగినది. చింతయే తొలగినపుడు నేనెందుకు ప్రకృతి నావరించుకొని యుండవలయునని చీకటియు తొలగినది. తరవాతి స్థానము ప్రభాతమునకు. ప్రభాత సమయమైనది. చింతయను చీకటికి. ప్రకృతగతమైన చీకటికి మాత్సర్యము కల్పించి- ఇరువురు పోట్లాడగా మూడవ వాడు లాభము పొందునట్లు వెలుగు చోటుచేసి కొన్నదని కవి చమత్కరించెను. వక్రి మార్గములో ప్రభాతము చెప్పబడినది. అలంకారము బాగుగనే యున్నది గాని పద్య ద్వితీయార్థమున వాక్య సమన్వయము సమంజసముగాలేదు.

4. ఇది యొక చాపము ...... గుహానోజ్జ్వల మగుచున్ (4-118)

అర్జును నాజ్ఞచే ఉత్తరుడు శమీవృక్షము నందలి యాయుధముల బంధము సడలింపనవి పెనుబాములుగా దోప భయ మొందెను. ఉచితంపు బలుకుల అర్జును డతని భయము బాపగా నతడు ధీరుడై ఆ యాయుధ సమూహము నందొక దొడ్డ విల్లును గాంచి బృహన్నలను సారథీ! అని సంబోధించుచు నిట్లనియె. ఇదియొక చాపము. విభ్రమము కలిగించుచు కొండ చిలువ యేమో అనునట్లున్నదని- తన చూపున కానిన ధనస్సును ఉత్తరు డుత్ప్రేక్షించెను. అది గాండీవము. కొండ చిలువ నివాసము వృక్షము. ప్రస్తుతముగాండీవము వృక్షము నాశ్రయించినది. వృక్షము సార్థకమైనది. కనుక, ఖచిత, కమల - మూడుపదములు విడివిడిగా ఆ యాయుధమునందు అక్కడక్కడ పొదిగిన మణుల ప్రకాశమును ద్యోతకము చేయుచున్నవి. ఆయుధముల గూర్చిన ప్రసక్తి వచ్చినపుడెల్ల వాటిని ఉరగములుగానే ప్రస్తావించెను. ఆయుధములు పెనుబాములుగా, సుదృఢాయుధము గాండీవము కొండచిలువగా రూప సాదృశ్యమును, ఆశ్రియ సాదృశ్యమును చాటుచున్నవి.

(vi) వక్రౌచిత్యాలంకారములు

1. నీవల మూపు లావు మునునేల వహించిన నాగకూర్మ గో (ii)-193

పరిభవానల సంతప్తయైన పాంచాలి నిజశయన స్థానంబునకు జని, పరుండి ప్రతీకార విషయ మాలోచించుచు—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబలుం డారయ ... ...నాతనికి నవశ్యము గల్గున్ ... (2-164)

అని నిశ్చయించుకొని మహానసశాల నిద్రించుచున్న భీముని చెంత కరిగి తన యగచాటు జెప్పికొని. పాండవుల శౌర్యగుణముల నుగ్గడించుచు, భీముని కార్యోన్ముఖుని చేయుటకై అతని నిట్లు స్తుతించినది. భీమునకు ఆత్మ బల శౌర్యస్ఫూర్తి వీరోద్రేకముల కల్గించుటకే [1]తుల్యయోగిత చక్కగ నుప కరించు చున్నది.

---

1. "తుల్యధర్మేణ యోగరిజాతః అస్యామితి అన్వర్థనామా తుల్యయోగితా"

గుణక్రియల నాశ్రయించి సమానధర్మము గలవానిని జెప్పి తద్వారా ప్రధాన వస్తువును దీపింప జెప్పుట తుల్యయోగితము. ఈ రెండింటితో ప్రత్యే కముగా కేవల ప్రత్యయములకు అభిసంబంధ మున్నచో నిది నాలుగు విధము లగును.-(ఏకావలి - పుట 321).

న్యూనస్యాపి విశిష్టేన గుణసామ్య వివక్షయా
తుల్యకార్యక్రియా యోగాది త్యుక్తా తుల్య యోగితా ...3-28

న్యూనమైన ప్రస్తుతార్థమునకు విశిష్టములతో తుల్య యోగముచే గుణ సమానత్వము చెప్పిన తుల్య యోగిత. ... (భామహుడు).

వివక్షిత గుణోత్కృష్టైరత్ సమీకృత కస్యచిత్
కీర్త సంస్తుతి నిందార్థం సామంతా తుల్య యోగితా (2-330 దండి).

చెప్పదలచిన గొనమున గొప్పదనము
గలుగు వారితో బోల్చి యొక్క నుతించు
కొరకునైనను నిందించు కొరకునైన
నొగిన గీర్తించినం దుల్య యోగిత యగు ...

తుల్యయోగిత, దీపకము లం దుపమాలంకారము. గమ్య మగుటలో భేదము లేదు. కాని దీపకమున ప్రస్తుత ముపమేయము, అప్రస్తుత ముపమా నము. అది నియమము. తుల్యయోగితలో నేదేని యొకటి ఉపమేయము తక్కి నది ఉపమానము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పావనీ! సంబోధనము సార్థకమైనది. పవన నందనుడైన ఆంజనేయుడు, వానరులు తనబలాధిక్యతను స్తుతించగా నలివిగాని సముద్రమును లంఘించెను. పరసతీ వ్యామోహ పరుడైన సీత నపహరించిన రావణుని మరణమునకు కారణ భూతు డయ్యెను. పరపురుష బంధితయైన మానవతి విమోచనమునకై అసాధ్యము సాధ్యము గావించెను. సంబోధనముచే భీముడును అంతటివాడే యని నొక్కి చెప్పినది. రావణ వధ వలె కీచక వధయు నవశ్యము జరుగవలసినది. తత్కార్య సాధనకై భీముని సమర్థ గుణములు మూడు. (1) వలమూపులావు (దైహిక సంపద) (2) దుఃఖితుల యెడ నాదరము (కరుణ). (3) శత్రువుల యెడ మహోగ్ర కోపరేఖ (ప్రతాపము).

వలలుని కుడిభుజపు సామర్థ్యము ఆదిశేషునకు, ఆదికూర్మమునకు, కుల పర్వతములకు నూఱటపట్టు. భూరాజ్య రమణిని తన భుజస్కంధమున (కుడి భుజమున) భరించువాడు- భూమిపతి. కనుకనే వలమూపులావు- నొక్కి చెప్పుట. భూభార వహనమునకు తాము చాలనప్పుడు దానిని భరించుటకు భీముడు గలడని వాటి ధైర్యము. భీముడు రాక్షస సంహారకుడు. పాపాత్ములైన రాక్షసులు భూమికధిక భారము. ఆ భారము తగ్గిన, భూభారము భరించిన ఆదిశేషాదులకు బరువుతగ్గును. అట్లు భారము తగ్గించువాడు గనుక వారి కతడు ఊఱట పట్టు. ఊఱట పొందుట- అను సమాన ధర్మముపై నాగకూర్మాదుల కన్వయించుటచే నవి ధర్మైక్యము నందును. ఇది అప్రకృతములకు తుల్యయోగమును కూర్చుటచే తుల్యయోగిత. ఇట అప్రస్తుతము ఉపమేయము. ప్రస్తుతము భీముడు- ఉపమానము.

అలంకారము విషయాధిక్యమునకు గాక కథా విషయము నలంకరించునదియు, గమనమును కుంటువడకుండ చేయునదియునై ప్రకృతాధిక్యతను రూపింపవలయును. భీముని ఆత్మ విశ్వాసమును, కోపోద్రేకమును ఉద్దీపించుటయే ద్రౌపది ప్రశంస ఫలితము. సమర్థులే నీ యాధిక్యత గాంచి ధైర్యమవలంబించి యుండ అబలనైన నాకు నీ అవసరమెట్లు రాకుండునో యోచించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రొనుము. సంభావన భాజనంబులకు పండవు గాదె- తనపై నాదరము జూపుమని అభ్యర్థన. మహోగ్ర కోపరేఖా విభవంబు వైరులకు గాలము చేరువ గాదె- అని నుడువుటచే కీచకుని అన్యవిధముగా శిక్షించుటగాదు. వధించుటయే యని చేయదగుపనిని ధ్వనితముగా సూచించినది.

2. భవదాజ్ఞా దృఢబంధ సంయమిత శుంభద్వేగమై కాక నా (1-56)

ఏ యొక నాటికైనను మేమీ యాపదల గడచి విప్రులు, బంధువుల తోడ సుఖించగలమా- అని ధర్మరాజు దుఃఖితు డయ్యెను. ఈ యజ్ఞాత మభంగముగా జరుగునాయనియు, తదుపరియైన రాజ్యప్రాప్తి సంభవమగునా యనియు ధర్మరాజు సంశయము. అతని నాశ్వాసించుచు దుఃఖ నివృత్తికై భీముడిట్లని యెను. నీయానతి నతిక్రమింపకుండుటకై అర్జున మత్త శుండాలము కౌరవ వంశ తామర తంపరను చిక్కువడకుండ నేసెను. సమయపాలనము గడిచిన పిదప అర్జున ద్విపము కౌరవ సరోజ సమూహముల చిందరవందర చేసి వినాశము జేయునని ఉత్తర గోగ్రహణమున కౌరవసేనపై అర్జునుని విజయము సూచితమైనది. కౌరవులను అంబుజశ్రేణితో పోల్చడమైనది. తామరతంపరల వలె నధికముగా వృద్ధిగాంచిన వంశమది యని- ఉపమానము సార్థకమై కురుక్షేత్రఫలము సూచించుచున్నది. కురుక్షేత్రమున ధార్తరాష్ట్రులందరును మడియుదురు గదా!

ధర్మజునాజ్ఞ మదేభములవంటి సోదరులకు బంధము. "అను పలు కంకుశంబున క్రియం గుదియించిన నిల్చి"- అని దక్షిణ గోగ్రహణమున భీముని విషయమున అన్వయించినది. ఆజ్ఞాదృఢబంధము- రూపకము ధర్మజునకు సోదరుల యెడనున్న ఆధిపత్యమును. సోదరుల కతడనిన గల గురుభావమును రూపించుచున్నది. అర్జునుడు ద్విపముగ, కౌరవశ్రేణి అంబుజశ్రేణిగా రూపితములైనవి. ద్విపమునకు అంబుజముల పాడుచేయుటనిన మహానందము. దానికది క్రీడ. కౌరవుల రూపుమాపుట అర్జుననకు క్రీడా సదృశమనియు. అతనివలన నీ యభిమత మీడేర గలదని భీముని యభిప్రాయము. భీముడందు పల్గొనడా యన, తన గురించి చెప్పికొనిన స్వోత్కర్ష యగును గదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. వెరువరిగాక వీడు కురువీరులకుం బొడసూపువాడె. య (4-91)

బృహన్నల వేషమున నుత్తరునకు సారథిగా వచ్చిన దర్జునుడని యెఱింగిన ద్రోణుడు సమయభంగ మగునను భయమున భీష్మాచార్యులతో నా భావము సూచించునటుల ధ్వనితముగా పలికిన పలుకులు.

ఒకానొక యుద్దేశముతో ప్రయోగించిన వాక్యమును కాకువుతో గాని, శ్లేషమహిమ వలనగాని మరియొక తీరున నన్వయింపజేసిన వక్రోక్తి.[1] పైబడి వచ్చుచున్న శత్రువు అహంకారమును నిందించినట్లు దుర్యోధనాదులకును, సమయ భంగము లేక మీ దెరుగక వచ్చుచున్నవాడను భావము భీష్మునకును ధ్వనిత మగునట్లుగ ఆందోళితమానసుడై పలికెను.

గాండీవి శమీవృక్షమునం దాయుధములు గ్రహించి కురుసైన్యమును సమీపించుచున్నాడు. అహంకారమున నెదుటి బలమును గుర్తించక వచ్చుచున్న నితని యాకృతి దేవేంద్రుని తలపించుచుం. వీని మనసులోని భావమేదియో, వీనిధైర్య మెంతటిదియో నని ధార్తరాష్ట్రులకు స్ఫురించునటుల, బొరవీడు సమయపాలన భంగమని భీతిల్లక కురువీరులకు కనుపించుచున్నాడే. అజ్ఞాతమునకు విఘ్నమయిన మరల వనవాసాజ్ఞాతవాస నియమము పాటింపవలయును. సురపతి యన అర్జునుడని గ్రహింపవలసినదే. సురపతి వారి నెదుర్కొన నవసరము లేదు గదా! కనుక పార్థుడే. ఏమి కానున్నదో నని యాందోళనము.

4. తలపగ రిపులకు నిమ్మగు కాలది గనచి వచ్చితిమి యకుంఠిత బాహా 4-93

భీష్ముడు చెప్పిన సమాధానమును వ్యంగ్యమే. వక్రిమార్గముననే. రిపుల నెదుర్కొను సమయము వచ్చినది. సాటిలేని మనశక్తిసామర్థ్యముల జూపవలసిన యవసర మేర్పడినది. కనుక చలింపక శత్రువుతో తలపడుటకు సంసిద్ధులగుదని నేనను యుద్ధమునకు పురిగొల్పునట్లు ఒక యర్థము. వైరులు నిబం

1. "Abhinava Guptha attempts to make set that Rasa as well as Alankara originates in Vakrokti"
– Sri S. K. Dey.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధించిన సమయము గడచినది. సమయభంగ భయములేదు. కనుక అనుపమాన మైన బాహుబలము చూపుటకు చక్కని యవకాశ మేర్పడినది. భయము వలదు. చలింపకుమని ద్రోణునకు ధైర్యము గూఢోక్తి యందు చెప్పబడినది.

* * *

(vi) కథనాత్మకాలంకారములు (భావౌచిత్యములు)

1. దుర్భరయగు నినుఁ గర్కటి ... దెచ్చుకొనుట వెరవై యున్నె 1-312

"నీరూపము జూచి మానృపతి యువ్విళ్లూరు"— అని సుధేష్ణాదేవి మొదటనే పలికినది. ఆదృష్టితోనే ఈ మాటలు వెడలినవి. మగువలే చూపు మరల్చుకోలేని అతిలోక సౌందర్యవతి ద్రౌపది. ఇక పురుషుల సంగతి వేఱుగ చెప్పవలయునా ? అందరి పురుషుల సంగతి తనకక్కరలేదు. విరాటుని విషయమే. అతడామెఁ గాంచిన మరులు గొనునని సుధేష్ణ యభిప్రాయము. అట్లు జరిగిన తన కపాయము గదా ! గర్భవిచ్ఛేదమున ఎండ్రిసంతానము బయల్పడుటచే తల్లి మరణించును. వంశాభివృద్ధికగు సంతానమే తల్లి మరణమునకు కారణమగు చున్నది అట్లునిన్ను గుప్తముగ నాయంతఃపురమున నుంచుకొనిన నాకై నేను వినాశమును కోరితెచ్చుకున్నట్లేయగును— అని యామె అభిప్రాయము. సుధేష్ణ సామాన్యస్త్రీ. అందువలననే అంత మోమోటము లేక మాటాడినది.

గర్భము ధరించుట— పంచమాశ్వాసమున కంకాదులు పాండవులుగా నెఱుకబడిన పిమ్మట అర్జునుడు విరాటరాజుతో "భవద్గర్భవాస గుప్తివలన గడిపితిమి"(344)- అనిన మాటవలన కొలువుకూటము గర్భముగా నుపమింపబడినది. ఇందు అంతఃపురము గర్భము. అలంకారము అభిప్రాయ స్పష్టతకై చక్కగ నుపయుక్తమయినది.

2. అనిన రౌద్రి రసము...యుడుగుమన్న నుడుగ వనుచు (5-259)

ఉత్తరుడు కౌరవసేనపై విజయమందె నన్న విరాటు డతని పొగడుచుండగ బృహన్నల సారథ్యముననే విజయము లభించినదని ధర్మరాజు బృహన్నలను ప్రశంసించగా తన కుమారుని కించ పఱచుచున్నాడని భావించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రోషమున పాముపడగను పోలిన చేతి సారెతో కంకుని గొట్టెను. ఉరగము కోపాధిక్యముచే పడగెత్తి బుసలు కొట్టుచు కాటువేయ నుంకించును. సారెను పాముపడగతో పోల్చుటలో ఔచిత్యమున్నది. పామునకు పాలుబోసినను విషము గ్రక్కునట్లు ఉపకార మొనర్చిన వారినిదండింప బూనుట విషబుద్ధి. ధర్మరాజు సహాయమున త్రిగర్త నుండి రక్షింపబడిన విషయ మప్పుడే మఱచి– ప్రాణ దానకర్తను గొట్టుట యను విషబుద్ధి నీ యుపమానము నిరూపించినది. అతనికి తెలియకపోయినను–ఉత్తరుడు విజేతయైన్నది బృహన్నలవలననే. అలవోకగా నుపయోగించిన ఉపమానమైనను అప్పటి విరాటుని కృతఘ్నతా భావమునకు చక్కని సాదృశ్యము.

3. అంతరంగంబు నిండి ... పులకాంకురములతో గ్రిమ్మదేర. (5-240)

మానసనది నిండి యానందోదకము కన్నుల కవాటముల నుండి బయల్పడినది. సంతోషాధిక్యతచే ఆనంద బాష్పములు గ్రమ్ముట సహజము. ఉత్తరుడు కౌరవసేన నెదిరింప బోయెనను సుద్ది విన్న విరాటుడు మిగుల చింతించి కొడుకున కేమాయెనో శీఘ్రముగా నేగి యరసి రమ్మని విలపించెను. ఉత్తరుడు విజయోత్సాహియై చనుదెంచుచున్నాడను వార్త ఆనందాశ్రువుల కన్నుల నింపినది. రూపకముచే విరాటరాజు సంతోషానుభూతి పాఠకునిచే భావితమైనది.

4. కాని తెరువున బోయిన ... విసవయ్య తమక ముడిగి (2-73)

ద్రౌపదియందు మనసు దగిలిన కీచకుడు తనయప్పయగు సుదేష్ణ కడ కంజని– "ఆయెలనాగనేమి యుపాయముననైన నన్నుం జేర్పవై తేని కందర్ప దర్పమున నలందు. వందుదు"– నని పలుక పరసతీ సంగమ మనుచితమని అతని నావిషయమునుండి మరల్పదలచి యిట్లు పలికెను. "రుచిగలదని నిషిద్ధాహారము గైకొన బుద్ధిమంతు లిచ్చగింతురా"యని[1] దృష్టాంతము ఆధారముగా నామెను వాంఛించిన మరణము దప్పదన్నట్లు పలికినది.

---

1. ఇష్ట స్యార్థస్య విస్పష్ట ప్రతిబింబ దర్శనం
యథేవాది పదైః శూన్యం బుధై దృష్టాంత ఉచ్యతే ఉద్భటుడు

ఇష్టార్థమనగా చెప్పవలసిన యంశము. విషయి విషయములకు సంబంధము కూర్చు "అట్లు, విధము, వోలె"– వంటి ఉపమావాచకములు లేక ప్రధానార్థముల స్పష్టము చేయగల కేవల సాదృశ్యమున చెప్పిన దృష్టాంత మగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైద్యుడు చెప్పిన పథ్య నియమము పాంటిపక రుచ్యములని యితర ముల నారగించిన రోగి మరణించును. అటులే హితుల వాక్యముల పెడచెవిని బెట్టి అపమార్గమున కులస్త్రీల గోరువాడును దుస్థితికి గురియగునని దృష్టాంతీ కరించి చెప్పినది. అలంకారము భావికథా సూచకమగుచు కథను నడపించు చున్నది. ఈ వాగ్విన్యాసమున సుధేష్ణ స్త్రీత్వము, లోకజ్ఞత వెల్లడియగుచున్నవి.

5. కూర్చుట నూత్న రత్నమునకుం గనకంబునకుం దగున్. జనా (I_28)

నూత్న రత్నమును కనకముతో గూర్చుట యొప్పిదము. ఇది యొక వస్తువు. జనాభ్యర్చితమైన భారతమును కృపాపరతంత్రమై పేర్చిన దేవదేవు నకు ప్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి. కథావస్తువు మొదటిది. లోకములోని వస్తువు. నూత్న రత్నము బంగారమున బొదిగినపుడే చక్కగా ప్రకాశించును. రత్న కాంతుల చేత కాంతులనీను బంగారము శోభాయమాన మగును. అట్టి యాభ రణము ధరించిన వ్యక్తికి కేవల మలంకారప్రాయ మగుటయే గాక విభవ మును చేకూర్చును. భారతము జనాభ్యర్చితమైనది. జనులచే నర్చింప బడునది. పదార్థ ముదాత్తమైనది. కనుకనే అపారకృపా పరతంత్రమై బేర్చిన దేవదేవు నకు ప్రీతిగా నివ్వబడినది. అర్చించువారి కోరికలీడేర్పగల కరుణాకృతియైన స్వామికి అంకిత మివ్వబడినది. అదియు ప్రీతితోడ. ప్రీతితో నిచ్చుట గనుక సర్వసుకృతముగా నుండవలయు. ఇచ్చిన సర్వార్థసిద్ధి.

"జనన మరణాదులైన సంసార దురిత
ములకు నగపడ కుండంగ దొలగు తెరవు
కను వెలుంగు నీకిచ్చితి..." —ఇదియే సర్వార్థసిద్ధి. అర్థించిన

వాడు తిక్కన. తిక్కన భారతమును హరిహర నాథున కంకితమిచ్చుటలోని ఉదాత్తతను ప్రతివస్తూపమ[1] స్పష్టము చేసినది.

---

1. ప్రతివస్తూపమ : "వస్తు కించి దుపన్యస్య వ్యసనాత్తత్స ధర్మణః
సామ్య ప్రతీతి రస్తీతి ప్రతి వస్తూపమా యథా" ii-46
(దండి కావ్యాదర్శము).

మొదట ఒక వస్తువును జెప్పి పిమ్మట దానితో సాదృశ్యముగల మరి యొక వస్తువును జెప్పి వాక్య ఘటనము వలననే సాదృశ్య బోధ కూర్చినచో నది ప్రతివస్తూపము యగునని భావము.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(v) ప్రబంధౌచిత్యాలంకారములు

1. అభినవ జలధర శ్యామంబు లగునెడ
లాకు జొంపంబుల ననుకరింప ... (4-50)

ఉత్తరుడు బృహన్నల సారథిగా "ఆఫల్గును నైపుణంబున వల్గదశ్వం బగు రథంబు రయంబునకు మెచ్చుచుం బరేతనిలయ ప్రాంత ప్రదేశంబు సేరంజని"— వివిధ వర్ణములు గల గోవులు నడచుట వలన రేగిన ధరాధూళి నానావర్ణ సమ్మిశ్రితములైన లలిత వనము దివికి నరిగాపు వోయెడు నట్లుగ తోచినది. రథము నధిరోహించి యుద్ధమునకు వెళ్ళుచున్నానను ధ్యాస ఉత్తరునకు లేదు. వినోదముగా విహారమునకు వెళ్ళినటు లున్నది. అతని మనమున గోవులులేవు. కౌరవసేనలేదు. బహువర్ణ సమ్మిశ్రితమైన ధూళి భూమినుండి ఆకాశమున కెగయు చున్నది. అది దివినుండి భూమికి వ్రేలాడదీయబడిన పటలమును బోలినది. అది లలితవనముగ భావింప బడుచున్నది. భువినుండి దివికి గాపువోవుట. అని ఉత్ప్రేక్ష. ధూళి తొలగగనే భయంకరమైన కౌరవసేన గాంచి భీతినొందెను. తదనుగుణ సాత్త్వికాభినయము కావ్యమునకు చక్కని[1] నాటకీయత నాపాదించు చున్నది.

ధరాధూళి నాటకరంగమునకు సుందరమైన యవనికగా- ఆ యవనిక యందలి సుందర దృశ్యముల గాంచుచు వినోదించుచున్న పసిబాలుడు. తెర తొలిగిన వెంటనే కన్పట్టిన భయంకర దృశ్యములగాంచి బొందుమానసిక, శారీరిక పరివర్తన మిందు చక్కగ రూపింపబడినది. చక్కని సన్నివేశ దృశ్యము.

2. విలసద్గాండివ చాలనోద్ధతికన ద్విద్యుల్లతా లీలగా ... (4-251)

గాండీవము యొక్క ప్రకాశము మెఱపులుగా, రెపరెప లాడుచున్న కపిధ్వజ ధ్వని మేఘ గర్జనములుగ, తేరు మేఘముగా, అర్జును డింద్రుడుగా రూపింపబడెను. వర్షించు సమయమున నురుములు, మెఱపులు— ఉండుట సహజము. వర్షాకాలము గాక పోయినను వర్షమును తలపింప జేయునటుల సవ్యసాచి

---

1. తిక్కనగారి కవితావైభవము : డా. వాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాణముల ప్రయోగించెను. అద్భుతమైన వీరరస విభావ వర్ణన మగుచున్నది. భయంకర యుద్ధము రూపకముచే సుందరక్రీడయై చదువరి హృదయమున కాహ్లాదమును గూర్చినది. అర్జునుడు ఇంద్రుని కుమారుడు గనుక ఇంద్రునిగా రూపించుట ఉచితాలంకారము.

* * *

(vi) ఉపమా విన్యాసము

అలంకారములలో ఉపమ రాజము. సర్వాలంకారములు దానినుండి పరిణతి నొందినవే. నిపుణవతి యైన నట్టువకత్తె యభినయించలేని భావము లేనట్లు ఉపమ ఉద్దీపింపని భావములేదు. తిక్కనగారి కావ్యకన్యక నలంకరించిన చిన్న ఆభరణము నదియే. వైభవోపేతమై, దీదీప్యమానమై ప్రజ్వలించు నాభరణము నదియే. "ఉపమా కాళిదాసస్య"- యని సంస్కృతములో నానుడి యున్నట్లు తిక్కనగారి యుపమ యని తెలుగున ప్రసిద్ధి వహించిన దిందులకే. ఉపమ తిక్కనగారికి తోడ్పడని విధములేదు. మహాశిల్పి యైన అతని కరమున నది మైనపు ముద్ద. రసస్ఫోరకములు, పాత్రౌచిత్యమును పోషించుననియు, వర్ణన నుద్దీపించుననియు, అచరములకు గతిని కల్పించునవియు-ఉపమ పోని పోకడలు లేవు. తిక్కనగారి ఉపమల వినియోగము పరిశీలింప దగినది.

1. వర్ణిత వస్తువు నుద్దీపించుటకు భావస్ఫోరకములుగా నుండునట్లు ఉపమేయ మొకటియైనను బహూపమానముల నుపయోగించి ఉత్కర్షశోభ గూర్చుట యన తిక్కనగారికి మహానందము. బృహన్నలవేషమున విరాటరాజు కొలువున కేతెంచుచున్న నరుని యాకృతి రూపించుటకై యుపయోగించిన ఉపమానములు మూడు.

"మంచు మఱుగున పడిన మార్తాండుడును బోలె
నీఱు గవిసియున్న నిప్పుఁ బోలె
వేషధారియైన విష్ణుండుఁ బోలె ..." (1-228)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నరుడు ఉపమేయము. పై వన్నియు నుపమానములు. అధికోపమానముల నుపయోగించుట విషయాధిక్యత కొఱకుగాక అపాత్ర యెడ పాఠకుని మదిలో అభిమానము. సానుభూతి గలిగించి పాఠకుని కథాపాత్రిలలో నొకనిగా మార్చుటయే. ఇట్టివి కోకొల్లలు.

"పఱమొయిల్ గప్పినఁ బాడఱి నునుగాంతి
గదలిన యమృతాంశు కళయుఁ బోలె (1-24)

"నీరజాకరములు నిష్ఠమైఁ జేసి
భవ్యతపముల ఫలమనంగ (2-241)

2. అలంకారముచే సన్నివేశమును సృష్టించుట.

"... ... బెబ్బులి యున్న పొదరు
సొచ్చు లేడి చందంబునఁ జొచ్చుటయును"- ద్రౌపది సింహబలు మందిరమున సొచ్చినదని. ఉపమానము పాత్రల స్వాభావిక గుణములు చెప్పుటయే గాక భవిష్యత్కథ నూహింప నాధారమిచ్చుచున్నది.

3. అంగాంగ వర్ణనాదులలో నుపమానము జెప్పి యదేక్రమమున నెత్తుగీతి యందు ఉపమేయముల జెప్పుటలో నొకవైచిత్రి. ఇట్టి యుపమానములు కాలంబమైన ఉపమ ఏదియో నను నుత్సుకత.

"నెత్తమ్మి రేకుల మెత్తదనము దెచ్చి
యచ్చున బెట్టినట్లంద మొంది..."

నాలుగు పాదము లందుపమానములు. చివర నదేక్రమమున నుపమేయములు.

4. కొన్నియెడల ప్రస్తుతోపమానము భావికథా వస్తువుగ మారుటయు సంభవించు చున్నది.

"మహోరగంబులం బెట్టియలం బెట్టి కట్టుచందంబున"- ధర్మరాజు ఆయుధముల బంధించెను.- ఇట ఉపమానములుగా నున్న యురగములే చతుర్థాశ్వాసమున "పెనుబాముల చందమున" నుత్తరునకు కనుపించి కథా వస్తువులైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. మరికొన్ని యెడల భూతకాల విషయము స్మరింపబడును.

విరాటుని కొలువున నాసీనులై యున్న పాండవులకు "పంచాగ్నులు బోలె"- అని యుపమానము.

"ఆ వైవస్వతు వీర్యము, మీ వీర్యముఁ దాల్చి...విధానమునకు గారణ మగుచున్." (ఆ. 7-267)

పంచేంద్రియోప భావమున పాండవుల జన్మమునకు కారణమును. వారి పూర్వస్వరూపములు తెలియబడుచున్నవి. సూర్యమితతేజులే-పంచాగ్నులు కథావస్తువులనే యుపమానములుగ గైకొనుట మరియొక వైచిత్రి.

6. కొన్నిపట్టుల అలంకారము ఆభరణయోగ్యమైన పోలికతోనాగదు. ఉపమానమునకు మరికొన్ని వివరణలు జతపఱచుట సంభవించును. పాఠకుని మదిలో ఆహ్లాదకరమగు చిత్రము నావిష్కరించుటయే ఇందలి లక్ష్యము. ఇట్టి యుపమ కథా నివేదనకు విరామము కల్గించి, పాఠకుని కొంత విశ్రమింప జేసి, తదాగతమైన మధురస్వప్నమున విహరింప జేయును. ఇట్టి దీర్ఘోపమలకు మూలపురుషుడు హోమర్ మహాశయుడని పాశ్చాత్యులు భావింతురు. వాటిని Homeric Simile [1] అందురు. మహాకవి మిల్టన్ ఇట్టి యుపమలను నిర్వహించుటలో సిద్ధహస్తు డంచురు. తిక్కనగారు ఇట్టి ఉపమా ప్రయోగములో నొక సుందరమైన పనితనము జూపించిరి.

---

1. The Homeric Simile differs from the ordinary kind of similies in that it does not stop with the ordinary ornamental comparison. To the object brought in for purposes of comparison, it takes on some extra details whose only purpose is to present a pleasing picture to the mind. Thus it provides a pause in the narrative, a place wherein to take rest and enjoy an incidental dream.

Ex. "Much he the place admired, the person more As one, who, long in populous city pent, where houses thick and sewer annoy the air, Forth issuing on a summer's morn to breath Among the pleasant villages and farms Adjoined from each thing met conceives delight"
–John milton (Paradise Lost-Book IX. lines 444-449)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రళయాంభోధర ము_క్త సాంద్రి ... సంతాన మిట్టలమైకప్పి 5-84

యుగాంత సమయమున విజృంభించిన మేఘమునుండి కురియుచున్న రాళ్ళవర్షము పర్వతముల గప్పునట్లు-ఉపమానము నూహించి. నరునక్షీణాస్త్ర సంతాన మిట్టలమై కప్పిన-ఉపమేయము సామ్యము చెప్పబడినది.

7. ఉపమేయము నధికముగా వర్ణించి, యుపమానము నొక్కమాటలో చెప్పుటయు కలదు.

"భీకర బాణవర్షముల పెల్లున వైరులు పెల్లగిల్ల మౌ
ర్వీకృత గర్జితంబు పృథివీ వియదంతర మెల్ల నిండ ను
గ్రాకృతిఁ గల్ప సంక్షయ మహాభ్రము చందము నొందుచున్ శతా
నీకుడుఁ దాకె ... ... (3-171)

ఉపమేయమైన శతానీకు డధికముగా వర్ణింపబడి పోలికయైన యుపమానము "కల్పసంక్షయ మహాభ్రము చందము"-అని యొక్కమాటలో చెప్పబడుట గమనింప దగినది.

8. అంగాంగ వర్ణనలకు తిక్కనగా రధికముగా సీసములనే గ్రహించిరి. పై నాలుగు పాదములందు ఉపమానములు జెప్పి తదనుబంధియైన ఉపమేయములను ఎత్తుగీతి యందు చెప్పుట పరిపాటి. కొన్నియెడల సీసపాదములందే యొక్కొక్క పాదమునందు అంగాంగ వర్ణనకు ఉపమానోపమేయములు జెప్పుట కద్దు.

కీచకునిచే కూలదాచబడిన ద్రౌపది విరాటుని కొలువున నల్లనలేచిన యామె యాకృతి వర్ణనము-

"ఎలదీగఁ గప్పిన లలిత పరాగంబు
క్రియ మేన మేదినీ రేణువొప్పఁ
జంపకంబున నవసౌరభం బెసగెడు
కరణి నాసిక వేడిగాడ్పు నిగుడ ... (2-138)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. ఒకే పాదమునందు ఒక యుపమేయమునకు రెండుపమానముల్ వాడిన తీరును గలదు.

"నీరసాకార సైరంధ్రి గోర దగునే"— యని సుధేష్ణ కీచకుని యభిమతమును వారింపదలచుచుండ, నతడు నాకేశుని కొలువునందును నట్టివారు లేరనుచు వర్ణించిన అంగాంగ సౌందర్యము-

"గండు మీలకుఁ బుట్టి కాము బాణములతో
గలసి యాడెడు కన్నుగవయు ... 2_67

కన్నుగవకు చపలత్వము, తీక్ష్ణత్వము రెండు ధర్మములు. ఉపమేయమైన కన్నుగవ మెఱుపుతో గూడి చపలత్వము, బాణములలోని తీక్ష్ణత్వమును కలిగియున్నది. అచిపాఠకుని యూహకు వదలివేయబడినది.

తిక్కనగారి యుపమానములు పాఠకుని యూహ కందుబాటులోనివే గాని లోకాతిశయ మైనవిగావు. కనుక వారి రచనలో విషయ స్పష్టత యుండును. బ్రహ్మానందము బోలు రసానందమున పాఠకుని తలమున్కలగునటు లొనరించు. వినయవతియై ఉచిత భూషణాదులచే నొప్పియున్న మానవకన్య వోలె కావ్యకన్నికయు పాఠకుల యభిమానము జూరగొనును.

* * *

అనుబంధము

అలంకారములు

1. భావములు తీవ్రముగ జెలరేగునపుడువాని యుద్భవోద్రేకములకు హేతువులగు వస్తువులందప్ప నిరంతరముల యెడ దృష్టిపారుట యసంభవము. మనసు చెలరేగినపుడు ఆలోచనలకు టానుట యౌచిత్యభంగమునకు ముఖ్య కారణము. భీమసేనుడు దుర్యోధనుని జూచినాడుపో! అపుడు సింహము మదేభముపై జెలగినట్లు, డేగ పావురము మీద వ్రాలినమాడ్కి. ఇంద్రుడు వృత్రా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సురుని మార్కొను విధమున, బల్లి చీకటిగప్పై గవిసిన కరణిని- ఇత్యాద్యుప మలు భీమసేనునికి దట్టునా ?"క్రోధం బప్రతికారమై హృదయముం గుందించు" నవరసమున నిట్టి దూరపు టాలోచనలకుఁ దావెక్కడిది ? ఒకవేళ అరమైలు దూరమున జెట్టుచాటున బొంచి చూచెడు కవులకైనఁ దోచునా ? తోపదని నా నమ్మిక. ఏలన భీమసేనుని జూచి వణకు చుందురుగాన. కావున కథాంశము సాక్షాత్తుగ సమీపమున నడచినట్లు భావనాశక్తి బలంబుచే స్ఫురించెనేని దూరపు సంబంధము గల బలాత్కృతాలంకారములకుఁ దావుండదు.

(అలంకారము లనావశ్యకములు : పు. 26-27 : కవిత్వ తత్వవిచారము ;
డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు.)

ఉపమానముగా గైకొనిన వస్తువులందు క్రియ యందుగాని. భావము నందు గాని సాదృశ్యము లేనప్పుడును, అవి ప్రధాన వస్తుతత్త్వమును వివరించలేని అసమర్థములయిన యెడల అట్టి అలంకారములు బలాత్కృతము లగును దప్ప అన్యములు గావు. "ఒక అరమైలు దూరమున జెట్టుచాటునఁ బొంచి చూచెడు కవులకైనఁ దోచునా?"- కవికావ్యమునకు లోకమాధారము, సత్యమే. కాని యే కవియు తాను లోకమునం దప్పటి కప్పుడు జూచిన విషయము చూచి నది చూచినట్టుగా నాక్షణమునందే వ్రాయడు. అట్లుచేసిన ఏ "క్రికెట్" క్రీడ ప్రత్యక్ష వ్యాఖ్యానమో అగును. అందునైతము వినువారికి, చూచువారికి ఆసక్తి నినుమడింప జేయుటకై అతిశయ చతురోక్తులు సంయుక్తము లగుచుండును. కవిచే అనుభావితములైన విషయములు పాఠకుని యనుభూతికి వచ్చునట్లు చేయవలయునన్న యెడనెడ నలంకారము లుపయోగింపక దప్పదు. అలంకారములు లోకమునుండి వేరుపడినవికావు. సామాన్యమానవుని సంభాషణలోను విషయ స్పష్టతకై ఉపమానములు గైకొనబడును. సాహసవంతుని గూర్చి "వాడా ! పులి" యని అందుము కదా ! ప్రధానవస్తు కార్యముల క్షణ్ణముగా వివరించకున్నను ఉపమానముచేత భావితమగునట్లు చేయవచ్చును. లోకమునకే దప్పని యీ యలంకారములు కావ్యమున కక్కర లేదను రెడ్డిగారి విమర్శ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded for ... with Compliments of the Department of Education ... India, New Delhi

...ప్రియముగానున్నది. కవి కేవలము ప్రేక్షక స్థానీయుడు గాదు. కావ్యరచనము ...నటస్థానీయుడు. ఆ పాత్రియందు తాను జీవించును. అప్పుడే ఆయా భావ స్ఫూర్తి పాఠకుని యనుభవమునకు వచ్చునట్లు రచించును. అతడు రౌద్ర మూర్తి యగువేళ పాఠకుడు భీతిల్లవచ్చును. కవి భీతిల్లిన భయానక దృశ్య ములనతదేల జూచును ?.

కనుక ముఖ్యముగా భీభత్స యుద్ధ ఘట్టములు - అలంకారముల చేత ఆసక్తి దాయకములు, సౌందర్యోపేతములు నగును.

* * *

4 ఛందః శిల్పము

శార్దూలము.

1. "19 అక్షరములలో 11 గురువులు గల శార్దూలపాదగతి విలంబి తము. సర్వాంత మధ్యారోహణములైన మ స జ గణములు పూర్వ ఖండమున సన్నివిష్టము లగుటచే ఆరోహణము. అంతావరోహణములగు త గణద్వయము యొక్క సన్నివేశముచే పర్యంతమున నించుక అవరోహణము భాసించును. ఆరోహణాత్మక విలంబనము శార్దూలవృత్త లయ లక్షణమని సారాంశము.

"శౌర్య స్తవే నృపాదీనాం శార్దూలక్రీడితం మతం"- అని క్షేమేంద్రుడు నృప, సచివ, సామంతాదుల నానారూపము లయిన శౌర్యముల వర్ణనమున, కవి శార్దూలవృత్తము నుపయోగింప వలెననెను, శౌర్యము, వీర, రౌద్రాదుల కుపలక్ష ణముగా గ్రహించి ఆరసము లందలి నానావిధ భావములయు, అనుభావము లయు వర్ణనమున శార్దూల వృత్తము యొక్క యౌచిత్యమును భావింప వలసియున్నది.

19 అక్షరముల పాదమున 12 అక్షరముల వఱకు అవిచ్ఛిన్నోచ్చార ణము విధింపబడుటచే శార్దూలవృత్తము వక్తృప్రాణ శ్రాంతికరము. దుఃఖావ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హము. ఓజో నిర్వ_ర్త్యము. అస్లే శ్రోతృశ్రవణోద్వేజికము. ఓజో జనకము, దీర్ఘ సమాస ఘటనాత్మక నిర్వరామ వాక్య నిర్మాణ ప్రవీణులైన గౌడీయులకు శార్దూల వృత్తము ప్రేమపాత్రమగుట సహజము. గుర్వక్షర బాహుళ్యమున సాడంబరమై యుండుట వలన గూడ గౌడీయాదర మగుట యుచితము. గౌడే ష్వక్షరడంబరః"- అని అభియుక్తోక్తి. ఆంధ్రమున శార్దూల వృత్త ప్రయోగ వైరళ్యమునకుఁ గారణము దీని గుర్వక్షర బాహుళ్యము. ఓజోమయత్వమును అని భావింప దగియున్నది. ఆంధ్రులు చతుర లలిత మధురమైన వైదర్భ మార్గప్రియులు. ద్విత్రి గురుకములైన పదములు ఆంధ్రమున దుర్లభములు. దుష్కర ప్రాసమువలె శార్దూలవృత్తమును విశిష్ట ప్రయోజనాపేక్షచే యున్న చోటనే అవిళ్యంభావియై యుపయుక్త మగుచున్నది.

చిత్తస్పందము లత్యంతము దీప్తము లైనపుడు. అత్యంత మందము లయినప్పుడు శార్దూల వృత్త వినియోగము కనుబడుచున్నది. చిత్త స్పందము మసృణ వాహిని యైనట్లు గుర్వక్షర ప్రాయములైన శార్దూల విక్రీడితాదుల ప్రయోగార్హములని భరతమునియు. ఆయన ననుసరించి యభినవ గుప్తులును ఉపదేశించిరి.

అట్టి స్పందము సాధారణముగ కరుణాదు లందుండు ననియు. రౌద్రా దులందు గూడ పరఖలీకార స్మరణసమయమున నట్టి చిత్తస్పంద ముండవచ్చు ననియు వారే యుపదేశించిరి.

I. పాదాదుల యందలి గుర్వక్షరములు 'ఆ'కార రూపము లయినచో, పాదాంతము లందు విసర్గము లున్నచో శార్దూలము ఊర్జితమైన తేజో జీవిత మును ప్రాప్తించును. ఇట్టి శార్దూలవృత్తమే నృపాదుల శౌర్య స్తవములందు ప్రయోగింప నర్హమై యుండునని క్షేమేంద్రుని యాశయము గావలయు.

1) ఆరూపం బవికార మా భుజ బలంబత్యంత నిర్గర్వమా ... (2-209)

మాద్రి పిన్న కొడుకు సహదేవుని ఉదాత్త వ్యక్తిత్వ నిరూపిత వర్ణ

1. మహాభారతము నందలి ఛందశ్శిల్పము : డా॥ పాటిబండ మాధవశర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నము. అవికార రూపము. భుజబలము. శంభక్తిక్రియాజ్ఞానము. యోగి-ఉదాత్త పురుషుని లక్షణములు. ఔచిత్యోపేతములు. ఆ లక్షణములు పుణికి పుచ్చుకున్న వాడు. రూప గుణ వర్ణనమును శార్దూలమున చక్కగ నభినీతము చేయుచున్నది.

2) జ్యాఘోషం బతి భీషణం బయి దిశాచక్రంబు నిండన్ శర (4-202)
3) శాంతనవుండు నప్డు నిజశంఖము కౌరవరాజు సైన్యముల్ (5-164)
4) శౌర్యంబై చెలగన్ గభీర మధుర జ్యా నాద ముద్దామ నీ (5-132)

II. పాదాంతము లందలి విసర్గములు 'ఓ' భావమును పొందినచో శార్దూలము కుంటినడక నడుచును. తత్పఠనము ఆయాసకర మగును. ఆది యందు వలె అంతము లందును గురువులకు బదులు దీర్ఘము లున్నచో శార్దూలమున విలంబనమే భాసించును. దాని యోజస్సు భాసింపదని క్షేమేంద్రుని భావము.

1) మత్తోద్దండ చయంబుతోన నొక సమ్మానార్హ చాపంబు భా (1-235)
2) సింగంబున్న గుహా నికేతనమునకున్ శీఘ్రంబునన్ వచ్చు మా (2-330)
3) చింతాశల్యము వాసెనే భుజబలోత్సేకంబు నీకెక్కెనే (2-358)
4) సింగం బాకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి మా (4-95)
5) శౌర్యంబై చెలగన్ గభీర మధుర జ్యానాద ముద్దామ నీ (5-132)

భరతాభినవ క్షేమేంద్రాదుల యుపదేశ సారము నిట్లుగా గ్రహింపచ్చును.

(i) విసర్జనీయో పద్మానీయ శష రేఫాది పరక హ్రస్వ గుర్వక్షర బాహుళ్యముచే ఓజోమయ విలంబనమును ధరించి వీర రౌద్ర బీభత్సాది రసములను_

(ii) అనుస్వారానునాసిక త వర్గాది పరక దీర్ఘ గుర్వక్షర ప్రాచుర్యముచే మాధుర్య మయ విలంబనమును ధరించి కరుణాద్భుత రసములను_

(iii) అసంయుక్త దీర్ఘాక్షర ప్రాచుర్యముచే ప్రసాదమయ విలంబనము వహించి నాతి మధుర నాత్యోజో భావములను - వ్యంజించుటకు శార్దూల వృత్తము సమర్థమై యుండును.

ప్రాసానుప్రాస, యతి, విరామ, పరుష సుకుమార వర్ణ ఘటనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వై శేష్యములచే శార్దూల వృత్తమును మహాకవులు రసవిశేష నిర్వాహకముగ నిర్మించుకొన వచ్చును. శార్దూలము ధీరోద్ధక గతివృత్తమే యైనను క్షేమేం ద్రుడు చెప్పినట్లు వాక్పాకము చేత కవిదానిని అధీరము, అనుద్ధతము చేయగ లడు. ఆ చేయుటయే శిల్పము.

ఛందోంగచ్ఛందోలంకారాది నిష్ఠమైన వ్యంజకతా సామర్థ్యము బహుధా గమనింప దగియున్నది.[1]

నానారసార్థ వ్యంజనమున నానా విధముల శార్దూలవృత్త నిర్మాణమును ఆమహాకవులు కావించుట గుర్తించవలెను.

(i) స్తుతి రూపము.

(ii) అభ్యర్థనములు.

(iii) రసస్ఫోరకములు- కరుణము, వీరము,

(iv) అధిక్షేపణము.

[2] విరాట పర్వము నందలి శార్దూలములు 23.

(1) విద్వత్సంస్తవనీయ భస్య కవితావేశుండు విజ్ఞాన సం ... (1-3)

కృష్ణద్వైపాయనుని స్తుతిరూప వర్ణన. కృష్ణద్వైపాయనుడు కౌరవాన్వ యమున కాధార పురుషుడు. ప్రథమ ద్వితీయ పాదములందు వ్యాసునకుగల విశేషణములు. తృతీయ పాదమున భావన. తత్ హేతువుగ చతుర్థపాదమందు ఆతడొనర్చిన మహత్కార్యము. లోకహితము నందు నిష్ఠగలవాడై ధర్మాద్వైత స్థితికి స్థానమైన తన వంశ చరిత్రయగు భారతమును వేదము కావించెను. ఇట్టి

1. ఛందః శిల్పము ననుసరించి వ్రాయబడినది.

2. ప్రథమాశ్వాసము ... 4.
ద్వితీయాశ్వాసము ... 5.
తృతీయాశ్వాసము ... 4.
చతుర్థాశ్వాసము ... 4.
పంచమాశ్వాసము ... 6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహత్కార్య నిర్వహణ కవసరమగు సాధన సామగ్రి విద్వత్సం స్తవనీయమై భవ్య కవితావేశము. విజ్ఞాన సంపద- తన్మూలమున విద్వత్సం స్తవనీయుండు. ఆమ్నాయ విభాగ కర్త గనుక సంయమి ప్రకర సంభావ్యానుభావుండు. యత్యక్షరము. తత్పూర్వాక్షరము గురువు లగుటచే పద్యపుగతిని మందము చేయుటకు గాక భావమునకు దృఢతనాపాదించుచున్నవి. ద్వికార ప్రాసము వేదవ్యాస ప్రాభవమును ప్రతిష్ఠితము చేయుచున్నది. చివరి పాదమున యతి భారతములో అంతరార్థముగ నున్న ధర్మాద్వైత స్థితిని ప్రతిపాదించును. వేదవ్యాసుడు సర్వశక్తులుడిగిన సన్యాసికాడు. ఆవేశము గలవాడు. మహాపురుషులయావేశము సత్కార్యాచరణమునకు మూలము. ఆకార్యము కవిత్వము. అట్టిది లోకహితమైనది. కనుకనే విద్వత్ స్తవనీయము. పాదములే పాదమున కాపాదము విఱుగక తరువాతి పాదములోనికి చొచ్చుకొనిపోయి సాగుటచే బలహీనమై తెగిపోవుచున్న భారతాన్వయ సూత్రమునకు పుష్టిని కలిగించిన వ్యాస మహర్షి సార్థకతను నిరూపించును.

2. దేవా నాల్గవజాతివాడ, నినునర్థిం గొల్వగా వచ్చితిన్ (1-218)

భీముడు వంటలవాని వేషమున విరాటరాజు కొలువున ప్రవేశించి వంటలవానిగా స్వీకరించ వలసినదని. వేడుకొనెను "పులి చిక్కినఁ బూలు మేయ" దన్నట్లు అవసరానుకూలముగ వేషము మార్చినను ఔద్ధత్యము మాత్రము మారక వృత్తౌచిత్యము. వ్యక్త్యౌచిత్యము పాటింపబడుచున్నవి. చిత్తమునకు మెచ్చునట్లుగ వండుటదప్పనొండు సేవాదక్షతనెఱుంగనివాడు. ఇతరుల సేవించు దక్షత లేవానిదనని వ్యంగ్యము. "నన్ను ఏ వీటను మిగులంగనెవ్వడును లేడు". అతని పరిపూర్ణ ఆత్మవిశ్వాస మాతనియాధిపత్యమును నిరూపించును. విషయము విన్నపమైనను ఉదాత్తతగోల్పోవలేదు. అన్ని పాదము లందును అచ్చుయతి పాటింపబడి వంటలవాని వేషము మరుగున నున్న భీముని నిజస్వరూపము తెరవెనుక స్పష్టాస్పష్టముగ నున్న నటుని స్వరూపమువలె గోచరింపచేయుచున్నది. ఆరూపదర్శనము గలవాడగుటచేతనే విరాటుడు. "ఎట్లు శూద్రుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిన్ను దలపంగవచ్చు" "ధరణీ భరణ క్షమా మూర్తి వీవు"- అని పలికెను. అసంయుక్త. అద్విత్వ ప్రాసాక్షరములు భీముని నిజరూప మెట్టిదో తెల్పి వేయుచున్నవి. ఔద్ధత్యము, ఆవేశము ప్రాణముగాగల భీముని విన్నపము అద్భుతమునకు విభావ మగుచున్నది. దేవా యను కాకువుచేత జాతి లక్షణము నిరూపింప బడినది.

3. మత్కోదండ చయంబులోన నొక సమ్మాన్యార్హ చాపంబు గా (1-235)

బృహన్నల వేషంబున వచ్చి కన్నియలకు నాట గఱపుచు నను అర్జునుని వీరోచితమైన అంగ సౌష్టవమునకు విస్మితుడై విధాతృని నిందించుచు విరాటు డిట్లనియెను.

"విభ్రమ శ్రీయును బెంపునుం గలుగజేసి విధాతృడు పేడి జేసెనే"- అని యతనిపై గల కోపావేశ తీవ్రతను ప్రథమపాద క కార సంయుక్త ఓత్వ త కారము 'తో' ప్రాసాక్షరముపై గల ఊనిక వ్యంజించుచున్నది. ద్విత్వ దీర్ఘ మ కార యత్యక్షరము విరాటున కర్జునుని సమ్మానింప వలయుననెడి గాఢమైన కోరికకు ప్రతిబింబమై యున్నది. ద్వితీయపాద ప్రాసాక్షరము 'త్మా' దీర్ఘము శరముల నిడివిని రూపించుచున్నది. మొదటి పాదమున ప్రాసాక్షరము ఓత్వ దీర్ఘము. రెండు, మూడు పాదములందు దీర్ఘము. నాల్గవ పాదమున హ్రస్వమైనట్లు సత్కరింపబడు నర్జునుని గాంభీర్య ప్రతిష్ఠతకు ప్రతిరూపమైయున్నది. సంపత్కల్యాణుడు- తృతీయ తత్పురుష సమాస పదము విరాటున కర్జునుని పరిపుష్టి నొందిన పురుషుని జేయవలయునను గాఢాభిలాష యతని హృదయము నిండిన తీరు నభివ్యక్తము చేయుచున్నది. చతుర్థ పాదము యత్యక్షరము 'ర్ప' పై ఊనికె నూడి పదము 'దర్పంబున్' మ గణమై అర్జునుని గాంభీర్యసుభగత్వము నభినయించుచున్నది. విజృంభింపగన్- అసమాపక క్రియ నెరవేరని యతని కోరికను త్రుంచి నిరుత్సాహ పరచినది. ఒకమహావీరుని గనిన పొంగులు వారివచ్చు ఆనందప్రవాహముపద్యము నందంతయు ప్రవహించి మహావీరు 'నపద' చేసిన దైవమునెడ కోపభావము ప్రతిపదమునందును గోచర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగుచున్నది. ప్రాసాక్షరములే పద్యముపై నాధిపత్యము వహించి విధిక్రియనే ఎదిరించుటకు సాహసము చేయుచున్నటులున్నవి. పతన కుద్ధత స్వభావియై నను అంతర్వాహినిగ కరుణము ప్రవహించుచు విరాటుని హృదయమార్ద వము. వీర సన్మానము నెడనతని యుత్సుకత లోనారసిన కాననగును.

4. సింగంబున్న గుహా నికేతమునకున్ శీఘ్రింబునన్ వచ్చుమా (2-330)

వీరరస విభావము. పద్యము పూర్వార్ధమున కీచకుడు నర్తనాగారమును ప్రవేశించిన తీరును. ద్వితీయార్ధమున వానిమనములోని భావములను శార్దూలము చక్కగ వ్యక్తము చేయుచున్నది. ప్రథమ, ద్వితీయ పాదములందు ద్విప్రాసము భీమకీచకుల కుపమానముగ జెప్పబడిన సింగంబు, మాతంగంబులతో పాటింపబడి శార్దూలము సార్థక్యమును దక్కించుకొన్నది. సింగంబున్న గుహా నికేతముతో నర్తనాగారమును బోల్చుట సముచితము. నర్తనాగారము చీకటి మయము. గుహయు చీకటిమయమే. కనుక లోపల నున్నది అప్రియులా లేక ప్రియులా- తెలియుటకష్టము. శార్దూలము సింగమువలె ఓజస్సు కలిగినదగుటచే సింగంబు ఆధిక్యతను దృఢపఱచుటకై మాతంగ సమానుడైన కీచకుని ఉద్వృత్తాంగ జోన్మాదుని గావించినది. ప్రాసస్థానము నందలి బిందుపూర్వక గ కారము భిన్నధ్వనుల ధ్వనింప జేయుచు కీచకుని యాపదను వెలార్చుచున్నది. రాగంబు, ఘూర్ణిల్లి- త గణద్వయము విలంబితము, అవరోహణము నగుటచే రాగంబు ఘూర్ణిల్లి-అనుటలో సుళ్ళు తిరుగుచున్నటు లున్నది. సుడిగుండమున బడిన జీవి బ్రతుకజాలని తనమును నిరూపించుచు భావిని సూచించును. చతుర్థ పాద విరళ వాక్యములు ఓజస్సులేని తనము, శబ్ద ఘటన ఖండ ఖండములైనిబి డ బంధము లేక కీచకుని మనోబలహీనతను వ్యంజించుచున్నది.

5. కూడం బాఱి సముద్ధతిం గడగి తద్గోపాలకుల్ మూక ల ... (3-133)

పాండవుల యునికి బయల్పరుప దలంచి త్రిగర్త సైన్యము విరాటరాజ దక్షిణపు దిక్కున నున్న గోవుల నాక్రమించగ గోపాలకులు వారి నెదరించి పోరాడిన రీతి ఇందు వర్ణితము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యమున మొదటి రెండున్నర పాదముల వరకు విరాటుని గోపాలుర సంరంభము. మిగిలిన ఒకటిన్నర పాదమున త్రిగర్తనాశ్వికులు వారిం దున్మి తూటాడిన తీరులో నొకరి అసంసద్ధత, మరియొకరి సంసిద్ధత తెల్లమగుచున్నది అసిద్ధముగా నున్న గోపాలకుల కకస్మాత్తుగ దమపై బడిన త్రిగర్త సైన్యము నెదుర్కొనుటకు కొంత ప్రయత్నమవసరమైనది. ఆప్రయత్నము "కూడం బాటి" పదముచే సూచితము. ప్రథమ పాదమున తద్గోపాలకులకు- యత్యక్షరము 'ద్గో'- గో కర్తృ వాచకము పైకెత్తి చూపించుచు వారి వీరత్వమును ప్రకంటించుచున్నది. తృతీయ పాదమున త్రిగర్తేపుడు-'ర్తే' యత్యక్షరము శత్రు పక్షనాయకుని ఏత్వదీర్ఘము పైకిలేపి నిలువబెట్టి నట్లున్నది. తమసైన్య సమూహమును కనినంతనే ఏరుగెత్తుదురని దలంచిన గోపాలురు మూక లల్లాడునట్లు బోరుటచే తమసైన్యమును పురికొల్పవలసిన యవసరము త్రిగర్తున కేర్పడినది. దానిని 'చేవీచుడు' చే సూచించెను.[1] ఆంగిక మూకాభినయము, కార్యోపక్రమణము కొఱకు. మూడుపాదము లందు. ప్రాసాక్షరమైన బిందుపర 'డ' కారము పత్రిమత్తులుగా నున్న విరాటసైనికుల సంరంభమును వ్యంజించుచున్నది. నాల్గవ పాదము నందలి దీర్ఘ 'డ' కారము సుశిక్షితులును సంసిద్ధులునై వచ్చిన సైనికుల ఉత్సాహ సూచకముగ నున్నది. మూడవపాదము వరకు పాదద్వితీయాక్షరము మీద సుంత విరామమేర్పడి విరాట సైనికుల ప్రయత్నమును, వారు సంసిద్ధులగుటకు దీసికొనిన విరామమును సూచించినది. త్రిగర్తులు సంసిద్ధులు గావున స్వల్ప వ్యవధిలోనే వారిని దున్మి తూటాడిరి. వీరమునకు విభావమైనను ద్వి, చతుర్థ పాదముల దీర్ఘసమాస పదములచే పద్యము ఓజో గుణమును పొందినది.

6. లోకస్తుత్య విభూతి నన్యపృతనా లుంటాక బాహాబల (3-146)

మత్స్యపతి యనుజన్ముడు శతానీకుడు, త్రిగర్తుల నెదుర్కొనుటకు యుద్ధ సన్నద్ధుడై బయలుదేరిన తీరు ఇందు వర్ణితము. ఐశ్వర్యము, బాహుబల సంపద, సైన్య సంపద, ఉత్సాహము- ఈనాలుగు విశేషణములు శతానీకుని

1. చేవీచుట - చక్కనిజాతీయపదము. మాటాడకుండ చేతితో సైగచేయుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్ధత్య నిరూపణకు కారణభూతము లగుచున్నవి. దీర్ఘసమాస పదభరితమై సంక్లిష్టమై అతని వీరత్వపు కార్కశ్యమును ప్రకటించుచున్నది. ద్వితీయ పాదమున 'శ్రీ' యత్యక్షరము అతని సేనా సమూహపు టౌన్నత్యమును, చతుర్థ పాదమందలి 'సే' యత్యక్షరము విరాటుని సైన్యమున కెట్లు ఉత్సాహ ప్రోద్బలక మైనదో ప్రకటించు చున్నది. ఆ యత్యక్షరము శతానీకుని సేనా సమూహోన్న తని, ఈ యత్యక్షరము ఉప్పొంగిన విరాటుని సైన్యాధిక్యతను వెలార్చుచున్నది. పాదము లెక్కడిది వక్కడ విఱుగక తరువాతి పాదములలో ప్రవేశించి పదవై శాల్యమునకు తోడ్పడినట్లు శతానీకుని సైన్యము గలియుటచే నదుల కలయికచే నుప్పొంగుచున్న సముద్రపు తెఱగు నభినయించుచు ఆసైన్య మాక్రమించిన స్థల విస్తీర్ణతను వ్యక్తము జేయుచున్నది.

బాహుబలసంపద, ఉత్సాహము- అతని వ్యక్తిత్వ గరిమను, ఐశ్వర్య సంపద, సేనాసంపద- వైభవ గరిమను చాటుచు సకలానీకము అతనిం గని సం తోషించుటకుంగల కారణ విశ్లేషణ మిందు జరిగినది. పరుషాక్షర క కార ప్రాసము తీక్ష్ణత్వమును. హ్రస్వాక్షర గురువులచే నుద్ధతుడైన అతని మూర్తియు రూపితమగుచున్నది. తరువాత "భీకరబాణవర్షముల పెల్లున"–(3-172) అతడు చేయుబోవు యుద్ధమున కిది నాందీప్రాయముగ నున్నది. "సుహృద్య పోద్య ముండు"- ఉత్సాహముచే విజృంభితుడు. ఉత్సాహ విజృంభణము శార్దూల లక్ష ణము. శార్దూలము వంటి శతానీకుని శార్దూల పద్యమున కవి పరిచయము చేయుట ఒప్పిదము.

7. జ్యాఘోషం బతి భీషణం బయి దిశాచక్రము నిండన్ శర (4-20?)

వీరరసాంగికాభినయము. మత్స్యధరణీశుడు వచ్చిన మార్కొందము. అర్జును దేపున ముట్టిన మార్కొందము- అను నశ్వత్థామ పలుకులకు ప్రతివచన ములు. జ్యాఘోషంబు- సంయుక్త దీర్ఘాక్షరము. 'జ్యా' వింటినారి చెవిదాక లాగినతీరు అభినయింప బడుచున్నది. పాదాముల యందలి గుర్వక్షరములు 'ఆ' కార రూపము లయినచో పాదాంతములందు విసర్గము లున్నచో శార్దూలము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊర్జితమైన తేజో జీవితమును ప్రాపించును. నాలుగు పాదములందును ఆద్యక్షరములు దీర్ఘాక్షరములే. జ్యా. వ్యా. శ్లా. ఖా- మొదటి మూడుపాదము లందలి ఆదియక్షరములు సంయుక్తములు గూడ నగుటచే పద్యపు గతి అతి విలంబిత మగుచున్నది. మహాప్రాణ 'ఖ' కారము ప్రాసాక్షరమున నిలచి అర్జునుని యెడ కర్ణునకు గల విరోధ భావ సాంద్రతను చూపించును. మూడుపాదములందు కర్ణుని పరాక్రమము ఓజత్వము వహించి చివరిపాదమున కౌంతేయకయై- మాటలలోని భీరుత్వమును వ్యక్తము చేయుటయే గాక అర్జును నెదుర్కొన్నప్పుడు నిరూపింపబడు కర్ణుని అసామర్థ్యమును చాటుచున్నది.

8. కుంతీనందను లొక్కడొక్కడ రిపు క్షోభంబు సంధిల్ల దు 4-31?

అర్జునుని ఏ నొక్కడ నెదుర్కొందునను కర్ణుని యధిక్షేపించుచు కృపాచార్యులు పలికిన వచనములు. అధిక్షేపణము సందును తిక్కనగారు శార్దూలము వినియోగించిరి. మహాశిల్పి చేతిలో నొదిగిపోని లోహమేమున్నది? అన్నీ మైనపు ముద్దలే. వలసిన రీతిని మలచుకొనును. బిందుపూర్వక తకార ప్రాసము కృపాచార్యునకు పాండవుల యెడగల ప్రాసాద గుణమును వ్యక్తపరచుటయే గాక పద్యము సుకుమారత్వమును పొంది కర్ణుని సున్నితముగా మందలించుచున్నది. అశ్వత్థామ కర్ణునధిక్షేపించుటలో కాఠిన్యత, ఉద్వేగము ఉన్నవి. కృపుడు పాండవుల ప్రశంసించుచు శాంతముతో కర్ణుని గర్వము శాంతింపదలచి మందమందముగ మందలించిన తీరు సుకుమారము. 'పల్కెదవిచట'- అనుటలో సాధ్యాసాధ్యముల గమనించని తొందరపాటు. నీకెందు కన్నటుల ద్రుతగతిని పొందినది. 'వృథాగర్వంబు నీకేటికిన్'- కర్ణుని కన్నులతో గుచ్చిచూచి యతని యప్రాధాన్యమును జెప్పి పల్కినటులున్నది. 'నీ' కేటికిన్-అని నీ సాగదీయుటలో.

9. యోధాగ్రేసరు డిద్ధతేజుడు రణోద్యోగానురక్తుండు దు (4-11)

అర్జునుడు ఉత్తరునకు కురుసేన లోని మహాయోధులను గూర్చి పరిచయము చేయుచు కర్ణుని గూర్చి ప్రసంగించిన వాక్యములు. వీరరస విభావము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్జునునకు దీటైనవాడు కర్ణుడొక్కడేనని దుర్యోధనుని యభిప్రాయము. అర్జునుని మరణము తనచేతి యందేనని కర్ణుడును. తన సరిజోడుగనుక అతనితో యుద్ధము జేయవలయునన్న నర్జునకును ఉత్సాహము మెండు. కర్ణుడు అర్జునుని క్రిందుచేసి పలుకును గాని యర్జును డెన్నడును నతని కించపఱచడు. మీదు మిక్కిలి ప్రశంసించును. ఇందర్జునుని యౌదార్యము ప్రకటిత మగుచున్నది. 'ధ' కార మహాప్రాణాక్షరము ప్రాసస్థానమున నిలచి కర్ణుని యౌద్ధత్యమును చాటుచున్నది. "పోరులన్ వీరవ్రాతముల చీరికిం గొనడు"- అనుటలో తనను గూడ లెక్కజెయ్యడని భావము. "కురుక్ష్మాపాల వాల్లభ్య లక్ష్మీధామాత్ముడు"- కురుక్ష్మాపాలుని వలన లభించిన లక్ష్మికి నిలయమైనవాడు. కర్ణుని యాధిక్యత నిరూపించు సమాసమిది. "కార్యఖడ్గముల మోపు నీతలకెత్తె"- అను అశ్వత్థామ పలుకులు స్మరింపబడుచున్నవి. మహావీరుల పరాక్రమ వర్ణనమునకు క్షేమేంద్రుడు చెప్పినట్లు శార్దూలమే [1]సంయుక్తాక్షర బహుళమై పద్యము విలంబిత మగుచున్నది. ప్రాసాక్షరమే కర్ణుని రూపమును ప్రతిబింబించు చున్నది. అక్షరముల చేతనే రూపమును ప్రత్యక్షీకరింప జేయవలయునన్న తలంపున్నయెడ కవి ఇట్టి ప్రాసాక్షరముల స్వీకరించును. దీర్ఘసమాసములు పద్యమునకు చిక్కదనమును, అర్థగాంభీర్యమును చేకూర్చినవి.

10. శ్రావ్యంబై చెలగన్ గభీర మధుర జ్యానాద ముద్దామ వీ (5-132)

వీరరసానుభావము. ద్రోణార్జునుల ద్వంద్వ యుద్ధము. "సాదృశ్యం బదృశ్యంబుగన్"- వారికి వారే సాటి. వారితో పోల్చుటకు లోకములో ఉపమానమే లేదనుట. జ్యానాదము శ్రావ్యమగుట- ప్రతివీరుల గుండెలు వ్రయ్యలు చేయగల జ్యానాద మిటనేల శ్రావ్యము కావలె? పోరాటము గురుశిష్యుల నడుమ వారిలో ప్రతివీరులలోని క్రోధభావములేదు. ఒకరికి ఒకరియెడ వాత్సల్యము. ఒకరికి మరొకరి యెడ భక్తి. తమ విలువిద్యా నిపుణత్వమును మెరయింప ప్రయత్నము. ఓడించుట ప్రధానము గాదు. గురువు వద్ద నేర్చుకొన్న విద్యను

1. శౌర్యస్తవే నృపాదీనాం శార్దూ క్రీడితం మతమ్. - క్షేమేంద్రుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిక్కుటముగా ప్రదర్శించవలెనను కాంక్ష యర్జునునకు. నీవిద్య యంతయు నావలననే సుమా, నన్నాగలేవనునటుల ద్రోణుడు. ఇరువురిలోను ఉత్సాహము. ప్రేక్షకులలోను ఉత్సాహమే. ఉత్సాహము వీరరస స్థాయిభావము. వీరము అద్భుతరస పర్యవసాయి యగుట విదితము. వీరత్వ ప్రధానమైన వారి యుద్ధము చూపరులలో నాశ్చర్యము కలిగించుచున్నది. 'వ్య' ప్రాసము సుకుమారమై ప్రాసాదగుణ ప్రధానమై వారి మదిలోని భావములకు ప్రతీకగా నిలిచినది. పాదాదుల యందలి గుర్వక్షరము 'ఆ'కార రూపమై వీరులిరువురిలో నూర్జితమైన తేజోజీవితమును ప్రాపించుచున్నది. ఓజో గుణ ప్రధానమైన పట్టుదలంపుసు మాధుర్యము నొలికించుట మహాశిల్పి పనితనము. శ్రావ్యంబై - మ గణము వీరమునందును శ్రావ్యతను కలిగించుచు మాధుర్య సార్థక్యమును బొందినది.

11. వీటన్ వీధులనెల్ల నేనుగులపై విస్ఫార ఘంటా ధ్వనిం (5-24[illegible])

వీరానుభావము. మత్స్యరాజు గోపాలుర వలన నుత్తరుని విజయము విని ఆశ్చర్య చకితుడై యత్యంత ముదముతో అతని జయాశ్చర్యంబు నగరమున ప్రకటింపు మనెను. కుమారుని విజయము తండ్రికే ఆశ్చర్యము. అతని శక్తి కొలది యెఱింగినవాడు గనుక. అది ప్రజలకును విదితమే. అనగా నతని విజయము కురువీరులతో నని విని ప్రజలు విస్మయపోదురు. ఉన్నతములు నిమ్నముగా రూపింప బడుటయు, నిమ్నము లున్నతముగా నిరూపింప బడుటయు నాశ్చర్యమే. ఏది లోకాతిశాయి యైనను నాశ్చర్యము జనించును. అసమర్థుడుగ రూపింపబడినప్పుడు గర్వితుడగును. తనను మించిన వారుండరని. కుమారుని విజయముతో విరాటుడట్టి స్థితిని బొందెను. 'ట'కార ప్రాసము ఉత్తరునిలోని 'టొళ్ళు'ను చాటుచు విరాటుని గర్వమును హేళన చేయుచున్నది. అక్షరము వ్యంజకతా సామర్థ్యమును పొందునది మహాశిల్పి హస్తమునందే. ద్వితీయ పాదమున 'శ్చ' సంయుక్త యత్యక్షర పైని ఊనిక సంశయాత్మకమైన ఆశ్చర్యాతిశయమును ఊని చెప్పుచున్నది. చతుర్థపాదమున మహాప్రాణమైన 'ఘో' ఆద్యక్షరమునకు 'గూ'సరళాక్షరము యత్యక్షరమై లోకుల దృష్టికి అది ఎల్లిద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన విషయము చాటుచున్నది. విలాటు దుత్తరున కెదురేగుటకు బంపు పటా టోపము-తృతీయ పాదాంత సమాసము "మహితక్షోణీ సుర వ్రాతమున్" చతుర్థ పాదమునందలి పదజాలములు ఆతని ఆనందాతిశయమును వెలార్చుటకే దీర్ఘ తరము లైనటులున్నవి.

నృప, సచివ, సామాంతాదుల నానారూపములైన శౌర్యముల వర్ణనము ననే గాక పుణ్యపురుష స్తవమునందును అధిరములగు కరుణారస విభావ అను భావ వర్ణనల యందును, వీరాది విజృంభిత రసవర్ణనలయందును, ఉపదేశ మందలింపు లందును శార్దూలము చిత్రవిచిత్ర గతులు నడచి కావ్యమునకు ఓజో గుణము ప్రసాదించును.

* * *

మత్తేభములు

1 ఇది కృతిచ్ఛందమున బుట్టినది. పాదమునకు 20 అక్షరములు.
గణములు : స భ ర న మ య వ.
పదమూడు అక్షరముల మీద యతి.

సంస్కృత వాఙ్మయమున నీ వృత్తమునకు ప్రచారములేదు. ఈ వృత్త ముచే నిర్వహింప దగిన కర్తవ్యమును గూడ శార్దూల విక్రీడితము మీదనే యుంచిరి. ఆంధ్రమున శార్దూల విక్రీడితము కంటె దీనికే ప్రచారమెక్కుడని పించును.

ఇరువది యక్షరములందు పది గురువులు గల దీనియందలి యక్షరవృత్తి విలంబిత మనదగియున్నది. స మ య వ గణముల యునికి వల్ల గణాశ్రిత మైన గతి యారోహి. అతిక్రాంత మధ్యమైన యతియు ప్రాణప్రసారచారక రము. హృదయ స్పందములయు, నిశ్వాసములయు, విలంబిత మందప్రచార ములను వ్యంజించుట కీ వృత్తము యోగ్యమని భావింపవచ్చును. భయ, శోక, క్రోధ, విస్మయ, జుగుప్సాది భావములందు చిత్తస్పంద విలంబనము వ్యంజిం పుటకు మత్తేభము ఉచిత మనదగును.

1. చూడు : ఛందశ్శిల్పము- డా॥ పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరఖలీకరణ స్మరణ పూర్వకమైన వీరరౌద్ర వాగ్వ్యాపారము నందును విలంబితవృత్తి యైన మత్తేభము తగియుండునని ముని వచన ప్రమాణమున భావింప దగియున్నది.

"శిష్యాణాం ఉపదేశార్థే వృత్తిరిష్టా విలంబితా"- అను శిక్షా వచనానుసరణమున ఉపదేశ వాక్యమున మత్తేభ విక్రీడితము ఉచితమన దగియున్నది.

ఉత్తమ, మధ్యమ, నీచ ప్రకృతులకు సహజమైన గతులు విలంబిత, మధ్య, ద్రుతములని మహర్షి చేసిన నియమమునుబట్టి చూచినచో ఉదాత్త ప్రకృతుల స్పష్ట వాక్యములందును మత్తేభ విక్రీడిత ప్రయోగము ఉచితమన దగియున్నది. అట్లే గంభీరద్రవ్య గుణక్రియా వర్ణనమునందు గూడ మత్తేభ విక్రీడితము యొక్క ఔచిత్యము సంభావింప దగియున్నది.

అర్థవిశేష సమర్పణాపేక్షచేకవిత్రయము యథోచితముగ నలంకరించిన మత్తేభములు పెక్కు గలవు. వృత్తి, రీతి, యతి, విరామము, ప్రాసానుప్రాసములు - వీనిలో కొన్నింటినో, అన్నింటినో ఆశ్రయించి మత్తేభమునందు నానారసాద్యర్థ సమర్పణ సామర్థ్యము నాధానము చేయుటయందు కవిత్రయము చేసిన శిల్పము పరిశీలనార్హము.

విరాటపర్వము నందలి మత్తేభములు 35

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమాశ్వాసము లందు వరుసగా 4, 8, 6, 7, 10.

మత్తేభముల వినియోగించు సందర్భములు

(1) హృదయస్పందములయు, నిశ్వాసములయు విలంబిత మంద ప్రచారములను వ్యంజించును.

(2) భయ, శోక, క్రోధ, విస్మయ, జుగుప్సాది భావములందు చిత్తస్పంద విలంబనమును వ్యంజించుటకు.

(3) పరఖలీకరణ స్మరణ పూర్వకమైన వీర, రౌద్ర, వాగ్వ్యాపారమునందును, విలంబిత వృత్తి యైన మత్తేభము తగియుండునని మునివచన ప్రమాణమున భావింప దగియున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(4) "శిష్యాణాం ఉపదేశార్థే వృత్తిరిష్టా విలంబితా-"
అను శిక్షావచ నానుసరణమున ఉపదేశ వాక్యమునను ఉచితమే.

(5) ఉదాత్త ప్రకృతుల స్వస్థ వాక్యము లందును.

(6) గంభీర ద్రవ్య గుణక్రియా వర్ణనమున.

మత్తేభములు

1. భవదాజ్ఞా దృఢబంధ సంయమిత శుంభద్వేగమై కాక నా (1-56)

ఏ యొక నాటికైనను నీ యాపదలనుండి విముక్తిపొంది. విప్రుల బంధువులతో కూడి సుఖించ గలమా యని డగ్గుత్తిక వెట్టి దుఃఖించుచున్న ధర్మరాజు ఆపదల కోర్చి ప్రతీకారము తీర్చి కొనుమను ధౌమ్యుని యాశ్వాస వచనముల కలక దేఱిన చిత్తము గలవాడై యనుజులదెస జూడ వాయునం దను డిట్లనియె. "అనుజన్ముల దెస జూడన్"- అనుటలో ప్రతీకారము తీర్చు కొనగలమా యని. అనగా అందుకు వారు సంసిద్ధులేనా, యని.

అర్జునుని "క్రోధావేశ దుర్దాంత దర్ప విలాసోద్భట భంగి" వర్ణితము. అర్జునుడు ద్విపముగా రూపింపబడియున్నాడు. వృత్తౌచిత్యము, వక్త్రౌచిత్యము పాటింపబడినది. అర్జున ద్విపము మత్తేభమున వర్ణించబడుట చమత్కారము. "భవత్" మహాప్రాణ భ కారముతో ప్రారంభమగుటలో ఊనిక భ కారము మీదపడి ధర్మరాజు ప్రాధాన్యము నొక్కిచెప్పునట్లున్నది. మేరుగిరివోలె గంభీరుడైన ధర్మరాజు "సుఖముగ నుండగలమా"యని దుఃఖించుచుండ భీము డావేశమున నూగిపోయి హృదయస్పందములు మందములు కాగా ఒక్కొక్క మాటను నొక్కిపలుకుచున్నాడు. ప్రథమ పాదము మహాప్రాణ బహుళమై పాదమును మందముగా నేనుగుఅడుగులో అడుగు వేసినడచినట్లున్నది. దీర్ఘాక్షర గురువులుగాక పూర్ణబిందువులచే పూర్వాక్షరములు గురువులయి "సంయమిత శుంభద్వేగ మెట్టిదో" దృఢ బంధము చాటుచున్నది. విరామ యతిస్థానములు భిన్నములై సమతాగుణమును పోగొట్టి భీముడు ధర్మజుని నిందించిన తీరును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్ఫురింపజేయుచున్నది. ద్వితీయ పాద ద కారమునకు మహాప్రాణ దీర్ఘ ధకారము యతియందు బరువు నిలిపి క్రోధ, ఆవేశ, దర్పముల గతి నభినయించుచు క్రోధాధిక్యమును చాటుచున్నది. ఆజ్ఞచేత తమను సంయమితుల జేసినందున భీముని కతని యెడగల క్రోధము వ్యంజింప బడుచున్నది. తృతీయ పాదమున యతి స్థానమందలి రేఫము ఊనిక లేనిదై కౌరవ్యాంబుజశ్రేణి అచలత్వము ప్రతిరూపమైనది. చతుర్థపాదము చెల్లాచెదరైన అంబుజముల సూచనగా "బిక్కవడన్. నీకున్ పేడ్క సంధిల్లగన్"- అని పదము లన్నియు వెదజల్లి నటు లున్నవి. వ కార ప్రాసము సుకరమై వక్త యొక్క మధుర చిత్తవృత్తి వ్యంజిత మగుచున్నది. చతుర్థ పాదము యతి అక్షరము నీక్షున్-కు మీది ఊనిక ప్రత్యేకించి ధర్మజున కని చెప్పినట్లు ధ్వనితము.

2. వనితా యేనొక పల్కుపల్కెదఁ జతుర్వారాశి మధ్యంబునన్ (2-75)

కీచకుడు సోదరియైన సుదేష్ణాదేవితో నేవిధమున నైన ద్రౌపదిని తనకు గూర్పని యెడల మదన తాపంబున మరణింతుననగా, పరసతీ సంగమమున గలుగుచేటును వివరించుచు ఆమె-

"బలవిక్రమ సంపన్నులు ... యేలనీకుఁదమ్ముఁడ చెపుమా" (2-72)

"కానితెరువునఁ బోయిన గలుగునయ్య బ్రతుకు..." (2-73)

—అని ద్రౌపది పతుల భయమును జెప్పి కీచకుని నివారింప దలచగా నతని కమ్మాటలు సహింపరాక యుద్ధతుడై పలికిన పలుకులు.

"వనితా"- దీర్ఘాంత పదము. 'తా' నెంతసాగదీసినచో అంత అసహనముగా నున్నవి సుదేష్ణమాటలు. అతనిలో కలిగిన ఉద్వేగాతిశయమును రూపించును. సోదరిని విరాటరాజ్యపు పట్టమహిషిని- వనితాయని సంబోధించుటలో అహంకార నీచపురుషుని ప్రవర్తన వ్యంజితమగుచున్నది. ఉద్వేగ మధికమై పదములను స్ఫుటముగ పలుకలేక "పల్కు" - "పల్కెద" -" జతుర్వారాశి"-యని సంయుతములుగా పలుకుచున్నాడు. చతుర్వా-సంయుక్తమైన 'వ' కారము యతిప్రతి కాఠిన్యమై సహింపరాని నీచమైన తలంపును వ్యక్తము చేయుచున్నది. మహాప్రాణ 'ఘ' కారమునకు అల్పప్రాణ దీర్ఘ 'గ' కారము యతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పున బాహాబలము నల్పముచేయుచున్నది. "నెదురంగా"- అక్షరము లన్నియు సుకుమారములే. ప్రారంభములోని యూనిక ప్రిదిలి భావిని సూచించును. 'మెవ్వనికి'- ద్వితీయ పాదాంతపదము ఒక్కక్షరము మీద మాత్రము నిలచి "వ్వ" ద్విత్వ వకారము క్రిందికి దిగుటతో శిరము నొక విధముగా పైనుండి క్రిందికి ఆడించిన నిర్లక్ష్య భావాభినయము అభినయింప బడుచున్నది. పద్యము శిథిల బంధమై ఉన్మత్తుని ప్రలాపముల తలపించుచున్నది. తృతీయ పాదమందలి యతి 'వ' పదాది యక్షరము తేలికయై కీచకుని దంభమును వ్యంజించును. న కారప్రాసము సుకుమారమై కీచకుని మాటల నిస్సారత్వము దృఢీకరించుచున్నది.

అద్భుత భావమునందలి చిత్తస్పందము

1. అనినం గేకయరాజ నందన ప్రభూతాశ్చర్యయై యిట్లనున్ (1-321)

"నీవు ధర్మవర్తి వని వినుటంజేసి నానేర్చుపనులవెంట నీకడ నిలువం దలంచి యిందు వచ్చితి"నని ద్రౌపది గత చరిత్రను చెప్పి తాను నేర్చిన పనులను వివరించగా-

అనినన్ - ద్రౌపది కంఠస్వర మాధుర్యమును వ్యంజించును. మాధుర్యముతో గూడిన యామె పలుకులు సుధేష్ణ కాశ్చర్యము నొదవించినవి. ప్రభూతాశ్చర్యయై - స్తంభన సాత్త్వికానుభావము విస్మయమున కాలంబనమైనది. కాంతి ముఖము మీద మాత్రమే ప్రసరింపజేసి. విప్పారిన యనిమిషనేత్రములు. కొద్దిగావిచ్చుకొన్ననోరు. నిశ్చలమైన శిరోభాగమును సన్నిహితముగా చూపించినటు లున్నది. 'తా' -యత్యక్షర దీర్ఘమునోటివెంట మాటవచ్చుట లేదు. కొంతవ్యవధి తీసికొని "యిట్లనున్"- విను. మరింత విరామము తీసికొనుటలో నేనింత ఆశ్చర్యము పోవుటకు కారణము చెప్పమందువా. విను-అని. ద్వితీయపాద ద్విత్వ 'వ్వి' యత్యక్షరమైనచ్చినతీయనితినుబండారముగాంచినపుడు నోరూరు అనుభవమునుఅనుభవింప జేయుచున్నది. అందరికంటెముందు సుధేష్ణ చూపులే తగులొన్నవి. ప్రభూతాశ్చర్య- యనుటలో నర్థమిదియే గదా! ఇక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషుల సంగతి వేఱుగ జెప్పవలయునా ? మా నృపతి - మా-దీర్ఘము సాగదీసినకొలది స్వార్థము రంజితమగును. ఇతరుల సంగతెందుకు. మానృపతియువ్విళులూరు-ఇక నాగతేమిటని. చతుర్థపాదమందలి ద్విత్వ మ కారమునకు దీర్ఘ మ కారము యతి. భామా ! -అమ్మా తల్లీ నీకొక నమస్కారము. అని రెండు చేతులును జోడించిన రూపము దృశ్యమానమగును. ఆమె హృదయ భారమంతయు ఆ రెండక్షరములపై బడి దృఢమైన హృదయగత భావముల వెలార్చుచున్నవి. పల్కులింకేటికిన్ - నేననుకున్నట్టు జరుగుట తథ్యము. ఇంకేమియు చెప్పకుమని. సుధేష్ణాదేవి మొగమోట మెఱుగని మానవతి. చిన్నచిన్న వాక్యములతో వాక్యముల మధ్యవిరామ మధికమై పద్యము గతి విలంబిత మగుచు సుధేష్ణ హృదయావేగము. ఆవేగమున సరళముగా మాటాడలేని తనము స్పష్టమగుచున్నది. అద్భుతమునకే అద్భుత మనిపించు పద్యము.

2. వనితావేషము గల్గియున్నది చెల్వంబాడు చందంబుగా (1-231)

"పేడితనమును వనితారూపంబు నమర వాసవ సుతుడా మనుజాధీశునకు, సభాజనులకు దనుఁజూపి మంద సంచారమునన్ మెలంగిన గనుగొని తనయొద్ది వారలతో మత్స్య జనవిభుం డిట్లనియె."

వీర రౌద్రము కాని ఏట్టుల పద్యపు టోజస్సును తగ్గించుటకు కవి సుకుమార ప్రాసము 'న' వర్ణము నుపయోగించు చున్నాడు. మొదటి పాదము ద్వితీయ పాదపు మొదటి యక్షరము మీద విశ్రమించి. ద్వితీయ పాదము తృతీయ పాదపు ద్వితీయాక్షరము మీదను. తృతీయ పాదము చతుర్థపాద తృతీయాక్షరము మీద విశ్రమించుట లోని క్రమవిన్యాసమందు అర్థము క్రమ క్రమముగా విపులత్వము నొందుచున్నది. ప్రథమ పాద యక్షరము 'ల్వం' పురుషత్వముతో గాంభీర్యమును చాటుచున్నది. వేషము. వ్యక్తి వేరగుచున్నారు. వేషము స్త్రీ గతమైనదే. రూపు మాత్రముకాదు. స్త్రీకాదని నిర్ణయము రూపును బట్టి జూడగా మహానుభావుకతయు. నిర్దోషిత్వము. రాజసంబును మూడు విశేషణములు. వీనిచే ఒకానొక జగత్పూజ్యుడు ధ్వనించును. వేషము క్రీడార్థముకొఱకు. "మీరూహింపుడా యట్లగున్"- మీరు గమనించుడు. అటులే తోచును. తనకు తోచి నటులే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోచునని. ద్వితీయపాదము ర్దో-యత్యక్షరముమీద ఊనికనిలచి రోషము గూర్చి యాలోచింప చేయుచున్నది. తృతీయపాదము నందలి 'ఋ' వర్ణము నకు - త్వా - పూర్ణంబునకు యతి. చివరి పాదమున స్వరయతి పాటింపబడి ఆంతర్యమేమియో తెలిసికొన వలయునను ఆసక్తిని కలిగించుచున్నది. నిర్ధారణలో అద్భుతము చిత్రిత మగుట చిత్రము. పరుషాక్షర దీర్ఘ సమాసములు గామి. ఓజస్సు కొఅవడి అర్జునుడు దాల్చిన వనితవేషము వలెనున్నది. వృత్తము అర్థము సమత్వము నొందుచున్నది.

అభయార్థమును వ్యంజించు మత్తేభము

1. ప్రియ మక్షీణము నాకు నీ దెస మదిన్ భీతి ప్రీతి ప్రోద్వేగ సం (4-157)

బృహన్నల నర్జునుంగా నెఱింగి-

"నిన్నెఱుంగక యేనేమే ... జూడవే సనాథుడ నగుదున్ (4-151)

-అని ప్రార్థించుచున్న యుత్తరునకీ మత్తేభ మభయము నిచ్చుచున్నది. భీరుడైన యుత్తరు నాశ్వాసించుట.

కనుకనే మొదటి పాదమంతయు చిన్నపదములతో అర్జునున కతని యెడగల ప్రీతి భావమును వ్యక్తము జేయుటకే 'ప్రియ' పదముతో ప్రారంభమైనది. 'భీతి' లో 'భీ' యత్యక్షరము ఉత్తరుని లోని 'భీతి' కే భయముగొల్పునట్లున్నది. ద్వితీయ పాదము నందలి 'రక్ష' లో 'క్ష' యత్యక్షరము సంశయముల క్షాళనము చేయుచున్నది.

అర్జునునకు ఉత్తరుని యెడగల కరుణ, ఆర్ద్రతయే అతనికి అభయమిచ్చునట్లు పరికింపజేసినది. లఘు య కార ప్రాసము కరుణార్ద్ర శీతలమైన చిత్తవృత్తికి లక్షకము. అర్జునునకు ఉత్తరుని యెడగల భావమును వ్యంజించుచున్నది. "నిను నశ్వాశ్రితము జోకగాలియు రానీను"- అతడిచ్చిన అభయమును ద్రఢీకరించు చున్నది. ఆశ్వాసించుట గనుక చిన్నచిన్న పదములతో పదపదమునకు విరామ ముండుటచే గమనము విలంబితమై ఆర్ద్ర చిత్తమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యంజించును. చతుర్థపాదయతి దోః శ్రీలా-శత్రులయెడ చూపవలసిన నిర్లక్ష్యమును రూపించును.

వీరరస స్ఫోరకములైన మత్తేభములు

1. పటువేగంబగు శాతభల్లచయ సంపాతంబునన్ మింట మి (3-188)

విరాటరాజు సుశర్మమీదికి తన రథంబును తోలించగా నతడును నెదుర్కొని యిరువురు పోరిన విధము. వారు ప్రయోగించిన బాణభల్ల సమూహము ఒకదాని నొకటి యొఱసికొని మింటమంటలు ధగద్ధగద్ధగ- మని మెఱసె నట. శబ్దము చేతనే అర్థమన్వయింప బడుచున్నది. కోపము ఆకృతిబొంది నట్లున్నా రిరువురు. ఒకరినొకరు జయించవలెనను తీవ్రకాంక్షను మూర్ధన్య 'ట' కారము ప్రాసస్థానముననే గాక పద్యమందంతటను ఎడనెడ కన్పించుచు పెట పెటార్భాటములతో ప్రతిపాదించుచున్నది. మూడుపాదములందును యతి విరామము లేక వారిరువురి యందున్న సమాన శౌర్యోన్నతి వ్యంజించుచు చతుర్థ పాదమున జయాకాంక్ష- పరస్పర జయాకాంక్ష తీవ్రమై విశ్రమింప నీయక ప్రచండగతిని బోరించినది.

శౌర్యోన్నతి వీరరసానుభావము. పద్యము విలంబిత వృత్తియై సమగతిని పొందినది.

2. ప్రళయాంభోధర ముక్త సాంద్ర విసరత్పాషాణ వర్షంబు మి (5-84)

కర్ణార్జునుల యుద్ధము. ప్రథమ పాదమునందలి అలఘు ల కారము కాలతీవ్రతను - ంభోధర- బిందుపూర్వక మహాప్రాణ భ కారము మీది ఊనిక మేఘపు సాంద్రతను తెలుపుచున్నది. వర్షము కురియుటకు మునుపు మేఘములు నల్లగ. దట్టముగ చూపునకువ్రేగై యుండుట అనుభవైక వేద్యమే. అందును పాషాణ వర్షము కురియు మేఘము. కాలము ప్రళయము. అప్పటి వర్షము వినాశనమునకే. సౌభాగ్యమునకుకాదు. ప్రథమ పాదమంతయు మేఘపు తీరు నభినయించుచు బరువుగా సాగినది. రెండవపాదము నాతిసమాస దీర్ఘమై చిన్నపదజాలముతో మేఘమునుండి విడివడిన వర్షపు వేగమును చెఱచు గాలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యించుచు శిథిల జలదమగుచు ఉపమానముల సమర్థించుచున్నది. మూడు
గు పాదములందు నిబిడ బంధమునకు సడలింపు కలిగి జీమూత గాఢ
స్తీ పోగొట్టు మారుతమును వ్యంజించుచు పదములు తేలికమైనవి. పాదము
పూర్వార్థమున వర్షపు అధిదేవత కుమారుడు-అర్జునుని మేఘముతో పోల్చుట
సప్పదము. కర్ణుని శైలముతో పోల్చుట వజ్రకాయుడైన కర్ణునకు ఉచితము.
కొండమీద వర్షము కురిసినట్టు - ప్రతివీరుని విజృంభణలోని తీవ్రతను నిర్ల
క్ష్యము చేయుటకు ద్వితీయార్థము అర్జునుడు జీమూతమే. కర్ణుడు మారుతమ
గును. పద్యమంతటి మీద కర్ణుని యాధిక్యమే తోచును. అంభోధరము-
కురియుటకు సిద్ధముగా నున్న మేఘము. జీమూతము - కురియుచున్న
మేఘము. మొదటి దానిలోని సాంద్రత ద్వితీయమున లేదు. కనుకనే
మారుతము సునాయాసముగా దాని విరియించినది. గాలి వీచిన మేఘములు
చెదరుట లోకానుభవమే. విరాయతి స్థానములు భిన్నమై కర్ణార్జునుల వైరుధ్య
ము చాటుచున్నవి.

* * *

రౌద్రరస వ్యంజకములు

1. బలియుండా సొబగుండు భావభవ దర్పభ్రాంతుడై వచ్చిని (2-281)

నర్తనశాల చేరవచ్చిన కీచకునిపై భీముడు విజృంభించిన తీరు.
భీముని చేతనే ద్రౌపదికి చెప్పబడుచున్న విషయము. భీముని భావాను
గుణముగ పాదములు క్రమక్రమమున సాంద్రత నొందుచున్నవి. బలియుండు.
సొబగుండు. భావభవ దర్ప భ్రాంతుడు - కీచకునకు వేసినవిశేషణములు. సొబ
గును, భావభవదర్పభ్రాంతి బలమును నిర్వీర్యము చేయుచున్నవి. కనుకనే
-మూడును తేలికైన అక్షరములు పడుట. రెండవ పాదమున ద్రౌపది
యమున నున్న భీముడు. ఒక్కటే విశేషణము. నిశ్చల సర్వాంగత్వము.
ద్రౌపది గామి యాకులత బొందును. తదుపరి పద్యగమనము ఆవేగమును
గొని భీముని రౌద్రాకారము నభినయించుచున్నది. "సంక్షోభింపగాలేతు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'క' కు క్షకారము యతి. ఆకులత సంక్షోభముగా మారినది. గాలేతు- 'లే'యెత్తు దీర్ఘ మెంతగా సాగదీసినచో భీముడంత ఎత్తున లేచును. లేతు-అని కొంత విరామము. ఉద్వేగ మధికమై పలుకు వచ్చుట లేదు. ఒకవేళ వచ్చిన 'గట్టలుక'- అంత సాంద్రమైన పదము పడియుండెడిది కాదు. వచ్చుచున్న కీచకుని గాంచుచు నిశ్చలము నభినయించెను. భావోద్వేగమున్నది కాని శరీరగతము కాలేదు. పనిగట్టుకొని చేసిన సంయమన మిది. అందుకే సర్వాంగ నిశ్చలత. ద్రౌపది గాదని తెలిసి యాకులత కీచకుడు పొందినపుడు భీముడు లేచునట. లేచి గట్టలుకన- కోప భావమును ముఖమునందు ప్రస్ఫుటము జేయుచున్నాడు. ఆ యలుకను ప్రేక్షకుడు చూచుటకు కొంతవ్యవధి. తదుపరి ఉద్ధృతాకారముతో విజృంభించుట. పండుకొనినవాడు లేచుట, లేచి మీదికి దూకుట. ఆంగికాభినయము. 'ల' కార ప్రాసము సుకుమారమై వాగ్వ్యాపారమును సూచించును.

క్రమవర్ధమాన భావోద్వేగ మిందు వర్ణితము. సుషుప్తావస్థ, జాగ్రదవస్థ, కార్యావస్థ యను మూడవస్థల నిర్మాణము నందును క్రమవర్ధమానము.

2. నరనాథుండు ప్రమోద సంప దుదితోన్మాదంబుమై నిట్లనుం (5-247)

ఉత్తరుని విజయమును విని వినోదంబున కంకునితో జూదమాడుచు విరాటరాజు పలికిన తీరు హాస్యరస స్ఫోరకము.

" ... ...
బసులకు గూయిగాఁ జనియెఁ బాపడు; కౌరవసేన యేడ. యొం
టి సనుట యేడ. నాకిది కడింది విచారము పుట్టె. సైన్యముల్
వెసఁ జని తోడు గావలయు ... ... " (5-230)

పద్యము స్మరింపబడి ప్రస్తుత విషయము ఆభాసపాలగుచున్నది. ఉత్తరుని ప్రతాపము 'రేఫ' సాదృశ్య ముండక పోవుట లోని రహస్యము ప్రేక్షకు డెరుగును. కాని వక్త కు తెలియదు. అందుకని ఉత్తరుని పరాక్రమము ప్రౌఢముగా వర్ణితమై హాస్యస్ఫోరక మగుచున్నది. విరాటుని ప్రమోదము ఉన్మాదమైనది. న్మా-యత్యక్షరము 'న' కారము నామమాత్రమై 'మ' కారము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజృంభించి రథికుడుగా వెళ్ళిన యుత్తరుడు సారథి యగుటయు, సారథియైన బృహన్నల-అర్జునుడు రథికుడుగా విజృంభించుటను వ్యంజించును. 'బాహాబల' -హ కార దీర్ఘము విరాటుని మాటల డాంబికమును వ్యక్తము చేయుచు 'ఆహాహా'యని వ్యంగోక్తికి ఆలంబన మగుచున్నది. ధీర గంభీరగమనంబునకు బదులు కుంటి గుఱ్ఱపు గంతుల బోలి పద్యపు బిగువు ఎక్కడికక్కడ సడలి శిథిల బంధమగుచు హాస్యమునకు భాజనమగుచున్నది. పాపడు-కురుసేనయెడ-ఒంటిగా ననుట యెక్కడ - అని విలపించిన విరాటుడే "ఉత్తరు బాహాబల శౌర్యసారము లుదాత్తంబుల్ గదే"- అని యనుట ఉన్మాద ప్రలాపముల బోలి యున్నది.

గంభీరదివ్య గుణక్రియా వర్ణనము

హృదయాహ్లాది చతుర్థమూర్జిత కథోపేతంబు నానారసా ... (1-7)

ప్రథమార్ధము విరాట పర్వాది భారత ప్రశంస. తృతీయ పాదము తెనుగు బాసలో రచించ వలయునని. పెంపునన్- అని అనుట మూలభారతము కంటె ఉదాత్తముగను, నధికముగను నుండవలయునను తలంపు స్ఫురింప జేయ బడుచున్నది. ఆ పెంపు బుధుల సంతోషము నతిశయింప జేయునది గావలయు 'ద' కారప్రాసము సుకుమారమై మాధుర్యము నొనగూర్చుచు భారత సౌభాగ్య మును చాటుచున్నది. హృదయాహ్లాది, రసాభ్యుదయోల్లాసి, పదియేనింటి-త్రిపాదాది పదములు పంచాక్షర సమన్వితములై శ్రుతి సుభగత్వమునకు తోడ్పడుచున్నవి. రసాభ్యుదయోల్లాసి- ప్రథమ పాదాంతపదము ద్వితీయ పాదములో అయిదక్షముల మేరకు ప్రవహించి- కావ్యమంతటను అంతర్వాహినగా ప్రవహించు రసధర్మమును వెలార్చుచున్నది. పద్యము ఓజోమయము గాని దైనను మత్తేభ గాంభీర్యమును గోల్పోవలేదు. బుధ సంతోషంబు - అనుట రసజ్ఞులయిన సహృదయుల తలపింప జేయుచున్నది. కావ్యము నానారసాభ్యుదయోల్లాసి- తెనుగుబాస రచియింప బడుట. సహృదయుల సంతోష మతిశయించుట - మూడు ధర్మములు చెప్పబడి తిక్కన అభ్యుదయవాదిత్వమును చాటుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్తుతిరూప మత్తేభము

నవతా దూర పురాణతానుపగతా నానాత్వ సంశోభితా ... (4-275)
ఆశ్వాసాంత స్తుతిరూప పద్యము.

హరిహరనాథుని గుణ స్తవము. దీర్ఘ సమాస తత్సమపద భరితమై ఓజోగుణ మయత్వమై బంధ పటిష్ఠతను చాటుచున్నది. దీర్ఘాక్షర బహుళమై వాక్యవాక్యమున విరామ మధికమై విలంబిత గమనము ననుసరించినది. భక్తి హృదయము నుండి పుట్టి మాధుర్య ఉజ్జ్వలత్వమై మధుర నిర్భర బంధమగు చున్నది.

ప్రథమపాద త కార పునః పునరావృత్తిచే పద్యమునకు మాధుర్యము సంక్రమించుచున్నది. అట్లే ద్వితీయపాద ల కార త్రిరావృత్తి ప్రథమపాద స్వరయతి. అట్లే ద్వితీయ పాదమునందలి యతి తృతీయ పాదము బిందు పూర్వక బ కారయతి పద్యమునకు సొబగు చేకూర్చు చున్నది.

ప్రధానముగ మత్తేభమును వీర రసాదులందు వినియోగించు కొన్నను తిక్కనగారు తదితరము లందును సందర్భోచితముగా మత్తేభ ప్రయోగము గావించి కావ్య శిల్పమును నాట్య శిల్పముగా రూపించిరి.

* * *

చంపకమాల

1. ఇది ప్రకృతి చ్ఛందమున బుట్టినది. పాదమునకు 21 అక్షరములు గణములు : న జ భ జ జ జ ర. 10 అక్షరములమీద యతి.

సంస్కృత సాహిత్యమునం దప్రసిద్ధమైన చంపకమాల యాంధ్రసాహిత్యము నందత్యంత ప్రసిద్ధి వహించినది.

విచ్ఛేద వశమున పాదఖండములు తుల్యప్రమాణము లగుటచేతను, పాదము లందలి గురు లఘువుల విన్యాస సామంజస్యము వల్లను, చంపక

1. చూడు : ఛందః శిల్పము — డా॥ పాటిబండ మాధవశర్మగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాలా వృత్తపాదము మిక్కిలి సుఖముగఁ బ్రయోగింప దగియున్నది. 21 అక్షరములలో 14 లఘువు లయిన దీనిగతి మిగుల ద్రుతము. లఘ్వక్షర ప్రాయమైన ఈ వృత్తము యతను వాహిని యైన పట్టులందు-అనగా వీరరౌద్రాదులందు ప్రయోగింప దగియున్నది. సమాంతర వినివివిష్టములైన గుర్వక్షరములు చంపకమాలా ద్రుతగతియందు విలంబనము ఆధారము చేసికొని కొంత వరకు సామ్యము భాసింప జేయుటచేత ద్రుత్యభిముఖమైన సమగతిగల రత్యాది భావములందును, ఈ వృత్తము ప్రయోగింపదగియున్నది. లక్షణమును బట్టి చంపకమాల జ గణమయము. అనగా ద్రుతోత్ప్లుతగతి గలది. కాని పద ఘటనా వశమున జ గణములు స్థగితములై భ గణములు రూపుకట్టవచ్చును. అట్టి చంపకమాల ద్రుతావరోహణ గతి గలదియగును. ద్రుతియందు ఉత్ప్లుతి భాసించినచో వీరాదులు. అవరోహణము భాసించినచో శృంగారాదులు చంపకమాల నిర్వహింప గలదని భావింపవలయును.

రతి, ఉత్సాహము, క్రోధము, శోకము, హర్షము, ఆవేగము, సంభ్రమము ఔత్సుక్యము, భయము, ఉగ్రత- మున్నగు భావములు ఉత్కంఠావస్థ యందు చిత్త ద్రుతి హేతువులగును. కవిత్రయ మిట్టి భావముతోడనే చిత్తస్పంద త్వరను వ్యంజించ వలసిన పట్ల తఱచు చంపకమాలా వృత్తమును ప్రయోగించిరి. విరాటపర్వమున చంపకమాల వృత్తములు మొత్తము 131 కలవు.

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమాశ్వాసములలో 19, 30, 21, 23, 38.

* * *

రతిభావ స్ఫోరకములు

1. అనియని యుగ్గడించు, ధృతి యల్లల నాడినఁ దల్లడించుఁ బై (2-31)

ద్రౌపది యక్కజమైన చెల్వమున తగుల్కొన్న మనసు గలవాడై-

"... దీనిఁ బొందఁగాంచు ... యెట్టులొకో పడయువాఁడ" (2-30)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని యని పలవరించుచు. ధైర్యము చెడగా దల్లడించు - ఇందు ప్రతి వాక్యాంతమున 'ఇంచు' పదము పద్యమునకు సుకుమారత్వము నాపాదించుచు పలుమార్లావృత్త మగుటచేత హాస్య భాజన మగుచున్నది. మనోజవికారవ గ్నుని పరితాప పరాకాష్ఠ ఇందు వర్ణితము. పరస్త్రీయెడ గలిగిన రతిభావన యగుటచే అనౌచిత్య కారణమున వాని చేష్టలకు సానుభూతికి బదులుగ హాస్య మొదవుచున్నది. వ్యభిచారి భావవర్ణన మగుటచే క్షణక్షణ వికారమును సూచించుటకు ద్రుతగమనముగల ఈ పద్యము చక్కని యాధారము. రతిభావన సుకుమారత్వమును 'ఇంచు' ప్రత్యయము వెలార్చుచు జ గణమునందలి విఱుపు చేత ఉత్ప్లుతి భాసింపక మొదటి మూడు పాదములందు భ గణములు భాసించి సాధారణమై ప్రతిపాదము రెండవ పాదము ద్వితీయాక్షరము మీది విరామము భావభావమునకు నడుమ నతని నిట్టూర్పుల విలంబనము సూచించును. క్రమ వర్ధమాన మగుచున్న రతిభావ తీవ్రతకు సాదృశ్యముగా పద్యము ద్రుతగతిని నడచినది. నాల్గవపాదమునందలి జ గణములు రతిభావ దీర్ఘీకరణను తోపంచుచున్నవి.

2. కమలవనంబు పొంత నునుగాడ్పొక యించుక యాదరించు జీ (2-303)

కీచకుని విరహతాప వర్ణనము. తీగతీగకు. పరుగిడు తుమ్మెద గతిని వ్యంజించుచు దీర్ఘాక్షరములు బహువిరళములై పద్యగమనము హెచ్చినది. పరుషాక్షరము లెడనెడ నున్నను వానికి పూర్వము అను-స్వారము నిలచి పౌరుష్య స్థానమున దైన్యమును ధ్వనించుచున్నవి. వాక్యములును దీర్ఘములై అసమాపక క్రియా బాహుళ్యముచే సిద్ధించని మనోరథము, దాని తమకమ్మును. అవిశ్రాంతిని సూచించుచున్నవి. చూపరుల కనిష్ఠ చేష్టయగుటచే విరహతాప మంతయు నాభాస పాలగుచున్నది.

3. లలిత తనూ విలాసముల లజ్జకతంబునఁ జేసి మున్నువి (5-398)

వధూవరులు తలంబ్రాలు పోసికొనునెడల లజ్జవలన మొదట మందగించుట, తదుపరి కొంత చొరవ వలన ఒకరినొకరు మించిపోవలయునను నుత్సు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కత ఏ విధముగ వారిని త్వరపెట్టునో పద్యగమనమే చాటుచున్నది. ల కారము ప్రాసస్థానము నందే గాక పద్యము నందంతటను పలుమార్లా వృత్తమై వాలు చూపుల లాలిత్యమును ప్రకాశము చేయుచున్నది. ప్రథమపాద ద్వితీయగణము జగణము గురువుమీాద విశ్రమించుటచే తనువు యొక్క విలాస ముద్దీపిత మైనది. శృంగార రసాలంబన విభావమైన ఉత్తరాభిమన్యులు తలబ్రాలు పోసి కొనుట రతిభావన కుద్దీపనము. మృదు రచన యతి ప్రాస గణ విరళత్వముచే భాసించి భావమార్దవమును వ్యంజించును.

వీరరసస్ఫోరకములు

1. అతి రభసంబుమై నడరి యాతనిఁబట్టి సుశర్మ పెల్చనా (3-202)

సుశర్మ విరాటరాజును బంధించి తన రథంబున నిడుకొని పెల్చనా ర్చెను. పెల్చనార్చుట-అమర్షము. వీరరసానుభావము. పెల్చనార్చె-ప్రథమ పాదాంత పదము ద్వితీయపాద ప్రారంభాక్షరముపై విశ్రమించి తదుపరి కార్య మునకు సిద్ధమగుచున్నది. ఇందు జరిగిన కార్యములు నాలుగు.

పెల్చనార్చుట - విజయ దుందుభు లొక్కట మ్రోగుట - క్రమవర్ధమాన ద్రుతగతి. తృతీయ పాద ప్రారంభము 'ద్రుతగతి'- నాలుగు లఘువుల పద మేర్పడి. తమరాజు పట్టుబడినంతనే తమకు దిక్కులేదని దిక్కుతోచక సైని కులు భయమున బాఱిన ద్రుతగతి సమర్థింపబడుచున్నది. దుందుభుల్- శబ్ద మాత్రముచే దుందుభి శబ్దముల నభినయించుచున్నది. త వర్ణప్రాసము ఒక్క క్షణములో జరిగిన యా కార్యత్వరను ప్రకాశింప జేయును. విరాటరాజు సైని కుల భయము సుశర్మ కుత్సాహప్రాయ మైనది. ఉత్సాహము వీరరస స్థాయి భావము. విక్రమోద్ధతి- ఔత్సుక్యాతిశయమును, మహోద్ధతిన్- ఆనందాతిశయపు టున్నతిని మో- హో లందలి ఆరోహణగతి నిరూపించును. ప్రథమార్థ పాద ములందును యతి విరామము లొక్కపై సుశర్మ ఆర్చుట-విరాటుని బట్టుబ- యను కార్యము లతి స్వల్పవ్యవధిలోజరిగి అర్థస్పష్టత గలిగి పాదములు సమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గతిలో నడచినవి. ద్వితీయార్థము నందలి రెండు పాదములు విరామయతి స్థానములు భిన్నములై అస్తవ్యస్తముగా మ్రోగిన దుందుభులు, దిక్కుతోచక పరుగిడిన సైనికుల యసమగతిని నిరూపించుచున్నవి. రథంబు, యశేషబలంబు, జ గణోత్ప్లుతి చక్కగ భాసించినది. విరోధిపక్షముల కలకలమును ధ్వనించును. చివరి పాదమున యతిమీద విరిగి వికలస్వాంతులైన సైనికులు గంతువేసిన విధముగ సంతోష మభివ్యక్త మగుచున్నది.

2. కురుపతి భీష్మ కర్ణ కృప కుంభజ ముఖ్యులు మత్సముద్యమ (4-11)

ఉత్తరుడు డాంబికపు పలుకులు పలుకుచున్నను అవి భావిని సూచించుచున్నవి. పార్థుడను బుద్ధి గలుగగ- పార్థు. భగణము భాసించి యాతని ప్రత్యేకతను చాటుచున్నది. వచ్చినవాడు ఫల్గుణుడు - పద్యమును తాకుచున్నది. ఉత్తరుడు దలంచినది రథికుని పార్థుడనుకొన వలయునని. కౌరవులు దలంచినది అప్పటి రథికుని ఫల్గుణుడనియే. యుద్ధభూమియందు పార్థుడు నిర్ణయింపబడుట. బసులఁ గ్రమ్మఱ దెచ్చుట - ఉత్తరుడు మెప్పుబడయుట - భావిలో జరుగు సత్యములే. సామాన్యుని స్వాతిశయము పొడగట్టుచున్నది. లోకములో మేటివీరులుగా పరిగణింప బడుచున్నవారిని తలంచుచు తామంతటి వారుగా ఖ్యాతి వహించవలెనని వారిలో నున్న యభిలాష నెరవేరినట్లు భావించుట సహజము. ప్రథమపాద జ గణమును విరిచి 'భీష్మ'ను వేఱుచేసి పలుకుట-భీష్ముని ప్రాధాన్యమును కురుసైన్యమును గాంచి ఉత్తరుడు భీతినొంది "భీష్మద్రోణ కృపాది ధన్వినికరా భీలంబు ..." ను తాకుచున్నది. డాంబికములు పలుకువాడు విశ్రమణ, విరామము లెఱుగక యేకధాటిగా ఊకదంపుడుగా ఉపన్యాసమిచ్చునని. అట్టి ద్రుతగతిని తోపింపజేయుచున్నది. మత్సముద్యమ స్ఫురణము కారముపై ఊనికపడి యుత్తరుని సముద్యమ స్ఫురణ నతిశయింప జేయుచున్నది. భీష్మ, కర్ణ, కుంభజ మీద ఊనికపడివారి ప్రాధాన్యమును ప్రకటించుచున్నది. కురుపతి, కృపులపై ఊనిక లేకపోవుటయు సార్థకమే. కురుపతి భీష్మాదుల మీద ఆధారపడినవాడు. కృపుని కన్నమిన్న ద్రోణుడుండుటచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నతడు భాసించుట లేదు. ప్రథమపాదము నందలి బిగింపు క్రమేణ తగ్గి ఉత్తరునిలో క్రమక్రమముగ సన్నగిలిన ధైర్యము సూచితమగును.

3. గుణమున లస్తకంబునను గోటి యుగంబునఁ గేలఁ దారథీ (5-30)

అర్జునుడు కౌరవసేన నుఱుమాడినతీరు. కౌరవ ప్రముఖులును వివిధ వీర యోధ వీర నిచయంబును నొక్కటఁ గరటి ఘటాఘోటక దట్ట రథ యోధ పదాది వితత సంరంభ శుంభత్సేనా సమూహ సంహితంబుగా దోఁచి నడచిన- అట్టియెడ నుద్భటహాసోల్లాస భాసుర ముఖుండగుచు శతముఖ తనయుండు- గుణము నుండి, లస్తకము నుండి, గోటియుగము నుండి, కేల నుండి, సూర్య మండలము నుండి ప్రసారమైన తీక్ష్ణ కిరణ ప్రసారము బోలి అర్జునుడొక్కడు అన్నివైపులనుండి క్రమ్ముకొని వచ్చిన శత్రుసైన్యమును గప్పునట్లు బాణ ప్రసారము గావించి, రోదసీ కుహర కర్పరము బగులునట్లు గుణధ్వనిని చేసెను. ఒక్కమాత్రన వితతప్రసార నిబిడాత్యగ్రస్త సంతానముల్- సూర్యకిరణ ప్రసారము లోక ముఖమునుండి గాక వృత్తాకారమున నగును. అర్జునుడును అభిముఖముగనున్న వారిపై మాత్రమేగాక అన్నివైపులనుండి గ్రమ్ముకొని వచ్చు శత్రువుల నుఱుమాడుచున్నాడు. పద్యమున మొదటి రెండుపాదముల 'ణము' ద్విప్రాసము. 'ణన' ద్విప్రాసము తృతీయ చతుర్థపాదములందు పాటింపబడి విజృంభించిన అర్జునుని భీషణ స్వరూపము ప్రథమార్థము. గాండీవ గుణక్వణనము ధ్వనిని 'ణన' అక్షరములు శబ్దించుచున్నవి. భయంకర సౌందర్యము ద్విప్రాసచే ధ్వనింప బడుచున్నది. ప్రథమార్థమున కారణము. ద్వితీయార్థమున కార్యము చెప్పబడి కారణకార్య సమన్వయము కుదిరి- అర్జునుని సామర్థ్యము నిరూపిత మగుచున్నది. రేఫ వృత్త్యను ప్రాసము వృత్తాకారమున ప్రసారిత మగుచున్న శరజాల వేగమును ధ్వనించు 'రయ్' మను శబ్దము ధ్వనించుచున్నది. క్రీడాస్థలమునందు స్వేచ్ఛావిహార మొనర్చు క్రీడాకారుని విలాస విక్రమముల తలపింప జేయుచున్నది. ఉద్భట హాసోల్లాస భాసుర ముఖుండయిన అర్జునుని విక్రమము మాత్రమే వర్ణితమగుటచే పాఠకులను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్సాహ పూరితులజేసి వినోదమున కాకరమైనది. కర్పర శబ్దము- జ గణము ఉత్పత్తి శత్రు సంహారమునందలి ఉత్సుకత, క్వణనము నందలి ధ్వనినే ద్విప్రాసము చేత భాసించెను. భీషణ మార్గణ-భీ, మా గురువులు పాదాంతము నిలచి అర్జునుడు శరముల సంధించిన విధమును, విడిచిన విధమును వ్యక్తముచేయుచునతని విలువిద్యా నిపుణత్వమును చాటుచున్నవి.

* * *

శోకభావ వ్యంజితములు

1. ఇది కడు ముద్దరాలు, పనులేమియుఁ జేయగ నేర, దెంతయున్ (1-103)

ధర్మనందను డనుజులను నెవ్వరేవిధమున విరటుని కొలువున మెలగ గలవారని ప్రశ్నించుచు వారికట్టి స్థితి సంభవించినందుకు చింతించుచు ద్రౌపది గాంచి ఇట్లుపలికెను. ద్రౌపదిపైగల యనురాగము, కరుణ, అట్టిస్థితిని పొంద వలసి వచ్చినందున దుఃఖము ఇందుప్రస్ఫుట మగుచున్నవి. మేరు గంభీర ధీరుడైన యుధిష్ఠిరుడు - అక్కటా - యని విలపించుట హృదయ విదారకము. ప్రాసాక్షరమైన ద కారమే పద్యమం దంతటను పునః పునరావృత్తమై మాధుర్యగుణమును ప్రసాదించుచున్నది. అక్కటా-యను దీర్ఘము ఎడతెగని సంతాపమును అభినయించుచున్నది. యత్యక్షరములు ఊనికలేనివై ద్రౌపదీ సౌకుమార్యమును, వ్యక్త సున్నిత హృదయ పరితాపమును వ్యంజించుచున్నది. పద్యము సరళబాహుళ్యమై కాఠిన్యత లేక అలతి యలతి వాక్యముల పొంగులు వారి వచ్చుచున్న దుఃఖపు టలల గమనము ద్రుతమైనది. జ గణములందువిరుపు గలిగి ధర్మజుని గాద్గద్యము నభినయించునది పోలెయున్నది.

2. మగలకు మేటియైన బలమర్దన నందనుఁ బేడిఁ జేయగా (2-207)

వంటశాల యందు నిశాసమయమున నిదురించుచున్న భీముని చెంతజేరి తన పరాభవముజెప్పి, పరాభవమునకు ప్రత్యక్ష ప్రతీకారము తీర్చుకొనుట కవకాశములేని తమ దుర్దశ దలంచిపొగలుచు అర్జునుని దలంచి దుఃఖితయై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది పలుకులివి. నిస్సహాయ స్థితిలో యిక్కట్టుల దలంచి బ్రిహ్మను తిట్టుట లోకసామాన్యము. అదే ద్రౌపది చేసినది. దూఱుదు, వందుదు, తల ప్రోయుదు- 'దు' అంతములైన క్రియలు ద్రౌపది నిర్దుష్ట చర్యను అభినయించు చున్నవి. 'నిద్దురవస్థ' - ద్దు - ద్విత్వ ద కారము అవస్థ కాఠిన్యను ప్రకటిత మొనర్చును. యెన్నడో - తృతీయ పాదాంత ఓత్వ దీర్ఘ కాకువు స్వరము అస హనమును వ్యంజించును. ఏమిసేయుదున్ - చ కార స్థానమున స కారముకుదిరి ద్రౌపది నిస్సహాయత్వమును ధ్వనించుచు సారూప్యము నొందుచున్నది. ద్రౌపది చిత్తము నందలి ఆవేగము నభినయించుచు పద్యము ద్రుతగతి నందినది.

• • •

హర్షభావ చిత్తోద్వేగము

మనము కలంకదేఱె. రిపు మర్దన విక్రమ యెక్కుతేరు. నీ (4-154)

అర్జునునిచే సమాలింగితుడైన ఉత్తరుని హర్షపు పలుకులు. ప్రథమ చతుర్థ పాదములు చిన్నచిన్న వాక్యములచే తేట పదములచే కాఠిన్యతలేక అర్థ సౌలభ్యము గలవియై మాధుర్యోపేతము లైనవి. ద్వితీయ తృతీయపాదములు ఊనికగల పదములచే దీర్ఘ సమాసములతో ఓజోమయము లగుచు, అర్జునుని అండ ఉత్తరున కెంత ధీరత్వము నొనగూర్చినదో తెల్లమగుచున్నది. ప్రథమ తృతీయ పాదముల 'నమ' ద్విప్రాసము తేలిక హర్షోల్లసితుడైన ఉత్తరుని మన మును, ద్వితీయ చతుర్థ పాదముల న భల ఊనిక ద్విప్రాసము కుంతీతనయు సహాయమున అతడుపొందిన అఖండిత శౌర్యమహోన్నతత్వము చాటుచున్నది. క్రొమ్ము, లెమ్ము, అదల్పు, మరల్పు- పదములు శ్రుతి సుభగత్వమును గూర్చుచు ఉత్సాహాతిశయమున ఉఱకలు వేయు ఉత్తరుని మనోగతి ననుసరిం చుచు ద్రుతగతిని పొందినవి. బలాఢ్యుల ప్రాపు ఎంత భీరులనైనను ధీరుల జేయుట, ధీరులు గాదలంచి తదనుగతముగ సంచరించుట లోకసామాన్యమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అహంభావ స్ఫోరకము

వలవదు రోయఁబాండవుల, వారొక యూఱటలేని త్రిమ్మటన్ (3-96)

"వివిధ ధుర్నిరూప వేషముల్ గైకొని ... ...
... నెల్లి నేటిలోన నెఱుగఁ బడరె" ... (3-94)

అనిపలికిన కర్ణుని మాటలువిని దుశ్శాసను డనిన మాటలు. రోయ-ఆరోహణము నందుకొనుట- పాండవుల వెదకుట ఎంత అనవసరమో ఓత్వదీర్ఘ కాకువులచే ధ్వనించుచున్నది. తృతీయ పాదమునందుదప్ప నన్నింటియందును ద్విప్రాసము పాటింపబడి ఊనికలేనిదై దుశ్శాసనుని నిర్లక్ష్య భావము నభినయించుచున్నది. ద్వితీయ పాదము లోనుండి తృతీయపాదము పుట్టుకొని వచ్చినట్లున్నది. మొదటి రెండు పాదములు పాండవులు మరణించి యుందురని చెప్పునవి. కనుక తేలిక పద ఘటితమైనవి. చివరి రెండుపాదములు దుర్యోధనుని రాజ్యము నేలుకొనుమని అధికారపు టహంకారము బరువును పొందినవి, రాజ్యమపుడే వారి వశమైనట్లు. • • •

వ్యంగ్యోక్తిలో నాందోళనము

వెరవరి గాక వీడు కురువీరులకుం బొడసూపువాడె. య (4-91)

ద్రోణాచార్యులప్పుడు అర్జును నెఱింగినవాడు గావున నతనికి నజ్ఞాతవాస సమయ భంగంబగునో అను భయంబున సురనదీ సూను వదనంబు వీక్షించి సన్నవాఱ నిట్లనియె.

భీతిలేకరిపుల కగుపడుచున్నాడు. అహంకారముతో సమయ భంగమును తలంపడుమూర్తి - సురపతి యట్లు - అనియనుటలో నత దర్జునుడని భీష్మున కెఱుక పఱచుట. భయములేక కురువీరులతో పోరదలంచుట. అహంకారము దప్ప తనశక్తి కొలది నాలోచించుటలేదు. మూర్తివిశేషమున దేవేంద్రుని బోలినవాడని -దుర్యోధనాదులకు రేఫప్రాసము కాఠిన్యము నభినయించుచున్నది, కాని తీవ్రతలేదు. విరామ యతి స్థానములు అన్యోన్యత గలవై పద్యమునకు సమభావమును కూర్చుచున్నవి. • • •

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దైన్యభావాత్మకము

అనమున మూదెఱుంగక మహాగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం (5-234)

ఉత్తరుడు కురుసైన్యము నెదుర్కొన బోయెనని విరాటుడు చింతిల్లుట ప్రథమ పాదమునుండి ద్వితీయ పాదములో "బసులకుఁ గూయిగాఁ జనియె"- వరకు ఏక వాక్యము. ఉత్తరునకు సంబంధించినది. మహాగ్రహ - జ గణ స్వభావము చేత అతిశయమైన ఉత్తరుని కోపము 'గడంగి' కౌరవసేన నెదుర్కొనుటకు సంసిద్ధుని గావించినది. చెచ్చెర - ఆమ్రేడిత పదము - విలంబిత పూర్వని శీఘ్రి గమనమును చాటుచున్నది. "బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపడు"- పదాతి సరళములు విరాటుని వాత్సల్యతను ధ్వనించుచు. దుష్కర కార్యమునకు దగు పారుష్యము ఉత్తరునిలో లేని విషయమును సమర్థించుచున్నవి. కౌరవసేన యేడ ? హ్రస్వాంతమై ఊనిక డ కారము మీద పడి సేన బరువును తెలుపుచున్నది. ప్రథమపాదము దక్క తరువాతి పాదముల వాక్యము లన్నియు ఖండ ఖండములుగా నుండి పుత్రుని యాపద దలంచిన తండ్రి చిత్తోద్వేగమును వ్యంజించుచు సర్వగాద్గద్యము నభినయించు చున్నది. విరాటుని హృదయారాటము పద్యమును ద్రుతగతిని నడపి సందర్భోచితముగా నున్నవి. కౌరవసేనతో పోరాడుట- అన్న మహామహులకే బ్రతికి బట్టకట్టుట కల్ల. అట్టిది పాపడైన ఉత్తరుడెట్లు మరలి వచ్చునని ? అందివచ్చిన పుత్రుడాపదలో చిక్కుకొనుట హృదయ విదారకమైన విషయమే గదా ? పాపడు వీరత్వ స్థాయిలో పసివాడు. అల్పత్వము పిరికితనమునే సూచించును. కూయి -శుద్ధ దేశీయపదము. స కార ప్రాసము ఊనిక లేనిదై కుమారుని ఆదుకొన వలయునను త్వర భావమును ధ్వనించుచు పద్యమునకు ద్రుత గమనము నిచ్చినది.

• • •

అపహేళనాత్మకము

కురుపతి భీష్మ కర్ణ కృప కుంభజ ముఖ్య మహోగ్ర యోధ వీ (5-249)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యము నందంతటను రెండే వాక్యములు. చతుర్థ పాదములో "నచ్చెరువు గల్గునే"- వరకు మొదటి వాక్యము. "బ్రిసిద్ధికి నెక్కడె యాతడొక్కడున్"- రెండవ వాక్యము. రేఫ ప్రాసము దుర్భేద్యమైన కురుసేన పారుష్యమును చాటుచున్నది. ప్రథమ పాదము దీర్ఘ సమాసమై, నిబిడ బంధమై ఉత్తరుడాదిగా గల పసియోధుల కది చూడ గూడ నలవికాని దగుచున్నది. ప్రథమ పాదమందలి నిబిడత్వము ద్వితీయాదులందు కొంత సడలి చతుర్థపాదమున పదములు వేరువేరై ఉత్తరుడు యుద్ధభూమిని పరుగిడిన తీరును వ్యంజించుచు పద్యార్థమున హేళన ధ్వనించుచున్నది. "భీష్మ, ద్రోణ" పద్యము స్ఫురింప జేయబడి, సైన్యము గాంచి భీతిల్లిన తీరు మొదటి పాదమునందును, "అకృతాస్త్రుడ, బాలుడ"- పద్యము రెండవ పాదమునను, "ప్రాణముల్ దీపనమునువినవే బృహన్నలా"- మూడవపాదమునను, "ధరణికి లంఘించి వెసం బురిదెసకును లజ్జవీడి, బోవం బాఱెన్"- చతుర్థపాదమున తలపింపబడి- విరాటుడు ఉత్తరుని పొగడిన తీరు అవహేళన భాజనమగుచున్నది.

* * *

రౌద్రరసవ్యంజకము

వికృతపు జావు సంప మది వేడుక పుట్టిన గిట్టిపట్టి మ ... (2-353)

ద్రౌపదిని పరాభవించిన కీచకుని నర్తశాలయందు రహస్య విధానమున వధించుటతో తృప్తి దీరక చేసిన క్రూరకార్యమీ పద్యార్థము. పల్లవ ప్రసూన ఫలభరితంబగు మ్రాను మత్తేభముచే గూల్చబడినట్లు కీచకుడు కూలగా "వికృతపు, జావు సంప మది వేడుక పుట్టిన గిట్టిపట్టి"- వికృతపు, జావు - జగతిలో నెవ్వరును జంపని విధముగా సంపవలయునని వేడుక గలిగినదట భీమునకు వధించుట అనునది క్రీడను బోలినది.

దుష్టుడైన కీచకుని మరణము వేడుకయే. కనుకనే అతని చంపుటనునది భీమునకు క్రీడా ప్రాయమైనది. శిరమును, కరములను, పాదములను శరీరములోనికి తుఱుముటకు వాటిని నుగ్గుగా జేసి తదుపరి తుఱిమి నించిన క్రింతల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్తిని చేసి అంతటితో తనివి దీరక భూమిమీద చదిపి చక్కగా ముద్దజేసె నట. ఆడుటకు చక్కని బంతిని తయారుచేసి కొన్నాడు. పాఠకుడు ప్రేక్షక స్థానీయుడై రంగము మీద జరుగుచున్న కార్యము నాసక్తితో తిలకించు నటు లున్నది. అవయవములు నుగ్గుచేయుట, మేనిలోనికి జొప్పించుట, తదుపరిముద్ద యగుటకు భూమి మీద చదుపుట - మూడు కార్యములు జరిగినవి. భీముని యీ చేష్టితము చివరకు కవికి గూడ దుష్టమైనది. కనుకనే దుష్టుడై యనుట. కవి ప్రేక్షక స్థానీయుడు. పుట్టి, గిట్టి, పట్టి- ద్విరుక్త టకారము భీముని దృఢ భావోద్వేగమును సూచించును. క కార పరుషాక్షర ప్రాసము భీముని కర్కశ రూపమునకు ప్రతిరూపము. అన్ని పాదముల యందును విరామయతి స్థానము లొక్కటియై భయంకర కార్యమునైనను నొక క్రమమున జరిపించి పద్యము నకు సమ ద్రుతగతిని గూర్చినవి. ప్రతిపాదము తరువాతి పాదములోనికి జొర బడి ఏకవాక్యమై సర్వావయవముల నిబిడీ కృతము గావించు కొనిన కీచకుని శవపు చక్కని ముద్దను పోలియున్నది.

* * *

కథనాత్మకము

ఇది యొక పెద్ద గట్టిమొన, యీ మొనముందట గోగణంబుతో (4-245)

పసేన వ్యూహ నిర్మాణమును అర్జును డుత్తరున కెఱుక పఱచుట. ఇది, యది, య/ల్లదే- పాదారంభ పదములు సేన వ్యాపించియున్న భూభాగపు మేరను సూచించుచున్నవి. ఉత్తరుడు ఆదిలోననే భీతిల్లినవాడు గనుక, భీతిని గొల్పునట్లు దీర సమాస, పారుష్య పదజాలమును వాడిన అతడు మరింత భీతి నొందవచ్చును, కనుకనే అర్జునుడు వివరించుటలో సుకుమార పద్ధతి నవలం బించెను. వృథాభిమాన దుర్మద బహుభాషి"- దుర్యోధనునకు వాడిన విశేష ణము. తద్వ్యతిరేకమును మిగిలిన పద్యము చాటుచు అర్జునుని సరళమితభాషి త్వము నభినయించుచు, ఖండ ఖండములైన వాక్యములు గుంపులు గుంపులుగా విభాగించి తీర్చిన కౌరవసేనను రూపించుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్తవృత్తి స్పందముల భావోద్వేగములనే గాక, కథాకథన చంపకము ఆయాస రహితముగ నభివ్యక్తము చేయుట కనువగు ద్రుత గమనము నలవరచుకొని సార్థకమై నిలచినది. ఉద్వేగ భావ ప్రకటనములు రసస్ఫోరకములు. పాఠకుని రసానంద లోలుని చేసిన కావ్యార్థమే ప్రత్యక్షీకరణము. కావ్యము ప్రత్యక్షీకరణము నొందిన నాటకీయ మగుటయే.

చంపకమాల యందలి గణముల నిర్మాణమే జరజర జారుచున్న ధ్వనుల నభినయించుచు ద్రుతగమనము సార్థకమైనది.

* * *

ఉత్పలమాల

ఇది కృతి ఛ్ఛందమున బుట్టినది. పాదమునకు 20 అక్షరములు.

గణములు : భ ర న భ భ ర వ. 9 అక్షరముల మీద యతి.

ఇరువది అక్షరములలో నెనిమిది గురువులు, పండ్రెండు లఘువులు గల యుత్పలమాల పాదము మధ్యగతి గలదని చెప్పవచ్చును. లక్షణమును బట్టి భ గణ బహుళము గనుక అవరోహణము గలది. అనగా ప్రసాద మాధుర్య వ్యంజకమైన గమనము గలది.

భ గణమును స్థగితము గావించి యుత్పలమున జ గణమును భాసింప జేసినచో ఉత్ప్లుతి యుత్పన్నమై వీర రౌద్ర రసముల నిర్వహణము కూడ సాధ్యమగును. ఉత్పలమాల యను నామము ఈ వృత్తము సుకుమారార్థముల యందే వినియోగింప దగినదన్న భావము గలిగించుచున్నది. కవిత్రియము ఉత్పలమాలను నానా రసములందు ప్రయోగించి యున్నారు. భిన్న రసము లందు ప్రయుక్తము లయిన యుత్పలములందు పద్యవ్యవస్థావశమున భిన్న గతులను వారు భాసింప జేసిరని పరిశీలించి గుర్తింపవచ్చును. శాస్త్ర విహితమైన యక్షర పరంపరాక్రమము ననువర్తించుచు కవులు ఆయక్షర సమూహనము భిన్నవిధముల గావించి యొకే వృత్తమున భిన్నగతులు భాసింప జేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిన్న రసముల నిర్వహణమున దగిన సామర్థ్యమును ఆధానము చేయుట ఇతర వృత్తములందువలె ఉత్పలమునందును గుర్తింపదగి యున్నది.

సుకుమారమైన యవరోహణము సుష్ఠుగా భాసించునట్టి యక్షరముల కూర్పుగల యుత్పలము శృంగారాది మధుర రసములందు యోగ్యమై యుండును. జ గణ స గణములు భాసించు ఉత్పలగతి యందు కాంత్యౌదార్య గుణములు వ్యక్తములైన యట్టి కూర్పు ఉత్సాహ హర్ష క్రోధావేగాదులందు దీప్త భావములందు యోగ్యమై యుండును. నానారస వ్యంజకము లగునట్లు ఉత్పలములను నిర్మించుట యందు కవిత్రయ మీ శిల్పమార్గమునే యనుసరించిరి.[1]

విరాటపర్వము నందలి ఉత్పలమాలల సంఖ్య 149. ప్రథమాశ్వాసమున 32, ద్వితీయాశ్వాసమున 42, తృతీయాశ్వాసమున 29, చతుర్థాశ్వాసమున 18, పంచమాశ్వాసమున 28.

శ్రీయన గౌరినా బరగు చెల్వకు జిత్తము పల్లవింప ... (1-1)
అథర్వణవేద ముఖంబగు మ గణము వసుమతీ దేవతాకంబు గాన
శివప్రదంబు. (అప్పకవి).

కనుక నన్నయగారు "శ్రీవాణీ గిరిజాశ్చిరాయ"-మ గణ ప్రారంభమైన శార్దూలమును రచించెను. తిక్కనగారి విరాటపర్వము భ గణమాది గణముగల ఉత్పలమాలతో ప్రారంభమయినది. భ గణము ఉత్తరదిశ నివాసస్థలము గలది. విరాటపర్వమున ఉత్తరదిశకు ప్రాధాన్య మెక్కువ. సాధారణముగ పరేతభూమి ఉత్తరదిశయందే యుండును. పాండవులు విరాటనగరమున నజ్ఞాతమును గడుపనెంచి నగరప్రవేశమునకు పూర్వము వారు ఉత్తరదిశయందుగల స్మశానమునందు వారి అజ్ఞాతమున కతి ప్రతిబంధకమైన ఆయుధముల నిక్షిప్తము గావించిరి. తృతీయాశ్వాసమునందును ఉపకీచకులు ద్రౌపదిని కీచకుని శరీరముతో బంధించుకొని పరేతభూమికి గొనిపోగా భీముడు వెళ్ళి ఉపకీచకుల వధించి యామెను బంధవిముక్తను గావించెను. చతుర్థాశ్వాసము, పంచమాశ్వా

1. చూడు : భారతమునందలి ఛందశ్శిల్పము - డా॥ పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సము ముప్పాతిక వరకు కథ ఉత్తరదిశనే జరిగినది. పాండవుల అజ్ఞాతవాస ప్రారంభాంతములు రెండును ఉత్తరదిశ యందే జరిగినవి. కనుకనే తిక్కన ఉత్తరదిశ నివాసముగల భ గణ ఆదివృత్తముతో ప్రారంభించెను. అధిపతి జాబిల్లి గాన ధనప్రదంబు. ఫలము ధనహేమ మణివస్త్రపశుతనూజ పరిజనాద్యాది సంప్రాప్తి. ప్రకాశులైన పాండునందనులు శమీవృక్ష నిక్షిప్తములై సమస్త సాధనంబులను పూజాపూర్వకముగా దెచ్చికొని యుపప్లావ్యమున వసించిరి. వాసుదేవుండు వారిం జూడనేతెంచి-

లలిత మణిమయ విభూషణ
ములు రుచిరాంబరములును బ్రిమోద మెదల ని
ట్టలముగ హరి గుంతీ పు
త్రుల కెల్లను నిచ్చి పిదప ద్రోవది కిచ్చెన్ ... (5-378)

ఇట్లుగట్టనిచ్చి వేలువేల రథ, కరి, తురగ దాసదాసీ జనంబుల నొసంగి పద్మనాభుండు పాండవులు దానునుం గలసి సంతసంబున నలరారుచుండి - వనవాస అజ్ఞాతవాసంబుల పాండవులు గోల్పోయిన ఐశ్వర్యమంతయు తుదిని భగణము[1] ప్రాప్తింప జేసినది.

---

1. భ గణ లక్షణము.

సీ॥ ప్రథమాక్షరము ద్విమాత్రము కాపిలము
గోత్ర ముత్తరం బిరవు మహోరగంబు
యోని మృగోక్షంబు లుడురాసు లుశనడు
ఖచర మాతడు మల్లికా నిభాంగుఁ
డూరు జంబు కులంబు సూరదైవత్యంబు
జనకుఁ డైంద్రము చూలుస్వరము షడ్జ
మధిపతి జాబిల్లియాదితేయంబు గణంబు
సప్తమము జన్మ ప్రహారము
తే॥ రసము హాస్యంబు వన్నియ రజత నిభము
ఫలము ధనహేమమణి వస్త్ర పశు తనూజ
పరిజశ్వాది సంప్రాప్తి భ గణమునకు
దానవ వినాశకామి పలీనివేశ.

(అప్పకవీయము : 4-83. అప్పకవి).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మహోరగంబు యోని"- ధర్మనందనుడు ఆయుధముల నన్నింటిని "మహోరగంబులం బెట్టియలంబట్టి కట్టుచందంబున బంధించి"- ఆయుధముల మోపును శమీవృక్ష శాఖ వ్రేలగట్టి తదీ యాధిదైవతంబుల నుద్దేశించి నమస్కరించి—

"నరునకు నాకుం దక్కఁగ
నొరులకు మీ రూపు సూపకున్నది విష వి
స్ఫురిత భుజగ భంగి భయం
కర మూర్తులు దాల్చియుండఁగా వలయుఁజుడీ" (1-176)

"విష విస్ఫురిత భుజగ భంగి"- యనుటయు, ఉత్తరుడు అర్జునుని యాజ్ఞగా జమ్మి వృక్షము నెక్కి అందున్న ఆయుధముల మోపు సడలించి-

"ఇది యొక చాపము ! విస్మయ మొదవించుచుఁగొండచిలువ యొక్కో-
నాఁ దగి యున్నది"- అని సర్వోత్ప్రేక్షము భ గణ స్ఫురణ కల్గించుచున్నది. ఆది గణము మాత్రము చేతనే కవి కావ్యార్థమును స్ఫురింప జేయుట అనన్య సామాన్యమైన శిల్పము.

"జనకు దైందద్రిము ఉత్తర గోగ్రహణ నాయకుడు ఇంద్రాంశజుడైన అర్జునుడు స్ఫురింప జేయబడుచున్నాడు.

హరిహరనాథ ప్రార్థనము భ గణమువలన కావ్యార్థ సూచనము జరుగుచున్నది. నాందీపద్య లక్షణములతో నొప్పుచున్న పద్యమిది.

(చూడు నాటకశిల్పము : పుట 112)

* * *

స్తుత్యాత్మకము

"శ్రీయన గౌరి నాఁ బరగు చెల్వకుఁ జిత్తము పల్లవింప భ" (1-1)

హరిహరనాథుని స్తుతి రూప వర్ణనము. తృతీయ పాదమున దక్క మిగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లిన పాదములందు దీర్ఘాద్యులైన భ గణములు యథాస్థానములందు భాసించుటచే పద్యమున కవరోహణ గతి కలిగి హరిహరనాథుని మనోహర రూపమును ప్రసారిత మొనర్చుచున్నవి. య కార ప్రాసము ఉనికి లేనిదై పారుష్యము దక్కి సుకుమారతను వ్యంజించుచున్నది. విషమ పాదములందు 'యన' ద్విప్రాసము. సమపాదములందు 'యిత' ద్విప్రాసము పాటింపబడి "కరుణారసము వొంగి తొరగెడు చాడ్పున"- పద్యమున విషమపాదములందు శివుని, సమపాదములందు విష్ణువును వర్ణించిన విధము స్ఫురితమగుచున్నది. ద్వితీయ పాదము నందలి యతిచ్ఛేదము పదాంత్యాక్షరమున కాక తత్పూర్వాక్షరమున జరిగినది కనుక ఉనికి కల స్వస్వరూపము ప్రతిష్ఠకు హేతువగుచున్నది. ప్రథమ ద్వితీయ పాదములందు యతి విరామము లొక్కటై పద్యమునకు సమతా గుణమును ప్రసాదించుచున్నవి. "పరతత్వము"- 'పర' తరువాత విశ్రమణము ఉనికి కలదై భక్తుని హృదయార్తి దార్ఢ్యమును నిరూపించుచున్నది.

"చిత్తము పల్లవింప"- భ గణ ర గణముల చేతను. పదముల చేతను భాసించి చిగిర్చిన చిత్తము యొక్క సౌకుమార్యమును 'బహు సున్నితముగ' రూపించెను చిత్తము-ద్విత్వ త కారము మార్దవమునకు ప్రతీయమాన మొనర్చుచున్నది. పర తత్వము(గొల్చెద నిష్ట సిద్ధికిన్"- ఇష్ట సిద్ధికిగొల్చెద- ననక 'గొల్చెద 'ప్రథమమున నిల్చుట భక్త్యావేగము నిరూపిత మగుచున్నది. కొల్చిన మెచ్చిన గదా యిష్ట సిద్ధి- కనుకనే యిష్ట సిద్ధి తరువాతది.

శ్రీ- ప్రథమ పద్యమున ప్రథమాక్షరము. ఉనిక నంతయు శ్రీ మీద వేసి చంచలయగు 'శ్రీ' అంచల యగు 'గౌరి' యట్లొనరించుచున్నాడు. శ్రీ శుభప్రదము. శ్రీ - గౌరి- రెండును సౌభాగ్యవంతమైన ఉత్తరాభిమన్యుల వివాహమును ధ్వనించుచున్నది. (గౌరీవ్రతముతో వివాహము ప్రారంభమగుట సంప్రదాయమే. కవి చెప్పకున్నను భావ్యమే.)

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణరస స్ఫోరకములు

1. ఖాండవ మేర్చె; దేవతలుఁ గానని యీశ్వరు గాంచె; దోర్బలో (1-85)

ఎవరెమ్మెయి విరాటుని గొలుచు వారలని ధర్మనందనుడు అనుజుల నడుగుచు భీభత్సు వీక్షించి ఘూర్ణమాన మానసుండగుచు నిట్లనియె. కరుణ మునకు విభావము. బిందు పూర్వక 'డ' కారము అర్జును డొనర్చిన మహాత్కార్యముల చాటించుచున్నది వోలె మ్రోగుచున్నది. అడంచి. ఒనర్చి. మహాను- అడంచి-శత్రువుల గర్వము నణచుట యందు అర్జుననకుగల ఉత్సాహోత్పత్తి. ఒనర్చి – శత్రుసంహారము వలన దేవేంద్రునకు గలిగిన ఆనందోత్పత్తి. మహాను – సోదరుని మహానుభావుకత వల్ల ధర్మజుని గర్వోత్పత్తి- జ గణములచే భాసించి ద్రుతగతికి కొంత విలంబనమేర్పడి పద్యగమనమునకు ఓజో గుణము నాపాదించుచున్నది. విరామ యతులు భిన్నములై ఉత్పలమాల లయకు గతి దప్పించుచు వీరమునకు విభావ మగుచున్నది. ఎమ్మెయి- 'మ్మె' ద్విత్వ మ కారము మీద ఊనిక పడుటచే ఏ తీరుగ- అనగా అంతటి మహానుభావుకత నే విధముగ దాచుకొని యొక మానవుని సేవించ గలడని. గొల్చువాడొకో- 'వాడొకో'-తేలిక యక్షరములచే ధర్మరాజు హీనకంఠస్వరము. 'కో' దీర్ఘము కాకువున గాద్గద్యము వ్యంజించును. ఈ తండొక- ప్రాసాక్షర బిందుపూర్వక డ కారము ఊది పలుకుటచే విరాటుని సామాన్యతను. అట్టివానిని తమ్ముడు సేవించవలసి వచ్చినందుకు ధర్మజుని శోకము నభివ్యక్తము చేయుచున్నది. ప్రథమ పాదమున 'మేర్చె.' 'గాంచె' రగణముల చివరి గురువును విరచుటచే యేర్పడిన గలములు పద్యమున రెండు విరామ స్థలము లేర్పడి వాక్యావసానములై పద్యమునకు విలంబిత గతి నేర్పఱచినది. తరువాతి వాక్యము తృతీయ పాదము వరకు సాగినది. దాదాపుగా రెండుపాదములు వాక్యైక్యము చేత పదమునకైక్య మేర్పడి అర్జునుని మహానుభావుకత స్పష్టమై ధర్మరాజునకు దుఃఖావహ మైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. డప్పిజనించె వ్రేళుల పుటంబులు పొక్కఁ దొణంగె గోళ్ళలో (1-148)

కరుణమునకు విభావము. వాచి కాభినయము. పాండవులు విరాటరాజు కొలువున నజ్ఞాతంబును గడుపదలంచి యీనగరము చేరుటకు "నూళ్ళ సొరక యడవి తెరవుల నడచి విరాటనగరమున కనతి దూరంబగు కాంతారంబున దఱిమి పోవు సమయంబున బడిశ్రమంబునూని యాజ్ఞసేని పతుల కిట్లనియె" ద్రౌపది సౌకుమార్య మిందు భావితము. ప్రాసాక్షర ద్విత్వ 'ప' వర్ణము ద్రౌపది పొందిన యాయాసమును నొక్కి చెప్పుచున్నది. జనించె. పుటంబు. తొణంగె- పదములు జ గణములుగా భాసించి- 'జనించె' భావోత్ప్లుతి. 'పుటంబు' పొట మరించిన లక్షణము- (వేళ్ళచివర లుబ్బియుండుట సహజము.) ఉబ్బిన తన మును జ గణము భాసింప జేయుచున్నది. గణము చేత శరీరావయము తీరు ప్రస్ఫుటమగుట- నిపుణము. దొణంగె- ఇదియు నాంగిక ఉత్ప్లుతియే. వ్రేళ్ళ పుటంబులు మరింత యుబ్బి చిట్లుట. ఆ లక్షణమును చక్కగ నభినయించు చున్నది. 'గోళ్ళలో'- ర గణము ఆమె యనుభవించుచున్న యాబాధను చెప్పు టలోని విలంబనమును సూచించును. శోకముువలన కలుగు భావ స్పందము వేగమే. కాని యది మాటలలో వ్యక్తమగునపుడు గాద్గద్యమువలన విలంబన మగును. చిత్తవృత్తి స్పందముల చంపకము చక్కగ నభినయించును. మూడు జ గణ పదములచే ఉత్పల మాపనిని చక్కగా వెలార్చుచున్నది. ఎంత దవ్వొకో- కాకువు ఆమెపై జాలి నొదవించుచున్నది. ఇంతవఱకు అడవులలో నివాసమైనను దూరము తఱిమి నడువవలసిన యవసరములేదు. ఇప్పుడట్టి స్థితి యేర్పడినది. కనుక ప్రియాస మూలభేదము. తక్కిన పద్యమంతయు భ గణ ములు భాసించి అవరోహణ గతిని ద్రౌపది హృదయభార మభివ్యక్త మగు చున్నది. 'పుటంబు'-యతి స్థానమున జ గణముభాసించిపుటలక్షణమును చక్కగ భాసింప జేయును. విరామ యతులు భిన్నములై ద్రౌపది పరిస్థితులతో రాజీకి రానితనము. "నొక్కడుగు నేగెడి దానికి నోర్వ నెమ్మెయిన్"- అని చెప్పుటలో వ్యంజిత మగుచున్నది. ఎమ్మెయిన్- ర గణము ద్రౌపది దృఢ నిశ్చయమును తెల్పుచున్నది. ఎట్టిపరిస్థితులు సంభవించినను నేను మాత్రము నడువ జాలనని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అక్కట మోసపోయి యడియాసలఁ జావక యున్నదాన ము (2-226)

దుఃఖాతిశయమున ఆత్మగత నింద. ద్విత్వ పరుషాక్షర ప్రాసము భరింపరాని పరాభవ బాధను గ్రక్కుచున్నది. ద్వితీయపాద "దురంత దురితోత్కట" జగణ సగణములుగా నిలచి ఉత్ప్లుతి ఆరోహణల ననభియించుచు ఖేద పరాకాష్ఠను తెలుపుచున్నవి. భరింపరాని బాధలలో పూర్వ జన్మ కర్మముల తలంచుట సహజము. 'ఏజన్మలో చేసికొన్న పాపమో - ఇప్పుడనుభవింప వలసి వచ్చినది'- అని యనుకొనుట. ఆత్మ నిందలో రెండు కార్యములు జరుగుచున్నవి. (1) పూర్వజన్మలో చేసిన దుష్కృతము తలంచుట. (2) భీముని కీచక వధోన్ముఖుని చేయుట కతనిలో నుద్రేకము కలిగించుట. "మీ ముక్కున నూర్పు గల్గ"- రెండు గలములు- నేను సనాథనై ప్రయోజన మేమని-మీరు బ్రతికి యుండిన ప్రయోజన మేమని-ప్రశ్నించుచున్నది. వీర పత్నులెల్ల రచే గౌరవింప బడువారు. వారు పరాభవింప బడిరన్న-అదియు నొక మూర్ఖునిచే- అనుట పతుల అసామర్థ్యమే గదా యని. ఈపద్యమున స్త్రీజనోచిత స్వభావమును కవి ద్రౌపది మాటలలో చక్కగా వెలార్చుచున్నాడు. చమత్కారము గల స్త్రీ యీపని నిట్లు చేయుమని భర్త కెప్పుడును చెప్పదు. వ్యంగ్యోక్తులతో తత్కార్యోన్ముఖుని చేయును. మున్నొక్కెడ-నేదురంత దురితోత్కట బాధల బెట్టియున్న నాకెక్కడి దుఃఖశాంతి - అని యనుటలో తనపాపఫలము తానను భవింప వలసినదే కాని ఇతరులు ఆదుకొనలేనిదని పలుకులతో పతులనుండి తనను వేరుచేసికొనుచున్నది. వివాహిత స్త్రీల కష్టసుఖముల చూడవలసినది పతులే గదా! మరి యిట్లు పలుకు టెందులకు ? ద్రౌపదికి దాంపత్య ధర్మములు తెలియకనా ? కాదు. భీమునిలో రోషము కలిగించుటకే. ద్వితీయపాదమున యత్యక్షర దైర్ఘ్యము-మీరేదో నన్ను ఉద్ధరించ గలరనుకుంటిని, కాని యదంతయు కల్ల-అను భావమును వ్యక్తము చేయుచున్నది. అభిమానించు వారి ముందు తమబాధల వేరుచేసికొని పలుకుట - వారిలోని యభిమానపు పాలు మరింత యధికము చేయుటకే. ఇదంతయు స్త్రీ జనోచిత స్వభావము. కవి మానవ స్వభావవేత్త యనుట కొక చక్కని యుదాహరణ. * * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శృంగారాత్మకములు

1. అక్కజమైన చెల్వమున నాత్మకు వ్రేగయి పొల్చు పొత్తిపై (2-23)

శృంగార విభావ సాత్త్వికానుభావములు. ద్విత్వ కకార పరుష ప్రాసాక్షరముపై ఊనిక చేష్టితముల దక్కిన యంగములతో నిలచిన కీచకుని స్తంభీ భావన రూపమును సాక్షాత్కరింప జేయుచున్నది. భ గణములు యథా స్థానమున అర్థానుగతులై పద్యలక్షణ గతి ననుసరించుచు సమతా భావము నొదలించుచున్నవి. అక్కజమైన - 'మైన' తరువాతి 'చెల్వము.' 'పొల్చు' తరువాతి 'పొత్తి' చెల్వము.'పొత్తి - రెండును పద్య గమనమునకాధారము లైనవి. మదన కంపిన చిత్తవృత్తి ఆవేగ ద్రుతి యతి విరామము లొక్కటై భ గణములు చక్కగా రూపు కట్టుటచే పద్య మతిశయించినది. పొల్చు, పొత్తి, చూడ్కి, నిల్చె - చివరి సంయుక్తాక్షరములు కీచకుని మనోభావ తీవ్రతను వ్యంజించుచున్నవి. అప్పుడయ్యెడన్ - ద్రౌపదిని జూచిన యాక్షణమునందే- అక్కడే యని. అయ్యెడన్ - స్థల నిరూపకము. ద్రౌపది యున్న స్థలము సుధేష్ణాదేవి యంతఃపురము. అతడు వెళ్లినది అప్పకు మ్రొక్కుటకు. అట్టి యెడ ఇట్టి భావమొదవుట అనుచితము. కాని అక్కడే కామిని చేఁజిక్కిన నెమ్మనము గలవాడై నాడనుట అతని దుర్నీతికి వ్యంజకము. అనాగరికత, ఇంద్రియ లోలత స్పష్ట మగుచున్నవి. ప్రథమ, ద్వితీయ పాదాంత పదములు "పొత్తిపై గాముచే"- ర గణములై రెండింటికిం గల అవినాభావ సంబంధమును చాటుకొనుచు, కీచకుని జేడ్పడు మానము, అచేష్టితాంగములు, తలకు దైర్యము గలవానినిగా రూపించినవి.

2. వీనులఁ దియ్య మెక్కమును విన్కఁ బరస్పర రాగవృత్తిలో (5-393)

ఉత్తరాభిమన్యుల వివాహ సందర్భవేళ వధూవరుల నిద్దర తెరయొద్ద నిలిపి, తదుపరి సాంవత్సరిక దత్తకాలకళా విశేషంబుల మంగళ తూర్యంబులు చెలంగ నత్తెర యెత్తించిన, వారి అన్యోన్యావలోకనము లిందు వర్ణితములు. 'న' వర్ణ ప్రాసము సుకుమారమై వధూవరుల నెమ్మనముల మాధుర్యానుభూతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌకుమార్యమును వ్యంజించుచున్నది. ఆది గణము తరువాతి ర గణ, న గణ, భ గణములు ద్వ్యక్షర పదములుగా విడివడి వారు పరస్పరము గురించి అక్కడక్కడ విన్న విషయములు స్మరింపబడుచున్నవి. ప్రతిపాదము తరువాతి పాదములో జొరబడి పద్యమంతయు నేకవాక్యమై వధూవరుల యభిలాషను ధ్వనించుచు సార్థకమగుచున్నది. విరామ యతులొక్కటై పద్యమునకు సమతా గుణము నాపాదించుచున్నవి. 'కుమారు,' 'వికార,' జ గణములుగా భాసించి మార వికార ఉత్పత్తిని భాసింప జేయుచున్నవి 'ఎడ సొచ్చుట'- 'సొచ్చుట' పరుషచ కారము స కారమై వారి మనో నిగ్రహముల సడలింపును ధ్వనించుచున్నది. "ఉవ్విళు లూరెడు నెమ్మనములు"- అనోన్యాసక్తి నిరూపితము. శృంగారాభావములు సుకుమారముగ వర్ణింప బడినవి. ఇది సార్వకాలికమైన భావన.

* * *

అద్భుతావహములు

అంబుజముల్ సముద్య దరుణాంశునిఁ గన్న విధంబునన్ వికా (1-256)

అశ్వపాలకుడై వచ్చుచున్న నకులుని రూపాతిశయము. ప్రథమ పాదమున దక్క తక్కిన మూడుపాదము లందును ద్విప్రాసము పాటింపబడి ప్రీతి సుభగత్వమగు లయను గూర్చుచున్నవి. బిందుపూర్వక బ వర్ణంబు మాధుర్యతను వ్యంజించుచు నకులుని దర్శనము జనులకు ప్రియ మొనరించిన తీరును వ్యంజించును. ప్రథమపాదములోని తరుణాంశుని ణ కార యత్యక్షర దీర్ఘము శేశానుని సౌకుమార్యమును వ్యంజించుచు నకులుని రూప సాదృశ్యమును సమర్థించుచున్నది. ద్విపాద పాదాంతపదము 'నిజోజ్జ్వల'- జ గణము భాసించి ఉత్పత్తి చేత నతని రూపాతిశయమును భాసింప జేయుచున్నది. సముద్య- జ గణము పై కెగయు ప్రాతఃకాల సూర్యుని అభినయించుచున్నది. తృతీయపాదములోని "అర్థిమై నభిముఖంబులుగా"- రాజు కొలువున గూర్చుండిన జనులు విస్మితులై నకులునివైపు తిరిగిన ఆంగి కాభినయము. రేయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముకుళించి యున్న పద్మములు ప్రభాతమున సూర్యకిరణ ప్రసారమున విచ్చుకొన్న తీరు సూచితము. తురగంబు- చతుర్థ పాదమున యోగంబున-తురగంబు యతి. ప్రాసయతి పాటింపబడి ఆడబోయిన తీర్థమెదురైనట్లు అశ్వపాలకుడుగ నుండదలచిన నకులునకు అశ్వదర్శనమునకలిగిన ఆనందాతిశయమును వెలార్చుచున్నది. తనుపరి 'ఇతడెవ్వడొక్కో' యూపు నిరతిశయము (1-258) అను విలాటుమాటతో అద్భుత స్థాయి భావము ద్యోతకమగుచున్నది.

• • •

వీరరసస్ఫోరకములు

భీకర బాణ వర్షముల పెల్లున వైరులు పెల్లగిల్ల మౌ ... (3-173)

శతానీకుడు త్రిగర్త సైన్యమును దాకిన విధము. పారుష్యమైన ఓజోగుణము వ్యంజితము. భీకర- మహాప్రాణ ఇత్త్వ దీర్ఘము 'భీ' శత్రుసైన్యమును తాకిన తీరును శబ్దమభినయించుచున్నది. పరుషాక్షర క కార ప్రాసము శతానీకు పరాక్రమ కార్కశ్యమును ప్రకటించుచున్నది. ప్రతిపాదము తరువాతి పదములోనికి చొచ్చుకొని శత్రు ఆక్రమణమును సూచించును. ప్రథమపాద ప్రారంభాక్షరము 'భీ' యత్యక్షరమైన 'పె' పై ఊపిక నంది భయపడిన తీరు నభినయించుచు పెల్లగిల్లిన శత్రువుల వెల్లమొగముల వెలార్చుచున్నది. ద్వితీయ, తృతీయ పాదముల ప్రారంభ పదము 'మౌ/ర్వీకృత,' 'ఉ/గ్రాకృతి' ప్రాసాక్షరము వ్రటు సుడులతో కూడి పూర్వదీర్ఘములను ముందునకు కొనసాగించుచు ప్రళయ కాల సంక్షోభమును తలపించుచున్నది. మౌర్వీ- ర్వీ-ఇత్త్వ దీర్ఘము- వింటినారి ధ్వనిని ధ్వనించుచున్నది. ఉగ్రాకృతి-గ్రా-విజృంభించిన శతానీకుని భయంకరాకృతిని రూపించుచు శత్రువుల ధైర్యములు తలంచునట్లు చేయుచున్నది. భ గణములు యథాస్థానముల భాసించుచు పద్యమున ఆవరోహణమును స్ఫురింప జేయుచున్నవి.

జ గణము విజృంభించిన శతానీకున కుపమానమై విజృంభణోత్ప్లుతిని చక్కగా చాటుచున్నది.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డాంబికము

ఎత్తునఁ గొందుఁ గౌరవుల నెల్లను మార్కొనిరేని గోవులం (4-9)

కౌరవులు గోవర్గము నాక్రమించిరి కాన నీవు ఆ గోవులకు విముక్తిఁ గలిగించుమని గోపాధ్యక్షుడు కాంతా జనముల మధ్య నున్న యుత్తరుని పొగడగా నతడు పలికిన విధమిది. 'ఎత్తున' ప్రథమాక్షరము ఊనిక లేనిదై తేలిపోవుచు ఉత్తరుని మాటల దంభమును సూచించును. ద్విత్వ తకారము ఉత్తరుని 'ఉత్తుత్తి' తనమును చాటుచున్నది. ఎత్తున- ఉత్తరు డుబ్బిపోయి పలికిన తీరునభినయించును. భ గణము యథాస్థానమున భాసించుటచేత పద్యము ద్రుతగతి అవరోహణమున నడచినది. ముహూర్త- జ గణముగా భాసించి ఉత్తరునకు కౌరవుల యెడగల పెళుసు భావమును చాటుచు నతని గర్వితుని జేసినది. తృతీయ పాదమునందలి 'విచార' ఉత్ప్లుతి భాసింపక పదము నభినయించుచు విచారించుచున్నది బోలె యున్నది. విరామయతి స్థానము లొక్కపై పద్యమునకు సమతాగుణము నాపాదించుచున్నవి. ప్రాసాద గుణోపేతమై పదములన్నియు పైపైకి తేలిపోవుచున్నట్లుండి ప్రేక్షకుని మదిలో నతని యెడల గురుభావమును కలిగించుట లేదు. యుద్ధపు తీరు తెలియని పసిబాలుని పలుకులను బోలి యతని దంబము తరువాతి హాస్యమునకు విభావ మగుచున్నది. విచార దశ భావిని ద్యోతకము చేయుచున్నది.

* * *

అధిక్షేపణము

వింతలు సాలనీవలన వింటిమిగాని ధరిత్రి నెందు నే ... (5-255)

ఉత్తరు బాహాబల శౌర్య సారము లుదాత్తములు గదే- యని ప్రశంసించుచున్న విరాటునితో- కురుబలమేల బృహన్నల సారథిగా నుండిన దైత్యవరకోటులు వచ్చిన గెల్వరాదె -యని కంకుడు పల్కగా నలిగిన విరాటుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిభాషణములు. పూర్ణబిందు పూర్వక త కారము అర్థగర్హితమైన విరాటుని కోపమునకు సాంద్రతను చేకూర్చుట లేదు. వింతలుసాల- విరాటునకు కంకుని యెడగల తేలిక భావము స్పష్టమగుచున్నది. సాల- చాలచాల విన్నాములేయని. కంకుడు వినోదము కొఱకు లోకములోని వింతలు చెప్పువాడన్న మాట. విరామ యతి స్థానము లొక్కటైౖ కోపభావ తీవ్రతను వ్యంజించుట లేదు. అధి క్షేపణమును వ్యంజించుచున్నవి. ప్రథమ పాదములోని ధరిత్రి - జ గణ భాసి తమై సారథి మగటిమి యెడగల నిర్లక్ష్య భావమును స్పష్టము చేయుచున్నది.

• • •

రాత్రివర్ణనము

చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె మనోభవుండు వి (2-319)

కీచకుడు చంపబడునాటి రేయి వర్ణన. సూర్యోదయ, సూర్యాస్తమయములు వర్ణింపబడిన దినమిది యొక్కటియే. ఉదయాస్తమయముల మధ్య జీవిత కాలము కోరికలు. అవి నెరవేరుటకు చేయు ప్రయత్నములు ఫలించి కొందరు, ఫలింపక కొందరు జీవితము చాలించుట లోకములోని సత్యము. కోరికలు ఫలింప బోవున్న దృఢ నిశ్చయమున కీచకుడు యమ సదనమున కరుగుచున్న నాటిరేయి వర్ణనము. సంధ్యాసమయము రాత్రిగా మారుట యొక క్రమమున వర్ణిత మైనది. ఉన్నట్లుండి అద్భుతము నొదవించు క్రియ కాదిది. ఒకదాని తరువాత మరియొకటి మందగతిని జరుగు ఈ కార్యములు ఉత్పలమాల యందు వర్ణితమగుట గమనసాదృశ్యము. ద్విత్వ క కారవ్రాసాక్షరము పద్యమునకు విలంబిత గతిని గూర్చుచు, ఆ జరుగుచున్న క్రియ లొక్కొక్కటి కీచకుని మదిలోని కామ భావన నధికము చేసిన తీరు వ్యంజిత మగును. ప్రథమ పాద మున 'తొడంగె'- జ గణములు చుక్కలు తలచూపుట యందలి యుత్సుకతని సూచించును. మొదటి మూడు పాదములందును తృతీయాక్షరము మీద విశ్రమించుచు ఆ సమయమున జరుగు మార్పుల నిలచి పరిశీలించినటు లున్నది. కీచకుని కోరికయీరేడుట కనుకూల వాతవరణ మేర్పడుచున్నది. "మదం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొలనెన్ విటచిత్తవృత్తులన్"- కీచకు నుద్దేశించి యనిన మాటలే. అట్టి చిత్త వృత్తి కలవారి యందరి హృదయములు నంతియే. 'భవుండు' జ గణము మనసునుండి యుద్భవించిన యనంగుని రూపించును. భ గణము లెక్కడి చక్కడ భాసించి- చుక్కలు. (వి) ల్లెక్కడి. రోయగ. ఇక్కలు. పెక్కుచు. మొదలగునవి - పద్యమున నొక సౌకుమార్య ముత్పన్నమై యది శృంగారోచిత మృదుభావమును సున్నితముగ వ్యక్తము చేయుచున్నవి. చతుర్థ పాదము నందలి గణములు చెల్లాచెదరై చెలియలి కట్ట నధిగమించ దలచు అలలబోలి విటచిత్తములందు రేగిన భావపరంపరను వ్యక్తము చేయుచున్నవి. 'నేల కెంపెక్కుచు వచ్చె'- సూర్యాస్తమయము తరువాత కొంతకాలము నేలయంతయు బంగారు వర్ణమున భాసించును. పైనుండి క్రిందకు క్రమేణ నేలయంతయు చెక్కబడును. కవి ప్రకృతి పరిశీలనా పటిమకిది సాక్షీభూతము.

* * *

కందములు

విరాటపర్వమునందలి కంద పద్యములు- 514. వచనముల సంఖ్యయు తక్కువయే. తక్కిన పద్యములు, కందములు 2 : 1 నిష్పత్తిలో ప్రయోగింపబడినవి. సంఖ్య ననుసరించియే కందము ప్రాధాన్య మవగత మగుచున్నది.

ప్రథమా శ్వాసము	:	125.
ద్వితీయా శ్వాసము	:	94.
తృతీయా శ్వాసము	:	62.
చతుర్థాశ్వాసము	:	93.
పంచమా శ్వాసము	:	140.

తిక్కనగారు కందము నుపయోగింపని సందర్భములేదు. ఉపదేశ, కథన వర్ణన, రసపోషణ, శీలచిత్రణ, సంభాషణ, ఉపన్యాస - ఆదిగాగల అన్ని పట్టులందును కంద గమనము ఆయా సందర్భముల కనుకూలముగ జరిపించిన సమర్థుడు తిక్కన.

* *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపదేశాత్మకములు

చిన్నచిన్నమాటలతో వినువారి హృదయము లందు హత్తుకొనునట్లుగా, విసుగు కలిగించని రీతిని విషయమును బోధించుటకై వీలైన చిన్న పద్యము కందము. ఉపదేశము ఉపన్యాసమువలె నేకధాటిగా నుండదు. ఎడనెడ విరామ ముండును. ధౌమ్యుడు పాండవుల కెఱింగించిన సేవాధర్మము 25 పద్య వచనములలో సాగినది. అందు పదునైదు పద్యములు కందములు. ఆటవెలది. తేటగీతి- వృత్తాదు లన్నియు గలసి పదిమాత్రమే.

1. దేవతలకైన నొక్కక ... యుడుగబడి యుండంగన్ (1-53)

ధర్మజుని దుఃఖోపశమనమునకై ధౌమ్యుడు చేసిన ఉపశమనోపదేశము ప్రథమార్థమున ద్వితీయ గణ జ గణము దుఃఖముతో అధీరుడైన ధర్మజుని, దేవతలపేరు చెప్పినంతనే యొకమారు తలపైకెత్తించినట్లు మధ్యగురువు పైకెగసినది. షష్టమ గణ స్థానము జ గణము. శత్రువును పేర్కొనుచు, దుఃఖమును మరపించి శత్రువుతో పోరాడుటకు వలయు నుత్సాహము నూల్కొలుపుచున్నది. భవిష్యత్కాలమునకు వలయు నుత్సాహమును ఉపదేశ మిచ్చుచున్నది.

2. తానెంత యాప్తుడైన ... కలుగు మానము బ్రిమకున్. (1-136)

ప్రథమ పాదమున ఉత్తర పాదారంభాక్షరము మీద ఊనికనుంచి కొంతవిరామము నిచ్చుట - ఆ మహీనాయకుని సొమ్ముతెచ్చు 'చేటు' ఎంత హీనమో వ్యక్తము చేయుచున్నది. షష్టమస్థానము నందలి జ గణము పడగనెత్తి నిలచిన పామును తలపింప జేయుచు భయము గొల్పుచున్నది. ఉత్తరార్థ మందలి ద్రుతగతి భయత్వరిత గతికి వ్యంజకముగా నున్నది. ద్వితీయార్థమునందలి "నిన" ద్విప్రాసమును తద్వ్యంజకమే.

3. కలిమికి భోగముల కదా ... భటు డడకువ తోడన్ (1-140)

నలకందము. ద్రుత గమనము. నల గణ ద్రుతగతి కలిమి ప్రాధాన్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జరచుచున్నది. పూర్వార్ధ ద్విప్రాసము హితోపదేశమును వ్యంజించును. ద్వితీయ పాదాంత పదము విచ్ఛేల విడిగ తృతీయ పాదమున. ప్రవేశించినట్లు గాక తమ హద్దులలో భోగించవలయు ననుచున్నది. పద్యపు ద్రుతగమనము ధౌమ్యునితో పాండవుల యెడగల వాత్సల్య భావాతి శయమున నింకను బోధించవలయు నను ఉద్వేగమును చాటుచున్నది.

ఉపదేశ పద్యముల సంఖ్య : 34.

* * *

కథనాత్మకములు

అభినవర్ణనాత్మకము

1. విశ్రుత వాద్యంబులు ... యభినయంబు నెఱుఁగుదున్ (1-241)

అర్జునుడు బృహన్నల వేషమున విరాటరాజు కొలువున కరుగుదెంచి కన్నియలకు నాటగఱపుచు నిను గొలువంగ వచ్చితి ననెను. మత్స్యరాజు అతని పలుకులకు విస్మితుడై "మత్స్యరాజశ్రీ మహిమకు నెల్ల యుక్తుఁ జేయదలచితి" మనగా శాపవశంబున నపుంసక జన్మ అవశ్య భోగమైనదనియు కనుకనే శైశవమునుండి అభినయ మభ్యసించితి" నని నుడువుచు అతడేయే విద్యలలో ప్రవీణుడో వెల్లడించెను. దీని క్రమ విన్యాసమున నటి రంగము మీద ప్రవేశించి నేపథ్యాంతరమున వినవచ్చు వాద్యముల కనుగుణముగా పాటబాడుచు రసోపేతములైన భావముల నభినయించుచున్నటు లున్నది. రేఫ సంయుక్త ఊష్మ శకారము మాధుర్యమును వ్యంజించుచు విను శ్రోతకు ఉత్సుకతను కలిగించుచున్నది. పాదాంత పదము ఉత్తర పాద ప్రారంభాక్షరము మీద విశ్రమించి శ్రుత్యనుసారముగా గీత మాలపించుటకు ఆగినటులున్నది. షష్ఠమ స్థానమునందలి జగణము ఉత్ప్లుతిని పొంది నటి గీతమాలపించుచు నొక్కమారు సుందరముగా పైకెగిరి నటులున్నది. పాదాంత పదము తరువాతి పాద ప్రారంభాక్షరముపై విశ్రమించి ప్రేక్షకునిలో నుత్సుకతను రేపుచున్న యీ పద్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉభయ విపుల. గురుబాహుళ్యమున కుఱుచ కంద మన నొప్పును. విషయము నాట్యము గనుక ద్విప్రాస. చతుర్ప్రాస పద్యమునకు సంగీత మాధుర్యము నాపాదించును. సంద్భావాశ్రియములు - తజ్జన్య రసాశ్రయములు ఊనికలు రెండు పర్వర సమన్వితములై అభినయగతిని వ్యంజించుచున్నవి. చతుర్థ పాదమునందు మూడవ గణము నలము - ఇది తరువాతి గణము నందలి రెండక్షరముల మేరకు తెగుటచేత యత్యక్షరము నట్టువ కత్తె గుండ్రిముగా తిరిగి నట్టి అభినయమును భాసింప జేయుచున్నది. ఈ పద్యమంతయు తత్సమ పదములతో శ్రావ్యతను కలిగించుచున్నది. పద్యము అర్థానుగత వాక్యములుగా నిలచినచో నిశ్చిత వాద్యంబులు, మంజు శ్రుతి సంభావ్య సుగతుల సద్భావాశ్రియము తజ్జన్య రసాశ్రయములు అనుస్యూతాలుగు వాక్యములు సమగతితోడ యింపు తరువాతి వాక్యమందలి అభినయగతిని శబ్దార్థములు వ్యంజించుచున్నవి.

2. సన్యాసి వేషమున ...... నతని వేడుకకుఁ దగన్. (1-69)

"విరటు నెట్టి చందంబున ననుసరించు వాడ వధిప చెపుమ"- అనియర్జునుడు ఖేదమున నడుగగా ధర్మరాజు తాను విరటుని కొలువున మెలగురీతి కందము లందే వ్యక్తపఱచెను. రంగప్రవేశమునకు పూర్వము నటులు నటించ వలసిన రీతులను చెప్పుకొను చున్నటు లున్నది. సన్యాసి వేషమున-వేషము మాత్రము సన్యాసి, భావమునగాదు. శత్రు ప్రతీకార వాంఛ పరిత్యాజ్యముగాదు. పద్యము త్రిస్య గతి నడచి ధర్మజుని మనోద్వేగమును సూచించును. తరువాతి రెండు పద్యములును (70, 71) కందములే. అర్జునుడు విరాటుని కొలువున తాను మెలగవలసిన తీరు కందములందే వ్యక్తపఱచెను. రాజు- వేషము విడివిడిగా నున్నవి. సన్యాసి వేషము రాజున కొప్పినట్లు లేదు. కనుకనే జ గణము ప్రకాశత నొందలేదు. సంయుక్తాక్షర ప్రాసము రాజు-సన్యాసి వేషముల రెండింటిని వ్యంజించుచున్నటు లున్నది.

3. ఉత్తమ కన్యాజనులకు ... దనులు చేసెద నందున్ (1-88)

అర్జునుడు మత్స్యరాజు కొలువున జూపు మెత్తదనమును ద్విత్వ త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార ప్రాసము వ్యక్తము చేయుచున్నది. నాతి దీర్ఘము, నాతి కుఱుచయునునై పద్యము సుకుమారముగ పేడి రూపమున నర్జునుని నటక నభినయించుచున్నది తరువాతి రెండు పద్యములును కందములే. నాట్యమునందున్న యభినివేశమును వ్యక్తపఱచును. ద్విత్వము నాటకగత సూచకము.

"కిలారి తనమునకు నే జాలుదునని కొలిచి మత్స్యజనపాలు కడన్" (1-100)

సహదేవుడు విరాటనగరమున మెలగ దలచిన రీతియి కందముననే.

4. సైరంధ్రి వేషంబున ... బిలువ నంపగా వినయమునన్ (1-105)

పూర్వార్థము గురు బాహుళ్యమై పద్యగమనము మందమై ద్రౌపది హృదయ భారమును అభినయించినది. ర కార ప్రాసము కాఠిన్యతను వహించి ద్రౌపది హృదయబాధ అంపపు కోతను ధ్వనించును. తరువాతి పద్యమును కందమే. రాజమహిషి గాంభీర్యము సైరంధ్రీ పదము శబ్దించు చున్నది. ర కారము లన్నియు అగ్ని స్వరూపిణి యను విషయమును వ్యంజించుచున్నది.

అజ్ఞాతవాస సమయమున పాండవులకు అతి వాచాలత్వము తగదు. వారి మిత భాషిత్వములనీ చిన్న కందములు చక్కగా వెలార్చుచున్నవి.

నీవింత యలుగనేటికి ... మత్పతులు గలరు పగ దీర్పన్. (2-161)

ప్రథమార్ధమున, ద్వితీయార్థమున త్రి, ద్విప్రాసములు పాటింపబడినవి. ప్రాసస్థానమందావృత్తమైనది. ఏకాక్షర మైనప్పటి కంటె ద్వి. త్రి. చతుర్థాద్యక్షర సంపుటి యైనపుడు గలుగు శ్రుతి సంస్కారము ఉత్తరోత్తరము బలీయమై యనుభవము ద్రఢీయ మగును. కనుకనే కవులెడనెడ ద్విప్రాసాదులను యత్నించి నిర్మించుచుందురు. ఛందమును శ్రవ్య తరము చేయునట్టి కవి సంరంభమంతయు శ్రావ్యతా మాత్ర విశ్రాంతము కాదు. పద్య సమర్పితమై రసాద్యర్థమును ఊర్జితము, దీపితము గావించుటయందే మహాకవి తాత్పర్యము. నీవింత యందు 'వింత' వింతనే స్ఫురింప జేయును. నీవింతయలుగుట వింతగా నున్నది సుమా యని సుధేష్ణకు దెలియ జెప్పునట్లున్నది. ఇంతటికిని కారణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూతురాలవు నీవు ఇపుడు కీచకుఁ దండితు జేయుదు ననుట వింతగా నున్నదే యని వ్యంగ్యము. పాదాది గగ ములు త్వరితగతిని వ్యంజించును. అందులో నను బలవంతులైన పతుల దలంచుటతో హృదయము మార్దవమును పొందుట. బిందుపూర్వక 'త' వర్ణము సౌకుమార్యమును చాటుచు నౌదార్యమును ధ్వనించును. పద్యగతి విలంబితమే. త్రి. ద్విపాసములు ప్రీతి మాధుర్యములే కాక దాంపిది మనోధృతిభావమును సూచించును. తనపతులు తప్పకుండ పగదీర్ప గలరన్న దృఢీకరణ భావనను సూచించు 'తీర్పన్' పాదాంతమున నిలచి భావి కార్యము సూచింపబడుచున్నది. పద్యము త్రస్య గతిని నడచి విలంబితా భావముల ప్రకటించును.

దగ్ధము లైనట్టులు ... మనకాజియఁగుట దీనికిఁ దగఁ గన్. (4-88)

సవ్యసాచి నిక్షిప్తాయుధంబైన శమీవృక్ష సమీపమున కరుగు నవసరమున సేనయందు దోచు నుత్పాతములను మూడు కందములలో జెప్పి ద్రోణాచార్యుడు నాల్గవ కందమున సేనను యుద్ధమునకు సన్నద్ధమై యుండవలయునని హెచ్చరించెను. ద్వితీయ పాదమున దప్ప అన్ని పాదము లందును ద్విప్రాస పాటింపబడినది. మహాప్రాణ సంయుక్తమైన గ కారము ధైర్యము లెడలించి నిర్వీర్యుల జేయుచున్నది. శ్రవణ సుఖము లేక సమ్మెట పోటువలె హృదయ విదారకముగా నున్నది. పదములు త్ర్యస్రములైనవి. షష్ఠమ స్థానము నందు జ గణము ఆయుధములు మండి అగ్నిజ్వాలలు పైకెగసిన రీతిని స్ఫురింప జేయును. ప్రథమ, తృతీయ పాదాంత పదములు ధైర్యము సడలినవై ద్వితీయ చతుర్థపాదముల లోనికి చొచ్చుకొని పోయి యొదిగి కౌరవుల సైన్యము అర్జునుని ధాటి కాగలేక భీష్మాదుల వెనుక నొదుగు భావి కార్యమును వ్యంజించుచున్నవి. చతుర్థ పాదమున షష్ఠ స్థానమందలి 'నల' గణము పరుగులు తీయు భీరువుల లక్షణమును రూపించును.

ఆద్య పురుషోపలాలిత ..., కార్ముకైక వరము గుమారా (4-131)

అర్జునుడు ఉత్తరునకు గాండీవ వైభవము నెఱింగించుట ఈ పద్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాసస్థానమందలి సంయుక్త ద కారము అద్భుతముతో బాటు భయమును కూడ కల్గించుచున్నది. కఱుచ కంఠమై గాండీవ ధనుః కాఠిన్యమును, నాల్గవ పాదమందలి న గణము ధనుస్సు యొక్క దివ్యత్వమును చాటుచున్నవి. 'కుమారా !'- సంబోధన ప్రేమతో చిన్నవానికి తెలియజెప్పు హృదయమును ధ్వనించును.

శౌర్యాటోపంబున ... దెపుడుఁ దన్నెదురు సేయంగన్. ... (5-12)

అర్జును డుత్తరునకు కర్ణుని పరిచయము చేయుచు నతని తనతో సమానుడుగ దుర్యోధనుడు తలంచునని చెప్పుట ఇందలి విషయము. సంయుక్త రేఫము అర్జునునిలోని యుత్సాహమును వ్యంజించును. కర్ణున కర్జునుని గాంచిన క్రోధ మధికమై అతని నిందించునటుల నేయునుగాని అర్జునుడు కర్ణుని గాంచిన నుత్సాహితుడై కర్ణుని వీరత్వము నభినందించును. పద్యము మూడు పాదముల విలంబితమై నాలుగవ పాదము ద్రుతగతిని పొందుట కర్ణుని గాంచిన నర్జునుడు పొందిన ఉత్సాహపు టుఱకలు. దుర్యోధనుని పేరు తలవగనే ఉద్వేగ మధికమై కర్ణునోడించి దుర్యోధనుని నిర్వీర్యుఁజేయవలయునని తలంపు త్వరిత భావము పొడసూపు చున్నది.

ఏ నీ విజయము వాగడగ ... సారెగొని విశృంఖల వృత్తిన్ (5-273)

కంకుని మొగంబు 'గంటి' సూచించి యిది యేమి యని యడిగిన ఉత్తరునకు విరాటుడిచ్చిన సమాధానము. 'ఏనీ' విజయము- ఏ దీర్ఘము నేనని చేతి చూపుడు వ్రేలును తనవైపు పెట్టుకొని 'నీ' అనుటతో ఆ చూపుడు వ్రేలునే ఉత్తరునివైపు త్రిప్పిన- 'ఏనీ' గగముచే ఆంగికాభినయము దృశ్యమాన మగుచున్నది. ప్రథమ పాదము ద్రుత గమనము ఉత్తరుని యెడగల వాత్సల్యమును సూచించుచు, ద్వితీయపాదము విలంబితమై అర్జునుని యెడగల నిర్లక్ష్య భావమును వ్యంగభూతము చేయుచున్నది. దీనిని 'ప్రౌఢి' శబ్దము ధ్వనించును. 'విశృంఖల వృత్తిన్'- అనుపదము రెండుచేతులు హృదయమున చేర్చి యొక్కమారు విదలించినట్టుల విశాలముచేయు నభినయము రూపించుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరాటునిలో అల్పుని యానందమును ప్రకటిత మొనర్చును. ఆనందభేదము లందును అల్పుడు ఊగిపోవును. కోపోద్వేగము వలననే కంకుని సాకెతో గొట్టుటయు జరిగినది. అల్పులు ఏ భావమును అణచుకొన లేరని భావము. అనిష్ట కార్యము నొనరించిన వారిని దండించుట ఉచితమే యనిచెప్పినట్లు కుమారుని విజయోత్సాహమున అతడు ప్రకటించిన పైతీరు అతని యాధిపత్య మునకు బదులుగా నిమ్నత్వమునకే సూచితమైనది. న వర్ణ ప్రాసము ఊనిక లేనిదై విరాటుని పేలవపు పలుకుల బోలినది. పాదాది యత్యక్షరము విషయ స్పష్టతకు తోడ్పడుచున్నది. పద్యము నాతి దీర్ఘము, నాతి కుఱుచయుగాక యునది.

నిండే సమయాబ్దములు ... నిండెనిండె నిక్కంబునకున్ (5-370)

'నిండె' పదము నాలుగుమార్లావృత్తమై సత్యమును తెగవేసి చెప్పున్నది నిండె సమయపాలనము - నిండె దుర్యోధను దేక ఛత్రాధిపత్యముగ రాజ్యము నేలుటయును. నిండె నిండె - ప్రక్కప్రక్కనే ఆవృత్తమై వారి కాయువును నిండినదని నొక్కి చెప్పుడకుగా తిక్కనగారు ఒక పదమును అనేక మారు లుపయోగించిరి. ఇన్నికష్టములు పడి తిరిగివచ్చిన వారి క్షేమసమాచారములు విచారింపక సమయము దప్పితిరి గాన చేయు విధి యెయ్యది యనిన కోపము గదా! కనుక ధర్మజుని హృదయము నిండ కోపము నిండినది. దృఢీకరణ భావమునకు ఏకపద పునరావృత్తి వ్యంజకము.

కుంతీ నందను లట్ల ... నడచి రనపుడు బోరితిన్ ... (5-404)

జనమేజయుడు వైశంపాయనునితో జెప్పిన విషయము. బిందుపూర్వక త కార ప్రాసము శ్రుతిమాధుర్యము నొనగూర్చుచు సుఖాంతమైన పాండవుల వృత్తాంతమును ప్రకటిత మొనర్చును. పద్యరచనలో సంతోష పారవశ్యము న్నది. ద్వితీయ, పాదాదిపై ప్రథమ, ద్వితీయ పాదములు పడుటతో వచ్చిన ఊనిక దానిని వ్యంజించును. తదనంతర మున్న నాల్గవపాదమందాపై వేగము ఊనిక పోవుట కథా విషయక ప్రశ్నమగుటయే కారణము.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసవ్యంజిత కందములు

వృత్తముల వలె కందములను నానారస వ్యంగ్య భూతములుగా నిర్మిం చుటలోనే తిక్కనగారి మహాశిల్పిత్వము రూఢి యగుచున్నది. అనుభావ, విభావ, సాత్త్వక, వ్యభిచారీ భావాది వర్ణనలవలన కవి పాఠకునకు రసాస్వా దము గావించును. సామాన్య కవులట్టి విషయములందు వృత్తములనే వాడు కొందురు. మహాకవికి లొంగని ఛందము లేదుకదా।

1. ఉలుకును వెక్కస పాటును ... బరవశత్వముఁ బొందెన్ (1-213)

కొలువుఁజేర నరుగుదెంచు భీమునిగాంచి మత్స్యభూపతి పొందిన భయానకానుభావములు పద్యమున వర్ణింపబడినవి. లఘు బాహుళ్యము విర ళుడు పొందిన భయవిస్మయాతిశయమును, భీముని వక్షస్థల విశాలత్వమును సూచించు భయానక భావానుభావమునకు తోడ్పడుచున్నది. 1, 2 పాదములు విరళ రచన విరాటుని యనుభావమును; 3, 4 పాదములు భీముని రాకపై అను భావ కారణములైన విభావ వర్ణన. ఇది చిక్కదనముగల రచన.

2. ఏమి కులంబున వాడొకొ ... నిచట నెవ్వరు గలరో. (1-216)

విరాటరాజు అంతర్గతమున భీముని యాకృతి గాంచి విస్మితుడై యను కొను మాటలు. సందియము, ఆశ్చర్య భావప్రకటన, అద్భుతమున కుద్దీపన మగుచున్నవి. మ కార ప్రాసము విస్మయము నధికతరము చేయుచున్నది. ఉత్తరార్థములో సాంద్రత అద్భుతస్థాయిక ఆలంబనా విభావముకనుక సాంద్రము పూర్వార్ధము కవిచెప్పిన మాట. కేవల భావ సూచన కలదగుటచే తేలిక.

3. అనుచుం దొరగెడు నశ్రుల ... దెంద మలమటఁ బొందన్ (2-222)

ద్రౌపది కీచకునిచే పరాభవింపబడిన నాటిరాత్రి మహానస శాలయందు భీముని గలిసికొని దమకు సంభవించిన దుస్థితి విచారించుచు సుధేష్ణను సేవిం చునెడ పొందుచున్న కష్టము దలంచి జారుచున్న కన్నీటి మోమును భీముని వక్షమున చేర్చెననుట – ఈ కరుణ రసానుభావము శోకము పొందిన వారిలోనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాక ప్రేక్షకులకును శోకహేతువే. దీనిని కవి యిట్లు సూచించెను. "భీముడు అవ్వనిత యవస్థయ దాల్చెనట"- అనగా నతడును దుఃఖితు డయ్యెను. చిన్న కందములో నిరుపరి కరుణరసానుభావముల ప్రకటింప గలిగిన చాతుర్యము సాటిలేనిది. పూర్వార్థమున వక్షము. ఉత్తరార్ధమున డెందము - మొదటిది బాహ్యము, రెండవది ఆంతర్యము. బాహ్యమున దుఃఖపు బరువు పడగా నాంతర్యము నలిగినది. మొదటిది బరువై రెండవది తేలికయగుటలోని స్వారస్యమిదియే. భీముడు ప్రేక్షక స్థానీయుడు. నటుని భావములతో తాదాత్మ్యము నొంది సాధారణీకరణము నొందినపుడే రసోద్భవ మగును. నటియైన ద్రౌపది దుఃఖము గాంచి భీముడును అవ్వనిత యవస్థయదాల్చెననుట భావతాదాత్మ్యము.

4. విరటుని బలంబు ... దాకు చందం బమరన్ ... (3-159)

శరనిధు లొకదాని నొకటి తాకు విధమున విరటు బలంబు, త్రిగర్తుల బలంబు ఒకదాని నొకటి దాకినవి. సైనిక విజృంభణము ఉత్సాహము వలన. ఉత్సాహము వీరరస స్థాయిభావము. వీర రసానుభావము పరాక్రమము. పరాక్రమ కారణమున సైనికులు జెలంగుట. రేఫ ప్రాసము నాతి మధురమై సైనికుల పోరాటమును వ్యంజించును. బలంబు - జ గణము ఉత్ప్లుతి కలిగి త్రిగర్తులు చెలంగిన తీరు వ్యంజిత మగుచున్నది. జ గణము ఓజోమయత్వము నాపాదించుచున్నది.

5. కంధరములు దెగి తలలు ... గనిసి కవిసిన యెడలన్. (3-230)

దామగ్రంధి యుద్ధము చేసినతీరు సుందరము. బిందుపూర్వక ధ కారము శ్రుతి మాధుర్యము గూర్చుచు పక్వమయిన తాటిఫలములు డుల్లిపడి నటులున్నదను బీభత్స మయిన విషయమును సుందరముగ తీర్చినట్లున్నది. ధ కార ప్రాసము దుష్కరమే. కాని పూర్వము బిందువు చేరుటచే శ్రవణ సుఖముగా నున్నది. ద్విప్రాసము మూడుపాదములందు పాటింపబడి దామగ్రంధి యుద్ధ నిపుణత్వ సుందరతను చూపుచున్నది. చతుర్థ పాద గమనము ద్రుతమై అధికముగా డుల్లిపడుచున్న తాటిఫలముల వేగమును దోలి దామగ్రంధి శౌర్యోద్వేగము ప్రకటిత మగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. కని యుత్తరుంచు ... దిగులు సొచ్చి యా బృహన్నల తోడన్ (4-51)

భయానక సాత్త్వికానుభావములు. స కార ప్రాసము ఊనిక లేనిదై ఉత్తరునిలోని యధీరతను చాటుచున్నది. నిడుద కందము. లఘు బాహుళ్యము. ద్రుతగమనము నొంది ఉత్తరునిలోని క్షణక్షణ భయభావ తీవ్రతను చాటుచున్నది. జిచ్చవడిన - ఉత్తర ద్విత్వాక్షరము వలన గురువై భయమున స్తంభీభావమున నుండిన ఉత్తరుని[illegible]రూపురూపించును. ద్వితీయార్ధమున పదమధ్యాక్షరముపై యతినిలచి తేలికయై యుత్తరుని మొదటి పటాటోపమును నిర్వీర్యము చేసి బృహన్నలను తేలికచేసిన ఉత్తరుడు బృహన్నల ముందుతేలికయయ్యెను.

7. పెట్టక కట్టక మౌళిం ... కిరీడంబు వొలిచెఁ బ్రిస్ఫురితంబై (4-167)

అద్భుతమునకు విభావము. వరదాన మహానుభావంబున కిరీటము అతడు ధరింపకయే శిరమున నమరుట అద్భుతము. ద్విరుక్త మూర్ధన్య ట కార ప్రాసము కిరీటము పుట్టిన రీతిని సమర్ధించుచున్నది. 'నభో' మహాప్రాణ భ కారము యత్యక్షరమై ఆరోహణ గమనము ననుసరించుచు పాఠకుల శిరము లెత్తించు చున్నది.

8. పెనుఁగుదుట నిండిన చూతంబును ... నూత్నసౌభాగ్యమునన్ (5-401)

ఏకాసీనులైన ఉత్తరాభిమన్యులు పెద్దపాదునందున్న చూతము నవమాలికల వలె నూత్న సౌభాగ్యమున వెలుగొందిరని చిన్నపద్యమైన కందకమున తేటపఱచబడినది. చూతము-మామిడి తోరణములు శుభకార్యములలో ముఖ్యముగా పెళ్లికార్యములలో అలంకరింతురు. నవమాలికయు పుష్పితయై ఆకర్షణీయముగా నుండును. చూతవృక్షము దృఢమైనది. నవమాలిక మృదువైనది. నవమాలికకాధారము చూతము. చూతము నవమాలిక కాశ్రయమిచ్చుట శోభావహము. శృంగార రసానుభావము. నిడుద కందము న కార ప్రాసము సుకుమారమై మాధుర్యము నొనగూర్చుచున్నది. ప్రథమార్ధము లఘుబాహుళ్యమై ఏకాసనాసీనులగుటకు వారు చూపిన ఆసక్తిని వ్యంజించుచున్నది. ద్వితీయార్ధము, సంయుక్త ద్విత్వాక్షర భరితమై వారాసీనులైన తదుపరి బరువును వ్యంజించుచున్నది. సుందర సుకుమారమైన ముగ్ధమనోహర శృంగారానుభావన. ***

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణనాత్మక కందములు

1. పరిచారికాత్వరేఖా ... బిరము ద్రుపద కన్యక జొచ్చెన్ (1-292)

ద్రౌపది సైరంధ్రి జాతివేషమలవడునట్లుగ తీర్చికొని విరాటపుర ప్రవేశ మొనరించినది. ప్రథమపాద స గణాంత ఆరోహణము జ గణము యొక్క ఉత్ప్లుతి పరిచారికాత్వరేఖ పరిపూర్ణత మేనియందెట్లు అచ్చువడ జేసినదో తెలుపుచున్నది. బాహ్యాంతఃకరణములు రెండును వర్ణితములు. బాహ్యాకృతి పరిచారికత్వమును పొందినది. అంతఃకరణము నందును సేవ చేయవలయునను భావమును స్థిర పఱచుకొన్నది. ప్రథమార్థమున రెండు జ గణములు నిలచి అచ్చుపడి నట్లున్న ఆకృతి సూచితము. ద్వితీయార్థపు ద్రుతగతి ద్రౌపది పురప్రవేశమును సూచించును.

2. విచ్చెం దిమిరము కాపులువచ్చె ... వంతయెల్ల దొగలకున్ (2-237)

ప్రభాత కాలవర్ణనము. ద్విత్వ చ కారము ప్రాసస్థానమున నిల్చి చీకటిని చీల్చి లేత వెలుగుల జిమ్ముచున్నది. ప్రాస చీకట్లు పగిలిపోయినట్లున్నది.

3. ఇనుడు దనకడకునేతెంచిన ... సంభావనముల గౌరవ మందెన్ (2-318)

సూర్యాస్తమయ వర్ణన. న వర్ణము పద్యము నందంతటను పునరావృత్తమై మాధుర్యమును గలిగించి పశ్చిమాశాంగన కన్నులలో మెదలిన సున్నితమైన భావములను వ్యంజించుచున్నది. 'మెఱసి' సంధ్యా సమయమున నీరెండ బంగారు వర్ణమును సూచించును.

4. కాంచనమాలాలంకృత ... బంధుర భంగిన్ ... (4-45)

ఉత్తరుని ఆజ్ఞగా ధనంజయుడు రథసారథిగా సమ్మతించి రథమును యుద్ధమునకు సన్నద్ధము చేసిన వర్ణన.

కుఱుచ కందము. బిందుపూర్వక 'చ' కారము సువర్ణమాలలు, మణిమయ పంచానన కాంతులను నలువైపుల వెదజల్లినటులున్నది. గురుబాహుళ్యమై పంచానన ఓజస్సుమ ధ్వనించును. "సింగంబాకటితో ..." పద్యమును తాకుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శీలచిత్రణ కందములు

1. ప్రబలుండారయ ... నాతనికి నవశ్యముఁ గల్గున్ (2-164)

ప్రథమార్థమున త్రిప్రాసము, ద్వితీయార్థమున ద్విప్రాసము శ్రుతి మాధుర్యమును గూర్చుచు కీచకుని మరణము కలిగించు సంతోషమును వ్యంజించుచున్నది. స గణ భ గణముల ఆరోహణావరోహణములు సింహబలుని బలాధిక్యతను, అనిలతనయుని చేత నతడు జయింప బడుటయును సూచించుచున్నవి. 'జయింప'- జగణము అనిలతనయుని యాధిక్యతను పైకెత్తుచున్నది. ద్రౌపదికి భీముని బలమునెడ విశ్వాసము, భీమునకు ద్రౌపదియందుగల యనురాగమును సూచించుచు, భార్యను పరాభవించిన మూర్ఖునియందు పగ తీర్చుకొనగల శీలముగల వాడుగ సమర్థింపబడినది.

2. నీతోడి పరిచయము లేదే ... నైజమెఱుగవు కంటే (3-52)

'గగ' ప్రారంభముతో పద్యము విలంబిత గతి ననుసరించుచు ద్రౌపది పరాభవముతో వ్యథితుడైన అర్జునుని హృదయభారమును సూచించును. 'అనింద్య' జగణము ద్రౌపది శీలము నెత్తి చూపుచున్నది. పుణ్యశీలుర పరాభవము సత్పురుషులకు దుఃఖహేతువు. 'నైజమెఱుగవుకంటే' అనుమాటలో ద్రౌపది శీలప్రశంసయే గాక అర్జునుని శీలమును వ్యంజితమైనది.

3. నిను నీవ పొగడికొని ... సేనకుం బ్రియమెసగన్ (5-22)

'ని' ప్రాసము 'న' వర్ణము పద్యమున నెక్కువగా పునరావృత్త మగుటతో కర్ణుడు తనను తాను పొగడికొనిన విధము 'నిన' లో శబ్దించుచున్నది. కర్ణుని డాంబిక శీలము అశ్వత్థామచే నధిక్షేపింప బడుచున్నది. నిడుద కందమై అశ్వత్థామ కర్ణుని నిందించిన తీరు వేగమును తెలుపుచున్నది. ప్రథమార్థమున షష్ఠ స్థాన 'నలము' తేలికదనమును, ద్వితీయార్థమున షష్ఠ స్థానమందలి న గణము అధిక్షేపణమును ప్రకటించుచున్నది.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము

కందములు

1 "కందము జాతి యనబడు పద్యము మాత్రాచ్ఛందో విభాగమునకు చెందినది. చతుర్మాత్రా గణనిర్మితమైన యార్యా కుటుంబము నందలి యార్యా గీతియే ఆంధ్రమున గందమైనది. ఆర్యా పూర్వోత్తరార్థములు పూర్వార్థ లక్షణములే యైనచో ఆర్యాగీతి యేర్పడును. అట్లే గాథయు పూర్వోత్తర దళ ములు పూర్వాదళ లక్షణములే యైనచో స్కంధక మేర్పడును. పాదాంత గురు త్వము, విషమ స్థాన జ గణ నిషేధము, షష్టస్థాన నియత నల, జగణాన్వతర త్వము నిందు జెప్పబడకున్నను గాథాలక్షణము నుండి వాని నాకర్షించుకొన వలయును. ఇట్టి లక్షణముగల ప్రాకృత స్కంధకమే ఆంధ్రమున గందమను పేర వ్యవహరింపబడినది."

"సర్వ చతుర్మాత్ర గణో
గుర్వంతాష్టమ గణోభయార్థః స్కంధః
పూర్వత్రిగణౌ జాంఘ్రిః
సర్వత్రాయి జనజోన్లీజౌ వాషష్ఠః-"

స్కంధక లక్షణములు జెప్పుచు జయకీర్తి.

ఆంధ్రుల యాదిచ్ఛాందసికుడు రేచన చెప్పిన కందపద్య లక్షణము.

"కందము త్రిశర గణంబుల
నందునుగా భజసనలము లైదున్ గణముల్
పొందును నాడిట నలజము
లొంచుం దుదగురువు జగణ మొప్పదు బేసిన్."

2 "యథోచిత విరామములచే బథ్యాకందము మాధుర్య గుణవ్యంజ కము కాగలదు. నిర్విరామత్వముచే విపులాకందము ఓజో గుణ వ్యంజకము

1. ఛందః శిల్పము : డా॥ పాటిబండ మాధవశర్మగారు.
2. " " "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాగలదు. జ గణా వృత్తిచే నుత్ప్లుతగతి యగుచు చపలకందము నానారసము లందు నిక్షిప్త చిత్తావస్థను వ్యంజింపగలదు. విషమస్థాన జగణము కందపద్య గమనమునకు ఎంత భంజకమగునో సమస్థాన జ గణమంత రంజకమగును. రసప్రసంగము లేని పట్టులందును జగణ కల్పితమైన కందగమన చాపల్యము చమత్కారకరమే యగుచున్నది."

* * *

సీసములు

"అనేక మహా విషయములతో పాటు సీస పద్యము వ్రాయుట యిట్లని తెల్గు జాతికి నేర్పిన మహామనీషి కవిబ్రహ్మ. ఆయన సీసపద్య మొక కాంచన సౌధము ఆ సౌధమునకు కొన్ని మెట్లుండును. వాని వెంబడి పోయినచో రత్న శిఖరమును సమీపింప వచ్చును."[1]

కవిత్రయమువారి సీసములు కథనాత్మకములు, వర్ణనాత్మకములు నని రెండు తెఱంగులు. కథనాత్మకముల యందు నామకథనము, వృత్తాంత కథనము, ఇతిహాస కథనము, ఇతిహాస పరంపరా కథనము మహాత్మ్య కథనము- ఇత్యాది విషయభేదము గమనింపదగినది. వర్ణనాత్మకము త్రివిధములు- ఆలంబన రూప గుణ వర్ణనాత్మకములు, అనుభావ వర్ణనాత్మకములు, సాత్త్విక భావ వర్ణనాత్మకములు.

గంభీర వస్తువర్ణనము నందును, విస్తృత విషయ ప్రతిపాదనము నందును, నాయక ప్రతినాయకుల గుణకీర్తనమునందును వినియుక్తములయిన సీసములు పెక్కు తీరుల నలంకృతములై వర్ణితమయిన అర్థము యొక్క యుదాత్తతకు దగియున్నది. యుద్ధరంగ వర్ణన లందు సేనాంగములను, సేనా విజృంభణములను, నాయక ప్రతినాయకుల రూపగుణ కర్మలను, వీరాలాపము లను, యుద్ధరంగములను వర్ణించుపట్ల కవిబ్రహ్మ సీసములు వర్ణ్యాంశ సాక్షాత్కరణ సమర్థములై పరమ రమణీయ శిల్పములై యున్నవి. ఉపమ, రూపక

1. ఆముక్తమాల్యదా సౌందర్యము : డా॥ తుమ్మపూడి కోటేశ్వరరావుగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సందేహ, ఉత్ప్రేక్షాద్యలంకార పరంపరా ప్రతిపాదనమున కవిత్రయము, విశేషించి తిక్కన సీసపద్యములను ప్రయోగించి యుండిరి. వర్ణితము లయిన వస్తువుల గుణముల, క్రియల సామ్యమును వ్యంజించుటకు ఆ సందర్భము లందలి సీసములు నియత పాదాంత విరామములు, తుల్యారంభావసానము లై సమత గుణ బంధురములై యుండుట గుర్తింపవచ్చును.[1]

విరాటపర్వమునందలి సీసముల సంఖ్య 98.

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమాశ్వాసములలో వరుసగా 18, 42, 13, 10 మరియు 15.

తొడరిన హరునైన దోర్బలంబేనఁ దన్ను
మిగులంగ నీఁడను మేటిమాట ... (ii-204)

పరాభవింపబడిన నాటిరేయి మహానసశాలలో భీముని గలిసికొని తన భర్తల యొక్కొక్కరి యౌదార్యము నుగ్గడించుచు ద్రౌపది యర్జునుని ప్రశంసించిన తీరు సుందరము. ప్రతిపాదము చివర 'మాట' యను అంత్యప్రాసము కుదిరి శ్రవణసుఖత్వము నిచ్చుటయేగాక పద్యమునకు సౌందర్యమును కూర్చినది. ద్వితీయపాద ప్రథమ దళమునందు దప్ప అన్నిపాదములందు యతివద్ద వాక్యము విరిగి పద్యమునకు లయను గూర్చుచున్నది. ద్వితీయపాద ప్రథమ దళమున 'న' వర్ణము వద్ద విరిగి ద్వితీయ దళములోని 'ర్హు' పై సుంత విశ్రమించి 'నర్హు' పదము ద్రౌపది హృదయాంతరాళము నందలి సంతోషపు పొంగును సున్నితముగా పైకుబికించుచున్నది. అమరేంద్రుని యర్ధాసనము నధిష్టించిన యర్జునుని వైభవ స్మరణ మాసంతసమునకు కారణము. అందున అర్జును డనిన ద్రౌపది కభిమానము మెండు. భర్తల వైభవము భార్యలకు గర్వ కారణము గదా! ప్రతిపాదమున పూర్వార్ధమున నొక మహత్కార్యమును దానికి

1. ఛందఃశిల్పము : డా॥ పాటిబండ మాధవశర్మగారు.
2. చూడు : ఛందః శిల్పము : సీసములు.
—డా॥ పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావలసిన గుణము ఉత్తరార్థమున నొక క్రమమున గూర్చబడినది. తిక్కనగారి సీసములలో క్రమవిన్యాసము. సీసము నందలి విషయము ఎత్తుగీతిలో సమర్థింప బడుట యనునవి వైచిత్రి విశేషములు. అద్భుత విభావ వర్ణనము. గత వైభవ స్మరణచే మన సుద్వేగమును పొంది సీసపాదములన్నిట ఉత్సాహముతో నర్జు నుని విష్టతను పేర్కొనినది. తేటగీతి యందలి చివరి పాదములో నా యుత్సాహ మునకు ప్రస్తుత దైన్యస్థితి స్పర్శ తగిలి-"ఎందు కలుగునె యర్జును నీడువాడు" దీనముగ వాక్యము ముగిసినది.

కాంచనమయ వేదికా కనత్కేతనో

జ్జ్వల విభ్రమము వాడు కలశజుండు ... (V-4)

కురుసేన యందలి యోధుల కేతనముల మొదట పేర్కొని వారి నామ ముల నెరింగించుటలో తిక్కన చమత్కారమును సాధించిరి. చమత్కారము నాటకీయత. టెక్కములు రథములపై భాగమున నమర్చబడి యుండుటచే రథములోని రథికులకంటె ధ్వజములే దూరమునుండి చూచువారికి స్పష్టముగా కనిపించును. అట్లు చెప్పుటచే ఒక వైపు దూరమున నున్న అర్జునోత్తరులు. వారి కభిముఖముగ నున్న వివిధములైన పడగల రెపరెపలతో కురుసైన్యము దృశ్యమానమగుచున్నది. ఈ క్రమములోనే తరువాతి పద్యములో ఆయా యోధుల సామర్థ్యము లుగ్గడింప బడినవి. తరువాత వారేర్పరచుకొన్న యుద్ధ వ్యూహ చిత్రణమునకు పద్యము భూమికగా నున్నది. సీసమున నాలుగు పాద ములందు ద్రోణు. ద్రోణసుత. కృప. కర్ణాదుల పేర్కొని ఎత్తుగడ యందు కురు వంశ పురుషులైన దుర్యోధన భీష్ముల పేర్కొనుట - పైవారికంటె వీరి ప్రాముఖ్యము మిన్నయైనది. ఉరగ చిహ్నమును పురస్కరించుకొని దుర్యో ధనుని టెక్కమును 'పడగ' యనుట సాదృశ్యౌచిత్యము సాధించ బడుచున్నది. అతడు ఉరగము. పాండవుల కాటువేయ వలయునని ఎప్పుడను పడుగ విప్పు కొని చూచుచుండును. కురుక్షితి- 'క్షి' అక్షరము మీద ఊనిక దుర్యోధనుని యెడ నర్జునునకు గల యక్కసు ఉచ్చారణలో ధ్వనిత మగుచున్నది. ఊనిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావ వ్యక్తీకరణ సమర్థమై అభినయించుచున్నది. "శబ్దమున కభినయ శక్తి గలదు."[1] సురనదీసూనుడు - 'దీ' - ఈకారముతాటిచెట్టు ఎత్తు నిరూపించును. భీష్ముని మహోన్నత విగ్రహమును సాక్షాత్కరింప జేయును. సురనది హ్రస్వాంతము నల గణమును సరిపోవును. నగము వేయుటతో మేరుపర్వత శిఖరోన్నతుడైన భీష్ముని యాకృతి సాక్షాత్కరించుచున్నది. ప్రథమ పాదమున ప్రథమదళము 'కేతనో' దగ్గర దళము విరిగి 'జ్వాల' మీద పడుటచే వాక్య విన్యాసము బరువుగా నున్నది. విభ్రమ శబ్దము కేతనపు రెపరెపలను ధ్వనించుచున్నది. ద్వితీయ పాదమున ప్రథమ దళములోని 'కే' దగ్గర దళము విరిగి ఏత్వముచే ఆకాశము నంటుచున్నట్లున్న యతని కేతనము ఎత్తును రూపించుచున్నది. చతుర్థపాదములోని ప్రథమ దళము పతాకా - విహారంబు ద్వితీయ దళమునకు వ్యాపించి కర్ణుని పతాకపు విస్తీర్ణమును సూచిత మొనర్చినది. పతాకా- దీర్ఘాంతము తత్సూచకమే.

అనుదినంబును నంతకంతకుఁ బెరిగెడి
యధిపతి మన్నన యప్పుఁ దీర్ప ... (ii-205)

తీర్మానురూప భావ వ్యక్తీకరణ. మూడు పాదము లందంత్యమున నిలిపిన 'ప' వర్ణము అతని దృఢనిశ్చయమును వెలార్చుచున్నది. కర్ణుడర్జునుని ఎదుర్కొనుటకు గల కారణ విశ్లేషణ మీ పద్యము. ఉత్తరోత్తర యతని విలువిద్య వెలవెలబోవనున్నది. కనుకనే నాల్గవ పాదాంతమున 'ప' వర్ణమును చేర్పక 'చేయ'- అనుటలో దృఢత్వము కొంత ప్రిదిలినది. వెలయజేయ-చాల తేలికైన పదములు. పసుల జాడ-శ్లేష ధ్వనితము. పసులవెంట, పసులవలె- రెండర్థములు. పసువుల - అనక 'బసుల' యనుటలో నిర్లక్ష్యము ధ్వనితము. పసువులు ప్రతీకార వాంఛ లేనివి. క్రొత్త వ్యక్తుల జూచిన బెదరును. వీరుడైన యర్జునుని జూచి వారు బెదరుచున్నారని ఎత్తుగీత యందు సైన్య సమూహములు తేలికగా నిందించుట అతని యర్థరథిత్వమునకు నిదర్శనమే. వీరుని

1. అనుశాసనిక పర్వపీఠిక : డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎమటి వీరుల నెప్పుడును చులకనజేయడు. అర్జునుడు కర్ణునిగూర్చిన ప్రస్తావన వచ్చినపుడెల్ల ఉదాత్తముగానే చెప్పును. "యోధాగ్రేసరు డిద్ధతేజుడు" (5-11).

ఏపాదమున కాపాదము తెగుటచే అర్థ స్ఫుటత్వమున్నది. అధికమైన సంయుక్త ద్విత్వాక్షరములు లేక శైలి పటుత్వమును గోల్పోయినది.

ఏనుంగునెక్కి పెక్కేనుంగు లిరుగడ
రాఁ బుర వీథులఁ గ్రాలఁ గలదె ... (v-204)

అర్జునుడు దుర్యోధను నాక్షేపించు పద్యము. పద్య ప్రారంభమే చమత్కారమైన వ్యంగ్యమును వ్యంజించును. సమయము చిక్కినపుడు అహితులు నిందించుకొనుట లోక సహజము. ప్రథమ పాదమంతయు నవహేళనయే. ఏనుంగు- దీర్ఘ 'ఏ' కారము దుర్యోధనుని వెక్కిరించు చున్నట్లున్నది. పెక్కేనుంగు - మరియొక వెక్కిరింత. యుద్ధమునం దోడిపారిపోవుచున్న వానిని గూర్చి పలికిన ఎకసక్కెములు. 'కలదె' పదము ఆక్షేప వ్యంజితము. పెక్కేనుంగు-'క్కే' ద్విత్వ యక్షరముపై కిలేచి వెక్కిరించుచున్నది. నాలుగు పాదము లందున్న విషయము నగరమున దుర్యోధను డనుభవించుచున్న వైభవ విలాసములు. వానికిదూరమైన వాడు అర్జునుడు. సమర్థు లడవుల పాలుకాగా, యుద్ధమున నిలువలేని యసమర్థుల కవియేల - అని. తొల్లింటి చూఁగలదె జూద మిచ్చట నాడంగరాదు - అనునది నింద. పైనాలుగు పాదములకు ఎత్తుగీతి యందలి 'కయ్యమున నోడి పాఱిన' వాక్యముతోముడి. మరలి యీ తనువు విడిచి సుగతి వడయుము - అని నింద. అనగా నీకీ బ్రతుకెందుకు ? - అని. విరోధి వీరునకు వెన్నుజూపి యింకను బ్రతుకు టెందులకు ?- అని యర్జునుని నింద.

* * *

వర్ణనాత్మకములు

కరుణా రసము వాంగి తొరఁగెడు చాడ్పున
శశిరేఖ నమృతంబు జాలువాఱ ... (v-204)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరిహరనాథ మూర్తి విశేష వర్ణనము. ఆ మూర్తి శిరము, గళము, ఉరము, నాభి- వర్ణితాంశములు. క్రమ విన్యాసము నందును కవి చమత్కారము నొదవించును. మొదటి పాదమున శీర్ష స్థానము చెప్పబడి రెండవ పాదము నాభికి దిగుటతో ప్రేక్షకుని చూపు తదనుసారియగును. మూడవ పాదమున మరల గళమును వర్ణించుటతో చూపుపైకి ప్రసరించును. నాల్గవ పాదమున ఉరము. విచిత్రముచే విప్పారిన కళ్లతో మూర్తి విశేషమును గమనించుటలో చూపులపైనుండి క్రిందకు - క్రింది నుండి పైనికి ప్రసరితము లగుచున్నవి. అభినయము పాత్రగతమైనది. కాని తిక్కనగారు పాఠకులను సైతము అభిన యింప నేతురు. సాక్షాత్తు మూర్తిని దర్శించిన యనుభవమే కాని పద్యము చదువుచున్నట్లులేదు. రెండు ఆకృతుల కలగలుపు. అద్భుత దృశ్యము. ఇదేదో విచిత్రముగా నున్నదేయని యనుకొను నంతలో తేటగీతిలో సురనదియు కాళిందియు బెరసినట్టి కాంతిపూరంబుశోభిల్లు శాంతమూర్తి "తిక్కనగారి మనంబు నందు సన్నిధిచేసిన సర్వేశ్వరుండ"ని పైకి ఎత్తి చూపబడినది. గంగా యమునల సంగమము నా కాంతిపూరంబుతో పోల్చుట. ఆకృతి యెట్టిదో పఠిత నేత్రములకు దృశ్యమాన మగుటకే. మూర్తి విచిత్రమైనది. పద్యమును విచిత్రమార్గముననే నడచినది. ఇదియేమి యని విస్మయ పడుచున్న పాఠకు నకు తేటగీతి ఉపమానముతో 'ఓహో యితడా' యనునటుల. ఎవరితడు? శాంతమూర్తి. సర్వేశ్వరుండు కానోపు న్నట్లు, దీర్ఘాక్షర గణముతో ప్రారం భమగుటచే అమృత ప్రవాహ మనంతత్వము నిరూపించును. లఘువుతో ప్రారం భమై లఘువుతో నంతమగుటచే విషయ మక్కడ యాగుచున్నది. అంతటివాడు కనుపించుటతో నోట మరియొక మాటరాక ప్రేక్షకుడు పొందిన యాశ్చర్య మును లఘ్వంతము నిరూపించును. రేఫ ప్రాసము, సురనది, కాళింది కలిసి సుడులు తిరుగు శబ్దమును ధ్వనించుచున్నది.

మహనీయ మూర్తియు మానవైభవమును
సౌకుమార్యంబును సరసతయును. (i-67)

అర్జునుడు చేసిన ధర్మరాజు గుణకీర్తనము, యతి నియమము పాటింప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడి పద్యము బహు సుకుమారముగా నడచినది. ఇంద్ర గణములలో స గణ మునే ఎన్నుకొనుటలో అంత్య గురువు 'నీ' నెంత సాగదీసినచో ధర్మరాజు మహత్త్వ విస్తృతి యంత వ్యక్తము. ప్రభుత్వ - మహాప్రాణ 'భ' కారము ఉత్తర సంయుక్తాక్షరము వలన గురువై పరరాజుల కలిమిని స్వాధీన పఱచు కొను సార్వభౌమత్వమును చాటుచున్నది. సీసము నందలి నాలుగు పాదము లందు ధర్మ నందనుని విశిష్ట గుణము లుగ్గడింపబడి ఎత్తుగీతి యందు ప్రస్తుత మనుభవింప బోవు దైన్యస్థితి చెప్పబడినది. పాఠకుని మదిలో కరుణోద్భవ మునకు విభావమగుచున్నది. ధర్మరాజు దీనస్థితి యెడ జాలిచూపునటులే ఎత్తు గీతి ప్రారంభమున సూర్యగణములు రెండు న గణము లగుట చమత్కారము. ఎత్తుగీతి యందలి విషయము నేలమీద నిస్సత్తువగా నడుగులో నడుగు వేయు నర్జునుని హృదయభారమును వ్యక్తపఱచుచున్నది. పద్య పఠనమున యతినియమముచే అనుప్రాసవలన మాధుర్యము వ్యంజిత మగుచున్నది. అధిప చెపుమ-లఘ్వక్షరములచే అర్జునుని కంఠ గాద్గద్యము నూహింప జేయుచున్నది. ఎక్కువగా నొక్కి మాటలాడలేని తనము - విషాదము ధ్వనితము. వాక్య నిర్మాణమును విరళమై యొక తూగును కల్పించి గుణకీర్తన మొనరించు పాత్రి భక్తిని వ్యంజించుచున్నది.

వెలవెల బాఱుచు వెగడొందుఁ బెదవుల
తడియాఱ నెంతయుఁ దల్లడిల్లు ... (iv-80)

హాస్యమున కాలంబన విభావము, భయమున నుత్తరుడు పొందిన భయానక, సాత్త్వక, వ్యభిచారి భావములు వీరోచితములు కానందున హాస్య మునకు భాజనము లగుచున్నవి. సీసభాగము నందలి విషయము, గీతమునందలి విషయము వేరువేరుగా రెండు భాగములనునట్లున్నవి. కురుసేనను జూచిన భయము వలన కలిగిన సాత్త్విక వ్యభిచారీ భావములన్నియు సీసమునందే చెప్ప బడి ఎత్తుగీతిలో తనను విడువుమని యర్జునునకు చూపిన ఆశలు పతిత హృద యమున హాస్యము నొదవించుచున్నవి. ఒకటి, నాలుగు పాదములందు యతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాటింపబడి, రెండు - మూడు పాదములలో ప్రాసయతి నియమితమై ఉత్తరుని మనోవైకల్యముతో పాటుగ పద్యమంతయు వణకుచున్నటులున్నది. వెలవెల, తల్లడిల్లు, తటపట - పదములలో ద్వితీయాక్షర పునరావృత్తి పద్యమునే వణకించుచున్నది. "జిల్లన నంగంబులెల్ల నిండ జెమర్చ"- లోపలనుండి పైకుబికి జిల్లుమని వచ్చినట్లు శరీరమంతయు చెమర్చిన దనుటచే హృదయము నుండి పుట్టిన అతని భయ తీవ్రత వ్యక్తమగుచున్నది. గీతమున ప్రాసస్థానము నందలి ష్ట, ష్ట్ర - అక్షరములు అర్జునుని కోపమును వ్యంజించుచున్నవి. ఇందలి విరళ రచన పాత్రికంపనమునకు వ్యంజకము.

శ్రవణపుటంబులు వ్రయ్యంగ దాకి సం
క్షోభంబు గావించె గుణము మ్రోత ... (iv-180)

అద్భుత విభావ వర్ణనము. పాండవ వీరుడు రథనేమి నిస్వన జ్యానాద మేదురంబగు శంఖారావంబు నెలగ నడచివచ్చు సమయమున ఆ వచ్చుచున్న వాడు వివ్వచ్చుదని దుర్యోధనునకు దెలియజెప్పు సందర్భము. పద్యప్రారంభ పదము 'శ్రవణ' శ్ర-రేఫసంయుక్త శకారము, యత్యక్షర రేఫ సంయుక్త వకారము, వినసొంపుగాక కాఠిన్యములైన గుణము మ్రోత చెవిలో దూరి గూబను పగిలించు తీరును వ్యంజించుచున్నది. ద్వితీయ పాదమున 'బ్రహ్మాండభాండంబు'- పదములు 'భాండాం' యను ధ్వనుల ననుకరించుచు భయమును గొల్పుచున్నవి. తృతీయ పాదమున ప్రథమ దళమునందలి యత్యక్షరము 'క్రా' దీర్ఘాక్షరమై ధ్వజపు విశాలత్వమును, రేఫము ధ్వజపు రెపరెపలను శబ్దించు చున్నవి. చతుర్థ పాదమునందలి శకటరేఫ ప్రాసము కిరీట కాంతి యతిశయము చాటుచు పఱివోయిన చూడ్కిని దెలుపుచున్నది. గుణముమ్రోత, శంఖారావము, పడగ పఱపు, కిరీటకాంతి పరిమితములు గాక ఎట్లు విశ్వమంతటను వ్యాపింపజూచునో అట్లు దళములును నెక్కడివక్కడ విఱుగక ద్వితీయ దళములోనికి చొచ్చుకొని పోయిఆయా వస్తు గుణానుకరణము జరిగినది. సీసభాగమున కార్యములు జెప్పి ఎత్తుగీతి పూర్వార్థమందు తదాధారములైన వస్తు సామాగ్రిని ఒక క్రమములో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పి "వేఱుకొన్ని యైననుజ్జ్వలాద్భుత భంగు లై యున్నె ఇట్లు"- అని సమర్థించుటచేత అద్భుత రసోచితమగుచున్నది. చెప్పినతీరు ద్రోణుని మదిలో నాశ్చర్యము; దుర్యోధనునిమదిలో భీతి గొల్పవలయునని. కిరీటి యెడ గురువునకు గల యాదరాభిమానములు సూచితములు.

కలపంబు లభినవ గంధంబులుగ గూర్చి
తనువున నలదుదు దనువుగాగ ... (i–107)

అలంకరణము నందలి క్రమవిన్యాసము, లేపనము, తిలకము, పువ్వులు, హారాదులు - స్త్రీల యలంకరణములు. వీనిలో నొక క్రమమున్నది. ఈనాటి స్త్రీలకును నిదియే యనుసరణీయ మైనది. 'పౌడరు' అద్దికొని, తిలకము దిద్దికొని, కురులలో పువ్వులు ముడుచుకొని తదుపరి ఆభరణాదులు ధరింతురు. వీనిలో ప్రతిదియు నొక కళయే. అనగా నీ పనులలో పనితన ముండవలయును. ఏ పనితనము సౌందర్యము నొనగూర్చుచు తద్వారా ఆనందము నందించునో అదికళ. కళ నిర్మాణము శిల్పము. అందుకే ద్రౌపది 'వివిధ శిల్పముల బ్రవీణనై' - యని పలికినది. ఉభయ కావ్య ప్రౌఢి శిల్పమున పారగులైన తిక్కనగారు ద్రౌపదిని శిల్పిగా, కళాకారిణిగా చిత్రించిరి. సీసపాద దళము లెక్కడి వక్కడ తెగి విశ్రమించుచు ద్రౌపది చెప్పు విషయము నాలకించు విధము దోచుచున్నది. ద్రౌపది భాషించునది పురుషుని తోడ గదా! కనుక నతనికి వివరణాత్మకముగా విడమర్చి చెప్పుచున్నది. ద్వితీయపాద ప్రథమదళమున 'సారించి' పదము తిలకము నరగదీసిన తీరు నభినయించుచున్నటులున్నది. పట్టమహిషియైన ద్రౌపదియు నంతఃపురమున నున్నవేళ సైరంధ్రులచే టులే యలంకరింపబడినది కాబోలు. తనయనుభవముల నెమరువేసికొనుచున్నది. పద్యమంతయు మృదువైన పదములచే నతి సుకుమారముగా నడచి స్త్రీల యలంకరణ యందలి నాణ్యతను చాటుచున్నది.

అల్లదనంబున యనువు మైకొనఁ జూచు
నడపుకాంతికి వింత తొడవు గాగ ... (i–245)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తి వర్ణనాత్మకమైన పద్యము. ఉత్తర మొదటి సారిగా రంగము మీదికి రాబోవుచున్నది. తెరమెల్లగా పైకి లేచుచున్నది. చరణములు, నడుము, వక్షములు, కన్నులు - క్రమములో వర్ణితములు. అన్నిటి యందును జవ్వనము నివ్వటిల్లుచున్నది. ఎత్తుగీతి చివరిపాదమునందలి యుపమానమును ఐదు సూర్యగణములు తమ ప్రభావముచే మెరయించుచున్నవి. ఉపమానముచే కావ్యమున ఉత్తర ప్రాధాన్యము చెప్పబడుచున్నది. తిక్కనగారు ఉత్తరను వర్ణించునపుడెల్ల ఆమె యౌవనము మీదనే కేంద్రీకరించుచున్నాడు. కావ్యము నందలి 'లలిత శృంగా రాధిదేవత' ఆమెయే పంచమాంకములోని ఉత్తరాభి మన్యుల వివాహమును సూచించుచున్నది. అందువలననే "అలరు విలుతు పువ్వుటమ్ము వోలె" యని ఉపమింప బడినది. ఉత్తర ప్రవేశక్రమము కావ్య గత పాత్రప్రవేశముకాదు. నాటకములో పాత్రప్రవేశము. తిక్కనగారు ముఖ్య పాత్రలన్నిటిని సీసముననే పరిచయము చేసిరి. పతాకగా పరిగణింప బడుచున్న ద్వితీయాశ్వాసమున్దప్ప ప్రతి యాశ్వాసము నందును ఉత్తర ప్రసక్తియున్నది. కురువంశాన్వయ హారమున సూత్రి ప్రియురాలు కనుక పై నాలుగు పాదము లలో కరణములు చెప్పబడి ఎత్తుగీతియందు తదనుగుణావయవములు జెప్పి యౌవనపు సొగసు బహు సుందరముగ చిత్రింపబడినది.

కర్త వాచకమును ఎత్తుగీతిలో జెప్పి వాని కార్యములు సీసమున వర్ణించు నీపద్ధతి రచన తిక్కనతోనే ప్రారంభమయినది.

పదతలంబుల కెంపు పరగిన తలము కుం
కుమలిప్తమైన చందము వహింప ... (i-308)

సుధేష్ణాదేవి యంతఃపురసౌధ ప్రవేశముచేసి యల్లనల్లన వచ్చుచున్న ద్రౌపది సౌందర్య వర్ణనము. అట్లు వచ్చుచున్న ద్రౌపది పాదముల సౌకుమా ర్యము జూచి యబ్బురపడి శరీరమునంతయు నొక్కమారు కలయజూచి సుధేష్ణ ద్రౌపది శరీరకాంతిని విస్మయమందిన కన్నుల జూచినది. కనుగవ మెఱపు లకు చూపు చెదరి చూడజాలక శరీరభాగము చూచినది. ఏ యంగమున కాయం గము విస్మయము నొదవించు సౌందర్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీసమున ద్రౌపది సౌందర్యవర్ణనముచేసి అద్భుతానుభావము 311వ పద్యమున చూపబడినది. "ఆపాద మస్తకము తద్రూపము వీక్షించుచున్"– చూచుచున్– శతర్థక 'చు' వర్ణము అస్పంద నేత్రియై ద్రౌపదిని తిలకించుచునేయున్నదని. అద్భుతమున నస్పందాక్షియైనది.

సీసపాదములందు ద్రౌపది యంగాంగ సౌందర్యముతో బాటు గృహనిర్మాణము సూచింపబడుచున్నది. చిత్తరువవలె స్తంభీభూతురాలైన ద్రౌపది ఎత్తుగీతిలో చలితమయినది. క్రొత్త యలంకరణలు గృహము నందగించును. పరిశుభ్రమైన గదిలో బల్లపై అందమైన బొమ్మనుంచిన గదికే యందము. కళాత్మకమైన చిత్రపటముల గృహములనలంకరించున్నదందుకే. చలించు చిత్తరువు – పాండురాజు తనూభవ పత్ని – అల్లనల్లన– పదము, సుకుమారముగ నడుగునవేసి నడచు నడక లావన్యమును. పట్టమహిషినడక యందలి ఠీవిని అభినయించు చున్నది. చలించు చిత్తరువేగాక కాంతులనీను చిత్తరువు గూడ. భావాభివ్యక్తముచేయు చిత్తరువు మత్స్యాక్షీతీరునింటికి క్రొత్త యొప్పును కలిగించిన దనుట యద్భుత విషయమే. ద్రౌపది యంగాంగవర్ణన క్రమముతో బాటుగా, గృహనిర్మాణక్రమము. అలంకరణా సౌభాగ్యములు ప్రదర్శితములగునట్లు చేసిన ఈ రచన మద్భుతము.

ప్రథమ, చతుర్థ పాదములందలి ప్రథమదళములు ద్వితీయ దళములలోనికి చొచ్చుకొనిపోయి గృహమునందలి నేల, పైకప్పుల విశాలత్వమును చాటుచున్నవి. ద్వితీయ తృతీయపాదము లెక్కడివక్కడ విడిగి, గోడలు పుష్పహారములు చూపుల నాపుచున్నవి. ఇంతటి సౌందర్యమునకు కారణభూతురాలైన పాండురాజతనూభవ పత్నిని ఎత్తుగీతియందు చివరి పాదమున చెప్పుట పాఠకుని మనసును పట్టి నిలిపి యూరించుటకే. తిక్కనగారు చమత్కార చకితముల నిట్లు సృష్టింతురు.

గండుమీలకుఁ బుట్టి కాము బాణములతోఁ
గలసి యాడెడునట్టి కన్నుఁ గవయు ... (ii–67)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రౌపది శరీరావయవ సౌందర్య వర్ణనము. 'నీరసాకార సైరంధ్రి గోరదగునే'- అని ద్రౌపది నుండి మనసు మళ్లించుకొనుమను సుధేష్ణ హితోపదేశమును పెడచెవిని బెట్టి కామాయత్తచిత్తుడైన కీచకుడు చేసిన అంగాంగ పరిశీలన వర్ణనము. ఉపమేయము ఒకటి. ఉపమానములు రెండు. నాలుగింటి యందును నదే తీరు. దీనిచే కవికి అలంకార వ్యామోహమున్నదని కాదు. ఉపమానములు రెండును అవసరమే యగుచున్నవి.

గండుమీలలోని తళతళయు, కామబాణము లోని వాడియు నామె కనుగవలో నున్నవనుట. కరములు పినకాండముల యాకృతి, లేతీవల నాజూకుదనమును, పదతలములు చిగురులవలె నెఱ్ఱనైన మృదువును, అంబుజముల కాంతిని, ఎలుంగు కల కంఠములోని కమ్మదనమును. వీణియలోని వశవర్తిత్వమును- కలిగి యున్నవని కీచకుని యభిప్రాయము. సీసపాదముల ఉపమేయ గుణములను ఉపమానములచే చెప్పుచు, గీతిపద్యమందు క్రమముగా నుపమేయములు చెప్పుటచే పద్యపు నడకకు, భావమునకు వైచిత్రి నాపాదించి నట్లయినది. అత్తెఅగు, అవ్విధము, అమ్మెయి - త్రిక సంధుల వలన సాధింపబడిన ద్విరుక్తము విషయ గాఢతను ప్రతిపాదించు చున్నది. నిజముగనే యొరుల కట్టివి; లేవని చెప్పుచున్నది. కనుగవ కళాకారునిచే తీర్చబడిన సుందరమైన రేఖ. గరువచందము లావణ్యమను నర్థమున కవి యుపయోగించి నటులున్నది. నడక యందే స్త్రీత్వముట్టిపడును. విన సొంపైన గాత్ర మాధుర్యము. నిపుణుడైన శిల్పి సామర్థ్యమున సృజింపబడి ప్రాణము పోసికొని మాటాడ నేర్చిన వినూత్న శిల్పము ద్రౌపది. అ శిల్పి తిక్కనగారు. పద్యమును అంతియే భావమేగాక ఛందమును నాకృతి నొందినది. యతి స్థానముల విరుపు లుండుటచే పద్యమునకు వింత సొగసు చేకూరినది. శైలి బహు సుకుమారము. మూడవ పాదము ప్రథమదళము ద్వితీయదళ పర్యంతము వ్యాపించి 'పైనెత్తిన' పదము తరువాత కొంత విరామముచే అడుగువేయుటకు పైకెత్తిన పాదమును చూపుచున్నది. చతుర్థపాద ప్రథమ దళము నందలి అంత్యపదము ద్వితీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షము నందలి ద్వితీయాక్షరముపై నాగి వీణాక్వణనమును శబ్దించుచు శబ్ద వ్యాపకత్వమును నిరూపించును.

నిఖిల ధర్మాధర్మ నిపుణంబులైన శు
ద్ధాంతరంగంబుల నతశయిల్లి ... (ii-140)

భర్తల సమక్షమున పరాభవితురాలయిన ద్రౌపది తన భర్తల కౌశలము నుగ్గడించుచు, వారి సామర్థ్యమును వ్యంగ్యముగ నిందించిన పద్యము. మొదటి మూడు పాదము లందును ధర్మజ భీమార్జునుల స్తుతించి కవలలైన నకుల సహదేవుల నాల్గవ పాదమునచెప్పుట సుందరము. విషయ పాదములందు ప్రథమదళమున యతి, దిత్వీయ దళములందు ప్రాసయతి, సమపాదములందు ప్రథమ దళముల ప్రాసయతి. ద్వితీయ దళమందు యతి గూర్చుటచే సమతా భావము పోయి ద్రౌపదికి వారియెడ గల కోపభావమును వ్యంజిత మొనర్చు చున్నది. యతి, ప్రాసయతి కూర్పునందును భావ స్ఫురణ మున్నది. దాని నెఱింగిన వారు తిక్కనగారు. కూర్చుట యన పని కట్టుకొని కాదు. పాత్రి మనోగత భావములను బట్టి యవి యట్లే కుదురు కొనును. ఏ పాదమును మరియెక పాదమును బోలియుండక గతిదప్పి స్వేచ్ఛాచరితమై పరాభవ దుఃఖమున విచక్షణ గోల్పోయిన ద్రౌపది హృదయ వికలత్వమును చాటుచున్నది. నిగ్రహము గోల్పోయిన మనసును బోలి పద్య మొకగతిలో నడువ లేదు, ఇత్వాంతములతో ప్రతిపాదము తెగుటచే కలిగిన విలంబనము ఒక మాట మాటాడిన ! తరువాత మరియెక మాట పలుకుటకు వ్యవధి తీసు కొనుచున్నది. ఈ వ్యవధిచే దుఃఖములోని గాద్గద్యము వ్యంజితము. పై విశేషణములు తేటగీతి యందలి అర్థాంతరన్యాసముచే సుకుమారముగా నిందింపబడినవి. ప్రథమపాదమున శు వద్ద ప్రథమదళము తెగి. ద్వితీయదళ ప్రథమాక్షరము 'ద్ధా' పై ఊని కపడి ధర్మరాజుపై ద్రౌపదికి గల కోప తీవ్రతను వ్యంజించు చున్నది. వ్యంగ్యముగ నిందయు నున్నది. సాక్షాత్తుగ తానుండియు, పరాభవింబడుచుండ మిన్నకుండుటయే గాక ప్రతీకార వాంఛా పరుడైన భీముని. కోపమును గూడ ఆర్పినవాడు గదా ! నిజముగ శుద్ధాంతరంగము నీకున్నదాయని- నింద,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరుషపద ఘటనముచే పద్యము మాధుర్యమును గోల్పోయి టపటప రాళ్ళురివ్వు రువ్విచున్నటు లున్నవి. నిజముగనే ద్రౌపది మాటలు ధర్మజునకు రాళ్ళు రువ్వి నటులే యున్నవి. అవి నిజముగా స్తుతి పూర్వకములుగావు కదా!

* * *

అనుబంధము

సీసములు-

కవిబ్రహ్మ సీసపద్యము సుకృతము. అనగా సుషుకృతము వైదిక వాఙ్మయము నందు పరమేశ్వర నిర్మాణమై సృష్టి సుకృత మన్నారు.

"అసద్వా ఇదమగ్ర ఆసీత్ తతో వై సద జాయత
తదాత్మానమ్ స్వయమ కురు/తస్మాత్ తత్ సుకృత మిత్యుచ్యతే
యద్వై తత్ సుకృతమ్/రసో వై సః రసం హ్యేవాయం
లబ్ధ్వాఽనుదచివతీ_"

సృష్టికి మొదట అసత్తున్నది. దాని నుండి సత్తు పుట్టెను. అది తనంతట తాను సృష్టించుకొన్నది. దానికి కర్త మరొకడు కాడు. ఇందువల్ల అది సుకృత మని పిలువబడుచున్నది. అది నిజముగా చక్కని నిర్మాణము కలది. అది రసము. ఈ రసమును పొంది ఆనందమగుచున్నాడు. ఇట్లు తైత్తిరీయోపనిషత్తు సర్వసృష్టికి మూలము రసమని. అదే సృష్టిగా, సుష్ఠుగా అభివ్యక్తమై సుకృతమైనదని చెప్పినది.

ఈశ్వరుని కవిగా మనీషిగా పరిభువుగా స్వయంభువుగా చెప్పు మంత్రము ఈశావాసము నందునది.

సపర్యగాత్ శుక్రం అకాయం అవ్రణం అస్నావిరం శుద్ధమ్ అపాప విద్ధమ్
కవిః మనీషీః పరిభూః స్వయంభూః యథా తథ్యతోఽర్థాన్ వ్యదధాత్
శాశ్వతీభ్యః సమాభ్యః-

కవి, మనీషి, పరిభువు స్వయంభువునైన ఈశ్వరుడు సర్వపదార్థములను యథాతథముగా నిర్మించెను. ఏది ఎక్కడ ఎట్లుండవలెనో అట్లు నిర్మింపబడినది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావున సృష్టి సుకృతము. అప్పుడది ఒక నిర్మాణవంతమైనది. ఈ నిర్మాణము నకుహేతువు ఈశ్వరుని యందున్న మనీషి. మనీష యనగా దివ్య ప్రజ్ఞ. దీనినే వేదము దేవమ్ మనః అనివర్ణించినది. ఈ దివ్యమైన మనస్సు - మనీష-ప్రజ్ఞ వస్తువుల యథాతథముగా సంఘటించును. కవియనగా దార్శనికుడు. రసో వై సః అన్నచోట సః అనగా కవిఃయని అర్థము. రసస్వరూపుడైన ఆ కవి తన యొక్క దివ్య ప్రజ్ఞ ద్వారా సృష్టిగా అభివ్యక్త మగుచున్నాడు. కాబట్టి అభి వ్యక్తము- సత్తు సమము. అవభివ్యక్తము అసత్తు విషయము. అనగా ముక్కు మొగము లేనిది. సమమనగా యథాతథ్యతోర్థాన్ వ్యదదాత్ !- అన్నమాట.

తత్వమును గూర్చి వర్ణించుచు శ్రుతి ఋత్ సత్ (ఋగ్వేదము 4. 4. 5-
కఠోపనిషత్తు 2. 2. 2.)-

అనివర్ణించినది. అనగా ఋతము నందున్నవాడు అని అర్థము. దీనిని గూర్చి యం. పి. పండిట్ ఇట్లనుచున్నాడు.

He is form of Rites, Right, the low of Truth ఇట్లు చెప్పి అధోజ్ఞాపికలో నిట్లు వ్రాసెను. "To such a one who knows the law, says another seer, the very winds are sweet, the rivers pour sweet."

మధు వాతాయతే మధుక్షరంతి సింధవం- అని వ్రాసెను. (ఋగ్వే. 90.6)

ఇచ్చట ఋతము సమత్వ సూత్రము. అనగా పైన చెప్పిన మనీషయే. సృష్టి నిర్మాణ సూత్రము ఋతము లేక మనీష. ఇది దర్శించిన వానికి విశాల విశ్వజగత్ సర్వపదార్థ సమన్వయము. అనభిన్న పదార్థాంతర్గత ఏకైక తత్వము రసము అవగత మగుచున్నది. అప్పుడానందీభూతు డగుచున్నాడు.

కాబట్టి పరమేశ్వరుని యొక్క మనీషా రూపమైన ఋతమునుండి అసత్తు సృష్టిగా అభివ్యక్తమై సుకృతమైనదని స్పష్ట పడినది. ఇందువల్ల అభి వ్యక్త సూత్రము మనీష. లేక ప్రజ్ఞ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ప్రజ్ఞా చేష్టయే శిల్పము. 'కవి-త్వము' అనగా కవియొక్క ఆత్మ లక్షణము. అనగా రసము- శిల్పముద్వారా అభివ్యక్తమై సుకృత మగుచున్నది కవి-బ్రహ్మ, కావ్యము-సృష్టి. రెంటి యందును నిర్మాణ సూత్రము శిల్పమే. ఇద్దరును రసస్వరూపులే. కావ్యము, సృష్టియు రెంటను కవి, బ్రహ్మల స్వయం కృతములు. వానికి వేరొక కరణ సామాగ్రిలేదు.

అభినవ శ్రీ గుప్త పాదులు లోచన మంగళ శ్లోకమున-

"అపూర్వం యద్వస్తు ప్రథయతి వినా కారణ కళామ్"- అని ప్రతిభా స్వరూపిణీ యైన వాగ్దేవి తత్వమును స్తుతించిరి. ఆమె ప్రతిభ నుండి కావ్య సృష్టి చేయుచున్నది తప్పదానికి ఉపకరణము మఱియొకటి లేదు. ఈ వాక్యము తదాత్మానాం స్వయమకృత- అన్నతైత్తిరీయ మంత్రవాక్యమే. ఇట్లు శిల్పము భిన్నార్థ సంజాతమును, పరమార్థభూతమైన రసమునకు వ్యంజిక సామాగ్రిగా నిబంధించు సూత్రము. ఆ శిల్పము నుండి కావ్యము పుట్టుచున్నది. ఇందుచే శిల్పశబ్దము తాత్వికము. బాహ్య భిన్నభిన్న విషయ సంపుటిని ఏక సూత్రము నకు బిగించు సూత్రము శిల్పము. ఇందుచే ఆంతరము.

"కవిబ్రహ్మ తాత్త్విక కవి. ఋషియైన కవి. కవి, ఋషి అనగా ఎవని కవిత్వమునందు తత్త్వము - సత్త్వము శిల్పము ద్వారా పరమార్థతః వ్యంజింప బడునో - అట్టివాడు కవి. అంతేకాని వేదాంతమును చెప్పువాడు కాడు. పురాణ ధర్మములను ప్రవచించువాడును కాడు. తిక్కనగారి శిల్పమంతయు పరమార్థీ భూతమైనది.

ఈ దృష్టితో ఆయన సీసపద్యము సమీక్షింప బడుచున్నది."

-కవిబ్రహ్మ సీసపద్యము : డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావుగారు.

"అనియతాక్షర మాత్రా సంఖ్యాకమైన సీసము శుద్ధదేశీయ ఛందము. సీసము, తత్సజాతీయములగు ఆటవెలది, తేటగీతము ఉపజాతులనబడుచున్నవి ఆఱింద్ర గణములపై రెండు సూర్య గణములు చేరి యేర్పడిన పాదములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాల్గింటిని కూర్చి యా మీద ఒక ఆటవెలదినో తేటగీతినో చేర్చినచో సీస పద్యము ఏర్పడును.

జనాశ్రియుని యభిప్రాయమును బట్టిచూచినచో శీర్షకమను నామకరణమునకుఁ గారణము ఊహింప వీలగును. ఒక విధమైన లక్షణముగల పద్యము వేఱొక విధమైన లక్షణముగల పద్యమునకు చేర్చినచో రెండును గలిసి శీర్షకమను పద్యభేద మేర్పడును. రెండవ పద్యము మొదటి పద్యమునకు శిరోభూషణము వలెనుండును. కనుక మొత్తము పద్యమును శీర్షక మని వ్యవహరింప శీర్షకమునకు వికృతి సీసము. సీసపద్య నిర్మాణమున నన్నయ చేసికొన్న వచ్చును. నియమములను తిక్కన పాటించ లేదు. యతి, ప్రాస నివేశాత్మకమైన నన్నయ శిల్పమార్గమును వీడి తిక్కన వస్తు ప్రతిపాదన వైచిత్ర్యాత్మకమైన మార్గాంతరమును అవలంబించెను.

మన సీసము వంటిదే పాశ్చాతుల sonnet. sonnet నిర్మాణము నందును స్ఫుటములైన రెండు ఖండములుకలవు, పదునాల్గు చరణములపరిమితి గల sonnet లో మొదటి ఎనిమిదిచరణములు ఒక ఖండము. దీనికి octave అష్టపది యనిపేరు. చివరి ఆరు చరణములకు sextet- షట్పది యనిపేరు. ప్రాస నియమ భేదము వలన sonnet లో భేదములు కల్పింప బడినవి. sonnet నందు ప్రతిచరణము నందును అయిదు లగము లుండును. అట్టి చరణములు పదునాలుగు కలిసి sonnet అగును. sonnet జన్మస్థానము ఇటలీ. ఇటలీ యందు పెట్రార్కు మహాకవి sonnet స్వరూపమును సుందరముగ తీర్చి దిద్దుటచే petrarchan sonnet ప్రసిద్ధి వహించెను.

ప్రత్యేకమైన యొక యంశము అష్టపది వర్ణింపబడి ఆదియే షట్పది యందు సాధారణ రూపమున ఉపసంహరింప బడును. ఇది sonnet యొక్క ముఖ్య లక్షణము. పాదవర్గీకరణము, ప్రాస వర్గీకరణము ఈ లక్షణమునకు లోబడినవే. గణ విన్యాస భేదముగల రెండు తీరుల పద్యములను ఒక పద్యముగా సంఘటించుట యందలి యాశయము విషయ ప్రతిపాదనపై ఖరి యందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైచిత్రి సాధించుటయే యని భావింపవచ్చును. యతిప్రాస వ్యవస్థా వైచిత్రికి నన్నయ ఎక్కుడు ప్రాధాన్యమిచ్చి సులక్షణీయము లయిన పదమూడు తీరుల సీసములను వ్రాసెను. తిక్కన యట్టి నియమములను పెట్టుకొనలేదు.

కావ్యాత్మ కనుకూలమగు శబ్దము - ఛందస్సుండ వలయును. శబ్దము భాష. ఛందము వేషము. ఈ రెండును ఆ జీవ లక్షణములకు వ్యంజకములే. ఇందుచే భరతముని "ఇతివృత్తంతు నాట్యస్య శరీరం."- (19-1)

"వాచియత్నస్తు కర్తవ్యో నాట్య స్యైషా తనుః స్మృతా-" (14-2)

"ఛందోహీనో నశబ్దోస్తి- నచ్ఛందశబ్ద వర్జితం
ఎవంతూభయ సంయోగో నాట్యస్య ఉద్యోతకం స్మృతః-" (14-45)

ఇట్లు రెండధ్యాయముల యందు (14, 19) మూడు చోట్ల మూడు ముక్కలు వ్రాసెను. రసశరీరము కథ. దీనికి శరీరము శబ్దము. దీనికి శరీరము ఛందము. ఇట్లుకావ్యమునకు శరీరత్రైవిధ్యమున్నది."

—ఛందః శిల్పము : డా॥ పాటిబండ మాధవశర్మగారు.

"ఛందస్సు భిన్నగణ ప్రస్తార జన్యము. గణములు, లఘువులచే నేర్పడును గదా! గురువును పది విధములుగా చేయవచ్చును. బిందు, విసర్గ, సంయుక్త ద్విత్వాక్షర పూర్వకము దీర్ఘాక్షరము - ఏదైనను కాని గురువే. కాని రచన ననుసరించియో, లేక కవి మనో వైలక్షణ్యము ననుసరించియో గణ నిర్మాణము జరుగును.

ఏచట దీర్ఘాక్షరములు- బిందుపరకము లయిన యక్షర యోజనముండునో యచట మాధుర్య సౌకుమార్యము లుండును. ఇది సుకుమార మార్గము. ఎచట నితర పద్ధతిగా గురుత్వ నిర్మాణము జరుగునో యచట గాంభీర్య ముండును, ఆ పద్యపు నడక చిత్రముగా నుండును. ఏదో జాత్యశ్వము కదను త్రొక్కినట్లుండును, ఇది విచిత్రమార్గము. దీనిని సాధించుటకు కవికి నేర్పుండ వలయును. ఈ పద్ధతిని వాగ్భటుడు బంధచారుత్వ మన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పశ్చాద్గురుత్వం సంయోగా ద్విసర్గాణామ లోపనం
విసంధి వర్జనం చేతి బంధ చారుత్వహేతవః ... (వా. ఆ.)
బంధస్య సందర్భస్య చారుత్వం మృదుపద్ధతి
యోగేన మనోజ్ఞతవం ... (సింహదేవ గణవ్యాఖ్య)

ఇది విచిత్రమార్గ శైలి. విసర్గ సంయుక్త ద్విత్వాక్షర పూర్వక లఘువు గురువైనవుడు రచన కదనుతొక్కును. ఈ వికట బంధమునకు ఆద్యుడు కవిబ్రహ్మ. ఈ లక్షణము సర్వత్ర దృశ్యమానమే."

—ఆముక్త మాల్యదా సౌందర్యము : డా॥ టి. కోటీశ్వరరావుగారు.

* * *

తేటగీతి

మిత్రు నొక్కడు వీణియ మీటుచుండ
విబుధవరు లిద్ద రర్థంబు విప్పిచెప్ప
నినులు నిద్దరు వినుచుండ నేక గతిని
దేటగీతంబు మూటను వాటమయ్యె

—అప్పకవీయము : iv-534.

సూర్యగణ మొకటి, ఇంద్రగణములు రెండు, రెండు సూర్యగణములు—మొత్తము ఐదుగణములు ప్రతిపాదము నందును గల నాలుగు పాదములు గలసి తేటగీతి పద్యము నిర్మిత మగును. తేటగీతి నవవిధ గీతములలో సమగీతి భేదముగా జెప్పబడినది. 'ఏకగీతి' యగుటచే సమగీతి యను టుచితము. తేట—యనగా స్ఫుటము, స్పష్టము. చదివిన వెంటనే స్పష్టమగును గనుక. 'తేటగీతి' సార్థకమే యనబడును. అర్థంబు విప్పిచెప్పి—యనుటలోని యర్థమిదియే.

తేటగీతి యుపజాతి యగుటచే ప్రాస నియమము లేదు. యతికాని, ప్రాసయతికాని యదేచ్ఛముగా నుపయోగింప వచ్చును. మూడు సూర్యగణములు, రెండింద్ర గణములు గల తేటగీతి, ఆటవెలది పాదములు పరిమాణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునం దొక్కటే అయితే గణవిన్యాసము నందలి భేదము గతియందును భేద మేర్పరచు చున్నది. నాల్గవ గణాద్యక్షరముపై యతి పాటించుట పాద ప్రయోగమును సుఖకర నిర్వర్త్యము గావించుటకు సమగతియైన యిది విషమ గతియైన యాటవెలది యతికినంత స్నిగ్ధముగా సీసముతో నతుకదు. మాధుర్య మృదు స్పష్టార్థములను ప్రతిపాదించుటకు తేటగీతి సంస్కృతమునందు శ్లోక మువలె వితహిత వాక్యములందు తేటగీతి ప్రయోగము భారతమున తఱచుగా గనుబడుచున్నది.

సూర్యేందుగణ నిర్మితమైన తేటగీతి యందు లఘు బాహుళ్య, గురు బాహుళ్య, లఘు గురు సామ్యములచే ద్రుత విలంబిత మధ్య వృత్తులను భాసింప జేయవచ్చును. పదవిన్యాస వైచిత్రి చేత సవిద్ధమాన గణములను రూపింప వచ్చును. నానారసాద్యర్థములందు యథోచిత నిర్మాణ విశేషముచే తేటగీతిని ప్రయోగింప వచ్చును.

విరాటపర్వము నందలి తేటగీతులు 144

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ పంచమాశ్వాసములలో వరుసగా 18, 37, 24, 27 మరియు 38.

* * *

వరప్రసాదము

జనన మరణాదులైన ... సంతోషమెదనిండ నెలవు కొనగ (1-23)

స్వప్నము నందు సాక్షాత్కరించిన హరహరనాథుడు భారతము నాంగీకరించి యంకిత మిమ్మని తిక్కనను గోరగా నతడు జన్మాంతర దుఃఖముల నుండి కాపాడుమని ప్రార్థించెను. తిక్కన యెడ ప్రసన్నతాభావము గలవాడై హరిహరదేవు డిట్లనుగ్రహించెను. ఇందు సమపాదముల యందు ప్రాసయతి, విషమపాదములందు సాధారణ యతి - పాటింపబడినవి. లఘుబాహుళ్యమై ద్రుతగతిని నడచి తిక్కన నుండి కావ్యమంకితముగా గొనవలయునను త్వరిత భావమును సమర్థించుచున్నది. ప్రథమపాదమున 'సంసార' పదము యత్యక్షరము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖండితమై తిక్కన కోరిక ననుగ్రహించుటకై సంసార దురితములను ఖండించిన తీరును వ్యంజించుచున్నది. విషమ పాదములందు 'న' వర్ణ ప్రాసము. సమపాదములందు 'ల' కార ప్రాసము నిర్మింప బడినది. ఉపజాతులందు ప్రాస నియమము నిర్ణీతము కాదు.

తెనుగుబాస వినిర్మింప ... వచ్చితిఁ దిక్కశర్మ ... (1-18)

హరిహరనాథుడు తిక్కనను తెనుగు భారతమును సమర్పింపుమని కోరుటయు తేటగీతి యందే. ప్రథమ, ద్వితీయ, చతుర్థ పాదములందు సాధారణ యతి పాటింపబడి యా మహాదేవుని అభ్యర్థనము నందలి సామంజస్యమును సమర్థించు లఘు గురు సామ్యముచే మధ్యమవృత్తి నవలంబించినది. యతి విరామము లొక్కటై పద్యము ఏకగతిని నడచి అర్థ విస్పష్టత కానుకూల్య మగుచున్నది. ద్విత్వ సంయుక్తాక్షరములు ప్రాస యతులైన భావ స్ఫోరకత యుంచును.

ధర్మదేవత నీదు ... నెచటనున్నను నొరులకు నెఱుగనగునె 1-61

మనమొక యేవుర ... గడపంగఁ దెఱఁగయ్యెడినో—

అని దుఃఖించుచున్న ధర్మరాజుతో దుఃఖోపశమనముగా అర్జునుడు పలికిన పలుకులు. ప్రథమార్థమున ప్రాస యతులు భావమునకు ఊనిక గలిగించుచు నిర్మింప బడినవి. మూడు పాదములందు విశేషణములు చెప్పి నాల్గవ పాదమున సాధారణము గావింపబడిన తీరు సాధారణయతి నిరూపించును. శమము శాంతిరస స్థాయి భావము. చింతిల్లుచున్న ధర్మరాజు మనసునకు శాంతి చేకూర్చుటకై పలికిన పలుకులు.

బ్రహ్మ విష్ణు మహేశ ... నాయుధములు వ్రేలఁగట్టె. (1-174)

ధర్మరాజు అయుధములను జమ్మివృక్షమున కొమ్మలకు వ్రేలగట్టుట. ప్రథమార్థము గురు బాహుళ్యమై దేవతలు స్తుతించుట యందలి విలంబనమును సూచించును. ద్వితీయార్థము లఘు బాహుళ్యమై కార్యము నందలి త్వరితగతిని వ్యంజించుచున్నది. పాదము లన్నిటి యందును సాధారణ యతి పాటింపబడి శ్రవణ మాధుర్యమును కలిగించుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తగవుమైఁ బరిచారికా ... భావించి యాదేవి గారవించు (1-316)

సుర గరుడ ఖచర విద్యాధర కిన్నర యక్షసిద్ధ తరుణులలో నొక్క తెగా సైరంధ్రీ వేషమున వచ్చిన ద్రౌపదిని దలంచుచుండగా తాను సామాన్య వనిత ననియు తొల్లి సత్యభామకడ, పిదప పాంచాలి కడ బరిచారికగా వర్తించితి ననియు నుడివెను. రెండవ పాదమున ప్రాస యతిపాటింపబడి ద్రౌపది వాక్కులు సత్యమని నొక్కి చెప్పు నట్లున్నది. తల్లి వినుము-ద్విత్వ లకారముపై ఊనికకలిగి సుధేష్ణాదేవిని నమ్మించుటకు ద్రౌపది పడు ప్రయాసను వ్యక్తము చేయుచున్నది.

• • •

హితోపదేశము

కాని తెరవునబోయిన ... వినవయ్య తమక ముడిగి ... (2-73)

ద్రౌపదిని కామించి తనకు కూర్పుమని సోదరిని ఒత్తిడి చేయచున్న కీచకునకు పరసతి సంగమ ముచితము కాదని చెప్పుట ఇందలి హితోపదేశము. ద్వితీయ పాదమున నపథ్యములకు- పదమధ్య 'ప' వర్ణముపై యతిబడి శ్రవణ మాధుర్యమునకు కంటకమై కీచకుని వాంఛ సమ్మతింప రానిదని ఋజువు చేయుచున్నది. పద్యము నాతి కుఱుచయు, నాతి దీర్ఘమును నై మధ్యమగతి యందు నడచి కీచకునిలో సమభావమును కలిగించుటకు ప్రయత్నము చేయు చున్నటు లున్నది.

• • •

ప్రతిన

వానిఁ దెగఁ జూడవైతేని ... నీయాన సుమ్మ ... (2-229)

కీచకుని వలన పరాభవింప బడిన ద్రౌపది భీముని చెంత జేరి జరిగిన యుదంతమును వాకుృచ్చి యాతని జంపని యెడల తాను మరణింతునని భీమునకు బెదరింపు. అది జరిగి తీరునని ప్రతిన యొనర్చినట్లు ద్రౌపది పలికిన తీరులో వ్యక్త మగుచున్నది. న వర్ణము పలుమార్లావృత్తమై ద్రౌపది ప్రతిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొనర్చిన తీరును వ్యంజించును. లఘు బాహుళ్యమై యామె హృదయావేగ తీవ్రతను చాటుచున్నది. పాదము లన్నిటి యందును అంతమున గల సూర్య గణములే నిలచి ద్రౌపది దుఃఖ భారమును తెలుపు చున్నవి.

వీరరస వ్యంజితములు

తాను మున్నుగ శాత్రవసేన ... సంకులముగాగ ... (3-212)

వీరానుభావము. మూడవ పాదమున సాధారణ యతి, తక్కిన పాదముల ప్రాసయతి - రథము పృథివి యంతయు నదరిన లక్షణమును రూపించును. పృథ్వీ- క్షుణ్ణమై పృథివిగా సడలిపోవుచున్నది. పృథివి సంకులము పదముల బిఱుపు కూడగట్టికొని యున్న శత్రుసేన భంజనమును నిరూపించును. విరామము లేక పోరెడు సైనికుల దృఢ దీక్షా భావమును వ్యక్తీ కరించును. పాదములు లంఘ్వాంతములై స్వతంత్రములై యేపాదమున కాపాదము స్పష్టార్థముల వెలయించుచున్నది. విరాటుని బంధించిన త్రిగర్తుల బలము నిర్వీర్యము చేయుట యందుగల పట్టుదల 'చెలగి' 'మార్కొని' 'పోదివి'-యను పదములు నిరూపించుచున్నవి.

భయానక వ్యంజితములు

అపుడు నిశ్చేష్టితంబులై ... బలితంపు మూర్ఛఁ బొందె (4-173)

కౌరవులు స్వాధీనము చేసికొన్న ఉత్తరదిశ గోవులను మరలించుటకు పూనుకొన్న అర్జునుడు వారినెదిర్కొనుటకై సంసిద్ధుడై ఉత్తర సారథికంబైన రథంబు నెక్కి దేవదత్త శంఖమును పూరించెను. మూడవ పాదమునందు మాత్రము ప్రాసయతి పాటింపబడినది. బిందుపూర్వక 'ద' కారము ప్రాస యత్యక్షరముగా అర్భకుడైన ఉత్తరుని యందుగల వాత్సల్యమును వ్యక్తము చేయుచున్నది. "బసులకు కూయిగాఁ జనియెఁ బాపడు"- విరటుని వ్యథా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూరిత వాక్కులకు ఆస్కారమైనది. 'బలితంపు'- సలము అచేతనుడైన ఉత్తరుని పరిస్థితిని సాభినయముగ సమర్థించుచున్నది. హయములు చాపకట్టుగ బడినవి. తరువాత ఉత్తరుడు నొగలపై 'మ్రిందినట్లు మ్రొగ్గతిలఁ జాగి బలితంపు మూర్ఛనొందె'- గుఱ్ఱములు పడినవెంటనే రథము ముందునకు మ్రొగ్గను నొగలపై కూర్చుండిన సారథియు బోర్లపడి పోవుట కాస్కారమున్నది. ఇందు మూడుక్రియలు. (1) హయములు బడుట. (2) రథము ముందునకు కూలుట. (3) సారథి నొగలపై బడిపోవుట - కన్నులకు రూపుకట్టునట్లు తిక్కన వస్తు సాక్షాత్కారము గావించుచున్నాడు. వస్తు ప్రత్యక్షీకరణ శక్తి గలదియే నాటకీయత.

* * *

అద్భుత వ్యంజకము

కరము లెయ్యని శిరమేది ... యిది కడు నక్కజంబు ... (3-9)

భీమునిచే వధింపబడిన కీచకుని శవముగాంచి అతని బంధువు లచ్చెరువు బొందిన విధము. ప్రథమపాదమున నన్నియు ప్రశ్నార్థకములే. ప్రశ్న పరంపర ఆశ్చర్యమునేగాక శరీరమును పరికించిన విధమును వ్యక్తము చేయుచున్నది. చక్కని ముద్దగా నున్న శవము నందే యంగములును భాసించుబలేదు. పాదపాదమునందును సాధారణ యతియే నిర్మింపబడి అసాధారణ విషయమును గాన్పింపజేసి అద్భుతమునకు తావలము జేయుచున్నది. "ఇతని తోడి యలుక జేసిరా"- జేసిరా-హ్రస్వాంత క్రియ. ఆశ్చర్యమైన, వెంటనే మాట స్ఫురించక అవాక్కయిన స్థితిని వ్యంజించును. ద్విత్వ చ కారము ప్రేక్షకులు పొందిన అద్భుతమును సూచించును.

* * *

శృంగార రస వ్యంజకములు

చిత్తమున గాఢ రాగంబు ... బల్లవాలంబ మత్తేభలీల (5-399)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిమన్యు డుత్తర పాణిగ్రహణము జేయుట. మూడు పాదముల యందు వ్యంజనయతి పాటింపబడి చతుర్థ పాదమునందు మాత్రము స్వరయతి పాటింపబడినది. చిత్త, చేత - గలములు వధూవరుల హృదయముల లోని శృంగార చైతన్య భావమును చూపులలో ప్రకటితము గావించిన నేత్రాభినయమును వ్యక్తము చేయుచున్నది. ప్రథమార్థము భావ ప్రకటనము. ద్వితీయార్థము క్రియాపర్యవసితము. పల్లవాలంబ మత్తేభలీల యనుట - సన్నివేశ సాదృశము.

అనుచుఁ గ్రుంకింపరాని ... వందురి పొగిలి పొగిలి ... (2-314)

ఒంటిగ రహస్యవిధిని నిశీధిని నర్తనశాల యందు గలసికొమ్మని ద్రౌపది జెప్పగా కీచకుడు మన్మథ తాపమును భరింపలేక సూర్యాస్తమయము కొఱకు ఎదురు చూచుచు పడుచున్న వేదన. లఘు బాహుళ్యము క్షణక్షణమునకు నధికమగు తాపతీవ్రతను పద్యము వ్యంజించుచు ద్రుతగతిని నడచినది చతుర్థ పాదమున మాత్రము ప్రాసయతి పాటింపబడి భరించరాని కీచకుని మదనతాపమును ప్రకటించుచున్నది. పాదాంత సూర్యగణములు పునరావృత్తములై కీచకుని చేష్టల ప్రత్యక్షీకరింప జేయుచు హాస్యమునకు భాజనమగుచున్నది అతని యనుతాపము ధర్మోచితము గానందున సానుభూతికి బదులుగ హాస్యము చోటుచేసికొనుచున్నది.

అనిన నీవేమి పనిచిన ... కడిమిమైఁ బగఱ గెలుము. (4-43)

ఇందు ధ్వన్యర్థ మొకటి, ప్రకటితార్థ మొకటి-రెండు భాసించుచున్నవి. ప్రథమ పాదమున సాధారణ స్వరయతి; మిగిలిన పాదములందు. వ్యంజన యతి పాటింప బడినవి. ప్రథమ పాదమున 'నీవు' తరువాత కొంత విరామము పాటించి "యేమి పనిచిన నట్ల చేయవలయు"- ననుటలో ఏమి చేయవలయునని నేను చెప్పుదునో అట్లు చేయవలయును. నీవు ఉన్నయెడ - అనగా నేనెక్కడ యున్న నక్కడే ఉండవలయు ననుట నాశక్తి యెఱిగి - అనుట భవిష్యత్తులో అర్జును డొక్కడే కౌరవుల జయింపబోవు తీరు ధ్వనిత మగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చున్నది. ధ్వన్యర్థము చమత్కారావహము, చమత్కారము నాటకీయత. పరోక్షముగా నిందు ఉత్తరున కాజ్ఞాపన మున్నది. ఉత్తరోత్తర ఉత్తరుని సారథిత్వము, అర్జునుని యాధిపత్యము ధ్వనితము.

చాల దుస్తరమైన ... నిర్భయులమై విందులట్లు ... (5-344)

ప్రథమార్థము గురుబాహుళ్యమై విలంబిత గమనమై పాండవులు గర్భము నందిమిడి యుండిన(గతమున కలుగు భారమును వ్యంజించుచున్నది. అదియును గాక వనవాసము కంటె అజ్ఞాతము దుస్తరమైనది. కష్టపు పాటు విలంబితము. సంతోషభావ ప్రకటన ద్రుతగతి నొందును. ద్వితీయార్థము లఘు బాహుళ్యమై గడచిపోయిన కష్టముల తలంచుటలోని తేలిక తనమును వ్యంజించుచు ద్రుతగమనము నందుకొన్నది. అన్నిపాదము లందును సాధారణ యతి పాటింపబడి పద్యగతికి లయను గూర్చుచున్నది.

* * *

ఆటవెలది

మేలు మేలటంచు మిత్రులు ముగ్గురు
వింత వింత యనుచు విబుధు లిద్ద
అహహ ! యనుచు సూరులయిదుగురును మెచ్చ
నాటవెలది మూట నలరు సగము. ... అప్పకవీయము. iv-537

సూర్యగణములు మూడు, రెండింద్ర గణములు, నైదు సూర్యగణములు గలసి యాటవెలది యందు సగమగును. ఈ పది గణములలో నైదు గణము లొక ఖండము. ప్రతిఖండమునను మూడు గణముల మీద వడి. ఒక్కొక్క ఖండమొక పాదముగా వ్యవహరింప బడుచున్నది. ఆటవెలదిని లాక్షణికులు సమగీతుల లోని యొక భేదముగా బేర్కొనిరి.

సూరేంద్రగణ మిశ్రమమైన ప్రథమ తృతీయ చరణముల గతియు, కేవల సూర్యగణాత్మకమైన ద్వితీయ చతుర్థచరణముల గతియు భిన్నములై విషమ గమనాశ్రితమైన యొక చమత్కృతి యాటవెలది యందు భాసించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంచమం లఘు సర్వేషాం సప్తమం ద్విచతుర్థయోః
గురు షష్ఠంచ సర్వేషాం ఏతత్ శ్లోకస్య లక్షణం.—

అని శ్లోకలక్షణము నిబంధించిన సంస్కృత ఛాందసికులు ప్రథమ ద్వితీయ చరణ గతి భేదము నాశ్రయించిన యొకానొక శ్రుతి చమత్కృతినే యుద్దేశించిరి. ఈ గమన వైషమ్యము హృదయంగమమై శ్లోకము సుఖముగా గళ గ్రహణ యోగ్యమగుచున్నది. ఆటవెలది యందలి గమన చమత్కృతియు ధార ణానుకూలమైన లక్షణమే యనదగి యున్నది.

నాలుగు చరణములందు ప్రాసములు కూర్చినచో నాటవెలది పవడ గీతి యగును. యతి, ప్రాసయతి, ప్రాసము - నను వాని విన్యాసభేదము ననుసరించి సీసమునందు వలెనే ఆటవెలది యందును గొన్ని భేదములను. సాధింపవచ్చును ఆటవెలది యనగా నట్టువ పడుచు. అప్పకవి యాటవెలది లక్షణము చెప్పు పద్యమునం దీయర్థమును చమత్కరించెను. ప్రథమ పాదమున రెండింద్ర గణములు వచ్చి ద్వితీయ పాదము కంటె దానిని కొంత దీర్ఘతరము గావించు చున్నవి. కాగా ప్రథమ ద్వితీయ పాదముల గతి యెత్తి యడుగువైచినట్లుం డును. అది నర్తన రూపమైన గతి కౌటిల్యమును భాసింప జేయును.

విరాటపర్వ మందలి ఆటవెలదులు 97.

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమాశ్వాసములలో వరుసగా 24 14. 13. 17 మరియు 29.

* * *

కథాకథనాత్మకము

కథ జగత్ప్రసిద్ధి గావున ... వలసినట్లు చెప్ప వచ్చియుండు (1-42)

తాను జెప్పు విషయమును వినుమని వైశంపాయనుడు జనమేజయు నకు చెప్పుటతో ప్రారంభము జేయుట కథకుని లక్షణము. కథకుడు సూత్రి

చూడు : ఛందశ్శిల్పము : డా॥ పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధారుడును, నటుడును- రెండు పాత్రల తానే నిర్వహించును. కథను జెప్పుచు అవసరమగు నెడల నభినయించు చుండును. నైపుణ్యము గల కథకుని కథనమే వినువారిని రసానందములం దోలలాడునట్లు చేయును. రసానుభూతి నొదవించు కథా విశేషమే నాటకీయత. కథకుడు నటస్థానీయుడైన వినువాడు ప్రేక్షక స్థానీయుడు. కథలోని అన్నిపాత్రల తాన నభినయించుచు వినువారికి తనయునికి మరుగు పఱచి భిన్నభిన్న పాత్రలుగా దోపింపజేయు సామర్థ్యము గల కథకుని కళానైపుణ్యము నాటకీయత.

తిక్కనగారు కథను హరిహరనాథునకు విన్పించుచున్నారు "దేవా దివ్యచిత్తంబున నవధరింపుము,"– అని ఆటవెలదితో కథా ప్రారంభ మగుచున్నది. ఇందు ప్రథమ పాదమున నైదు గణములలో రెండు ఇంద్రగణము లగుటచేత నైదు సూర్యగణముల ద్వితీయ పాదముకంటె దీర్ఘతరమై ప్రథమ ద్వితీయ పాదములగతి యెత్తి యడుగువేసినట్లుండును. అది నర్తన రూపమైన గతి కౌటిల్యమును భాసింపజేయును గనుక నట్టి పద్యముతో కథా ప్రారంభ మగుటచే కావ్యము అభినయాత్మక ప్రాధాన్యము గలది యని సార్థకము చేయు చున్నదీ. అభినయాత్మక కావ్యమే రససిద్ధి కలిగించును. రసానుభూతి కనుగుణమైన కావ్య నిర్మాణమే నాటకీయ శిల్పము. ద్వితీయ పాదమున మాత్రము స్వరయతి, తక్కిన పాదముల యందు వ్యంజనయతి ఘటితమైనది. యతి విరామము లొక్కటై వినువారికి కథావబోధనకై నెమ్మదిగ జెప్పునటులున్నది తృతీయ పాదము వరకు ప్రాస పాటింపబడుట శ్రుతి సుభగత్వమునకే, కథ జగత్ప్రసిద్ధి యనుటచే సంస్కృత భారతము నందలి కథ లోకములో నెక్కువాగా ప్రచారితమని. ఆదిపర్వము నుండి ఆరణ్యములో కొంతవఱకు నన్నయ గారిచే నాంధ్రీకృతమైనది గనుక నాభాగమంతయు నందరు నెఱింగి యుందురు గనుకవాటిని గూర్చి ప్రస్తావింపకయే కథ ప్రారంభము చేయవచ్చునని కవి యుద్దేశము. వలసినట్లు చెప్ప వచ్చియుండు - నన్నయ అనుసరించిన తీరును గాని లేక మూల గ్రంథకర్తయైన వ్యాసుల తీరుగాని యనుసరింపక స్వతంత్ర పద్ధతిలో రచనము సాగునని చెప్పుటయైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కనగారు కథనాత్మకములందే ఎక్కువ వినియోగించిరి. నకులుడు, ద్రౌపదియు విరాటుని నగరమున తాము మెలగు విధముల నీ పద్యములందే తెల్లము జేసిరి.

అశ్వ శిక్షకుండనై మత్స్య భూవిభు ... 1-94
వివిధ శిల్పములఁ బ్రవీణనై మఱియును ... 1-107

• • •

హిత బోధనాత్మకములు

వసుమతీశుపాలవసియించు ... జనుల పొందులెస్స ... (1-139)

ధౌమ్యుడు పాండవులకు రాజుల కొలువుల మెలగవలసిన రీతుల బోధించుచు చెప్పు సందర్భము. వసుమతీశుని సమీపమున వర్తించు వారెట్టి వారైనను, వారితోడను సమభావముతో సామరస్యము గలిగి యుండవలయు నని సాధారణయతి విరామముతో నైక్యత బొంది ఋజువు చేయుచున్నది.

నాట్య శిక్షణకై ఉత్తరను నాట్య గురువగు బృహన్నల కప్పజెప్పుచు పలికిన పలుకులు ఆటవెలదులందే చెప్పబడినవి.

ఏనుగట్టు వాలుదాన ... బనులు నేసి మెలగ బుద్ధి ... (1-298)

విరాటనగరమున ప్రవేశించిన ద్రౌపది గాంచి పురజనులు 'నీవెవ్వ రేమిపనికై యేవలనికి బోవుచునికి'- అని ప్రశ్నించిన ఆమె ఇట్లు పలికె. ద్వితీయ పాదమునందు దప్ప అన్నిపాదముల యందును సర్వయతి పాటింప బడి అంతఃస్వరూపమును మరుగు పఱచుచున్నది. ప్రథమ ద్వితీయ పాదాంత ముల ర గణ భ గణములు పురజనుల రభసను వ్యంజించుచున్నవి. కూడు, పెట్టి, కట్టు, జీర-గలములు విలంబితములై అందరు వినవలయునని నదేపనిగా నాగియాగి పలికిన తీరును ప్రకటించుచున్నవి. ప్రజలధికముగా గూడవలయు నన్నటుల అదే పనిగా చేయునటుల దోపించుచున్నది. ఉన్నతీరును మరుగు పఱచి మరియొక విధముగా వర్తించిన లోకమున నటించుట యందురు. నటిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుట ఆటవెలది లక్షణము. ద్రౌపది నటనము నీ యాటవెలది చక్కగ వెలార్చుచున్నది.

అనిన నీతలంచినట్ల ... నన్నునొక్క మాత్రయైన. ... (1-323)

విషమ పాదములందు స్వరయతి, సమపాదములందు వ్యంజన యతి పాటింపబడి సుధేష్ణాదేవి సందిగ్ధావస్థను వ్యంజించుచుండగా సాధారణయతి దానిని తొలగించుటకు ప్రయత్నించుచున్నది.

దుర్భరయగు నిను గర్కటి గర్భము ధరియించునట్లు- అని ద్రౌపదిని సైరంధ్రిగా స్వీకరించుటకు భయపడుచున్న సుధేష్ణతో ద్రౌపది నుడివిన నుడువులు, తృతీయ పాదము నందలి ఊనికగల పదములు ద్రౌపది పతుల సామర్థ్యమును నిరూపించుచు తదాధారముగ తక్కిన పాదము లందలి తేలిక పదములు సుధేష్ణాదేవి భయతీవ్రతను తగ్గించుటకు ప్రయత్నించుచున్నవి.

* * *

దృశ్య ప్రత్యక్షీకరణము

కచ్చ యమర బట్టి కాళ్ళను ... మల్లు నెత్తి వైచె. ... (2-17)

భీముడు మల్లునితో యుద్ధము చేసి అతని నెత్తి పడవైచిన విధము. ద్వితీయ పాదమున స్వరయతి, తక్కిన మూడు పాదములందు వ్యంజన సాధారణ యతి పాటింపబడి వాని ప్రాణ శరీరముల నొప్పించిన విధము దృశ్యమాన మగుచున్నది. నడుము భాగముగ జుట్టిన కచ్చను పట్టుకొని పైకెత్తగా మల్లుడు బోర్లపడిన ఆకారము, కాళ్లను చేతులు వ్రేలాడగ వాడు మత్తగజము వలె నుండెనట. ఓడింపబడిన వానిని కవి యుదాత్తముగనే వర్ణించెను. ముక్కునుండి నోటినుండి రక్త మొలుకుచుండగా చూడ జుగుప్సాకరమైనది. మత్తగజము లీల మెరసెనని చెప్పుటచేత జుగుప్సాకరమైన దానిని ఉదాత్తముగా తీర్చెను.

అకట యాడుకూయునాలకూయును ... ధర్మసూను డపుడు (2-177)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషమ పాదముల యందు స్వరయతి, సమపాదము లందు వ్యంజన యతి పాటింపబడినవి. అకట- న గణము మూడు లఘ్వక్షరములచే ద్రౌపది నిస్సహాయతను, దీనత్వమును వ్యంజించు చున్నది. స్త్రీవిలాపము ఆటవెలది యందు వ్యక్తపఱచుట సార్థకము, చతుర్థ పాదమునందలి యత్యక్షరములు ఊనిక లేనివై ద్రౌపది మనంబున నతని యెడగల అలుసు భావమును ద్యోత కము చేయుచున్నవి. తృతీయపాదము నందు ప్రాసయతి, ద్విత్వ న కారము కీచకునిచే తన్నబడిన ద్రౌపది దుఃఖభారమును చక్కగ ప్రకటించుచున్నవి. వాచికాభినయము. కరుణమునకు విభావము.

దివము కాని యింక భువనంబు ... సాగి నిలిచె నొక్కొ (2-313)

కీచకుని విరహవేదన వర్ణన, శృంగారానుభావము, ప్రథమార్థమునందు ప్రాసయతి, ద్వితీయార్థమున సాధారణయతి పాటింపబడినవి. దివమ- హ్రస్వా క్షర న గణము కీచకుని యందలి నిరుత్సాహమును తెల్లము జేయుచున్నది. రాత్రిలేని యెడల ద్రౌపది చెప్పిన మేరకు తా నామెను కలిసికొనుట కవకా శము లేదు. ద్వితీయ పాదమున ప్రాసయతి ద్విరుక్త 'ట' కారము దివ మధిక ముగ తోపించుట వలన భరించలేని సహనమును, రాత్రి కొఱకై అతడు పడు ఆరాటమును చక్కగ వ్యక్తీకరించుచున్నది. విశేషించి-శే-దీర్ఘము కాకువున సాగి నిలచిన దివము దీర్ఘత్వమును చాటి చెప్పుచున్నది.

కీచకాధముండు కిమ్మీర వైరి... ఘూర్ణమాన హృదయు డగుచు (2-333)

నర్తనాగారమున తల్పము నం దున్నది ద్రౌపది కామదిదలంచిన కీచ కుడు చేయి సాచిన ఆంగికాభినయ మిందు వ్యక్తమగుచున్నది. విషమ పాద ముల సాధారణ యతి. సమపాదముల ప్రాసయతి కూర్చబడినది. కీచకునిలో- కీ- దీర్ఘ క కారము కూర్చుని చేయి సాచిన కీచకుని, కిమ్మీర - కి- హ్రస్వ క కారము పడుకొనియున్న భీముని యాకృతుల నభినయించుచు, కీచ-ఊనిక లేని అక్షరములై సఫలీకృత మనోరథుడైన వాని మనసు తేలికయైన విధమును, కిమ్మీర - మ్మీ - ద్విత్వ మ కారము ఉద్వేగము నణచు కొనుచున్న భీముని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హృదయ భారమును వ్యంజించుచున్నవి. ఘూర్ణ- గలము మదన బాధచే సుడి తిరుగుచున్న కీచకుని మానసాంబుధిని వెలార్చుచున్నది. వెలదికై కీచకుడు పడు ఆరాట మిందు చక్కగ ప్రకటిత మగుచున్నది.

అనద నై తినిచటనాలి కుయ్యాలింపు ... భంగపఱచు వారు (3-20)

ఈ పద్యమున ప్రథమార్ధమున స్వరయతి, తృతీయ పాదమున వ్యంజన యతి, చతుర్థపాదమున ప్రాసయతి-భిన్న యతులు కూర్చబడి దుఃఖమున వికలత్వము నొందిన ద్రౌపది మనస్సు తీరును వ్యక్తము చేయుచున్నవి. చతుర్థ పాదమున శకటరేఫ ప్రాసము ఉపకీచకుల క్రూరత్వమును, నిర్భీతిని చాటుచున్నది. ద్వితీయ పాదాది న గణము లఘ్వక్షరములచే ద్రౌపది నిస్సహాయ స్థితిని ధ్వనించుచున్నది. వెలది సామ్యమును పురస్కరించుకొని యొక క్రమము లేక అస్తవ్యస్తమై ఆటవెలదియు దుఃఖించుచున్నది వోలె నున్నది. కరుణ రసాత్మకము.

* * *

వీరవిభావ వర్ణన

ఆ సుశర్మ తేరి యందున్న ... పోయి యతని వ్రేసె ... (3-218)

పాండవులు విరాటుని బంధించిన సుశర్మను భంగపఱచగా మత్స్య వల్లభుడును జరఠ దేహుడైనను ఉత్సాహమున యువకునివలె క్రిందికి దూకి గదచే సుశర్మ నేసిన అంగి కాభినయమిందు వర్ణితము.

అతడు వచ్చెనేని నస్మచ్ఛిలీముఖ ... బాహుదర్ప మొప్ప (4-99)

పశువుల మరల్చుటకై వచ్చినవాడు అర్జునుడని యెఱింగిన ద్రోణు డతనిని ప్రశంసించుచు నతని నెదిర్కొనుట కష్టమని పలుకగా కటకటం బడిన కర్ణుడు పలికిన తీరు. ప్రథమ పాదమున మాత్రము స్వరయతి. ద్వితీయాదు లందు సాధారణ యతియే పాటింప బడినది. కర్ణుని వీరాలాపములు వీర విభా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వము లగుచున్నవి. "అస్మచ్ఛిలీముఖపాత చలిత హృదయ పద్మ"- దీర్ఘ సమాసమై పారుష్యముగా, కర్ణునకు అతని యస్త్ర విద్య యందుగల విశ్వాసమును తెల్లము జేయుచున్నది.

* * *

ఏకసక్రమము

కుటిల బుద్ధు లిచట ... నంపవాన గురియుఁగాని ... (4-197)

దుర్యోధనుడు ద్రోణాచార్యుల నాక్షేపించగా- అలిగిన అశ్వత్థామ పలుకులు. మొదటి మూడుపాదముల యందు సాధారణ యతి, చతుర్థ పాదమున మాత్రము ప్రాసయతి కూర్చబడినవి. పద్యము లఘ్వక్షర బాహుళ్యమై అర్జునుడు కురిపింప బోవు బాణవర్ష తీవ్రతను చాటుచుండ చతుర్థపాద రేఫ ప్రాసయతి యా వర్షము కురియుచున్నప్పటి ధ్వనిని ధ్వనించుచున్నది. ప్రథమ పాదాద్యక్షర కు వర్ణమునకు సరళాక్షరము గొ యతిని కూర్చి అశ్వత్థామకు వారియెడ గల అలస భావమును వ్యక్తీకరించుచున్నాడు. 'దోర్బలంబు- దోః- విసర్గ సంహిత దీర్ఘము అశ్వత్థామకు అర్జునుని యెడగల గురుభావమును వ్యంజించును. గాండివమున నడ్డ సాళలు వైవదు - మీరు జూదమునందు మాయ పాచిక లుపయోగించి వారిని వశ వర్తనుల జేసికొంటిరిగాని వీరుడైన యర్జును డట్లు చేయదు, అతని గాండివమును పాచికల వేయదు - ఏదో విధముగ శకుని వాటిని మార్చుటకు. బాణవర్ష మే కురిపించును. ఇక మిమ్మెవ్వ రాదుకొన లేరని భవిష్యత్తును సూచించుచున్నాడు.

* * *

అద్భుతము

అతదెవ్వడొక్కొ ... నెపుడు గొలిచి యుండ వలయు. (5-300)

ఉత్తర గోగ్రహణమున తనకు విజయము లభింప జేసినది యొక దివ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషుండని ఉత్తరు దెలింగింపగా విరాటుడు ఆశ్చర్యము నొందినవాడై నుడివిన నుడువులు. ప్రథమపాద మొదటి గలము దీర్ఘముతో కూడి- అర్జునుడు తమకెంత దూరమున నున్నాడో-అనుభావమును, ఎవ్వ డొక్కో-- ద్విత్వాక్షరముల వలన పూర్వాక్షరములు గురువులై పరాక్షరములు హ్రస్వము లగుటచే కాకువు ఆశ్చర్యమును ధ్వనించుచు అంతటి వాడెవడై యుండనోపు-అని పలుకుటతో తద్భావగత శారీరి కాభినయమును ప్రకటించుచున్నది. ద్వితీయ పాదము నందలి ప్రాస యతియు గుర్వక్షర విరళమై విరాటుని తీవ్రమైన ఆసక్తిని, అతనిని తప్పక చూడవలయునను తొందరపాటును వ్యక్తము చేయుచున్నది. తృతీయ పాదము గుర్వక్షర బాహుళ్యమై విలంబితమై అర్జునుని గౌరవింప బోవు తీరు నభినయ యుక్తముగ జెప్పినటులున్నది. తృతీయ పాద సంయుక్తాక్షర రేఫ ప్రాసయతి అర్జునుని అర్చించుట - యర్థిత్వమును వ్యక్తము చేయుచు పుత్రభిక్ష పెట్టిన అర్జునుని యెడగల భక్తిభావ గాఢతను ప్రకటిత మొనర్చుచున్నది. "భక్తి సంయుక్తి నెపుడు గొలిచి యుండవలయు" ననుట - ప్రాణమున్నంత వరకు మరచిపోరాని మేలు అమ్మహానుభావు డొనరించుట జేసి - సదా అతని గొలిచి యుండ వలయునను దృఢాభిప్రాయము స్పష్టమగుచున్నది.

మనోభావ వ్యక్తీకరణకు తిక్కనగారి కుపయోగపడని పద్యములేదు. ఎంత చిన్న పద్యము నందైనను అనల్పార్థ మిమిడి యుండునట్లును, దానియందు మనోభావములనే గాక తదనుసారమైన ఆంగికమైన మార్పులను చక్కగా చూపించ జాలును. అభినయ సహిత భావవ్యక్తీకరణమే నాటకీయత. అట్టి పద్య నిర్మాణమునం దాసక్తి గలవాడగుటచేతనే ఆయన రచన నాటకీయమైనది. నాటకీయమైన పద్యముల నిర్మాణము శిల్పము. ఈ శిల్పములు ప్రాణవంతములై భావముల వ్యంజించున వగుటచేత అక్షరప్రాణి సృష్టి జేసి కవిబ్రహ్మ యయ్యెను.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము

విరాట పర్వములోని పద్యములు— సంఖ్యా వివరములు.

	ప్రథమా శ్వాసము	ద్వితీయా శ్వాసము	తృతీయా శ్వాసము	చతుర్థా శ్వాసము	పంచమా శ్వాసము	మొత్తము
శార్దూలములు :	4	5	4	4	6	23
మత్తేభములు :	4	8	6	7	10	35
ఉత్పల మాలలు :	32	42	29	18	28	149
చంపకమాలలు :	19	30	21	23	38	131
కందములు :	125	94	62	93	140	514
ఆటవెలదులు :	24	14	13	17	29	97
తేటగీతులు :	18	37	24	27	38	144
సీసములు :	18	42	13	10	15	98
	(ఆ+తే)	(ఆ+తే)	(ఆ+తే)	(ఆ+తే)	(ఆ+తే)	(ఆ+తే)
	9+9	4+38	1+12	3+7	5+10	22+76
స్రగ్ధర :	1	—	—	—	—	1
వచనములు :	90	91	66	77	103	427
మాలిని :	1	1	1	1	1	5
మొత్తము :	335	365	240	277	407	1624

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుర్థ ప్రకరణము

రస శిల్పము

1. ఆశ్వాసానుక్రమ రస నిర్ణయము

"సా వాక్ యా రసవృత్తిః"-[1] ఆంధ్రశబ్ద చింతామణి. కావ్యవాక్కు రసమే వృత్తిగా గలది.

రసాత్మకములే మహా కావ్యములు (సత్కావ్యములు). మహా కావ్యము లందు పదార్థ వాక్యార్థములు రసమునందే పర్యవసించును. అందులననే "కావ్యార్థాం భావయంతీతి భావాః"- అని. రసములకు వేరుగా స్వరూప ప్రతిష్ఠ లేదు. అందుచే రసము లసాధారణ్యముగలవి. ప్రాధాన్యము కలవి యగుటచే కావ్యార్థము లగుచున్నవి. "అత్యంతే ప్రాధాన్యేన ఇత్యర్థాః"- ప్రధానముగ అర్థింప బడున వగుటచే నర్థములు. కావ్యమున ప్రధానముగ రసములే అర్థింప బడును. కాన రసము కావ్యార్థమైనది.

బుధవర్గ సంతోషార్థము తిక్కనగారు భారతమును రచింప బూనిరి. అందు చతుర్థము. ఊర్జిత కథోపేతము. నానారసాభ్యుదయోల్లాసి గా నుండునట్లు వ్రాయ వలయునని సంకల్పించెను. కావ్య మద్భుతావహమైన చమత్కార మొదముల వును. అద్భుతము వీరరస ఫలానుయాయి. నానారసాభ్యుదయోల్లాసి- నానారస పోషణచే ఉల్లాసము కలిగించునది. ఉల్లాస ముత్సాహము ఉత్సాహము వీరరస స్థాయిభావము. రసము కావ్యాత్మ. ఊర్జిత కథోపేతంబు - ఇతివృత్త నిర్మాణము నకుసంబంధించినది. పంచ సంధి నిర్మితమై చక్కసి బిగిని కలిగియుండునట్లు చేయు రచనము. ఇట్లు చేసిన రచన హృదయాహ్లాదిగా నుండును, బుధులు సంతసింతురు. కనుక భారతమును కావ్యముగా రూపొందించ వలయునని తిక్కనగారి సంకల్పమై నట్టు అర్థమగుచున్నది. పదునైదు పర్వముల రచనము

1. వాగనుశాసనుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గనుక ఏ ఒక్క పర్వమున ఆ లక్షణములు లోపించినను విరాటపర్వము నందైన పుష్కలముగా నుండునని నాయభిప్రాయము. కవి భారతమును రస వంతముగ రచింప దలచెను. కృతిపతిత్వ మర్థించి స్వప్నమున సాక్షాత్కరించిన హరిహరనాథుండును పారాశర్యుని కృతియైన భారతమును తెనుగుబాస వినిర్మింపు మనెను. అవినిర్మాణ మెట్లుండ వలయునన్న దానిని పఠించుట వలన అ పరాత్పరుని ఆత్మ సమ్మోదము పొందునట్లు. సమ్మోదమనగా రసము. కావ్య రసము నెప్పుడును కొనియాడు నట్టివాడు కవి. రసాస్వాదైతశ్రోత.

తిక్కనగారు భారతము నాంధ్రీకరించ దలచిరి. కృతిపతికై యాలో చించు చుండనంతలో మగత నిద్ర. మహానుభావులకు జాగ్రదవస్థలో లేని సమస్యా పరిష్కార సూత్రములు స్వప్నములో బహిర్గతము లగును. నిద్ర యందును వారి మనసు కార్యమునందు నిమగ్నమై యుండును. హరిహరనాథుడు తిక్కన తండ్రిగారైన కొమ్మన దండనాయకుని సహాయకునిగా దీసికొని వచ్చెను. ఆయన రూపము—

"కరుణారసము వొంగి తొఱగెడు చాడ్పున
శశిరేఖ నమృతంబు జాలువార..."—

అతడు కరుణారసమూర్తి. అందువలననే తిక్కనగారు కోరకయే కృతార్థు జేయదలంచెను. తిక్కనగారి మీద అంతటి కరుణయెందులకు? అతడు తొల్లి "కిమ స్త్రిమాలాంకిము కౌస్తుభంవా"- శ్లోకము రచించినందులకు, దానన్ గాఢాదరము కలిగినదట. దానిచే నతడు భేదములేని భక్తిగలవాడని భగవంతుడు గుర్తించెను. కనుక నతని కరుణింప దలచివచ్చెను. వచ్చుటలో సర్వకార్య మున్నది. సంస్కృత భారతమును రసవత్తరముగ తెనుగున వినిర్మింపుమని. ఆ వినిర్మిత కావ్యమునకు తనను కృతిపతి గావింపవలయునని. అట్లు చేసిన తిక్కనగారికి మహాపురుషార్థ ఫలము దక్కించును. కావ్యమునందలి రసముం గొనియాడుచుండును. అనగా కావ్యమునకు శాశ్వతత్వమును చేకూర్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిక్కనగారు తనకృతికి మహాపురుషుని పతింజేయ దలంచెను. ఆమహాపురుషుడు హరిహరనాథుడు. తనను కృతిపతిం జేయుమని అర్థించెను. రసవత్తరముగ కావ్యమును రచింప దలచెను. రోగి పాలు కోరగా వైద్యుడు పాలే చెప్పినట్లు, కావ్యమునకు పతియు, శ్రోతయు హరిహరనాథుడే. కనుక కావ్యము రసాత్మకముగా జెప్పబడునని సంగ్రహార్థము. "తెనుగుబాస వినిర్మింప దివురు టరయ"- వినిర్మాణము - మమ్మటాచార్యుని "వినిర్మితి" శబ్దమును స్ఫురింపజేయుచున్నది. శ్రీమహావిష్ణువును రాయలకు సాక్షాత్కరించి 'కృతి వినిర్మింపు' మనెను. [1] జగన్నాథ పండిత రాయలును-

"నిర్మాయ నూతన ముదాహరణానురూపమ్
కావ్యం మమాత్ర నిహితం నపరశ్య కించిత్"-అని చెప్పెను.

హరిహరనాథుడు చెప్పిన వినిర్మాణము నిట్టిదే. అనగా రసవిశిష్టమైన నిర్మాణము వినిర్మాణము. "రసవిశిష్టములైన సర్వవర్ణము లెచట ప్రబంధింప బడునో అది మహాప్రబంధము"[2]- తిక్కనగారు చేయదలచిన ప్రబంధ మండలియు నిట్టిదే. ఊర్జిత కథోపేతంబు - ఇతివృత్తము కావ్యశరీరము. "ఇతివృత్తంతు నాట్యస్య శరీరం"- (నా. వే. 19-1) నానారసాభ్యుదయోల్లాసి-ఆత్మ కావ్య శరీరము రెండును గలిసి మహాప్రబంధము.

"కవిభిః కావ్యకుశలై రసభావ మపేక్షతు."- నా. వే. 19-105.

"ననుకవేః కీదృశం తత్ ప్రబంధనిర్మాణ కౌశల
మిత్యాః రసభావ మపేక్షతి; తదపేక్షచ
కౌశల మిత్యర్థః రసఏవహి ప్రీత్యా యుత్పత్తి ప్రదం."- అ. భా.

కావ్యమునం దపేక్షింప దగినది, ప్రీతిని కలిగించునది రసమని స్పష్టమగుచున్నది. హరిహరనాథు డర్థించునది రసాత్మకమైన కావ్యము, కవిత్రాయ

1. రస గంగాధరము.
2. రస దర్శనము. ఆముక్తమాల్యదా సౌందర్యము : డా॥ టి. కోటీశ్వరరావుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లచినది రసాత్మకమైన కావ్యము. విరాటపర్వ ప్రారంభమున "మహా
వ్యంబు నర్థంబు సంగతంబు జేసెద"అని తిక్కన. రసాత్మకమైన కావ్యమును
నిర్మింపు మని భగవదాజ్ఞ గదా ! మహాకావ్యంబు నర్థంబు సంగతంబు జేసెద
నుట యేమి ? "కావ్యార్థాన్ భావయంతీతి భావః"- వాక్యమును తాకుచున్నది
హాకావ్యార్థంబు అనగా రసము. కావున భారతము రసవిశిష్టము. అట్టి భారత
న ప్రథమ పర్వమైన 'విరాటము' నందలి ఆశ్వాసానుక్రమ రసముల
రిశీలన ప్రస్తుతాంశము.

* * *

ప్రథమాశ్వాసము

జనమేజయుడు తన పితామహు లజ్ఞాతవాసమున నెట్లు చరించిరో
శంపాయనుని వివరించు మనుటతో కథ ప్రారంభ మగుచున్నది.

ధర్మరాజు దుర్యోధనాదులతోడ జూదమునం దోడిన ఫలితముగ
ండ్రెండేడులు వనవాసము, ఒక్కవత్సర మజ్ఞాతము పాండవులకు నిర్ణయింప
బినది. అరణ్యవాసము ముగిసినది. ఇక అజ్ఞాతము మాత్రము కొఱవడినది.
ప్పటివఱకు భూసురోత్తములు. కొంత పరివారము వారి ననుసరించియే
ున్నారు. అజ్ఞాతమున వారందరితో గూడి మనుట ఒప్పదు గదా ! కనుక
రిని వీడవలయు. పాండవు లైదుగురు తమ కజ్ఞాతమున కనుజ్ఞ యిండని
్రాహ్మణుల వేడిరి. (ఇట్లు వేడికొనుటలోను నాగరికతా లక్షణమున్నది.
మను వదలి వెళ్ళుడని చెప్పక వారిని వదలుటకు తమ కనుజ్ఞయిండని కోరుట
ర్యాద లక్షణము.) అట్టి సమయమున ధర్మనందనుండు విషణ్ణహృదయుండై

"ఒక నాడేమును నాపద / లకు విడుమర గాంచి విప్రులం జుట్టలఁ బె
ట్టుకొని సుఖముండఁ బడయుదు / మొకొ యిప్పాటెందుఁ గలదె
యొరులెవ్వరికిన్"-

అని డగ్గుత్తిక పెట్టి దుఃఖపరవశుండయ్యెను. ధర్మరాజు దుఃఖమునకు
రణములు రెండు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. విప్రులను, పరివారమును వదలవలసి వచ్చినందుకు.

2. తమకు సంభవించిన దుస్థితికి.

పండ్రెండు వర్షము లందరతో కలసి యుండుటయు. ముఖ్యముగా మునులతో, విప్రులతో. నగరికంటెను ప్రశాంతముగ నున్నది. ధర్మరాజు శాంతి కాముకుడు గనుక అరణ్య వాసమతనికి సుఖముగనే ఉన్నది. ఇపుడట్లు గాదు. వీరందరిని వీడి అజ్ఞాతముగా దాగి యుండవలయు. అందువలననే "ఇప్పాటెందు గలదె యొరులెవ్వరికిన్"— అని విలపించును. దుఃఖపరవశు డగును. ధర్మరాజు దుఃఖమునకు సహృదయునిలో కరుణ కలుగుచున్నది. కనుక నిచటి రసము కరుణము.

మత్స్యనగరమున విరాటుని కొలువున నుండ నిశ్చయించుకొని ఎవ్వ రేయే విధముల మెలగ గలరని ధర్మరాజు ఒక్కొక్కరిని ప్రశ్నించు తరియం దును శోక సంతప్తుడయ్యెను. "అనిల తనయు నీక్షించి తత్కాల జనితంబైన ఖేదంబునం దొలగ సమకట్టు బాష్పజలములు మగుడ నింకించుచు నిట్టూర్పు లడంచి"— బీభత్సు నీక్షించి ఘూర్ణమానసుండగుటయు, నకులుని వలన సూచి నెమ్మనమ్మున నుమ్మలికము గదుర, సహదేవుం గనుంగొని ఇట్లను వగలు మిగిలి కొందల పఱుపన్. పాంచాలి నాలోకించి ఖిన్నాంతః కరుణుడగుచు వారెదుర్కొన బోవు కష్టపు పాటునకు దుఃఖము. పాలకులైన తాము పాలితు లుగా నణగి యుండవలయునే యని శోకము. పాఠకుని మదిలో కరుణము చోటుచేసికొనుచున్నది.

విరాటపుర ప్రయాణ మధ్యమున ద్రౌపది నడువంజాలక—

"డప్పి జనించె వ్రేళుల పుటంబులు బొక్క దొఱంగె గోళ్ళలో
జిప్పిల జొచ్చె నెత్తురులు చిత్తము నాకు గడున్ వశంబు గా
దప్పుర మిచ్చటచ్చటను నాసలవచ్చితి నెంత దవ్వొకో
యిప్పటి భంగి నొక్కడుగు నేగెడు దానికి నోర్వ నెమ్మెయిన్" (1-148)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అడవింబడి బహుదూరము. నదియు వేగముగా నడువ వలసి వచ్చుటచే శ్రమయైనది. సుకుమార శరీర మగుటచే నలసిపోయినది. వేళల పుటంబులు బొక్కి, గొళ్ళలో రక్తము జిప్పిల జొచ్చినది. ద్రౌపది దైన్యము కరుణము.

పాండవులు విరాటరాజు కొలువు ప్రవేశమంతయు నద్భుతము. వారి వేషములు సామాన్యమైనవిగా నున్నవి. కాని వారి యాకృతి విశేషములు ఉదాత్తతను చాటుచున్నవి. కనుక మత్స్యరాజు వారిని చూచి యబ్బురపాటు నొందెను. ద్రౌపదిం గాంచి సుధేష్ణయు నంతే. ఈ సన్నివేశమంతయు అద్భుతావహమే.

తన రాజ్యము నేలుమని కోరిన విరాటునితో "ఏనుహవిష్యమ కుడుతును నాకు శయ్య భూమియ"- అను ధర్మరాజు పలుకులు యమనియమముల సూచించుచున్నవి. శాంత్యనుభావములు.

* * *

1 తృతీయాశ్వాసము

పాండవుల జాడ నరయ దుర్యోధనుడు వేగుల నియమింప వారు వారి జాడ నరయం నజాలక మగిడి వచ్చి యా విషయము నెఱింగించి వారు పొడవడంగి యుందురు, లేనియెడల దప్పక తమకు గనిపించి యుండెడి వారనుచు నర్ధరాత్రి గంధర్వులచే నొక్కస్త్రీ కతమున నిహితుడైన కీచకుని గుఱించి తెలిపిరి. దీనిచే ఆ స్త్రీ ద్రౌపది కానోపుననియు, వధించిన వాడు గంధర్వుని నెపమున భీముడై యుండునని యూహించుట కవకాశము కలిగినది. పాండవు లెందుందురు గావున బయల్పరచ వలయునను నుత్సాహ మధికమైనది. అదియే దక్షిణ గోగ్రహణమునకు దారితీసినది. సుశర్మ గోవుల బట్టెనను వార్త విన్న విరాటరాజు యుద్ధమునకు సన్నద్ధము కాగా కంకుడు తానును వత్తు ననెను.

1. ద్వితీయాశ్వాస రసములు భూమిక యందు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"గో/గ్రహణములన్ మరల్చుటకు బంధులు నీవును దోవ నాకు నిం
టికడన యున్కి పాడియె ఘటింపగ బంపు రథంబు సయ్యనన్—"

అను ధర్మరాజు పలుకులలో నుత్సాహము. "వలలుండు, దామగ్రంధి, తంత్రీపాలుడు"— వీరల మువ్వురకడ కల కొాలదులే నెఱుంగుదు. ఎక్కుడగునట్టి యరదంబు లిచ్చి వీని ననికి దోకొాని పోక కార్యంబు"— అని వారును తనకు బాసటగా యుద్ధమునకు వెళ్లనట్లు చేసెను. కార్యసాధన కుపసాధనము దక్షిణ గోగ్రహణము. ధర్మరాజు నాయకుడు, సుశర్మ ప్రతినాయకుడు.

సుశర్మ విరాటరాజు గోవుల నాక్రమింప చతురంగ బలములతో విరాటు డతని నెదుర్కొన బయలుదేరుటకు చేయు ప్రయత్నమును ఉత్సాహమే. ఇరుసైన్యములు ముమ్మరముగ బోరుచున్న సమయమున సూర్యాస్తమయ మైనది. సమరము చాలించి యొక్కింత సేపూరకున్నంత—

"తన మనుమలు పాండు తనయు/లని నేతకు వేడ్క సేయు టాత్మ గని తమం
బున వారు మెఱయ రని వ/చ్చిన క్రియ శశిపూర్వశైలి శిఖరం బెక్కెన్"
(iii–198)

చంద్రోదయమునకు కారణము పాండవులు యుద్ధము చేయవలయు ననియే— కారణ సహితముగా చెప్పుట రసోచితము, యుద్ధము సేయుటయందు వారి యుత్సాహము, ఆ ఘట్టమున వారి ప్రాధాన్యము నిరూపింప బడుచున్నవి. రాత్రి యుద్ధముననే సుశర్మ విరాటుని బంధించగా ధర్మనందను నాజ్ఞచే భీముడు విరాటుని బంధ విముక్తుని గావించుటయు, సుశర్మను బంధించుటయు జరిగినది. ఈ సంఘటనేతివృత్తము వీరప్రధానమైనది. వీరము నాలుగు విధములు. యుద్ధవీరము, దానవీరము, దయావీరము, ధర్మవీరము. ఈ యాశ్వాసము నందలిది యుద్ధవీరము, భీమాదుల సహాయమున విరాటునిచే బంధింపబడిన సుశర్మను సరథ గజాశ్వ సహితంబుగ విడిచి వుచ్చుమని ధర్మరాజు కోరుటలో అతని దయాగుణము సూచితము, దయ శాంత్యను భావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చతుర్థాశ్వాసము—పంచమాశ్వాసము

ఉత్తర గోగ్రహణము.

కురుసైన్యములు వచ్చి గోవర్గముం బట్టుకొనియెనని గవాధ్యక్షుండు భూమింజయునకెఱింగింప నతడు తనమనము సంగర కౌతుకము మండి పడుచున్- అని కవి వాక్కులు, కవి ప్రేక్షక స్థానీయుడు. కనుక గ్రహింప గల్గెను. ఆ యుత్సాహము తోడనే "ఎత్తున గొందుఁ గౌరవుల నెల్లను మార్కొని రేని గోవులం దెత్తు ముహూర్త మాత్రమున"- అని పలికెను. వీరునకు సహాయభూతుడగు నుపనాయకుని యుత్సాహమిది. సారథి లేడను ఉత్తరుని విచారము ద్రౌపది ఇంద్రతనయున కెఱుక పరచినది, తనకు సారథ్యము వచ్చునను విషయము తెలుపుచు "తత్సహాయంబునఁ గురుసైన్యముల జయింప వచ్చుటకు సంశయంబు వలదనుము. వారేమనిరేని మరియుం దగనాడి నన్నుం బిలిపించు నట్టి తెఱంగు గావింపుమను"-అను అర్జునుని పలుకులలో కౌరవుల నెదుర్కొన వలయునను నుత్సాహము ధ్వనితము. బృహన్నల యుత్తరునకు సారథి కాగా నతడు కౌరవులనెదుర్కొన బోయి కౌరవసైన్యము గాంచిన తదుపరి యుత్సాహము స్థానమున భయ మావహింపగా రథంబు డిగ్గి వెనుదిరిగి పరుగెత్తెను. ఉత్తరు ననునయించి తా నర్జునుడుగా నతని కెఱుక పఱచి సారథిగా నతని నియమించుకొని, దివ్య రథాశ్వములు, కిరీటాదులతో కౌరవులతో బోర సంసిద్ధుడగుటతో నిద్రాణముగా నున్న యుత్సాహము బయల్పడినది. విరాటరాజు గోవుల నాక్రమింప దలచిన కౌరవుల నుఱుమాడి గోవులను వెనుకకు మరలించెను. వీరులందరిని యొక్కొక్కరి నోడించి, అందరు కలియబడగ సమ్మోహనాస్త్రము ప్రయోగించెను. కనుక నిదియు యుద్ధవీరము. వీరరసాంత మద్భుతముగా నుండి శృంగారమున ననుగమించునని శాస్త్రము.

"ధర్మసుతుడు సింహా / సనమున భీమాదు లాత్మ సముచిత రుచిరా
సనముల సభాస్థలిం గయి / కొని పంచాగ్నులును బోలెఁ గూర్చున్నంతన్".
(v–316)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అవ్విరటుం డు త్తరుండుఁ దోఁ జనుదేరఁ గొల్వుండ నచటి కేతెంచి కని విస్మయంబు నొంది"- పాండవులైదుగురు విరాటుని కొలువున సముచితాసనముల నుపవిష్టులైరి. వారిగాంచి విరాటుడు విస్మయ మందెను. ఎందులకు? పంచాగ్నుల వలె వెలగి పోవుచున్నందుకా? లేక తన యేలికలోని వారు తాను వచ్చినను బెదరక కూర్చుని యున్నందుకా? రెండును గావచ్చును. "మాగద్దియపైఁ బదిలంబుగ గూర్చుండితివి ... దిగవహంకారమునన్"- అని రెండవది అతడే వ్యక్తము చేసెను.

పాండవు/లని విని యద్భుత రసాక్రాంతంబగు నంతరంగంబున" అని అద్భుత రసము కవియే సూచించెను. రసనామము పేర్కొనుట అనుచిత మందురు. అంగి రసాధిక్యతకై అంగరసము పేర్కొనిన దోషము కాదు.

సారథియైన బృహన్నలకు ఉత్తరుడు దృఢ తనుత్రాణము తెప్పించి "తొడగు మీవన దాని నిట్టునట్టు నరవులుగా మై గప్పికొని నటనున్న అబలాజనమును నగుపించెను. ఇందు స్వల్పముగ హాస్యము సూచితము. లోక విరుద్ధము హాస్యము. అర్జునుడు కవచమును తొడగ వలసిన తీరుగాక మరో విధముగా నుపయోగించినందున చూపరులకు హాస్యము. అర్జునుని దృష్టిలో తన కనుభవము లేనితనమును నిరూపించుకొనుటకు. కురుసైన్యము చూచి పారుచున్న ఉత్తరుని తీరు హాస్యాస్పదము. అంతఃపురమున నతడు పలికిన పలుకులు కౌరవసేన గాంచిన తనపరి అతని ప్రవర్తన అలంబనము కాగా హాస్యము జనించుచున్నది.

"శరములు, శరాసనములు నయ్యరదముపై డిగ్గవిడచి యతి రథసమునం ధరణికి లంఘించి వెసం బరిదెనకును లజ్జవీడి పోవం బాటెన్"- అంతఃపురమున "శౌర్య సంపదయు. బాహుబలంబును జూపఁ టానియే నరిగెద నెట్టి తెరికి బృహన్నల సారథియైన దీన నవ్వరే"- అను ఉత్తరుని పలుకులు విన్న వాతనునకు ఇప్పటి ప్రవర్తనము హాస్యము దెప్పించును. మునుపటి బీరము లేని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పక్షమున కరుణము జనించి యుండెడిది. అతని మరలం దెచ్చుటకు హాస్యము వెనువెంబడి బృహన్నల పరువెత్తుటయు హాస్యము. బృహన్నల వికృతపు వేషధారి. వికృతపు వేషము హాస్యమున కాలంబనము.

ఉత్తరుని విజయ వార్తను విన్న విరాటరాజు ధర్మరాజును తనతో పాచిక లాడుమనగా, జూదము వలన వచ్చు కీడతని కెఱింగించెను. వ్యసన వైరాగ్య మిందు ప్రకటితము. శాంత స్వభావమిది. విరాటుడు సారెతో గొట్టి నను కోపింపక, కోపింపబోవు అర్జునుని సైతము శమింప చేయుటచే క్షమా గుణము వెల్లడి యగుచున్నది. క్షమాగుణము శాంత్యనుభావము.

వీరఫలితము ఉత్తరాభిమన్యుల వివాహము. వధూవరుల నిద్దరిని సింగారించి తెరవద్ద నిలిపిరి. మంగళతూర్యంబులు వెలంగ నత్తెర ఎత్తించిన-

"వీనుల దియ్యమెక్కమును విన్కి బరస్పర రాగవృత్తిలో
నూనిన జూచు వేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబుల
చ్చో నొక యింత సేపు నెడ నొచ్చుట కోర్వక యుండ నున్న య
మ్మానినియుం గుమారుడును మార వికారము లంకురింపగన్" (v-398)

అన్యోన్యావలోకనములు, తలంబ్రాలు పోసికొనుట, ఏకాసనులగుట- ఇది యంతయు లలిత శృంగారము.

ఇందు కేవల మాయాశ్వాసము లందుగల రసములు మాత్రము పేర్కొన బడినవి. సమగ్రమైన చర్చ రసస్వరూప చిత్రణము నందు చేయబడును.

* * *

2 రసస్వరూప చిత్రణము

"భారతమున శాంతము అంగిరస మనుటలో విప్రతిపత్తి యేమియు లేదు"- ఈ ధ్వన్యాలోకపు మాట బంధుర దృష్టి దప్ప అంధ దృష్టికాదు.

లోకము సుఖదుఃఖ స్వభావకము. దీనికి వ్యతిరేక మైనది శాంతము. నిత్యా నంద స్వభావ మగుటచేత, లోకగత దుఃఖమే కావ్యవర్ణిత కరుణము. భారతము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వట్టి లోకము. అనగా శోకమయ చిత్తవృత్తి ప్రధానమైనది. ఈ రహస్య మెరిగిన తిక్కన ప్రతిపర్వమున కరుణము నత్యధికముగా వర్ణించినాడు. ఇది శాంత విరుద్ధము. ఇది దానినుండి పుట్టుచున్నది. దుఃఖితాత్ముడైన వాడు సుఖాభిలాష గలవాడై తన్ముఖముగా పోవుచున్నాడు.

కనుక విరాటమును కరుణ ప్రారంభకమే

కరుణము :

ద్వాదశ వర్ష వనవాసాంతర మొక వత్సర మజ్ఞాతవాసము గడుపవలసి యున్నది. పాండవులు నగరిని వదలినను విప్రులు పరిజనులు వారిం గూడియే యుండిరి. అజ్ఞాతమున నట్టి యవకాశములేదు. వారిని వీడ వలయు. ఇతరు లెఱుంగక నుండవలయు. కనుక దుఃఖము. ఇది యిష్టజన వియోగ జన్యము.

"ఒకనాడేమును నాపదలకు ... ఇప్పాటెందు గలదె యెవ్వరికిన్"-(1-49) అని ధర్మరాజు దుఃఖ పరవశు డయ్యెను.

ఇప్పాటు-గడుపవలసిన అజ్ఞాతవాస స్థితి — విభావము.

డగ్గుత్తిక వెట్టి దుఃఖ పరవశుడగుట — అనుభావము.

ధర్మనందనుడు విషణ్ణహృదయుం డగుట - సాత్త్వికానుభావము.

"విప్రులం జుట్టలం బెట్టుకొని సుఖయుండ బడయుదమొకో"- అని పలుకుటలో వారిని వీడవలసి వచ్చినందుకు చింత "ఇప్పాటెందు గలదే యొరు లెవ్వరికిన్"- అని విచారించుట దైన్యము. దైన్యము, చింత - వ్యభిచారీభావ ములు. అందరిని ఎడబాసి యుండవలయునని చింత. గడుపవలసిన అజ్ఞాతవాస స్థితి స్మరణము దైన్యము. ధర్మరాజు శోకము నధికమునేసి డగ్గుత్తికవెట్టి దుఃఖపరవశు డగునట్లు చేసినది. చదువరి హృదయములో కరుణము చోటు చేసి కొన్నది. ధర్మరాజు దుఃఖముతో తాదాత్మ్యము చెంది దుఃఖితుడైన చదువరి తదుపరి బాహ్యస్మృతిని పొంది ఆ దుఃఖ స్థానములో క్లేశజనిత కరుణ స్పృహానుభూతిని పొందుచున్నాడు. కనుక ఇది కరుణ సాత్త్వికాభినయ సూచిక వాక్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మనలోన నెవ్వడెమ్మెయి ... తెఅగు తథ్యము చెపుడా" (1-65)
-అనిన విని "సవ్యసాచి సవితర్కంబును, సవిషాదంబును, సగౌరవంబునుంగా నతని నుపలక్షించుచు"-

"మహనీయ మూర్తియు మానవైభవమును ... ... (1-67)
-అని ధర్మరాజు మహనీయ గుణము లుగ్గడించుచు-

"...జనుల నేలగాని యెన్నండును / నొరుల గొల్చి తిరుగ నెరవులేని యట్టి నీవు విరటు నెట్టి చందంబున / ననుచరించు వాడ వధిప చెపుమ"-

అని అర్జునుని విషాదము. విరాటరాజును కొలవ నెంచుట ఆలంబనము. ధర్మరాజు మహనీయ గుణములు-ఉద్దీపనములు. సవిషాదము-సాత్త్వికానుభావము.

"మనముఁ బుట్టిన వగపు"- వ్యభిచారీ భావము.

సార్వభౌముడు సామాన్యరీతి ఇతరుల గొలువ వలసి వచ్చెనని యర్జునుని దుఃఖము. అటులే ధర్మరాజు దుఃఖమును. వారు విరాటునిసేవించుట యాలంబనము కాగా వారివారి గొప్పతనములు ఉద్దీపనము లైనవి.

భీముని విషయగత దుఃఖము :

ఒరుచిత్తమున కెక్కునట్లు గాగ మెలగి యే విధంబున గొలుచువాడు-
ఆలంబనము.

పుట్టిన కోలెను నెసక మెసగ దర్పమునన వర్తిల్లు నుదగ్రమూర్తి-
ఉద్దీపనము.

తొరగ సమకట్టు బాష్ప జలంబులు మగుడ నింకించుచు
నిట్టూర్పు లడంచుచు - అనుభావములు.
ఖేదము - వ్యభిచారీ భావము.

అర్జునగత విషాదము :

ఇతండొక మర్త్యుంజేరి యనుదాత్తత నెమ్మెయి గొల్చువాడొకొ -
ఆలంబనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖాండవ దహనము, ఈశ్వర దర్శనము, ఇంద్రుని యర్ధాసనము —
ఉద్దీపనములు.

ఘూర్ణమాన మానసుడగుట —సాత్త్వికానుభావము.

నకులగత శోకము :

ఎట్టితండప్పురి సంచరించునొకొ యన్యులెఱుంగక యుండునట్లుగన్—
ఆలంబనము.

ఒప్పెడు మేను, పెంపుగల యుల్లము, నాగరికంపు చందము—
ఉద్దీపనము.

ఎలుంగు చందంబు వేఱుగ ననుట - డగ్గుత్తిక - గాద్గదికము—
సాత్త్వికానుభావము.

నెమ్మనమున ఉమ్మలికము. కడింది విచారము — వ్యభిచారీ భావములు.

సహదేవ గ ఖేదము :

ఎట్లొకొ యొరు నాశ్రయించు — ఆలంబనము

అకుటిలుడు, ఆర్యసమ్మతు డాదిగా గల ఉత్తమ గుణములు—
ఉద్దీపన విభావములు.

వగలు మిగిలి కొందల పఱుపన్ — సాత్త్వికానుభావము.

విధియోపదే యెవ్వరి నిట్లు సేయగన్ — నిర్వేదము, వ్యభిచారీ భావము.

ద్రౌపది గత వ్యథ

తగ నొండ్లనుం గొలువగా వెరపెమ్మెయిఁ గల్గు - ఆలంబన విభావము.

కడు ముద్దరాలు, పనులేమియు జేయగ నేరదు, ఆదిగా గలవి—
ఉద్దీపనములు.

ద్రౌపది సౌకుమార్యము ధర్మజుని మదిలో శోకము
నతిశయింప జేసినది భిన్నాంతఃకరణు డగులు — సాత్త్వికానుభావములు.

'అక్కటా'దులు — వ్యభిచారులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీమాదులు విరాటు నేవిధముగ సేవించగలరను భావ మాలంబనము కాగా వారి యుదాత్త గుణము లతని శోకమును మరింత యుధృతము జేసినవి. తదనుగతమయిన వికారములు పొందుచు ధర్మరాజు వగుచుచున్నాడు. ఈ భావమంతయు కరుణమే. ఇతరులకు దాస్యము చేయవలసి వచ్చెనని వగపు.

ద్రౌపది విరాటపురము జేరుటకు అడవుల వెంబడి పాండవుల ననుసరించుచున్నది. అనుభవము లేక బథిశ్రమంబు నూనినది. సుకుమార శరీరయగుట - ఆలంబనము. అదియు "నడవుల బడి తటిమిపోవ" - ఉద్దీపనము. వ్రేళల పుటంబులు బొక్కుట. గోళ్ళలో రక్తము జిప్పిల జొచ్చుట - అనుభావము. డప్పి జనించుట. శోష - భావము. చిత్తము వశంబు గాకుండుట - వ్యభిచారీభావము. అప్పటి ద్రౌపది యవస్థ కరుణము.

ప్రథమాశ్వాస మంతయు కరుణరస ప్రధానమై పాఠకుని హృదయమును పాండవుల వర్తిని జేసి, వారి కేయిక్కట్టు వాటిల్లి ను కరుణ రసార్ద్రు డగునట్లొనరించు చున్నది. అజ్ఞాతవా సావసానము వరకు పాఠకుని మదిని యే ప్రశ్నకును మలగని రీతిని తిక్కనగారు కథాసూత్రముచే బంధించుచున్నారు.

వీరము : (దక్షిణ గోగ్రహణము)

పాండవుల యునికి నరయుటకై దుర్యోధనునిచే నియోగింప బడిన చారులు తిరిగివచ్చి- పాండవులు పొడవడంగి లేకపోయిరిగాని యీ లోకంబున నునికి గలిగిన నగపడకుండనేరరు - అని పలుకుచు. ఒక్క విశేషంబున బ్రియంబంది వచ్చితిమని కీచకుని వృత్తాంతం బెఱిగించిరి. ప్రియంబంది- అనుటలో నుత్సాహము సూచితము. ఈ సంఘటనయే దక్షిణోత్తర గోగ్రహణములకు ప్రోత్సాహ పఱచినది. పాండవుల జాడ నరయుట కార్యము. కార్య ప్రయత్నమున కుత్సాహ మవసరము. ఆ యుత్సాహము కీచకవధ విషయము విన్న తరువాత. పాండవు లందుందురని యూహించుటకు వీలైనది. పితామహుడు చెప్పిన లక్షణములు సరిపడినవి. "పాండవులు ప్రచ్ఛన్న వేషమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విరటుని ప్రోల వసియించిన వారు గావలయు. అతండును ప్రతిభటుండయి భంగించుచుండు గావున నతనిపై నెత్తిపోయి తదీయ గోధనంబుల గ్రహించిన ధర్మతనయుండును, దమ్ములు నడ్డుపడం బఱతెంతు రయ్యవసరంబున మనము సమయభంగంబు చెప్పి వారలం గ్రమ్మఱ బండ్రెండు వత్సరంబులు వనవాసంబు బంపబుత్తెంత మఱైన ప్రతిహతంబుగా జతరంత భూచక్రం బాక్రమించి కీర్తనీయులమై వర్తిల్లుదము. కుంతీనందను లందులేక తక్కిన మత్స్యపతి సమస్త వస్తువులను జూరగొందము. అదియును లాభంబు. ఎల్లభంగుల నిప్పటి కిదియే కార్యంబు."– అను దుర్యోధనుని పలుకులలో నుత్సాహము స్థాపితమైనది. "భంగము తోడ నున్న నను బంపు విరాటుని మీద"– అను సుశర్మ పలుకులతో కార్య మారంభ మగుచున్నది. పాండవుల యునికి దెలియవలయు ననుట – ఆలంబనము. కీచకవధ వినికిడి – ఉద్దీపనము.

సుశర్మ దక్షిణ గోగ్రహణ విషయము విన్న విరాటుడు–

"ఏమీ నిక్కమె ... ...
... ...
... ... వీరాలాపముల్ వల్కియు
ద్దామ క్రోధశిఖాకలప వికటోద్యద్భ్రూకుటి స్ఫూర్తియై." (iii-140)

వీర సాత్త్వికాభినయము. సాత్త్వికానుభావము.

"... ... ... శతా
నీకుం డుద్ధతి నేగుదెంచె నఖిలానీకంబు నుప్పొంగగన్. (iii-146)

వీరస్థాయి ఉత్సాహము.

"గో/ప్రకరములన్ మరల్చుటకు బంధులు నీవును బోవ నాకు నిం
టికడన యున్కి పాడియే ఘటింపగ బంపు రథంబు సయ్యనన్."
(iii-151),

వీరి ననికిం దోకానిపోక కార్యంబు నాకుఁ జూడ"– అను ధర్మజుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పలుకులతో కథానాయకుని ప్రవేశము జరుగుచున్నది. రసము ధర్మజు పరముగా చెప్పుట కవకాశము కలుగుచున్నది. "పంపు రథంబు సయ్యనన్"- అనుటతో ఉత్సాహోద్వేగము సూచితము. తోకొనిపోక కార్యము - భీమ విజృంభణము ధ్వనితము. విరాట సుశర్మ సైన్యంబులు సంకులంబుగా బోరుచు "వీరకేళి సలిపె నుద్ధతిమై ధనుర్బలము లదరి లావువెఅవును నెరయఁ జలంబు మెరయ"- "వారణలేక ఖేచరు ల్వెక్కస మంద నొచ్చియు జలింపక పోరిరి పెక్కు భంగులన్-" చలంబు మెరయ- గర్వము. నొచ్చియు జలింపక-ధృతి. వారణలేకపోరుట - ఆవేగము. వ్యభిచారీభావములు. ఇరుసైన్యము లిట్లు పోరుచుండగా విరాటుడు తన రథంబు సుశర్మ మీద తోలించెను.

"..../చటులక్రీడఁ జరించున ట్లిరువురున్ శౌర్యోన్నతిం బోరి రు
త్కట దర్పోద్ధతులై పరస్పర జయాకాంక్షం బ్రచండంబుగన్." (iii-188)

-వీరానుగతమైన శౌర్యానుభావము లిరువురిలోను ద్యోతకము. వారిరువురు నిట్లు బోరు చుండగా సూర్యాస్తమయమైన కొంత తడవునకు చంద్రోదయమైనది. సూర్యచంద్రాదు లిందు ప్రేక్షకులు. చంద్రోదయముతో మరల యుద్ధము ప్రారంభమైనది. అనగా వీర విజృంభణమునకు దోహదమైనది. విరాటుడు సుశర్మతోడను తదనుజులతోను తలపడగా వారు విరాటుని సారథిని "బలువిడిఁ గూల్చి రథ్యముల ప్రాణములుం గొని రుగ్రమూర్తులై"- ఉగ్రమూర్తు లగుట- అనుభావములు.

విరథుడైన విరాటుని బట్టి సుశర్మ తన రథంబున నిడి పెల్చనార్చెను.

విరాటుని జయించిన సంతోష వ్యక్తీకరణ వాక్క్రియ. పెల్చనార్చుట- అనుభావము. ధర్మజునానచే భీముడు సుశర్మపై కెగసెను. "శరీర దోశన విధాపరిశోచిత విక్రమోద్యమంబున విలసిల్లి యిట్టులను భ్రూకుటి ఫాలఫలంకరింపగన్_"(iv-209)

ఉద్వృత్తి వాయుసుతుడు రథముల రథిరథ్య సూర విశతంబులుగం బొడిసేసెన్
(iv-213)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాక్రమము అభివ్యక్తము. వీరవిభావము. యుధిష్ఠిరుడును సుశర్మ సారథిని. అశ్వములను వరబాణ పాణియై చంపెను. విరథుడైన సుశర్మపై కుఱికి మత్స్యమహీనాథుండును నతని "పెడకేల్గట్టి పెల్చనార్చె"- వీరోచితమైన భీమాదుల విజృంభణము సుశర్మను పరాజితునిం జేసి తత్సైన్యమును భయభ్రాంతుల నొనర్చినది.

ఉత్తర

ఇందు నాయకుడు అర్జునుడు. ఉత్తరదిశ గోవుల కౌరవబల మాక్రమించెనని గవాధ్యక్షునివలన విన్న ఉత్తరుడు వారి నెదుర్కొనబోవ దలంచి సారథి లేమి జింతిల్లుటచే ద్రౌపదియే ఏతద్వృత్తాంత మంతయు నర్జునున కెఱింగింపగా నతండు "అజ్ఞాతవాస వత్సరం బతీత మగుట నిరూపించి వారేమని రేని మరియుం దగనాడి నన్నుం బిలిపించునట్టి తెఱంగు గావింపుమనుట"- కౌరవసేన నెదుర్కొనుట యందు అర్జునునకు గల ఉత్సాహము వ్యంజితము. ఉత్తరు డర్జునునకు సహాయకుడు. (సారథియగుటచే). హాస్యమున కాలంబనము. ఇతని బీరము నాయకగత వీరమును విజృంభింప జేయుచున్నది. ఉత్తరుడు- "ఎత్తునగొందు కౌరవులనెల్ల మార్కొనిరేని గోవుల దెత్తు ముహూర్త మాత్రమునన్" అని వీరాలాపము లాడి బృహన్నల సారథ్యమున జని కౌరవసేనం గని భీతిల్లి "భీష్మద్రోణకృపాది ధన్వినికరాభీలంబు...సైన్యమిదియే;జేరంగ శక్తుండనే" (iv -52)- అని భయ విలాపము లాలపించెను. కౌరవసేన దర్శనము ఉత్తరుని భయమునకు, అర్జునుని వీర విజృంభణమునకు విభావమైనది. వీర రసానుగుణ అక్షర సన్నివేశము గలదై ఆ రస స్ఫూర్తిని త దనుగుణ వాతావరణమును వ్యంజించుచున్నది.

"పసుల దెయ్య మెఱుగుఁ బడతుల సంతోష మేల నాకు ననికి జాలనేను."
(iv-59)

"క్రొవ్వఱగదేనిఁ దలపడు మెవ్విధి జనితేని ననుచు నెత్తిన భీతిన్"-
(iv-71)

"ధరణికి లంఘించి వెసంబురిదెసకును లజ్జ వీడిఁ బోవం బాఱెన్"-
(iv-72)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

–అను వాక్యములు ఉత్తరుని వైపున భయానక సామగ్రి. పాఠకుని వైపున హాస్యమున కాలంబనములు. అర్జునుని నాయకత్వమున కనుకూలములై

"వెఱవకు మన్న పోటు కురువీరుల తోడి నశక్యమేది న
త్తెఱగది యేల నీ కుడుగు తేరు సారథి గమ్ము జి
చ్చఱ పిడుగెట్టు లట్టడరి సూరుల మొత్తము నుగ్గుసేసెదం
బఱపెద నేన రాజుధృతి బాపెద గోవుల గ్రమ్మరించెదన్."–

అర్జునుని యుత్సాహము స్థాపితము.

(i) "సింగం బాకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి 'మా
తంగ స్ఫూర్జిత యూధ దర్శనము సముద్యత్క్రోధమై వచ్చు నో
జం గాంతార నివాస ఖిన్నమతి నస్మత్సేనపై వీడె వ
చ్చెం గుంతీసుత మధ్యముండు' సమరస్త్రైమాభిరామాకృతిన్."

ద్రోణాచార్యుల శిష్య వాత్సల్య ముట్టిపడ యాతని నోటినుండి వెలువడిన పంచదార పలకల బోలిన పలుకులు వీరమునకు విభావములు. సింహోపమానము వీరరస పోషణము. సమరస్త్రైమాభిరామాకృతిన్–చేత 'మహిత సముజ్జ్వలాకృతులు'– స్మరింప బడుచున్నది. ధీరోదాత్త నాయకుని యాకృతియు నిదియే వీరమాకృతి ధరించినటులున్నది. రస భావముల కాకృతి గల్పించుట తిక్కనగారి విచిత్ర శిల్పము. వీరము ధరించిన యాకృతి గనుక నభిరామము. యుద్ధభూములు తిక్కనగారికి క్రీడారంగములు. భయానకములు గాక సౌందర్యమున కాలంబనములై యొప్పుచుండును.

(ii) "అచ్చెరువైన విక్రమము నగ్గలికన్ సమరంబుగోరి ఈ
వచ్చుచు నున్నవాడు బలవద్రిపు భీషణ బాహుడైన వి
వ్వచ్చుడు ... ... (4-180)– ద్రోణుని పలుకులు
వము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రవణ పుటంబులు వ్రియ్యగ దాకి సం ... (4-180)

గుణము మ్రోత, శంఖరవము, పడగ పలపు, కిరీటకాంతి- క్రమమున పేర్కొని వీటి యధిపతి వివ్వచ్చుడను ద్రోణుని పలుకులు విభావములు.

(iii) వచ్చినవాడు ఫల్గును డవశ్యము గెల్తుమనంగరాదు - భీష్ముని పలుకులు భావిని సూచించుచు అర్జునుని నాయకత్వమును నిరూపించు వీరవిభావములు.

అర్జునుని నమస్కార బాణములగని సంతసించిన ద్రోణుని స్తుతి-

"విలసద్గాండివ చాలనోద్ధతి కన ద్విద్వల్లతా లీలగా

... ...

... ... దో

ర్బల తీవ్రారినిదాఘ దుర్విషహ గర్వస్ఫూర్తినిర్మూర్తిగాన్." (2-51)

కురుసేనకు వీరవిభావము. అర్జునుని పక్షమున అనుభావములు.

ఉద్భట హాసోల్లాసభాసురముఖుండై శతమఖ తనయుండు-

"గుణమున లస్తకంబునను గోటి యుగంబునఁ గేలఁ దార ధీ

... ...

... ... గాండివ

క్వణనము రోదసీ కుహర కర్పరముం బగిలింప నుగ్రతన్." (v-30)

అర్జునుడు కౌరవసైన్యముతో దలపడెను. రభసంబున రేగుట, మార్గణ నికరంబు నరాతి బలంబులం గప్పుట, గాండివ క్వణనము, రోదసీ కుహర కర్పరముం బగిలించుట- అనుభావములు. కౌతుక ముల్లసిల్ల పిడుగుల పిండు బిట్టులియ బెల్లునం బార్థుడు దేవదత్త శంఖమును పూరించుట - అనుభావము. వెండియు నతండు-" బలమెల్లన్ వెర రెండు పాయలుగ ... చిక్కువడుచున్ వైకల్య సంపాదియై" (v-48) రెండుపాయ లగునట్లు కుంభద్వేగుడై చొచ్చుట అడ్డముగ జొచ్చినాలుగు పాయలుగజేసి, మూలలం బోయి యనేక విధములైన శకలముల నేర్పఱచి, వలయంబులుగా నని సైన్యమును చిక్కు వడుచుటయు, అర్జునుని విక్రమము- వీరానుభావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తరతరమ ప్రజలఁ దునిమెడు/నరునప్పటి యెత్తికోలునకు సుర విద్యా
ధర ఖేచరులును భీతిం/బొరసిరి తమ దెసకు నేమి పుట్టునొ యనుచున్"
(v-64)

-గగనమున నిలచి యుద్ధమును తిలకించుచున్న నాకలోకవాసులు అర్జునుని యుద్ధృతను. పరాక్రమమును గాంచి భయమందిరట.

"ఆచార్యుడెబ్బది యమ్ముల నాచార్య
పుత్రునేడింట...
... ...
... ... విక్రమము నెఱపి
యిట్లు దొరలు నొవ్వ నేర్తెఱఁ దనచేతి
కొలది సూపి క్రీడి సెలఁగి ... (v-66)

ఇందు అర్జునుని బలవిక్రమములు- అనుభావములు.

అర్జునుడు దుర్యోధనునితో తలపడెను. అతడు శత శరముల నతని వేయగా-

"... ఫల్గునుండు ప్రతాప సంభరితమూర్తి
యగుచు శరకిరణంబులు నిగుడ జేసె." (v-190)

శరకిరణంబులు నిగుడ జేయుట- అనుభావము.

"... నార్పు నాదంబుగా నరు డంట దాకె
రాజు దారును బాతెడు రథిక వరుల." (v-197)

"వెనుకొని కర్ణుని పెద తల / యును దుశ్శాసనుని వీపు నొక్కొక్క శరం
బున నేసె... ... ... (v-198)

పాఱుచున్న సైన్యముగాంచి యర్జును డుపాలంభించుటచే నందరు నొక్కమా రతని గవియగ "విజయుడు శౌర్య సంరంభమున విజృంభించి ఆశ్చర్య ధుర్య నిరతిశయ రయ భరిత కర యుగళుండయి. రథ రథ్యసారథి సామగ్రుల తాచికొని తనతోడు బుట్టువుల ప్రతిన లూహించి యొండు సేయనొల్లక"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరాతిసైన్య సంపాదంబును నగు సమ్మోహనాస్త్రంబు ప్రయోగించెను. శౌర్య సంరంభ విజృంభణము; సమ్మోహనాస్త్ర ప్రయోగము - వీరోనుభావము.

"రయమున గిట్టి యీతని పరాక్రమ లీల యడంచి నొంచి దుర్జయుడని నమ్మియున్న కురురాజునకున్ వగ పుట్టఁ జేసెదన్". - (v-72)

కర్ణు నొంచెదనని అర్జును డుత్తరునితో చెప్పిన గర్వోక్తులు- వ్యభిచారులు.

"- అట్లు ద్రుపద పుత్రిక్క బలుపంగ్గ గాంచి నగినఫలము గందుగాక." (v-90)

అర్జునుడు కర్ణునితో నాడిన గర్వోక్తులు. "ఏను కలుగంగ నీకేమి భయము"- అను ఆత్మవిశ్వాసము. ధృతి- వ్యభిచారులు.

"క్షత్రియుం డోడునే తగను కౌరవరాజ యొకండునేఁ బృథా పుత్రులలోఁ, బిన్న ... "(v—203)

దుర్యోధనుని ఉపాలంభించుటయు - వ్యభిచారి.

విక్రముడు తన్నెదిరింపగ్రానర్జునుడు- క్రోధవేగ సముదగ్రిత నెట్టని చూడ్కి- నతనిచూచుట- సాత్త్వికానుభావము.

పరిహాసోల్లాస భ్రాపియగుచు (v-261). - సాత్త్వికానుభావము.

వైరివీర సంత్రాసకర ప్రకారమగు దర్పమెల్లర్పగ (v-82) సాత్త్వికానుభావము

నాయకు డర్జునుడు. ప్రతినాయకులు కౌరవులు. ముఖ్యముగ కర్ణ దుర్యోధనులు.

"శౌర్యాటోపంబున దోర్వీర్యంబున నస్త్రశస్త్రవిత్త్వమునను మాత్సర్యంబు సేయు; నాకును దుర్యోధను డెపుడు దన్నెదురు సేయంగన్."

అర్జును డుత్తరునకు కౌరవ వీరుల పరిచయము గావించుచు కర్ణుని గూర్చి పలికిన పలుకులు. ధార్తరాష్ట్రాగ్రజు డీతని గదిసినపుడు పండువ్వాడ నాకును-త్తరా! - ఈ పలుకులచే నర్జునుని దృష్టి పథమున వారిద్దరే ప్రతినాయకులు. మిగిలిన వారందరును పాండవ పక్షపాతులే. అర్జునుని మత్సరించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నదియును భారిద్దరే. వీరఘున ప్రతివీరుల వధించుట లక్ష్యము కాదు. వారి దర్శనముచే యుద్ధము నాచరించుటయే. పతియున్నను కూరిరముగా నుండదు.

అద్భుత రసము

పాండవులు విరాటుని కొలువు జేరు విషయమంతయు నతనికి విస్మయద్దాయకమైనది. సన్న్యాసి రూపమున వచ్చుచున్న ధర్మరాజు గాంచి-

"... ... ... యా జనుదెంచుచున్న వా
డెవ్వడా ! నాదు చూడ్కు లెల నెంతయు వేగయి తోచె నెట్టితం
డెవ్విధి బొందెనో... ... ..." (i-95)

ఎవ్వడొ-అనుటచే సామాన్యుడు కాదని యతని తలంపు. చూడ్కు లెల్ల నెంతయు వ్రేగయి తోచె-కంటికి బరువుగా నున్నాడు. వేషమున సన్న్యాసి తేజము. మువ్వురితోడి జోడియగు మూర్తి- కనుక ఆశ్చర్యము. ధర్మరాజు సన్న్యాసి వేషము ఆలంబనము: తేజము ఉద్దీపనము, చూపునకు వ్రేగగుట- అని మేషత్వము. అనుభావము.

"కరచరణాద్యంగకంబు లేలోకొలె రత్న
భూషణ ప్రకరంబు బొందు దొలగె-"

విభ్రమము-అనుభావము. ఏలొకొ-సందియము-వ్యభిచారి భావము.

భీముడు వంటలవాడై మత్స్యరాజు కొలువునకు రాగా-

"ఉలుకును వెక్కసపాటును / దలకొను నెమ్మనము తోడ ధాత్రీ రమణుం
డలఘు భుజ విపుల వక్ష / స్థల రేఖాకాంతి బరవశత్వము బొందెన్." (i-213)

భీముని వేషధుడు ఆలంబనము: సమదవారణపతి గమనము- ఉద్దీపనము ఉలుకును, వెక్కసపాటు- వ్యభిచారి భావములు. పరవశత్వము - అనుభావము.

భీముని యాకృతి మత్స్య భూపతిని విస్మయ పరచినది.

అతని రూపాతిశయమున కొటువడి చూచుట. ఓటువడి చూచుట-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూపునందు విస్మయభావము- అనుభావము. అద్భుత సాత్త్వికాభినయము.

వనితావేషమున వచ్చుచున్న అర్జునుని జూపి తనయొద్ది వారలతో-

"వనితా వేషము గల్గియున్నది ... ...

... ...

... ... క్రీడార్థమి

ట్లొనరం దాల్చిన రూపు గావలయు మీరూహింపుడా యట్లగున్"

(i-231)

అనిన బరిజనులు విస్మయంబు గదుర - అర్జునుని రూప విశేషము విరాటునకే యద్భుత మనిపించినది. పరిజనులును విస్మయమందిరి. వనితా వేషము గల్గియుండుట - ఆలంబనము. మహానుభావతయు. నిర్దోషత్వమున్. రాజసంబును శోభిల్లుట- ఉద్దీపనము. పలుకంగ నేరగ చూచుచుండుట- స్తంభనము. సాత్త్వికానుభావము.

నకులు డశ్వపాలకుడై "ఆస్థానంబున నేరవచ్చి ఘోటకంబుల నుపలక్షించుచున్న నన్నరేంద్రుడు పరిజనముల కతనిం జూపి-

ఇతడెవ్వడొక్కొ- రూపు నిరతిశయమై మనమునకు బ్రియం బొనగెడు జూచితిరే" అనెను.

ఇతడెవ్వడొక్కొ-అనుట ఆశ్చర్యము. నిరతిశయమైనరూపు- ఆలంబనము. చిత్తంబు నుదాత్తత గానగ వచ్చుట - ఉద్దీపనము. అతని రూపము రాజును పరవశుని జేసినది. కనుక ఎవ్వడొక్కొ-అని పలికెను- అనుభావము. ప్రియము కలుగుట- వ్యభిచారి భావము.

గోపవేషంబున సహదేవుడు విరటుని కొలువ వచ్చెను.

"భావన శాంతత్వము. నిజభావంబున సూక్ష్మలతయు ప్రకటంబుగా"-

"నునునెలగోలవేకొని మనోహరమౌ తనమేను రాజు చూ

పునుఁ బ్రియ చూడ్కులం దిగువ ..."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనోహరమైన నతని మేను ప్రియచూపును బ్రియచూడ్కులం దిగువ-దిగువ- విస్మయ స్థాయి యైన యనుభావము. అతని యాకృతి విభావము.

ద్రౌపది:— "గంధకారికా వేషంబు కతన మూర్తి
యుజ్జ్వలత్వంబు మఱువడి యుండ బాండు
తనయ మహిషి యంచిత గతి జనగరాజ
వీధిచేర జనంబు లవ్వేలది జూచి."(i-294)

"... /యీ హరిణాక్షి చెల్వమున నేత్రెఱచూడ్కులు నాచికోల కా
దాహిత గౌరవంబగు శుభాంగము తేజము జూడ బుద్ధి" (i-295)

చూపులు నాచికోలకాన్- అనిమేషప్రేక్షణము. అనుభావము. ద్రౌపది రూపము—ఆలంబనము. గౌరవంబగు తేజము, శుభాంగము- ఉద్దీపనము.

సేవావృత్తి కలవడిన వేషముల దాచిన వారిని గాంచి విరాటుడిట్లు అశ్చర్యపడుట అనౌచిత్యమని కొందరి విమర్శ.[1] కాని విరాటరాజు అపరిపక్వ బుద్ధి గలవాడు. అతడు రాజు. అనగా సామర్థ్యముండి పాలించువాడు గాడు. కీచకుని యాధిపత్యమున నతడు కూర్చుండబెట్టగా కూర్చున్నవాడు. కీచకుడు దౌర్జన్య పరుడు. విరాటుడతని దుండగముల సైరించవలయునే గాని పల్లెత్తు మాట అన వీలులేదు. నామమాత్రపు రాజు. దుష్టుని యాధిపత్యమున రాజుగా నుండుటకంటె ఉత్తముని ఏలికలో ప్రశాంతముగా గడుప వచ్చునని కోరుట తప్పుగాదు. అల్పునకు ప్రతిదియును విస్మయమే. లోకమున నిట్టి విస్మయములు కోకొల్లలు.

ఈ పాండవులే అజ్ఞాతవాసకాల పరిసమాప్త్యనంతరము కొలువుండగా వారిని జూచి విరాటుడు మరియొక మారు విస్మయమందెను.

— "చని ధర్మసుతుడు సింహా
సనమున భీమాదు లాత్మ సముచిత రుచిరా
సనముల సభాస్థలిం గయి
కొని పంచాగ్నులును బోలె కూర్చున్నంతన్" (v-316)

1. ఖండించిన వారు శ్రీచిలుకూరి వీరభద్రరావు గారు. (చూడు : తిక్కన 11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"— ... ... అవ్విరటు డుత్త
రుడు దో జనుదేర గొల్వుండు బుద్ధి
నచటఁ దెంచి కని విస్మయంబు నొంది"—

మత్స్య భూపతి కొల్వుండు బుద్ధితో వచ్చి అచట నున్నవారిని చూచి విస్మయ మందెనట. నిన్నమొన్నటివరకు సేవకులవలె నున్నవారు ఈ నాడు తనకొలువున, తన సింహాసనమున నాసీను లగుట అద్భుతము కాదా మరి! విస్మయము స్థాయిభావము. సేవకులవలె నున్న పాండవుల స్మృతి ఆలంబనము. 'పంచాగ్నులను బోలె' నుండి అతడు వచ్చినను దిగకుండుట ఉద్దీపనము.

"పదిలంబుగ గూర్చుండితి వదియునుగాక దిగ వహంకారమునన్" అను పలుకులు అనుభావము. నాటకాంత మద్భుతముగా నుండవలయు నని నియమము. వారు పాండవులుగా నెఱుక పడుట మరియొక విస్మయము. ఆసనమునం దుపవిష్టుడైన వాడు ధర్మరాజని అర్జునుడెఱిగింప "విస్మయ సంశయంబులు మనంబునం బెనుగొన."

కంకనామధేయుడైన అతడు కేవలము సన్యాసి కాదు. తాను మొదట తలంచిన రీతి సార్వభౌమపదవికి తగినవాడు. ధర్మరాజని తెలియుటచే విస్మయము. అటులనే భీమాదులందు కూడ. అంతియేగాక తన కుమారునకు జయమొనగూర్చినది అర్జునుడని యెఱుంగుట— ఇవన్నియు నతిశయములుగా గోచరించినవి. అందువలననే యబ్బురపాటు. విస్మయ సంశయంబులు మనంబునం బెనగొనుట— అద్భుత సాత్త్వికాలినయము. ప్రథమ దర్శనమున వారి గురించి పలికిన విరాటుని పలుకు లతిశయముగా భాసించినను నిపుడవి నిజమైనందున ఆశ్చర్యము. తన యూహ నిజమైనందున సంతసము. విరాటునకు చూపుచేతనే నిజస్వరూపముల గాంచగల ప్రతిభ యున్నదని యిపు డర్థమగుచున్నది.

"అనిన నతడు వెరపు నత్యాదరంబును
సంతసంబు మానసమున బెరయ
నవయవముల సంభ్రమావేశ మేర్పడ..." (V-339)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెఱపు, అత్యాదరము, సంతసము, మానసమున బెరయుట-వ్యభిచారి భావము.

అవయవముల సంభ్రమావేశ మేర్పడ విజయుని గౌగలించుట, ధర్మ రాజు పాదపీఠ తలమున ఫాలంబును బొందఁజాగిఁ మ్రొక్కుట, భీముని కవలల నాలింగనము సేసికొనుటయు- అనుభావములు.

అంగముల పులక లెగయుట- రోమాంచము. - సాత్త్వికానుభావము. అద్భుత సాత్త్వికాభినయము.

దక్షిణ గోగ్రహణమున విరాటరాజ సైన్యము, సుశర్మ సైన్యము, హోరాహోరిగ పోరాడుచుండ ఆకాశము నుండి దేవతలు తిలకించుచున్నారు. ఇరుసైన్యములును-

అక్కజమైన శౌర్యమును నద్భుత సంపద నొందుశక్తులుం
జక్కని మేనులున్ మొనకు జెల్వగు కైదువులుం దగంగ ను
క్కెక్కిన యట్టి మేటి మగలించుక వారణలేక ఖేచరు
ల్వెక్కస మంద... బోరిరి... పెక్కుభంగులన్.-

ఆ వీరుల శౌర్యము అక్కజమైనది. వారి శక్తి సంపదలు అద్భుతమైనవి. వారు నొచ్చియు చలింపక పోరుటచేత ఖేచరు లాశ్చర్య చకితులైరి.

కర్ణార్జునుల యుద్ధము గాంచిన యుత్తరుడు వెక్కసపాటు నొందెను. అనగా నాశ్చర్యము నొందెను. వారి యుద్ధము విభావము. విస్మయముతోబాటు భీతి, విహ్వలభావములు కలిగినవి- వ్యభిచారి భావము. మేను చేష్ట దక్కుట- సాత్త్వికానుభావము.

ఇట్లు అద్భుతము కథ యెల్లెడల గాన్పించుచునేయున్నది.

భయానకము :

కురుసైన్యము ఉత్తర దిక్కున నున్న గోవుల నాక్రమించెనని గవా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధృష్టుని వలన నెఱింగిన ఉత్తరుడు బృహన్నల సారథికాగా వారి నెదుర్కొ నుటకై వెళ్ళి యటనున్న యాసైన్యము గాంచెను.

కనియుత్తరుండు గరుపాఱిన మేనును దలకు మనము ఱిచ్చవడిన చూ
పునునై తొట్రుపడుచు ని/ట్లనియె దిగులుసొచ్చి యా బృహన్నల తోడన్
(iv-51)

—భయానక సాత్త్వికాభినయము.

"భీష్మద్రోణ కృపాది ధన్వినికరా భీలంబు ... సైన్యమిది యే
జేరంగ శక్తుండనే" — సాత్త్విక విభావము.

కురుసైన్యము విభావము. గరుపాఱిన మేనును, ఱిచ్చవడిన చూపు, తొట్రుపాటు- సాత్త్వికానుభావములు. దిగులు సొచ్చుట వ్యభిచారి భావము. భయపడి పాఱుచున్న ఉత్తరుని అర్జునుడు పట్టుకొనెను.

వెలవెల బాఱుట, అంగములు చెమర్చుట, అదురుట, దీనదృక్కులు, గాద్గదికము- భయము వలన సాత్త్వికానుభావములు, తల్లడిల్లుట, హృదయంబు తటతట నదరుట— వ్యభిచారి భావములు. భయానకాంగికాభినయము.

కర్ణార్జునుల యుద్ధము గాంచిన యుత్తరుడు—

(i) "వెక్కసపాటు భీతియును విహ్వలభావము నొంది యిట్లను
నిక్కిలి యైన శౌర్యమును నిర్భర తేజము నంతకంత కి
ట్లెక్కుడు లావు జూచి మది యెంతయు బెగ్గిలె మేను చేష్టలం
దక్కె నశక్య మింకిట రథవ్యవహారము నిర్వహింపగన్ (v-112)

(ii) "/... ... యంతరంగ మవశత బొందిన
కతన నింద్రియముల కడక దక్కె ... ... (v-113)

కర్ణార్జునుల యుద్ధము విభావము. వెక్కసపాటు, విహ్వల భావము- వ్యభిచారులు. భీతి- భయానక స్థాయి భావము. మది బెగ్గిల్లుట, మేను చేష్టలం దక్కుట- సాత్త్వికానుభావములు. రథవ్యవహార మశక్యమనుట- అనుభావము ఇంద్రియములు కడక దక్కుట- సాత్త్వికానుభావము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాస్యము :

బృహన్నలను ఉత్తరుడు సారథిగా సమ్మతించి దృఢ తనుత్రాణము

"తెప్పించి తొడగు మీవని
యొప్పించిన నిట్టునట్టు నొౌఅవలుగా మై
గప్పికొని యాబృహన్నల
యప్పుడు నగుపించె నచటి యబలా జనమున్. (iv–39)

కవచము నిట్టునట్టు నొౌఅవలుగా మైగప్పికొనుట– విభావము. నగుట.– అనుభావము. ఇది పరస్థము. లోకవిరుద్ధము హాస్యము. హాస్యాంగికాభినయము.

"ఎత్తున గొండు గౌరవుల నెల్లను మార్కొనిరేని గోవులం
దెత్తు ముహూర్త మాత్రమున... ... ..."– అని వీరాలాప ములు వల్కిన ఉత్తరుడు ఆ కురుసైన్యము గాంచి భయపడి అతడు పొందిన భయానక సాత్త్వికానుభావ, వ్యభిచారి భావము లన్నియు హాస్యమునకు విభావము లగుచున్నవి.

(i) వెలవెల బాఱుచు వెగడొందు బెదవులు
తడియార నెంతయు దల్లడిల్లు ...

(ii) ఒంటి దలపడి కురుసేన నోర్చువాడ
నే యిదేటికి వెడమాట లిట్టులాడ
వారు గానక ముందఱ తేరు దోలు
కొని రయంబున బురికరుగుటయ నీతి. (iv–64)

వీరాలాపములు వల్కిన అతడిట్టు లాడుట హాస్యమునకు విభావము.

"వారుగానక ముందఱ తేరు దోలుకొని రయంబున బురికరుగుటయనీతి" కానక ముందఱ – అనుటచే దొంగగా పలాయనము చిత్తగించిన తీరు అభిన యము వూహింప బడుటచే నామాటలు హాస్యమునకు విభావ మగుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరుగుటయ నీతి- వీరునకు యుద్ధమున నిలచి పోరుటయ నీతిగాని పరుగిడుట నీతియా ? విహ్వల భావము నొందిన యతని మదికి వినీతియే నీతియగుచున్నది.

ఉత్తరుని భయ విలాపము లాలకింపక అర్జునుడు ముందున కరుగుచుండ-

"శరములు శరాసనములు న/య్యరదముపై డిగ్గవిడచి యతి రభసమునన్
ధరణిని లంఘించి వెసం/బురి దెసకును లజ్జ వీటి బోవం బాఱెన్."
(iv-72)

- హాస్యము పరాకాష్ఠ నందినది. భయాన కానుభావము హాస్యమునకు విభావమయినది. ఇందుకని హాస్య అనుభావములు గాని సాత్త్విక వ్యభిచారులు గాని వర్ణించలేదు. ఇవన్నియు ప్రేక్షక గతమైనవి. పాఠకుడును ప్రేక్షకుడే. కనుక స్వానుభవముననే అరయం గల్గును.

అప్పుడర్జునుడు " లంబకేశ భారుండును. ఆందోళిత రక్తాంబర యుగ ళాంచలుండును నగుచు నతని వెనుకం బఱచు సమయంబున నిలచి కనుంగొను కౌరవ బలంబునందు-

అజ్ఞులు కొంద అప్పుడపహాసము సేయుచు గూఢ రూప రే
ఖాజ్ఞత లేమి దద్వికృత కాయము మీదను దృష్టి నిల్పగా" (iv-74)

ఆడుచందంబు బురుష సమాకృతి యైన వికృత వేషము-విభావము. షండుని దర్శనము లోకము నందును హాస్యము కలిగించును గదా ! కౌరవ సైన్యమందు కొంద అపహాస్యము చేయుట- అనుభావము.

ఉత్తరుని ఈ హాస్యోచిత ప్రవర్తన మంతయు అర్జునుని నాయకునిగా నియుక్తు జేయుట కుపయుక్త మయినది.

శృంగార రసము

శృంగారము ద్వివిధములు. విప్రలంభము, సంభోగము. సంభోగ విప్రలంభములలో సంభోగము - ఋతువు, మాల్యానులేపనము, అలంకారము, ఇష్ట జనము, వరభవనము, ఉపభోగము, వనగమనము, అనుభవము, శ్రవణము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దర్శనము, క్రీడ మొదలగు విభావములచే ఉత్పన్నమగును. నయన చాతురీ-భ్రూక్షేప - కటాక్ష సంచారలలిత మధురాంగహార వాక్యాదులను భావములు. సంభోగ శృంగారమునందు ఆలస్యాతిరిక్తములగు సుఖమయము లయిన ధృతాదులు వ్యభిచారులుగ నుండును.

ఉత్తరాభిమన్యుల వివాహము లలిత శృంగారము. తెరవద్ద వధూవరుల నిరువుర నిలిపిరి. ఈ తెర కొంతకాల మిరువరికి మధ్యనుండి వారిలో నొకరి నొకరు చూచికొన వలయునను నుత్సుకత కలిగించినది. చంద్రి మలయానిలాదులవలె నిదియు ఉద్దీపనమైనది.

పీనులం దియ్య మెక్కు మును వినియుండుట - విభావము.

మార విశారము లంకురించుట	- సాత్త్వీక వ్యభిచారులు.
అన్యోన్యావలోకనంబులు	- అనుభావములు.

"వరు చూడ్కి ముద్దియ వదనంబుపై బాటి
తివుటమై నునుగాంతి తీపు గ్రోలు
... ...
నయనదీప్తులు నెఱుకువ బయలు పడగ."

వాలుచూపులు - తలంబ్రాలు పోసికొను సమయమున నూలుకొల్పి యిమ్ముల పచరించుట. అనురాగపూర్వ దృష్టులు, మృదుల పాణిని గ్రహించుట. అనుభావములు, రతిభావాతిశయమును చాటుచున్నవి. పులకాంకురములు, చెమటలు పట్టుట - సాత్త్వీక భావములు.

గాఢ సంస్పర్శభంగులు గలుగునట్టి
హోమ సమయ కృత్యంబుల నొదవి సౌఖ్య
రసము పెట్టి పొరిబొరి గ్రమ్ముదేర
సమ్మదాంబుధి దేలిరి సతియు బతియు ... (v-401)

[1] భావరూపరతి. కామము నతిక్రమించిన స్థితి. ప్రేమ యొక్క భావము వీర పార్యంతిక ఫలము శృంగారమనుట శాస్త్ర సమ్మతము. వీరము యొక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చివరి ఫలము శృంగారము. ఈ ఫల ప్రాప్తమునకు కొంత సమయము పట్టును. అర్జునుని వీరత్వ మాధారముగ విరాటుడు తన కూతు నతనికి వధువుగా నివ్వ దలచెను. శిష్యురాలిని భార్యగా స్వీకరించుట ఉచితము గాదని వీరుడైన అభి మన్యునకు వధువుగా స్వీకరించెను. ఇది పార్యంతిక ఫలము. వీరనికటఫలము అద్భుతము. కర్ణార్జునుల యుద్ధము గాంచి యుత్తరుడు అబ్బురపడుట, కౌరవ వీరు లందరితో అర్జునుని పోరాటము గాంచి దేవత లాశ్చర్యపడుట - నికటఫలము.

శాంతము :

కీచక వధానంతరము కరుణమునకు ప్రాధాన్యము లేదు. శృంగార రసా భాసము నంతియే. వీరము ముఖ్య నాయకగతము కాదు. కావున అంగి రసమగుట కవకాశము లేదు. వీరరసఫలమాత్రములే అద్భుత శృంగారములు. భయానక బీభత్సాదులు వీర, రౌద్ర పర్యవసానములు. రౌద్రము ద్వితీయాంక మాత్ర పరిమితము. భక్తి కవిగతమైనది. అదియు ప్రస్తావన మాత్ర పరిమితము. కావున నీపైన చెప్పిన రసములలో నేదియు ప్రధాన రసము కాబోదు. రసము నాయకు ననుసరించి యుండును. నాయకుడు ధర్మరాజు. శాంతి కాముకుడు. కావున రసము శాంతమై యుండవలెను.

ఈ యెనిమిది రసములు శాంతమునకు వ్యభిచారి భావముల వంటివి. శాంతము ఒక్కటే ప్రకృతి రసము. మిగిలిన రసము లన్నియు దానినుండి సందర్భానుగతముగ జనించునని అభినవుల యభిప్రాయము. శాంతరస నాయ కుడును ధీరోదాత్తుడే. తెల్లని సూర్య కిరణము నుండి సప్తవర్ణముల ఇంద్ర ధనువు ఏర్పడురీతి మిగిలిన రసములు శాంతమునుండి యుద్భవించును. ఇంద్ర

---

1. ఆంధ్రమున శృంగార వర్ణనము తిక్కన యంత మనోహరముగ జేసిన వారెవరును లేరు. శుచి సౌందర్యములు నిత్య సంయోగములు. (కవిత్వ తత్వ విచారము— డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు) భావముచే ననుభావిత మైన శృంగారభావన భావరూపరతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధనస్సును జూచినపుడు సప్తవర్ణములుగా మారిన తెల్లని కిరణము కనుపించని రీతిని శాంతము స్పష్టము కాదు. శాంతరస నాయకునకు సంయమనము ముఖ్యధర్మము.

ప్రథమాంకమున విరాటుని కొలువు ప్రవేశము నుండి పంచమాంకము చివరిలో ఉత్తర గోగ్రహణము వరకు ధర్మరాజు సన్యాసి. కాని ఈతడు సామాన్య సన్యాసి కాడు. మువ్వురితోడి బోడియగుమూర్తి. యతీంద్రుని యొప్పుకలవాడు.

తన రాజ్యము నేలుమని కోరిన విరాటునితో "ఏను హవిష్యమ కుదుతును. నాకు శయ్య భూమియ"— అని చెప్పుటయు, యమ నియమములు అనుభావములు.

కీచకుడు ద్రౌపదిని పరాభవించిన సమయమున,

"అప్పుడు ధర్మ సూతి హృదయంబు గలంగ లలాట భాగముం
... ... చోచికొంచుఁ దనధైర్యము పెంపున నిర్వికారుడై"

ధర్మపత్నికి జరిగిన యవమానమున హృదయము కలంగుట, చెమర్చుట, రోష మధికమగుట సమంజసము కాని ధర్మరాజు వానిని నిగ్రహించుకొని నిర్వికారు డయ్యెను. ఈ సంయమనము శాంత స్వభావము. నిర్వికారత-వ్యభిచారి భావము. శమస్థాయి వ్యంజకము.

తృతీయాశ్వాసము నందు సుశర్మ నోడించిన తదుపరి ధర్మరాజుతో—

"తగ నొక్కటి వేడెద నిను/జగతీశ్వర యిచ్చుటొప్పు సరథ గజాశ్వం
బుగ విడిచి పుచ్చు విప్పుడ / త్రిగర్తపతి నిదియనాకు బ్రియమెఖ్ఖంగిన్."

గెలుపొందుట వారి సర్వస్వమును స్వాధీన పఱచుకొనుటకు. విరాటుడు సుశర్మను జయించినది ధర్మరాజు సహాయముననే. అతనిని సరథ గజాశ్వంబుగ విడిచి పుచ్చుమని ధర్మరాజు కోరుట అతని క్షమాగుణము. సర్వభూత దయాది అనుభావము వ్యక్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తరుని విజయము విన్న తరువాత విరాటుడు ధర్మరాజును (కంకుని) నెత్తం బొక పలక యాడుద మనెను—

"జూదమాడి ధర్మ సూనుండు రాజ్యంబు/ననుజులను బ్రియాంగనను బణంబు
గాగనొడ్డి యాడి కాఱియ బడడె య/ట్లగుట దీనితోడి యర్థి కీడు..." అని
చెప్పుటయు వ్యసనవైరాగ్యము వ్యక్తమగుచున్నది.

విరాటుడు సారెతో గొట్టినను కోపగించు కొనకుండుట సంయమనము. విషయము తెలిసి కోపించిన యర్జునుని—

"— ... — ఇంతకు ముందరేమియున్
మనల నెఱుంగ దవ్విభుని మాటున బూనిక దార్చికొంటి మా
కని కొాక యెగ్గుసేత యుచితంబె..." యని వారించుటయు క్షమా
గుణమే. ప్రస్తావన యందు ఋతు గీతాదులచే ప్రధాన రసమును సూచించుట నాటక సంప్రదాయము.

తెనుగు బాస వినిర్మింప దిపురుటరయ
భవ్యపురుషార్థ తరుపక్వ ఫలము గాదె - అని హరిహరనాథుడు తిక్కనతో ననెను. పురుషార్థ తరుపక్వ ఫలముచే మోక్షము సూచిత మగుచున్నది. మోక్షము శాంత రస ఫలము. వ్రాసినవారి కబ్బినఫలము త్రికరణ శుద్ధిగ పఠించినవారి కబ్బకుండునా ?

శమభావ సంవర్థిత ఉత్సాహ చిత్తవృత్తి గలవాడు శాంతరస నాయకుడు. పారమార్థిక దృష్ట్యా లౌకిక కర్మ నాచరించుట ధీరోదాత్తత. భారతమున ప్రధాన రసము శాంతము. కావుననే యీ పర్వమునందలి భిన్నరసములను మిక్కుటము గానీయక తిక్కన ఎక్కడి కక్కడ వాని ప్రాధాన్యము నణచెను. ఒక విధముగా జూచిన భారతనాటకమున విరాటపర్వము ముఖసంధి. శాంతమునకు బీజ, ఆరంభాదు లిందే జరిగినవి. వీరాద్యష్ట రసములను మణిపూసల కేక సూత్రత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘటించుచు అంతర్వాహినిగా నున్న రసము శాంతము. కావున శాంతము ప్రధాన రసము.

వీరాదులు అక్కడి కక్కడే పుట్టి సమసి పోచున్నవి. (ఇవి ఆశ్వాసగత రస నిర్ణయమున నిరూపింప బడినవి). మరి ప్రధాన రసము వీరమా ? రౌద్రమా ? ఆ రెండును గోగ్రహణ - కీచక కథల యందుస్పష్టమే కనుక. ఈ రెండును పరస్పర విరుద్ధములు. అదటు లుంచి రౌద్ర నాయకుడు భీముడు వీరనాయకు డర్జునుడు. ఎవరిందు నాయకుడు ? వీరు పతాకాది నాయకులు. లేక నాయక సహాయులు దప్ప నాయకులు కారు.

[1] నాయకుడు ధర్మరాజు. అతడు శాంతమూర్తి. "ధర్మదేవత నీదు సత్కర్మమునకు మెచ్చి యెంతయు బ్రీతమై నిచ్చినట్టి వరము గలుగంగ"- అతడు ధర్మ కర్మాచరణుడు గనుక ధర్మదేవత యతని సత్కర్మమునకు మెచ్చినది. [2]ధర్మవీర మొకవేళ అంగి రసమైనను (కొందిరిట్లందురు) అది శాంత స్వరూపమే కనుక ధర్మరాజు ధర్మవీర నాయకుడైనను రసము శాంతమే. నాగానందమున దయావీరము నిరభిమాన మగుటచే శాంతమున

1. చూడు : నాయక నిర్ణయము.

2. కేవలము స్వస్వరూప పరిజ్ఞాన మాత్రమే యగుచో నది తత్వ విజ్ఞానము మాత్రమే. అదికల యుత్సాహము స్థాయి యగుచో నట శాంతము. అయితే యట "ఉత్సాహముండుటను బట్టియు - సామాన్య జనవాదము ననుసరించియు అది వీరమను వాడుకయే కాని నిజమునకది శాంతరసమే కనుకనే నాగానందములో దయావీరము నిరభిమానము కావున శాంత మనబడినది. ఉత్సాహము నిరభిమానము."

—ఆంధ్రధ్వన్యాలోకము : పుట 489 న్యాయ శిరోమణి

శ్రీవేదాల తిరువేంగళాచార్యులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడినట్లు యిందు ధర్మవీరమైనను ఉత్సాహము నిరభిమానము కనుక రసము శాంతమే. అయితే శాంతము మిగిలిన ఎనిమిది రసముల ద్వారా కన్పించుట విరాటగత విషయము. కరుణ - రౌద్రాదులు శాంతమునకు వ్యతిరేక సంవిధాకనములు. (స్త్రీపర్వాదు లుదాహరణీయములు) శాంతపర్వాదులు అనుకూల సంవిధానకములు. కనుక ధర్మరాజు నాయకుడగుటచే అంగిరసము శాంతమే.

నాయక స్వభావ దృష్టిచే శాంతమే అంతర్వాహిని.

* * *

అనుబంధము I

"ఉత్తరాభిమన్యుల వృత్తాంతమున అభిలాషరూప విప్రలంభ శృంగారము పరిపోషింప బడినది. ఎడనెడఁ బాండవుల ధార్మిక ప్రవృత్తి ప్రసూయమాన మగుచు ధర్మవీరము కూడ గోచరించును. ఇట్లే విరాటపర్వ మించుమించుగా సర్వరసములకు నెలవగుటచేతనే తిక్కనామాత్యుడు దీనిని నానారసాభ్యుదయోల్లాసి యని కొనియాడెను. ఇందు శాంతరసము గాక తక్కిన రసములన్నియు గోచరించుట యందందు వివరింప బడినది."

—విరాటపర్వము : పంచమాశ్వాసము : భారతధ్వనిదర్శనము.

(డా॥ శలాక రఘునాథశర్మగారు).

* * *

అనుబంధము II

వీరరసము

267. ఉత్సాహాధ్యవసాయాత్ అవిషాదిత్వాత్ అవిస్మయా మోహాత్
వివిధా దర్థ విశేషాత్ వీరరసోమ సంభవతి.

268. స్థితిధైర్యవీర్య గర్వైః ఉత్సాహ పరాక్రమ ప్రభావైశ్చ
వాక్యైశ్చ ఆక్షేప కృతైః వీరరసః సమ్యగభినేయః (నాట్యవేదము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్సాహము, అధ్యవసాయము, విషాదము లేకుండుట, విస్మయ వ్యామోహములు లేకపోవుట-ఇట్టి వివిధ విశేషముల వీరరసము సంభవించును. స్థైర్య, ధైర్య, వీర్య, గర్వములచే ఉత్సాహ, పరాక్రమ, ప్రభావములచేతను, తిరస్కార వాక్యముల చేతను వీరరస మభినయింప వలెను. ఇందు ఉత్సాహ మపేక్షితము. చలనములేని విషణ్ణ ప్రాయుడగు వానిని ఉత్తేజన మొనర్చుట ఉత్సాహము. "మీరిట్లుండుడు - మీరు యుద్ధమొనర్పుడు"- అని సేనాబల మును వ్యాపారింప జేయుటలో భృత్యులకు కర్తవ్యము సూచించి తన పలుకు బడిని చెల్లించుట అపేక్షితము. వస్త్వంతరములను సూచించుట తత్ప్రధానముగ గంభీర దురవగాహ నార్థము లయిన వాక్యముల ఆవశ్యకతయు ఇందున్నది.

వీరరసము ఉత్తమ ప్రకృతికము. ఉత్సాహాత్మకము. అదియసమ్మోహము, అధ్యవసాయము, నయ, బల, పరాక్రమ, శక్తి, ప్రతాప ప్రభావాది విభావములచే నుత్పన్నమగును. స్థైర్య, ధైర్య, శౌర్య, త్యాగ వైశారద్యాదను భావములచే వీరాభినయము ప్రయోగింప వలయును. ధృతి, వృతి, గర్వ ఆవేగ ఉగ్రత, అమర్ష, స్మృతి, రోమాంచము, ప్రతిబోధము మొదలగునవి వీరమున వ్యభిచారి భావములు.

2. అద్భుతరసము :

275. యత్త్వతిశయార్థ యుక్తం వాక్యం శిల్పంచ కర్మ రూపం వా
తత్సర్వ మద్భుత రసే విభావ రూపంహి విజ్ఞేయం

276. స్పర్శగ్రహోల్లుకస నైర్హాహా కారైశ్చ సాధువాదైశ్చ
వేపథు గద్గద వచనైః స్వేదాద్యైరభినయ స్తస్య.(నాట్యవేదము)

అతిశయార్థ యుక్తమని వాక్యముకాని, శిల్పముకాని, కర్మరూపముగాని, అది సర్వమద్భుత రసమున విభావ రూపముని తెలియ వలయును. లోక వచనము కన్న అతిశయముగా నుండును వాక్యము శిల్ప కర్మాదులు సర్వ మిందు విభావమగును. స్పర్శగ్రహము, ఉల్లుకసనము, హాహాకారము, సాధు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాదము, వేషథు గద్గద వచనములు, స్వేదాదులు అద్భుతాభినయమున కుపయో గించును. స్పర్శగ్రహ శబ్దమున స్పర్శము వలని స్పర్శరూపమగు నభినయ మును గుర్తింపవలెను. ఉల్లుకసము-ఆహ్లాదముతో శరీరము నూర్ధ్వ ప్రదేశము నకు విదలించుట, హాస్యాదులందు వలె స్థాయి భావాత్మక వాదమును సాభిప్రా యముగ గుర్తింప వలెను.

అనుబంధము)

అద్భుతమను రసము విస్మయ స్థాయి భావాత్మకము. దివ జన దర్శ నము, ఈప్సితార్థ మనోరథ ప్రాప్తి ఉపవన దేవ కులాది గమనము, సభా, విమాన, మాయేంద్రజాల సంభావనము, మొదలగు విభావములచే ఉత్పన్న మగును. దాని అభినయమును నయన విస్తారము, అనిమేష ప్రేక్షణము, రోమాంచము, అశ్రు స్వేదహర్షములు, సాధువాద దాన ప్రబంధము హాహా కారము, బాహువదన చేలాంగుళి విభ్రమణము, మొదలగు అను భావములచే ప్రమోదింప బడును, స్తంభాశ్రుస్వేద గద్గద రోమాం చావేగ సంభ్రమ ప్రహర్ష, చపలతోన్మాద ధృతి జడతా ప్రళయాదులు వ్యభిచారి భావములు.

రూపకాంతము నందద్భుతము పోషింప వలయునని నియమము. అయి నను సందర్భాను సారముగ యెడనెడ పోషింప బడవచ్చును.

3. హాస్యరసము

హాస్యమను రసము హాసస్థాయి భావాత్మకము. హాస్యము వికృత వేషాలంకార, దార్ష్ట్య - తాల్య, కుహకా సత్ప్రలాప - వ్యంగ్య దర్శన - దోషా దాహరణాది విభావములచే నుత్పన్నమగును. దీష్టానానా కపోల స్పందనములచే, స్వేదాస్యరాగ పార్శ్వ గ్రహణాదులచే హాస్యాభినయము ప్రయోగింప వల యును. స్పందన కుంచనాదు లం దనుభావములు. అవహిత్థ- ఆలస్య- తంద్ర- నిద్ర - స్వప్న- ప్రబోధాసూయాదులిందు వ్యభిచారి భావములు.

ఆత్మస్థము, పరస్థము - అని హాస్యము రెండు విధములు, తానేహసిం చిన ఆత్మస్థము, ఇతరుని హసింప జేసిన పరస్థము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. శాంతరసము :

ఇది శమస్థాయి భావాత్మకము. మోక్ష ప్రవర్తకము. తత్వజ్ఞానము, వైరాగ్యము, ఆశయ శుద్ధి మొదలగు విభావాదులచే కలుగును. శాంతాభినయమును యమ నియమములు, అధ్యాత్మధ్యాన ధారణములు, ఉపాసనము. సర్వభూతదయ. సన్యాస స్వీకారము మొదలగు ననుభావములచే ప్రయోగింపవలెను. నిర్వేద. స్మృతి, ధృతి, సర్వాశ్రిమ. శౌచ. స్తంభ, రోమాచాదులు శాంతరసమున వ్యభిచారి భావములు.

283. మోక్షాధ్యాత్మ సమత్థ స్తత్వ జ్ఞాన అర్థహేతు సంయుక్తః
నైశ్రేయ సోపదిష్టః శాంతరసోనామ సంభవతి.

284. బుద్ధీందిర్రియ. కర్మేందిర్రియ, సంరోధాదాధ్యాత్మ సంస్థితోపేతః
సర్వప్రాణి సుఖహితః శాంతరసోనామ విజ్ఞేయః

285. నయత్రిదుఃఖం, నసుఖం, నద్వేషోవాపి మత్సరః
సమస్సరేషు భూతేషు సశాంతః ప్రథితోరసః

286. భావా వికారా రత్యాద్యాః శాంతస్తు ప్రకృతి ర్మతః
వికారః ప్రకృతేర్జాతః పునస్త త్రైవ నీయతే.

287. స్వంస్వం నిమిత్త మాసాద్య శాంతాద్భావః ప్రవర్తతే
పునర్నిమిత్తా వాయేచ శాంతయేవో పలీయతే.

మోక్షాధ్యాత్మ జన్యము, తత్వజ్ఞాన ఫలక మయిన హేతువులు కలది. నిశ్రేయ సోపదేశము కూడినిది శాంతరసము కలదు. బుద్ధీందిర్రియములను కర్మేందిర్రియములను నిగ్రహించి ఆధ్యాత్మకమగు సంస్థానముతో కూడుకొని సర్వప్రాణి సుఖహితముగా శాంతరసము సుప్రసిద్ధమైనది. అందు దుఃఖము లేదు. సుఖములేదు. ద్వేషములేదు, మత్సరములేదు. సర్వభూతము లందది సమము, అట్టిది శాంతరసమని ప్రథిత మగుచున్నది. రత్యాదిభావము లన్నియు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికారములు. శాంతమొక్కటియే ప్రకృతి. వికారము ప్రకృతివలన కలుగును. మరల ప్రకృతియందే లీనమగును. స్వస్వనిమిత్తము ననుసరించి శాంతము వలన భావము ప్రవర్తిత మగుచున్నది. నిమిత్తము తొలగిపోగా భావము సర్వము శాంతము నందే లీనమగుచున్నది.

—నవరసములు : నాట్యవేదము. శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మగారు.

* * *

అనుబంధము

సంస్కృతాంధ్ర భారత రస పరశీలనము

ఈ అధ్యాయము రసదృష్టితో సంస్కృతాంధ్ర భారత పరశీలన కుద్దేశింపబడినది. ఈ పరిశీలనము వల్ల కవిబ్రహ్మ కొరిగినంత వ్యాస మహర్షి కొరగదు సామాన్యముగా ఈ దృష్టియే భారత విమర్శకుల కున్నది. (చూడు- శ్రీ కే. రామకోటి శాస్త్రిగారి మహాభారత విమర్శ.) ఈ దృష్టితో నీ యధ్యాయము వ్రాయబడుటలేదు. రచనా-శైలీ భేదపరిశీలనము దప్ప మూలానువాదము లందలి హెచ్చుతగ్గుల కోసముకాదు.

వ్యాసమహర్షి దృష్టి ఆకాశమువలె విశాలము. అనంతము. వేదాంతాది శాస్త్ర దృష్టి - మానవ జీవిత వైశాల్యగాధితము. ధర్మ, న్యాయ దృష్టులచే బృహత్తరము. ధర్మ తత్వజ్ఞులు ధర్మశాస్త్రంబని - నన్నయగారు మూల భారతవైశాల్యమునే వివిధ దృషులతో కీర్తించిరి. తెలుగు భారతము- అందును తిక్కన రచన - అలంకార శాస్త్ర రచనానంతరము కనుక ఈ దృష్టికి ప్రాధాన్యము. తిక్కన దృష్టుల కంగత్వమే. ఈ భేదము కవుల మనస్త్వాది భేదములచే సిద్ధించునట్టిది. దేశకాలకవి మనస్త్వాది భేదములే శైలీ భేద కారణములు. కనుక దీనిని రూపించుటకే-కవిబ్రహ్మాది ప్రధానముగా రసదృష్టి యనుటను పోషించుటకు ఈ యధ్యాయ ముద్దేశింప బడినది. మూల భారత మితిహాసము. వస్తుధ్వని ప్రధానము. తిక్కనగారిది కావ్యము. రసధ్వని ప్రధానమైనది. ఇకచూడుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరుణము

(i) ఒకనాడేమును నాపదలకు విడమరగాంచి విప్రులం జుట్టలం బె
ట్టుకొని సుఖముండ బడయుదు మొకొ యిప్పాటెందు గలదె
యొరులెవ్వరికిన్‌—

అని ధర్మరాజు డగ్గుత్తిక పెట్టి దుఃఖ పరవశు డయ్యెను. డగ్గుత్తిక వెటి దుఃఖపరవశు డగుట— గాద్గదికము. సాత్త్వికానుభావము. సాత్త్వికాభినయము. అభినయ వర్ణన నాటకీయత. కావ్యము రసోన్ముఖ మగుచున్నది. అమూలకము

(ii) సవ్యసాచి "సవితర్కరంబును, సవిషాదంబును, సగౌరవంబునుంగా నతని నుపలక్షించుచు" — మహనీయ మూర్తియు మానవైభవమును — అని ధర్మరాజు మహనీయగుణము లుగ్గడించుచు— సవిషాదముగా నుపలక్షించుట — అనుభావము. ఒకనాటి ధర్మజుని ప్రాభవ స్మరణచే ఈనాటి యిక్కట్టుకు విషాదము. సోదరుల యెడగల వాత్సల్యముచే వారి కష్టపు పాటున కతడు వగచుట యంతయు కరుణమే.

(iii) తతోజనపదం ప్రాప్య కృష్ణా ! రాజానమబ్రవీత్
దృశ్యంతే పథో క్షేత్రాణి వివిధానిచ ... (5-5)
వ్యక్తం దూరే విరాటస్య రాజధానీ భవిష్యతి
వసామేహ పరాం రాత్రిం బలవాన్మే పరిశ్రమః ... (5-6)

"డప్పి జనించె వ్రేపల పుటంబులు పొక్క దొణంగె గోళ్ళలో
జిప్పిల జొచ్చె నెత్తురులు చిత్తమునాకు గడున్ వశంబు గా
దప్పుర మిచ్చుటచ్చటను నాసల వచ్చితి నెంత దవ్వొకో
యిప్పటి భంగి నొక్కడు నేగెడుదానికి నోర్వనెమ్మెయిన్" (i-148)

ఆంధ్రమునం దనుభావముఖమైన వర్ణనము. వాచి కాభినయము ద్వారా ద్రౌపది మూర్తి సాక్షాత్కారము జరిగినది. పాత్ర-భావములు. వీని ప్రత్యక్షీకరణము నాటకీయత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(iv) సాశంక మానారుదతీ దైవం శరణ మీయుషీ
ప్రాతిష్ఠత సురాహారీ కీచకస్య నివేశనమ్. ... (14-17)

"అలమటఁ బొందిమాయ విధియా యని దైవము దూఱు నిత్తఱిం
గలరొకొ నాకు దిక్కను మొగంబున నశ్రులు వెల్లగొల్ప దొ
ట్రిలంబడు జల్లనం జెదరు డెందము గూడగ దెచ్చినన్నగే
వలమున ముట్ట నెవ్వరికి వచ్చు ననుం గలగున్ వెనుంబడున్"(ii-104)

అశ్రులు - తొట్రిలంబడు - మొదలగు అనుభావముల వలన పాత్ర సాక్షాత్కృతి. స్వభావ చిత్రణము నాటకీయము. సంస్కృతమున దైవమును శరణు వేడినది. ఆంధ్రమున దూఱినది. ఆంధ్రము మానవనైజగుణ నిరూపణము.

(v) "దైన్యంబు తలపోత తలకొన్నఁ జెలువ కా
ననమున వెలదనంబు గదిరె ..." (ii-106)

—ఈ అమూలక పద్యమంతయు రసభావ వర్ణనమే. వెల్లదనము మొదలగునవి సాత్త్విక భావములు. తద్వర్ణనమే పద్యము.

(iv) యస్యేయం చారు సర్వాంగీ భార్యాస్యాద్యాయతేక్షణా
పరో లాభశ్చ తస్యస్యాన్న సశోచేత్కదాచన ... (15-29)

"శుభలక్షణాంగి యీ సుందరి సైరంధ్రి
యగుపెల్లొకో యని వగచువారు ..." (ii-146)

చారు సర్వాంగీ- అనుట కేవలము ద్రౌపది వపుఃసౌందర్యమును చాటుచున్నది. శుభలక్షణాంగి - అనుటచే అందమేగాక సర్వమంగళత్వమును గూడ ప్రకటించుచున్నది. కీచకుడు ద్రౌపది నవమాన పఱచుట కరుణమునకు విభావము కాగా సభికుల యభిప్రాయములు అనుభావములు. వ్యభిచారి భావములు.

(iiv) తథాశ్రిత సహస్రాణి నృణా మమిత తేజసం
ఉపాసతే మహారాజ మింద్రప్రస్థే యుధిష్ఠిరం. ... (17-16)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఎవ్వని వాకిట నిభమద పంకంబు
రాజభూషణ రజోరాజి నడగు ..." (ii–191)

శత సహస్రాణి నృణామ్ ఉపాసతే, రాజభూషణ రజోరాజినడగు-అను పదముతో తూగుటలేదు. ద్రౌపదికి ధర్మరాజునెడగల భావము, ధర్మ రాజు వైభవము నాటకీయముగా చిత్రితమైనవి. సామంతరాజు లనెడి శరీర మునకు ధర్మరాజు కిరీటము వంటి వాడని స్పష్టమగునట్లే విరాటపర్వము నందలి పద్యముల కిది తలమానికము వంటిది. (ఈ పద్య విమర్శనము "సీస పద్యములు"– శీర్షికను చూడుడు).

శృంగారము తరువాత సులభముగా నాస్వాదింప దగినది కరుణమే. విరాట పర్వమున దీనికధిక స్థానమున్నది. కథయందే యీ లక్షణమున్నదని రసాధ్యాయమున చెప్పబడినది.

వీరరసము

(i) తత్ శ్రుత్వా నృపతిః సేనా మత్స్యానాం సమయోజయత్
రథ నాగాశ్వ కలిలాం పత్తిధ్వజ సమాకులాం ... (30-8)

"ఏమీ నిక్కమె మున్నెఱుంగడె త్రిగర్తేశుండు మద్గోధన
వీరాలాపముల్ వల్కియున్." (iii–140)

త్రిగర్తుని విషయమున విరాటుడు పల్కిన వీరాలాపములు వీరానుభావ ములు. ఆంధ్రము కథనాత్మకము కాదనుట స్పష్టమగుచున్నది.

(ii) సవజ్రాయ సగర్భం తు కవచం తప్తకాంచనం
విరాటస్య ప్రియో భ్రాంతా శతానీకోఽభ్యహారయత్. ... (30-10)

"లోకస్తుత్యవిభూతి నన్యపృతనా లుంటాక బాహాబల
శ్రీకల్మిన్ రథ దంతి ఘోటక భటశ్రేణి సముద్దాంత సే
నా కల్పధ్వజ విభ్రమంబున సుహృద్య ప్రోద్యముండై శతా
నీకుం డుద్ధతి నేగుదెంచె నఖిలావీకంబు నుప్పొంగగన్" (iii–146)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రభారతమున శతానీకుడు యుద్ధ సన్నద్ధుడగుట వీరోచితముగ నున్నది. అనగా రచన వీరరసానుగుణమైన సమాసౌద్ధత్యము కలిగియున్నది.

(iii) కంకబల్లవ గోపాలా దామగ్రంథిశ్చ వీర్యారన్
యుద్ధే యురితి మే బుద్ధిర్వర్తతే నాత్రసంశయః (30-19)
"ఇంటికడ యున్కి పాడియె ఘటింపఁ బంపు రథంబు సయ్యనన్"—
(3-151)

సంస్కృతము నందు వక్త విరాటుడు. ఆంధ్రమున ధర్మరాజు. అది రాజోచితము. రాజుగా నాజ్ఞాపనము జరిగినది. ఇదిసేవాదృష్టి కనుగుణముగా నున్నది. రెండును ఉచితములే. ఘటింప బంపు రథంబు సయ్యనన్- అనుటలో వీరమునకు స్థాయి భావమగు ఉత్సాహము సూచితము.

(iv) తస్మిన్ గృహీతే విరథే త్రిగర్తానాం మహారథే
అభజ్యత బలం సర్వంత్రైగర్తం తద్భయాతురం ... (33-33)
"అట్టి సమయమునఁ గరువలి పట్టి త్రిగర్తేపు రథము పైకుఱికి వెసం బట్టికొని యతనిఁ బెడకేల్గట్టి పెల్చనార్చెఁ దద్బలము పెల్లగిలన్"—
(iii-219)

పెల్చనార్చుట - అనుభావము. సంతోష కోపాది వ్యభిచారుల వల్ల కలుగునది. కనుక వ్యభిచారి సూచింప బడుచున్నది.

వీరరసము

(ఉత్తర గోగ్రహణము)

(i) యత్రద్రోణశ్చ భీమశ్చ కృపః కర్ణో వివింశతిః
అశ్వత్థామ వికర్ణశ్చ సోమదత్తోఽథ బాహ్లికః (36-61)
అదిగా గల మహావీరులను పేర్కొనుచు—
దృష్ట్వైవహి కురునేతాన్ వ్యూఢా నీకాన్ ప్రహారిణః
హృషితానిచ రోమాణి కశ్మలం చాగతం మమ ... (36-13)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ఉత్తరుని మాటలు ఆంధ్రమునందు—

"భీష్మద్రోణాది ధన్వినికరాభీలంబు ... ...

... ... సైన్యమిది యేఁ జేరంగ శక్తుండనే" (iv–52)

ఇది భయానకము. అభినయము.

మూలమునకు దీనికి సంబంధమేమి యన అది కథాదృష్టికలది. ఇది రసదృష్టికలది.

(ii) క్లేశితాశ్చ వనే శూరో వాసవేనచ శిక్షితః

అమర్ష వస మాపన్నో యోత్స్యతే నాత్ర సంశయః ... 37-11

"సింగం బాకటితో గుహాంతరమునం జేడ్పాటుమై నుండి మా

తంగ స్ఫూర్జిత యూథ దర్శన సముద్యత్క్రోధమై వచ్చునో

జం గాంతార నివాస ఖిన్నమతి నస్మత్సేనపై వీడె వ

చ్చెం గుంతీసుత మధ్యముండు సమరశ్రద్ధామాభిరామాకృతిన్ (iv–95)

ఆంధ్రము నందలి సింహోపమానము వీరరస వ్యంజకము. ఇక్కడి అలంకారము భవిష్యత్కథకు నాందివాచకము. మాతంగ యూథము కౌరవులు. సింహము ఒక్కడే. అర్జునుడు. భావి విజయము ధ్వనించుటచే వస్తుధ్వని.

(iii) గుణమున అస్తకంబునను గోటి యుగంబునఁ గేలఁ దార భీ

షణముగ నుప్పతిల్ల రథసంబున రేగిన మాడ్కిఁ దీవ్ర మా

ర్గణ నికరంబు లొక్కట నరాతి బలంబులఁ గప్పె గాండివ

క్వణనము రోదసీ కుహర కర్పరముం బగిలింప నుగ్రతన్ (v–30)

దీనికి సంస్కృతము లేదు. ఇదొక అద్భుత వీరరస వర్ణనాత్మక పద్యము. యుద్ధమును వర్ణించుట యెట్లన్న దానికి కవిబ్రహ్మ సమాధాన మన్నట్లున్న దీ పద్యము. బాణములు అల్లె త్రాటినుండి అస్తకాదుల నుండి తమంత తాముద్భవించుచున్న వాక్యము విజయుని వీరము నెంత భావావహముగ ధ్వనించుచున్నదో చెప్ప నలవికాదు. వీరరసమునిట్లు వర్ణింపవలె నన్నట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒజ్జ బంతిగా నున్నదీ పద్యము. పైగా నిది యమూలక మగుటచే తిక్కనగారి శైలికి మరియు వన్నెపెట్టినట్లున్నది.

రౌద్రము

(i) తస్య భీమో వధప్రేప్సుః కీచకస్య దురాత్మనః
దంతైర్దంతాం స్తదా రోషాన్నిష్పిపేష మహామనాః ... (15-11)
ధూమోచ్ఛ్వాసః సమభవ న్నేత్రే చోచ్ఛ్రిత పక్ష్మణీ
సస్వేదా భ్రుకుటీ చోగ్రా లలాటే సమవర్తత (15-16) P70-312

"కనుగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులురాల నంగము
ల్లనలగ ... ...
... ... ప్రవృత్త న
ర్తన ఘటనా ప్రకార భయద స్ఫురణా పరిణద్ధ మూర్తియై..."
(ii-133)

సంస్కృతము నందును అనుభావ వర్ణనము జరిగినను పాత్ర రూప సాక్షాత్కారము ఆంధ్రము నందంతగా జరుగలేదు. "భయదస్ఫురణా పరిణద్ధ మూర్తియై"- అంత శక్తివంతమైన సమాసము సంస్కృతము నందులేదు.

(ii) మత్త మాతంగ వీక్ష మాణాం వనస్పతిం — (28-16)

అచ్చేరువ నున్న యున్నతవృక్షంబు నీక్షించి - అని మాత్రము ఆంధ్రము. అందలి అలంకారము సార్థకమై అనుభావ వర్ణనగా భాసించు చున్నది. ఈ ఉపమానము గైకొనియే_

వలలుం డెక్కడఁ జూచెఁ/నొండెడ ననేవ్యక్ష్మజముల్ పుట్టవే-" పరోక్ష ముగా భీమునకు గజత్వారోపణము జరిగినది.

(iii) విషమా లోఢ్య హాస్యామి మాకీచక వశం గమం
శ్రేయోహి మరణం మహ్యం భీమసేన తవాగ్రతః (20-33)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వానిఁదెగజూడ వైతేని వాయుపుత్రి/నీవు గనుగొన నురినైన నీరనైన
నగ్నినైన విషంబుననైన నేను/మేను దొఁఅగుదునెట్టునీయాన సుమ్ము"
(ii–229)

ఆంధ్రమున– ఆత్మహత్యరీతుల నన్నింటి నుగ్గడించినది. సంస్కృత మున రెండవ దినమున నతడు దప్పక వచ్చునని యూహించుచున్నది. జరిగిన పరాభవముచే నతని దౌర్జన్యము నెవ్వరును ఆపజాలరని వ్యక్తమగుచున్నది. కనుకనే అతని వశము గాకుండిన విషము దీసికొని మరణింతు నన్నది.

ఇందు "నీవు గనుగొన"– అనుటచే, అతని సమక్షమున ద్రౌపది అట్టి ప్రయత్నము చేసిన భీముడు చావనివ్వడు. అడ్డుకొనుటకు ప్రయత్నించును. తత్సంబంధమైన యాగి జరుగును. ప్రజ లెఱుగుదురు. సమయ భంగమునకును దారి తీయవచ్చును. అట్లు జరుగకుండ చూడుమని సూచన. మానభంగము కంటె సమయభంగము గొప్పది కాదుగదా!

(iv) చీకటివర్ణనము "ధ్వాంతాకారిత కుడ్యకుట్టిమ" నర్తనశాల వర్ణనము సంస్కృతము నందులేదు. శృంగారమునకు చంద్ర, జ్యోత్స్నా, మలయానిలాదుల వలె రౌద్రమునకు ఇవియు తటస్థ విభావ వర్ణముల వలె భాసించి రౌద్రస్ఫూర్తికి దోహదము లగుచున్నవి.

"వికట భ్రూకుటి ఘోరఫాలకలిత స్వేదోర్భటుండుం జల..." (iii–24)

ఉపకీచక వధ ఘట్టమున భీమగతమైన రౌద్రానుభావ సాత్త్వికానుభావ ములు. ఆంధ్రము నందున్నంత స్పష్టముగా నందులేదు.

రౌద్రరసము ఒకటి రెండు స్థలములందు దప్ప సంస్కృతాంధ్రము లందు సమముగనే పోషింపబడినది.

భయానకము :

తం సింహ మివ సంక్రుద్ధం దృష్ట్వా గన్ధర్వ మాగతం
వి త్రేసుః సర్వతః సూతా విషాద భయ కమ్పితాః–

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వికటభ్రూకుటి ఘోరఫాలకలిత స్వేదోద్భటుండుం జల
ద్వికృతోష్ఠద్వయుడుం బ్రవర్ధన దశావిర్భావ సంభావితాం
గకుండు జిత్త విదాహదోహల సమగ్రక్రోధ వేగుండునై
ఒక విధ్వంసకుడయ్యెడన్ నిలిచె ఉంభన్మూర్తి విస్ఫూర్తితో ..."

(iii–25)

సంస్కృతము నందు 'సింహమివసంక్రుద్ధం'– అనుమాటకు ఆంధ్రము వ్యాఖ్యాన మనునట్లున్నది. భయానక విభావ వర్ణనమే ఈ పద్యము. ఈ విభావజన్య భయస్థాయినుండి పుట్టిన చేష్టాదిక వర్ణనమే క్రింది పద్యము.

"ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రింకెట్లొక్కొ యనుచు భయం
బొదవం బిల్లము లందు డాగియు సమీపోర్వీజముల్ ప్రాకియుం
జెదరంబాఱియు నీరు సొచ్చియును నిశ్చేష్టం బద ద్వంద్వముల్
గుదివడ్డం బెగడొందియున్ భరిత సంక్షోభాత్ములై రత్తఱిన్" (iii-28)

వ్యాస భారతము నం దొక పాదమున విభావము. రెండవ పాదమున స్థాయీభావము చెప్పబడినది. ఆంధ్రము నం దట్లుగాక భయంకరాకృతి విభావముగా నొకపద్యమును, భయాంకరాకృతి గాంచి ఉపకీచకుల యనుభావములు వ్యభిచారి భావములు మరియొక పద్యమునందును వర్ణితములు.

అద్భుతము :

(i) తతో విరాటం ప్రథమం యుధిష్ఠిరో
రాజా సభాయా ముపవిష్ట మావ్రజత్ ... (6–1)

"దవ్వులఁ జూచి మత్స్య వసుధాపతి యీ జనుదెంచుచున్న వా
డెవ్వడొ నాదు చూడ్కులకు నెంతయు వ్రేగయి తోచె నెట్టితం
డివ్విధి బొందెనో ... "
–(i–185)

మూలమునందు విభ్రమములేదు. సర్వత్ర రంగ గత ప్రాచేష్టాదిక వర్ణన మనుట నిది నిరూపించును. చూడ్కులకు నెంతయు వ్రేగయి తోచెననుట అద్భుతము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) శ్రీమతః పాండవాన్ దృష్ట్వా జ్వలితః పావకానివ
అథమత్స్యోఽబ్రవీత్ కంకం దేవరూప మవస్థితం ... (65-5)
మూలము నందు జ్వలితః పావకానివ - విభావ వర్ణనము.
"పంచాగ్నులును బోలెఁ గూర్చున్నంతన్"-... (v-316)
"కని విస్మయంబు నొంది యెల్లిదముగ దలచుచు నిట్టులనియె-"

విస్మయము నొందుట సాత్త్వికానుభావము, పంచాగ్నులును బోలె గూర్చున్నంత యనుట - విభావము. ఇందు విభావానుభావములు రెండును వర్ణితములు. ఇట అద్భుతము విశేషము ఆధారముగ జనించినది కాదు- యెల్లిదముగ ననుటచే నిమ్నత్వమధిక స్థానమాక్రమించుట వలన కలిగినది.

(iii) యద్యేష రాజా కౌరవ్యః కున్తీ పుత్రో యుధిష్ఠిరః
కథమోఽస్యార్జునో భ్రాతా భీమశ్చ కతమో బలీ. ... (66-1)
సంస్కృతము నందు సంశయ భావము మాత్రము వ్యక్తవ్యము.

విస్మయ సంశయంబులు మనంబున బెనంగొన - అను తెలుగుసేత యెంతయు నొప్పిదము. విస్మయ మద్భుతస్థాయి. విరాటుని భాషణము రసపర్యవసాయి యగుచున్నది.

(iv) తాందృష్ట్వా దేవగర్భాం చరంతీం దేవతామివ
కీచకః కామయామాస కామబాణ ప్రపీడితః - ... (13-4)

"అక్కజమైన చెల్వమున నాత్మకు వేగయి పొల్చు పొల్తిపై"- అని తెలుగునందు కీచకుని స్వభావోచితమైన అనుభావ వర్ణన. దేవాలయము లందు చరించు దేవతలవలె ననుట - పూజ్య భావమున కవకాశము గలదుకాని కామభావన వొడమదు. కాముకుడు సౌందర్య లోలుడు. సౌందర్యవతి యైన ద్రౌపదిని జూచిన తక్షణము వాని మనసు కామునిచే జిక్కువడినది. తదనుగుణమైన సాత్త్వికానుభావ వర్ణనము.

(v) కృష్ణాయై దర్శయామాస భీమసేనో మహాబలః ... (21-60)
ఉవాచ చ మహాతేజా ద్రౌపదీం పాండునందనః
పశ్యైనమేహి పాంచాలి కాముకోఽయం యథాకృతః ...(21-61)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చెరువును, భయమును బ్రియమును బెనగొనగా కనుగొనెను.— త్రిభావ సమ్మిశ్రిత మైన యీ ద్రౌపది రూపము చిత్రించుట మహాచిత్రకారుని పనితనము దప్ప సామాన్యునిది కాదు. కీచకుని కళేబరము ద్రౌపది కాశ్చ ర్యమును కలిగించినది. ద్రౌపది యాకృతి పాఠకున కద్భుతము.

(vi) కాస్యగ్రీవాక్వ చరణాక్వ పాణిక్వ శిర స్తథా
ఇతిస్మతం పరీక్షన్తే గంధర్వేణ హతం తదా. ... (21-67)

"ఇతని తోడి యలుక జేసిరొ యిదికడు నక్కజంబు..." (iii-9)

అని యనుట లోకుల విస్మయ భావచిత్రణము.

అక్కజమైన శౌర్యమును నద్భుత సంపద నొందు శక్తులుం
జిక్కని మేనులున్ మొనకుఁ జెల్వగు కైదువులుం దరంగ ను
క్కెక్కిన యట్టి మేటిమగ లించుక వారణలేక ఖేచరు
ల్వెక్కస మంద నొచ్చియుఁ జలింపక పోరిరి పెక్కు భంగులన్.

వెక్కసమందుట — అద్భుతానుభావము. త్రిగర్త విరాట సైన్యముల పోరు దేవతల నాశ్చర్యమున దలమున్కలు జేసినది. అమూలక మయిన యీ వర్ణనము రసోచిత మగుటచే నాటకీయము,

శృంగార రసాభాసము:

(i) తాందృష్ట్వా దేవగర్భాభ్యాం చరంతీం దేవతామివ
కీచకః కామయా మాస కామబాణ పీడితః. ... (13-4)

"అక్కజమైన చెల్వమున నాత్మకుఁ బ్రేగయి పొల్చుపొల్తిపై ...
దక్కని యంగముం దలకు ధైర్యమునై యతడప్పు డయ్యెడన్"
... (ii-23)

మూలమునందు "కామయామాస కామబాణపీడితః—" అని మాత్రమే యున్నది. ఆంధ్రమున అనుభావములు వర్ణితము. ద్రౌపది సైరంధ్రీ వృత్తిలో నున్నట్టిది, వివాహితయు నగుటచే కీచకుని యనుభావము లనౌచి త్యములై ప్రేక్షకునిచే గర్హింపబడుచున్నవి. అనౌచిత్యకారణముగ ప్రేక్షకు నిలో రసము పుష్టినందుటలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అనియని యుగ్గడించు ధృతియెల్లం నాడిన దల్లడించు ...
... నెంతయుం గళవళించు మనోజ వికారమగ్నుడై... (ii–31)
కీచకుని శృంగారభావన యంతయు నాభాసమే. అమూలకము.

(ii) వెఱువక నను జూచె వీడని యెద గలు
షించిన నొండొండ చెమట వొడమ ... (ii–33)

(iii) నాయున్న బాము దలపవ (ii-49)

ద్రౌపది భయము, దీనత్వము, కీచకుని శృంగార భావనకు విఘాతము కలిగించుచున్నవి.

(iv) తస్య తత్కుర్వతః కర్మకాలో దీర్ఘ ఇవాభవత్
అనుచిన్తయ తశ్చాపి తామేవాయత లోచనాం. ... (21–21)

(1) మాయరవి యేల కుఱ్ఱంకడాకో యను ...(ii-312)

(2) తలిరు నలందరున్ నవయుఁ దాప భరంబున వెచ్చనూర్చు ... (ii-292)

(3) పడతి నన్నూఱడఁ బలికిన భంగిన నిచ్చమై నిక్కఁడు వచ్చు నొక్కొ ...(ii-295

అమూలకములు. ఈ భావ ప్రకటనల యందు సత్యమునకు కీచకుని యెడ జాలి కలుగవలెను. కాని తత్స్థానమున హాస్యము జనించుటచేత రస మాభాస పాలమగుచున్నది. మూలమునం దనౌచిత్య దృష్టితో కీచకుని యెడ నేవగింపు. ఆంధ్రమున రసాభాసము వలన హాస్యము కలుగుచున్నది.

శృంగారము:

(i) పరివారోత్తరాం తాస్తు రాజపుత్రీ మలంకృతాం
సుతామివ మహేంద్రస్య పురస్కృత్యోపతస్థిరే. ...(67–31)
తాం ప్రత్యగృహ్ణాత్ కౌంతేయః సుతస్యార్థే ధనంజయః
సౌభద్ర స్యానవద్యాఙ్గీం విరాటతనయాం తదా ... (67–32)

మూలమునందలి ఉత్తరాభిమన్యుల వివాహ వర్ణనము. విభావమాత్ర పర్యవసితములు. ఆంధ్రమునందు తెర – ఒకరి నొకరు చూడవలయునను నుత్సుకత కలిగించుటకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) వీనుల దియ్యమెక్కమును వినియుండుట - శృంగారము నందలి దశావస్థలలో నొకటైన శ్రవణము.

అన్యోన్యావలోకనములు – శృంగార భావోత్పత్తి కారణములు.

వరుచూడ్కి ముద్దియ వదనంబుపై బాఱి

తిపురమై నునుగాంతి తీపుగ్రోలు –

ఈపద్యములన్నియు నమూలకములే. సంయోగ శృంగారమును చక్కగా దిద్దితీర్చుట యిచట ద్రష్టవ్యం.

ఆంధ్రము నందొక తీర్చున్నది. అది శృంగారోచిత గ్రధనము సామాన్యముగా తిక్కనగారు ఒకఘట్టమును ప్రత్యేకముగ తదర్శోచితముగా చెక్కుశిల్పి. ఇది సర్వత్ర దర్శనీయమే. ఈఘట్టమును ఉదాహరణీయమే.

హాస్యము

సోఽర్జునేన పలామృష్టః పర్యదేవ యదార్తవత్

బహులం కృపణం చైవ విలాటస్య సుతస్తదా ... (36-38)

మామాగృహాణా భద్రంతే దాసోఽహంతే బృహన్నలే

ఇతివా...

"వెలవెల బాఱుచు వెగడొందుః బెదవులు

తడియాఱ నెంతయుఁ దల్లడిల్లు...

భయభావానువర్ణనము క్షత్రియ ధర్మ విరుద్ధమగుటచే హాస్యమున కుపాధియైనది. అనుభావ ముఖముగా వర్ణింప బడుటచేత రసవత్తరము. ఇదియే తిక్కన మార్గము.

(ii) తమర్థం ప్రతిజల్పన్త్యాః కృష్ణాయారి కీచకేనహ

దివసార్థం సమభవన్ మాసేనైవ సమంస్పృశ. ... (21-18)

"మాయరవి యేల కుంకదొకో" యను- అనువాదమున కాకువుచే హాస్యము పోషితమైనది. ప్రతి శబ్దమును రసగుళికయే. ఉచ్చరించగల శక్తి పాఠకున కుండవలెను. రససముద్రమున తలమున్కలగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాంతము

(i) "ఏవం సంపూజయంస్తత్ర కృష్ణాం ప్రేక్ష్య సభాసదః
యుధిష్ఠిరస్య కోపాత్తు లలాటే స్వేద ఆసజత్." ... (15-30)
"అథా బ్రవీద్రాజపుత్రీం కౌరవ్యోమహిషీ ప్రియాం" (15-31)
"అప్పుడు ధర్మసూతి హృదయంబు గలంగ లలాటభాగముం
గప్పగ ఘర్మవారి యధికంబగు రోషము నొంది యుండియుం
దప్పగ ద్రోచికొంచుఁ దన ధైర్యము పెంపున నిర్వికారుడై" (1-47)

మూలమున కోపమువలన లలాటమునందు స్వేదము వొడముట - యను సాత్త్వికానుభావము మాత్రము వర్ణితము ఆంధ్రమునం దధికంబగు రోషము నొంది యుండియుం దప్పగ ద్రోచికొంచు, ధైర్యము పెంపున నిర్వికారుడై - అనుట సంయమనము. అనువాదము శాంతరస నాయక గుణవర్ణితము

(ii) తతో యుధిష్ఠిరో మత్స్యం పునరేవాభ్య భాషత
గ్రతినన్దామితేవాక్యోఽయం మనోజ్ఞం మత్స్యభాషసే ... (32-46)
"తగనొక్కటి వేడెద నిను
జగతీశ్వర యిచ్చుటొప్పు సరథ గజాశ్వం
బుగ విడిచి పుచ్చు మిప్పుడ త్రిగర్తపతిని"
-అనుధర్మరాజు పలుకులలో క్షమా, దయాగుణములు వ్యక్తమగుచున్న .

(iii) మంత్రయిత్వా తు కౌన్తేయ ఉత్తరేణ రహస్తదా
ఇతి కర్తవ్యతాం సర్వాం రాజన్యథ యుధిష్ఠిరే ... (64-36)
... ... ఇంతకు ముందరేమియున్

మనల నెఱుంగ డవ్విభుని మాటున బూనిక దీర్చుకొంటి మాతని కొక యెగ్గునేత యుచితంబె"- అని అర్జునుని కోప ముపశమింప జేయుట సాత్త్వికభావము. కృతజ్ఞత వెల్లడియగుచున్నది. మూలమునం దిట్టిపట్టు లత్యల్పములు.

• • •

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. వర్ణనాలంకార ఛందస్సులను భిన్నజీవులందు ఏకైక సూత్రమగు ప్రాణమును నాటకీయతచే ఆత్మయను రసమును అభివ్యక్తము చేయువిధము.

భగవత్సృష్టియైన విభిన్న జీవరాసులలో ప్రతిజీవియందు నేదియో యొక విధమగు విశిష్టత నిబిడీకృతమై యుండును. ఆ విశిష్టత వాని ప్రవర్తన గతమైనది. ప్రవర్తన ఆయావిధములుగ ఆత్మసౌందర్యమును వెలార్చును. జీవి ఉనికికి ఆధారభూతమైనవి రెండు. 1. ప్రాణము. 2. ఆత్మ.

ప్రాణము దేహమునకు చైతన్యము కలిగించునది. స్వభావోచితమైన చేష్టపరిధానముగ గలది. చతుర్విధాభినయములే చేష్టలు. ప్రాణము వ్యక్తి గతమైనది. లౌకికము. పదార్థమును ప్రాణవంతము జేసి జీవికి స్పందన కలిగించును. స్పందనమే చైతన్యము. చైతన్యుడే అసాధ్యమును సాధ్యము చేయును. అతడు ఆత్మదర్శి జ్ఞాని. ఆత్మదర్శనమున కనుకూలింపని చైతన్యము గలప్రాణి జీవచ్ఛవము. అజ్ఞాని.

ఆత్మసర్వవ్యాప్తము. అఖండము. జనన మరణములు లేనిది. అఖండ మైన ఆత్మ భిన్నఖండములుగా భిన్నజీవులందు నిబంధింప బడియుండును. సమిష్టి ఆత్మవ్యష్టిగా మారుచున్నది. ఇది జీవాత్మ.

"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమ దర్శనః–"

యోగసిద్ధుడగు మహాత్ముడు సర్వభూతముల యందు ఆత్మను. ఆత్మ యందు సర్వభూతములను దర్శించును. నానాత్వ మందేకత్వమును. ఏకత్వ మందు నానాత్వమును దర్శించ గలుగుటయే సమదృష్టి యని ప్రాజ్ఞులందురు. సమదృష్టి గలవాడు ఆత్మద్రష్ట. ఈ జగత్తునకు సృష్టికర్త బ్రహ్మ. అతని సంకల్పమే ఈ సృష్టి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః
యథాస్మైరోచతే విశ్వం తదాస్మై పరికల్ప్యతే."—

అపారకావ్య ప్రపంచము కవి సంకల్పముచే సృష్టింపబడును. బ్రహ్మ సృష్టియైన యీ జగత్తంతయు ఆత్మమయము. కవి సృష్టించిన కావ్యము రసమయము. కవి జగత్తులోని జీవులకు ప్రాణము నాటకీయత. అప్రాణుల చేష్టాదికము చతుర్విధాభినయములు, ఆత్మరసము.

కావ్యజగత్తున వర్ణనములు, అలంకారములు, ఛందస్సు— భిన్న భిన్న జీవులు. ఈ భిన్న జీవులందలి ఆత్మల యేకీకరణము కావ్యాత్మ. పరమాత్మ స్వరూప సదృశము. అనగా నానాత్వ మేకత్వము నొందుట కావ్యాత్మ. వీనిలో గోచరమగుట. ఏకత్వము భిన్నత్వమునొందుట అఖండము ఖండమగుట నాటకీయత.

నాటకీయత అనగా అభినయము. అనగా భావ మభినయింపబడును. భావాభినయమే అభినయమును వర్ణించిన యెడల అనుభావ వర్ణనమగును. కావ్యమున అనుభావ వర్ణనమే అభినయము. ఇందు అభియనించునది శబ్దము. శబ్దమున కభినయ శక్తి లేని యెడల అర్థస్ఫూర్తి కలుగదు. కావున అర్థ స్ఫురణము కలుగ జేయునది శబ్దము. అట్టి శబ్దము కావ్యమునకు ప్రాణము. అందువలననే వాగర్థములను కావ్య శరీరాత్మలని యందురు. వాగర్థముల యేకీకరణము రససిద్ధి వాక్కు బాహిరమైనది. అభినయించునది. అభినయము ద్వార అంతర్గతమైన భావార్థము ప్రకటితమగును. శబ్దము లేనిది అర్థములేదు. చైతన్యవంతములగు శరీరములందే ఆత్మయుండును. ప్రాణము దేహమును వదలిన వెంటనే జీవాత్మయు విశ్వాత్మయందు లీనమగును అబినయముగాని కావ్యమునందు రసస్ఫూర్తి యుండదు. కనుకనే కావ్యములందు శబ్దముప్రాణ సహితశరీరము. అర్థముదేశకాల సమైక్యము నొంది లోకానుసరణమై భావుకుని మదియందు వస్తుప్రత్యక్షీకరణము జరిగినపుడు కావ్యార్థము నాట్యాయమానమైనదనిచెప్పనొప్పును. నాట్యాయమానమే నాటకీయము లేక నాటకీయత[2] నాటకీయత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధ్వనిరూపము, వాచ్యతారూపము, ప్రతీకారూపము ననిమూడు విధములు. రసానుభవమునకు ద్వారము నాటకీయత ప్రాణము, ఆత్మల సంయోగము పరమాత్మ. వాగర్థముల సంయోగము నాటకీయ మగునపుడు రసము నిష్పన్న మగును.

నాటకములందు రంగాలంకరణము, సన్నివేశ చిత్రణము, పాత్రల వేషధారణ, అబినయాదులు కావ్యార్థమును సులభగ్రాహ్య మగునట్లు చేయును. అదియుంగాక దృశ్యమును పత్యక్షముగా జూచుటచేత సులభముగా సాధారణీ కరణము నొంది రసానుభూతి నొందుట కవకాశమున్నది. బాహ్యప్రపంచ మును మఱచి కావ్యార్థముతో భావుకుని హృదయము తాదాత్మ్యము నొందుట సాధారణీకరణము, కావ్యమునందు ప్రత్యక్షానుభూతి బొందు నవకాశములేదు కావున అట్టి యనుభూతిని కలుగజేయుటకు అనగా వస్తువును[3] భావుకుని మది లో సాక్షాత్కరింప జేయుటకు వర్ణనలు, అలంకారములు, ఛందస్సు ఉపయు క్తము లగును. చైతన్య పదార్థములు సృష్టి కలంకార ప్రాయము లగునట్లు కావ్య వస్తువున కివి యలంకారములు.

వర్ణనములు: సమర్థుడైన కవి రచనాసామాగ్రి చేతనే కావ్యార్థమును కన్నులకు గట్టునట్లు చేయగలడు. అనగా వస్తువును సాక్షాత్కరింప జేయ గలుగును. అట్టిరచనా సామాగ్రిలో వర్ణన మొకటి.

కావ్యజగత్తులో వర్ణన మొకప్రాణి. ప్రాణియొక యాకార విశేషము. ఆయా కారమును చైతన్యవంతము చేయునది ప్రాణము, చైతన్యమున ఆప్రాణిలోని విశిష్టత గోచరించును. ఆవిశిష్టమైన చర్య ఆత్మప్రేరేపకము ప్రాణిని తన చర్యలచే తనలోని యాత్మను దర్శించునటుల తన్ముఖముగ నడిపించి బ్రహ్మ సందస్థితి నందునట్లుచేయును. వర్ణణము తనవైశిష్టముచే రసస్ఫూర్తినికలిగించుచు

---

1. శ్రీ శంకుక సూక్తి
2. ప్రసంగవశమున డా॥ కోటీశ్వరరావు గారు.
3. భావచిత్రము : కవిభావ చిత్రములకు లోకమాధారము. పాఠకుని భావచిత్రములకు గ్రంథమాధారము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పఠిత హృదయము రసాంబుధి నోలలాడించును, వర్ణనము పదార్థము లేక సామగ్రి దానిని చైతన్యవంతము చేయునది నాటకీయత వర్ణనము నాటకీయమైనపుడే రసోదయమగును.

అలంకారములు కావ్యగత పాత్రల మనోభావముల సంచలనము ప్రత్యక్ష గోచరమగును. ప్రత్యక్షీకరణ సాధనమే నాటకీయత. పాఠకుని హృదయము వస్తు సాక్షాత్కారము జరిగిన పిదప దానితో తాదాత్మ్యము నొంది రసమాస్వాదించును. స్వార్థమును లోపింప చేసికొని కావ్యార్థ ప్రత్యక్షీకరణమున కుపయోగ పడినపుడే అలంకారము నాటకీయతను సాధించును. అనగా సులభగ్రాహ్యమై పాఠకుని మదికి వికాసము గూర్చును. లోకమునందును సులభావ బోధనమునకై పోలిక జెప్పుట పరిపాటి. విషయ ప్రసన్నతకు అలంకారముల ఆవశ్యకత యెంతేని కలదు. ఇవి కేవలము కవి పాండితీప్రకర్ష కే కాక కావ్యగతిని నాటకీయముచేసి తద్వారా రసానందము కలిగించును కనుకనే నాటకీయత కావ్యమునకు ప్రాణప్రాయ మగుచున్నది. కావ్యాత్మయగు రసము అనుభావిత మగును.

1 **ఛందస్సు :** ఆర్షేయమైన వైదిక కావ్యమువోలె పౌరుషేయమైన లౌకిక కావ్యము గూడ ఛందోదయమే. "నా ఛందసి వాగుచ్చరతి"-అన్నమాట దేవతాత్మకములైన మంత్రముల విషయము లందువలె రసాత్మకములైన కావ్య విషయము నందును పరమార్థమే. మనన శీలురైన మహర్షులు దర్శించిన దేవతామయ వాక్యములవలె భావనాశీలురైన మహాకవులు దర్శించిన రసమయ వాక్యములును ఛందోమయములే. కావ్య భాషయందు వాక్కు అనగా రసవృత్తియైన శబ్దము "సావాక్ యా రసవృత్తిః"— అని వాగశాసనుని అనుశాసనము. అట్టి రసవృత్తియైన వాక్కు అచ్ఛందమున చరింపదు. కనుక రసగ్రహణమునకు ఛందోజ్ఞాన మత్యవసరము. వాక్యమెట్టి ఛందముచే నలంకృతమై

---

1. "The sound of word comes to its full power only through rhythms".
–Principles of Literary Criticism : I. A. Richards.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెట్టి రసభావములను సమర్పింపగలదు అన్నజ్ఞానము లేనిదే కావ్యము చదివి ప్రయోజనము లేదు. ఛందోవేత్త యైన అధ్యేతకే కావ్యము వీరవంతమగును. అట్టి వానికే రసదర్శనమై కావ్యాధ్యయన ఫలము సమగ్రముగ లభించును.

పద్యమున ప్రతిగురువు, లఘువు అభినయించును. ప్రాణ స్పందము నకు శరీరము ఛందస్సు.

"ప్రాణయే జతి నిస్సృఖం యదిదం కించ
జగత్ సర్వం ప్రాణయే జనిః శ్రుతం"- (కఠోపనిషత్తు : 2-3-2)

ఈ జగత్తు సర్వము గూడ ప్రాణమునందు పుట్టి ప్రాణమునందే చలించుచున్నది. ఆప్రాణశక్తి స్పందననాట్యము. లయాన్వితమైన శక్తి ప్రాణ స్పందన. లయాన్విత మనగా పద్యము ఛందోబద్ధమగుటయే. గురులఘు సమ నిత్వము ఛందము. లయాన్వితమైన స్పందనయే అభినయము. కనుక ఛందస్సు కావ్యార్థమునకు శరీరమై అభినయించును.[1] "అభినయమునకు సహకరించు తీరున అక్షర,పద,విరామ, పాదాదికము కలిగియుండుట ఛందోగతమైన నాటకీయత. అది రస స్ఫూర్తిని కలిగించునపుడే సార్థకతను పొందును.

కనుక కావ్యజగత్తునందు వర్ణనలు అలంకారములు, ఛందస్సు - భిన్న జీవులుగా పరిగణింప బడిన వీటిని చైతన్యవంతము చేయు ప్రాణము నాట కీయత, నాటకీయత కావ్యమునం దంతర్భూతముగ నున్న ఆత్మ స్వరూపమగు రసస్ఫూర్తిని కలిగించుచు భావుకుని బ్రహ్మానంద సహోదరమగు రసానంద మగ్నుల జేయును. రసానుభూతియే సద్యః పరనిర్వృత్తి. దానిని పొందుటకు ద్వారము నాటకీయత.

నాటకీయత ప్రాణము, ప్రాణ స్పందనమున కాధారభూతములగు పదా ర్థములు (శరీరములు) అలంకారములు, వర్ణనలు, ఛందస్సు. ఇవి కావ్యా త్మయైన రసదర్శన కుదిష్టము లగునపుడే సార్థకము లగును.

---

1. ఛందశ్శిల్పము :డాక్టర్ పాటిబండ మాధవశర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధము

ఉపయుక్త గ్రంథములు

1. అభినవ భారతి ... అభినవగుప్తుడు
2. ఛందః శిల్పము ... డా॥ పాటిబండ మాధవశర్మ
3. నిర్వచనోత్తర రామాయణపీఠిక ... ,,
4. తిక్కనగారి కవితా శిల్పము ... డా॥ కేతవరపు రామకోటిశాస్త్రి
5. ఆనుశాసనిక పర్వపీఠిక ... డా॥ తుమ్మపూడి కోటీశ్వరరావు
6. నలదమయంతి కథాశిల్పము ... ,,
7. ఆముక్తమాల్యదా సౌందర్యము ... ,,
8. పారిజాతాపహరణము నాటకీయత ... ,,
9. ఉత్తరరామ చరితమ్ ... భవభూతి
10. మహాభారత కవితా విమర్శనము ... కోరాడ రామకృష్ణయ్య
11. నాట్యవేదము ... జమ్మలమడక మాధవరాయశర్మ
12. భారతము—తిక్కనరచన ... భూపతి లక్ష్మీనారాయణ
13. వక్రోక్తి జీవితము ... కుంతకుడు
14. కఠోపనిషత్తు ...
15. హరిహరనాథ తత్త్వము ... డా॥ కేతవరపు రామకోటిశాస్త్రి
16. మహాభారతము ఆదిపర్వము ... నన్నయ
17. ప్రసన్నకథాకలితార్థ యుక్తి ... విశ్వనాథ సత్యనారాయణ
18. అప్పకవీయము ... అప్పకవి
19. కాళిదాస భవభూతులు ... గొడవర్తి సూర్యనారాయణ
20. నాట్యశాస్త్రము ... డా॥ పోణంగి అప్పారావు
21. ముద్రారాక్షసము ... విశాఖదత్తుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22. అభిజ్ఞాన శాకుంతలము ... కాళిదాసు
23. ఆంధ్రప్రతాపరుద్రయశో భూషణము ... చెలమచెర్ల రంగాచారి
24. శిల్పప్రభావతి ... డా॥ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
25. అల్లసానివాని అల్లిక జిగిబిగి... విశ్వనాథ సత్యనారాయణ
26. ప్రభావతీ ప్రద్యుమ్నపీఠిక ... గడియారం వేంకటశేషశాస్త్రి
27. శివభారత దర్శనము ... సర్దేశాయి తిరుమలరావు
28. తిక్కనభారతము నాటకీయత సాహితీ సమీక్ష ... ఆచార్య కాకర్ల వేంకటరామనరసింహం
29. ఆంధ్రప్రబంధము–అవతరణ వికాసము ... „
30. మహాకవి మార్గము ... డా॥ యస్వీ. జోగారావు
31. భావప్రకాశనము–3వ అధికారము ... జమ్మలమడక మాధవరాయశర్మ
32. భీష్మపర్వము–పీఠిక ... డా॥ కేతవరపు రామకోటిశాస్త్రి
33. తిక్కన కవితావైభవము ... డా॥ పాటిబండ మాధవశర్మ
34. మహాభారతము–మహిళ ... జక్కా వేంకటరమణప్ప
35. తిక్కనకళా సామ్రాజ్యము ... కాశూరి వ్యాసమూర్తి
36. ఉద్యోగపర్వము ... తిక్కన
37. ప్రతాపరుద్రీయము ... విద్యానాథుడు
38. కావ్యాలంకారము ... భామహుడు
39. ఆంధ్రమహాభారతము అలంకార సమీక్ష ... డా॥ సప్తాజు లక్ష్మణరావు
40. కావ్యప్రకాశము ... మమ్మటుడు
41. అలంకార సర్వస్వము ... రుయ్యకుడు
42. రసగంగాధరము ... జగన్నాథ పండితరాయలు
43. తిక్కన II ... చిలుకూరి వీరభద్రరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

44. ఆంధ్రధ్వన్యాలోకము ... వేదాల తిరువేంగళాచార్యులు
45. భారతధ్వని దర్శనము ... డా॥ శలాక రఘునాథశర్మ
46. సాహిత్య కౌముది ... గుంటూరు శేషేంద్రశర్మ
47. కవిత్వతత్వ విచారము ... డా॥ కట్టమంచి రామలింగారెడ్డి
48. ఔచిత్య విచారచర్చ ... క్షేమేంద్రుడు
49. వ్యాస భారతము ... దక్షిణప్రతి
50. ,, ... భండార్కర్ ప్రాచ్య సంశోధితప్రతి
51. అరణ్యపర్వపీఠిక ... డా॥ పాటిబండ మాధవశర్మ
52. విరాట పర్వము ... తిక్కన

53. The Human Seasons ... John Keats
54. Shakesperean Tragedy ... A. C. Bradley
55. A Background to the Study of English literature... B. Prasad
56. The Dramatic Mode of Foots's Home-Burial ... J. Srihari Rao
57. Pingali Suryanarayana ... T. Achuta Rao
58. Introduction to Mahabharatha Virataparvam ... Raghuvira
59. Paradise Lost ... John Milton
60. Principles of Literary Criticism ... I. A. Richards

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పొప్పుల పట్టిక

పుట	తప్పు	ఒప్పు
1	కావ్వేవి	కావ్యేపి
13	చేష్థ	చేష్ట
36	మార్యుల	మార్పుల
36	అగణగదు	అణగవు
45	మృగి	మృగీ
45	మూదా	ముదా
66	"ఆ"తో	"ఆ"తో
76	కోప్రోకృతి	కోపాకృతి
77	దరించుట	దలంచుట
78	దారగెడు	దొరగెడు
80	కీచుకు	మల్లుని
93	కారముభుజ	కారమాభుజ
93	తెంపు	బెంపు
93	లం౦డెల్ల	లం౦దెల్ల
94	పక్షమున	వక్షమున
106	నాట్యాయమాత	నాట్యాయమాన
108	చక్కదనము	చిక్కదనము
119	పీరిచ్చనుండిరి	వీరెచటనుండిరి
130	రాజోచ	రాజోచి
136	జీమూనితో	జీమూతునితో
137	గునము	గుణము
162	తోను	తోడను
196	పసా	వసా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట	తప్పు	ఒప్పు
199	ని	నీ
203	కుతో్వ	కృతో
205	సత్యదూరము	సత్యము
214	కొానట	కొానుట
227	స్పాధ	స్పాధ్య
239	యొక	మొక
240	కారంతు	కాంతు
245	చేసిద	చేసిన
250	యొక్కుట	యొక్కటి
250	సర్వ	సర్ప
251	అర్జుసునకు	ఉత్తరునకు
253	పాండవులు	పాండవుల
259	ఒక	ఐక
261	వదల	వదలి
261	ఉత్తరునీది	ఉత్తరునిది
266	కాస	కాన
267	శబ్దిర్ణో	శబ్దార్థో
269	తనకు	తమకు
269	మౌర్వీధ్వాన	మౌర్వీకృత
305	లేనివాడని	లేనివాడని
320	శర్ధము	శబ్దము
337	కోధా	క్రోధా
345	అనోన్యా	అన్యోన్యా
348	బోవున్న	బోవునన్న
356	చెప్పుఢ	చెప్పుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట	తప్పు	ఒప్పు
364	దోర్బలంపేన	దోర్బలంబున
371	సైరంధ్రుసలచేటులే	సైరంధ్రులచేనటులే
375	దితీ్వయ	ద్వితీయ
437	వెట్టి	వెటి
453	[illegible]లాడించు	నోలలాడించు
453	రసానంతము	రసానందము
453	ఛందోచయమే	ఛందోమయమే
454	సమ\ిత్వము	సమన్వితము

96393

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Signature Date
10/8/84

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Kum. B. Mangamma has shown wide reading, critical analysis and sound judgement. Being an indepth study, this is a definite contribution in the field of literary criticism.

— *Prof. B. Rama Raju*

In a way we can take this chapter (IV) as the kernel. Here, it is established that Dramatic Technique helps ultimately in the manifestation of "Rasa", the soul.

— *Prof. K. Veerabhadra Rao*

The application part of the various dramatic technics in this thesis is highly commendable as it covers both the external and internal qualities.

— *Prof. K. Srirama Murthy*

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar